భారతీయతత్త్వశాస్త్రము

[డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణపండితుని
'ఇండియన్ ఫిలాసఫీ' అను ఆంగ్లగ్రంథమునకు
ఆంధ్రానువాదము]

చతుర్థ భాగము

అనువాదకులు

విద్వాన్ బులుసు వేంకటేశ్వరులు, ఎం. ఏ.,

ప్రచురణ

కార్యనిర్వహణాధికారి,

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

1990

BHARATI[illegible]

By
Vidwan Bulusu Venkateswarlu, M A

Edited by
Mudivarti Kondamacharyulu

T T D Religious Publication Series No 358

January 1990

Copies 5000

Published by :
Sri Ch Venkatapathi Raju I A S
Executive Officer,
T T Devasthanams
Tirupati

Printed at
Tirumala Tirupati Devasthanams Press
Tirupati 517 507

ముందుమాట

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ రచించిన భారతీయ తత్త్వశాస్త్ర చరిత్ర విశ్వవిఖ్యాతిపొందిన గ్రంథం ఆంగ్లభాషలో ఉన్న ఆ ఉద్గ్రంథాన్ని పాశ్చాత్యులు పలువురు ప్రాచ్యవిద్వాంసులూ ప్రాచీనభారతీయ వేదాంత దర్శనాలకూ ఆర్షసంస్కృతికీ సంబంధించిన ప్రామాణిక రచనగా ప్రశంసించారు

భారతీయ వేదాంత దర్శనాలను పాశ్చాత్యులకు అర్థమయ్యే శైలిలో నుడికారపు సొంపుతో సుకుమార సుందరంగా అందించడమే ఆంగ్లవిద్యాకోవిదుడైన రాధాకృష్ణ మనీషి ప్రత్యేకత గంగానిర్ఝరిణి లాంటి ఆంగ్లపద గుంఫనంతో, నయాగరా జలపాత సదృశమైన వక్తృత్వముతో ఆయన ప్రతీచీ సాంస్కృతిక జగత్తుకు సనాతన భారతీయ వేదాంత తత్త్వచరిత్ర వినిపించారు

ప్రాచ్యప్రతీచీ విద్వాంసులు రాధాకృష్ణ పండితుని ప్రతిభకు కర్పూర నీరాజనాలు సమర్పించారు హృదయంగమమైన ఆయన కృతులకు ప్రపంచ మంతటా స్వాగతసత్కారాలూ, గౌరవ ప్రపత్తులూ లభించాయి

ఆంగ్లభాషలో రాధాకృష్ణ పండితుడు రచించిన ఆ మహోత్తమ గ్రంథాన్ని తెలుగులోనికి అనువదించడానికి భగీరథ తపస్సు అవసరం అనువాదకునకు ఆంగ్లభాషావైదుష్యమూ, తెలుగులో మంచి రచనా పాటవమూ, సనాతన భారతీయ వేదాంత దర్శనాలలో సాంగోపాంగమూ సర్వతోముఖమూ అయిన ప్రవేశమూ ఉండాలి ఈ అన్ని అధికారములూ ఉన్న శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారు దీక్షతో ఈ గ్రంథాన్ని రెండు దశాబ్దాలకు పూర్వమే అనువదించారు వీరి ఆంధ్రానువాదానికి కేంద్రసాహిత్య అకాడమీ వారి జాతీయ బహుమతి లభించింది ఇలాంటి

ఈ ఉత్తమ గ్రంథాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రకటించగలిగి నందుకు సంతోషిస్తున్నాము

తొలి మూడు సంపుటాలవలెనే నేడు వెలువడుతున్న ఈ నాల్గవ సంపుటముకూడా ఆంధ్రపాఠకలోకము యొక్క ఆదరాభిమానాలు చూరగొన గలదనీ సాంస్కృతిక వికాసానికి దోహదంచేయగలదనీ మా ప్రగాఢ విశ్వాసం

సి. హెచ్. వేంకటపతిరాజు,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

తిరుపతి,
20–1–1990

విషయసూచిక

చతుర్థాధ్యాయము

సాంఖ్యతత్త్వము

పంచమాధ్యాయము

పతంజలి – యోగతత్త్వము

షష్ఠాధ్యాయము

పూర్వమీమాంస

సప్తమాధ్యాయము

వేదాంత సూత్రములు

అష్టమాధ్యాయము

శంకరాద్వైతవేదాంతము

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

చతుర్థాధ్యాయము

సాంఖ్యతత్త్వము

౧ - ఉపోద్ఘాతము

విజ్ఞానముయొక్క సాంప్రదాయికమార్గమనఁబడు విధానమున కొక యడుగు ముందుకుఁ బెట్టినదే సాంఖ్యతత్త్వము అవిచ్ఛిన్నతా సూత్రోద్ఘాటనమువలన నీతత్త్వము కొంతవఱకు జగత్స్వరూపమును పరస్పరసంబంధములేని పదార్థములను విడిపొట్లముల గట్టి చూపు విధానమునకు స్వస్తిచెప్పినది క్లిష్టము ప్రవాహరూపమునైన సృష్టి కర్థము చెప్పు విషయములో న్యాయవైశేషిక ఉపయోగించిన, స్థాయిరూపము దాల్చిన, పదార్థసిద్ధాంతము నవలఁద్రోసి, అణునానాత్వ సిద్ధాంతమును వెనుకవిడిచి, సాంఖ్యతత్త్వము చెప్పఁదగిన పురోగమన మొనర్చినది సృష్టిస్థానమునఁ బరిణామము నుంచి, ప్రకృత్యతీత మతమూలాధారము అను గొంత యిది సడలించివేసినది పరమేశ్వరుఁడు తన యేకైక సంకల్ప క్రియామూలమున విశ్వసృష్టిని గల్పించెనను భావము నిది నిరసించెను, అనంతజీవకోటికిని, నిత్యక్రియాశీలమగు ప్రకృతికి నన్యోన్యసంపర్కముచే, ననఁగా ప్లేటో వాక్యములలో "సర్వజీవ పరంపరలకును నిలయమును మాతృస్వరూపమునైన" ౧ ప్రకృతిసంపర్కముచే 'జగ ముదయించెనని యిది నిర్ణయించెను

---

౧) మఱియు (జూటు ఎన్నీ౭) ౪౭ ౧౩ ౪ టీ మెకెన్నావాల్యూము పుట౭

ద్రష్టృదృశ్య భేదముతోఁగూడిన విజ్ఞానలక్షణము ననుసరించి, పురుషులు, ప్రకృతియు యథార్థములని సాంఖ్యతత్త్వ మూహించినది జ్ఞేయమగు వస్తువు, తెలియు జీవియు నున్నవని నమ్ముకున్నచో మన యనుభవమున కర్థమే యుండదు మన యనుభవ మెందున్నది, యెట్లున్నది మున్నగు విషయములఁగూర్చి వివేకవిలసితమగు విజ్ఞానము నొసఁగుటకు సాంఖ్యము యత్నించినది సాంఖ్యతత్త్వమునుగూర్చి ప్రత్యేకకృషిచేసిన రిచార్డు గార్బే యిట్లు నుడివినాఁడు, "ప్రపంచ చరిత్రమందు మొట్టమొదటిసారి కపిలసిద్ధాంతములో మానవ మాన సముయొక్క సంపూర్ణస్వాతంత్ర్యమును, స్వీయసామర్థ్యమం దఖండ విశ్వాసమును బ్రదర్శింపఁబడినవి "౧ "భారతవర్షమున నుదయించిన విజ్ఞానరాశిలో నిది యత్యంత భావవిశిష్టఁగల తత్త్వశాస్త్రమని చెప్ప వచ్చును '౨ దీనియందుఁ గొంతవఱ కతిశయోక్తిగలదని తలఁచు వారైనను, పరిశుద్ధ తత్త్వశాస్త్ర వికాసములో నిదియొక విఖ్యాత పరి ణతియని యంగీకరింపవచ్చును

సిద్ధాంతరూపమైన పరిశీలనమువలన నిర్ణయములు చేయు సమ కట్టిన కారణముచే నిది సాంఖ్యశాస్త్ర మను నామమును గాంచినది సంఖ్యాశబ్దభవమే సాంఖ్యమనియు, ౩ జగత్స్వరూపమును గొన్ని సంఖ్యలుగల తత్త్వములుగా విభాగించి చెప్పుటచే నీ నామము సము చితమై యున్నదనియుఁ గొందఱు భావించిరి కాని యీ పరిగణన విధాన మొక్క సాంఖ్యమునకేకాక సర్వ హిందూతత్త్వములకును సామాన్యలక్షణమై యున్నది పురాతన గ్రంథములలో 'సంఖ్య' యనఁగాఁ దత్త్వవిచారమనియే కాని, విషయపరిగణన మను నర్థములో

---

౧) ఫిలాసఫీ ఆఫ్ ఏన్షెంట్ ఇండియా॥ పు ౦ మఱియుఁ జాన్ దేవీస్॥ పు ౩

౨) సాంఖ్యప్రవచనసూత్రము పు ౧౪

౩) గార్బే ఫిలాసఫీ ఆఫ్ ఏన్షెంట్ ఇండియా పు ౪ మహాభారతము సాంఖ్య మును పరిసంఖ్యాన మనెను చూ ౧.౨ ౧ ౯౯౩ ౧౩, ౧౧౪౦౬ ౧౧౪౧౦ వింట ర్నిట్జ్ చెప్పినాఁడు పైథాగరస్ భారతీయ సాంఖ్యతత్త్వప్రభావము ననుసరించెను కలకత్తా రివ్యూ ౧౯౨౪ పు౨౧)

నుపయోగింపఁబడలేదు ౧ పురుషునియొక్కయుఁ దదితర తత్త్వముల యొక్కయు, స్వరూపమును ౨ సమ్యక్పరిశీలనముచే నీ తత్త్వము వివరించును గాన దీని కీ నామము సముచితమైయున్నది ౩

౨ – సాంఖ్యపూర్వగాథ

విజ్ఞానచరిత్రమందుఁ బూర్తిగా నూతనమైన విషయముండదు సర్వతోముఖమైన యొక విజ్ఞానతత్త్వమే యొక మానవుని ప్రత్యేక ప్రజ్ఞనుండియు నుదయింపదు ఒక నూత్నసిద్ధాంతమును నిర్మించుటకుఁ దత్కర్తకు వలయు భావసామగ్రి తత్పూర్వమే వ్యాప్తిగాంచియుండవలెను ఋగ్వేదమందు సృష్టిక్రమమును వివరించుసందర్భములో సాంఖ్యప్రకృతిపురుష సిద్ధాంత సూచనలను గొన్నిటి నుదాహరించియుంటిమి మన యుపనిషత్తులకు వచ్చునప్పటి కందు వివిధోపదేశములలో సాంఖ్యతత్త్వ ప్రధానభావము లన్నియు గోచరించును ఉపనిషత్కర్త లందరు నొకే రీతి నూహించియుండలేదు కొందరు, తాము నిర్మింపకున్నను, సాంఖ్యతత్త్వ నిర్మాణమునకు వలయు భావములను బ్రకటించియున్నారు ఎన కుపనిషత్తులే యాధారమని సాంఖ్యతత్త్వము చెప్పుకొనుచలో, సాంఖ్యద్వైతమున కుపనిషన్మతము పూర్తిగా విరుద్ధమైనను, గొంత యాధారము లేకపోలేదు ఉపనిషత్తులలోని ప్రకృతినిగూర్చిన భావములు సాంఖ్యతత్త్వమున నధికప్రాముఖ్య

---

(౧) పోల్చు మ॥భా॥ ౨ ౧౮ ౪

దోషాణాం చ గుణానాం చ ప్రమాణం ప్రవిభాగతః,
కంచిదర్థ మభిప్రేత్య సా సంఖ్యే త్యుపధార్యతామ్ ॥

ఒక యర్థనిర్ణయము చేయునప్పుడు గుణదోష పరిగణనము చేయుటయే సంఖ్య యని చెప్పవచ్చును సంఖ్యయనఁగా నెప్పుడును బరిగణనార్థమునే చెప్పరాదు విష్ణుసహస్రనామ భాష్యములో శంకరుఁడు "శుద్ధాత్మ తత్త్వ విజ్ఞానం సాంఖ్యమిత్యభిధీయతే" యను వాక్యము నుదాహరించినాఁడు గా హాల్ సాంఖ్యసారము పు ౫

౨) సమ్యగ్వివేకే నాత్మకథనమ్ ॥

౩) శంఖుఁడను మూలపురుషుని వలన సాంఖ్యమను నామ మేర్పడె నని తలపఁబడెను కాని దీని కాధారములేదు చూ హాల్ సాంఖ్యసారము పు ౩

మును గాంచినవి మొదటిసారి సాంఖ్య శబ్దమును శ్వేతాశ్వతరము ౧ స్మరించినది, కాని సాంఖ్యతత్త్వములోని భిన్నాంశములుమాత్ర మితర ములగు నుపనిషత్తులలో నున్నవి పునర్జన్మ భావము! ఇహలోక మసం తృప్తిహేతువను తలంపునుగాక, మోక్షమునకు జ్ఞానమే సాధనము, పురుషుఁడే శుద్ధద్రష్ట మున్నగు ప్రధాన నియమావళియు నుపనిషత్తుల నుండియే గ్రహింపఁబడెను ౨ కఠోపనిషత్తునందు ౩ జడ జగత్పరి ణామ పరంపర కగ్రస్థానము నాక్రమించినది 'అవ్యక్తము', దాని నుండియే మహదాత్మయు, బుద్ధి, మనస్సు, ఇంద్రియములు, వస్తు వులు క్రమముగా నుదయించినవి, అహంకారము సంగతి లేదు పర మాత్మ విషయము గలదు సాంఖ్య తత్త్వజ్ఞులు తా ముపయోగించిన భావములలో నివియే ప్రాచీనతమములు, ప్రకృతి ప్రథమసంతానము మహత్తు, ప్రళయానంతరము సృష్టి కారంభమునందు, మూలప్రకృతి పదార్థమును ౪ సృజించినవెనుక పరమాత్మ ప్రథమజుఁడుగాఁ దన్ను దానే సృజించుకొను నను నుపనిషద్భావమే యిది మనఃప్రవృత్తి వర్గీకరణము ప్రశ్నోపనిషత్తు నందలి జాగ్రత్స్వప్న సుషుప్త్యాద్యవస్థల ననుసరించి గ్రహింపఁబడి యుండనగును ౫ సృష్టిక్రమమును గూర్చిన సాంఖ్యభావములకంటె నధికవికాసమందిన భావములు శ్వేతాశ్వతరోప నిషత్తునందుఁ ౬ గలవు కాని సాంఖ్యగుణత్రయము మున్నగు సూత్ర ములన్నియు నుపనిషత్తులో ద్వైతతత్త్వమున కనుబంధముగాఁ జేయఁ బడినవి. ప్రధానమునకును మాయకును, పరబ్రహ్మకును పురుషునకు నం దభేదము చెప్పఁబడెను ౭ బుద్ధునితరువాత యుగమునకుఁజెందిన

---

౧) ౬ ౧౩

౨) బృ। ఆ॥ ఉ॥ ౨-౪-౧౪ ౩-౪-౨ ౪-౫ ౯.౫ ముండక ఉ। ౩, ౧.౧

౩) ౩-౧౦ ౧-౬-౩-౧౧ పోల్చు శాం ఉ ౬-౭-౬

౪) రా॥ వే॥ ౧౦-౧౨౯-౧ పోల్చు మ॥ భా॥ ౧౨-౩౮౧-౫

౫) ౪ఆ పోల్చు సాంఖ్యుల సూక్ష్మశరీరమును సీ యుపనిషత్తులోఁజెప్పిన షోడశ కళాన్వితుఁడగు పురుషునితో

౬) చూ॥ శ్వే॥ ఆ॥ ఉ। ౧-౪ ౪-౫

౭) ౧-౧౦ ౪-౩-౧౨ ౯

మైత్రాయణ్యుపనిషత్తు,౧ విశేషాభివృద్ధినొందిన సాంఖ్యతత్త్వ పరిచయముగలిగి, తన్మాత్రలను,౨ మూఁడుగుణములను,౩ ప్రకృతి పురుషభేదమును వివరించియుండెను ౪ ఈ శబ్దముల సన్నిటిని సామాన్యార్థమందును, నిశ్చితార్థ రహితముగను నుపనిషత్తు లుపయోగించినవి, అనంతర తత్త్వములు వీనికి స్థిరములగు నర్థసిద్ధాంతకల్పనము చేసినవి. ఒక పూర్వభౌతికమతశాఖనుండి పెంపొందినదే సాంఖ్యతత్త్వమని చెప్పిన జాకొబీభావమున కాధారము లేదు ఆత్మసర్వస్వతంత్రమైనది, పరిపూర్ణ వాస్తవికతకలది యని నిర్ణయించుటచే, మానసికవ్యాపారములకు భౌతి కార్థములను జెప్పు నాస్తికవాదములకు సాంఖ్యము శాశ్వతముగా వ్యతిరేక మని రుజువుచేసుకొన్నది సాంఖ్యతత్త్వవికాసమున నే ఘట్టమందును దానికి భౌతికవాద సంపర్కమున్నట్లు సాక్ష్యము లేదు

సాంఖ్యమునకుఁ బ్రాచీన బౌద్ధముతోఁగల సంబంధము ననుసరించి, పరస్పరభావ సంగ్రహణము శంకింపఁబడినది మనకు నేఁడు లభించు సాంఖ్యగ్రంథములు బౌద్ధమతారంభమున కనంతరకాలమునుండి వచ్చినవేయైనను, బౌద్ధమతసిద్ధాంతముల ప్రభావ సంపర్కము గొంత యున్నను, సాంఖ్యభావపటలుమాత్రము బుద్ధునిపూర్వ ౫ యుగ

---

౧) చూ॥ కీత్ సాంఖ్యము పుటలు ౧౬-౧౫ నృసింహతాపనీయ గర్భ, చూళికోపనిషత్తులు విశేషముగా సాంఖ్యసిద్ధాంతములను ననుసరించినవి

౨) ౩,౨ ఛాం॥ ఉ॥ ౬, ౩

౩) ౨,౫ ఛాందోగ్యోపనిషత్తునందును, శ్వేతాశ్వతరోపనిషత్తు నందును జెప్పఁబడిన త్రివర్ణముల ననుసరించి గుణత్రయసాంఖ్యసిద్ధాంతము కల్పితమని కొందరు చెప్పుదురు

౪) ౬, ౧౦ పోల్చు కీత్ వివరములలో సాంఖ్యమందున్నదెల్ల నుపనిషత్తులలో నెచటనో యొకచోట నున్నది "(సాంఖ్యము పు ౬౦౪)

౫) 'బుద్ధునికిఁ బూర్వమందే సాంఖ్యయోగతత్త్వములు వ్యాప్తిలో నున్నవనుట కమోఘములగు నాధారము లపరిమితములుగా హిందూబౌద్ధ గ్రంథములలోఁ గలవు (రాజేంద్రలాల్‌మైత్రా యోగసూత్రములు పు ౧౬) చూ గార్బె సాంఖ్యప్రవచన సూత్రవృత్తి పు ౫ పోల్చు బ్రహ్మజాలసూత్రము నోదరులారా నిత్యత్వవాదులైన సన్న్యాసులును బ్రాహ్మణులును గలరు ఆత్మయు జగత్తును సత్యము అని వారు ... నాధారము లను జూపిరి వీరు తర్కవాదాభ్యాసపరులై, వారి యుక్తిప్రయుక్తులతోగూడిన వాద

మునకుఁ జెందినవేయనియు, సాంఖ్యతత్త్వమున కాధారము బౌద్ధతత్త్వము కాదనియుఁ జెప్పవలసియున్నది దుఃఖము జీవితమందు నిశ్చయమనునదియు, వైదికకర్మకలాపమునకుఁ బ్రాముఖ్యము తగ్గుటయుఁ, గ్రూరతపోవిధాననిరసనమును, ఆస్తికభావము విషయముతో నుదాసీనతయుఁ బరిణామనిత్యత్వమును బౌద్ధసాంఖ్యములకు సమానములు ఈ సమానభావతాటస్థ్యము పరస్పరభావ స్వీకృతికి సాక్ష్యము కాఁజాలదు, మరియు ముఖ్యములైనవిభేదములును గలవు సాంఖ్యమతమునకుఁ గేంద్రసిద్ధాంతములైన ప్రవృత్తిరహితుండైన పురుషుఁడు అవ్యక్తప్రకృతి, గుణత్రయము మున్నగువానిలో దేనిని బౌద్ధ మంగీకరింపదు బౌద్ధనిమిత్తధర్మమునకును సాంఖ్యపరిణామ వాదమునకును బోలికలున్నచో దానికిఁ గారణము రెండింటికి మూలాధారము లుపనిషత్తులగుటయే బుద్ధుని కాలమందలి సాంఖ్యము నాస్తికమగునో కాదో మనకుఁ జెప్పుట కాధారములు లేవు

మహాభారతమునందు సాంఖ్యతత్త్వ సామ్యముగల భావసంపుటి స్పష్టముగా వర్ణింపఁబడియున్నది పురుషప్రకృతి భేదమును 'అనుగీత' వివరించినది ౧ ప్రకృతితత్త్వములైన యిరువదినాలుగును ద్రష్టయైన పురుషునికి విషయములు పురుషుఁ డిరువదియైదవతత్త్వము ౨ ప్రకృతి పురుషులకుఁగల మూలభేదములను గుర్తించుటవలన మోక్షము సిద్ధించును ౩ జీవనానాత్వము వ్యావహారికము ప్రకృతిసంబంధమున్నంతకాలము జీవు లనేకములు ప్రకృతికిఁ దమకుఁ గల భేదజ్ఞానమును బొందుటతో జీవు లిరువదియారవతత్త్వమగు నీశ్వరునియందుఁ జేరుదురు ౪ పురాణేతిహాసతత్త్వము ప్రధానముగా ఆస్తికము, అందుఁ

వర్ణులవలన ని నిర్ణయములను బ్రకటించిరి ఆత్మ శాశ్వతమైనది నూతనోత్పత్తికిఁ గారణముగాక, ప్రపంచ మొక స్థిరమైన పర్వత శిఖరమువలెను, సుస్థాపితమైన స్తంభమువలెను నచలమైయున్నది ఇఁక నీ జీవు లన్నియు, జన్మపరంపరావశములైయున్నను, భిన్నావస్థలలోఁ బరనోత్పత్తిసంబంధములేక, శాశ్వతములై వర్తించుచుండును

౧) ౧౪, ౫౦

౨) మ॰ భా॰ ౧౨, ౩౦౬ ౩౯-౪౦

౩) ౧౨, ౩౦౮, ౨౦

౪) ౧౨ ౩౫౦, ౨౫, ౨౬ ౧౨ ౩౫౭ ౨౪

గల సాంఖ్యభావము లన్నియు 'ఆస్తికత'ను సమర్థించుట కుపయోగింపఁ బడెను సాలెపురుగునుండి దారము ఉత్పత్తియగురీతిని, ఆత్మనుండి గుణము లుత్పన్నము లగుచుండును ౧ పురుషాధీనమై ప్రకృతి తన వ్యాపారములఁ జేయుచున్నది ౨ ప్రకృతి, పురుషసంజాత మనియు, నది తిరిగి తిరిగి, యందుఁ బ్రవేశించుచుండుననియుఁ జెప్పఁబడెను ౩ మహదహంకారమానసములు పరమపురుషుని విశ్వజగత్ప్రవృత్తులు సంప్రదాయము ననుసరించి, సాంఖ్యతత్త్వ ప్రవక్తయగు కపిలుఁడు పురాతన బ్రహ్మర్షివరేణ్యుఁడని వాకొనఁబడెను తరువాతఁ దానుగాంచిన విస్పష్టమైన యాకృతి, పురాణయుగమునందైనను సాంఖ్యమునకు లేదని స్పష్టము ఏలనఁ బురాణములలోఁ దన్మాత్రప్రశంస లేదు తత్త్వముల భిన్న వికాసరీతులనుగూర్చి భిన్న భావములు చెప్పఁబడినవి అనుగీత లోని సాంఖ్యతత్త్వవర్ణనము మూలసాంఖ్యతత్త్వమున కించుమించుగా సరిపోవునట్టి యత్యంతసన్నిహితత్త్వమును గలిగియున్నది ౪ పంచశిఖునియొక్కయు ౫ అసితదేవలుని ౬ యొక్కయు భావములు చెప్పఁబడినవి 'ఆసురి' సాంఖ్యమును పంచశిఖునికిఁ జెప్పెనని యున్నది ఈ విషయము సాంఖ్యకారికలోఁ బునరుక్తమైయున్నది ఆసురియు, పంచశిఖుండును 'ఆస్తిక' సాంఖ్యమును బ్రకటించి, పర బ్రహ్మ పరిపూర్ణ సత్యస్వరూపియని విశ్వసించిరి జీవాత్మయొక్క స్వాతంత్ర్యము పరిచ్ఛిన్నమైనది పంచశిఖుని భావములకును, సాంఖ్య తత్త్వభావములకును ముఖ్యములగు భేదములు వివరములలోఁ గలవు ౭

---

౧) [illegible]

౨) [illegible]

౩) [illegible]

౪) [illegible]

౫) [illegible]

౬) [illegible]

౭) ఆరవ యింద్రియమైన మనస్సునకుఁ బ్రతిగా శక్తియే ఆరవ కర్మేంద్రియ మని యాతఁడు తలఁచినాఁడు [illegible] లోని వర్ణనమునకును [illegible] లోని వర్ణనమునకును భేదమున్నది పంచశిఖుఁడు [illegible] నియమముల నంగీకరించెనని

యనువు, సాంఖ్యమును నామముతో స్మరింపకున్నను, ప్రథమాధ్యాయములో నిచ్చిన సృష్టిక్రమమును, ప్రమాణత్రయము ౧ నంగీకరించుటయు, గుణత్రయ వివరవర్ణనమును ౨ సాంఖ్యప్రభావమును జూపును పురాణములును,౩ అనంతర వేదాంత గ్రంథములును సాంఖ్య సిద్ధాంతముల నుపయోగించు కొనెనుగాని, నాస్తిక తత్త్వమును మాత్రము స్వీకరింపలేదు సాంఖ్యతత్త్వ కాలనిర్ణయమున కివి నిరుపయోగములు

ఉపనిషత్తులందును, మహాభారతము, భగవద్గీత మను స్మృతులందును గల సాంఖ్యభావము లాస్తికములు ౪ పురుషుడును,

---

చెప్పబడెను ఇది ప్రాచీనరూపమైన పంచశిఖుని తత్త్వము చెప్పుడు శాస్త్రకర్తయైన పంచశిఖుడును పురాణములోని పంచశిఖుడు నొకడో కాడో తెలియదు ఏలన మహాభారత పంచశిఖుని భావములకును సాంఖ్యయోగ తత్త్వములోని పంచశిఖుని భావములకును విశేష భేదము లున్నవి చరకాచార్య నాయుర్వేద శాస్త్రమునుండి పంచశిఖుని భావములను ప్రొఫెసర్ దాసుగుప్త దాహరించినాడు కాని యందు దన్మాత్ర ప్రశంస లేదు ప్రకృతి పురుష అవ్యక్తమని చెప్పబడెను పురుషుడు ప్రవృత్తిరహితుడును గాడు మోక్షమార్గా బ్రహ్మైక్య ము ఇందుచే నీ భావములకు సాంఖ్య మెంతయో యోగ్యో, వేదాంత న్యాయవైశేషిక, బౌద్ధములు నంత యాధారములే యని చెప్పనగును

౧) ౧౨, ౧౦౪

౨) ౧౨ —౪—౭౨

౩) భాగవతము ౩,౧ మత్స్యపురాణము ౩ అ॥ అగ్నిపురాణము ౧౭ అ మార్కండేయ పురాణము ౧

౪) మహాభారతాది ప్రాచీన గ్రంథములందు ఒకరిని వెనుక నీశ్వరుండ దవిశ్వాసముగల వాక్య మొక్కటియు సాంఖ్యమునుగూర్చి చెప్పబడి కన్పట్టలేదు (ప్రాంక్లిన్ ఎడ్గెర్టన్ అమెరికన్ జర్నల్ అఫ్ ఫైలాలజీ ౧ ౧ పుట) దేవుడు లేడను సాంఖ్యమునకును ద్వైతాస్తిత్వమును చెప్పు యోగమునకును భేదము నగ్గడించినదని మ॥భా॥ ౧౨,౧౧౦ ల చెప్పబడినది ఎడ్గెర్టన ఈ భావమును ఖండించినాడు కాని ౨౬ తత్త్వములను జెప్పిన సాంఖ్యమునకును, ౨౫ తత్త్వములనుజెప్పిన సాంఖ్యమునకును భేదమును జెప్పిన మ॥ భా॥ వాక్యములను ద్రోసివుచ్చుట నర్థము కాదు రెండవ సాంఖ్యమును ద్వైతమునుగూర్చి యుదాసీనత చూపును (౧౨ ౩౦౦) గాని మ॥ భా నిరీశ్వర సాంఖ్యము నంగీకరించ దన్నమాట నిజ ము

ప్రకృతియు స్వతంత్ర తత్త్వములుగావు, అవి యీశ్వరుని భిన్నరూపములు, అశ్వఘోషుని బుద్ధచరితమందు, ఆస్తికసాంఖ్యభావములు గల బుద్ధుని పూర్వగురువైన 'అరాడు'నితో బుద్ధుని సమావేశము వర్ణింపఁబడినది పురాతన సాంఖ్యతత్త్వ ముపనిషత్తులకుఁ జెందిన విశిష్టాద్వైతముతో సాదృశ్యముగల వాస్తవికాస్తికత్వమని చెప్పుటకుఁ బ్రబలాధారము లున్నవి ఇట్టి సాంఖ్య ముపనిషద్భావానుగుణ్య మని చెప్పవీలగును గాని, పురుషనానాత్వమును, ప్రకృతిస్వతంత్రతను ప్రతిపాదించి, పరమపురుష ప్రశంసను సంపూర్ణముగ విడిచిన సాంఖ్యము నట్లు చెప్పరాదు సాంఖ్యతత్త్వము ల్ప్రాప్తికరమైన దగుటకు వలయు పరమపురుషభావము నెట్లు సాంఖ్యము విడువ గలిగిన దనునది ప్రశ్న బౌద్ధమతారంభకాలమువరకును సాంఖ్యమొక విశిష్టవ్యాప్తి గాంచినతత్త్వముగా వికసించి యుండలేదు బాహ్యప్రపంచము నిజము గాదని బౌద్ధులు నిశ్చయప్రకటన చేయఁగాఁ, బ్రకృతిపురుషులు యథార్థాస్తిత్వము గలవని, హేతువిధానముచే సాంఖ్యతత్త్వము నిరూపించి, బౌద్ధవాదము నెదుర్కొనెను కేవల హేతువాదముపై నాధారపడవలసివచ్చిన సందర్భములో దైవాస్తిత్వమును నిరూపించు హేతుసామగ్రి లేదని చెప్పవలసి వచ్చినది

౩—సారస్వతము.

అన్ని సంప్రదాయములు సాంఖ్యతత్త్వప్రవక్త కపిలుఁడని యంగీకరించినది ౧ అతఁడు బ్రహ్మపుత్రుఁడని కొందఱును,౨ విష్ణ్వవతార౩ మని కొందఱును, మఱికొంద రగ్ని దేవత౪ యొక్క యవతారమనియుఁ జెప్పెదురు ఇవన్నియుఁ బురాణగాథలు, ఒకటి మాత్రము

---

౧ శ్వే. ఉ. ౫. ౨, పో. చూ. మ॥భా॥ మోక్షధర్మము

సాంఖ్యస్య వక్తా కపిలః పరమర్షిః పురాతనః।

హిరణ్యగర్భో యోగస్య వక్తా నాన్యః పురాతనః॥

౨ మ॥భా॥ ౧౨, ౩౪౦ ౬౭ రామాయణము ౧ ౪౦

౩ భాగవతము ౩, ౧౪ ౩౬ ౨, ౭

౪ ౧౦ ప్రా ౯ ౯, ౧

నిశ్చయము, కపిలుఁ డను నొక చారిత్రక పురుషుఁ డుండి యుండె ననియు సాంఖ్యతత్త్వము నాతఁడు కల్పించె ననియుఁ జెప్పనగును బుద్ధునికిఁ ౧ పూర్వశతాబ్ది మాతని కాలమనుటలో విశేషవ్యత్యాసము లేదు కపిలుఁడు రచించెనని తలఁపఁబడు సాంఖ్య ప్రవచనసూత్రమును, తత్త్వసమాసము నాతఁడు రచించె ననుట కాధారము లెవ్వియును లేవు ఈశ్వరకృష్ణుఁడు తన కారికలోఁ దాను కపిలశిష్య పరంపరలో ఆసురి, పంచశిఖుఁడు మున్నగువారి వెనుకవచ్చిన వానిఁగాఁ జెప్పుకొనును ౨ ఈ యాసురి శతపదబ్రాహ్మణములోని ఆసురియే యైనచో, క్రీ పూ 600 ప్రాంతమువాఁడై యుండవలెను పంచశిఖుఁడు క్రీ వె ప్రథమశతాబ్దమునకుఁ జెందియుండవచ్చునని గార్బె భావించెను మనకు లభించిన యల్పవాక్యసాక్ష్యములనుబట్టి, యాతఁడు గుణత్రయ సిద్ధాంతమును విశ్వసించెనని తెలియుచున్నది పురుషులు ౩ అణుపరిమాణముగల వారని నమ్మి, ప్రకృతిపురుష సంబంధమునకుఁ గారణము కర్మ కాక అజ్ఞాన మని నిశ్చయించెను ౪

ఈశ్వరకృష్ణుని సాంఖ్యకారిక మనకు లభించినవానిలోఁ బ్రాచీనమైనదియు, సుప్రసిద్ధిగాంచినట్టియు శాస్త్రగ్రంథము ౫ దీనినామమును బట్టియే యిది ప్రథమగ్రంథముకాదని స్పష్టము వార్షగణుఁ డనువాని గ్రంథమును వింధ్యవాసుఁడు తిరిగి రచించె నని యొక చైనాసంప్ర

౧) స్వతంత్రముగా సాంఖ్యము ప్రాచీనతమమైనదని వింటర్‌నిట్జు అభిప్రాయమైయున్నది (హిస్టరీ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ పుట ౨౩౪) సాంఖ్యయోగము అతిసనాతనములైనవని మహాభా చెప్పును శాంతిపర్వ ౧౨ ౧౩౭౧

౨) సాం కా ౭౦ మాఠరవృత్తి ననుసరించి (౧౭ ౨౦౦ ౧౪-౧౫) కపిలు ననుసరించినవారు, అసురి పంచశిఖుఁడు, గార్గ్యుఁడు, ఉలూకుఁడు చైనాసంప్రదాయము ననుసరించి, యొకపంచశిఖ కణాదశిష్యుఁడు, ఇతఁడు పంచశిఖుఁడుగాఁడని స్పష్టము చూయుఁడు వైశేషిక ఫిలాసఫీ పుట ౭౦, మా భా లో జనక పంచశిఖ సంవాద మొకటి గలదు కొన్ని యాతని భావములు యోగభాష్యమునందు దాహృతములు

౩) సాం ప్ర భా ౧, ౧౨౭

౪) యో భా ౧, ౩౬

౫) సాం ప్ర భా ౬ ౬౮

దాయము చెప్పుచున్నది. కారికా గ్రంథకర్తయే¹ వింధ్యవాసుఁడైనచో మనకుఁ దెలియని యొక పూర్వగ్రంథాధారముచేఁ గారిక రచింపఁబడెనని చెప్పవలెను.² అది క్రీ. వె. తృతీయశతాబ్దమునకుఁ జెందిన గ్రంథము.³

గౌడపాదుఁ డీ కారికపై నొక భాష్యమును రచించెను. మాండూక్యోపనిషత్తుపైఁ గారిక రచించిన గౌడపాదుఁ డితఁడగునో కాదో శంకింపవలసియున్నది, ఏలన, రెంటిభావములకు భేదము విశేషముగా నున్నది.

---

౧) వింధ్యవాసుని ఈశ్వరకృష్ణుని గౌరవనామ మని తకాకుసు చెప్పెను (జె. ఆర్. ఎ. యస్. ౧౯౦౫) గుణరత్నుఁడు భిన్ననామములని భావించెను (తర్కరహస్యదీపికా॥ పు. ౧౦౨, ౧౦౪).

౨) సాంఖ్యశాస్త్రములోఁ గొంతభాగమె మనకు లభించె ననియు కాలవశమునఁ గాలగ్రస్తమైనదనియు భాగవతము చెప్పినది. సాంఖ్యగ్రంథము లనేకములు కాలగర్భమున నశించినవని విజ్ఞానభిక్షువు చెప్పెను (సాంఖ్యప్రవచనభాష్యము, ఉపోద్ఘాతము). సాంఖ్యకారికలోని చివరశ్లోక మిట్లున్నది. ఈ డెబ్బదిశ్లోకములలోను షష్టితంత్ర మంతయుఁ జెప్పఁబడినది. ఇందు ఉపాఖ్యానములును, వివాదవిషయములును విడువఁబడెను. ఈ శ్లోకము ప్రక్షిప్తమని స్పష్టము. ఏలన దీని ప్రథమ భాష్యకారుఁడైన గౌడపాదాచార్యుఁ డీ శ్లోకమును స్మరింపలేదు. గుణరత్నుఁడు షష్టితంత్రోద్ధారమును స్మరించెను. ఆసురి దీనిని వ్యాప్తికిఁ దెచ్చెనఁట. పంచశిఖుఁడు దీనిని నాస్తిక మొనర్చి, కపిలునికిఁ గర్తృత్వ మాపాదించెను. దాని విషయమునుగూర్చి స్పష్టముగా నేమియుఁ జెప్పఁజాలము. షష్టితంత్ర మనఁగా నొక గ్రంథము కాదనియు అరువది విషయముల ప్రణాళిక యనియు వాచస్పతియు, నారాయణుఁడును జెప్పినారు. జైనుల అనుయోగద్వార సూత్రమునఁ జెప్పఁబడిన షష్టితంత్రమునకు నదియె యర్థము కాదగును. అహిర్బుధ్న్యసంహిత ననుసరించి (౧౨-౨౦) సాంఖ్యము ౬౦ విభాగములు గల ఆస్తిక గ్రంథమనియు, ప్రకృతినిగూర్చి ౩౨ భాగములు వికృతినిగూర్చి ౨౮ భాగములును నున్నవనియుఁ జెప్పఁబడెను. తన తత్త్వకౌముదిలో (పు. ౩౨) వాచస్పతి రాజవార్తికమునుండి యొక వాక్యము నుదాహరించెను. ప్రకృతి, దాని యేకత్వము, దానికిఁ బురుషునికి భేదము మున్నగు నరువది విషయములనుగూర్చి చెప్పుటచే దీ షష్టితంత్రమని పిలువఁబడెనని యిందుఁ జెప్పఁబడెను. షష్టితంత్రకర్త పంచశిఖుఁడని యొక జైన సంప్రదాయము వార్షగణ్యుఁడని మఱి కొందఱుచెప్పిరి. చూ. భామతి ౨-౧-౩.

౩) పరమార్థుఁడను బౌద్ధసన్యాసి (క్రీ. వె. ౬వ శతాబ్దము) దీనిని చైనాభాషలోనికి అనువదించి, దానికొక భాష్యము వ్రాసెను. కారికనుండి రెండుశ్లోకము లుదా

అతఁడు వాచస్పతికిఁ బూర్వుఁడు గావున క్రీ వె ౮ వ శతాబ్దమునకుఁ జెందినవాఁడు కావచ్చును ౧ వాచస్పతి వ్రాసిన సాంఖ్యతత్త్వకౌముది (క్రీ వె ౯ వ శతాబ్దము) యొక్క సువిదితగ్రంథము నారాయణుని సాంఖ్యచంద్రిక గౌడపాద భాష్యముపై నొక వృత్తియై యున్నది

కపిల కృతమని ౨ చెప్పఁబడిన సాంఖ్యప్రవచనసూత్ర మధ్యాయషట్కముగలది మొదటి మూఁడధ్యాయములును సాంఖ్య సిద్ధాంతములను వివరించును, చతుర్థమునందు సూత్రములను వ్యక్తీకరించు నుపాఖ్యానములుగలవు, పంచమాధ్యాయము విమర్శాఖండనములు గలది, షష్ఠాధ్యాయము విషయసంగ్రహ పునరుద్ఘాటనముతో నుపసంహ

హరించిన వసుబంధునికి వింధ్యవాసి పూర్వుఁడని చైనా సంప్రదాయము చూ యమ్, వైశేషికఫిలాసఫీ కీత్ చెప్పినట్లు వింధ్యవాసుఁడు కారికాకర్తయో (సాంఖ్యము, పు ౩౦ బి యల్ ఎ పు ౫౪౮ కర్మమీమాంస పుట ౫౯) లేక బెల్వల్కర్ చెప్పినట్లు భాష్యకారుఁడో (భండార్కర్ కమ్మెమొరేషన్ వాల్యూము, పు ౧౭౫-౧౭౮) తెలియదు కాని, ఈశ్వర కృష్ణుఁడు క్రీ [illegible] వ శతాబ్దమునకుఁ జెందిన వసుబంధునికిఁ బూర్వుఁడు కాళిదాసే యీశ్వర కృష్ణుఁడని స్వప్నేశ్వరు డనినాఁడు ఈశ్వరకృష్ణనామ్నా కాళిదాసేన కృతాః కారికాః చూడు హాల్ ఎరచిత నాట్యసారము పు [illegible] ఈశ్వర కృష్ణుఁడు నాస్తికవాది యని స్పష్టముగాఁ జెప్పవచ్చును కారికలో ౭౦ శ్లోకములుగలవని చెప్పఁబడినను మనకు లభించినవి ౬౯ మాత్రమే సాంఖ్యకారిక ౬౧ పై గౌడపాద భాష్యము ననుసరించి, పోయిన శ్లోకము నిట్లు కల్పింప తిలకు ఁడు యత్నించినాఁడు

> కారణం ఈశ్వరమేకే బ్రువతే కాలం పరే స్వభావం వా,
>
> ప్రజాః కథం నిర్గుణతో వ్యక్తః కాలస్వభావశ్చ

గౌడపాదభాష్యమున కిట్టి శ్లోకము మూలమై యుండనోపును కాని నాస్తిక భావము నుగ్గడించెను గాన గ్రంథముతో విడిచివేయఁబడి యుండవచ్చును

౧) సాంఖ్యకారికనుగూర్చి రచితమైనది మాఠరవృత్తి గౌడపాదుని భాష్యము దీని సంగ్రహమేయని చెప్పఁబడెను కాని సామాన్యముగా మొదట భాష్యమును తరువాత వృత్తియు వచ్చుచుండును సాంఖ్యకారికలోని చివరి మూఁడుశ్లోకములపై వ్యాఖ్యచేసిన కారణముచే మాఠరవృత్తి భాష్యానంతర విరచితమే చూ భండార్కరు కమ్మెమొరేషను వాల్యూము

౨) తత్త్వకౌముదీప్రభలో స్వప్నేశ్వరుఁడు సాం॥ ప్ర॥ సూ॥ పంచశిఖునదనియు కపిలుఁడు దానిని వ్యాప్తికి దెచ్చెననియుఁ జెప్పెను చూ హాల్॥ సాంఖ్యసార ము పు ౧

థము చేయును మాధవుని సర్వదర్శనసంగ్రహము దీనిని స్మరింపమియు, సాంఖ్యకారికపైఁ గల దన భావముల నాధారముచేసి చెప్పుటయు ని కారణములచే నిది క్రీ వె ౧౪-వ శతాబ్దమునకుఁ జెందినదని చెప్పుచున్నారు ౨ కారిక కేవలద్వైతమును వివరింపగా, ద్వైవాస్తిత్వము నెడ మాత్రము కొంత సౌమ్యభావమును ప్రకటించెను అనిరుద్ధుని సాంఖ్యసూత్రవృత్తి ౧౫ వ శతాబ్దమునకును మహాదేవుని సాంఖ్యసూత్రవృత్తి సారము ౧౬ వ శతాబ్దమునకును, జెందినవనిచెప్పవచ్చును నాగేశుని లఘుసాంఖ్యసూత్రవృత్తికిఁ బ్రాధాన్యము లేదు సాంఖ్యప్రవచనసూత్రమునకు విజ్ఞానభిక్షు విరచితమైన సాంఖ్యప్రవచన భాష్యము (క్రీ వె ౧౬౦౦)సుప్రసిద్ధమైనది సాంఖ్యమునకును, ఆస్తిక వేదాంతమునకును భేదములను జాలవరకుఁ దగ్గించుట కితఁడు ప్రయత్నించెను ఈతని దృష్టిలో నద్వైత వేదాంత మాస్తిక వేదాంతవిరుద్ధము విజ్ఞానభిక్షు వింకను సాంఖ్యసారము ౨ యోగవార్తికము, యోగసారసంగ్రహము, విజ్ఞానామృత మను బ్రహ్మసూత్ర భాష్యమును రచించెను

---

౧) గుణరత్నుఁడు (క్రీ వె ౧౪-వ శతాబ్దము) దీనిని స్మరించియుండలేదు మఱియు దానిపై భాష్యము క్రీ వె ౧౬-వ శతాబ్దములో వెలువడినది సూత్రము పూర్వగ్రంథమైనచో నేల దానిపై భాష్యమొకటి పూర్వవిరచితము కాలేదను విషయము దురూహ్యమగును అది యితరతత్త్వము లన్నిటిని స్మరించినది వాచస్పతి కది తెలియదు ౧౧-వ శతాబ్ది ప్రథమభాగములోఁ దన గ్రంథమును రచించిన అల్బెరూని, యీశ్వరకృష్ణ గౌడపాదుల గ్రంథపరిచయమును జూపెను గాని, సూత్రపరిచయ మాతనికి లేదు

౨) పోల్చు గార్బే : ' ముఖ్యముగా, సూత్రకర్త, యీశ్వరవాదము ఏక బ్రహ్మసిద్ధాంతము, బ్రహ్మానందస్వరూప విషయము, బ్రహ్మలోకప్రాప్తివాదము మున్నగువానికి సాంఖ్యతత్త్వము సంపూర్ణవిరుద్ధముకాదని ఋజువు చేయుటకు వ్యర్థప్రయత్నము చేసినాఁడు (చూ ౧, ౯౫, ౧౫౪ ౫,౬౪ ౬౮, ౧౧౦ ౬, ౫౧, ౫౮, ౫౯) సాంఖ్యసూత్రము వేదాంతసంపర్కము గలిగిన ఫలితములను స్పష్టముగాఁ జూపుచున్నది, ౪,౩ సూత్రము వేదాంత సూత్రము ౪, ౧, ౧౨ తోఁ బ్రతిమాటలోను సరిపోవును ౫,౧౧౬ లో వేదాంతశబ్దము బ్రహ్మరూపతయనియే వాడఁబడినది గార్బే ప్రకటించిన సాం॥ప్ర॥ భా॥ పు ౧౧

౪—కారణధర్మము

ప్రకృతిపురుషుల ద్వైతమును నిర్ణయించిన సాంఖ్యతత్త్వము యొక్క హేతువాదమును మనము పరిశీలింపవలసియున్నది. కారణ ధర్మము ననుసరించి ప్రకృతి యున్నదని సాంఖ్యము స్థాపించినది.

కార్యము దాని కారణమందుఁ బూర్వమే యుండు ననునది సాంఖ్య తత్త్వ ప్రధాన సూత్రములలో నొకటై యున్నది. కార్యము సూక్ష్మ రూపములోఁ గలిగియుండునదే కారణమని సాంఖ్యము నిర్వచించి, దానిని సమర్థించుటకీ దిగువ చెప్పిన యాధారములను జూపెను ౧ (౧) లేని దెట్టి ప్రవృత్తికిని విషయము కాఁజాలదు. గగనకుసుమ ముత్పత్తి కాదు. లేని దెన్నఁడు నుండఁ జాలదు. వేయిమంది చిత్రకారులైనను నీలిమనుండి పసిమిరంగును సృజింపలేరు ౨. ఒక ద్రవ్యము తదాధార భూతమైన పదార్థమునుండి వేఱుకాదు. (౩) ద్రవ్యరూపము దాల్చుటకుఁ బూర్వము పదార్థరూపములో నది యున్నది. దీని నంగీకరింప కున్నచో, నేది దేనినుండియైన నుదయింపవచ్చును. (౪) దేనికిశక్తి యున్నదో దానికే కారణ సామర్థ్య మున్నది (౫) కార్యము కారణ తుల్య స్వభావముగలదే. స్వభావముచే వస్త్రము దారములకు వేఱైనదికాదు.

అన్యోన్యము భిన్నములైన ద్రవ్యములకుఁ గారణ సంబంధ ముండజాలదు ౩. వికాసమనగా నదివఱకే సూక్ష్మరూపముగా నున్నది లేక అంతర్నిహితమై యున్నదే, యావిష్కృత మగుట లేక అరిస్టోటల్ మాటలలో, నవ్యక్తమైనది వ్యక్తమగుట, హెగెల్ భాషలో నస్ఫుట ముగానున్నది ప్రస్ఫుట మగుట. దీనికి శాస్త్రాధారమును గలదు ౪. ఈ సత్కార్యవాద సిద్ధాంతము ననుసరించి, కార్యకారణము లొకే వస్తువు యొక్క వ్యక్తావ్యక్తరూపములు. ఉత్పత్తి యనఁగా నుద్భావమును,

---

౧) సాం కా ౯

౨) నహినీలమ్ శిల్పిసహస్రేణాపి పీతంకర్తుం శక్యతే (తత్త్వకౌముది పు ౯)

౩) చూ తత్త్వకౌముది పు ౯

౪) ఛాం ఉ ౬ ౨, ౨ భగవద్గీత ౨, ౧౬

నాశన మనఁగా అనుభావము లేక కారణరూపములోని కదృశ్యమగుటఁ సంపూర్ణ నాశన మనునదిలేదు భూతభవిష్యదవస్థలు నశింపలేదు, యోగులు వానిని దర్శింపఁగలరు ౨ ఆవిర్భావ తిరోభావ సిద్ధాంతమును సాంఖ్య మంగీకరించును

కారణకార్యములు భిన్నదశలు, కావున నొక దానికొకటి వేఱైనవి, ౩ కాని యీ భిన్నత మన వ్యావహారికావసరములచేఁ జూపట్టునది ఘట ముదకమును భరించునుగాని, మృత్తిక కాదు ఉపాదానకారణమును, కార్యమును మూలములో నొకటే యైనను, నవి వ్యవహారములో భిన్నప్రయోజనముల నిచ్చునుగావున భిన్నములు మూలములో నేకత్వము, వ్యవహారములో భిన్నత్వమును గలవు సాంఖ్యము ననుసరించి కారణములు రెండు రకములు సూక్ష్మస్థూల కారణములు, స్థూల కారణము కార్యమం దుండును, సూక్ష్మకారణము బాహ్యమునుండి తన ప్రభావమును జూపును కార్యము కారణములో నున్నను కారణస్థితి నుండి దాని నావిష్కరించుట కింకొక శక్తి యవసరము నువ్వులను మర్దించినఁగాని నూనె రాదు, ధాన్యమును దంచినఁగాని బియ్యము రావు సహకారశక్తి లోపించినయెడలఁ గార్య ముత్పత్తి కాదు ౪ కార్యము కారణమందు సూక్ష్మరూపములోనున్నను, నది వెంటనే యావిష్కృతము కాదు అవ్యక్తమైనది వ్యక్త మగుటకు గల యవరోధములను దొలఁ

---

౧) సాం ప్ర సూ ౧ ౧౨౦-౧

౨) సాం ప్ర సూ ౧ ౧౨౨

౩) కారణకార్య విభాగాత్ (సాం కా ౧౫)

౪) ఈ సహకార కారణములను గూర్చి వ్యాసుఁ డుదాహరణముల నిచ్చి యున్నాఁడు. పెక్కు పొలములున్న యజమాని, యిదివరకే నీటితో నిండియున్న యొక పొలమునుండి నీటి నితరక్షేత్రములకుఁ బ్రవహింపఁ జేయఁగలఁడు ప్రతిక్షేత్రమునకు మొదటినుండి నీటిని దే నవసరములేదు పొలములోని మొక్కలన్నిటికి నీటి నొకే వ్యక్తి తీసికొని పో నవసరములేదు నీటికాలువలో నడ్డుగానున్న మట్టిని, పొలములో నాటంకముగానున్న కలుపును దొలఁగించుటచే జలము తన సహజశక్తిచే నన్ని పరిమొక్కల బ్రవేశ్కకును బ్రవహించును ఉపాదానకరణములకు సహకార మొనర్చు నిమిత్తకారణ వ్యాపారమిట్లుండును " (యోగభాష్యము , ౩)

గించునదే సహకారశక్తి ఈ సహకారశక్తులు, దేశము, కాలము, రూపములేక ద్రవ్యాకార ౧ విశేషము నని వ్యాసుఁడు వచించెను ఒక శిలనుండి మొలక బయలుదేరదు ౨ కార్యములు రెండువిధములు, పాల నుండి వెన్నతీయుట సామాన్యకార్యము, సువర్ణమునుండి యొక యాభరణముచేయుట, పదార్థమంతయు నూతనాకృతి వహించుట ఒక వస్తుగుణము మారినచో ధర్మపరిణామ మగును సూక్ష్మరూపము స్థూలముగా నావిష్కృతమగుట కేవలబాహ్యలక్షణ పరిణామము కాలము వలన వస్తువులోఁ గలుగు మార్పును అవస్థాపరిణామ మందురు ౩ సర్వ దేశములందు సర్వకాలములందు మార్పు జరుగుచునే యున్నది ఒకే ప్రవాహములో మనము రెండు సారులు ప్రవేశింపలేము, ఏలన నందలి యుదకము రెండు క్షణములలో నొకటి కాదు ౪ అదేవిధముగా నొకే వ్యక్తి రెండుసారులు ప్రవాహములోఁ బాదము లుంచలేఁడు, ఏలన నొక క్షణ ములోని వ్యక్తి రెండవ క్షణములో మాఱినాఁడు బాహ్యాభ్యంతరములైన సర్వద్రవ్యావస్థలు నీ పరిణామ నియతికి వశములై యున్నవి పరిణామ విధానము ననుసరించి, పూర్వోత్తరసంబంధముచేఁ గారణధర్మమును ౫ మానవమానసము కల్పించినది

౫—ప్రకృతి

నిత్యపరిణామశీల మగు ననంతవిషయ సంపుటియైన ప్రకృతి స్వరూపమున కర్థము చెప్పుటకు సాంఖ్యము యత్నించినది అనంత

౧ యోగభాష్యము ౩, ౧౪

౨ సాంఖ్యతత్త్వము ననుసరించి సకలవస్తువులు ప్రకృతిభిన్నరూపములే కావున, నొక కార్యము కారణకములుగా నున్నవానిని దొలఁగింపఁ గలిగినచో, నేకార్య మేకార్యముచేనైన నుదయింపవచ్చును, ఒక శిలలోని యణువులొక మొలక యందుండి పుట్టుట కాటంకములని తోఁచినచో, దైవ సంకల్పముచే నట్టియాటంకములు తొలఁగఁ గలవు

౩) యోగభాష్యము, ౩, ౧౩

౪) సాం॥ ప్ర॥ సూ॥ ౧ ౧౨౭

౫) బుద్ధిచరి[illegible]

దశలలోనున్న భౌతికపదార్థ రూపములు, సూక్ష్మపదార్థ సంజాతములై, ప్రకృతి మూలస్వరూపావిష్కరణము నందుచున్నవని సాంఖ్యము చెప్పినది సర్వకార్యములు కారణ గర్భితములై యున్నయెడల, నన వస్థాదోషము లేకుండ నుండవలె నన్నచో, నాదికారణ మొకటి యుండ వలెను కారణధర్మమునుండి, వస్తుప్రపంచమునకు మూలరూపము నాధారమునైన దవ్యక్త ప్రకృతి యని యది వచించెను ప్రకృత్యస్తి త్వమును సాంఖ్యకారిక యిట్లు స్థాపించెను ౧ (౧) పృథగ్వస్తువులు ఎరి మాణములోఁ బరిచ్ఛిన్నములు ఏది పరిచ్ఛిన్నమో యది దానికి బాహ్యమైన వేఱొక వస్తువుపై నాధారపడును కావున విశ్వాధారమైనది పరిచ్ఛిన్నవస్తువు కాఁజాలఁదు (౨) సర్వ పృథగ్వస్తువులు వ్యాప్తిలక్షణ ములు గల వగుటచే నివన్నియు నొకే మూలాధారముగలవని సూచిం చును భిన్నవిషయములు పరస్పరము సంపూర్ణముగా వేఱైనవని సాంఖ్యము విశ్వసింపదు (౩) ఒక ప్రవృత్తిధర్మము వస్తుపరిణామములో వ్యక్తమగుచున్నది పరిణామధర్మము పరిణామదశలలో నే యొకదశ యును గాఁజాలదు అది వివిధదశలకు సతీతము నంతర్గతము కూడనై యున్నది (౪) కార్యకారణములకు భేదము గలదు అందుచేఁ బరిచ్ఛి న్నము పరాధారసహితము నగు జగత్తున కదియే కారణమని చెప్పఁ జాలము (౫) జగత్తున కేకత్వము సుస్పష్ట మగుటచేఁ దత్కారణము నేకమని సూచించును అల్పతమరూపమునుండి యధికతమ రూపము వఱకు జగత్తులో నవిచ్ఛిన్నత గలదని సాంఖ్య విశ్వాసము వస్తువుల యుత్పత్తియు, విలయము నొక క్రమవిశిష్టతఁ గలిగియున్నవి ప్రపంచము తత్కారణమైన ప్రకృతియొక్క పరిణామమని చెప్పఁబడెను ప్రతివస్తువు దాని నుత్పత్తిచేయు కారణమునకుఁ గార్యము, ఏలన శూన్యమునుండి శూన్యమే సంభవించును కార్యమునకంటెఁ గారణ మల్పమైన దైనచోఁ, గారణ ముత్పత్తిచేయని కార్యములోని భాగ మును శూన్య ముత్పత్తిచేసి యుండవలెను అందుచేఁ గారణము కార్యముకంటె నధికమో, సమానమో కావలెను డేకార్టే మాటల నుపయో గించినచోఁ గార్యములోని యర్థమును, విలువయు యాథార్థ్యమును

౧) సాం॥ కా॥ ౨౬ ౧౬

బరమకారణములో సమగ్రముగా నుండవలయునని సహజమైన హేతు జ్ఞానము వెల్లడించును ఏది మూలరూపములో నంతర్నిహితమై లేదో యది యెన్నఁడును గార్యరూపమున నావిష్కృతము కాఁజాలదు ౧ ప్రతికార్యమున కొక కారణ మున్నను, ప్రకృతికిఁ ౨ గారణము లేదు ప్రకృతి సర్వకార్యకారణమని కార్యములవలనఁ దెలియుచున్నది ౩ అది ప్రధాన మనఁబడును, ఏలన సర్వకార్యములు దానిపై నాధారపడి యున్నవి ౪ అది బ్రహ్మ యనఁబడు, ఏలన నది పెంపొందును ౫ మాయ యనఁబడు ఏలన నది పరిమాణమును నిర్ణయించును భిన్న ద్రవ్యము లందుండి జనించును గావున నది యాదిమూర్తి యనఁ బడును ప్రకృతి లేక యనాత్మనుండి పురుషుఁడు లేక ఆత్మ సంభ వించెననుట సాధ్యముకాదని సాంఖ్య నిశ్చయము

వస్తువులు కారణజన్యములు, ప్రకృతి కారణరహితము వస్తువులు పరాధీనములు, ప్రకృతి స్వతంత్రమైనది వస్తువు లనేకములు, దేశకాలపరిచ్ఛిన్నములు, ప్రకృతి యేకము, సర్వవ్యాపి, నిత్యము నైనది ౬ వస్తువులు సంజ్ఞలు, వాని మూలకారణము నవి సూచించును ప్రకృతి కెన్నఁడును నాశనము లేదు, అందుచే దానికి పుట్టుక లేదు చేతనశక్తి అచేతన జగత్తున కుపాదాన కారణము గాఁజాలదు ఏలనఁ

౧) సాంఖ్య దేకార్టే చెప్పిన ముఖ్యోపాదాన కారణభేదము

౨ సాం॥ ప్ర॥ సూ॥ ౧ ౬౩

౩) సాం॥ ప్ర॥ సూ॥ ౧,౧౨౦ ౧౩౬

౪) ప్రధీయతే(సాం॥ ప్ర॥భా॥ ౧, ౧౨౫) లోకాచార్యుఁడిది సర్వపరిణామ ధారము కావునఁ బ్రకృతియనియు, సద్జ్ఞాన వ్యతిరేకము గావున నవిద్య యనియు, నానారూప సృష్టికారణము గావున మాయయనియుఁ జెప్పినాఁడు ప్రకృతి రిత్యుచ్యతే వికారోత్పాదకత్వాత్, అవిద్యా జ్ఞాన విరోధిత్వాత్, మాయా విచిత్రసృష్టికర్తృత్వాత్ (తత్త్వత్రయము పు ౪౮) సర్వభౌతిక రూపములకు నగోచరమైన మూలప్రకృతి యొకటున్నదని ప్లేటో భావించినాఁడు చూ టిమోరస్ పు ౨౪

౫) భగవద్గీత ౧౪ ౩

౬ సాం॥ కా॥ ౧౦ సాం॥ప్ర సూ॥ ౧,౧౨౪ మఱియుఁ జూడు, యో॥భా॥,౧౨, సాం॥ప్ర॥భా ౧౩౬

జైతన్య మెన్నఁడును జడపదార్థము కాఁజాలదు. పురుషునికి గర్తృత్వములేదు, అహంకారమే కర్త, ఏలన నదియు నొక యుత్పత్తిగల వస్తువే ౧

ప్రకృతి యగోచర పదార్థమగుట ముఖ్యవిషయము కాదు దృశ్యములు కాకున్నను, నిజము అని సువిదితములైన వస్తువు లెన్నియో గలవు. అతిసమీపాతిదూరవస్తువులు దృశ్యములు గావు ఇంద్రియ మానసికదోషములు, ఇతరద్రవ్యావరోధము, మనము చూడవలయు వస్తువులకంటె నెక్కుడాకర్షణము గల వస్తువు లుండుటయు, మన చూపును వ్యర్థ మొనర్చును ప్రకృతి సూక్ష్మమగుటచే నదృశ్యము ౨ వ్యాసుఁడు ప్రకృతినిట్లు వర్ణించెను "ఏది యెల్లప్పుడు నున్నదియు లేనిదియునో, దేనియం దెన్నఁడభావత లేదో యేది విశిష్టసంజ్ఞాహీనమో, అవ్యక్తమో, సర్వేంద్రాధారమో అదియే ప్రకృతి" ౩ జీవావసరముల గూర్చున ద స్తిత్వము గలదైనచోఁ బ్రకృతి లేనిదని చెప్పవలెను, కాని యా లేకుండుట చతురస్రచక్రమువలె లేకుండుట కాదు అస్తిత్వము గలదేదియు నశింపదు. వస్తువులు అవ్యక్తరూపములలోఁ బ్రకృతియం దున్నవి వస్తుజగత్తంతయు దాని యంతంతర్నిహితమై యున్నది గుణములు పరస్పరవిరోధములు గావు, అవియొకసమస్థితిలో నున్నవి, అది నివృత్తికాదు, అట్లు గోచరించు సమరసప్రవృత్తి, ప్రకృతి యొక వ్యక్తి కాక శక్తి యని చెప్పవలెను ఈ త్రిగుణ ౪ సామ్యావస్థ భౌతిక మానసిక రూపము లన్నిటి కాధారము అది శుద్ధసామ్యావస్థ ౫ మనకుఁ

---

౧) సాం॥ప్ర॥సూ ౬, ౫౪

౨ సాం॥ కా ౮

౩ నిస్సత్తాసత్తం, నిస్సదసన్నిరసద్ అవ్యక్తమలింగం ప్రధానం(యో భా ౨ ౧౯ సాం॥ ప్ర భా ౧ ౬౧

౪ సామ్యావస్థా సాం॥ ప్ర॥ భా ౧, ౬౧)

౫ బోధ్య రా॥ వే॥ ౧౦, ౯-

గలజ్ఞానము దృశ్యజ్ఞానమే ౧ యగుటచేఁ బ్రకృతియొక్కగాని, గుణములయొక్క కాని నిజస్వరూపము మనకుఁ దెలియదు దానికి శబ్దస్పర్శలు లేవు, ౨ వీని కతీతలక్షణములు మనకు సాధ్యములు గావు వ్యావహారికముగా నదియొక భావము లేక నామము, ౩ కాని యది సర్వసృష్టికిని బూర్వరూపమని గ్రహింపవలసి యున్నది ౪

ప్రపంచ మొక యేక పదార్థమునుండి జనించినదనియు, నట్టి పదార్థములోని సూక్ష్మాంశముల భిన్నసంయోగములచే భిన్నాకృతు లేర్పడిన వనియుఁ జెప్పు సాంఖ్యసిద్ధాంతమునకు భౌతికవాదమునకుఁ గొన్ని సామ్యము లున్నవి బాహ్యస్వరూపము ననుసరించి ప్రపంచ మొక యుపక్రమ వస్తుసముచ్చయమని మనకుఁ దోఁచును గాని, దాని కొక సహేతుకమైన స్వరూప మున్నదని నిరూపింపవలె నని సాంఖ్యమును భౌతికవాదమును గూడ యత్నించును రెండు నొక మూలపదార్థమున్నదనియు నది నిత్యము నవ్యయము నభేద్యము ననియు విశ్వసించును మన ప్రత్యక్షానుభవములో మనము చూచు నానా వస్తుపరంపర యొకే మూలపదార్థముపై నాధారపడియున్నదని చెప్పును. కాని, సాంఖ్యులప్రకృతి భౌతికవాదుల శుద్ధపదార్థమని చెప్పరాదు పురుషోత్పత్తికిఁ బ్రకృతికి శక్తి లేదనియు నట్లే ప్రకృత్యుత్పత్తికిఁ బురుషునకు సామర్థ్యము లేదనియు సాంఖ్యశాస్త్ర వేత్తలు గుర్తించినారు భౌతికవాదు లంగీకరింపరు గాని, సాంఖ్యవేత్తలు ప్రకృతి పరిణామమున కొక లక్ష్య మున్నదనియు "దాని వెనుక మన మెన్నఁ డెఱుఁగని వేఱొక ప్రపంచ కాంతిరేఖలు దానినుండి ప్రసరించుచున్న" వనియు నంగీకరింతురు సాంఖ్యులప్రకృతి కేవల

---

౧ షష్ఠితంత్రమునుండి వ్యాసుఁడొక శ్లోకము నట్లుదాహరించెను

"గుణానాం పరమంరూపం న దృష్టిపథం రోచతి॥

యత్తుదృష్టిపథం ప్రాప్తం తన్మాయేవసుతుచ్ఛకం

దీనిపై వాచస్పతి వ్యాఖ్య వ్రాయుచుఁ బ్రకృతి మాయ కాదు మాయవంటిదని చెప్పినాఁడు మాయేవ న తు మాయా

౨ సాం॥ ప్ర॥ భా॥ ౧ ౧౨౭ విష్ణుపురాణము ౧, ౨ ౨౧-౨౧

౩ సంజ్ఞామాత్రమ్ (సాం॥ ప్ర॥ భా॥ ౧ ౬౮)

౪ ప్ర=పూర్వము, కృతి=సృష్టి లేక ప్ర=అధికముగా, కృతి=చేత

మొక విశ్వవ్యాప్తమగు పదార్థముకాదు, అది యొక చేతన వ్యక్తియును గాదు, ఏలన, పురుషుఁడు ప్రకృతికి వేరని వారు చెప్పుదురు ప్రకృతి నుండి పంచస్థూలభూతములును జనించుటేకాక, సూక్ష్మములైన మానస రూపము లన్నియు నందుండి జనించుచున్నవి బాహ్యప్రపంచస్థితి కంతకు నదియే మూలాధారము సాంఖ్య మిట్టి సిద్ధాంతమును భౌతికశాస్త్ర పద్ధతిచే నిర్ణయింపలేదు తాత్త్వికపద్ధతిచేతనే యీ నిర్ణయమును జేసి నది పరిపూర్ణమైన యథార్థస్వరూపము నెన్నఁడు మార్పులేని ద్రష్టగాను, నిత్యమును మార్పుగల దృశ్యముగాను సాంఖ్యము విభాగించెను ఆ దృశ్య భాగమునకే ప్రకృతి మూలమైనది నిరంతరప్రవృత్తి మయ స్వరూపమైన జగద్వ్యాపారమునకు సంజ్ఞారూపమే ప్రకృతి ప్రకృతి తనకుఁ దెలియకుండఁగనే, సునిశ్చితలక్ష్యము నూహింపకుండగనే, యొక మహాప్రయోజనముకొఱకు నిత్యము క్రియాపరతంత్రమై నడచు చున్నది

౬ – గుణములు

ప్రకృతిపరిణామము తద్గర్భితమైయున్న గుణత్రయము వలన జరుగును ౧, ప్రకృతికార్యక్రమములనుఁబట్టి గుణత్రయాస్తిత్వ మూహింపఁ బడినది, కార్యమైన బుద్ధికి సుఖదుఃఖ విస్మయగుణము లున్నవి కావున దానికారణ మైనప్రకృతి కట్టి గుణము లుండియుండవలెను గుణములు దృశ్యవిషయములు గావు, వాని కార్యములవలన నవి యున్నవని మనము గ్రహించితిమి సత్త్వము మొదటి గుణము అది యాంత రంగికచైతన్యము మానవునికి సుఖానుభవరూపమున నావిష్కృత మగును సత్త్వశబ్దము 'సత్' అనఁగా 'నున్నది' యను పదము నుండి వచ్చినది చైతన్యమున కట్టి శక్తి కలదని చెప్పుదురు 'సత్' అనగాఁ బరిపూర్ణతయునియు నింకొక యర్థము, దీనివలన సుఖశ్రేయ ములను గలిగించునది సత్త్వమనియుఁ జెప్పుదురు సత్త్వము ప్రకాశ కత్వముగలది ౨ రెండవదైన రజస్సు సర్వప్రవృ[illegible]

---

౧) సాం॥ కా॥ ౧౬, ౨) సుఖప్రకాశలాఘవము

క్లేశమూలము నైనది. అత్యుత్కట సుఖానుభూతియు విశ్రాంతి లేని ప్రయత్నమును ౧ రజస్సు లక్షణములు, మూఁడవది తమస్సు, ప్రవృత్తి కవరోధమై, మాంద్యమును గల్గించునది, దీనివలన నజ్ఞానాలసత్వములు గల్గును. క్రమముగా సత్త్వ రజస్తమోగుణములకుఁ బ్రకాశ ప్రవృత్తి నియమములు ౨ లక్షణములై సుఖదుఃఖమాంద్య హేతువులగును. ఇవి పరస్పర సంపర్కముగలిగి, పరస్పర పోషకములై యుండును. ఈ మూఁడుగుణములును విడిగా నెన్నఁడు నుండవు. అవి దీపశిఖ, వత్తి, నూనెవలెఁ గలిసియుండును ౩ అవి ప్రకృతిలోని ప్రధానద్రవ్యములు, సర్వవస్తువులు గుణత్రయకల్పితములై యున్నవి ౪ వస్తుభేదమునకుఁ గారణ మొక్క గుణముయొక్క యుత్కర్షయే. ఈ గుణత్రయభావము మానసికావస్థా పరిశీలనాఫలితమే, అనుభవభేదమును బట్టి గుణభేద మేర్పడినది. సాంఖ్యకారికయొక్క కాలమునందే, యీ గుణములు ప్రకృతియొక్క ముఖ్యాంగములుగా గ్రహింపఁబడినవి ౫ అవి గుణము లనుటకుఁ గారణము ప్రకృతియొక్కటే ద్రవ్యము, గుణములందలి లక్షణములు, ఏ యొక ద్రవ్యపరిణామమందైనను గుణములు భిన్నావస్థలను దెల్పునవిగా గ్రహింపనగును. పొంగవలసిన రూపమును

---

౧ దుఃఖోపష్టంభకత్వ, ప్రవర్తకత్వ ములు తమస్సు మోహగురుత్వావరకత్వై॥ (తత్త్వకౌముది పు ౧౩)

౨ ప్రకాశక్రియాస్థితి శీలమ్। (యో॥ సూ॥ ౨, ౮)

౩ సాం॥ కా॥ ౧౩

౪ త్రిగుణాత్మకమ్॥

౫ శ్వేతా॥ ఉ॥ ౪, ౫ అజామేకాం లోహితశుక్లకృష్ణాం భాం ఉపనిషత్తునఁ జెప్పఁబడిన మూఁడురంగుల నిది స్మరించునని శంకరుఁడు చెప్పినాఁడు. సాంఖ్యవాది దీని కిట్లర్థము చెప్పునని శంకరుఁడిట్లు వ్రాసెను: ఈశ్లోకములోని లోహితశుక్లకృష్ణము లనగా రజస్సత్త్వతమములు, లోహితము రజస్సు ఏలన నది యెరుపుదనమును గలిగించి, అశాంతిహేతువై రంజింపఁజేయును. శుక్లము సత్త్వము ఏలన నది స్వచ్ఛత నిచ్చును. కృష్ణము తమస్సు ఏలన నది చీఁకటిని గలుగఁజేయును. ఈ మూఁడును మూలప్రకృతి గుణములు గావున నవి అజములు, పుట్టుక లేనివి. గుణములనుటకుఁ గారణమని యాత్మను బంధించునవి గుణములనఁగా రజ్జువు (సాం॥ ప్ర॥ భా॥ ౧, ౫౧)

సత్త్వమును, దానిని సాధించుటకుఁగల యాటంకములను దమస్సును, వానినిఁ దొలఁగించు శక్తిని రజస్సును దెల్పుచు రూపసిద్ధిహేతువు లగును సాంఖ్యసత్కార్య సిద్ధాంతము ననుసరించి యొక వస్తు వెన్నఁడును సృజింపఁబడదు ఆవిష్కృతినే పొందును వస్తూత్పత్తి యనఁగ నావిష్కృతియు, వస్తు వినాశ మనఁగా ననావిష్కృతియు నని యర్థము ఆవిష్కృత్య నావిష్కృతులు రెండును నిరోధకశక్తులుండుట లేకుండుటపై నాధారపడి యుండును ఆటంకములు లేనపు డొక వస్తు వావిష్కృతి నొందును ఒక వస్తువుయొక్క సత్త్వము లేక రూప మావిష్కృతి నొందును రజ స్సావిష్కృతి సాధనము, సత్త్వావిష్కృతి నిరోధకము తమస్సు ౧ సత్త్వతమస్సులు భావాభావాత్మకము లైనచో రెండింటికిఁగల సంఘర్షణముయొక్క రూపమైనదే రజస్సు ప్రతివస్తువు నకు లక్ష్యరూప మున్నది, ప్రస్తుతావస్థ దాని కాటంకమై తొలఁగింపవలసి యున్నది మొదటిది సాత్త్వికావస్థయు రెండవది తామసికావస్థయు నై యున్నది విజ్ఞానమునకు గోచరమగు రూపమును బొందుట సత్త్వముయొక్క ఆశయము సర్వమునకు నీ లక్షణములున్నవి కావున నివి ప్రకృతిలక్షణము లని పరిగణింపఁబడినవి ౨

---

౧ డాక్టరు సీల్ ఇట్లు వ్రాసెను ప్రతి దృశ్యమునకు నాధారము త్రిగుణాత్మకము మూలచైతన్యము, శక్తి, స్థూలరూపము ఇవి కలిసి సర్వవస్తువులను గల్పించును ఒక వస్తువుయొక్క సత్త్వము దానిని బుద్ధి గోచరరూప మొనర్చును సమష్టి బుద్ధి గోచరము కాని దేదియును లేదు కాని యిది గుణత్రయములో నొకటి దీనికి స్థూలత కాని, నిరోధకశక్తిగాని, క్రియాశక్తిగాని లేదు రెండవది తమస్సు ఇది జడ పదార్థము చలనమునకును, బుద్ధిప్రవృత్తికి నిరోధకమును, కాని చైతన్యమును, జడ పదార్థమును క్రియాశక్తిగలవి కావు రజస్సే వానియందు యత్నము నేయునది అవరోధములఁ దొలఁగించి, బుద్ధిలేక చైతన్యము తన కార్యములను నెరవేర్చుశక్తి నిది యిచ్చును (ది పోజిటివ్ సైన్సెస్ ఆఫ్ ది హిందూస్, పు ౪) ఈ యర్థవివరణములో సీల్ పండితుఁడు సాంఖ్య సిద్ధాంతమును వివరించుటకు బదులు సవరించుచున్నట్లు దోఁచును

౨) సర్వజగత్తునకు లక్షణమైన ప్రవృత్తికి దానిని నిరోధించుశక్తి వేరొకటి లేకున్నచో నర్థములేదని చెప్పఁబడెను అందుచే రజస్సులేక ప్రవృత్తి తమస్సు లేక మాంద్యమును సూచించును తమస్సు లేనిచో సర్వవస్తువులు నిత్యక్రియాగ్రస్తము లగును క్రియాశక్తివలన యోగ్యకాంక్ష సిద్ధి యున్నది కావున నందు సత్త్వమును నున్నది (తత్త్వకౌముది పు ౧౩)

సాంఖ్యగుణములు వైశేషికగుణములు కావు, వీనికి లఘుత్వము, ప్రవృత్తిమున్నగు లక్షణము లున్నవి ౧ విజ్ఞానభిక్షువు వీనిని సత్త్వరూపములనియు ౨ భౌతిక మానసికదోషముల నుదయింపఁజేయు నాంతరంగిక ప్రవృత్తులని ప్రాచీనోపనిషత్తు ౩ లును భావించెను నిర్మాణములో నిగుణము లతి సూక్ష్మము లని చెప్పఁబడెను అవి నిత్యపరివర్తనశీలములు సామ్యావస్థలోనైనను, నవి పరస్పరసంక్రమణము నొందుచున్నవి ౪ సామ్యావస్థ చెడకుండునంత కాల మీ మార్పులవలన వస్తుజగత్తులోఁ గార్యోత్పత్తి లేదు సామ్యస్థితికి విపర్యయ మేర్పడినప్పుడు గుణక్షోభమువలన నన్యోన్యసంఘర్షణ ఫలితముగాఁ బరిణామ మారంభమగును గుణముల పరస్పరవ్యాపార సంఘర్షణమువలన జగద్రూపవైవిధ్య ముదయించుచున్నది ఏ గుణ మే రూపమున నతిశయస్వభావము చూపునో యా రూపమున కా గుణాకృతి లభించును గాని, యితర గుణములందు లేదని తలఁపరాదు స్థాణువులైన జడపదార్థములలోఁ దమోగుణ మతిశయలక్షణమై యున్నది సత్త్వరజోగుణము లప్రధానములుగా నున్నవి చలనముగల వస్తువులలో రజోగుణ మతిశయమై, యితరగుణము లణఁగియున్నవి కావున సత్త్వరజస్తమోగుణము లని చెప్పినపుడు వానిని విడిగానున్న గుణములని యర్థము తీసికొనరాదు, దేనియందే గుణ మతిశయముగా నున్నదో దాని కా గుణము చెప్పఁబడెనని గ్రహింపవలెను ఈ గుణములు పరస్పరసహకారముచేఁ గార్యజగత్తు నుదయింపఁ జేయుచున్నను, నవి పరస్పరము సంయోగము నొందవు ఒక గుణముపై నొక గుణప్రభావము వలనఁగాని సాన్నిధ్యమువలనఁగాని యవి మార్పునొందుచుండును అవి పెంపొంది, కలిసి, విడిపోవుచుండును ఇతర గుణములు తీవ్రముగాఁ బనిచేయుచున్నను నేగుణము గాని తనసహజలక్షణము ను గోల్పోవదు ౫ ప్రకృతియు దానినుండి

---

౧) సాం॥ ప్ర॥ భా॥ ౧, ౬౧

౨) వాచస్పతియు సాంఖ్యకారికయ నీ యర్థమును జెప్పవు

౩) శ్వేతాశ్వతరమైత్రాయణి యుపనిషత్తులు

౪) సరూపపరిణామము

౫) యో॥ భా॥ ౨, ౧౮

జనించిన సకలమునకు నీ గుణము లున్నవి, అందుచే నవి విజ్ఞానహీనములై యున్నవి ఈ గుణములు తమలోఁ దమకుఁ గల భేదములను గాని, తమకుఁ బురుషునకుఁ గల భేదమును గాని తెలియుశక్తి లేనివి ఇవన్నియు దృశ్యములే, పురుషుఁ డొక్కఁడే ద్రష్ట

విజ్ఞానభిక్షు వీ గుణములనుగూర్చి వేఱొకవిధమును జెప్పినాఁడు అవి వ్యక్తుల నానాత్వము ననుసరించి, అనంతము లనియు సూక్ష్మతత్త్వము లనియు నాతని భావము ఈతని వాదము ననుసరించి, సర్వసామాన్యము లైన యీ గుణములు భిన్నసంయోగములచే భిన్నకార్యముల యుత్పత్తికి హేతువు లగుచున్నవనుట సమంజసము కాదు ఏలనఁ గొన్ని స్వల్పభేదముల ౧ కివి హేతువులను జూపఁజాలవు గుణముల రూపము లనంతము లైనను, వాని కన్నిఁటికినిగల సామాన్యలక్షణములచే లఘుత్వము మున్నగునవి– మూఁడువర్గములుగా విభజింపఁబడినవి ౨ సత్త్వాదులైన మూఁడు కారణద్రవ్యములలోఁ బ్రతిగుణమునకు ననేకవిశిష్టరూపము లున్నవి ౩ గుణములకు సృష్టిలయములు లేవు సూక్ష్మావస్థనుండి స్థూలాకృతి నొందుదశలో వివిధసంపర్క పరివర్తనములచే వృద్ధిక్షయములు, అల్పత్వానల్పత్వములు బాహ్యదృశ్యరూపముల కున్నను, ఆవిష్కృతానావిష్కృతములలో మొత్త మెన్నఁడును సమానముగా నే యుండును ఇది యంతయు ద్యూతక్రీడలో వలెనే జరుగును, పాచిక లన్నియు మార్పు లేనివే యైనను, నవి పడుస్థానముల ననుసరించి వానికి భిన్నార్థములు గలిగిన వగును మార్పు లన్నియు స్థానము, క్రమము, వర్గము, సంయోగ వియోగములలోనే చూపట్టును, నిత్యస్థితిగల మూలద్రవ్యము లెల్లప్పుడును గలసి విడిపోవుచుండును ౪

---

౧) సాం॥ ప్ర॥ భా॥ ౧౧౭

౨) సాం॥ ప్ర॥ భా॥ ౧ ౧౨౭

౩) సాం॥ ప్ర॥ ॥ ౧ ౧౨౭

౪) తత్త్వకౌముది పుటలు ౧౩–౧౬ తత్త్వవైశారది ౨, ౨౦ ౪, ౧౪–౧౮ యోగవార్తికము ౪ ౧౩–౧౪

౩—పరిణామము

ప్రకృతి మూలద్రవ్యము, దానినుండియే జగమంతయు నుత్పన్నమైనది. వ్యక్తస్వరూపములోఁ బ్రకృతి యనఁగా వ్యతిరేకశక్తుల సంయోగము మాత్రమే. సామ్యావస్థలో నన్నియు సంబద్ధములై యున్నప్పుడు ప్రవృత్తి లేదు. నివృత్తియే ప్రకృతియొక్క సహజావస్థ ౧. బాహ్యప్రవృత్తి లేకుండుటనఁగా, క్రియాశక్తిలోప మని తలఁపరాదు. ఆవిష్కరణలక్షణము లేక సత్త్వము, ప్రవృత్తి లేక రజస్సును, ఆవిష్కృతినిరోధకము, ప్రవృత్తిరహితము నగు తమస్సుచే నెదుర్కొనఁబడినవి. వ్యతిరేకశక్తుల సామరస్యమే ప్రపంచ మను మహోన్నతసూత్రమును సాంఖ్యము మనకుఁ బ్రకటించినది. ఏకము నభేదమునైనదేదియైన నెల్లప్పుడును ప్రవృత్తిపరతంత్రమైనఁ గావలయును లేదా నిష్క్రియాశూన్యమైనఁ గావలెను. ప్రకృతి సహజముగా సంఘర్షణము గలది కాదు, అందుచేఁ దప్పనిసరిగా నందు భేదమేయుండ నవసరము లేదు ౨. గుణసామ్యస్థితికి సంక్షోభము కలిగినపుడు, ప్రకృతికిఁ బ్రళయము కసంభవించి, యొక గుణమతిశయప్రాబల్యమై పట్టుదప్పి, పరిణామమారంభ మగును. పురుష ప్రభావముచేఁ బ్రకృతి పరిణామ మందును. పురుషుని యర్థసిద్ధికొఱకై త్రిగుణాత్మక విశిష్టరూపములోఁ బ్రకృత్యావిష్కరణము జరుగును ౪. ప్రకృతి యేకము, సర్వవ్యాపియును గావున సర్వవస్తువుల కదియే యాధారము, ఒక విధముగాఁ జూచినచో, సర్వవస్తువులకు సమానలక్షణము లుండవలెను. కాని, వస్తువు లన్నియుఁ బసలక్షణముల నొకేసారి ప్రదర్శింపవు. దేశకాలనిమిత్తముల ననుసరించి, సర్వవస్తుపరిణామ మొక నియతసూత్రప్రకారము జరుగుచుం

---

౧) యోగదర్శనము ౨,౧౯

౨) డా॥ స్పెన్సర్ ఫస్ట్ ప్రిన్సిపుల్సు పు ౧౫

౩) ప్రకృతినాశము

౪) త్రిగుణానాం అవస్థావిశేషాణా మాదౌ పురుషార్థతాకారణం భవతి (యో॥ భా॥ ౨,౧౯) దీనిపై వాచస్పతి వ్యాఖ్యానముగూడఁ జూడుఁడు

డును ౧ ఈ పరిణామ మెందు కిట్లు జరుగునో మనకుఁ దెలియదు ఈ న్నస్థితిని మనము గ్రహించవలెను సర్వవస్తుబీజ నిలయమగు ప్రకృతినుండి విజ్ఞానస్వరూపములు వాని విషయములు నావిష్కృతము లగుచున్నవి

ప్రకృతి పరిణామములోఁ బ్రథమోత్పత్తి గాంచినది మహత్తు ఇది జీవియొక్కబుద్ధి కాధారము మహత్తు సమష్టి బుద్ధిస్వరూపము, వ్యక్తిగతముగా దానినే బుద్ధియందురు బుద్ధిశబ్ద పర్యాయపదముల ననుసరించి, ధర్మజ్ఞాన వైరాగ్యైశ్వర్యములు వీనివ్యతిరేకములు బుద్ధి లక్షణములుగాఁ జెప్పఁబడుటచే మనస్సంబంధార్థమే దీనికి నిర్ణయింపఁ బడినట్లు తోఁచును ౨ కాని మహచ్ఛబ్దపర్యాయములుగా బ్రహ్మమున్నగు పదము లుండుటచే దీనికి సమష్టిస్వరూపార్థమును యుక్తమే యని తోఁచును ౩ బుద్ధి యనఁగా నశరీరి యైన పురుషునిఁగా భావింపరాదు సర్వ మానసిక వ్యాపారముల కాధారమైన సూక్ష్మశక్తియే బుద్ధి వస్తు వివేకము బుద్ధివలన మనకుఁ గలుగును బుద్ధినిశ్చయజ్ఞాననిర్ణయము చేయును తక్కిన యింద్రియము లన్నియు బుద్ధివశములై పని చేయును బుద్ధి యొక్కటి పురుషవశమై వర్తించును పురుషుఁడు బుద్ధిసహకారముచే సర్వానుభవములను గలిగి, తనకును బ్రకృతికినిగల భేదమును గుర్తించును

ప్రకృతిసంభూతములైన యితరవస్తువులవలెనే బుద్ధియు త్రిగు ణాత్మకము సాత్త్వికబుద్ధికి విధి నిర్వహణము, జ్ఞానము, రాగద్వేష శూన్యతయు నితర దైవగుణసంపత్తియుఁ గలవు, రాజసబుద్ధికిఁ గాము ములు లక్షణములు, తామసబుద్ధి కజ్ఞానాది సత్వములు గుణములు సర్వజీవు లీశ్వర ళ స్వరూపము లనియు రజస్తమోగుణములు జీవుల స్వతస్సిద్ధమైన యీశ్వరత్వమును మఱుగుపఱచుచున్నవనియు విజ్ఞాన

౧) పరిణామక్రమ నియమము

౨) మతి, ఖ్యాతి ప్రజ్ఞా, జ్ఞానమ్ ॥

౩) అనంతర వేదాంతమందు సమష్టిబుద్ధి హిరణ్యగర్భుని యుపాధిగాఁ గైకొనఁ బడెను

౪) ర ఏవ పురుష ఈశ్వర ఇల

భిక్షువు చెప్పినాఁడు[౧]. భూత సృష్టియు బుద్ధిసృష్టియు వేఱు, విపర్యయము, అశక్తి, తుష్టి సిద్ధియు బుద్ధిరూపములు. వీని కైబది రూపము లున్నవి[౨]. అవిద్యాఽస్మితాదు లగు నజ్ఞానరూపము లైదు, వీనిలో నొక్కొక్కదాని కెనిమిది రూపము లున్నవి. రాగము పదిరకములు; ద్వేషాభినివేశము లొక్కొక్కటియుఁ బదునెనిమిది తెఱఁగులు. అశక్తి యిరువదియెనిమిదిరూపములు గలది, నవరూపకము తుష్టి, అష్టవిధము సిద్ధి.

బుద్ధి నిత్యానిత్యము. ఇది ప్రకృతిలో బీజాకృతి వహించి అవ్యక్తమైయున్నది. అది కారణరూపమునుండి కార్యరూపము దాల్చినపుడు బుద్ధి యనఁబడును. బుద్ధి అవ్యయము, సర్వ సంస్కార[౩] గర్భితము అని విజ్ఞానభిక్షువు చెప్పినాఁడు. స్మృతి బుద్ధిగతమే కాని మనస్సునకుఁగాని యహంకారమునకుఁ గాని చెందినది కాదు. "పరమార్థజ్ఞానసిద్ధి" వలనఁ జిత్తాహంకారములు విలయ మందినను, స్మృతి నిలిచి యుండును[౪].

మనస్సు అహంకారము, ఇంద్రియములు వీనికి పూర్వమే బుద్ధి యున్నచో, ఏకారిక చెప్పినరీతిని బుద్ధి తన విధులను నిర్వర్తింపఁ గలదు? కాని వీని కన్నిటికిఁ బూర్వమే బుద్ధియున్నదని సాంఖ్యము చెప్పుచున్నది. అందువలన సర్వద్రష్టృదృశ్యభేదముల కాధారభూతమైన సమష్టిశక్తియే బుద్ధి యని గ్రహింపవలెను. కాని మన మూహించిన విశ్వైకశక్తిని సాంఖ్య మంగీకరింపదు. అందుచే మహత్తు లేక బుద్ధియొక్క పదవి సందిగ్ధమైనది. ప్రకృతి సంభూతము, అహంకార జనకము నగు బుద్ధి వేఱు, ఇంద్రియమనోఽహంకార వ్యాపారములను నడిపించుబుద్ధి వేఱు. రెండు నొకటియైనచోఁ బ్రకృతి పరిణామమంతయు వాస్తవికత లేనిదే యగును, ఏలన, అహంకారమును నిరహం

---

౧) సాం। ప్ర॥ భా॥ ౨,౧౩ మఱియు వాడు యో॥ భా॥ ౧,౨

౨) సాం। కా॥ ౪౭

౩) సాం। ప్ర॥ భా॥ ౨,౪ –౪౨

౪ సాం॥ ప్ర॥ భా॥ ౨,౪౨

కారతయును రెండును బుద్ధినుండి పుట్టినవే ఈ సందిగ్ధస్థితి ప్రకృతి జన్యములైన యితరపదార్థముల కన్నిటికిని గలదు

అహంకారము బుద్ధి కనంతరపరిణామమే అహంకారము వలననే వివిధశక్తులు ప్రత్యేకాధారభూతము లగుచున్నవి ఇందుఁ గూడ మనము సృష్టిసమష్టి రూపవిచక్షణ చేయవలెను వ్యష్టిరూపములో, బాహ్యవస్తు జ్ఞానములేని యహంకార మర్థరహితము కాని, సాంఖ్యపరిణామ సిద్ధాంతమునందు వస్తుప్రపంచ మహంకారమున కనంత పరిణామ మని చెప్పఁబడెను సమష్టి రూపమైన విశ్వాహంకార మొకటి యుండవలె ననియు వ్యష్టిరూపములైన ద్రష్టృదృశ్యములు దాని రూపములే యనియు నూహింప వలసియుండును అహంకారము భౌతికపదార్థమని తలపఁబడెను, బుద్ధి జ్ఞానాధిక్యము గలదియు, అహంకార మధిక క్రియాసమర్థ మనియుఁ జెప్పనగును స్వీయాభిమాన మహంకారమునకుఁ బ్రధాన ప్రవృత్తి కర్తృత్వమహంకారమునకే కాని, పురుషునికి లేదు ౧ ఆత్మజ్ఞానముతో విజ్ఞానమునకుఁగల సంబంధమే అహంకారముతో మహత్తునకుఁ గలదు రెండవది యుండవలెనన్నచో మొదటిది ముందుండవలెననుట హేతుయుక్తమైనది అహంకారాస్తిత్వమును దాని కార్యములవలన మన మనుమానించి తెలిసికొనుచున్నాము ౨ ఇతరవస్తువుల కుపాదాన కారణమగుటచే నహంకార మొక ద్రవ్యము అహంకారమూలమునఁ బ్రకృతి కర్మలన్నియుఁ దనవే యని పురుషుఁడు తలఁచును కార్యసూచనలను వేదనలను నాత్మ కహంకారమందఁజేయును ఈ విధముగా నది భావనిర్ణయ వ్యాపారములలో నాత్మకుఁ దోడ్పడును అహంకారము విశ్వచైతన్యమునుండి యేర్పడిన వ్యష్టిరూపము గాదు, అది బాహ్యప్రపంచమునుండి వచ్చు భావము

---

౧) సాం ప్ర సూ ౬ ౫౪ విజ్ఞాన భిక్షువు ఛాందోగ్య వాక్యము నుదాహరించెను బహుస్యాం ప్రజాయేయ" నేను సృష్టించి యనేకమగుదును. గాని దానిపై నిట్లాతఁడు వ్యాఖ్యచేసెను సర్వభూతములను, దదితరములా నభిమానముచే నుదయించెను గావున నభిమానమే సృష్టి కారణము (సాం॥ప్ర॥సూ॥ ౧, ౬౨)

౨) సాం॥ప్ర॥ సూ॥ ౧ ౬౬

లకుఁ బృథగ్వ్యక్తిత్వము నిచ్చును అహంకారము సత్త్వసంశుద్ధమైనపుడు మనము సత్కర్మాచరణ మొనర్తుము రజోగుణయుక్తమైనపుడు దుష్కర్మము లొనర్తుము తమోగుణగ్రస్తమైనపుడు విజ్ఞానహీనకర్మ లొనర్తుము సుషుప్త్యవస్థలో నహంకారము ప్రవృత్తిలో నుండదు, కాని, కామసంస్కారము లన్నియు నుండును ౧ అహంకారము మహత్తునుండికాని, బుద్ధినుండికాని యెట్లుత్పన్నమైనదో చెప్పుటకష్టము

అహంకారమునుండి గుణములు త్రివిధపరిణామ మంది, సాత్త్విక రాజస తామస రూపములనొందును పంచజ్ఞానేంద్రియములు పంచ కర్మేంద్రియములు, మనస్సును సాత్త్వికాహంకార వికారములు, పంచ సూక్ష్మభూతములు, తామసాహంకారవికారములు, రాజసాహంకారరూపమైన తైజస్త్వము రెండింటియందునుండి కార్యోత్పత్తిహేతు వగును ౨ పంచతన్మాత్రలనుండి తామసలక్షణాతిశయముచేఁ బంచస్థూలభూతోత్పత్తి కలుగును అన్నిటిలో నేదో యొక గుణ మతిశయావస్థలో నున్నను నితరగుణములు నుండి వాని విధులను నెఱవేర్చి, పరోక్షముగా వస్తుపరిణామము నందు సహకారు లగుచుండును

ఇంద్రియము లిచ్చు దృశ్యములను భావములుగా సమన్వయ మొనర్చు ముఖ్యకర్తవ్యము మనస్సుచేయుచు, భిన్నక్రియావిధానముల సూచించుచుఁ గర్మేంద్రియముల ద్వారమున సంకల్పముయొక్క నిర్ణయములను నెఱవేర్చుచుండును బుద్ధ్యహంకార విషయములోవలెనే,

---

౧) సాం॥ప్ర॥భా॥ ౧, ౬౪

౨) సాం॥ కా॥ పుటలు ౨౪ ౫ సాత్త్వికాహంకారమునుండి మనస్సును, రాజసమునుండి దశేంద్రియములును, తామసమునుండి పంచతన్మాత్రలు నుదయించును (సాం॥ప్ర॥భా॥ ౨-౧౮ రజోగుణము సర్వపరిణామమునకుఁ బ్రధానమనియు, నితర గుణములు వస్తులక్షణహేతువు లనియు సామాన్యముగా నంగీకృతమైన భావమునే అనిరుద్ధుఁడు ప్రకటించినాఁడు మహత్తునుండి యహంకారమును, నహంకారమునుండి తన్మాత్రలను బంచునని వాచస్పతి చెప్పఁగా నహంకారమును, తన్మాత్రపరిణామమును మహత్తులో నడిపోవునని విజ్ఞానభిక్షువు పలికెను

మనస్సునుగూర్చియు నింద్రియమునకును నింద్రియప్రవృత్తికిని భేదము సాంఖ్యము గుర్తింప లేదు ఇంద్రియములు ద్వారములు, మనస్సు ద్వారపాలకుఁడునని యిందుఁగలదుగ దర్శనకర్మలకు రెంటికిని మనస్సహకార మవసరము ౨ వివిధేంద్రియముల విషయములో మనస్సు వివిధరూపములను వహించుచుండును ౩ చలనక్రియాశక్తులు ౪ గల సాధన మగుటచే మనస్సు సర్వవ్యాపి కాదు ఇంద్రియ సంపర్కము గలదగుటచే, నిది సావయవము బుద్ధ్యాదీంద్రియము లీశ్వరాధీనత గల్గిన నిత్యతాలక్షణ యుక్తములు గావు ౫

త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణములు పంచేంద్రియములు అవసరము కార్యమును గలుగఁజేయును మనకుఁ గోరిక యున్నది, అందుచేఁ బ్రవృత్తులను వాని విషయములను సృజించుకొనుచున్నాము ఇంద్రియములు భూతములనుండి జనింపలేదు, ఏలన, నింద్రియములును భూతములును సహంకారోద్భవములు ౬ సృష్టిలయములున్నవి కావున నింద్రియములు నిత్యములు గావు ఒక్కొక్క యింద్రియ మొక్కొక్కగుణమును గ్రహించును ఇంద్రియము అనఁగా

౧) సాం॥ కా॥ ౨౭, బుద్ధి, అహంకారము మనస్సు సరిగా నిర్ధారింపఁబడలేదు అవి యంతఃకరణ రూపములని తెలుపఁబడెను కేవల త్రివిధదశాభేదము నంగీకరించి యంతఃకరణ మేకైకరూపము, బీజము, అంకురము, మహావృక్షము మున్నగువాని పోలెను, యిది కార్యకారణసంబంధము గాదు విజ్ఞానభిక్షువు వాయుపురాణ మునుండి యిట్లుదాహరించెను మనోమహాన్ మతిర్బ్రహ్మా పూర్బుద్ధిః ఖ్యాతిరీశ్వరః సాం॥ ప్ర॥ భా॥ ౧,౬౪) చూ॥ సాం॥ప్ర॥భా॥ ౨,౪౦

౨) సాం ప్ర॥సూ॥ ౨ ౨౬

౩) సాం॥ప్ర॥సూ॥ ౨, ౧

౪) సాం॥ప్ర॥సూ॥ ౫,౬౯ ౮౦

౫) సా॥ప్ర॥సూ॥ ౫,౧౨౩

౬) యోగ్యా॥ మ॥ భా॥ ౧-౨, ౭౯౧ రూపరాగాదభూచ్ఛతి చూ॥మ॥ ౪ తి వర్త్వమ ౨౧౫-౧౬

౭) సాం॥ ప్ర॥సూ॥ ౨ ౨౦

నవయవములు గావు, అవి మనస్సుపయోగించు ప్రవృత్తులు ౧ స్థూలసూక్ష్మభూత విషయముల దర్శించుసాధనములు ౨ కర్మేంద్రియములు వాక్పాణిపాద పాయూపస్థలు, ఇంద్రియములతోఁ గూడిన మనస్సు వాని ప్రవృత్తిచేఁ బంచప్రాణములను ౩ సృజించునని చెప్పఁబడెను వేదాంతతత్త్వము ఈ పంచప్రాణములకు స్వతంత్రస్థానమిచ్చెను సాంఖ్యసూత్రము ననుసరించి ప్రాణ మింద్రియ లక్షణమనియు నింద్రియములు లేనియెడలఁ బ్రాణము నుండదనియుఁ జెప్పఁబడెను ౪

వస్తుప్రపంచమున పంచేంద్రియముల కనుగుణముగాఁ బంచ తన్మాత్ర ౫ లున్నవి ఇవి శబ్దస్పర్శ రూపరసగంధముల సూక్ష్మ రూపములు ఇవి భౌతికతత్త్వములే గాని ప్రాకృతదృష్టికి గోచరించునవి కావు ఇందొక్కొక్కటికి నొక్కయింద్రియసంబంధము మాత్రమే యుండును స్థూలభూతములుమాత్రము వివిధేంద్రియములకుఁ గన్పట్టును ఈ తన్మాత్రస్వరూపములు యోగుల దృష్టికి ౬ గోచరించును గాని ప్రత్యక్షవస్తుదర్శనమువలన నితరు లనుమానించి తెలిసికొనవలయును తన్మాత్రలకు విశేషలక్షణము లేదనియు వానినుండి పుట్టిన స్థూలభూతములకు విశిష్టలక్షణము లున్నవనియుఁ జెప్పబడెను, ౭ తన్మా

---

౧) సాం॥ ప్ర॥సూ॥ ౨, ౨౬

౨) సాం ౪ । ౩౪

౩) సాం॥ ప్ర॥సూ॥ ౨, ౩౧

౪) ౨, ౧౩

౫) అవిభాగమే (తన్మాత్ర), చూ॥ ప్రశ్నోపనిషత్తు ౪, ౮ పోల్చు ఎంపిడోకిల్స్ యొక్క భూతముల సిద్ధాంతము

౬) తత్త్వకౌముది ౫౫

౭) పోల్చు ఛాందోగ్యభాష్యము ౬-౪) పంచభూతమిశ్రమముచే స్థూలభూతము లుదయించును ఈ స్థూలభూతములలో నే భాగ మెక్కువగా నుండునో యా నామము వచ్చినది ఒక వేదాంతభావము ననుసరించి ప్రతిభూతమునందును సగ మా భూతభాగమును, మిగిలిన నాలుగుభూతములలోనుండి ఎనిమిదవ వంతును గలియునని చెప్పఁబడెను

త్రలు సంయోగముచే నణురూపములు దాల్చినఁగాని ఇంద్రియవిషయములు కాఁజాలవు తమోఽవృతమైన భూతాది లేక అహంకారము భేదరహితము క్రియాశూన్యము నిర్గుణము ఒక్కద్రవ్యత్వముమాత్రము దీనికున్నది భూతాదిరజోగుణావృతమైనపుడు పరిభ్రమణశక్తిగల్గి తేజోవంతమైన సూక్ష్మపదార్థముగా మారి శక్తిసముపేతమగును, అప్పుడు శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ, తన్మాత్ర ఉదయించును భూతాదికిని తన్మాత్రలకును మధ్యమస్థానము నాకాశ మాక్రమించును. కారణాకాశము సూక్ష్మము, సర్వవ్యాప్తము, కార్యాకాశ మణురూపముగలది అహంకారాంశములతో శబ్దతన్మాత్ర కలియుటచే నేర్పడినది శబ్దతన్మాత్రలు కారణాకాశమునం దనిలాణుపరిణామమున కాధారములై యున్నవి ౧ వ్యాసభాష్యమునసుసరించి, అహంకారమునుండి శబ్దతన్మాత్రయును, అహంకారయుక్తమైన శబ్దతన్మాత్రనుండి శబ్దస్పర్శాలక్షణములు గల స్పర్శతన్మాత్రయు నిట్లే యితరములు నుద్భవించునని చెప్పఁబడెను ఇతరము లొక్కొక్కగుణ మధికముగాఁ జేరుటవలన జనించును

గౌడపాదవాచస్పతుల ననుసరించి తన్మాత్రలయొక్క సంయోగములచే వృద్ధిహొందిన సముచ్చయరూపములవలన స్థూలభూతము ఉదయించును ఈ భావముననుసరించి యాకాశమునకు స్థూలసూక్ష్మభేదమును జెప్పఁజాలము, ఏలన నాకాశమునకు శబ్దగుణ మొక్కటీ యున్నది ౨ ఆకాశాణు వాకాశతన్మాత్రనుండియు, ననిలాణువు శబ్దస్పర్శతన్మాత్రలనుండియు జనించు నని వాచస్పతిచెప్పెను ఈ రెంటిలోను స్పర్శతన్మాత్ర ముఖ్యమైనది, తేజోఽణువు శబ్ద స్పర్శరూపతన్మాత్రలనుండివచ్చును, ఇందు రూపతన్మాత్ర ప్రధానమైనది, అట్లే జలాణువు నాలుగు తన్మాత్రలనుండియు పృథివ్యణువు పంచతన్మాత్రలనుండియు జనించును, ఇందు వరుసగా రస గంధతన్మాత్రలు ముఖ్యములు ౩ విజ్ఞానభిక్షువునకుఁ గొంచెము భేదాభిప్రాయము గలదు. ఆకాశాణు వాకాశతన్మాత్రనుండి భూతాది సహకారమున జనించెను ౪

---

౧) చూ సీల్ పాజిటివ్ సైన్సెస్ అఫ్ ది ఏన్షెంట్ హాందూస్

౨) చూ తైత్తిరీయోపనిషత్తు ౨, ౧

౩) తత్త్వవైశారది ౧ ౪౪,

౪) యోగవార్త్తికము సర్వాణువులకు భూతాది సహకార మున్నదని నాగేశుఁడు భావించెను సర్వత్ర తన్మాత్రేష్వస్వధ్యాతోపాదానేఽహంకారస్య సహకారిత్వంబోధ్యం

స్థూలాణువులు కలియునపుడు వానిగుణములే సముచ్చయద్రవ ములలో నుండునేకాని వానితత్త్వములలో భేదముండదు [౧] ఆకాశా వునకుఁ బరద్రవ్యప్రవేశక శక్తియు, ననిలాణువున కొత్తిడికలుగఁజేయ శక్తియుఁ దేజోఽణువున కుగ్రకాంత్యుష్ణతలును, జలాణువున ద్రవ్యత్వమును, పృథివ్యణువునకు సంయోగాకర్షణమును గుణము యుండును స్థూలాణుసంయోగమువలన పృథివీభూత ముదయించున సుఖదుఃఖాభావముల నుదయింపఁజేయు తన్మాత్రలశక్తి, తన్మాత్ర రూపములో గోచరింపదు స్థూలాణువులలో నది గోచరించును గావు స్థూలభూతములకు శాంత ఘోరమూఢగుణభేదములు చెప్పఁబ నవి భూమ్యబ్వాదు లనేక గుణభేదములచే జగత్తులో నానారూపమ లను బ్రదర్శించుచున్నవి ఏకాణువర్గ నిర్మితము లగు వస్తువులలో చెప్పదగిన భేదములు లేవు ప్రతివస్తువులో నిహితమై నిగూఢమై యున్న శక్తి సమానమైనదే కావునఁ [౨] బరిణామ మంతయుఁ బురుషునికొఱ జరుగును స్థూలాణువులు [౩] చేతనాచేతన రూపములన్నిటిని గల్పించున గావున నచేతనములనుండి చేతనరూపావిష్కృతికి వలయు పరిణామ ములో విచ్ఛిన్నత లేదు అచేతన స్థావరజంగమ వర్గములు పరిణామ ఘట్టములు వీనిని నిర్మించుద్రవ్యములలో భేదము లేదు, ద్రవ్యగుణ భేదము లున్నవి [౪] అణువులయొక్క భిన్నసంయోగమువలన భిన్న గుణము లేర్పడుచున్నవి సామాన్యముగా నంగీకరింపఁబడిన చతుర్విధ దేహములకు సాంఖ్యము సాంకల్పికసాంసిద్ధిక శరీరములను జేర్చినది సర్వదేహములకును భూమియే ఉపాదానకారణము, [౫] ఇతరభూత ములుకూడ సహకారులుగా నున్నవి స్థూలదేహము పంచభూతపరికల్పి

౧) అవిశేషమునుండి విశేషపరిణామము తత్త్వాంతర పరిణామమని చెప్పుదురు ధర్మ (గుణ) పరిణామమేకాదు

౨) యో। భా। ౩, ౧౪

౩) స్థూలాణువులలో వివిధతన్మాత్రలు గలవు కావున ఎవి వైశేషికాణువులతో సమానములుగావు, తన్మాత్ర లవయవశూన్యములు నగోచరములును

౪) ధర్మపరిణామము

౫) ౫, ౧౧౨

తము. కాని, యిం దాకాశ మవసరములేదని కొందరును, భూమియొక్కటే చాలునని, కొందరును దలఁచిరి మానవదేహమందుఁ బృథివీభూత మతిశయముగా నుండుననియు, సూర్యలోకస్థుని దేహమునఁ దేజోభూత మతిశయమై యుండు ననియుఁ జెప్పఁబడెను ౧

గుణత్రయవృతమైన ప్రకృతియుఁ బ్రకృతిసంభూతవస్తువులును వివేకశూన్యములును, సర్వపురుషసామాన్యములును, నచేతనములును, ప్రసవధర్మయుక్తములు నగు విషయములని చెప్పఁబడెను.౨. పరిణామ దశలోని ప్రతివస్తువును దత్పూర్వవస్తువులకంటె స్థూలతరమును, పర వస్తువుకంటె సూక్ష్మతరమునై యున్నది. ప్రకృతినుండి పంచభూత ములవఱకు వచ్చు తత్త్వము లిరువదినాలు గనియు, బురుషుఁ డిరువది యైదవతత్త్వ మనియు సాంఖ్యశాస్త్రము చెప్పును ౩ ప్రకృతి సము ద్భవములైన యిరువదిమూడు తత్త్వములును గార్యములే, ఏలన నవి ప్రకృతిపురుషులకు వేఱైనవియును, బరిమిత పరిమాణము గలవియు, వృద్ధియుఁ బుష్టియు నను ప్రధానముయొక్క లక్షణములను గలిగి నవియుఁ బురుషుని కుపకరణములునై యున్నవి ౪ సర్వజగద్వస్తు

---

౧) ౩, ౧౩-౧౭

౨) సాం। కా। ౧౧

౩)

౧ పురుషుఁడు

౨ ప్రకృతి (అవ్యక్తము — వ్యక్తము)

౩ బుద్ధి

౪ అహంకారము

౫-౯ పంచతన్మాత్రలు

శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు

౧౦ మనస్సు

౧౧-౧౫ పంచేంద్రియములు

౧౬-౨౦ కర్మేంద్రియములు

౨౧-౨౫ పంచస్థూలభూతములు పృథివ్యప్తేజోవాయ్వాకాశములు

౪ సాంఖ్యప్ర సూ ౧, ౧౨౨-౧౨౪

సాం కా॥ ౧౫

వులును ప్రకృతికి వికృతులని చెప్పఁబడినవి ఒక మూలద్రవ్యము గుణములకుఁ గల సంబంధమే ప్రకృతి వికృతులకు గల సంబంధ మహదహంకార పంచతన్మాత్రలును గొన్నిటికిఁ కారణములును, గా ములునై యున్నవి పంచస్థూల భూతములును, నేకాదశేంద్రియ లును వేనికిని గారణములు గావు ప్రకృతి కారణముమాత్రమే, నొకండుపదార్థములు కార్యములు ఏడు పదార్థములు కారణము కార్యములుకూడను పురుషుఁడు కారణము కాదు, కార్యమును గాదు

ఈ పరిణామవస్తువు స్వీయలక్షణములు గల యితర వస్తు నుత్పత్తి చేయఁ గలుగువానిని "అవిశేషము" అనియు, నట్లితరవ నుత్పత్తిచేయలేని వానిని "విశేషము" అనియుఁ బేర్కొనిరి అం కారము తన్మాత్రల నుత్పత్తిచేసినపు డా తన్మాత్రలలో నభిమాన మె మున్నదో మనము తెలియఁజాలము అహంకారసంభూతమైనది పూ భిన్నతత్త్వమువలె నున్నది, అందుచే నిచటఁ దత్త్వాంతరపరిణామ చూపట్టుచున్నది ఇంద్రియములును, స్థూలభూతములును భిన్నల ములు గలవాని నుత్పత్తి చేయఁజాలవు అందుచే నహంకార 'అవిశేష' తత్త్వము కాఁగా, నింద్రియాదు లధిక విశేషము చున్నవి ౨

కారణరూపమున నవ్యక్తముగా నున్నది, కార్యరూపమున వ్య మగుటయే పరిణామము ఆద్యంతములు నిశ్చితములై యున్న ప్రకృతి యనేకద్రవ్యముల నుత్పత్తిచేయుచున్నను, తా నవ్యయ నిలుచున్నది వస్తూత్పత్తివలన వస్తుమూలాధారమైన ద్రవ్య

---

౧) సాం॥కా॥౩ పోల్చు పరిణామ ఏదిసృజించునే గాని సృజింపఁబడదో, సృజింపఁబడి సృజించునో; ఏదిసృజింపఁబడును గాని సృజింపదో ఏది సృజింపఁబడ సృజించదో చూ. ప్రశ్నోపనిషత్తు.

౨) చూ. యో॥ భా॥ ౨-౧౯ తన్మాత్రలు, అహంకారము మహత్తుయొక్క అవిశేషరూపము అనియుఁ, పంచభూతములు తన్మాత్రలయొక్క విశేషరూపములనియు పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, మనస్సును 'అస్మిత' విశేషరూపము లనియుఁ జెప్పఁబడెను

క్షీణించుట లేదు భౌతికపదార్థ మేదియుఁ దనశక్తినిఁ గొంతఁ గోల్పోవకుండఁ బనిజేయఁజాలదు అందుచేఁ బ్రకృతి కేవల భౌతికద్రవ్యస్వభావము గలది కాదు

సాంఖ్యపరిణామసిద్ధాంత మెట్లు యుక్తమైనదో సరిగా బోధపడుటలేదు! ఈ పరిణామమందు భిన్నదశలకుఁ గల హేతువు లెవ్వియో తృప్తికరముగా నెచ్చటను జెప్పఁబడి యుండలేదు.

సాంఖ్యతత్త్వములోని వివిధసూత్రములు ప్రకృతినుండివచ్చినవని సహేతుకముగాఁ జూపుట సాధ్యము, అవి ప్రకృతిజములనియు, నవి యిట్లు తటస్థించుచున్నవనియుఁ జెప్పఁబడెను ఏకైక ప్రకృతినుండి యవి క్రమరీతి నుదయించెననుట కవకాశము లేదు విజ్ఞానభిక్షు వీ లోపమును గ్రహించియే, సాంఖ్య పరిణామవాదము యుక్తమైన దనుటకు శాస్త్రప్రమాణమే ౧ యాధార మని విశ్వసింపఁగోరినాఁడు కాని యిది సహేతుకమైన తాత్త్విక చర్చకుఁ దిలోదకము లిచ్చుటయే యగును

బుద్ధ్యహంకార మానసాదులు పరిణామమున క్రమోత్పత్తియైన తత్త్వపరంపరగా మనము నిర్ణయింప నవసరములేదు అవి పరిణతి నందిన జీవులయొక్క తార్కికపరిశీలనా ఫలితములు మాత్రమే వాచస్పతి యిట్లు వ్రాసినాఁడు "ప్రతిమానవుఁడు మొదటఁ దన బాహ్యేంద్రియముల నుపయోగించి, తరువాత మనస్సుతో నాలోచించి, యా వెనుక విషయముల నన్నిటి నహంకారమున కందఁజేసి యప్పుడు తుదకు బుద్ధిచేఁ గర్తవ్యనిర్ణయమును జేయును" ౨ ఈ విభాగ మంతయు నంతరింద్రియ వ్యాపారములనే చెప్పునుకాని, వస్తు జగత్తుతో సంబంధించిన విషయములపట్ల నివియెట్లు వర్తించునో స్పష్టముగాఁ జెప్పఁబడి యుండలేదు పిండాండము నుదాహరణముగాఁ గైకొనియే బ్రహ్మాండ

౧) అత్ర ప్రకృతేర్మహాన్ మహతోఽహంకార ఇత్యాది సృష్టిక్రమే శాస్త్రమేవ ప్రమాణం, (సాంఖ్యసారము) ఇటీయుఁ జూడు జయంతుని న్యాయమంజరి పుటలు ౪౭౨ – ౭౩

౨ తత్త్వ కౌముది పు ౨౩

స్వరూప నిరూపణము చేయఁబడినది. ఏలన మానవునియందు బ్రహ్మాండ
ములోని సర్వమును సూక్ష్మరూపమునఁ గాననగును. జాగ్రన్నిద్రావ
స్థల కనుగుణముగా సృష్టిలయము లున్నవి. సుషుప్త్యవస్థలో నాత్మ
యున్నది కాని, ప్రపంచమునుగూర్చిన జ్ఞానములేదు. అట్లే ప్రళయ
కాలమున జీవు లుండును గాని, ప్రకృతి దృశ్యము కాదు. సుషుప్తి
నుండి మేల్కాంచిన వ్యక్తి, "నేను సుఖనిద్రనొందితిని, నా కేమియుఁ
దెలియద"ని చెప్పునపు డీ తెలియని దనాత్మ లేక అవ్యక్త ప్రకృతి.
దీనినుండి తెలియుశక్తి జనించును. ప్రకృతి, ప్రవృత్తి రహిత
మైనప్పు డున్నస్థితి జీవునిసుషుప్త్యవస్థకు సరిపోవును. సుషుప్తినుండి
లేచినవెంటనే చైతన్యము కలిగి, అహంకార ముదయించి, విశ్రాంతిలేని
కామిదాహ ముత్పత్తి యగును. ఇంద్రియములును శబ్దస్పర్శాదులు
తరువాత మొలకెత్తును. అట్లే మానవుఁడు సుషుప్తినుండి లేచినంతనే
స్థూలభూతజ్ఞాన ముదయించును. జీవున కనాత్మసాంగత్య మేర్పడి
నప్పుడు గోచరించు నాదశాకాశమున మొట్టమొదటఁ బ్రత్యక్షమగునది
బుద్ధి చైతన్యమను వెలుఁగు. మొదట నపుడు జీవి యేదియో యున్న
దని గ్రహించును. అనాత్మ తనకు వేఱైనదని తెలియుటతోఁ దన
ప్రత్యేకవ్యక్తిత్వమును గుర్తించును. "నేను నాకంటె వేఱైన వస్తు
జగత్తును జూచుచున్నా"నని తెలియును. అట్టి వస్తుజగత్తు భూత
కల్పితమై, భిన్నమానసికావస్థల సమన్వయమై ప్రకాశించును.[౧]
సాంఖ్యపరిణామ సిద్ధాంతవిధాన మంతయు మానవుని మానసికదశా

---

౧) డా॥ ఆర్. జి. భండార్కరు సాంఖ్యపరిణామ సిద్ధాంతమునకు విశిష్టతత్త్వ
వేత్తయంటి యర్థమునిచ్చి యున్నాఁడు. తనమనస్సునం దేమి జరుగుచున్నదో యెఱుఁగు
వ్యక్తి తానుద్భవింపని కొన్ని వేదనలు తనకువచ్చి గోచరించుటనుజూచును. అందుచేనొక
బాహ్యప్రకృతియున్నదని యూహించును. తనజ్ఞాన పరిమితివలన బాహ్యప్రకృతి వాస్తవి
కతను నిశ్చయించును. విజ్ఞానదశలో "నేను" అనునది పరిచ్ఛిన్నమని తెలిసినప్పుడు
మొట్టమొదటబుద్ధి 'నేను' భావమును స్థిరీకరించి, నేను కాని దానిని గ్రహించును.
'నేను' యొక్క పరిచ్ఛిన్నత దానికిఁ బూర్వమవిచ్ఛిన్నత లక్షణమై
యుండెననిసూచించును. ఈ విధముగా మనకుఁ బరిచ్ఛిన్నాహంకారము, తద్వ్యతిరే
కము, పరిచ్ఛిన్నత ఆత్మభావములు లభించును. సూక్ష్మస్థూలభూతములును, వాని
తన్మాత్రలును నింద్రియములును నహంకారోద్భవము లనఁబడినవి. నిజముగాఁ బ్రకృతి
వికారములు స్వతంత్రమై పరిచ్ఛిన్నమైన పరమాత్మయే పురుషుఁడు అనాత్మ సంబంధ

భేదములపై నాధారపడి నిర్మింపఁబడెను మానసికదశాపరిణామ ములనుండి యీ సిద్ధాంతము తాత్త్విక సిద్ధాంతమగుట కుపనిషత్సం ప్రదాయము సహకార మొనర్చినది నిర్గుణ బ్రహ్మమునుండి ప్రథమ పరిణామదశలో బ్రహ్మ జనించెనని యిందుఁజెప్పఁబడెను ప్రకృతి నుండి మొట్టమొదట జనించినది మహత్తనుభావము కఠోపనిషత్తులో నవ్యక్తమునుండి హిరణ్యగర్భుఁ డుదయించెనను భావమునుండి గ్రహింపఁ బడినది ౧ చైతన్యవిలసితమైన ప్రకృతియే మహత్తు ఉపనిషత్తులలో నిర్గుణావ్యక్త బ్రహ్మమునుండి హిరణ్యగర్భుఁడు లేక బ్రహ్మజనించె నని చెప్పఁబడెను వేదాంతముచెప్పిన పద్ధతి నంగీకరిం చిననే ప్రకృతినుండి మహత్తుజనించె ననునది సహేతుకముగా సమ ర్థింపఁదగును ద్రష్టృదృశ్యముల కతీతమై పరబ్రహ్మమున్నది దృశ్యసంబంధము పరబ్రహ్మమునకుఁ జెప్పినవెంటనే పరబ్రహ్మము ద్రష్టయై, తద్భిన్నమగుదృశ్యము గలదియగును ౨ పరబ్రహ్మస్వభా వము శుద్ధచైతన్యము, ప్రకృతి యచేతనము రెండును సంయోగమొంది నపుడు, విజ్ఞానాజ్ఞానరూపము–లేక ద్రష్టృదృశ్యరూపము కలుగును, అదియే మహత్స్వరూపము అనాత్మయు మూలమం దాత్మయే, అజ్ఞా నము బీజాకృతిలో నున్నజ్ఞానమే ఆత్మ యనాత్మనుండి తాను వేరని భావించినంతనే యహంకార ముదయించును మొదట బుద్ధియుఁ దరువాత నహంకారమును జనించును సృష్టికిఁ బూర్వమే యహం

...మైన యపరిచ్ఛిన్నతయే బంధము పరిపూర్ణస్వతంత్రతగల పురుషుఁడు పరిచ్ఛిన్నతా కారణము గాఁజాలఁడు గావున, సాంఖ్యము దానికి వేరుకారణ మున్నదని చెప్పును ఆ కారణము సహజముగా ననంతమైనది కాని యంతమగు నహంభావసంబంధముచే జీవుఁడు జ్ఞానహీనుఁడై, తాను పరిచ్ఛిన్నుఁడని తలఁచుచున్నాఁడు చూ॥ ఇండియన్ ఫిలసాఫికల్‌రివ్యూ ౨ పు ౨౦౦

౨) క, ౧౨

౩) పోల్చు బృ ఆ॥ ౬। ౧ ౪, ౨ ఈశావాస్యోపనిషత్ భా॥ ఉ॥ ౮, ౨, ౨, తద్వి క్షత, పోల్చు భాగవతం చిత్తమని చెప్పఁబడినది వాసుదేవుఁడు లేక విష్ణువు నదియే మహాన్ యదాహు ర్వాసుదేవాఖ్యం చిత్తం తన్మహదాత్మకం, (౩ ౧౬, ౨౧) చూ॥ సాం। ప్ర॥భా॥ ౬, ౬౬

కృతియున్నది. "నే ననేకము గావలెను, నేను సృజింతు" ననుటయే ౧ మానసికదశా సమన్వయము తాత్త్వికదశా నిర్ణయములతో మిశ్రమ మందుండుటచేతనే సాంఖ్యసిద్ధాంతమునకు దోషము పట్టినది మానసికదశా పరిణామము, యథార్థ జగత్పరిణామమును సరిపోవుటకు ద్రష్ట పరబ్రహ్మమైనఁగాని సాధ్యపడదు స్వీయ భావముల నన్నిటి నుపనిషద్భావములతోఁ గలుపఁజూచుటకు సాంఖ్యము యత్నించినది.

ఆ — దేశకాలములు

జగత్పరిణామములోని ప్రతిదృశ్యమునకుఁ గ్రియావికార పరిస్పందములు లక్షణములై యున్నవి ౨ సర్వవస్తువులు ననంతసూక్ష్మములైన వృద్ధిక్షీణతలు బొందుచున్నవి అనుక్షణమును విశ్వమంతయు మార్పునొందుచున్నది బాహ్యజగత్తులో దేశకాలము లాకాశమునుండి జనించి, పరిమితరూపములను బ్రదర్శించును, దేశమునందు వస్తుసాహచర్యమును, గాలమునందుఁ జలించు వస్తుప్రవృత్తియు నున్నవి

విజ్ఞానభిక్షు విట్లు చెప్పినాఁడు "నిత్యములగు దేశకాలములు, ప్రకృతిరూపములు, లేక ఆకాశము యొక్క మూలకారణములు, లేక ప్రకృతియొక్క విశిష్టరూపములు అందుచే దేశకాలములకు సామాన్యత్వ లక్షణము స్థాపింపఁబడినది కాని పరిచ్ఛిన్న దేశకాలము లాకాశసంభూతములు అవియాకాశమువలన నేదోయొక యుపాధిసంబంధముచే నుదయించును"౩ పరిచ్ఛిన్నదేశకాలము లుపాధిపరిచ్ఛిన్నమైన యాకాశస్వరూపములే కాని యవి యాకాశసముద్భవములని చెప్పఁబడినవి దేశకాలములు వీనిసంబంధము లేనిచో భావమాత్రములే న్యాయవైశేషికతత్త్వము చెప్పినరీతి నవి ద్రవ్యములుకావు.

---

౧) ఛాం॥ ఉ॥ ౬. ౨,౩

౨) వ్యక్తమ్ సక్రియం పరిస్పందివత (తత్త్వకౌముది) చూ। యో। భా॥ ౩, ౧౩)

౩) సాం। ప్ర॥భా॥ [illegible] యో। వా॥ ౩ ౩౨

ప్రకృతి పరిణామదశలను బంధించు సంబంధములుమాత్రమే విషయములు దేశకాలసంబంధములలో గోచరించును అనంతములగు దేశకాలములను మనము దర్శించియుండలేదు అందుచే నవి బుద్ధికల్పితము లని చెప్పుదుము పూర్వోత్తరసంబంధములోనుండు పరిచ్ఛిన్న వస్తుజాలమును మనముచూచి, పరిణామగతి నర్థముచేసికొనుట కనంతకాలక్రమమును గల్పించుకొందుము వ్యాసుఁడిట్లు చెప్పినాఁడు "పదార్థముయొక్క సూక్ష్మరూప మణువైనట్లే క్షణము కాలముయొక్క సూక్ష్మరూపము అనఁగా నొకయణువొక ప్రదేశమునుండి సూక్ష్మతమ దూరమునసుండు నింకొక ప్రదేశమునకు గమనముచేయుట కగుకాలము క్షణమని చెప్పవచ్చును, కాని యీ గతిపరంపరకే క్రమమందురు క్షణపరంపరలు కలిసి వస్తువు కాఁజాలదు ఇట్టిస్వభావముగల కాలము యథార్థవస్తువు కాఁజాలదు అది మనఃకల్పితమును, దర్శనములయొక్కగాని పదములయొక్కగాని ఫలితమునగుచున్నది "౧ కాని క్షణము దృశ్యవిషయము, పరంపరపై నాధారపడియున్నది ౨ క్షణముల యొక్క నిరవద్యమైనగతియే క్రమము; దీనినే బుద్ధిమంతులు కాలమందురు ఏకకాలమందు క్రమ ముండఁజాలదు కావున రెండుక్షణములొకేమారుండవు ఒక క్షణము తరువాత నింకొక క్షణము వచ్చినచోఁ గ్రమ మున్నది వర్తమాన మేక క్షణము, దీనికిఁ బూర్వోత్తరములు లేవు అందుచే వర్తమాన క్షణమున కితరసంబంధములేదు కాని భూతభావి క్షణములు పరిణామమందు గర్భితములై యున్నవని చెప్పవలెను. ఈవిధముగా నను క్షణము ప్రపంచమంతయు మారుచున్నది ౩ అందుచే బాహ్యజగత్తులోని రూపము లన్నియు నీ వర్తమానక్షణమునకు సంబంధించియున్నవి ౪

---

౧ సఖల్వయం కాలో వస్తుశూన్యో౽పి బుద్ధి నిర్మాణః శబ్దజ్ఞానానుపాతీ

౨) క్షణస్తు వస్తుపతితః క్రమావలంబీ

౩) తేనైకేన క్షణేన కృత్స్నోలోకః పరిణామ మనుభవతి॥

౪) యోగులు క్షణమును వాని క్రమములను ప్రత్యక్షముగ దర్శింపఁగలరు (యో భా ౩.౫౨)

జగత్తు యథార్థమును గాదు, అయథార్థమును గాదు అది మనుష్య విషాణమువలె నసత్యమును గాదు, అది గతించును గావున నిజమును గాదు, ౧ అది యనిర్వాచ్య మని చెప్పరాదు, ఏలన నట్టిదాని కస్తిత్వ ముండదు ౨ ప్రపంచ మభావప్రతిబింబమని ౩ కాని, ఊహాకల్పన మని ౪ కాని సాంఖ్య మంగీకరింపదు ప్రపంచము నిత్యప్రకృతి రూపమున నున్నది, క్షణికదృశ్యములరూపమున నుండుట లేదు ౫ పరివర్తనములకు వశమైనప్రపంచమునకుఁ దాత్కాలికాస్తిత్వ మున్నది. ౬ జగత్క్రమము ద్వివిధము, సృష్టిలయాత్మకము మూలప్రకృతి నుండి భిన్నవస్తుక్రమావిష్కృతియే సృష్టి, నానావస్తురూపములు తిరిగి మూలప్రకృతిలో విలీనములగుటే లయము, సామ్యావస్థకు భంగముకలుగుటచే వివిధ భూతమయప్రపంచ ముదయించి, యుగాంతమందుఁ బరిణామ వ్యతిరేకక్రమము ననుసరించి, తుదకుఁ బ్రకృతియందు లీనమగును ఇంకొక నూతనప్రపంచారంభ మగువఱకుఁ బ్రకృతి యావిలయావస్థలో నిలిచియుండును ఈ సృష్టిలయ క్రమచక్రమున కాద్యంతములు లేవు ఏయొకవ్యక్తియో మోక్షముపొందినను, ప్రకృతి నాటకము సమాప్తము కాదు ౭ కాని ముక్తపురుషులీ ప్రకృతివికారము లంటకుండ నుందురు, ప్రకృతి యేకైకమయ్యును, పురుషు లందఱకు సామాన్యమయ్యును, దానికి బహురూపములున్నవి ప్రకృతి స్థూలతమమునుండి సూక్ష్మతమమువఱకుఁగల నానారూపములను బద్ధజీవులకుఁ జూపును, ముక్తజీవుల కది స్వీయమూలప్రకృతియై గోచరించును, ప్రేక్షకు లున్నంతకాలము ప్రకృతి తననాటకమును సాగించుచునే యుండును సర్వజీవులు ముక్తిపొందినపుడు, నాటకాంతమై, నటు

౧) సాం॥ ప్ర॥ సూ॥ ౫ ౫౨-౫౩
౨) సాం॥ ప్ర॥ సూ॥ ౫, ౫౪
౩) సాం॥ ప్ర॥ సూ॥ ౫, ౫౫
౪) సాం॥ ప్ర॥ సూ॥ ౧, ౨౪
౫) సదసత్ఖ్యాతిర్బాధాబాధాత్ (సాం॥ ప్ర॥ సూ॥ ౫-౫౬)
౬) సాం॥ ప్ర॥ భా॥ ౧, ౨౬
౭) సాం॥ ప్ర॥ సూ॥ ౩, ౬౬

అందఱును నిష్క్రమింతురు ౧ కాని ప్రకృతి బంధములనుండి విని ర్ముక్తులగుట కెన్నియో జీవు లెల్లప్పుడు పెనఁగులాడుచునే యుండును గావున, ప్రకృతి వ్యాపారపరిభ్రమణము నిత్యమును సాగుచునే యుండును సంసార మెన్నఁటికిఁ దుది గాంచదు ౨ ప్రళయము సహజావస్థ కావునఁ బరిణామదశలో బయావస్థకుఁ బోవు లక్షణము నిమిడి యుండును ప్రపంచము తాత్కాలికముగ విరతినొందవలెనని పురుషు లందరును గోరినయెడలఁ బ్రకృతి సామ్యావస్థ నొందును గుణముల లోనే దానికి నత్యంతప్రాముఖ్యములేని సాంగత్యమున్నది అందుచే నూతన వస్తూత్పత్తిగాని గుణోత్పత్తిగాని లేదు ప్రళయావస్థకూడఁ బురుషుల ప్రయోజనమునే నెఱవేర్చుట కేర్పాటు చేయఁబడినది ప్రళ యావస్థలోఁ బ్రకృతి ప్రవృత్తిరహితముగాదు అందలి మార్పులు మాత్రము సర్వసామాన్యములై యుండును

౫ – పురుషుడు

సర్వజీవులలో స్వయం నిర్ణయనియమ మున్నది దీనినే సామాన్యముగా నాత్మ యనునామముతో వ్యవహరించుచున్నారు సరియగు నర్థములో 'ఆత్మ' యన్ని ప్రాణులలోనున్నది, అందుచే భిన్నప్రాణిజాలము అన్నియు నీ విషయములో సమానములే ఈ విభేదము అన్నియు నాత్మయొక్క జీవితము నరికట్టి మరుగుపఱచు భౌతికోపాధులచేఁగలిగినవి ఈ యాత్మలు ధరించిన భిన్నదేహముల స్వరూపస్వభావముల ననుసరించి, వాని యాచ్ఛాదనములలో భేదము లున్నవి ఆత్మలయొక్క జన్మలకు మూలహేతువు, భౌతికదేహసమూహ జన్మహేతువు నొకటి యని చెప్పవీలులేదు పరిచ్ఛిన్నజీవితానుబంధ ములు లేనట్టియు దేశకాలముల నతిక్రమించినట్టియు ముక్తి జీవావస్థ గలదని సాంఖ్యము వక్కాణించుచున్నది ఒక విధముగా మానవుఁడు

---

౧) సాం॥ కా॥ ౫౯ ౬౦ సాం॥ ప్ర॥ సూ। ౩,౬౫

౨) యో సూ। ౨,౨౨; సాం॥ ప్ర॥సూ। ౨,౪ సాం॥ప్ర॥సూ॥ ౧,౧౫౯ ౧,౬౪ ౬,౬౮,౬౯

మర్త్యజీవితమున కనివార్యములైన దోషములతోనిండిన పరిచ్ఛిన్న
వ్యక్తింపయ్యు నాతనిలో నేదో యొకశక్తి వీని నన్నిటి నతిక్రమించున
దున్న దనుటకుఁ జైతన్యమే సాక్ష్యమిచ్చుచున్నది మానవుఁడనఁగా
మనస్సుగాని, ప్రాణముగాని, దేహముగానికాదు, వీని కన్నిటి కధి
పతియై పుష్టినిచ్చి పోషించునాత్మయే, అది నిత్యము శాంతము నైనది
జగద్విషయములను తత్త్వశాస్త్రదృష్టి ననుసరించి పరికించినయెడల,
మనకొకవైపున ద్రష్టయును, వేఱొకవైపున దృశ్యములును లభించును.
ఏద్రష్టకే దృశ్యమునకుఁగాని యున్న సంబంధ మేమన నది జ్ఞాన
బంధము-లేక-యనుభవమని చెప్పవలెను తెలియువాఁడు పురుషుఁడు,
తెలియఁబడునది ప్రకృతియని సాంఖ్యము చెప్పుచున్నది

పురుషాస్తిత్వమును స్థాపించుటకు సాంఖ్యము పెక్కుహేతువులను
జూపియున్నది ౧ (౧) వస్తుసముచ్చయ మింకొకనికొఱకై యుండ
వలెను భిన్నవస్తుసముదాయమైన యొక పాన్పు, దానిపైఁ బవ్వ
ళించువానికొఱకే యైనట్లు, పంచభూత సమూహ రూపమైన, ప్రపంచము
వేఱొకని ప్రయోజనమునకై యున్నదని గ్రహింపవలెననియు, నొక
జీవుని సంతుష్టికొఱకై, బుద్ధ్యాదిసహితమైన భోగ్యమగు దేహము
సృజింపఁ బడినదనియు గౌడపాదుఁడు చెప్పినాఁడు (౨) జ్ఞేయము
లగు వస్తువులన్నిటికి మూఁడుగుణములున్నవి గుణవిరహితమైసాక్షియైన
యాత్మ యున్నదని యవి సూచించును (౩)సర్వానుభవములను జత
పఱిచి, యాజమాన్యము వహించు నొక శుద్ధ చైతన్యశక్తి యుండ
వలెను (౪) ప్రకృతి యచేతనము గావునఁ బ్రకృతివస్తువుల ననుభ
వించువాఁ డొకఁ డుండవలెను (౫) కైవల్యసిద్ధికైచేయు ప్రయత్న
మున్నది, ప్రకృతిగుణములకు వ్యతిరేకలక్షణములుగల యొక పురుషు
నస్తిత్వము నిది సూచించును వస్తుజీవితబంధములనుండి విముక్తి
బొందు నపేక్ష బంధవిముక్తి గాంచు నొక శక్తిని సూచించును

ఆత్మయొక్క స్వరూప మెట్టిది? అది శరీరము గాదు, చైతన్యము
భూతసంఘాతము కాదు, ఏలన నీ భూతములలో నట్టిశక్తి యే యొక

---

౧ సాం॥ కా॥ ౧౭ — ॥ ప్ర॥ భా॥ ౧,౬౬ మో॥ హా॥ ౧,౨౪

దానియందు లేదు, అందుచే నవి కలిసినప్పుడు నుండదు ౧ ఇంద్రియము లాత్మకాదు, ఏలన నవి దర్శనోపకరణములుకాని, ద్రష్టలుకావు ఇంద్రియములు బుద్ధియందు వికారములను గలిగించును పురుషుఁడు బుద్ధి కాదు, ఏలన బుద్ధియచేతనము ఈ భిన్న మానసికావస్థల నేకీకృతమొనర్చి, సర్వానుభవముల కైక్యసిద్ధినిచ్చునదాత్మ, ప్రకృతి౨ తోఁగాని దేహముతోఁగని సంబంధములేని శుద్ధచైతన్య మాత్మయని చెప్పఁబడెను ఆత్మకు మార్పులున్నచో జ్ఞానావకాశములేదు చేతనత్వ మాత్మలక్షణ మగుటచేఁ బరిణామ ప్రవాహములోని సర్వవస్తువులకు నాత్మజ్ఞాన మొసఁగుటలోఁ దోడ్పడును ఊహా భావరంగముల నన్నిటి నది ప్రకాశింపఁజేయును పురుషునికిఁ బరివర్తన మున్నచో నాతని కభావ మొందవచ్చును, అప్పుడు ప్రకృతి సంబంధములైన సుఖదుఃఖాద్యవస్థానను భవములేకుండఁ బోవచ్చును పురుషుని స్వభావమైన నిత్య ప్రకాశత్వము మాఱునదికాదు౩ ఆ కాంతి సుషుప్త్యవస్థలోను, మిగిలిన జాగ్రత్స్వప్నాద్యవస్థలలోను గూడ నుండును, ఇవన్నియు బుద్ధివికారములే ౪, అందువలనఁ బురుషుఁ డున్నాఁడు కాని యాతఁడు కారణముకాని కార్యముకాని కాదు ౫. ప్రకృతి యనునది దొకటున్నది మనకుఁజూచుశక్తి నిచ్చు జ్యోతియే యది వస్తువులను ప్రకాశింపఁజేయుట కది దేనిపై నాధారపడదు ప్రకృతియుఁదత్సంభవములును స్వయంవ్యక్తములుగావు వాని యావిష్కరణము పురుషుని దివ్యకాంతిపై నాధారపడి జరుగును చేతనత్వము భౌతిక సంబంధమును గలిగియున్నను, భౌతికహేతువులచేఁ దెలియునది కాదు. మనోబుద్ధ్యాదు లుపకరణములు మాత్రమే తామెవని విజ్ఞానలక్ష్యమును

౧) సాం॥ప్ర॥సూ॥ ౫,౧౨౯

౨) సాం॥ప్ర॥ సూ॥ ౨,౨౯, ౩,౩౮-౨౧

౩) సాం॥ప్ర॥భా॥ ౧,౮౫ యో॥సు ౪,౧౮ సాం ప్ర సూ ౧౧౪౬

౪) సాం॥ప్ర॥భా॥ ౧ ౧౪౭

౫) సాం॥ప్ర॥సూ॥ ౧,౬౧

సాధించుట కుపకరణములో యీ రహస్యమును దెలుపఁజాలవు పురు
షుఁడు విజ్ఞానస్వరూపియేకాని యానందస్వరూపిగాఁడు, ఏలన నానంద
మొక ప్రకృతిగుణము, సుఖదుఃఖానుభవము అన్నిటిలో ద్రష్టృదృశ్య
సంబంధ మున్నది సుఖదుఃఖములు బుద్ధికి జెందును.౧ విజ్ఞాన
ముతో నానందము నున్నచోఁ బురుషుని స్వభావములో ద్వైతమేర్ప
డును ౨ దుఃఖము పురుషస్వభావములో నున్నచో మోక్షావకాశము
లేకుండును పురుషునికిఁ జలనశక్తి లేదు, మోక్షసిద్ధి ప్రాప్తించినంతనే
యెచ్చటకును బోఁడు ౩ పురుషుని పరిమాణము పరిచ్ఛిన్నముగాదు
పరిచ్ఛిన్నమైనచో భాగపరికల్పితము నాశనముకలదియు నగును.౪
పురుషుఁ డణుస్వరూపిగాదు, అయినచో సర్వశరీరావస్థానుభవశక్తి
యుండకుండును పురుషునికిఁ గర్మసంగతియును లేదు పురుషుఁడు
సర్వగుణవిరహితుఁడు, కాకున్నచో మోక్షావకాశముండదు వస్తుస్వభావ
మనివార్యము, కావున సుఖదుఃఖము లాత్మకుండఁజాలవు

దైహికముగాను, మానసికముగాను, నైతికముగాను మానవులలో
భిన్నత్వమున్నది కావున నాత్మ లనేకము లున్నవని చెప్పవలెను
ప్రపంచములో విజ్ఞానజీవు లనేకము లున్నవి ప్రతి విజ్ఞానజీవియు
లోకము స్వీయదృక్పథముతో వీక్షించి గ్రహించును స్వతంత్రానుభవ
మును దానికిఁగలదు భిన్నదృక్పథములకుఁ గారణము ప్రకృతిగాదు,
అందుచే సాక్షిస్వరూపములగు భిన్నచేతనశక్తులున్నవి వీనికి భిన్నా
వయవములు, కర్మలు, గలవు భిన్నకాలములలో జననమరణములును
గలవు ౫ ఒకజీవి స్వర్గమునకు వేఱొకటి నరకమునకుఁ బోవును విజ్ఞాన
ప్రవాహములు వేఱనియు, నొక్కొక్క ప్రవాహము స్వయముగాఁ
బృథక్త్వమును గలిగియున్నదనియు సాంఖ్యము వక్కాణించుచున్నది

---

౧) సాం।ప్ర।సూ। ౬,౧౧

౨) సాం।ప్ర।సూ। ౧,౬౬

౩) సాం।ప్ర।సూ। ౧,౪౯

౪) సాం।ప్ర।సూ। ౧,౫౦

౫) సాం।ప్ర।సూ॥ ౬,౪౫ ౧,౧౪౯-౧౫౦

పృథగ్విజ్ఞాన ప్రవాహమున కేకత్వమును ఘటించు పురుషుఁడు లేనిదే యెట్లు చేకూరునో చెప్పఁజాలము కాని, భిన్నములైన ప్రత్యేక వ్యక్తిత్వము లుండుచోఁ బురుష నానాత్వము సిద్ధించును ఆత్మయొక్కటే యైనచో, నేయొకఁడు ముక్తిపొందిన నందఱును పొందవలెను ౧ స్వభావములో నాత్మ ప్రకృతికి వ్యతిరేకమైనచో ననేకాత్మ లున్నవని చెప్పవలెను ఏలన, సందరకుఁ బ్రకృతి యొకటియైయున్నది ఏకాత్మాస్తిత్వమును దెలుపు శాస్త్రవాక్యములు జీవ ముఖ్యగుణములు సమానములని ౨ చెప్పుటను నర్థమిచ్చురీతిని వివరింపఁబడినవి ఈ వాక్యములు జీవములు స్వరూపములో సమానములనియే కాని అన్నియు నొకటే ౩ యని చెప్ప వని వాదింపఁబడెను మోక్షమనఁగా బ్రహ్మైక్యముగాదు, ప్రకృతిసంబంధము పోవుటయే వానికిఁ బ్రకృతివస్తువులతోఁ దాత్కాలికముగా నున్న సంబంధమువలనఁ బ్రకృతివస్తు వ్యాపారముల నసంగదృష్టితోఁ దిలకించు సర్వసామాన్యలక్షణమండలలో మున్న జీవులకుఁ గలదు

ఉపనిషదాత్మభావము ననుసరించి, సాంఖ్య పురుషభావము గైకొనఁబడినది ౪ దాని కాద్యంతములు కాని, గుణములుకాని లేవు. అది సూక్ష్మము, సర్వవ్యాపి, నిత్యసాక్షి, మనోబుద్ధీంద్రియాతీతము, కేవలానిమిత్త తంతుపరికల్పిత జగత్స్వరూపమున కతీతమునైనది దానికిఁ బుట్టుకలేదు, అది దేనిని బుట్టింపదు దాని నిత్యత యనఁగా నెల్లప్పుడుండుటయే కాదు, అది అవ్యయపరిపూర్ణత గల దని యర్థము అది చిద్రూపమేకాని, వ్యావహారికముగా దానికి సర్వవస్తు విజ్ఞానములేదు, ఏలన వ్యావహారికజ్ఞాన ముపాధి పరిచ్ఛిన్నమైనది అది వివిధబంధముల నుండి విడువఁబడినచో నప్పుడు దానికి వికారముల జ్ఞానమేయుండదు

---

౧) సాం॥కా॥ ౧౮

౨) సాం॥ప్ర॥సూ॥ ౫,౬౧ సాం॥ప్ర॥భా॥ ౧,౧౫౪

౩) వైధర్మ్యవిరహాత్ ఇని అఖండతకాదు

౪) బృ॥ఉ॥ ౪,౩,౧౬, శ్వే॥ఉ॥ ౬,౧౧ గీ॥ అమృతబిందూపనిషత్తు ౫,౧౦

తన సహజావస్థలో నుండును.౧ పురుషునికిఁ బ్రకృతితో సంబంధ లేదు.౨ పురుషుఁడు నిర్వికారుఁడు, నుదాసీనుఁడు, నిష్క్రియు నైన సాక్షిమాత్రుఁడు౩ ప్రకృతిలక్షణములు, పురుషలక్షణము లు వ్యతిరేకములైనవి. ప్రకృతి యచేతనము, పురుషుఁడు చేతనుఁ పురుషుఁడు నిత్య నిర్వికారుఁడు, ప్రకృతి సవికార నిత్యత గు గుణత్రయాన్వితము, ప్రకృతి, పురుషుఁడు నిర్గుణుఁడు, ప్రక దృశ్యము పురుషుఁడు ద్రష్ట

౧౦—జీవాత్మ

దేహేంద్రియోపాధి సంబంధముచేఁ బరమాత్మ జీవాత్మం వ్యవహరింపఁబడును ౪ అహంకారసహితుఁ డగు పురుషుఁడే జీవా యనియు సంగరహితుఁడైన పురుషుఁడు కాఁడనియు విజ్ఞానభిక్షువు చె నాఁడు ౫ శుద్ధపురుషుఁడు బుద్ధ్యతీతుఁడు, కాని యాతఁడు బుద్ధిలోన కారరూపమునఁ బ్రతిఫలించి, సర్వదుఃఖాద్యవస్థానుభూతిఁ గాంచు మనకుఁ బుద్ధియందాత్మభ్రాంతి కలుగుచున్నది నిజముగా సహజ లక్షణములచేఁ బురుషుఁడు బుద్ధికతీతుఁ డనుసంగతిని మన మెఱు కుంటిమి ౬ ఇంద్రియాద్యుపాధిబద్ధమగు ప్రతి బుద్ధికిఁ బూర్వకర్మా గుణమైన౭ పృథగ్రూప మున్నది, ప్రతిబుద్ధికి నొక విశిష్టమగు సజ్ఞ మావరించి యున్నది జీవాత్మలో నేది వివిధవిషయావస్థల సన

---

౧) సాం। ప్ర। సూ। వృత్తి ౬, ౫౮

౨) బృహ। ఉ। ౪। ౪, ౩, ౧౫

౩) సాం। కా। ౧౯ పాల్బ్, హరిభద్రుని షడ్దర్శనసముచ్చయముపై మణిభద్ర వాక్యములు — అమూర్తశ్చేతనో భోగీ, నిత్యస్సర్వగతో౽క్రియః। అకర్తా నిర్గుణస్సూ ఆత్మా కాపిలదర్శనే॥

౪) సాం। ప్ర। సూ। వృత్తి ౬, ౬౩

౫) సాం। ప్ర। భా। ౬, ౬౩

౬) యో। సూ॥ ౨-౬

౭) సాం। ప్ర॥ భా॥ ౩, ౪౬

వించుచుఁ బ్రవాహరూపమై యున్నదో యట్టి మానసికవ్యక్తిత్వమే అహంకారము ఇట్టి వ్యక్తిత్వ నిత్యపరివర్తనము గలిగి తాత్కాలిక మైనదేకాని, దీని కాధారభూతమై నిత్యమైన పురుష స్వరూపము కాదు పురుషుఁడు మార్పులేని యవ్యయ స్వరూపుఁడు, జీవుఁడు ప్రకృతి ప్రపంచగతుఁడు వస్తుప్రపంచములో నహంకారములును వస్తువులే, వస్తువులతోపా టవియుఁ బారమార్థిక సత్యములు గావు ఇతరవస్తువు లెట్లు మనకుఁ దెలియునో యట్లే యవియును మన కనుభవగోచరములే, ప్రతిజీవికి మరణవశ మగుస్థూలదేహమందుఁ ఉతేంద్రియాదులతోఁ గూడిన సూక్ష్మశరీర మున్నది ఈసూక్ష్మశరీరమే పునర్జన్మమున కాధారము,(౧) భిన్నజన్మములలో జీవైకత్వమును బోషించునది సర్వానుభవసంస్కార నిలయమైన యీ సూక్ష్మశరీరమునే లింగశరీర మందురు, లింగ మనఁగాఁ బురుషుని గుర్తు చెప్పునది ఈ లింగదేహము వ్యవహార జగత్సంబంధసూచనలు, ఇవి లేనిదే పురుషనానాత్వమున కాధారము నశించును లింగదేహము లన్నియుఁ బ్రకృతి సంభవములు గావున గుణత్రయాన్వితములే ఒక లింగముయొక్క రూప మాయాగుణము లెట్టిపరిమాణములో మిశ్రితము లైనవో దానినిబట్టియుండును ప్రతి జన్మశీల మొక లింగాకృతినొందును, లింగదేహ మున్నంతకాలము జన్మము స్థూలదేహధారిత్వము దప్పవు అజ్ఞాన మౌర్ఖ్యములు లక్షణ ములుగా నుండుటచే నికృష్టతమ మగు పశుజన్మము తామసగరిష్ఠమై యుండును ఊహాస్మరణశక్తులు వికసింపనీ కారణముచేఁ బశువుల సుఖ దుఃఖానుభవములు విశేషకాలముండవు, నిశితములుగావు పశువులందలి సాత్త్వికాంశ మత్యల్పమగుటచే వానికి వర్తమానప్రవృత్తి కవసరమైన స్వల్పజ్ఞానమే యుండును రజోగుణ మధికమైనపుడు పురుషుఁడు మానవదేహమందుఁ బ్రవేశించును మానవులు విశ్రాంతిలేనివారై దుఃఖ వినిర్ముక్తికై నిత్యకృషి చేయుచుందురు సత్త్వగుణమతిశయవికాస మందినపుడు జీవికి మోక్షజ్ఞానము లభించును, అప్పు డిఁకఁ బ్రకృతి జీవుని దుఃఖమయజీవితమునకు బంధించియుంచలేదు ముక్తపురు షుఁడు జగన్నాటకము నసంగదృష్టితో విలోకించు సాక్షిమాత్రుఁడై

---

(౧) సాం ప్ర సూ ౩—౧౬

యుండును మరణకాలమునఁ బురుషుని ప్రకృతికి బంధించిన పాశములు తెగిపోయి, ముక్త పురుషుఁడు సర్వస్వతంత్రతను గాంచును ఈ మార్పు లనఁగా బంధమోక్షములు పురుషుని కనుబంధములై యున్న సూక్ష్మ దేహమునకుఁ జెందినవే కాని, శుద్ధచైతన్యస్వరూపియగు పురుషునకుఁ జెందవు కాని పురుషుఁడు రజస్తమోగుణము లతిశయించి యున్నంతకాలము తన సహజరూపమును మఱచిపోవును లింగ దేహాంతర్గతములై యున్న పురుషులనేకరూపులే। లింగ దేహభేదము లన్నియుఁ బ్రకృతిపరిణామ ప్రవాహమునకుఁ జెందినవే పరిణామ సిద్ధాంతము ననుసరించి మానవునకుఁ బశు, పక్షి, వృక్షలతాది సర్వ జీవులతోడను రక్తసంబంధ మున్నది

జీవాత్మ పురుషప్రకృతి మిశ్రమరూపము పురుష ప్రకృతి సాంగత్యముచే సూక్ష్మశరీరము ప్రకృతిసంభూతమగు జడపదార్థకల్పిత మైనను చేతనలక్షణయుక్త మగుచున్నది దానికి సుఖదుఃఖములు కర్మలు కర్మఫలములు జన్మాంతరానేక సంస్కారములును గలుగుచున్నవి ఆత్మ లేక పురుషుఁడు ప్రపంచ ప్రవృత్తియెడ నుదాసీనుఁడు, ప్రకృతి వస్తువులలో నొకటియగు బుద్ధికే ప్రవృత్తిలక్షణమైయున్నది కాని బుద్ధి సంబంధముచే నుదాసీనుఁడగు పురుషుఁడే కర్తగా గోచరించును నిజముగ కర్తృత్వ మంతఃకరణమునకుఁ జెందినది పురుషుఁడంతఃకరణమునకుఁ బ్రకాశమిచ్చును ౧ అచేతన మగు నంతః కరణము స్వయముగాఁ గర్త కాఁజాలదు, దానికిఁ జైతన్యమును బురుషుఁడే యిచ్చును శుద్ధచైతన్యముతో నొక ప్రత్యేక సంబంధ ముండుటచే నంతఃకరణమును బ్రకాశించుచున్నది చైతన్య మంతఃకరణములోఁ బ్రవేశింపదు, అందుఁ బ్రతిఫలించును ఈ పురుష ప్రకృతిసంబంధము నిత్యముగాదు ప్రకృతి సంపర్కమువలన బురుషుఁడు తన సహజ స్వరూపమును దెలిసికొని ప్రకృతి సంబంధములనుండి విముక్తిఁ గాంచును మానసిక భౌతిక జగత్తులకు రెంటికిఁ బ్రకృతియే యాధారము ఒకటి ద్రష్టగాను రెండవది దృశ్యముగాను వ్యవహరించును రెంటికి

౧) [illegible]

భిన్న పరిణామక్రమము లున్నవి.₁ ప్రకృతికిఁ గర్మయు గర్మ ఫలానుభవమును గలదు. సుఖదుఃఖములు ప్రకృతివికారములు. అజ్ఞానవశమునఁ బురుషుఁడు వాని ననుభవించును.₂ ప్రకృతి వ్యాపారములకుఁ జైతన్యప్రకాశ మున్నదని భావించి పురుషుఁడు ప్రకృతికర్మల నన్నిటిని నిష్క్రియుఁడై యవలోకించుచుండియు, తన స్వభావమును మఱచి, తానే యాలోచించు చుంటిననియుఁ గర్మ చేయుచుంటిననియు నమ్మును. ఇట్టి యజ్ఞాన విశ్వాసముచేఁ బురుషుఁడొక దేహమున బద్ధుఁడై తన యథార్థ జీవితమును గోల్పోవును. శాశ్వతశాంతిని బోఁగొట్టుకొని కాల గర్భమునఁబడి యశాంతి ననుభవించుట తటస్థించును. పురుషుఁడు చలింపడు, గాని దేహము స్థలాంతరమునకుఁ బోవుచుండును. నిష్క్రియుఁడై, అంగీకారా నంగీకారములు సూచించు పురుషుఁ డనఁగా ప్రకృతిలో జరుగు చలనమునకు నామాంతరమే. ప్రకృతి చేతనము గాకున్నను, పురుషసాన్నిధ్యవశమున దానొక సచేతన మని తలఁచు నట్లే, పురుషుఁడు కర్తగాకున్నను ప్రకృతికర్తృత్వమును దనదిగా నజ్ఞానవశమున భావించును. దుఃఖానుభవ మువాధివృత్తిరూపమగు భావమే. బంధము నిజముగాఁ జిత్తమునకే కలదు, దాని ఛాయయే పురుషునిపైఁ బడును.

సాంఖ్యము చెప్పు పురుషజీవస్వభావమున కద్వైతవేదాంతము ప్రకటించిన జీవాత్మ పదమాత్మస్వభావముతో సాదృశ్యమున్నది. అద్వైతవేదాంతము ననుసరించి, ప్రవృత్తియు, దాని కాధారమైన మనోదేహాదులు నాత్మకు లేవు. ఉపాధివశమున నాత్మ కర్తయను భ్రాంతి జనించును. ఉపాధివశంగతుఁ డగుటచే జీవుఁడే నిరుపాధి

₁) స్టోలా, వాచస్పతి గుణానా ద్వైరూప్యం వ్యవసేయాత్మకత్వమ్ వ్యవసాయాత్మకత్వంచ, తత్ర వ్యవసేయాత్మకతాం గ్రాహ్యత్వం ఆస్థాయ పంచ తన్మాత్రాణి భూతభౌతికాః. వ్యవసాయాత్మకత్వం తు గ్రహణస్వరూప మాస్థాయ సాహంకారా ణీంద్రియాణి (యోగవైశారది ౩, ౪౭)

₂) తత్త్వకౌముది, పు ౭

౩) సాం॥ కా॥ ౨౦, ౨౧ సాం॥ ప్ర॥ సూ॥ ౧ ౧౬౨-౧౬౩ యో॥ [illegible] భా॥ ౨౧ (కఠ ఉ॥ ౩, ౪)

౪) సాం॥ ప్ర॥ భా॥ ౧ ౫౭

కుఁడగు పురుషుఁడను భ్రాంతి కలుగుచున్నది అద్వైతమునందు వ్యక్తిత్వము సూక్ష్మశరీరమునకును, సాంఖ్యమునందు లింగశరీరమున కును నిజముగాఁ గలదు విజ్ఞానభిక్షు నద్వైత ప్రతిబింబవాద సదృశ భావములను వెల్లడించినాఁడు అంతఃకరణ మందాత్మ ప్రతిబింబించె ననునదే యీ వాదము ఈ చిదాభాసమే జీవాత్మ

జీవుని సంకుచితము పరిచ్ఛిన్నమునగు స్థితికిఁ గారణము పురు షుని సహజస్వభావము గాదు పురుషుఁడు తన సహజస్థితినుండి పతనము నొందినాఁడు పురుషుని యనుభవ మనఁగా వస్తువుల ప్రతిబింబ ములు పురుషుఁడు గ్రహించుటే ౧ ప్రకృతి పని చేయునపుడు, పురుషుఁడు తత్కర్మఫల మనుభవించును, ఏలన, ప్రకృతివ్యాపారమంతయుఁ బురుషుని నిమిత్త ముద్దేశింపఁబడినదే ౨ సరిగాఁజెప్పుచో, నవివేక జాతమైన యభిమానముచేతనే పురుషున కిట్టియనుభవము, కలుగుచుండు నిజము తెలియుటతోడనే, సుఖదుఃఖములును లేవు, కర్తృత్వమును భోక్తృత్వమునులేదు ౪

మోక్షముకొఱకై యత్నించుచున్న జీవాత్మభావమునకును, ననం తము నిర్వికారము నైన యాత్మ కెట్టిసంబంధములు నుండవను నద్వైత భావమునకును సామరస్యరూపమే సాంఖ్యసిద్ధాంతము కావుననే, పురు షుఁడు శాశ్వతముగా నిర్వికారుఁడైయున్నను, నాతఁడు దుఃఖాభాసము ననుభవించును స్ఫటికశిల సమీపమున నున్న రక్తవర్ణముగల పుష్పమును దనయందు బ్రతిఫలింపఁ జేయునుగాని, యెట్టి సంగ దోషము లేకుండ నుండునట్లే, యజ్ఞానవశమున దుఃఖ మనుభవించు చున్నట్లు భ్రాంతి పొడమినను, నిజముగా నాత్మ దుఃఖరహితమై స్వస్థితిలోనే యుండునని చెప్పఁబడెను సూర్యపురాణమునుండి విజ్ఞాన భిక్షు విట్లుదాహరించినాఁడు: "స్ఫటికము సమీపరక్తపగార్థ సాన్నిత్య ముచే రక్తవర్ణమై రన్పట్టినట్లే, నిర్వికారుఁ డగు పురుషుఁడు, వికారసహి

౧) పురుషస్య ఉపలబ్ధేః ప్రతిబింబాదా సూత్రం (సాం॥ ప్ర॥ భా॥ ౧-౧౦౪)

౨) సాం॥ ప్ర॥ సూ॥ ౧,౧౦౪

౩) సాం॥ ప్ర॥ సూ॥ ౧,౧౦౬

౪) సాం॥ ప్ర॥ సూ॥ ౧,౧౦౭

తుడుగ గోచరించును "౧ రక్తవర్ణపుష్పములుంచిన స్ఫటికపాత్రమ శంకరుఁ డుదాహరించెను ౨ పురుషుఁడు చలితుడైనట్లు కన్పట్టినచోఁ దాత్కాలికముగా సంబంధము గలిగిన మనశ్చాంచల్యముచే నట్లు కన్పట్టునేగాని నిజముగాఁ గాదు మన స్సంబంధము పురుషునిపై నెట్టి నిత్యానిత్యసాంగత్య చిహ్నమును గలిగింపఁజాలదు కారణము సాంగత్యము యథార్థముకాదు కావున, సంస్కారములు నేమియునుండవు

౧౧ – ప్రకృతి పురుషులు.

పురుష ప్రకృతిసంబంధ సమస్యయే సాంఖ్యతత్త్వములో నత్యంత క్లిష్టమైన సమస్య, ప్రకృతిపరిణామ సిద్ధాంతములో నొక గొప్పయాకర్షణ ముండుటయే కాక, తత్త్వలక్ష్యసిద్ధి కనుగుణముగా నది రూపింపఁబడినది ౩ ఆత్మ నజ్ఞాననిద్రనుండి మేల్కొల్పుటకే ప్రకృతి దురంతదుఃఖమయ మైన ప్రపంచమును బరిణమింపఁజేయును జగన్నాటకప్రదర్శనను విలోకించుచున్నను, నిర్వికారమై యున్న యాత్మకు విషాదగాథాపరిప్లుతమైన జగత్పరిణామ మవసరమైయున్నది ప్రకృతి వ్యాపారమున కంతకును పురుషుని ప్రయోజనముల సాధించుటే పరమలక్ష్యము కాని యీసంగతి ప్రకృతికిఁ దెలియదు ౪ పురాణ కల్పిత వైచిత్ర్యప్రదర్శనమునకు సాంఖ్యమిష్టపడదు కాని, జగదంతర్గతమైన ప్రయోజన మొకటి యున్నదని నిర్ణయించినది జడాత్మక మైనను నత్యంతశేముషీ వైభవవిలాసమును సూచించు ప్రకృతివ్యాపారఫలిత

---

౧) యథాహి కేవలో రక్తస్ఫటికో లక్ష్యతే జనైః
రంజకాద్యుపధానేన తద్వత్పరమపూరుషః ॥ సాం. ప్ర. ౨౫

పురుషుడు నిష్క్రియుఁడు నుదాసీనుఁడైనను గుణత్రయ సాంగత్యముచే కర్తవలె గోచరించును; పోల్చు

ప్రకృతేః కర్తృత్వం నిత్యత్వాత్ ప్రకృతిర్జడా
ప్రకృతే స్త్రిగుణావశేషాదా దాసీనో౽పి కర్తృవ త్ వి॥ ప॥ సా॥ ౧౦॥ ౧౧౯

౨) ఆత్మబోధ

౩) సాం॥ ప్ర॥ సూ॥ ౧ ౧ ౪, ౨౧

౪) సాం, కా ౪౫

మైన విచిత్ర్యద్భుత జగన్నిర్మాణవిధానము యొక్కయు, విశ్వసౌం
దర్యము యొక్కయు, భావగాంభీర్యము వర్ణనాతీతమే కాని ప్రకృతి
వ్యాపారము విజ్ఞానవిలసితముకాదని సాంఖ్యము స్పష్టముగాఁ జెప్పు
చున్నది ౧ సాంఖ్యమిచ్చిన యుపమానములు మనకు మార్గమును
సుగమ మొనర్చుట లేదు విజ్ఞానహీనము లయ్యు వృక్షములు ఫలముల
నెట్లిచ్చుచున్నవో యట్లే విజ్ఞానములేకున్నను ప్రకృతి కర్మచేయుచున్న
దని చెప్పఁబడెను ౨ మఱియు వత్స సంరక్షణనిమిత్తము గోవు పాల
నిచ్చుచున్నది జడపదార్థము హితకర్తృత్వము చేయఁజాలదు ప్రకృతి
వస్తువులు కేవలజడపదార్థ కల్పితములుగావు ప్రకృతి స్వయముగాఁ
క్రియాసమర్థమైనచో మోక్షమున కవకాశము లేదు, ఏలన నట్టి క్రియాశక్తి
పెంపొందుచుండును కాక, ప్రకృతి సహజముగా నిష్క్రియాత్మకమైనచో
వాస్తవిక జగద్వ్యాపారమంతయు నొక్కసారి యాగిపోవును ప్రకృతి
వ్యాపారము, తాను జలింపకున్నను, జలింపఁ జేయుశక్తిగల యొక
కర్తను సూచించును ప్రకృతి పరిణామమున కొక చేతనశక్తి యాధా
రమైయుండవలెను కాని సాంఖ్యమంగీకరించిన చేతనవ్యక్తులకు ప్రకృతి
పైఁ బ్రత్యక్ష ప్రభావములేదు కేవల పురుష సాన్నిధ్యవశముననే, ప్రకృతి
క్రియాపరతంత్ర మగు నని సాంఖ్యము చెప్పుచున్నది సృజనసామ
ర్థ్యము పురుషునికి లేకున్నను, నానావస్తుజాలసమన్వితమైన జగత్తునుద
యింపఁజేయు ప్రకృతి పురుషసాంగత్యవశమున నట్లు చేయునని
చెప్పఁబడెను ప్రకృతి యంధురాలు కాని పురుషుని యాజమాన్యముచే
నది జగత్తు నుదయింపఁ జేయుచున్నది ప్రకృతిపురుష సాంగత్యమెట్టి
దనఁ స్వచ్ఛ దృష్టిగలయొక కుంటివాఁడు దృఢపాదుఁడైన యొక
గ్రుడ్డివాని భుజములపై నధిరోహించుట వంటిది ౧ అనంతసంఖ్యా

౧) సాం॥ ప్రవ॥ సూ॥ ౩-౬౧,

౨) సాం॥ ప్ర॥ సూ॥ వృత్తి ౬౧

౩) సాం॥ కా॥ ౨౧ గౌడపాదు డిట్లుచెప్పెను ఒకకుంటివాఁడు నొక గ్రుడ్డి వాఁడు యాత్రచేయుచు నట్టడవిలో తమ యాత్రికులు తమ్ము విడిచిపోఁగా మార్గము కొఱకు వెదకికొనుచు దొంగలచేఁ బరుమఁబడి, యిరువురు కలిసి, కుశలప్రశ్నానంతర మొకరినొకరు చూపు దక్క నందుకొని పెక్కువయించిరి చూపుగల కుంటివాఁడు గ్రుడ్డివాని

కములగు జీవుల చలనముచేఁ బ్రకృతిపరిణామము నడచుచున్నది ప్రకృతిపైఁ బురుషప్రభావముచే గుణత్రయ సామ్యస్థితికి భంగమువాటిల్లి ప్రకృతిపరిణామము కలుగును ౨ పరస్పరము సామరస్యములో నున్న గుణముల సామ్యస్థితి పురుషసాన్నిధ్యముచేఁ జెడును పరిణామ మారంభించుటకుఁ బూర్వము ప్రకృతి సామ్యావస్థలో నున్నది, గణనాతీత సంఖ్యగల పురుషు లట్లే యుండిరి కాని, ప్రకృతిపై నొకజడాత్మక శక్తిప్రభావమును జూపిరి, దీనిచే ప్రకృతిసామ్యావస్థ చెడి, మొదటఁ బరిణామము నా వెనుక, జీర్ణనాశనదశలు సంభవించును ప్రకృతి తిరిగి సామ్యావస్థ నొందఁగా మరలఁ బురుషప్రభావముచే నొత్తిడి కలిగి, పరిణామదశ ప్రారంభ మగును సర్వజీవులు ముక్తిపొందువఱకు నీ విధానము జరుగుచుండును కావున జగత్పరిణామమున కాద్యంతకారణము పురుషుఁడే కాని పురుషుఁడు నిమిత్తమాత్రుఁడే, అతనికెట్టి సంకల్పమును లేదు, కేవల మతని సాన్నిధ్యప్రభావమే జగత్పరిణామహేతువు పురుషుఁడు ప్రకృతిపైఁ జూపు ప్రభావము సూదంటురాయి సూదిపైఁ జూపునట్టిది ౧ సాంఖ్యపురుషుఁ డారిస్టాటల్ దేవునితో సాదృశ్యమును గలిగియున్నట్లు తోఁచును జగత్పరిణామము తద

భుజములపై నెక్కి, వాఁడు నడచుచుండగఁ దాను మార్గము చూపుచుండెను అదేవిధముగాఁ గదలుశక్తి కాళ్ళున్నను జూచుశక్తి అతనియందుఁ గలదు అది కుంటివాని వలెనున్నది, చూచుశక్తి లేదు కాని కదలుశక్తి ప్రకృతియందున్నది ఇదియే అంధుఁడు మఱియు నీ కుంటివా రిరువురు తమ గమ్యస్థానము చేరిన వెనుక విడిపోవునట్లే, పురుషునకు ముక్తిలభించిన వెనుక ప్రకృతికిఁ బనిలేదు ప్రకృతి సహకారమునఁ బురుషుఁడు మోక్షప్రాప్తిఁ బొందును ఉభయుల కోరికలు నెరవేరినంతనే వారి సంబంధపాశమును దెగిపోవును (కారికా భాష్యము పు ౨౧)

౨) నిర్మాణాత్మకమగు పరిణామతత్త్వమున కొక మూలసూత్రము పరమపై యున్నది ఒక విధమగు మూలతత్త్వముగా దేశకాలభావమును గైకొని ఎలెగాండరు సండితుఁడు కాలమును క్రియాశక్తిగాఁ బ్రకటించినాఁడు పరిణామము మనస్సు గ్రంథమున కుపోద్ఘాతములో హాబ్‌హౌస్ సఁ పరిణామమును నడపుశక్తి యేదో యొక రూపమున మనస్సేయని నిర్ణయించెను తన ఎమర్జంటు ఇవల్యూషన్ గ్రంథములోఁ బరిణామక్రియాశక్తి దేవునిదే యని లాయడ్ మోర్గన్ చెప్పినాఁడు

౧) సాం॥కా॥ ౫౭ సాం॥ప్ర॥సూ॥ ౧౪౫

తీతుఁడై యున్న దేవుని ప్రభావమువలన జరుగుచున్న దనియుఁ గాని యీతఁడు జగదంతర్యామియై పనిచేయుఁడనియు నారిస్టోటల్ మతము. అరిస్టోటల్ చెప్పిన యీశ్వరుఁడు కేవల స్వగతజ్ఞాన నిశ్చలుఁడై పైనుండికాని లోనుండికాని లోకము నేరీతిని నడిపింపఁడు. ఈశ్వరుడు ప్రథమకర్తయై, జగచ్చలన హేతువగును, కాని యీ జగచ్చలనమున కాతని సంకల్పచోదితమైన కర్తృత్వ మేమియును లేదు. జగద్వ్యాపార సంబంధ మీశ్వరుని పరిపూర్ణతకు లోపమగును. అందుచే శుద్ధచిత్స్వరూపుఁడు నచలుఁడు నగు నీశ్వరుఁడు తన అస్తిత్వమాత్రముచేతనే జగత్ప్రవృత్తిహేతుభూతుఁ డగుచున్నాఁడు. అనంతర జగద్వస్తు వికాసము వస్తుస్వభావముచేతనే జరుగును. పురుషుఁడు ప్రకృతికి వేఱై యుండె ననియుఁ బ్రకృతిపై నాతని ప్రభావము సత్యమైనదైనను నది యెట్లు సమంజసమో చెప్పఁజాలము. రెంటికి సంబంధ మున్నమాట సత్యమే, కాని దాని రహస్యము మాత్రము మనవివేకమున కతీతమై యున్నది (౧). పురుషార్థసిద్ధికొఱకు ప్రకృతి వర్తించునని చెప్పరాదు. ఏలనఁ బురుషులు నిత్యముక్తస్వభావులు, ప్రకృతికర్మఫలములతో నిమిత్తము లేనివారు. జీవుల ప్రయోజనార్థమే ప్రకృతిప్రవృత్తి, అవిద్యా

---

(౧) సాంఖ్య, శంకరభాష్యము ౨-౨-౭. ప్రకృతివ్యాపారము జీవుల భోగనిమిత్తమా — జీవమోక్షసిద్ధిని చేకూర్చుటకొఱకా యను విషయమును జర్చించుచు శంకరుఁ డిట్లు చెప్పినాఁడు. 'సుఖదుఃఖసంగతి యెటువంటిదో యాత్మకు భోగమెట్లు చెప్పఁబడును? అది సాధ్యమగుచో మోక్షావకాశము లేకుండును. ఏలన నాత్మనిష్క్రియాత్మకము గావున మోక్షయత్నము చేయఁజాలదు. [illegible] అనేక [illegible] ప్రాప్తికొఱకే పనిచేయును. మోక్షమే లక్ష్యమైనచోఁ బ్రధానముయొక్క ప్రవృత్తి వ్యర్థమగును. ఏలనఁ బ్రధానము [illegible] మందే యాత్మ మోక్షావస్థగలదై యుండును. లేక ప్రకృతివ్యాపారాత్మకము భోగమోక్షములు రెంటికొఱకునైనచోఁ బ్రధానము [illegible] గల భోగవస్తువు [illegible] మైన దగుటచే మోక్షావకాశముండదు. ప్రధానముయొక్క ప్రవృత్తికి వాంఛాసిద్ధియే లక్ష్యమనుటకును వీలులేదు. ఏలన నిత్యశుద్ధమగు నాత్మకుఁగాని యచేతనమగు ప్రధానమునకుఁగాని యెట్టికామము నుండఁజాలదు. చిత్స్వరూపమైన ఆత్మయొక్క దర్శనశక్తి వ్యర్థమగునని ప్రధానము క్రియాపరతంత్రమై యున్నదందువేనియుఁ బ్రధానముయొక్క వ్యాపారమును నిరర్థకమగు నందువేనియు, [illegible] గూడ నెన్నడను ప్రవృత్తినుండి విరమింపవు గావున నెందుకొఱకు మోక్షావకాశము లేకుండఁబోవును."

వశులై జీవులు తాము లింగశరీరములతోఁ దాదాత్మ్యము నొంది, కామ్య ములు గలిగి, భోగజ్ఞానావసరమును పొందియున్నారు కావునఁ బ్రకృతి జీవుల నుత్పత్తిచేయును, జీవులు తమ బంధములనుండి విముక్తి గాంచుటకై, దుఃఖానుభవ మవకాశమును గల్పించును ౧ పురుష ప్రకృతిసంబంధ మూహింపఁబడెను కావున, యథార్థపురుషునికి యథార్థజగత్తుతో సంబంధమున్నది ఈ యూహ యున్నంతకాలము ప్రకృతి పురుషుని కనుగుణముగాఁ బ్రవర్తించును వృద్ధిక్షయశీలమగు ప్రకృతిప్రపంచము వేఱు, తానువేఱను సత్యమునుపురుషుఁడు గ్రహిం చుటకొఱకే ప్రకృతి పురుషుని సంబంధవృత్తిని గోల్పోవును ౨ ప్రకృతి పరిణామ ప్రధానకారణము కేవల పురుష సాన్నిధ్యము కాదు, ఏలన పురుషు లెల్లప్పుడు నున్నారు నిజమగు కారణము పురుష లవిద్యావశు లగుటయే

ప్రకృతి మహదాదితత్త్వములుగా మాఱుటకుఁబూర్వము భిన్న త్వములేని అవ్యక్త మింకను జనింపలేదు, ఏలన నదృష్టము మహజ్జాత ము, ప్రకృతి ప్రవృత్తి ప్రారంభమునకుఁ బూర్వమం దుండు నదియునై యున్నది పూర్వసృష్టిలోని యదృష్టము నిరర్థకము? ఏలన నది భిన్నవ్యక్తులయు భిన్నముగుటేకాక సృష్ట్యారంభమున భిన్నజీవుల కది విభాగింపఁబడి యుండలేదు పర్యవసాన మేమనఁగా, నజ్ఞానమే ప్రకృతి పరిణామకారణము,౩ ఏలన, ధర్మసంబంధ మజ్ఞానకార్యమే,౪ అజ్ఞానము ప్రకృతి పురుషుల తాత్కాలిక సంబంధమును గలిగించును! ఈ సంబంధము నిజము కాదు ఏలన, జ్ఞానోదయముతో నది నశించి పోవుచున్నది

ప్రకృతి యెట్లో పురుషులను వశమొనర్చుకొన్నది తన యిచ్ఛకు వ్యతిరేకముగాఁ బురుషు లెట్లో ప్రకృతి బంధములలోఁ జిక్కుకొనిరి నిత్య

౧) సాం॥ప్ర॥సూ॥ ౫, ౪

౨) సాం॥కా॥ ౬ సాం॥ప్ర॥సూ॥ ౧,౭౦

౩) యో॥సూ॥ ౨, ౨౪

౪) సాం॥ప్ర॥సూ॥ ౩, ౬౭

ముక్త స్వభావులగు పురుషులెట్లు నిత్యప్రకృతివలలో మొట్టమొదటఁ జిక్కుకొనిరో కారణము చెప్పబడలేదు. దానికిఁ గారణ మాదిలేని యవిద్యయే. అవిద్య కాదియున్నచో దానికిఁ బూర్వము జీవులు ముక్తాత్ములై యుండి, తరువాత బద్ధులు కావలసియుందురు. అనఁగా ముక్తపురుషబంధము స్వవిఘాతవచన మగును.

అవిద్య యెట్లు వచ్చెనో మన మెఱుఁగము. అందుచే దాని కాది లేదనియు నంత మున్నదనియుఁ జెప్పఁబడెను.[1] అవివేకమే పురుష ప్రకృతి సంయోగకారణము.[2] ఈ యవివేకము ప్రళయవేళఁగూడ నుండును. ప్రకృతిపురుష సంయోగముండదు. ఈ సంయోగము యథార్థపరిణామముకాదు, ఏలనఁ బురుషునిలోఁ గ్రొత్తలక్షణము లేమియు నుదయింప లేదు. పురుషప్రకృతి సంయోగము భోగిభోగ్య సంబంధ మని కొందఱు చెప్పిరి.[3]

౧౨ పురుషుఁడు—బుద్ధి

ప్రకృతి సంతానసామగ్రిలో నత్యంత ప్రధానమైనది బుద్ధియే. వస్తువుల నింద్రియములు బుద్ధికి సమర్పింపఁగా బుద్ధి వానినిఁ బురుషునకుఁ బ్రదర్శించును. పురుష ప్రకృతిభేదమును బుద్ధియే వివేకించి, పురుషుని యనుభవమున కవసరమైన సర్వకార్యఫలితములను జేకూర్చును.[4] తన సాన్నిధ్యముననున్న పురుషుఁడు తనలోఁ బ్రతిఫలించుటచే బుద్ధి పురుషస్వభావ స్వరూపములఁ బొంది సర్వవస్త్వనుభవము నొందుచున్నది. బుద్ధి ప్రకృతిభవమైనను, నందుచే నచేతనమైనను జేతనమువలెఁ గన్పట్టుచున్నది.[5] పురుషుడు తన చేతనత్వ

1) చూ. [illegible] సూ. ౬, ౧౨-౧౫
2) సాం. ప్ర. భా. ౧, ౫ యో. సూ. ౨-౨౩, ౨౪
3) [illegible] ౧, ౧౯ ఇట్టిసంబంధమును విజ్ఞానభిక్షు వంగీకరింపలేదు. ఏలన [illegible] జ్ఞానము చేయది నిర్మాణము కాదు. అనిత్యమైనచో [illegible] వచ్చును.
4) [illegible] చూ. [illegible] ౧
5) జీవ[illegible] ([illegible]) చూ. [illegible]

షునకు బుద్ధికి సంప్రదాన మొనర్పుటలేదు, 'ఏలనఁ బ్రకృతియొక్క సాత్త్వికాంశము స్వచ్ఛమైనదగుటచే నందుఁ బురుషుఁడు ప్రతిఫలించును దానితో నహంకారాభిమానములు గలిగి, యట్టిశక్తి తనదేయని ప్రకృతికి భ్రాంతి జనించుచున్నది ఈ భ్రాంతి పురుషునికిఁ గలుగుచున్నది, ఎట్లన చంద్రునికిఁ గదలిక లేకున్నను, జలప్రవాహచలనము నందుఁ బ్రతిఫలించు చంద్రుఁడును జలించుచున్నాఁడు'' (౧). బుద్ధ్యవస్థకును, పురుషునికిని సంయోగముండఁజాలదని వాచస్పతి నిశ్చయించినాఁడు, ఏలన, నీ రెండును సంబంధములేనిభిన్న రూపములు అందుచేతనే బుద్ధియందుఁ బురుషుఁడు ప్రతిఫలించుటచే బుద్ధి చైతన్యవంతమగుచున్నదని చెప్పఁబడెను బుద్ధి పురుష సంయోగాభాసమే యహంకారము పురుషుఁడుచూచినంతనే బుద్ధిలో మార్పు జనించును, అట్టి మార్పు కలిగినపుడు బుద్ధి పురుష సంశామాత్రమును గ్రహించును, ఇట్టి బుద్ధివికార పురుషసంయోగముతోడనే పురుషప్రకృతి సంయోగము సంభవించును పురుషప్రకృతిసంయోగ మెట్టిదనిన, మనస్సులో నుత్పన్నమగు రూపములన్నియుఁ బురుషుఁడు తనవేయని భ్రమించును బుద్ధిలక్షణమైన యవివేకమును, బద్ధపురుషునిలోఁ బ్రతిబింబించును (౨)

తనతో సన్నిహితసంపర్కముగల బుద్ధితోఁ బురుషునికి మొదట సంయోగము గలిగి, తరువాత మిగిలినవానితో నేర్పడును. పురుషుఁడు బుద్ధికి సాక్షియనియు, బుద్ధిసాహాయ్యమున నితర వస్తువుల విషయములో ద్రష్టయనియు విజ్ఞానభిక్షువు చెప్పినాఁడు. ముక్తుఁడు నుదాసీనుఁడునగు పురుషుఁడు బుద్ధిసంపర్కముచే సాక్షి యగుచున్నాఁడు (౩) ఆత్మకును దేహమునకును సంబంధము నిజమైనచో దేహలోపము లన్నియు నాత్మకు సంక్రమించును ఆత్మనిత్యశుద్ధమను సాంఖ్య సిద్ధాంతమునకు భంగము వాటిల్లును బుద్ధిదోషములన్నియుఁ బురు

౧) సాం।ప్ర।సూ। వృత్తి ౬-౫౮

౨) (సాం।ప్ర।భా। ౧,౧౬౫) ...మనఁగా నొకబుద్ధితో సంయోగము బుద్ధి పొంది సంయోగముచే పురుషునకు దుఃఖానుభవము కలుగుచున్నది

౩) సాం। ప్ర। భా। ౧,౧౬౦

షునియందుఁ బ్రతిఫలించుటచే బంధము సంభవించునది బుద్ధికి దని సహజస్వచ్ఛత లభించినప్పుడు ప్రతిఫలావకాశము నశించి, మోక్షము లభించును, అనఁగా బుద్ధి ప్రకృతి యందు లీనమగును, ప్రకృతి వ్యాపారము పురుషుని యర్థసిద్ధికొఱకే యని చెప్పుటలో నర్థ మేమనఁగ, బుద్ధి యొక్క శుద్ధిసంపాదనము నిమిత్తమే, బుద్ధి సహజముగా సాత్త్వికమే యైనను, పూర్వవాసనా సంబంధదోషముల వశమున వ్యక్తులలో నది రాజసమో, తామసమో యైయుండును మన మనుభవించు సుఖ దుఃఖానుభవము, బాహ్యప్రపంచముతో బుద్ధిసంయోగముచే లభించును; పురుషుఁడు సాక్షిమాత్రుఁడై యుండును బుద్ధి సుఖమునే కలుగఁజేయ వలసియున్నను, నూతనముగా వచ్చిన దోషములవలన దుఃఖమును గలిగించును ఈ కారణముచేతనే, భిన్నవస్తువుల కొకే వస్తువు భిన్నానుభవముల నిచ్చుచున్నది గ్రహింపవలసిన ప్రతివిషయమును మనము వ్యక్తిగతములగు భావముల ననుసరించి దర్శింతుము అందుచే నొక నికి సుఖమై తోఁచున దింకొకనికి దుఃఖమగుచున్నది, అంతేకాక మొదటి వ్యక్తికే తరువాత దుఃఖహేతువు గావచ్చును మనము సామాన్యముగా మనము కల్పించుకొనిన ప్రపంచములలో జీవించుచున్నాము, ందు మనకు నచ్చినవిషయముల కెక్కుడు ప్రాధాన్యము నిత్తుము మన సామాన్యజీవితములు వాంఛాపూరితములగుటచే, దుఃఖమును, సంశయాస్పదమగు సుఖలేశమును గలిసి మనకు లభించుచున్నవి మనము బుద్ధిని పవిత్ర మొనర్చి, పూర్వసంస్కారములను విసర్జించినచో, మనకుఁ గల భావములను విసర్జించి, వస్తుసహజ సంబంధములను దెలిసి కొందుము బుద్ధి సత్త్వసంశుద్ధమైనచో యథార్థజ్ఞానము లభించును, బుద్ధి రాజసగుణావృత మైనచోఁ దామసమును, తామసగుణోపేత మైనచో విపరీత జ్ఞానాదికమును సంభవించును (౧)

౮—జ్ఞానసామగ్రి

సకలవిధజ్ఞానమందును మూఁడు విషయము లుండును, తెలియఁబడువిషయము లేక జ్ఞేయము, తెలియునాతఁడు లేక జ్ఞాత, తెలియు

(౧) సత్త్వం యథార్థజ్ఞానహేతుః, రజో రాగహేతుః, తమో విపరీతజ్ఞానాది హేతుః

సాధనము లేక జ్ఞానము, సాంఖ్యతత్త్వమునందు శుద్ధచిత్స్వరూపమే ప్రమాత, వృత్తియే ప్రమాణము, వస్తురూపమగు వృత్తివికారము చిత్స్వరూపమునఁ బ్రతిబింబించుటయే ప్రమ లేక జ్ఞానము జ్ఞేయము వృత్తిప్రతిబింబవిషయమే "౧ అనుభవము పురుషునకుఁ జెందును ౨ బుద్ధ్యహంకారమానసేంద్రియములు ప్రమాతయొక్క సాధనసామగ్రి ఒకవిషయ మింద్రియములకు వేదన కలిగించునపుడు మనస్సు ౩ ఇంద్రియవేదనల కొకరూపము గల్పించి అహంకారమునకు సమర్పింపఁగా, నహంకారము దాని నాత్మకుఁ బ్రదర్శించును, బుద్ధి దాని నొక భావముగా మార్చును ౪ బుద్ధి దేహమంతయును నిండియుండును దానికి గతజన్మసంస్కారము లను వాసనలుండును, అవి తదనుగుణ పరిస్థితులు సంభవించునపు డావిష్కృతము లగును "ఇంద్రియములను ప్రవాహముల ద్వారమున వస్తుసంయోగము గలిగి కాని, లేక, అనుమాన సంజ్ఞాదికము వలనఁ గాని, తెలియఁదగిన వస్తురూపమైనవృత్తి మొదట బుద్ధియందు జనించును ఈవృత్తి వస్తుసంజ్ఞతో నొక ప్రతిబింబాకృతిని పురుషునియందుఁ బ్రవేశించి, ప్రకాశించును, పురుషుఁడు మార్పులేనివాఁడు గావున వస్తుప్రతిబింబరూపముగాఁ బరివర్తనము చెందఁజాలఁడు " వస్తుజ్ఞాన మనఁగా వస్తురూపముగా మారుటే యైనచోఁ బురుషున కట్టిమార్పు లేదు, అందుచే బుద్ధి కట్టి పరివర్తనము కలుగు నని చెప్పఁబడెను వస్తు వృత్త్యాకృతి గోచరించుటకుఁ

---

౧) సాం॥ ప్ర॥ భా॥ ౧-౮౭

౨) సాం॥ ప్ర॥ భా॥ ౧-౮౭

౩) పెక్కు కారణములచే మనస్సు పదునొకండవ యింద్రియమని గుర్తింపఁ బడెను నిత్యుఁడగు పురుషునకే సుఖదుఃఖాత్మకములగు వస్తువులతో ప్రత్యక్షసంబంధమున్నచో మోక్షావకాశము లేదు ఈ సంబంధము ప్రకృతి ద్వారమున నున్నదన్నచోఁ బ్రకృతియు నిత్యమైనదే కావున మోక్షావకాశము లేదు అనిత్యములగు ఘటాదులకు పురుషుని నిత్యమైన బుద్ధితో సంబంధము చెప్పుచో, నప్పుడు దృష్టాదృష్టవస్తు భేద మేర్పడ దేలన్న నేకక్షణమునందే సర్వవస్తువులు దర్శింపఁబడును ఘటాదులకు బుద్ధి సంబంధము బాహ్యేంద్రియములపై మాత్రమే యాధారపడియున్నదన్నచో మనదర్శనము లోకే కాలమునకుఁ జెందకుండుటకుఁ గారణ మరయఁదాలము

౪) తత్త్వకౌముది పు ౨౬, సంఖ్యాజ్ఞానసిద్ధాంతవిమర్శనమునకు చూ న్యా॥ వా॥ న్యా॥ వా॥ తా॥ టీక ౩, ౧ ౧౬

చిత్స్వరూపమున బుద్ధి ప్రతి ఫలింపవలెను ౧ ఈ ప్రతిబింబము బుద్ధి వికాసముచే జనించును. పురుషునిలో నీ ప్రతిబింబము ప్రతిఫలించు వస్తు వెంతకాలముండునో అంతకాల ముండును. బుద్ధివికారము పురుషునిలోఁ బ్రతిబింబించుట తరువాత జరుగునది గాక బుద్ధివికారము, ప్రతిబింబము నేక కాలమందే జరుగును. ఇంద్రియములద్వారమున బుద్ధి బాహ్యవస్తువులతో సంయోగము పొందినపుడు, బాహ్యవస్తురూపమును బొందును. వికారముచెందిన బుద్ధి యందుఁ బ్రతిఫలించిన చేతనశక్తి బుద్ధివికారము ననుకరించును. ఈ యనుకరణమే మనకుపలబ్ధికారణ మగుచున్నది. పురుషుని ప్రతిబింబము యథార్థసంయోగముకాదు, బుద్ధికిని పురుషునకును గలభేదమును గుర్తింపలేని యవివేకముచే నట్లు చూపట్టుచున్నది. బుద్ధిలోఁ బ్రతిఫలించు పురుషునికి బాహ్యవస్తు సంయోగమే జ్ఞానమనియుఁ బురుషుని కిట్టి జ్ఞానసంబంధమువలన "నేను కర్తనను నహంకారము జనించుచున్న దనియుఁ దెలియవలెను ౨ కాని, నిజముగా 'నేను' అను పురుషుఁడు కర్త కాఁజాలఁడు, కర్తయైన బుద్ధి యాలోచింపఁజాలదు ౩

బుద్ధివ్యాపారము పురుష సంపర్కములేనిదే జ్ఞానశక్తి కాఁజాలదు. మనోబుద్ధీంద్రియములచేతనము లనుభావము దీనివలన విశదమగు టకే యిట్లు చెప్పఁబడెను ౩

*) సాం. ప్రా. ౧౯౯.

౧) బుద్ధ్యారోపిత చైతన్యస్య విషయేణ సంబంధో జ్ఞానమ్, జ్ఞానేన సంబంధశ్చేతనో హంకరోమీతి ఉపలబ్ధిః (ఉదయనుని కుసుమాంజలి ౧౧౪ పై హరిదాస భట్టాచార్యుఁడు వ్రాసినది)

౨) వస్తు ప్రతిబింబ వికారముపొందిన మనస్సుద్వారమున నాత్మకు వస్తుజ్ఞానము కలుగునని వాచస్పతియుఁ నాత్మ మనస్సునందుఁ బ్రతిఫలింపఁగా నా మనస్సు తిరిగి యాత్మయందు బ్రతిబింబించుటవల్ల వస్తుజ్ఞానము కలుగునని విజ్ఞానభిక్షువును దలఁచిరి

౩) సాంఖ్యసిద్ధాంతమునందుఁ బురుషుని ప్రభావము ప్రకృతిపై వ్యాపించువఱకు బుద్ధ్యహంకారాదు లుదయింపఁజాలవు. అందువలన బుద్ధికేవలము జడపదార్థమని చెప్ప నవసరములేదు. పురుషప్రభావమువల నే బుద్ధి వికసించును. బుద్ధ్యహంకారాదులు పురుషుని యుపయోగమునకై సిద్ధముచేయఁబడియున్న యుపకరణములనియు బురుషుఁడు

అంతరింద్రియములు జడాత్మకములైన ప్రకృతిసామగ్రియే చూచుట, ఆలోచించుట, కోరుట, నిర్ణయించుట మున్నగునవి మానసికములైన యంతరంగప్రవృత్తులు ౧. ఇవి యచేతనములుగానే యుండి పురుషలక్షణముచేఁ జైతన్యవంతము అగును. ఇదిమాత్రము కేవల పురుషప్రవృత్తి, మిగిలిన క్రియాప్రవృత్తి యంతయుఁ బ్రకృతికిఁ జెందినదే. పురుషుఁడొక చలనములేని యద్దము, ఇందంతఃకరణము ప్రతిఫలించును. చేతనమైన యాత్మ తన దివ్యశక్తిచే సర్వేంద్రియ వ్యాపారములను జైతన్యవంతము లొనర్చి, వాని జడత్వమును బోనాడును. బుద్ధికిఁ బురుషసాన్నిధ్యమేకాక, బుద్ధియందుఁ బురుషప్రతిబింబమునుగూడ సాంఖ్య మంగీకరించును. మనము ముఖ ప్రతిబింబము నద్దములోఁ జూచునట్లే, బుద్ధిలోఁ బురుష ప్రతిబింబమును గుర్తింతుము. చేతనశక్తి కాత్మదర్శన మిట్లు తప్ప వేఱొక రీతిని సాధ్యము కాదు ౨.

రూపరహితమగు పురుషునికిని స్వరూపమగు బుద్ధికిని గల సంబంధము దురూహమైనది. వాచస్పతి ననుసరించి, దేశకాలావధులలో నీ రెంటికి సంయోగ మసంబద్ధము. అందుచే నాతఁడు సన్నిధి యనఁగా యోగ్యత యని యర్థము చెప్పినాఁడు. పురుషుఁడు బుద్ధిప్రవృత్తినుండి వేరైయున్నను, బుద్ధితోఁ దాదాత్మ్యమునుబొందు విభ్రాంతికి వశుఁడై, తదవస్థల నన్నిటిని తన కాపాదించుకొనుచున్నాఁడు. అట్టి విశిష్టమైన యోగ్యత నంగీకరించినయెడల, మోక్షకాలమునఁ బురుషుఁడు దాని నుండి విముక్తి పొందుట కభ్యంతర ముండరాదని విజ్ఞానభిక్షువు

సాంఖ్యమున దూరదర్శినీ యంత్రము ద్వారమువలె జూచువారికి చేతనములు నచలములనైయుండునని యిం కమూహా నవసరములేదు. ప్రకృతి సామ్యస్థితిని పురుషుని చలింపఁజేయువారికిఁ బ్రకృతి బుద్ధి నుదయింపఁజేయఁ జాలదనునది సాంఖ్యమూల సిద్ధాంతము.

౧) మనోబుద్ధ్యహంకారము లొకే యింద్రియముగ జూడఁబడెను.

౨) చిచ్ఛాయాపత్తి (సాం. ౬౪ ౧౫)

వాదించెను. అనఁగాఁ బురుషుఁడు బుద్ధివ్యాపారమును శాశ్వతముగా అనుభవించుచునే యుండును గావున మోక్షావకాశము లేదని చెప్ప వలసి యుండును. అందుచే నాతఁడు ప్రతిజ్ఞానక్రియయందును బుద్ధితోఁ బురుషునికి యథార్థసంయోగ మున్నదని వాదించినాఁడు. అట్టి సంయోగమువలనఁ బురుషుని కేమార్పు నుండనవసరము లేదు, ఏలన మార్పునఁ గాఁ గ్రొత్తగుణము ఉత్పన్నము అగుటయే, బుద్ధి వికారవశమై, పురుషునిలోఁ బ్రతిఫలించునపుడు, పురుషునిలో, 'నేను కర్త'' నను భావ ముదయించును, పురుషుఁడు బుద్ధిలోఁ బ్రతి ఫలించినపుడు, బుద్ధి చేతనమువలెఁ బ్రకాశించును. బుద్ధి పురుషసంబంధము స్ఫటికములో సన్నిధియున్న రక్తపుష్ప ప్రతిబింబమువంటిదని విజ్ఞానభిక్షు వంగీకరించెను. నిజముగాఁ బుష్పసంబంధము లేదు గాని, సంబంధమున్నదను భ్రాంతి కలుగుచున్నది ౧

అనంతసంఖ్యగల పురుషులు, విశ్వవ్యాప్తి కలిగి, చేతన స్వరూపులైనను, సర్వవస్తువులను సర్వకాలములలోఁ బ్రకాశింపఁజేయుటలేదు, ఏలన వానిస్వభావము సంగరహితము, అందుచే వస్తురూపము నొందుట కవకాశము లేదు. తమకుఁజెందిన బుద్ధులందే పురుషులు ప్రతిఫలింతురు కాని, యితరములందుఁ గాదు. ఏ వస్తువు బుద్ధికి వికారము కల్పించునో యా వస్తువు విదిత మగును, ఏదికాదో, అది మన కగోచరము ౨

జాగ్రత్స్వప్నసుషుప్తి మరణావస్థల భేదము గుర్తింపఁబడెను. జాగ్రదవస్థలో నింద్రియముల ద్వారమున బాహ్యవస్తువులతో బుద్ధి తాదాత్మ్యము పొందును. పూర్వానుభవ సంస్కారముల రూపములతో బుద్ధి స్వప్నదశలోఁ దాదాత్మ్య మందును. సుషుప్తిద్వివిధము, ఇది బుద్ధిలయము సంపూర్ణము నసంపూర్ణమునగు దశల ననుసరించి యుండును. అసమగ్ర లయావస్థలో బుద్ధి వస్తురూపములఁ బొందదు, కాని సుఖదుఃఖమాంద్యములను బొందును. మాంద్యము దాని సహజ లక్షణమే. అందుచేతనే మనము నిద్రనుండి మేల్కాంచినప్పుడు, మన

---

౧) సాం॥ ప్ర॥ భా॥ ౧-౮౭ యో॥ సూ॥ ౧ ౪ ౭ యో॥ భా॥ ౨౨ ౧౮ ౪ ౨
౨) సాం॥ద॥సం॥ ౧౫

నిద్రయొక్క స్వరూపానుగుణమైనస్మరణ మునకు గలుగును మరణా వస్థలో మనకు బుద్ధియొక్క సంపూర్ణలయము సిద్ధించును ౧

౧౪ జ్ఞానాధారములు

జ్ఞానవ్యాపారము ఐదువిధములు, ప్రమాణము లేక శుద్ధజ్ఞానము, విపర్యయము లేక జ్ఞానవిషయమునకు లేని రూపముపై నాధారపడిన అయథార్థజ్ఞానము, ౨ వికల్పము లేక రెండు విషయములలో నేదియో తెలియక యూగులాడు సంశయావస్థను దెలుపునది, ౩ తమస్సుపై ౪ నాధారపడిన నిద్రావస్థ, స్మృతి

ప్రత్యక్షానుమానశబ్దప్రమాణత్రయమును సాంఖ్య మంగీక రించును ౫ ఇంద్రియవ్యాపారముచే జనించునది ప్రత్యక్ష జ్ఞానము ఘటమువంటి యొక వస్తువు దృష్ట్యావరణమున నున్నప్పుడు బుద్ధి ఘట రూపమునొందును ౬ ఆత్మ యప్పుడు ఘటాస్తిత్వమును గ్రహించును ౭ ప్రత్యక్షము నిర్వికల్పక మనియు సవికల్పక మనియు గుర్తింపబడెను వాచస్పతి ననుసరించి యింద్రియముల ద్వారమున బుద్ధి బాహ్యవస్తు సంయోగము నొందును. ప్రథమసంయోగములో వస్తువిశేషములు తెలియని నిర్వికల్పకజ్ఞానమే యుండును తరువాత మానసికవికల్ప సంకల్ప వ్యాపారఫలితముగా వస్తు వొకవిశిష్టస్వభావము గలదిగా గోచ రించిన మనకు సవికల్పకజ్ఞానము లభించును ప్రత్యక్ష దర్శనమునకు

---

౧) సాం॥ప్ర॥భా॥ ౧ ౧౪౭

౨) యో॥ సూ॥ ౧,౮

౩) యో॥సూ॥ ౧,౯

౪) యో॥సూ॥ ౧,౧౦

౫) సాం॥కా॥ ౪

౬) తదాకారోల్లేఖి

౭) సాం॥ప్ర॥సూ॥ ౧,౮౭

౮) బోల్చు వ్యాసుడు [illegible] సముదాయో ద్రవ్యమ్ (యో॥భా॥ ౩ ౪౪)

మనోవ్యాపార మవసర మని వాచస్పతి ఎంచియుండఁగా నది యవసరము లేదనియు, నింద్రియద్వారమున బుద్ధి వస్తుసంయోగము పొందుననియు విజ్ఞానభిక్షు వూహించినాఁడు ఇంద్రియవిషయముల నొక పొందికకుఁదెచ్చి సవికల్పకదర్శనముగా నొక క్రమములోఁ గూర్చుపని మనస్సుచేయు నని వాచస్పతి భావించెను, వస్తువుల సవికల్పకలక్షణము నింద్రియములు ప్రత్యక్షముగా దర్శించుననియు, నూహాసంశయకామలక్షణములను ప్రదర్శించునది మాత్రమే మనస్సనియు విజ్ఞానభిక్షువు చెప్పినాఁడు యోగదృష్టిని సాంఖ్య మంగీకరించినది, సర్వవస్తువులును సర్వకాలములందును వ్యక్తములో, అవ్యక్తములో, యైయుండునని సాంఖ్యమతము ధ్యానమువలన లభించిన శక్తులతోఁ గూడిన యోగిమానసము, సూక్ష్మరూపములలో నున్న భూతభవిష్యద్వస్తుజాలముతో సంయోగముచేఁ దెలిసికొనఁగలదు ౧ మనశ్శక్తులవలనఁ గలుగు యోగదృష్టికి నింద్రియదృష్టికిని చాల భేద మున్నది స్మృతిజ్ఞానమునందు, మనస్సు, నహంకారము, బుద్ధియు మాత్రమే పనిచేయును, కాని వీని వ్యాపారమునకుఁ బూర్వప్రత్యక్షదర్శనసంస్కారములుండును బాహ్యేంద్రియములు బాహ్యవస్తువులు లేనిదే పనిచేయఁజాలవు కాని మనస్సుమాత్రము భూతభవిష్యద్వస్తువులను గూడ భావింపఁగలదు అంతర్దృష్టిలో నింద్రియముల సహకారము లేకుండును బుద్ధి సుఖదుఃఖావస్థలను దర్శింపఁగలదు ౨ ప్రత్యభిజ్ఞయుఁ బ్రత్యక్షములోనికిఁ దేఁబడెను ఇది సాధ్యమే, ఏలన బుద్ధి నిత్యమైనది, వ్యక్తులయొక్క క్షణికవీక్షణములకు భిన్నమైనది ఈ నిత్యమైనబుద్ధి మార్పులనొంది, ప్రత్యభిజ్ఞలోఁగల భిన్నజ్ఞానక్రియలతో సంపర్కము గలిగిన దగును ఆత్మ మార్పు లేని దగుటచె నిట్టి సంపర్కము దాని కుండదు ౩

౧) సాం॥ ప్ర॥ భా॥ ౧,౯౧

౨) వస్తుసంపర్కములేని సుషుప్త్యవస్థలో వ్యక్తమగునది సాత్త్వికసుఖము (శాంతిమయము) అదియే బుద్ధిస్వభావము దానినే ఆత్మసుఖమనవచ్చును (సాం॥ ప్ర॥ భా॥ ౧,౬౫)

౩) ఈ సిద్ధాంత విమర్శకు చూ॥ న్యా॥ సూ॥ ౩,౨,౧

సాంఖ్యమునననుసరించి ఒకజ్ఞానక్రియ నింకొకటి తెలియఁజాలదు, కాని యాత్మయే దానిని గ్రహించును. జ్ఞానక్రియ బుద్ధివ్యాపారము. బుద్ధి యచేతనము, అందుచే నది దానికే జ్ఞానవిషయము కాఁజాలదు, ఆత్మయే దానిని గ్రహింపగలదు ౧

అభావము ప్రత్యక్షములోని దనియే చెప్పఁబడెను. కేవలాగోచరత్వ మభావ మనరాదు. దూరస్థితి, అత్యంతసామీప్యము, అత్యంత సూక్ష్మత, యింద్రియచాంచల్యము, అశ్రద్ధ వస్తు వాచ్ఛాదింపఁబడుట, అన్యవస్తుసంసర్గము ౨ మున్నగు కారణములచే నగోచరత్వము సంభవింపనగును

అనుమానము ద్వివిధము, వీతము, అవీతము. మొదటిది భావాత్మక సాదృశ్యముపై నాధారపడును. రెండవ దభావాత్మక సాదృశ్యముపై నిలుచును ౩. పంచావయవసహిత తర్కవాక్య మంగీకరింపఁబడెను ౪. సాదృశ్యదర్శనము, తల్లోపమునున్నప్పుడు సామాన్యధర్మము ప్రతిపాద్య మగును ౫. నిత్యసాదృశ్యమును జూపు వ్యాప్తి ప్రత్యేకనియమము కాదు ౬. అదియొక వస్తుసంబంధమేకాని వస్తువు కాదు ౭. అర్థాపత్తి సంభవము అనుమానాంతర్గతములే యని చెప్పఁబడెను

---

౧) యో. భా. ౧. ౯

౨) సాం. కా. ౭. సాం. ప్ర. భా. ౧. ౧౦౮

౩) పూర్వవత్, శేషవత్, సామాన్యతోదృష్టములను మొదటిదానితో క్రిందను శేషవత్తును రెండవదాని క్రిందను వాచస్పతి చెప్పెను. చూ. తత్త్వకౌముది ౫

౪) సాం. ప్ర. భా. ౧. ౧౦౨

౫) సాం. ప్ర. భా. వృత్తి ౫–౨౮. సాధ్యసాధనముల నిత్యసాహచర్యము గాని, ఏదో యొకదాని నిత్యసాహచర్యము గాని వ్యాప్తియనఁబడును (సాం. ప్ర. భా. సూ. ౫. ౨౯). ఉత్పత్తిగల సర్వవస్తువులు అనిత్యములు. ధూమ సహితము లన్నియు అగ్నియుతములు. ఇవి ఉదాహరణములు

౬) తత్త్వాంతరము, ... ఏది ... దానియొక్క శక్తిని గలిగియుండు ... వ్యాప్తియని ... (ఆధేయశక్తి యోగము, ౫. ౩౨)

౭) ౫. ౩౩–౩౬

ఆప్తవచనముగూడ నొక జ్ఞానాధారమే. వస్తుశబ్దముల కభిధాభి
ధేయత్వసంబంధ మున్నది. ఆప్తవచనము, ఆచార ధర్మము, సంప్ర
దాయనియుతి దీనిని ధ్రువపఱచును ౧. వేదములు పురుషకల్పితము
లని చెప్పరాదు, ఏలన వానిని గల్పింప సమర్థు లెవరును లేరు ౨.
ముక్తపురుషులకు వేదములతో నిమిత్తము లేదు. బద్ధజీవులు వేదములను
రచింప నసమర్థులు. ౩ వేదములు నిత్యములును గావు, ఏలన వానికిఁ
గార్యలక్షణములున్నవి. అక్షరము నుచ్చరించిన వెంటనే నశించును.
"ఈ యక్షర మదియే" యని మనము చెప్పునపు డది యేకజాతికిఁ
జెందునని మన భావము ౪. పురుషకృతములు కానంతమాత్రమున
వేదములు శాశ్వతము లని నిర్ణయింపరాదు, ఏలన నొక మొలక పురుష
కృతము కాకపోవచ్చును, అది నిత్యమైనది గాదు ౫. వేదవిషయములు
అతీంద్రియములు, కాని, "అతీంద్రియవిషయము లంతర్దృష్టిగోచ
రములే, వానికిఁ బదార్థలక్షణ నిర్ణయము చేయు సామాన్యరూపము లుండ
వచ్చును, లేక శబ్దముచే వస్తువు తెలియునగును" ౬. వేదములు పురుష
కృతములు గాకున్నను, విషయములను దెలియఁజేయు వానిశక్తి
నాప్తులు వారి శిష్యుల కందఁజేసిరి ౭. వేద మపౌరుషేయము కావున
సంశయవికల్పాది దోషరహితమై, స్వతఃప్రమాణ యుక్తిమైనది.
వేదముల ప్రామాణ్యము వేదేతరములపై నాధారపడు నెడల మన తవి
ప్రమాణములు కాజాలవు ౮. కల్పారంభమునఁ గపిలునికి వేదస్మృతి

---

౧) సాం॥ప్ర॥సూ॥ వృత్తి ౫, ౪౮

౨) సాం॥ ప్ర॥ భా॥ ౫, ౪౬

౩) సాం॥ ప్ర॥ సూ॥ ౫, ౪౦

౪) సాం॥ ప్ర॥ భా॥ వృత్తి [illegible] లో స్ఫోటవాదము ఖండింపఁబడినది; శబ్దము కార్యల [illegible] గలది కావున నిత్య మని చెప్పఁబడెను (౫, ౫౮)

౫) సాం॥ ప్ర॥ సూ॥ ౫, ౪౮

౬) అతీంద్రియమ... (సాం। ప్ర। భా। ౫, ౪౯)

౭) సాం। ప్ర। సూ। ౫, ౪౮

౮) సాం। ప్ర। సూ। ౫, ౫౧

యుండెను ముక్తపురుషులు వేదవాక్యములను దమ జీవితములో నను
ష్ఠానముచే ఋజువుచేసి, యితరుల కందఁజేసిరి మనకుఁ శాస్త్రోప
దేశము చేయువారు ద్రష్టలు కాక, వాని నితరులనుండి గౌరవముచే
నంగీకరించినయెడల నంధు లంధులను నడిపినట్లగును ౧ ఆప్తుల
వాక్యములు ప్రమాణములుగా నేల నంగీకరించుటకుఁ గారణమేమన,
నాయుర్వేదాద్యన్యశాస్త్రములలో వారి వాక్యము లాచరణలోఁ బరీక్షకు
నిలచినవి ౨

వేదములే కాక యితరదర్శనము లపౌరుషేయములని వాదించుట
కవకాశ మున్నదని సాంఖ్య మెఱిఁగి యుండుటచే నేవి నిజముగా
నపౌరుషేయములో నిర్ణయించుటకు హేతువాద మవసర మని ప్రకటిం
చెను వాచస్పతి యిట్లు నుడివెను: "ఈ దర్శనము లప్రమాణము
లగుటకుఁ గారణ మేమన నివి హేతుయుక్తములు కాని ప్రకటనలు
చేయుట, సమర్థించుటకుఁ దగిన యాధారముల జూపకుండుట, తర్క
ప్రమాణ విరుద్ధ ప్రసంగము లుగ్గడించుట, మ్లేచ్ఛ సంకీర్ణజాతులు వీని
నంగీకరించుటయునై యున్నవి" ౩ తన వృత్తిలో ననిరుద్ధుఁ డీ
భావము నుదాహరించెను "ఒక యాప్తుఁడు పలికెనుగదా యని మహా
సురు లాకసమునుండి భూమిపైఁ బడరు హేతుసంబంధము లైన
వాక్యములనే నేనును, మీవంటివారు నంగీకరింపవలెను" ౪

తా నొక క్రొత్తపద్ధతి పట్టినను నవవాదమునకుఁ బాల్పడకుండు
టకై సాంఖ్యము వేదప్రామాణ్యము నంగీకరించెను కాని మనము
ముందుఁ జూడఁబోవురీతిగా, నది పెక్కు పూర్వవిశ్వాసములను విసర్జించి
పెక్కింటిని విస్మరించెను అయిన నది యెన్నఁడును ప్రత్యక్షముగా
వేదములను ధిక్కరింపలేదు, కాని వాని మూలాధారముల ననుసరించెను

---

౧) సాం॥ ప్ర॥ సూ॥ ౯,౮౧

౨) సాం॥ సూ॥ ౧,౯౮

౩) తత్త్వకౌముది, ౫

౪) 'నహ్యాప్తవచనా న్నభసో నిపతన్తి మహాసురాః ।
యుక్తిమద్వచనమ్ గ్రాహ్యం మయా౽న్యైశ్చ భవద్విధైః ॥ (౧,–౬)

బుద్ధివికారము ప్రమాణము, ఈప్రమాణము యొక్క యుక్తాయుక్తత అనంతరవికారము వలననె పరీక్షింపఁబడవలెను, కాని బాహ్యవస్తుప్రమాణమున కిచటఁ బ్రసక్తియుండరాదు. భ్రమాజ్ఞానమున కభావము కాక భావాత్మక ద్రవ్యమే విషయము. జలభ్రాంతికి జలమే విషయము, రవికిరణదర్శనజ్ఞానముచే నీభ్రాంతి తొలఁగినపుడు రవికిరణములే జ్ఞానవిషయము లగును [1]. ప్రమాణతాప్రమాణతలు జ్ఞానక్రియకుఁ జెందినవే [2]. శ్రుతియొక్కటే స్వతః ప్రమాణ మనియుఁ బ్రత్యక్షానుమానములకు దోషము సంక్రమింపవచ్చును గావున వాని నితరసాక్ష్యములచే ఋజువుచేయవలసియుండు ననియుఁ గొన్నివేళలఁ జెప్పఁబడెను [3]. అర్థక్రియాకారిత్వమె ప్రమాణసిద్ధిని నిర్ణయింప సమర్థమైనది. మన జ్ఞాన మహంకార కలుషితము, నిరహంకారమైన స్వచ్ఛప్రపంచజ్ఞాన ముండుట దుస్తరమైన విషయము. జీవుఁ డాత్మనిర్మిత మగు నహంకారకారాగారబద్ధుఁడై యుండుటచేఁ దదతీతదృష్టి కలిగి సత్యమును గాంచుట సులభసాధ్యము కాదు. అందుచే మన యింద్రియ జ్ఞానసంపత్తియు నిట్టి దోషవిషసిక్తమైయున్నది. పురుషసంబంధమైన ప్రతిజ్ఞానాంశము నంతఃకరణప్రవృత్తిగా భ్రమాస్పదమై యున్నది. బుద్ధియొక్క ఛాయ పురుషునిపైఁ బడినపుడే, పురుషుఁడు తనకు జ్ఞానసంబంధము గల కర్తగా భ్రమించును [5].

౧౬—సాంఖ్యజ్ఞానసిద్ధాంతము.

కొన్ని సామాన్య పరిశీలనములు

సాంఖ్యతత్త్వసమీక్ష నింకొక ప్రకరణమునకు విడిచి, సాంఖ్యజ్ఞానసిద్ధాంతముల నిచట సంగ్రహముగాఁ బరిశీలింతము. వ్యవహార

---

౧) యుక్తాయుక్తభేదము [illegible] దీనిని ప్రభాచంద్రుఁడు ఖండించినాఁడు.

౨) నైయాయికుఁ డీ [illegible] ఖండించెను. [illegible] జ్ఞానక్రియలు సహజముగా సయుక్తములైనచో మనసు ప్రవృత్తివలనము కాఁదాలను. లేక సయుక్తములైచో [illegible] స్పష్టముగానున్న దోషములకు మనము కారణములఁ జెప్పఁజాలము.

౩) [illegible]

౪) తత్త్వకౌముది పు ౫

౫) [illegible] తత్త్వజ్ఞానమొక్కటియు సాంఖ్య[illegible] జ్ఞానసిద్ధాంత[illegible] [illegible] (పురుషులు) [illegible] (వక్ష్య[illegible]

జగత్తులో గోచరించు వస్తువులనుగూర్చి వ్యక్తి యనుభవమునుండి, సాంఖ్యము వ్యక్తులయొక్కయు వస్తువులయొక్కయు స్వతంత్రాస్తిత్వమును నిరూపింప వాదించినది. న్యాయవైశేషికజ్ఞానసిద్ధాంతచర్చలో మన మిదివఱకుఁ జూచి యున్నరీతిగా, యథార్థజగత్తులో సర్థకారిత్వము లేవి శుద్ధవ్యక్తులు, వస్తువులు కేవల మూహాజన్యములు మాత్రమే. సాంఖ్య మనుభవ జగద్వైకత్వమును సంబంధము లేని వ్యక్తులుగాను విషయములుగాను విభాగించి, మన యనుభవ మెట్లు సాధ్యమో విశదీకరింపలేక పోయెను. సర్వజ్ఞానవిషయములను బ్రకాశింపఁజేయు నిత్యజ్యోతియు శుద్ధచేతనము పురుషుఁ డని భావించుట వలనను, బ్రకృతి పురుషునికిఁ బూర్తిగా వ్యతిరేకమైన దని నిర్ణయించుటవలనను, బ్రకృతి పురుషుని కెన్నఁడు విషయము కాఁజాలదు. పురుషప్రకృతుల మధ్యమందు సాంఖ్యము త్రవ్వినగొయ్యి నది యెన్నఁటికినిఁ బూడ్పఁ జాలదయ్యెను. సాన్నిధ్యప్రతిబింబాద్యుపమానము లూహాకల్పిత రోగముల కుచితములైన యౌషధములుగాఁ బనిచేయ వయ్యెను. ప్రకృతి పురుష స్వభావము సాంఖ్యము చెప్పినదే నిజమైనచోఁ బురుషుఁడు ప్రకృతి నెన్నఁ డెఱుఁగఁ జాలఁడు. తన చైతన్యరాశిలో బుద్ధివికారప్రతిబింబము అనఁబడున దెట్లు తటస్థించునో పురుషుఁడు చెప్పఁజాలఁడు. బుద్ధి వికారము పొందినపు డా వికారము పురుషుని చిత్స్వరూపములోఁ బ్రతిఫలించు నని సాంఖ్య మతము వాదము కొఱకుఁ బ్రతిబింబసిద్ధాంతము యుక్తమైనదని యంగీకరించినను, మనము విజ్ఞానవాదములోనికిఁ బ్రవేశించుట లేదా? ఒక ప్రతిబింబమును గ్రహించుట, కేవల మానసికము కాని యథార్థవస్తువును దర్శించుట కాఁజాలదు. బాహ్యమునను న్న వస్తువునకు నంతరంగ భావమునకుఁ గల సంబంధ మెట్టిది? వీనికిఁ గార్యకారణసంబంధ మున్న దన్నచో వీనికి సంపూర్ణముగా వేఱైన లక్షణము లేమైనవి? చూచుట యనఁగా నెన్నఁడైనఁ గేవల చైతన్యపరివర్తన మగునా? చైతన్య

గలుగు వ్యావహారికజగత్తిగుచున్నది. వ్యావహారికరంగమునందు రెండును జీవుల స్వాతంత్ర్యమును జడపదార్థాస్తిత్వము నంగీకరించినను జీవులు కర్తలుగావు కావున బాహ్యవస్తువులు లేనిదే వేదనలు కలుగవు. ఈశ్వరాస్తిత్వమును నిరూపించుట దుస్సాధ్యమని రెండు నంగీకరించును. ఇతర విషయములలో విశిష్టభేదము లున్నవి

అనఁగా నిత్యమైన విషయవిజ్ఞానము కాదా? జ్ఞానము జ్ఞానవిషయమును రెండు వేఱైన స్వతంత్ర సత్యస్వరూపము లగుటవలన మనము సువిది తాంశముల నతిక్రమించిపోవుటలేదా? ప్రకృతిపురుషులు లేశమాత్రమైన సంబంధములేని వేఱువస్తువులైనచో నెట్లు మనకు విజ్ఞానవ్యాపారము నకుఁ గాని, భౌతికప్రవృత్తికైనఁ గాని యవకాశమే యుండదు. ఇది అనవస్థాదోష మగును. కాని సాంఖ్యము తన సిద్ధాంతము నందలి దోష ముచేఁ గలుగు నసంతృప్తిని గొన్ని పోసంబద్ధములైన యుపమానము లచే నాచ్ఛాదింప యత్నించినది. స్ఫటికము వంటి ముఖము నొండొరు లెదురైనపుడు, ప్రతిబింబవిధానము వంటి వాని నుపమానములు, లక్షణము లను వినిమయము పొందును. వ్యక్తివిషయములం గొన్ని సమాన స్వభావము లుండకున్నచో నొకదాని నిం కొకటి యెట్లు ప్రతిబింబింపఁ గలదు? అచేతనమైన బుద్ధి పురుషు నెట్లు ప్రతిఫలింపఁ జేయఁగలదు? వికారలక్షణ యుక్తమైన బుద్ధిలో నిర్వికారనిరాకారనిత్యసాక్షియైన పురుషుఁ డెట్లు ప్రతిఫలించును? కావున నీరెండును బూర్తిగా లేశమాత్రసామ్యము లేని విరుద్ధవిషయములు కాఁజాలవు. యోగసూత్రవిభూతిపాదచరమ శ్లోకము బుద్ధి పురుషులం రెండు శుద్ధమైనపుడు మోక్షసిద్ధి నందునని చెప్పు చున్నది ౧. శుద్ధమైన బుద్ధి పురుషుని బంధింపఁజాలదు. బుద్ధి వినాశన మునకుఁ బూర్వము, శుద్ధబుద్ధిలోఁ బురుషుని ప్రతిబింబము కలుగును. ప్రకృతి పురుషుల యొక్కయు, వాని భేదమును గూర్చియుఁ బూర్ణ జ్ఞానము బుద్ధివలననే కలుగును. ఎంతకాలము బుద్ధి స్వార్థపరమై అహంభావ కలుషితమైయుండునో యంతకాలము మనకు సత్యస్ఫుర ణము లభింపదు. ద్రష్టృదృశ్యసంబంధరూపమైన జ్ఞానకారణమును సాంఖ్యము మనకుఁ జెప్పలేనిదయ్యెను. జ్ఞానవిషయము జ్ఞానిపైని జ్ఞానిజ్ఞానము జ్ఞానవిషయముపైని ఆధారపడి యుండునని సాంఖ్య మంగీకరించును. అనఁగా రెంటి సమన్వయరహితమైన జ్ఞానములేదు. వస్తువిషయ సంపూర్ణజ్ఞానము లేనిదే వ్యక్తి తన్నుఁదాఁ బూర్తిగానెఱుఁగ జాలఁడు. విషయము వ్యక్తివలన, వ్యక్తీకరింపఁబడినఁగాని వ్యక్తి విషయము నెఱుఁగఁజాలఁడు. అందుచే రెంటికి సంబంధము ముఖ్య

౧) సత్త్వపురుషయోః శుద్ధిసామ్యే కైవల్యమ్

ముగాదా? రెండు నొకదాని కొకటి వేఱుకాఁజాలవు వస్తువు వేఱను భావము, మనము మన యనుభవమునుండి బాహ్యకారణములను వెదకుటకు యత్నించుటచేఁ గలుగుచున్నది

చైతన్యముయొక్క సహజరూపమును మనము గుర్తించియుండ లేదు అది జ్ఞానముచే ననుమానింపఁబడిన విషయము అది శుద్ధ చిత్స్వరూప మని చెప్పఁబడెను సర్వజ్ఞాన సామాన్య లక్షణమును విడఁదీసి, రూపగుణకర్మలు లేని పురుషుఁ డనియుఁ జిత్స్వరూప మనియు నామకరణము చేయఁబడెను దానినే శుద్ధ ద్రష్ట యనిరి ఈ ద్రష్ట యొక్క విజ్ఞానములోని యంశములు నిత్యము మాఱుచుండును, ఈ మార్పునకుఁ గారణము వస్తుప్రపంచ స్వభావ మనిరి, ఈ స్వభావ మెట్టిదన, నిత్యపరివర్తనములో నేకత్వము గలది మానసిక వస్తులు, నింద్రియ విషయములు నన్నియుఁ బరిచ్ఛిన్న స్వభావముగల జడపదార్థములే ఇవన్నియు బాహ్యవస్తు ప్రతిబింబములై, వచ్చుచుఁ బోవుచుండును, ఇవి సూక్ష్మపదార్థములుగా నున్నవి బుద్ధివికారరూపము లన్నియు నీబాహ్యప్రపంచ వస్తురూపజాతికిఁ జెందిన వయ్యును, బుద్ధి సూక్ష్మతర మును, నధికసాత్త్విక లక్షణయుతము నగుటచేఁ బురుషుఁడు బుద్ధినే ప్రకాశింపఁ జేయును ప్రకృతిజములైన యితర వస్తువులకంటె బుద్ధికే పురుషునికాంతి ప్రతిఫలించుట కెక్కు డర్హతయున్నది (1) జ్ఞానము విషయములో మనము బుద్ధివికారములు పలుననే యితరవస్తుజాలమును దెలిసి కొందుము ప్రతిజ్ఞానక్రియయందును దానిని ప్రకాశింపఁజేయు చైతన్య మును, సచేతనమయ్యుఁ, బురుషదత్తకాంతిచేఁ జైతన్యమునఁ బ్రతి

(1) స్థూలపదార్థములందు, తమోగుణము హెచ్చుగుణముగా ద్రవ్యము రజోగుణము హెచ్చుగుణముగా శక్తియు (Mass and Energy) ప్రధాన లక్షణములై [illegible] బుద్ధియందుమాత్రము తమోగుణము మిక్కిలి స్వల్పము, సత్త్వము హెచ్చై [illegible] ప్రతిఫలించు [illegible] బుద్ధియందుగాని [illegible] తమస్సుగల [illegible] చైతన్య [illegible] బుద్ధియందు న జ్ఞానము [illegible]

ఫలించు బుద్ధివికారమును గలవు బుద్ధి సంచలనములు స్వయముగ
నచేతనములు, కాని యవి పురుషసంపర్కముచే వ్యక్తియొక్క సం
న్వయసిద్ధి నందిన యనుభవము లగుచున్నవి ఒకటి మార్పులేనిదై
యొకటి మాఱునదియు నగు రెండంశములు మన యనుభవమం
దున్నవి అవి పరస్పరసంబంధములేని పృథగ్వస్తువు లనియు సమభ
ములో నేకత్వమునందు చున్న వనియుఁ జెప్ప వీలులేదు. జ్ఞానభాగమ
గు వ్యక్తియు విషయమును స్వయంసంపూర్ణము లనుట యేకమ
నవిభాజ్యము నగు సత్య మను వస్త్రమును ఖండము లొనర్చి, యి
వేఱు వస్తువు లనుట వంటిదే యగును పురుషుఁ డాత్మయు ప్రకృతియ
నాత్మయు నైనచో వాని నిర్వచనార్థము ననుసరించియే, యవి యి
తరేతరవిరోధములు, సంబంధశూన్యములు నగును, వాని సంబంధమ
కేవల జడాత్మకమని సాంఖ్యము చెప్పుటయుక్తమే వ్యక్తి విషయముల
జడసంబంధ మున్నదనఁగ , ఇవి భిన్నసంఖ్యారూపము లగుటయేగా
పూర్తిగా వేఱైన స్వతంత్రవస్తువు లన్నమాట బుద్ధియొక్క యచేత
వికారములు ఒడు విచిత్రముగా నింద్రజాలములోవలెఁ, జైతన్యముఁ
బ్రకాశవంతము లగుచున్నవి చేతనాత్మకమైన జ్ఞానకారణము మనకిచ
సరిగా నిరూపింపఁబడలేదు ౧ అచేతనవికారము కలిగినపుడు చైతన
ప్రకాశ మెట్లుదయించు ననునది క్లిష్టమైన సమస్యయై యున్నది క
యీ సమస్యను సృజించినది మనమే అనుభవసీమకు బాహ్యముఁ
యెట్టి సంబంధమును లేని వ్యక్తులను విషయములను మొట్టమొద
మనము కల్పించి, వాని కనుభవములో సంపర్కము చేకూర్పఁ బరి
మించుచున్నాము ద్రష్టయు దృశ్యమును నొకే చైతన్యాంతర్గతాం
ములు లేక జ్ఞానాంశము లనునది యథార్థతత్త్వము ప్రకటించు వి
యము ద్రష్టయు దృశ్యమును వేఱై యుండి సమీపించి సంపర్కమ

---

౧) [illegible] అచేతనగు సహంకారము స్వయంజ్యోతియగు ఆత్మను వ్య
[illegible] యొక్క వ్యక్తమై [illegible] యగును
[illegible]
[illegible]
[illegible]

పొందుట లేదు అవి నిజముగా నవినాభావసంబంధము గలవి అను
భవమే మనకు నిజమగు సాక్ష్యమై పలికినచో, ద్రష్టృదృశ్యము లేక
సత్యాంశములే యని చెప్పను మన విజ్ఞానమయ జగత్తులోఁ బదములు
పరస్పరాశ్రయ భూతములై కాని, యేదేనొకసామాన్యలక్షణముచే నన్యో
న్యాశ్రయ సంబంధబద్ధములై యుండునట్లే ద్రష్టృ దృశ్యము లన్యో
న్యము నవినాభావసంబంధములు గలవై యున్నవని గుర్తించిననే కాని,
జ్ఞానమున కవకాశమే లేకుండఁ బోవును సర్వవిజ్ఞానమునకు మూలాధార
మైన చైతన్య మున్న దను విషయము ప్రధానమైన సత్యము సాంఖ్య
తత్త్వములోని పురుషుఁడు విశ్వచైతన్య రూపమైన యాత్మస్వరూప
మనియు, మన స్తత్త్వమునకు నాధ్యాత్మికతత్త్వమునకుఁ గల భేద
ములను గుర్తింపని కారణముచే నీ విశ్వాత్మయే యేకమయ్యు ననేక
ముగా గ్రహింపఁబడుచున్నదనియు గమనింపవలసియున్నది ప్రతి
జీవునియం దీవిశ్వాత్మస్వరూప మంతర్గతమై యుండి పనిచేయుచున్నది
ఒకవిధముగాఁ జెప్పుచో, మనజ్ఞాన మంతయు నీ యాత్మయొక్క స్వరూప
వ్యక్తీకరణమె, కాని యింకొకవిధముగాఁ జూచినచో, బాహ్యవస్తువుల
వేదనలచే నింద్రియముల ద్వారమున నిది యుదయించునని చెప్ప
వలసియుండును అంపతిలో వికసించి ప్రకాశించు బుద్ధిశక్తి యొకటే,
అది వ్యక్తిగత పరిమితావధులనుండి విడివడి విముక్తముగాఁ దహతహ
లాడుచున్నది, ఈ పరిణామము వ్యక్తిగతమైన దృక్పథము నుండికాక,
యొక శుద్ధద్రష్టయొక్క దృక్పథమునుండియే కొనసాగుచున్నది ఒక
విధముగా మన జ్ఞానము పూర్తిగా వ్యక్తిగతమై యుండఁగా, నింకొక
విధముగా నది వ్యక్తులందఱ కతీతమై ప్రకాశించుచున్నదని తెలియ
వలెను

౧౬—ధర్మశాస్త్రము

దుఃఖము సద్వప్రాతిలక్షణం[1] మను భావముతో సాంఖ్య మారంభ
మగుచున్నది, అది మూఁడువిధములు (౨) ఆధ్యాత్మికము లేక
ఆంతరంగికము, (౩) ఆధిభౌతికము లేక బాహ్యప్రపంచజన్యము,

---

౧) సాం॥ ప్ర॥ సూ॥ ౧, ౧ యో। యా॥ ౨, ౧౫
౨) తత్త్వకౌముది, పు ౧
౩) ౨॥ కా॥

(3) ఆధిదైవికాలు లేక అతి మానుషశక్త్యుద్భవము దైహిక మాన సికశాంతివే నిం...మొదటి వర్గములోనిది, మానసపశుపక్ష్యాదుల వలన గలుగునది రెండవరకము, గ్రహమండల భూతాదిదైవతముల వలన నేర్పడునది మూడవది. ప్రతివ్యక్తియు దుఃఖమునణచివేసి వీలైనచో నిర్మూలింపవలెనని యత్నించును కాని ఆయుర్వేద ప్రక్రియలవలన గాని, శాస్త్రసాధనముల వలనగాని, దుఃఖనాశనము గాదు వైదికకర్మాచరణమాత్రముచే మోక్షసిద్ధి లేదు చౌర్యదైనమున ములవలెనే, వైదికకర్మకాండ ధర్మసూత్రభంగమొనర్చునని సాంఖ్య మతమును ప్రకటించియున్నది అగ్నిష్టోమాదియాగకర్మలలోఁబశువధ వలన నహింసానియమోల్లంఘనము జరుగుచున్నది యజ్ఞమందైనను హింస పాపహేతువే యగును మఱియు యజ్ఞకర్మచే లభించు స్వర్గము గూడ ననిత్యమైనదే స్వర్గజీవితమైనను గుణత్రయాతీతము కాదు, ధర్మానుష్ఠానము వలనను, యాగాచరణమువలనను, మనము దుఃఖ దినములను ముందుకు నెట్టుచున్నామే కాని నాశనమొనర్చుటలేదు జన్మ దోషములను మరణమైనను తొలగించజాలదు, ఏలన జన్మాంతరములో వైన నీదోషములు పునరావర్తము లగుచుండును క్లేశము ఆత్మ సహజ గుణము వైనచో వానివలన మనకు విముక్తి యెన్నడును లేదు అవి కాలాంతర సంఘటనములు ననిత్యములు నైనచో దుఃఖకారణములనుండి మనము విడివడుట వలన ముక్తిసాధనము గలదు

బంధము ప్రకృతిగుణము, కాని పురుషుని కారోపింపఁబడినది "దుఃఖజ్ఞానము కర్మానరణరూపమగు వివేకావివేక లక్షణము చిత్తము ... రకమునకుఁ జెందినదేకాని, దాని ప్రతి... బింబమే పురుషునియందు ... యగుచున్నది" పురుషునిబంధము మిథ్యా కల్పితమే ... ఏలన జిత్తసాన్నిధ్యమట్టి భ్రాంతిని గల్పించుచున్నది

౧) ...

౨) ...

అందుచేఁ బురుషుని బంధమౌపాధికము. పురుషునికి దుఃఖసంబంధము నిజమైనచో నది యెన్నఁడుఁబోదు, విజ్ఞానభిక్షువు కూర్మపురాణము నుండి ౧ యీ శ్లోకార్థము నుదాహరించినాఁడు, "స్వభావముచే నాత్మ కలుషితము పరివర్తనాత్మకము నైనచో బన్ని జన్మలకు నైన నాత్మకు మోక్షప్రాప్తి యసంభవము" ౨ బంధమునకుఁ గారణములు దేశకాలములు గాని, దేహకర్మలు గాని కావు ౩. ఇవన్నియు ననాత్మకుఁ జెందినవే. ఒక వస్తువుయొక్క గుణ మింకొక వస్తువులో మార్పును గలుగఁ జేయదు, అట్లు కలుగఁజేయునెడల నందఱకు సుఖదుఃఖములు సమానములుగావలెను ౪. స్వభావముచే నిత్యుఁడు శుద్ధుఁడు సర్వజ్ఞుఁడు ననంతుఁడునగు పురుషునికిఁ బ్రకృతిసంపర్కముచే బంధము కలుగుచున్నది ౫. ప్రకృతియొక్క సామీప్యమాత్ర మనుభవకారణము కాఁజాలదు, ఏలన ముక్తజీవికిఁగూడ ననుభవమున్నది "బంధకారణమను భవవిషయాస్తిత్వము, ముక్తావస్థలో నది లేదు" ౬. అవివేకమే బంధహేతువు. అవివేకము బుద్ధికిఁ జెందినది కాని యవివేకనిర్మూలనముతో మన దుఃఖనిర్మూలనమును సిద్ధించును. జ్ఞానాజ్ఞానములే మోక్షబంధములకుఁ గేవల కారణములు. ౭ పురుషుఁడు నిత్యముక్తస్వభావుఁడు. పురుషునకు రాగద్వేషములు, అధికారదాస్యములు, ప్రవృత్తినివృత్తులును లేవు. జన్మాంతరములలోఁ బరిచరించు సూక్ష్మశరీరములోఁ బ్రతిఫలిం

---

౧) [illegible]

౨) [illegible] ([illegible])

పురుషునికి దుఃఖము [illegible] ([illegible])

౩) [illegible]

౪) [illegible] (౫) [illegible]

౫) [illegible]

౬) [illegible] ఉదాహరించినారు [illegible] రెండును విపరీతజ్ఞానజన్యములే (౧౬)

షులు నిలిచియుండును దేహస్థితివమే దుఃఖరూపము ౧, అసంగ
మైన యాత్మ పరిశుద్ధమగును పురుషుని పరిపూర్ణత నందుటయే జీవుని
యాయియత్నమునకు లక్ష్యము, మనలో నంతర్వ్యాపియైయున్న పురుషుని
సమగ్రముగా నెఱుంగుటకే సర్వధర్మాచరణము తోడ్పడును సంసారము
విశేష క్లేశదూషితము, పరస్పరవిరుద్ధ పరిమితాంశాసంకలితము దురంత
సంసార పరిభ్రమణమునందు జీవుఁ డెల్లప్పుడు ముక్తిపొంద యత్నిం
చిన, విఫలుఁడగుచున్నాఁడు, నిత్యము నేకము, సంపూర్ణము, సంగ
రహితమునగు పురుషావస్థ జీవికి దుర్గమ మగుచున్నది ప్రతిజీవునియం
గంతర్వర్తియై యుక్తమపురుష స్వరూపమున్నది, దానినిఁ దెలిసికొనఁ
గోరు జీవి వేరెచటికిఁ బోనవసరములేదు, తన స్వస్వరూపమును గుర్తిం
చుటయే చేయవలసినపని ధర్మానుష్ఠానమనఁగా నూతనలక్షణ సంపాద
నముకాదు, మఱచిపోయిన స్వస్వరూపమును దిరిగి స్మృతికిఁ దెచ్చు
కొను పునరవలోకనమే మోక్షమనఁగా నాత్మ స్వస్వరూపసంధానము
పొందుటే, విభ్రాంతిచేఁ దాను గల్పించుకొనిన శృంఖలములఁ బెఱికి
వేయుటయే మన దృష్టికిఁ గలిగిన మిథ్యావరోధమును ద్రెంచివేయుటే
మోక్షము, 'నాస్మి' 'అది నేనుగాదు,' 'న మే' 'అది నాదిగదు,'
"నాఽహమ్" నేను జీవినిగాదని తెలిసికొనుటే మోక్షసిద్ధి యగుననీ ౨.
మోక్షప్రాప్తి జ్ఞానమువలన లభించునుగాని, జ్ఞానమనఁగా శాస్త్రపరి
చయము గాదు జ్ఞానము ధర్మయోగాద్యనుష్ఠాన ఫలితము ౩ విపర్య
యము బంధకారణము, అవిద్యయు, నస్మితాభావము, రాగద్వేషాభి
నివేశములు విపరీతజ్ఞానములోనివే ౪ దీనికిఁ గారణ మశక్తి, అశక్తి
యిరువదెనిమిది తెఱంగులు గలది, ఇందుఁ బదునొకండింద్రియముల
కును, పదునేడు బుద్ధికిని జెందినవై యున్నవి ౫ స్వార్థరహిత ప్రవృత్తి

---

౧) [illegible]

౨) [illegible]

౩) [illegible]

౪) [illegible]

౫) [illegible]

మోక్షమునకుఁ బరోక్షసాధనము, ౧ దానంత టది మోక్షము నీయదు, అది పుణ్యలోకప్రాప్తి నీయవచ్చునుగాని యది ముక్తియని తలఁప రాదు ౨ విచక్షణాజ్ఞానముచే నుదయించు వైరాగ్యము అత్పూర్వ వైరాగ్యము కంటె శ్రేష్ఠమైనది ౩ వైరాగ్యము వలనఁ బ్రకృతిలయము ననుభవించును ౪ ఈ ప్రకృతిలయావస్థయే పరమ ముక్తి కాదు ప్రకృతి లయమందినజీవులు, తమ దోషము లింకను, జ్ఞానాగ్ని దగ్ధములు కానందున, నీశ్వరులై జన్మింతురు "పూర్వసృష్టిలోఁ గారణరూపమైన ప్రకృతిలో లయమందిన జీవి పరసృష్టిలో నాదిపురుషుఁడగు నీశ్వరుఁడై సర్వజ్ఞుఁడై, సర్వకర్తయై జన్మించును" ౫ నీతివిహితజీవితము నిగూఢజ్ఞానము నిచ్చును, దోషదూషితజీవనము జ్ఞానము నాచ్ఛాదించును అవినీతిప్రవర్తనమువలన జీవియధికముగా దేహపాశములచేఁ గట్టువడును సాంఖ్యకారికలలోఁగంటె, సాంఖ్యసూత్రములందు యోగాభ్యాసమున కధికప్రాముఖ్య మొసఁగఁబడినది మన యూహావిహారములు, భావనాప్రవృత్తులు పూర్తిగా నిగ్రహింపఁ బడినప్పుడే వివేకవిలసిత జ్ఞానము సాధ్యమగును ఇంద్రియములు నియతములై, చిత్తము శాంతినంది, బుద్ధి స్వచ్ఛమైనప్పుడు పురుషుని జ్యోతి యందుఁ బ్రతిఫలించును బుద్ధి సహజముగ సాత్త్వికసంపత్తికలదైనను, వివిధ వాసనావాసితమైన కారణమున నైజస్వచ్ఛతను గోల్పోయినది బాహ్య వస్తుసంసర్గముచేఁ జిత్తమునకు సంక్రమించిన మాలిన్యము ధ్యానముచే

---

౧) [illegible]

౨) [illegible]

౩) వైరాగ్య [illegible] (తత్త్వకౌముది [illegible])

౪) వైరాగ్య ప్రకృతిలయ [illegible]

౫) [illegible] బంధములు వివిధరూపములను [illegible] ప్రకృతి [illegible] వర్గము [illegible] ప్రకృతిలయము [illegible] (తత్త్వకౌముది [illegible])

ప్రాశితమగును (౧) చిత్తము స్వీయస్వచ్ఛతను సంపాదించి, కామవిదళనమొనర్చినపుడు బాహ్యవస్తువులు రాగద్వేషములను జేకెత్తింపఁజాలవు. వస్తువులు మనయందు వికారము నుదయింపఁజేయుతేనప్పుడు వాని నిజస్వరూపము మనకుఁ దెలిసి, యాత్మశాంతి లభించును. ఇట్టి పరిపూర్ణ నిస్సంగిత్వము సామాన్యులకు సులభసాధ్యము కావందున, కళానైపుణ్యముచే నిర్మలదృష్టి నభ్యసింప యత్నింతుము. కాని కళారాధనము ప్రకృతిసంగమును దాత్కాలికముగా మాత్రమే పోఁగొట్టును.

గుణత్రయసిద్ధాంతమునందో విపులధర్మార్థ మిమిడియున్నది. వాని లోఁగల గుణపరిమాణభేదములనుబట్టి లోకములోని జీవులు వర్గీకరణము చేయఁబడెను. దేవతలలో సత్త్వగుణ మతిశయమై రజస్తమోగుణములు కృశించియుండును. దేవతలలోఁ గంటె మనుజులలోఁ దమోగుణ మధికమై యుండును. జంతుజాలములో సత్త్వగుణము చాల హీనమై యుండును. వృక్షజాతిలోఁ దమ మితరములలోఁగంటె నిబిడమై యుండును. ఉన్నతజాతికిఁ బోవుకొలఁదియు సత్త్వగుణ మభివృద్ధి గాంచి, తమోగుణము సన్నగిల్లుచుండును. దుఃఖము రజోగుణము యొక్క యొకవిధమగు వికారము (౩). సరిగాఁ జెప్పుచో, నీ మూఁడు గుణములును మనలోఁ బ్రత్యణువునందును గలసిమెలసి పనిచేయుచుండును. అవి ఏ పరిమాణములలోఁ గలిసియున్నవో వానినిఁబట్టి, మనశ్శీల స్వరూప మేర్పడును. ఉత్తమతత్త్వసంపదగలవారిని, తీవ్రశక్తి ప్రతాపములుగలవారిని, మాంద్యవంక మగ్నులను జూచుచున్నాము. అతిమాత్రముగానున్న తమోగుణమువలన మాంద్యము, నజ్ఞానము, దైన్యము, అలసత, అవిశ్వాసము, క్రియావైముఖ్యము మున్నగునవి జనించును. మందుఁడు, జడుఁడు, మూర్ఖుఁడునైన మానవస్వభావము తమోగుణసంజాతము. రజోగుణాధిక్యముగల వ్యక్తులు చపలులు, కాంతి

౧) శాం. బ్ర. సూ. ౩, ౩౮. శాం. గీ. భా. ౩, ౩౦

౨) సాంఖ్యమునందలి గుణవిభజనము వేదములలో [illegible] త్రైగుణ్యలక్షణములను సూచించును

౩) దుఃఖం రజఃపరిణామవిశేషః

హీనులు, నిత్యక్రియోత్కంఠులు నగుదురు సవిమర్శనము, సౌమ్యము, ప్రజ్ఞావిలసితమునైన వ్యక్తావము సత్త్వసంభూతము మానవులందఱిలో నీ మూఁడుగుణములు వివిధ పరిమాణములలో మిశ్రమములై యుండును గాని, యోగులయందు భక్తులయందు, జ్ఞానులయందును సత్త్వగుణ మత్యంతాభివృద్ధి చెందియుండును యుద్ధవీరుఁడు, రాజ్యాంగతంత్రజ్ఞుఁడు, కష్టశూరుఁడు మున్నగువారిలో రజోగుణ మధిక తేజోవంతమై ప్రకాశించును మనజీవితములోఁ బ్రత్యణువునం దీ గుణత్రయము సమ్మిళితమై యుండునుగాని, వానికిఁ బ్రధానస్థానములు గూడ నున్నవి, సత్త్వము మనస్సునందును, రజోగుణము ప్రాణములందును, తమోగుణము దేహమందును, విశేషముగావ్యాపించును సాంఖ్యమతము యజ్ఞకర్మకు విశేషపుణ్యఫలము నీయదు శూద్రులకు వేదపఠనాధికార మున్నది గురువు బ్రాహ్మణుఁడే కానక్కఱలేదు ముక్తపురుషుఁ డెవఁడైనను సరే ఒని పూర్వపుణ్యము ననుసరించి, గురుకటాక్షము లభించును

౧౪ - మోక్షము

సాంఖ్యతత్త్వమున మోక్ష మనునది నిజము కాదు, ఏలనఁ బురుషుఁడు నిజముగా బద్ధుఁడు కాఁడు బంధమోక్షములు, అవివేక వివేకముల ఫలితములై ప్రకృతిపురుషసంయోగ వియోగములను దెలుపును ౧ ప్రకృతి పురుషుని బంధింపదు, తన్నుఁదానే పెక్కువిధముల బంధించుకొనును ౨ పురుషునకుఁ బుణ్యపాప ద్వంద్వములతో లేశమాత్రసంబంధము లేదు ౩ వివేకహీనునకుఁ బ్రకృతిచూపు ప్రవృత్తిలక్షణమే బంధము వివేకవంతునకుఁ బ్రకృతిచూపు నౌదాసీన్యమే మోక్షమునై యున్నవి ౪ ప్రకృతి ప్రవృత్తిపరమై యుండఁగాఁ బురుషుని ప్రతి

౧) సాం ప్ర, సూ, ౬౨
౨) సాం కా ౬౨
౩) సాం ప్ర సూ ౩-౬౪ యో సూ ౨-౨౨
౪) సాం, కా, ౬౫

బింబము నది గ్రహించి, పురుషుని తన ఛాయచే నాచ్ఛాదించును కాని పురుషునిలో దృశ్యమానమగు మార్పు లేక వికారము కేవలము మిథ్యామాత్రమే ౧ పురుషునికి సూక్ష్మదేహసంబంధమే సంసారకారణము, ప్రకృతిపురుషులకుం గల భేదము నెఱింగిన జ్ఞానమువలన వానిసంబంధ విచ్ఛేదమేర్పడుటే మోక్షమగును పురుషుఁడు ప్రకృతిసంసర్గమునుండి విడివడి, ప్రకృతివ్యాపారములను దనకారోపించుకొనుట భ్రష్టవివేకమని గ్రహించును పురుషుఁడు నిత్యనిస్సంగస్థితిలోనుండఁగాఁ ప్రకృతి నివృత్తిమగ్నమైయుండును ఆత్మయొక్క స్వస్వరూపమును మఱుగుపరచు వస్తుసంబంధ మున్నంతకాలము మోక్షప్రాప్తి లేదు ప్రకృతి ప్రవృత్తిరహితమైనచో, బుద్ధివికారములు కట్టువడును అప్పుడు పురుషుఁడు సహజస్థితిలోఁ బ్రకాశించును ౨ ముక్తపురుషుని విషయములోఁ బ్రధానము సృజించుట మాను ననగాఁ బురుషుని కనుభవకారణోత్పత్తి లేకుండును అనఁగా జన్మరూపమైన యుపాధిపరివర్తనము తొలఁగిపోవును ''౩ ముక్తిఁబొందిన పురుషుఁడు సంసర్గహీనుఁడై, తనకు వేఱై యున్నదాని నెట్టిదానిని దర్శింపక భావింపకయుండును ౪ అట్టి పురుషునికిఁ బ్రకృతికాని ప్రకృతిజన్యములైన వస్తుసంతతికాని యెట్టి మోహమును గలిగింపవు అతఁడొక భాస్వన్నక్షత్రమువలె నిహలోకతాపత్రయములకు దూరస్థుఁడై ప్రకాశించును బద్ధులకు, ముక్తులకు నిజముగా భేదములేదు, మోక్ష మనఁగాఁ, బురుషుని దివ్యస్వరూపవ్యక్తీకరణమునకుఁ గల యవరోధమును దొలఁగించుటే ౫ సమాధి సుషుప్తి మోక్షావస్థలలో బుద్ధి వికారములన్నియు లయమై పురుషుఁడు స్వస్వరూపములో నుండును ౬ సుషుప్తిలోను, సమాధియందును, పూర్వానుభవ సంస్కారవాసన లుండును మోక్షమందుండవు ౭ వివేక రూపమగు

౧) సాం ప్ర ౨-౫
౨) సాం ప్ర హూ ౨, ౩, ౪ యో సూ ౨-౩
౩ ముక్తం ప్రతి ప్రధాన సృష్ట్యభావో యత్తద్భోగ హేతోః స్వోపాధి పరిణామవిశేష స్యాజన్మాదిరూపస్యానుత్పాదనమ్ (సాం, ప్ర, భా, ౬ ౪౪)
౪) ప్రకృతి వియోగోమోక్షః [హేమచంద్రుఁడు]
౫) సాం ప్ర సూ ౬-౨౦
౬) యో హూ, ౧-౪
౭) సాం ప్ర సూ ౫ ౧౧౬

ముకూడ మోక్షసిద్ధితో నశించును ఏలన రోగమును బోఁగొట్టి
ను దేహమునుండి బయటికిఁబోవు నౌషధమువంటిదే జ్ఞానము,
క్షము దుఃఖవిముక్తియేకాని జీవితమంతయు దానితో నశించదు
జ్ఞానంతరము పురుషుని వ్యక్తిత్వమవినాశమై నిలుచునని విశ్వసించు
సాంఖ్యము నిరాశోపహతమైన మతముగాదు ప్రకృతి ప్రవృత్తి
గిపోయి నపుడది మరల నవ్యక్తస్థితిలోనికిఁబోవును అప్పుడు
ంషులు దృశ్యములులేని ద్రష్టలు, ప్రతిఫలించుటకు వస్తువులు లేని
ద్దములునై, ప్రకృతి కలుషతనుండి విముక్తినంది శుద్ధచిత్స్వరూప
లై, కాలాతీతములై ప్రకాశించుచుండును మోక్షసిద్ధి కలుగఁగానే,
రుషుఁ డచలుఁడు, స్థితప్రజ్ఞుఁడు, ప్రకృతివ్యాపారములకు సంగ
ంత సాక్షిభూతుఁడై విలసిల్లును" ౧ సాంఖ్యుల మోక్షలక్ష్యము,
స్థుల జీవనాశనముగాని, శూన్యస్థితిగాని ౨ అద్వైతవాదుల బ్రహ్మై
ముగాని, ౩ యోగుల అతిమానుషశక్తిసంపాదనముకాని కాదు ౪
క్ష మానందరూపమునుగాదు, ఏలనఁ బురుషుఁడు సర్వగుణ విరహి
డు ౫ ఆనందమునుగూర్చి పలుకు శ్రుతివాక్యముల కర్థమేమనగాఁ,
ఖవిమోచనమగుననియే, ౬ పురుషుఁడెంతవరకు సగుణుఁడో యంత
కు ముక్తుఁడుగాఁడు, ౭

జ్ఞానోదయమైన వెంటనే పురుషునికిఁ బ్రకృతిబంధముపోయి
క్షము లభింపదు కారణమేమనఁ బూర్వకర్మానుభవవాసనాబల
ంకను నుండుటచే గొంతకాలము కర్మావసరముండును ౮ కాని శరీర

---

౧) చూ [illegible]
౨) [illegible] బ్ర సూ [illegible]
౩) సాం [illegible] సూ [illegible]
౪) [illegible] సూ [illegible]
౫) [illegible]
౬) [illegible]
౭) ఎడ్వర్డ్ కెయిర్డ్ [illegible] ఎరమకల్యాణము [illegible] తలఁచిన
ప్లేటో భావయినదు [illegible] తో [illegible] లేకపోలేదు
౮) సాం కా [illegible]

మప్పుఁడపరోధముగా నుండదు ప్రారబ్ధకర్మ పూర్తియగువఱకు దేహ ముండునుగాని, నూతనకర్మ లెవ్వియు బంధింపవు జీవన్ముక్తుని కెట్టి యవివేకము లేకున్నను గత సంస్కారవశమున దేహముండును ౧ బంధవిముక్తియు, దేహాస్తిత్వమును విరోధములుగావు ఏలన వాని కారణములు వేరు మరణముతో జీవన్ముక్తుఁడు సంపూర్ణసిద్ధినందును, దీనినే విదేహకైవల్య మందురు ౨ జీవన్ముక్తులు మనకు మోక్ష స్వరూపసాధనముల నుపదేశింతురు ౩ ప్రకృతి నాటకవిరమణముతో నిఁకఁ జూచుట కేమియునుండదుగావున బురుషుఁడు ప్రేక్షకాఁడు, కాని ముక్తపురుషునికి సర్వలోకజ్ఞాన ముండునని చెప్పఁబడెను ౪ ముక్త పురుషులకుఁ బరస్పరసంపర్కముండునో లేదో మనకుఁ దెలియదు లక్ష్యము చూడఁగా వ్యక్తిత్వనాశనమేకాని, వ్యక్తివికాసమని తోఁచదు. ఇతర పురుషులతో సంబంధములేక ప్రకృతిసంగము లేశమాత్రమును లేని పురుషుని ముక్తావస్థ రాగక్రియావిరహితమైన స్థాణుస్థితిగా గోచరించును జడత్వమునకు మోక్షమునకు భేదమున్నట్లు కన్పట్టదు స్వభావముచేఁ బ్రకృతి ప్రవృత్త్యాత్మకమగుటచే నది యెన్నఁడు నిష్క్రియాత్మకము కాఁజాలదందున సాంఖ్యుల మోక్షసిద్ధాంతము యుక్తముగ లేదని ప్రశస్త పాదుఁ డధిక్షేపించినాఁడు ప్రకృతి యచేతనమైనచోఁ బురుషుఁడు సత్య మును దెలిసికొనెనో లేదో యెట్లు గ్రహింపఁగలదు ౫ సాంఖ్యుల ననుస రించి, వస్తువినాశముండదనియు నవ్యక్తరూపమునే పొందుననియు నిశ్చయమైనయెడల, నజ్ఞానరాగద్వేషాదులు పూర్తిగా నశించునవకాశము

౧) సాం ప్ర సూ ౩, ౭౮-౮౦

౨) ఛాందోగ్యోపనిషత్తు ౬-౧౪-౨

౩) ౩-౭౯

౪) సాం ప్ర సూ వృత్తి ౬-౫౯

౫) మనకొక యుదాహరణమున్నది శబ్దము త్ప్రత్తియై మనకుగోచరించిన వెనుకఁగూడ, మనబుద్ధి యా శబ్ద దృష్టినే కొంతకాలమువఱకుఁ గలిగియుండును అదే విధముగా, మనకు వివేకజ్ఞాన మదయించిన వెనుకఁగూడ స్వభావబలముచే నట్టి ప్రయ త్నమే చేయుచుండును (ప్ర॥ప॥పు॥ ౭)

లేదు అంతేకాక, ముక్తపురుషునం దీ దోషములు తిరిగి తలలెత్తుట కవకాశము విశేషముగా మున్నది ౧

౧౮ – మరణానంతర జీవితము

ఆత్మ అనాద్యనంత స్వభావములుగలదని సాంఖ్యమత నిర్ణయము ఆత్మ కనాదిస్థితి లేనిచో ననంతస్థితి యెట్లుండును అందుచే నాత్మ కానిది లేదు ఆత్మలయొక్క నిత్యత నధికముగా గుర్తించినకొలఁదియు సృష్టి కర్తయగు భగవంతుని యస్తిత్వము నంత తక్కువగా గుర్తింప నవసరముండును ౨ సాంఖ్యము ననుసరించి, ప్రకృతి పురుషభేద జ్ఞానలోపమే సంసార కారణమై యున్నది ఈ యజ్ఞాన మంతః కరణమునం దున సంస్కారమును ముద్రించుటచే ననంతరజన్మములో నీ దోషమే యవిచ్ఛిన్నమై నిలచును జన్మాంతర దేహపరంపరలలో నవిచ్ఛిన్నమై యాత్రచేయు లింగదేహము, మనోబుద్ధ్యహంకారములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచతన్మాత్రలు, పంచభూతబీజములు కలిగియున్నది ఇట్టి పరికరములతోఁగూడిన లింగదేహము బీజరూపమై స్థూలదేహము నుత్పన్నింపఁ జేయును చిత్రప్రదర్శనమునకు యవనిక యెట్లవసరమో, మన స్తత్త్వ నిర్మాణమున కీభూతతన్మాత్రలు, బీజములు నంతయవసరమై యుండును ౩ ఇంద్రియగోచరముకాని యీ లింగదేహము, వివిధజన్మములలో

---

౧) ఉదయనుని పరిశుద్ధి ౨౨౧౮ శాస్త్రదీపిక పు. ౩౨౩)

౨) మెక్ టెగార్టువంటి ప్రాజ్ఞులు కొందరు సృష్టికర్తృహీనుఁడు దుర్బలుఁడునగు దేవుని యస్తిత్వమును నిరూపింపఁజూచిరి

౩) సాంఖ్యకారిక, ౪౧, కేవలమనోబుద్ధ్యహంకారములు చాలునని చెప్పవీలులేదు వీనికాధారమై యొక లింగదేహముండవలెను స్థూలదేహావసరము సివాక్కులు ప్రతిపాదించునని కొందరు వాదించిరి ఈ వాదములో సారములేదు ఏలన జన్మాంతర పరివర్తనములో స్థూలదేహముపోయి లింగదేహమే యవిచ్ఛిన్నమై పయనించును అధిష్ఠానశరీర మనమూఁడవదేహ మొకటి యున్నదనియు దిస్థూలభూతముల సూక్ష్మాంశములచేఁ గల్పితమై లింగ దేహమున కాధార మగుననియు విజ్ఞానభిక్షువు తలఁచినాఁడు (సాం॥ ప్ర॥భా॥ ౩,౧౨)

జీవిచేసిన కర్మవాసనలను స్వీకరించును జన్మాంతరములో నెట్టిదేహ కలుగవలెనో దాని నిదియే నిర్ణయించును లింగదేహమే సుఖదుఃఖ లకు నిలయము ౧ లింగదేహము పురుషుఁడు కాదుకాని, వ్యక్తియొ స్వరూపలక్షణముల నిర్ణయించును అది సర్వసంస్కార నిలయమ లింగదేహము భిన్నపాత్రల నటించు నటునివంటిది ప్రకృతికిఁ సర్వవ్యాపిత్వలక్షణము దీనికుండుటచే నిట్టిశక్తిని గలిగియున్నది ౨ మనకు లింగదేహసంయోగము దుఃఖకారణము సూచనముకూడ యథార్థజ్ఞానము కలుగునందాక నుండును తల్లిదండ్రులిచ్చిన దేహ చావుతోఁబోవునుగాని, లింగదేహములు నిత్యములై యుండును ౨ లి స్థూల దేహసంయోగము జన్మకారణము, వాని వియోగము మరణమ ము ౘక్తపురుషుల విషయములోఁ గాక లింగదేహ మున్నన్నము యుగాంతమువఱకు నుండి, యనంతరము లయకాంతుల నొందుఁ కాని పునస్సృష్టి కాలములో లింగదేహము తిరిగి జన్మాంతరచక్ర భ్రమ నుందుచుండును

స్థూల సూక్ష్మదేహములు లేనిదే, భిన్న న్న రూపకారణము కర్మఫలములిచ్చు భావముల కవకాశముండదు ౩ బీజాంకుర న్యా రూపమైన యీ పరస్పరాధారవిధాన మాదిలేనిదనుటలో దోషములేదు

---

౧) సాం॥ప్ర॥సూ॥ ౩౮,

౨) సాం॥కా॥ ౩౯

౩) సాం॥కా॥ ౫౨ లింగదేహమునకును భావములకును గల విషయము గల సంబంధమున్నదని వాచస్పతియు నారాయణుఁడును భావములయందొకఁగా, బుద్ధి ధానయవస్థలకును గల సంబంధసామ్యమును విజ్ఞానభిక్షువు చెప్పినాఁడు

౪) సృష్టి మూఁడువిధములు ( ) భౌతికసర్గము ఇందు స్థూలదేహ మనునా నుండును ఇందెనిమిది యున్నత దేవవర్గములు, సంచ హీన జీవవర్గములు, పీ భిన్నమై మానవవర్గమును గలిసి పదునాలుగ వర్గములున్నవి ఇవి మూఁడు లోకముల వ్యాపించియున్నవి (౨) తన్మాత్రసర్గము ఇందు లింగదేహసృష్టి జరుగు (౩) ప్రత్యయసర్గము లేక భావసర్గము ఇందు నాలుగువర్గములైన బుద్ధిప్రవృత్తులుండు జ్ఞానము కాటంకములు జ్ఞానసాధనములు తృప్తినొసంగునవి, పరిపూర్ణతనిచ్చునవి

(సాం॥కా॥ ౪౬ సాం॥ప్ర॥సూ॥ ౩౪

బుద్ధ్యహంకార సూక్ష్మ స్థూల దేహపరిణామమంతయు భౌతికపరిణామమే, దాని ఫలితమును భౌతికమే, కాని యిందుఁ గొన్ని ఫలితము లతి సూక్ష్మము లగుటచే బాహ్యదృష్టి కగోచరములు ఈ భౌతికనిర్మాణ మునకుఁ బురుషసంసర్గము కలిగినప్పుడు దేవమానవ పశువర్గములలో నొక జన్మము ప్రాప్తించును

ధర్మాధర్మములు ప్రకృతిజములైన యంతఃకరణలక్షణములు ౧ ఈ లక్షణములవలననే పరిణామచక్రములో నున్న భిన్నదశల కనుగుణము లైన జీవుల దేహేంద్రియనిర్మాణములు జరుగును కర్మసూత్రప్రవర్తనము బుద్ధిభావములపై నాధారపడి నడచును. ౨ ప్రత్యాత్మ కొక దేహసంబంధముండి పుణ్యవిశేషము ననుసరించి, నికృష్టోత్కృష్ట జన్మాంతరములు పదునాలుగును స్వీకరించి పయనించును ౩ జ్ఞానహీన మైన కేవలేంద్రియ విషయలంపటమైన పశుజన్మమున కనుకూలమగు దేహముకాని జడములైన వృక్షలతాది జన్మరూపములుగాని మనకుఁ గలుగ వచ్చును స్థావరజన్మమును మనకుగలయు ననుభవసాధనసీమ గానవచ్చును ౪ ఈ ప్రకృతిజములైన దేహము లన్నియు నంతర్వర్తి యైయున్న పురుషు నాచ్ఛాదించునేకాని నశింప జేయఁజాలవు

౧౯ - సాంఖ్యము నాస్తికతత్త్వమా?

ఉపనిషత్తులందును భగవద్గీతయందును సాంఖ్యసిద్ధాంతభావము లన్నియు నొకమహనీయమైన యాస్తికతత్త్వమున కనుబంధముగా నెట్లు విరచింపఁబడినవో మనము చూచియుంటిమి సాంఖ్యమతములోని సృష్టిక్రమసిద్ధాంతమును, నిష్క్రియుఁడైన పురుషుని తత్త్వమును పౌరాణికతత్త్వశాస్త్రము స్వీకరించినదికాని, ప్రకృతిపురుషులు సంబం

---

౧) సాం।ప్ర।సూ। ౫,౩౫ సాం।కా। ౪౫

౨) సాం।కా। ౪౦, ౪౪, ౫౫ భ॥గీ॥ ౭ ౧౨ ౧౦ ౪ ౫ త్రివిధ దేహవిషయమును చూ ౫,౧౩౪

౩) సాం।కా। ౪౪

౪) సాం।ప్ర।సూ॥ ౬,౧౨,

ధములేని పృథక్త్వమును గలిగియుండెనను విషయమును ద్రోసిపుచ్చి, యవియేకస్వరూపమగు బ్రహ్మపదార్థములోని భిన్నాంశములు మాత్రమే యని ప్రకటించెను. సాంఖ్యము మూలరూపములో 'ఆస్తికత'ను నిరూపించియుండలేదు. సర్వాధారమైన పరమాత్మ విషయములో నౌదాసీన్యమును, సంసారనిమగ్నమైన యాత్మ కవిద్యా సంబంధనిర్ణయము చేయుటలో నుపేక్షాభావమును జూపుటచే సాంఖ్యతత్త్వము బౌద్ధతత్త్వమును స్మరింపఁజేయుచున్నది. స్వచ్ఛ తార్కిక పరిశోధనమువలన జీవాస్తిత్వము యథార్థముకాదనుట కవకాశము లేదని నిరూపించుటకే సాంఖ్యశాస్త్రనిర్మాణ ప్రయత్నము జరిగినదని తోఁచును.

సృష్టిసమస్యలోని క్లిష్టత గుర్తింపఁబడెను. స్వార్థమో పరోపకారమో సర్వకార్యములకు మూలోద్దేశమైయుండవలెను. దేవునికి సర్వకామసిద్ధి యదివరకే గలదు. కావున స్వార్థమేమియు నుండనవసరము లేదు. దేవుని హృదయము స్వార్థలక్ష్యములచేఁగాని కామములచేఁగాని కలుషితమైనచో నాతఁడు బద్ధుఁడే యగును. ఆతఁడు నిత్యముక్తస్వభావుఁడే యైనచోఁ దిరిగి సృష్టిక్రియాపాశబంధములలోఁ దగుల్కొనఁడు (1). దేవునికి బంధమును లేదు, మోక్షమును లేదనుట సహేతుక చర్చాధారములను మూలవిచ్ఛేదమొనర్చుటే యగును. జగత్సృష్టి దేవునిదయచే జరిగినదనుట పొసఁగదు, ఏలన సృష్టికిఁ బూర్వము జీవులకుఁ బోఁగొట్టుకొనవలసిన దుఃఖములేదు. దేవుఁడు కల్యాణ సంకల్పము కలిగి సృష్టిచేసినచో దుఃఖరహితులైన జీవులనే సృజించియుండును. జీవుల భిన్నప్రవర్తనముల కనుగుణముగాఁ గర్మఫలములనిచ్చుట కీశ్వరుఁడవసరమని చెప్పినచోఁ గర్మసూత్రమే యా పనిచేయఁగలదు గావున దేవుని యవసరములేదు (2). మఱియుఁ జైతన్యవిలసితమగు శక్తి యచేతన వస్తూత్పాదనము చేయఁజాలదు. సృష్టికర్తయు ననంతస్వరూపియునగు నీశ్వరుఁడును, శాశ్వతముగానుండు పురుషులు పరస్పరవిరుద్ధ విషయములు. ఆస్తికత అన్య తత్త్వము నందలి విశ్వాసమును సన్నగిలఁజేయును, ఏలన నాత్మలను

(1) సాం॥ ప్ర॥ సూ॥ ౨ కారిక ౬

(2) సాం॥ ప్ర॥ సూ॥ ౫,౧ తత్త్వకౌముది పు. ౬౦

సృజించు దేవుఁడున్నచో నాత్మల కుత్పత్తియున్నది కావున నవి నిత్యములుకాఁజాలవు విజ్ఞానావధుల కతీతప్రసంగము లొనర్చుట కిష్టము లేనిసాంఖ్యము ద్వైతాస్తిత్వమును ఋజువుచేయుటకు వలయు ప్రమాణములు లేవని చెప్పును ౧ విశ్వసింపఁదగిన ప్రత్యక్షసాక్ష్యముగాని, అనుమానజ్ఞానముగాని శ్రుతిప్రమాణముగాని యీశ్వరాస్తిత్వమును నిరూపింపఁజాలదు దేవుఁడు లేఁడని నిరూపించుసర్గములో సాంఖ్యము నాస్తికవాదము గాదు దేవుఁడున్నాఁడనుటకు సరియగు హేతువులేదని మాత్రమే యది చెప్పును ౨ ఈశ్వరస్తోత్రపరములగు శ్రుతివాక్యము లన్నియు నిజము గా ముక్తపురుష ప్రశంసావాక్యములే ౩

ప్రజ్ఞావాదమైన సాంఖ్యమతమందుఁగూడఁ బ్రాచీన వైదికదేవ లు స్థానము ను సంపాదించుకొనిరి కాని వారు నిత్యతాలక్షణయుక్తులుగారు సృష్ట్యారంభమునందే ప్రకృతియొక్క భిన్నపరిణామ దశానిర్ణయమును జేసిన వ్యవస్థాపక రూపుఁడైన యీశ్వరత్వమును సాంఖ్యము కల్పించినది శివుఁడు, విష్ణువు మున్నగువారు ప్రకృతిరూపులని నిశ్చయింపఁబడిరి ౪ ప్రకృతియం దణఁగియుండి యావిష్కృతి నందుచుండు నీశ్వరభావమును సాంఖ్యమంగీకరించును ౫ మహదాదులతో సంగరాహిత్యము నభ్యసించిన యాత్మలు ప్రకృతిలో విలీనత్వమంది, సర్వజ్ఞులు, సర్వకర్తలు నగుచున్నవి ౬ మనము దేవుని కీలక్షణములను జెప్పుదుము కాని ప్రకృతి యెల్లప్పుడింకొకని ౭ యాజ్ఞావశవర్తియై యుండునని సాంఖ్యముగ్గడించుటచే నీ దేవతలు స్వతంత్రులుగారు

---

౧) సాం॥ ప్ర॥ సూ॥ ౧-౯౨ పోల్చు డార్విన్ జీవవస్తువుల కాదిరూపమైన సృష్టిరూప ... వ్యాసము ... పరిష్కారము మనకుఁ దెలియుదు నాపట్టుకనేను దెలియుదు చెప్పఁ గొందును (లైఫ్ అండు లెటర్సు ఆఫ్ ఛార్లిస్ డార్విన్)

౨) అది ఈశ్వరభావాత్ అని చెప్పక, ఈశ్వరాసిద్ధేః అనియే చెప్పును

౩) సాం॥ ప్ర॥ సూ॥ ౫ ఆ౯, ౩, ౫౪-౫౭

౪) సాం ప్ర సూ ౩ ౫౬

౫) ప్రకృతిలీనస్య జన్యేశ్వర సిద్ధిః (సాం ప్ర భా ౩, ౫౭)

౬) సహి సర్వవిత్, సర్వకర్తా (సాం ప్ర సూ ౩, ౫౬)

౭) సాంఖ్య ప్ర సూ వృత్తి సా ప్ర ౩ ౫౬, యో సూ ౪

పురుషుల జ్ఞానావసరముల కనుగుణముగాఁ బ్రకృతి పరిణామ మెట్లు చేకూరెను? పురుషుఁడు లేని ప్రకృతియేమియుఁ జేయఁజాలదు ప్రకృతిసాహాయ్యము లేనిదే పురుషుఁడు ముక్తిపొందఁజాలఁడు ప్రకృతి పురుషులు పూర్తిగా సంబంధశూన్యములని పలుకుటలో నర్థములేదు అంగ్వంధ సహకారోపమానము యుక్తముకాదేలన, నిరువురు చేతను లగుటచేఁగలసి యాలోచించఁగలరు కాని ప్రకృతి జడపదార్థము౧ నుతియుఁ దుదకుఁ బురుషుఁడే ముక్తిపొందునుగాని ప్రకృతికట్టి మోక్షములేదు ఆకర్షణ శిలాయఃశలాకాసంబంధమును సరిపోదు, ఏలనఁ బ్రకృతి నిత్యపురుష సాన్నిధ్యము నిత్యపరిణామహేతువగును " ప్రధానమచేతనము, పురుషుఁ డుదాసీనుఁడు, మూఁడవశక్తి యేదియును లేదు, ప్రకృతిపురుష సంపర్క మెట్లును గలుగుట కవకాశములేదు "౨ ప్రేక్షకులకు దర్శనమిచ్చి నృత్యముచేయ నిరాకరించు నర్తకియొక్క యుపమానము సమంజసముగాదు తెలిసుక ప్రకృతి తాదాత్మ్యమును బురుషుఁడు పొందును ఈ దోషనివారణోపాయము దోషముకంటె నికృష్టమగుచున్నది దోషము సంపూర్ణదోషానుభవమువలన బోవునని చెప్పఁబడెను ప్రకృతివ్యాపారములందు జుగుప్స కలిగినపుడు పురుషుఁడు ముక్తిఁగాంచునఁట!

పురుషాశయములకును బ్రకృతికర్మలకును సామరస్యమును గూర్చుట సాధ్యము కాదనిగుర్తించి యనంతరసాంఖ్యవాదులు ప్రకృతి పరిణామమునియొక్క సక్రమచోదనము నీశ్వరుని హస్తములలో నుంచుటకుఁగల యాటంకములను దొలఁగించిరి ౩ ఈవిధముగా వారు మూల సాంఖ్యతత్త్వము నభివృద్ధిచేసిరి సాంఖ్యతత్త్వములకు విశ్వవిశాల జీవిత మవసరము అందుచే భిన్నపురుషులకు భిన్న కార్యకలాపములను నియమించిరి ప్రకృతి పరిణామము నొక యఖండశక్తి నడపుచున్న

౧) శం భా ౨,౨,౬
౨) శం భా ౨,౨,౭

౩) వాచస్పతి విజ్ఞానభిక్షువు, నాగేశుఁడు, పోఢ్స్, వాచస్పతి — ఈశ్వరస్యాపి ధర్మాధిష్ఠానార్థమ్ ప్రతిషేధ ఏవ వ్యాపారః

దని వాచస్పతి భావించెను ఈశ్వరాభావప్రకటనను చేసిన కపిలుని భావమొక జీవితాభ్యాసముగా కవసరమగు సూత్రముగా విజ్ఞానభిక్షువు తలంచినాఁడు, దేవునిపై నధికముగా నాధారపడినచో వివక్షణాజ్ఞాన సంపాదనమున కాటంక మగును కావున నట్టి ఈశ్వరునిపై నాధారభావమును నిరుత్సాహపఱచుటకే కపిలుఁడు నాస్తికభావమును ప్రకటించెనని యాతని యుద్దేశము సాంఖ్యతత్త్వమున కీశ్వరాస్తిత్వావసరము లేదని చూపుటకు నాస్తికవాదమును ప్రకటించుటలో నధికప్రసంగ మున్నదని యాతఁడు పలికినాఁడు జనసామాన్యభావమును ౧ దృష్టి పరచుటకై సాంఖ్యము నాస్తికభావమును నుగ్గడించె ననియు, దుష్టులగువారు పవిత్రజ్ఞానమును సంపాదించుట కిష్టములేక వారి నపమార్గములోఁబెట్టు నుద్దేశముకూడఁ గలదనియు నతఁడు కొన్నివేళల సూచించినాఁడు ౨ దేవునిగూర్చిన సాంఖ్యభావమున కాతఁ డర్థాంతరములఁ జెప్పినాఁడు అనేకస్థలములలో ౩ విజ్ఞానభిక్షువు సాంఖ్య వేదభావములకు సామరస్యమును జూప యత్నించినాఁడు ౪ సర్వవ్యాపియగు పురుషాస్తిత్వము నాతఁ డంగీకరించెను "ఆ సర్వజ్ఞుఁడైన పరపురుషుఁడు, సర్వపురుష సారమూర్తి, సర్వవేత్తయు, సర్వకర్తయునై, తన సాన్నిధ్య బలమాత్రమున నొక భారశిలవలె (Load Stone) ప్రకృతి ప్రవృత్తికొంకుఁడుగా నున్నాఁడు" ౫ కాని తత్త్వనిర్మాణమునకుఁ బ్రధానమైన సమస్యను సంపూర్ణముగఁ జర్చించియుండలేదు తన సాంఖ్యమతప్రపంచమునకుఁ దత్త్వవిచార మనవసరమను విపరీతభావమున కది గురియైనది

---

౧) అభ్యుపగమవాదము

౨) పాపినాం జ్ఞానప్రతిబంధార్థం (సాం ప్ర భా ఉపోద్ఘాతము)

౩) సాం ప్ర భా ౧ ౧౨౭ ౫, ౯౧, ౬౫, ౬, ౫౨,౬౬

౪) జగత్తున కుపాదానకారణమైన ప్రకృతి బ్రహ్మమునుండి యవిభక్తమని చెప్పఁబడెను అత్మలు వేరు (సాం ప్ర భా ౧, ౬౯ ౫, ౫౦

౫) సహి పరః పురుషః సామాన్యం సదా జ్ఞానశక్తిమత్ సర్వకర్తృత్వశక్తిమచ్చ (సాం ప్ర భా ౫, ౧౩ ౯౧౨)

౨౦—సామాన్య పరిశీలనము

ఎట్టి భిన్న వాక్యములలోఁ జెప్పఁబడినను, వాని రచయితలు దేశ కాలములలో నెంత దూరస్థులైనను, ప్రాతిపదికసమస్యలు పౌనఃపున్య ముగా సంభవించుచుండుటను తత్త్వశాస్త్ర చరిత్ర నభ్యసించు జ్ఞాన పిపాసి గాంచుచునే యుండును సమస్యలుగాని, వానిసమాధానములు గాని స్వరూపములలోమార్పు నొందవు, మార్పంతయు వానిప్రయో గమునందే కానవచ్చును అత్యంత ప్రకృత కీటకావస్థనుండి, పూర్ణ వికాసమందిన మానవునివఱకుఁగల పరిణామప్రవాహములో నొక క్రమ పరిణతిగలదని శాస్త్రీయపరిణామ సిద్ధాంతమును గమనించుటలో, నూత్నత ఏమియులేదు, ఏలన, నీసిద్ధాంతభావ ముపనిషత్తులందును, గ్రీకు తత్త్వజ్ఞులైన అనాగ్జిమాండర్, హెరాక్లిటస్, ఎంపిడోకిల్సు మున్నగు వారి రచనలలోను గలదు, కాని నూతనముగాఁజేసినదేమన వివరముల పరిశోధనము, పరీక్షయు, నభినవశాస్త్రపద్ధతుల ననుసరించిన ప్రమాణ నిరూపణమునై యున్నవి మానవమానసమున నొకఘట్టములో గలిగిన యావసరమును సంతృప్తిపరచిన సాంఖ్యసిద్ధాంత మొక తత్త్వనిర్ణ యము, అది నాటితాత్త్వికలక్ష్యముల వాతావరణములోఁ గల్పితమైనదే కాని యథార్థజగద్విషయసాక్ష్యములపై నాధారపడిన పరిశీలనా ఫలితము కాదు ప్రకృతిపురుష ద్వంద్వమును, పురుషానేకత్వమును గలిగిన సాంఖ్యసిద్ధాంతము తత్త్వశాస్త్ర ప్రధానసమస్యకుఁ దృప్తికర మైన పరిష్కారము నొసఁగ లేకపోయినది, కారణమేమనఁ, ప్రతి పురుషుఁడు ననంతవ్యాప్తిగలిగియు నితరపురుషులతో సంబంధము లేని వాడై యుండెనని చెప్పఁబడెను ప్రకృతిపురుషద్వైతభావము లోప భూయిష్ఠమైన తత్త్వముపై నాధారపడినది ప్రకృతియుఁ బురుషుఁ డును మన యనుభవసిద్ధసత్యములుగావు, అనుభవమున కర్థము చెప్పుటకై చేయఁబడిన యనుభవాతీత భావకల్పనములేయని మనము మొదటనే మనసునం దుంచుకొను టవసరము

పురుషసిద్ధాంతమువలన సాంఖ్యము వెల్లడించు మూలసత్య మేమనఁ జ్వలనము, వేడిమి, విద్యుత్తులవంటి జడశక్తి, చైతన్యముగా నర్థముచేసికొనరాదనియే కొన్ని నరములకగలికను, గొన్ని చేతన

ప్రవృత్తులకును సంబంధమున్నదని మాత్రమే నేటి యత్యంతవికాస మందిన భౌతికశాస్త్రము స్థాపించిన విషయము. ఈ ముఖ్యమగు జడ చేతన ప్రవృత్తి సంబంధమును విస్మరించుట యుక్తముకాదు. మానసిక దశాపరంపర కతీతమై, వేరై ప్రకాశించునదే పురుషస్వరూపము. అట్టిపురుషుఁడు మన కనుభవాతీతుఁడు, భౌతికతత్త్వభావములోనికి అతఁడు ప్రవేశించుట కవకాశములేదు. పురుషుని మనము సర్వభౌతిక పదార్థములనుండి వేరుచేసినచో, నప్పుడు పురుషునిఁ దెలియు సాధన సామగ్రి మనకేమియు మిగులదు. మనమప్పుడు పురుషుఁ డక్షయుఁడు, నవిభాజ్యుఁడు మున్నగు వ్యతిరేక పదములతోడనే చెప్పుకొనవలసి యుండును. "ఎట్టిచలనముకాని పరివర్తనముకాని లేక, పురుషుఁ డాత్మస్వస్వరూప విలసితుఁడ" ని మనము వచింపవలెను. భావనాశక్తి చేనైనను మన మాపురుషుని గూర్చి యూహింప వీలులేదు, శుద్ధచైతన్య మూర్తియని మాత్రమే చెప్పుకొనుట కవకాశ ముండవచ్చును. మన భౌతికవ్యవస్థా ఫలితములగు మానసికదశాపరంపరలను ప్రకాశింపఁ జేయుచు మనలో నంతర్వర్తియైయున్న చైతన్యశక్తియే పురుషుఁడని భావింపఁబడెను. తాను దర్శించు ప్రకృతినాటక పాత్రలలో నాతఁ డొకఁడు కాఁడు. ప్రకృతికాంత తన కళావైదగ్ధ్యముతో నెవ్వనియాశయము సంపూర్తికై పనిచేయుచున్నదో యాతఁడు నాటకరంగముపై గోచరింపఁడు. కాని సర్వవస్త్వస్తిత్వమున కాతఁడు మూలాధారుఁడని మాత్రము చెప్పఁబడెను. మన మెఱుఁగునది పురుషుఁడు కాదు, జీవుఁడు, అనఁగ ప్రకృతి పరిచ్ఛిన్నుఁడగు పురుషుఁడు. మనముచూచు ప్రత్యాత్మయు దేహధారియైన ఆత్మయే. పురుషుఁడు సంబంధశూన్యుఁడై వేరుగా నుండి, ప్రకృతిజన్యములైన వ్యక్తివిషయములతోఁ దాత్కాలిక సాహచర్యసంబంధమునుమాత్రమే కలిగియున్నాఁడని చెప్పుటవలన, జీవైకత్వమును మనము విచ్ఛేద మొనర్చినవార మగుచున్నాము. మనము మన నిత్యానుభవసిద్ధములైన సత్యాంశములను నిరాకరింపకున్నచో, వస్తు వ్యక్తి సంబంధ శూన్యమైన పురుషభావము కేవల భావకల్పితమైన గగనకుసుమ సదృశాస్తిత్వము గలదే యని స్పష్టమగును.

పురుషుల అస్తిత్వమును నిరూపించుటకు సాంఖ్యముచూపిన హేతువులు వ్యవహార జగజ్జీవాస్తిత్వమును నిరూపించునవేగాని, పర

మూర్తజీవాస్తిత్వమును దెలుపవు సాంఖ్య పురుషానేకత్వము దీనిని విశదమొనర్చును, పురుషుఁ డొక్కఁడేయైనచో నాతనికిఁ జెందిన బుద్ధికి భ్రాంతివిమోచనము కలిగిన వెంటనే సర్వజగత్ప్రక్రమము పూర్తి యగుననునది పురుషనానాత్వమును సమర్థించు ప్రధానకారణముగాఁ జెప్పఁబడెను కాని నిజముగా నట్లు జరుగదు కొన్ని జీవులు ముక్తి పొందినను కోట్లకొలఁది బద్ధజీవులకొఱకు సృష్టిక్రమ మవ్యాహతముగా నడచుచునే యుండఁగలదు పురుష అనేకులుఁగాక నొకఁడే యైనచో భిన్నవ్యక్తులందరు నొక్క పురుషుని పుట్టుకతోఁ బుట్టి, వాని మరణముతో మరణించవలసియుండునను వాదమును సహేతుకముగాదు, ఏలన నిత్యుఁడైన పురుషునకు జనన మరణము లున్నవని సాంఖ్యము పొందఁబడుచున్నది జననమరణము లేకముహూర్తమున నందఱకు జరుగుటలేదు గావున జీవు లనేకములు భిన్నములునని మన మనుమాన ప్రమాణముచేఁ దెలిసికొనుచున్నాము ఒకవ్యక్తిమాచు నొకవస్తువు నితరు లేక కాలముఁ జూచుటలేదు, కారణ మేమనఁ బ్రతి జీవి కొక ప్రత్యేక దేహమును, భిన్నలక్ష్యములు నున్నవి ౧ వ్యవహార జగజ్జీవానేకత్వమునుబట్టి, పారమార్థిక జీవానేకత్వమునుగూడ నూహించు టవసరములేదు, కాని సాంఖ్య మట్లు చేసినది సాంఖ్యపురుషునకుఁ బ్రకృతితో నెట్టి సంబంధమును లేదు పురుషునికి వ్యక్తిత్వముగాని, సృష్టిక్రియాసామర్థ్యముగాని మన మాపాదించుటకు వీలులేదు పురుషుల కెట్టిగుణముల నారోపించుటయు నయుక్తమే యగును పురుషుఁడు గుణరహితుఁడు, అవిభక్తుఁడు, అవినాశి, అచలుఁడు నిష్క్రియుఁడు, సుఖదుఃఖాదిభావ వికారశూన్యుఁడు పరివర్తనశీలమంతయుఁ బ్రకృతికే చెందును పురుషులలో భేదముండుటకెట్టి యాధారమునులేదు పురుషు లందఱకుఁ జేతనత్వము, సర్వవ్యాపిత్వము, సమానమై, భేదము లేశ మాత్రమును లేనప్పుడు, పురుషులనేకులనుట హేతువిరుద్ధము భిన్నతాశూన్యమగు ననేకత్వమర్థరహితము అందుచేతనే భాష్యకారులైన గౌడపాదాదు లేకపురుషత్వసిద్ధాంతమునం దెక్కు డాదరమును సూచిం

౧) వే ద సా సంగ్రహము ౧౩౬, ౧ ఊ

చిరి ౧ వస్తుభోక్తయొకఁడుండవలయునని మనము గుర్తించినచో, నాత్మభోక్తయేకాని క్రియా శూన్యుఁడగు పురుషుఁడుకాఁడని స్పష్ట మగును వేరురూపములు, జననమరణములు, గేహభాగ్యాదులు జీవా నేకత్వమునుజూపును గుణత్రయావస్థలు ప్రకృతిరూపములే కావున, వాని ననుసరించి, పురుషానేకత్వము సిద్ధించదు పురుషుల భోగ మోక్షములకొఱకుఁ బ్రకృతి పనిచేయుచున్నది కావున ననేక పురుష లుండు టవసరమనుటయుఁ బొసఁగదు పురుషుఁడొక్కఁడేయైనచో బుద్ధియు నొకటేయుండును కాని శుద్ధపురుష డవ్యయుఁడు సదా సీనుఁడు నగుటచే నిష్కాముఁడను మాటను మనము మఱువరాదు, నిత్య ముక్తులైన శుద్ధపురుషులకొఱకుఁ బ్రకృతి పరిశ్రమించుటలేదు, పురుషుల అహంకారరూప ప్రతిబింబములకొఱకే ప్రకృతి వ్యాపారము జీవ నానా త్వమునుగూర్చి వివాదము లేదు మోక్షకాంక్షతోఁ బరితపించు లక్షణము గలవి వివేకశూన్యములైన జీవులు ప్రకృతితో సంబంధము గలిగి యున్నవి జీవులు, జ్ఞానముచేఁ దెలియుఁ బురుషుఁ డేకైకవ్యాప్తుఁడు నని మనముచూచిన హేతువు లన్నియు విశదీకరించును నానాత్వము పరిచ్ఛిన్నతాలక్షణ యుక్తము, నిత్యముక్త శుద్ధస్వభావముగల పురుషుఁ డొక్కఁడేకాని పెక్కురుండఁజాలరు ప్రకృతిపరిణామము లకుఁ బురుషుని యువసరమున్నచో నొక్కఁడేచాలును ౨ తన సిద్ధాంత మును సమర్థించుట కనుకూలముగా నున్నదని సాంఖ్యము పురుష భావము నంగీకరించిన దను విషయము స్పష్టము ప్రతిచేతన ప్రక్రియ నొక యచేతనవ్యక్తికిఁ జెందును మన యనుభవమంతయు

---

౧) చూ సాం కా ౧౯, ౧౮ లపై గౌడపాదుఁడు

౨) గుణవిరహితములై చిత్స్వరూపులై, సర్వవ్యాప్తియు నాశరహిత లనేక రూపులైన పురుషుల నానాత్వముసుగూర్చి శంకరుఁ డిట్లు నుడివినాఁడు 'పురుషులందరు చిత్స్వరూపులు, ప్రకృతికి సాన్నిధ్యమున నందఱు సమయమునే వీరికి భేదములేదు వీరి యౌదాసీన్యమున కర్త మొకపురుషునకు సుఖదుఃఖసంయోగమున్నచో నందఱకుఁదీ తీరును (శం భా ౨, ౩, ౫౦) సర్వవ్యాప్తిగల యనేక పురుషులున్నారని యూహ చేయుట దుస్తరము ఏలన వానికి సరిపడు నుపపత్తులు లేవు (శం భా ౨, ౩, ౫౩) అన్నియు సర్వవ్యాపకములగుచో నొకే స్థలమాక్రమించును)

సాక్షివిధముగా నాత్మానుభవమే కాని పురుషుని యనుభవము నాతని యాత్మనుండి యెట్లు వేరుచేయఁగలము! మనసు మనః ప్రవృత్తులను మానసికవ్యక్తి నూహింపకుండ తిలకింపఁజాలము, కాని, యావ్యక్తి వాస్తవిక జగత్సంబంధములేని యొక సాక్షి మాత్రుఁడనియో, యే జగద్విషయపరంపరలకుఁ దాను సామరస్యముగూర్చునని చెప్పఁబడెనో, యావిషయములతో నెట్టి సంబంధమును లేని విశ్వసామాన్యమాత్రమందియో యూహించుట నిరర్థకము మన మానసికానుభవ సామరస్యమునకుఁ గారణము పురుషసాన్నిధ్య వర్తిత్వమనుట పై విషయమును దరిగి చెప్పుటయు, కల్పితకారణము పూర్వమున్నదనుటయు నగును చేతనానుభవ సామగ్రినంతను దనలో నిముడ్చుకొను ప్రయాణపేటికవంటివాఁడు కాఁడు పురుషుఁడు సాంఖ్యతత్త్వమంతటిలోఁగూడఁ బురుషునకు జీవునకుఁగల భేదముగుర్తింపఁబడలేదు - పురుషుఁడవ్యయుఁడు, పరివర్తనశూన్యుఁడు, నిష్క్రియుఁడు, సంబంధహీనుఁడునైనచో, నాతనికిదోషములకు వశమైనకర్తృత్వ భోక్తృత్వములుండుట కవకాశములేదు ఏలన నొకవిషయమున కతీతమైన విషయముతో సంబంధమిది౧ కాని యీ లక్షణములు ప్రకృతికిఁ జెందునవికావు, ఏలన నవి బుద్ధిగల వ్యక్తిలక్షణములు అధ్యాసయనఁగా నొకచేతన వ్యక్తి యొక్క వస్తుగుణము లింకొకవస్తువున కున్నవని యారోపించుట ఇచట జీవభావము వ్యక్తీకరింపఁబడినది జీవులు పృథగ్వ్యక్తిత్వము గలవై యున్నవి, దేశ కాలాతీతమైన వేఱొక ప్రపంచమున ననేకపురుషులున్నారను విషయమును నిరూపింపఁజాలము పురుషుఁడు పరిపూర్ణచైతన్యము, మానవ చేతనత్వముతో నాతనిఁ బోల్పరాదు పురుషుఁడు ప్రత్యేకవ్యక్తియైన నాలోనిమూలాధారభూతుఁడై నిస్సంశయముగా నున్నాఁడు, వ్యక్తిగత రాగద్వేషవశుఁడై నపుడు పురుషుఁడనుట శబ్దముల దుర్వినియోగి మగును ప్రతిజీవియుఁ బురుషత్వప్రాప్తికై యత్నించుచున్నదనుట దర్థమేమనఁ బ్రతిజీవియు స్వస్వరూపములోఁ బురుషుఁడే యని తెలియవలెను, ప్రతిమానవుఁడు దైవస్వరూపమే

---

౧ సాం కా ౨౦-౨౧

ప్రకృతియు ననుభవమునుండి గ్రహింపఁబడిన యొకభావమే వస్తు జగత్కారణము, నాధారమునైన యొకపదార్థమును మనము పరిచ్ఛిన్నభావముచే రూపకల్పనము చేసినదే ప్రకృతి, మన యనుభవజగత్తే వాస్తవికమైనచో, మనకెన్నఁడు తెలియుట కవకాశములేని శుద్ధవస్తురూపమే ప్రకృతి ప్రకృతి యనగా నవ్యక్తమని చెప్పుటచే నీ లక్షణము విశదమగుచున్నది వస్తువుల మూలాధారమైన రూపరహిత శుష్కత్వమే ప్రకృతి వాస్తవికజగ ద్వస్తుజాల సామాన్యలక్షణముల కాకృతి నొసఁగి ప్రకృతియనిరి రెండు వ్యతిరేకగుణముల పరస్పరసంఘర్షణ రూపము ౧ ప్రతిభౌతిక మానసిక ప్రకృత్యంశమందును గలదు, దీనివలననే ప్రకృతి వ్యాపారము జనించును గర్భితమైన దావిష్కృతినొందుటే పరివర్తనమనఁదగినచో నొకరూపమావిష్కృతి నొందుటకు వలయు నవరోధములతోఁ గలిగియుండు సంఘర్షణమేయని చెప్పనొప్పును గుణత్రయమును సర్వవస్తువుల కవస్థాత్రయ లక్షణము నొసఁగును, గుణత్రయ ము సామ్యస్థితియని చెప్పినప్రకృతి, సర్వవాస్తవిక జగద్రూపమే మహాదేవుఁడు మడివిల్లు, ప్రకృతియనఁగా గుణముల కాధారమగునదికాదు, గుణత్రయస్వరూపమే ౨ గుణములు ప్రకృతి రూపములుగాని, ప్రకృతిధర్మములు గావు, బుద్ధిపరికల్పితమైనభావమే వ్యావహారికముగాఁ జూచినచో, సర్వవస్తువుల యొక్కయు ననంతబీజ నిలయమైన అవ్యక్త మని తెలియఁగలదు

సాంఖ్యుల ప్రకృతిగుణ వివరణమునుబట్టి, ప్రకృతియుఁ దత్పరిణామమును బారమార్థికదృష్టితోఁ జూచినచో వాస్తవికములుగావని తోఁచును మూఁడుగుణములును సర్వవస్త్వవస్థారూపములై యున్నవి. ప్రకృతిపరిణామములోఁ బ్రతిఘట్టమునందు నొక మహాలక్ష్యము లేక సత్త్వము, దానిని సాధించుయిత్నము లేక రజస్సు, జడత్వములేక తమస్సు నున్నవి విజ్ఞానభిక్షువు దృష్టిలో నివి కేవలభావకల్పనములు

---

౧) ఏకత్వము, చూ మైత్రాయణ్యుపనిషత్తు, ౫, ౨

౨) సాం ప్ర సూ వృత్తిసారము, ౧,౬౧ సత్త్వాదయో ద్రవ్యాణి న వైశేషికా గుణాః (?) గుణాఏవ ప్రకృతిశబ్ద వాచ్యా నతు తదతిరిక్త ప్రకృతి రస్తి, (యోగవార్తికము, ౨,౧౮)

కాక, యథార్థలక్షణములే ఇవిలేని వస్తువేదియునుండదు సాంఖ్యము ననుసరించి యివి సహజసంఘర్షణావస్థలో నున్నవి ప్రకృతి వ్యతిరేక సామర్థ్యములుగలది దానికి క్రియాశక్తియుండుటేకాక, దానికి వ్యతిరేకమైన క్రియాశక్త్యవరోధక లక్షణము నున్నది తమస్సు వ్యాపార మాంద్యమును గలిగించుశక్తి ప్రకృతి ప్రవృత్తికాటంకమై, తమస్సు కూడ ప్రవృత్త్యాధారమగుచున్నది త్రిగుణాత్మకమైన దొక యవస్థయే కాని వాస్తవికపదార్థముకాదు త్రిగుణాత్మకమైన ప్రతివస్తువు నొక సంఘర్షణరూపమే తన కతీతమైనస్థితికిఁబోవయత్నించుచున్న స్థిరాస్తిత్వము లేనిదే యని మనమంగీకరించినమాత్రమే, సత్త్వరజస్తమోగుణములు పరస్పరసంఘర్షణములోనున్నవనియు నేకకాలమునందే యివి వస్తుభాగము లనియుఁ జెప్పవీలగును ప్రకృతిజగత్తులో, నేవస్తువునకు సంపూర్ణతయు, సామరస్యమునులేదు, ఏలన నెల్లప్పుడేదోయొక గుణ మతిశయించి యితరగుణముల నణఁచియుంచును సత్త్వమేయున్నప్పుడైనను, దానివశమైయున్నప్పటికిని తమస్సుకూడ నుండును ఒకదాని నొకటి యతిక్రమించుటో, యొకదాని నింకొకటి యణఁచిపుచ్చుటోతప్పఁ బరిణామ మనఁగా వేరెద్దియునులేదు కాని అణఁచిపుచ్చుటనఁగా నతిక్రమించుటకాదు ఏయొకగుణముకాని యదన్యగుణముల నాశనమొనర్పఁ జాలదు సత్త్వరజస్తమోగుణములు వ్యతిరేకశక్తుల జయించియున్న స్వస్వరూపముగాని, యివిసామ్యస్థితిలోనున్న స్వరూపముగాని మనకు గోచరించు విషయముగాదు ప్రళయకాలమున నవి పరిపూర్ణ సామరస్యములో నుండునని చెప్పుదురుకాని యిది యథార్థముకాదు, ఏలనఁ బ్రళయ నేళలఁ బ్రకృతి సమ్యక్సంఘర్షణావస్థలోనుండునని చెప్పఁబడెను ప్రకృతికి మూఁడు గుణము లున్నవి మూఁడును సమబలాన్వితములే, అందుచేఁ బరిణామములేదు ఏయొకగుణమో బలవత్తరమైనపుడు మాత్రమే పరిణామ మారంభమగును సామ్యస్థితి లేనంతకాలము పరిణామ మవిచ్ఛిన్నగతిలో నుండును గుణత్రయపరిపూర్ణ సామ్యావస్థగల సిద్ధిని సాంఖ్య మూహించియుండలేదు అది నిజముగా నొక సందిగ్ధావస్థ, ఈయవస్థలోఁ బ్రకృతికిఁ బ్రవృత్తియులేదు, నివృత్తియును లేదు సమ కారణాన్య శక్తులు పూర్ణవిరోధములై యున్నవి అది సాధ్యమును సూచించదు, అసాధ్యముయొక్క నవధిని సూచించును, ఇందు

సాధ్యములు పరస్పరవిరుద్ధములుగ విభాగింపఁబడినవి ఏవిధముగాఁ జూచినను ప్రకృతిలో నేకత్వముగాని సామరస్యముగాని చూపట్టదు, భిన్నభావముల కేకత్వమును ఘటించు సర్వసామాన్య లక్షణముగాని, వాని నన్నిటిని తనలోఁ గలుపుకొను నేకస్వరూపముగాని దానికి లేదు అది గుణత్రయ సంఘర్షణావస్థయే ప్రకృతిరంగమున కొక యర్థము నిచ్చి, యొక క్రమమును గూర్చుటకుఁ బురుషుని యవసరమున్నది పురుషుని సాన్నిధ్యప్రభావమువలనఁ బ్రకృతియొక్క సంఘర్షణావస్థ తొలఁగి, యేదోయొక గుణ మితర గుణముల నణఁచివుచ్చి యాధిపత్యము వహించును పరిపూర్ణావస్థ యెన్నఁడు నుండదు గుణముల మధ్య నెందు సామరస్యము దుస్సాధ్యము ప్రకృతి ప్రపంచము స్వయం సంపూర్ణముగాదు దానిగుణములు దాని స్వవిరుద్ధలక్షణమును సువ్యక్త మొనర్చుచున్నవి సంపూర్ణకలేక నిత్యస్వరూపమునందు గుణవైరుధ్యము తొలఁగుటయో సంక్రమింపఁబడుటయో జరుగును గావున, నట్టి లక్షణము ప్రకృతిలో లేనందుచే నది యథార్థమైనదిగాదు ప్రకృతి పరిణామమునకుఁ దుది లేని లక్షణమువలననే యది పారమార్థికముగా సత్యముగాదని స్పష్టమగుచున్నది అద్వైత వేదాంత మీ విషయమును గుర్తించియే, ప్రకృతిజగత్తు మాయాస్వరూపమని నిశ్చయించెను

ప్రకృతిపురుషుల కెట్టిసంబంధమును లేదను సాంఖ్యవాదమును మన మంగీకరించినచో నప్పుడు ప్రకృతి పరిణామమున కవకాశములేదు గర్భితశక్తులు, చేతనుని చోదనము లేనిదే యెట్లు పరిణతినందఁగలవో మనకుఁదెలియదు వివేకలక్షణము లేనిచో బ్రవృత్తియుండదని సాంఖ్యమే చెప్పుచున్నది "సాంఖ్యుల మూఁడుగుణములును సామ్యావస్థలోనున్నప్పుడు ప్రధానమందురు ప్రధానముకాక వేరుగాఁ బ్రధానమునకుఁ గ్రియాశక్తినిచ్చునదిగాని, ప్రధానముయొక్క ప్రవృత్తినణఁచివేయునదిగాని యేదియును లేదు పురుషుఁ డుదాసీనుఁడు, ప్రవృత్తి ప్రకృతికిఁ గలిగించుటగాని ప్రకృతికిఁగల ప్రవృత్తిని నిగ్రహించుటగాని యాతని పనిగాదు కావున సంబంధశూన్యమైన ప్రధానము కొన్ని వేళల నెట్లు మహత్తుగామారునో యేలఁగొన్నివేళల మారదో తెలియుట కాధారమేమి

[illegible] లేదు "౧ "పచ్చిక పాలుగా మారినట్లే, ప్రధానము మహ [illegible]ది [illegible]ములుగా మారుననుటకును వీలు లేదు ఏలనఁ, బచ్చిక పాలుగా మారుట కింకొక కారణము లున్నవి, అవి గోవునందే యున్నవి కాని వృషభ [illegible] పరిమితిలేని కారణమును బరిమితిగల కార్యములనుండి [illegible] వాదమునను సరించియైనను గుణత్రయకల్పిత [illegible]ను నిశ్చయింపఁజాలము గుణము లొకదానికొకటి [illegible] గలుగఁజేయును, కావున నవి కార్యములే గుణము [illegible]ములైనచొ వానికి భేదముండదు కావునఁ గార్యోత్పత్తియే [illegible] ౩ సామ్యావస్థలోనున్న గుణత్రయమే ప్రధానమునకు [illegible]నెడలను, మఱియు నవి పరస్పరము నల్పాధిక భేదసంబంధ [illegible]నెడలను నవి యన్యోన్యము పాలిత పాలక సంబంధ [illegible] వేయింపఁజాలవు, ఏలన నప్పుడవి పరిపూర్ణస్వతంత్రతంగల భిన్న [illegible] కాఁజాలవు గుణములను సామ్యస్థితినుండి చలింప [illegible] బాహ్యశక్తి వేఱొక టెద్దియును లేదుగావునఁ బ్రవృత్తి కవకాశము [illegible] ౪ జడమగు ప్రకృతి చేతనులగు పురుషుల ప్రయోజనసిద్ధికి [illegible]లగు కార్యముల నుదయింపఁజేయఁ జాలదు, చేయఁగలదనుట సాంఖ్య ముఖ్యసిద్ధాంతవిరోధము ౫ ప్రపంచపరిణామమునకు వివేక [illegible] కాని ప్రకృతియే కారణమని శ్రుతు లెచ్చటను జెప్పలేదు [illegible]పరిణామమునకుఁ బరమోద్దేశ మున్నదనియుఁ బురుషుల పర

౧) [illegible] చూ। [illegible] ప్రశ్నోపనిషత్తు [illegible]

౨) [illegible]

౩) [illegible] భాష్యము [illegible]

౪) [illegible] (సాం [illegible]) వీనిపై నాదర [illegible] ప్రపంచోత్పత్తి యగునని సాఖ్యులు వాదించునపో నప్పుడు [illegible] గుణములకు సామ్యస్థితి యున్నప్పుడు వీని కల్పాధిక భేదముండదు [illegible] ప్రక్రియా కలమందుఁగూడఁ గొంచెది భేదముండు [illegible] సృష్టి [illegible] రామానుజభాష్యము [illegible])

౫) [illegible]

మార్థసిద్ధిఁ జేకూర్చుటయే ప్రకృతి ప్రవృత్తికి లక్ష్యమనియు సాంఖ్య సిద్ధాంతము ప్రకృతి యచేతన మగుచో వ్యావహారిక పారమార్థిక నిమిత్తధర్మములు ప్రకృతికిఁ గల వనుట సహేతుకము గాదు ప్రకృతి పరిణామము ప్రయత్నపూర్వకము గా దనియు నది దాని సహజలక్షణ మనియుఁ గొన్ని సమయములలోఁ జెప్పఁబడెను అలవాటుచే గుఱ్ఱము బండిని లాగుచుండును శకటచోదకుఁ డశ్వ గమనమును గమనించుట తప్ప మఱేమియుఁ జేయఁడు కాని అభ్యాసప్రవృత్తికిఁ బూర్వము ప్రయత్నకపూర్వక కర్మయున్నది వివేకముగల చోదకు లశ్వమునకు గమనమును నేర్పియున్నారు కాని సాంఖ్యసిద్ధాంతము ననుసరించి, పురుషుని చోదకత్వ మంగీకృతము కాదు అవుదూడ కొఱ కావు పొదుగులోఁ బాలు చేపువచ్చు నను నుపమానము సరిపోదు, ఏలన సన్నిహిత పరమార్థకారణములకు భేదమును మనము గుర్తింప వలసి యున్నది ౧ ఒక యంశము నుగ్గడించుట దానిని సాధించుట కాఁజాలదు వస్తుక్రమమును కొన్ని నియమముల ననుసరించును కాని, యీ నియమము అన్నిఁటికి మూలాధారమగు నొక్క నియమమును మన మూహించినఁ గాని, హేతుసంపూర్ణత లభించదు పంగ్వంధజన సంబంధోపమానము సయుక్తికముగాఁదేలన, నిరువురు చేతనులు, క్రియాసమర్థులునగుటచేఁ దముకార్యసిద్ధి కనుకూలమగు కార్యక్రమమును నిర్ణయించుకొని జరుపఁగలరు ప్రకృతిపురుషుల కట్టి సమానప్రయోజన మెద్దియును లేదు జడప్రకృతికి దుఃఖానుభవము లేదు, నిష్క్రియుఁ డగు పురుషునికిని దుఃఖములేదు వీ రిరువురు లోకోద్ధరణమున కెట్లు కలియుదురు ? రెంటికి నతీతమైన పరమార్థమును సాంఖ్య మంగీక రించినఁ గాని యీ ప్రశ్నకు జవాబుచెప్పుట దుష్కరము ౨

---

౧) సాం।కా।౫౭ మరియు ' చేతనమగు గోవు తన వత్సమును ప్రేమించి దానికొఱకై కోరి తన క్షీరము నుదయింపఁజేయును గోవత్సము గోస్తనము కుడుచుట వలనఁగూడ క్షీరములు ప్రవహించును

౨) అస్తికుఁడైన విజ్ఞానభిక్షువు ప్రకృతిపురుషసంయుక్త ప్రవృత్తికి హేతువును జూపినాఁడు అతఁడిట్లు వ్రాసినాఁడు ప్రకృతిస్వాతంత్ర్య వాదిభ్యాం, సాంఖ్య యోగిభ్యాం, పురుషార్థయుక్తప్రవృత్తిః స్వయమేవ పురుషేణ అద్యతేవేద నం

ద్రష్టయు దృశ్యము నొక యతీతకైవల్యములో నంశములు నొక పూర్ణములో నవయవములు వ్యావహారిక ఘట్టములోనైనను, మన విజ్ఞానమంతయు నొక విషయమును గూర్చిన విజ్ఞానము, యథార్థ జగత్తంతయు నట్టి విజ్ఞానవిషయమే ఒక వస్తు జగత్తునుండి మనము వేరై, దానితో సంబంధమును గల్పించుకొనుటవలననే, మన మాత్మ స్వరూపమును దెలిసికొన సాధ్యమగును మన వస్తుజగత్తునుగూర్చిన జ్ఞానము విస్తరించినకొలందియు, నాత్మజ్ఞానము ను వృద్ధిపొందుచుండును• తెలిసికొనువ్యక్తికిని, తెలియంబడు వస్తువునకును సంబంధమే లేకున్నచో నొకదానినుండి రెండవదానికి మార్గమేయుండదు రెంటికిం గల యేకత్వము, రెంటికింగల భేదమున కాధారమైయున్నది మన అవిద్యచే ననంగా, మన స్వానుభవ స్వరూపావస్థా జ్ఞానలోపముచే ద్రష్టకు దృశ్యమునకుంగల యేకత్వము గోచరించుటలేదు మనస్సు వేరు, విషయము వేరు నను ద్వైతభావము మన మానసిక సహజాలోచనమగుట నిజమే కాని, రెండునుపూర్తిగా వేరైనచో వానికి సంయోగము కూర్చున దింకొకటిద్దైన నుండవలెను అట్టి విధానము తృప్తి నొసంగం జాలదని మనకుం దెలిసినప్పుడు, సర్వజ్ఞాన సర్వజగదాధారభూతమైన పరమచైతన్య మొకటున్నదనియు నీ రెండు మొదలి భాగము లనియుం దెలియంగలదు ఈ యేకత్వమును గ్రహింపక పోవుటే సాంఖ్యసిద్ధాంతలోపమై యున్నది

మనకు లభించిన సాక్ష్యమంతయుం జూపున దేమన, ద్వైతము పారమార్థికసత్యము గాదనియుం, ప్రకృతిపురుషుల సంబంధమును ద్విష్టము గాదనియు స్పష్టమైనది దీనిని సమర్థించు సాంఖ్యభావములను గొన్నిటి నిటం బొందుపఱచు చున్నాము పురుషుని కాతని నివసించు చున్న లోకముయొక్కయుం దనయొక్కయు నిజస్వరూపజ్ఞానమును ప్రకృతి ప్రతిఫలింపం జేయును రెంటికినిగల భేదమున కంతర్గతమై యేకత్వమున్నదని యిది విశదీకరించుటలేదా ! పురుషునితో సంబంధము గలిగినప్పుడే ప్రకృతి పరిణామ మందును సంబంధము లేనప్పు డది

చాల్యతే అయస్కాంతేన లోహావత్ తద్వద్బుద్ధి ప్రకృతిపురుషసంయోగ తత్క్రియతే విజ్ఞానామృతమ్ ౧, ౧

యవ్యక్తమైయుండును.[౧] ఏపని నదిచేయునో అదియే ప్రకృతి యైనచో[౨] నది పురుషప్రభావమును గలిగియున్నదని సూచించును అనగా బురుషసంబంధము లేని ప్రకృతి దురూహ్యమని స్పష్టము. అది లేని స్వతంత్రుఁడైన పురుషునితో సమానమైన నిత్యతయే ప్రకృతికిఁ గలదని సాంఖ్యవాగము. కాని మనము సరిగాఁ జెప్పుకొన్నచోఁ బ్రకృతి పురుషు లిరువురు నొకే సత్యస్వరూపములోని భిన్నాంశములని నిశ్చ యింపవలెను. సృజనాత్మకమైన పరిణామమున కవి మూలాధారము లైన ముఖ్యాంశములు. నిత్యమైన ప్రకృతిగర్భమునకుఁ బురుషుఁ డాధారకర్తగాకున్నచో ననుభవమసాధ్యమగును. ప్రకృతిపదార్థము పురుషస్వతంత్రప్రభావము లేనిదే వస్తూత్పత్తి నొనఁగజాలదు. ప్రకృతి పరిణామములో గర్భితమైయున్న పరమోద్దేశమునకుఁ గారణము పురు షుని ప్రభావమే. ప్రకృతివికాసము పురుషుని మోక్షసిద్ధికి సాధనమగు చున్నది. ఉద్దేశపూర్వకముగా నెట్టి కార్యక్రమమును బ్రకృతి కొన సాగించుచున్నదని సాంఖ్యమంగీకరించదుగాని, ప్రకృతిపరిణామమం తయుఁ బురుషప్రయోజనసిద్ధికై యొక మహోద్దేశము ననుసరించి నడచుచున్నదని భావించుచున్నది. పురుషుని యెట్టిప్రయోజనము దానిపై ముద్రితమగునో యట్టి రూపమును ధరించుటకుఁ బ్రకృతి సిద్ధమై యున్నది. ప్రకృతి సర్వరూపములను ధరింప సమర్థమైనదే, కాని పురుషు లెట్టిరూపముల నిర్ణయింతురో ప్రకృతి యట్టి వస్తురూపముల నుత్పత్తిచేయును. ప్రకృతి యను గొలుసులో పురుషుఁ డెచ్చటను లేకున్నను, గొలుసులో నన్ని భాగిముల కతని ప్రభావము సమానముగా నున్నది. పురుషుని ప్రభావము ప్రకృతిపరిణామము నారంభించుటేకాక అవిచ్ఛిన్నముగా నది దానిలో నెల్లప్పు డుండును. ఒక జ్ఞానహీనమైన విశ్వాసము పురుషుని ప్రకృతినాటకరంగములోనికిఁ ద్రోయుచున్న యెడల విభ్రాంతివశములైన మన మానసములు ప్రకృతి నాటకమును దిలకింప కున్నయెడలను ప్రకృతివ్యాపారమే లేకుండెడిది. ప్రకృతి పురుషుల ద్వైతభావముననుసరించి సాంఖ్యము ప్రకృతిలోఁగల యితరలక్షణముల

౧) సాం ప్ర॥ సూ॥ ౧౬

౨) ప్రకరోతీతి ప్రకృతి

నుండి విజ్ఞానమును వేరుపఱచి విభజించినది జ్ఞానము, జీవితము, ధర్మము మానవప్రకృతిలో నతి సూక్ష్మరహస్యములై వెలసినవి, మానవ స్వభావములోని విజ్ఞానేతర విషయము లన్నియు మనకు సుపరిచితము లగుటకుఁ గారణము తన సిద్ధాంతమునకు వ్యతిరేకమైన మానవ ప్రకృత్యైక్యమును సాంఖ్యము విశ్వసించినది ఇదివరకు మనము చూచిన రీతిని బుద్ధి యచేతనము, జడమునైనచో నది చైతన్యమును బ్రతిఫలింపను జేయలేదు భిన్నజీవితాంతరములలోనున్న వస్తువు లొకదాని నొకటి ప్రతిఫలింపఁజేయవు బుద్ధియందుఁ బురుషుని ప్రతిబింబము భ్రాంతిమాత్రమే కావునఁ బురుషునికి బుద్ధ్యవస్థానుభవ ముండదు సాంఖ్యముచెప్పిన పద్ధతిలోఁ బురుష బుద్ధిసంబంధము రెంటికి బంధుత్వమునేసూచించునుగాని విరోధముగాదు ప్రకృతి పురుషసంబంధములో నత్యంతసన్నిహితత్వము బుద్ధియందుఁ గలుగున బుద్ధి విచక్షణజ్ఞానము కలిగి, విశ్వశక్తి వ్యాపారముల కేకత్వము ఘటించి, అహంకరసాహాయ్యముచే బుద్ధీంద్రియప్రవృత్తులకు సాక్షిమాత్రమైన యాత్మకు వానితో తాదాత్మ్యమును భావింపఁజేయును సాత్త్వికరూపములోనున్న బుద్ధియే వివేకజ్ఞానమునకై కృషిచేయును ప్రవృత్తితాదాత్మ్య మయుక్తమని యెఱిఁగి, యిదియంతయు గుణత్రయము సామ్యస్థితిభంగమని గ్రహించి, యీ మాయానాటకమునుండి విరమించును పురుషుఁడీ జగన్నాటకముతో సంబంధమును విడిచిపెట్టుటయుఁ బురుషునియందుఁ దాను ప్రతిఫలించు శక్తిని ప్రకృతి గోల్పోవుటయు జరుగును అహంకార వ్యాపారమణఁగిపోవును, బుద్ధియు నుదాసీనత వహించును గుణములు సామ్యస్థితినొందును బుద్ధి మోహమగ్నమైనచో బురుషుఁడు చిక్కులోఁ జిక్కుకొనును బుద్ధి మోహపాశములను దెగఁద్రెంపినచోఁ పురుషుఁడు రక్షితుఁడగును చూడఁగా బుద్ధియే పురుషునివలెఁ బనిచేయు చున్నది అందుచే నిది ద్రష్టకు సన్నిహిత లక్షణములుగలదికాని, దృశ్యజగత్తునకుఁ గాదు ౧

---

౧) తనవిరణప్రమేయ సంగ్రహములో వ్యాసుఁడిట్లు చెప్పినాఁడు బుద్ధి సాంతో క్తరీతినేయున్నచో సాకారము, దానిపై నాకారమగునదంతయు, సకల కర్మలును, భోగము మున్నగునవన్నియుఁ జేతనునికి విషయములై గోచరించును

ఈ సిద్ధాంతముయొక్క నైతికఫలితములుగూడ గమనింపఁదగి నవి ప్రకృతిపూర్తిగ నచేతనమైనచో, సంకల్పమునకు స్వాతంత్ర్యము యుండుట కవకాశములేదు, ఏలన సంకల్పము ప్రకృతిసంభూతమే ధర్మాధర్మములు పసుపు, పంచదార, మున్నగువస్తువులే యగుచుగావున ధర్మమీమాంస నిరర్థకమగును హింసచేసిన మానవుఁడు శిలాసదృశుఁడు కాఁజాలఁడని సాంఖ్యము వచించుచున్నది వృక్ష శిలాదులలో లేనిదేదో మానవునందుఁ గలదు ప్రకృతియందుఁ గేవల మచేతనము గానిదే దియో యున్నది, లేకున్నచో నది మనకు మోక్షసాధనము కాఁజాలదు ప్రకృతిపురుషులు పూర్తిగావేరైనచో రెంటికిసంబంధ మవివేకమనుటకు వీలులేదు ఒండొంటితో సంబంధములేని రెండువస్తువులకు సంబంధ భ్రాంతి యెట్లుజనించునో తెలియదు ప్రకృతివికాసమున కీసంబంధము నిజమైనదైయుండవలెను, పురుషుఁడు తన స్వచ్ఛతను, సంబంధ రాహిత్య మును ప్రకృతిమూలమునఁ దెలిసికొనుట కనుగుణముగా నీ సంబం ధము యథార్థముకావలసియున్నది పురుషుఁడు దేనిసహాయ్యమున గృతార్థుఁడగుచున్నాఁడో, యది పురుషునికి బాహ్యముకాఁజాలఁదు శుద్ధ ద్వైతము సూచించునట్లుగాక, సాంఖ్యము ప్రకృతిపురుషులకు సామీప్యము చేకూర్పయత్నించినది ప్రకృతిపురుషుల యన్యోన్యసహకార మత్య ద్భుతమైనది ఒక యుదాహరణము, మనమచేతనకాంక్షయని చెప్పనగు నొక యొత్తిడిచేఁ బ్రకృతి యచేతనములగు కొన్ని ప్రతిమాస్వరూపము లను దయారుచేయును, వీనిద్వారమునఁ బురుషుఁడు జగద్రూపమును గ్రహించును చేతనాచేతన ప్రకృతులు రెండునొకే పరిమాణములోని భిన్నదశలు. మోక్షాసక్తచిత్తుఁడు జీవి, అల్పచేతనుఁ డనంతచేతన స్వరూపుని సూచించును, అనంతచైతన్యము ప్రకృతిభావమునఁ బరి చ్ఛిన్నమైనది తనలో నంతర్గతమైయున్న యనంతనిజస్వరూపమును జీవి క్రమముగా గ్రహించును

“ఇదిగో కర్త ఇదియొక భోక్త యని తెలియునేకాని బాహ్యమునుండి జీవుని పై నేదియుఁ జూపింపఁబడదు, అందుచే, నేను గర్తను ‘నేను భోక్తను’ అనుభావ ముదయించును”

(ఇండియన్ థాట్ పు॥ ౨౬౫)

దృశ్యజగత్తును సాంఖ్యము ప్రకృతియంత్రమనియు, జీవమోక్ష మనియు రెండుగా విభాగించి నపుడీ విభాగములు బుద్ధి పరికల్పితములు గాని వాస్తవికములు గావు వ్యావహారిక జగత్తులో విడదీయరాని సంబంధము గలిగిన రెండు భిన్నలక్షణములు గోచరించుచున్నవని యవి మనకుఁ దెలియఁజేయును పురుషుఁడు చేతనుఁడైనచో, వ్యతిరేక లక్షణము కలిగియుండుటచేఁ బ్రకృతి యచేతనమని చెప్పవలెను ప్రకృతి పురుషులు సర్వాత్మభావములో నున్న భిన్నాంశములు, చేతనాచేతనములగు నీరెండును బరిణామములోని భిన్నాంశములు కేవలపురుషుఁడు కాని, కేవల ప్రకృతికాని యథార్థమైనది కాదు అస్తిత్వముగల దెల్ల నామరూపములు గలది కావున నట్టి యస్తిత్వము వీనికి లేదు పదార్థములేని రూపమును, రూపములేని పదార్థమును వస్తుశ్రేణిలో నాద్యంతఘట్టములు, కాని యివి నిజముగా నున్నవికావు ప్రథమసంజాతము మహత్తు, మహత్తునుండి యితరములన్నియు వచ్చినవి ఈమహత్తు శుద్ధపదార్థము కాదు, ఉత్పత్తియైనపదార్థము అవ్యక్తప్రకృతియొక్క వ్యక్తరూపము మహత్తు ప్రకృతిపురుషుల సహకారము లేనిచో మహత్తు జనించదు మహత్తు ప్రకృతినుండి పురుషవీక్షణముచే జనించిన ప్రథమ సంతానము సాంఖ్యతత్త్వ మంగీకరించిన యీశ్వరుఁడు శుద్ధద్రష్టకాఁడు, దృశ్యబీజ మాతని యందంతర్గతమై యున్నది ప్రపంచములోని సర్వవస్తుజాలమునకు మూలకారణమును మనము చెప్పికొనినచో, సర్వవస్తు బీజ సంకలితమైన సర్వాత్మభావము మనకు లభించును అనఁగా ద్రష్టృదృశ్య రూపము (Subject object) లోకములోని సర్వవస్తువులును ద్రష్టృదృశ్య రూపములై యున్నవి దేవుని యందును నతిస్థూలమగు జడ పదార్థమందును మనకుఁ బ్రకృతి పురుషలక్షణములు రెండును గానవగును పదార్థమధికముగా నున్నవి దిగువశ్రేణిలోను, రూపమధికముగానున్న వున్నతశ్రేణిలోను చేరును సృష్టిజీవశ్రేణిలో జీవశక్తికి నిజముగ నధికమైన కొలఁదియు నాజీవి పై మెట్టు నాక్రమించుచుండును స్థూలతమజడపదార్థఘట్టములో వస్తువు లొండొరులకు కేవల బాహ్యములై గోచరించును కాని యీఘట్టమందలి జగత్తుకూడఁ బురుష ప్రయోజన సిద్ధి కవసరమే వృక్షపశుమానవ వర్గములలో మన మాత్మారోహణ క్రమగతిని గమనింతుము చేతన జగత్తులో వృక్షలతాదులు

మొదటి మెట్టులోనున్నవై, జ్ఞానేంద్రియ సమన్వితమగు పశువర్గమంత కంటె నున్నత పరిణామదశకుఁ జెందును, మానవుఁడు తన వివేకసంకల్ప శక్తుల వలన నింకను మహోన్నతపరిణామగతికిఁ జెందును సర్వవస్తువులు క్రమముగా నున్నతపరిణామము నొంద యత్నించుచున్నవి పరిణామవాదము ననుసరించి, జీవి యొక్క స్థిరరూపముగాదు, పరిపూర్ణ పురుషరూపము సిద్ధించు సందర్భ దొడ్డొకనిపోవు పరిణామగమనములో నొక తాత్కాలిక స్వరూపము మాత్రమే ఈ వ్యతిరేకద్వంద్వము అన్యోన్యాధారభూతములు, ఒకేవాస్తవికపరిణామములో భిన్నగమనరూపములు ప్రకృతినుండి పురుషుని వేరుచేసినచోఁ, బురుషుఁడు వాస్తవిక సత్యస్వరూపుఁడు కాఁజాలఁడు! అట్లే పురుషునుండి వేరుచేయఁ బడిన ప్రకృతియు నగును సర్వవస్తువులును ప్రకృతిపురుష మిశ్రరూపములు, పురుషునధికముగా వ్యక్తీకరింప యత్నించుచున్నవి, ఈప్రయత్నమే జగత్ప్రవృత్తి

మన యనుభవ ప్రపంచములో నుత్పత్తియైన వస్తువులలో సత్యున్నతమైనది కూడ శ్రేష్ఠతమవస్తువు కానియు, నేదోయొకదాని నణఁచి వేయవలయునని ప్రయత్నించు రెండు లక్షణములకు మూలాధారమైనది మూఁడవదేదియో యుండవలయుననియు సాంఖ్యము చెప్పినదాని ననుసరించి, విశద మగుచున్నది ఈ భిన్నశక్తి సంఘర్షణావృతమైన ప్రపంచమున కతీతము హేతువునైన దొక వంక పురుషుఁడును, వేఱొక వంక ప్రకృతియునై, యొకటి బీజాత్మకద్రష్టయు రెండు బీజాత్మక విషయమునుగా నున్నవని చెప్పుట మన యనుభవాంశములకు విరుద్ధమును సాంఖ్యసూత్రభావములకు వ్యతిరేకమునై గోచరించును మహత్తువలన ననేకాహంకారములును, తన్మాత్రలు నుద్భవించునెడల, మహత్తుకుఁ బూర్వమందే యీయహంకార తన్మాత్ర నానాత్వ ముండెనని యూహింప నవసరము లేదు వస్తువులన్నియు నేకప్రకృతిరూపములనినచో అనేక ద్రష్టలందరు నొకే విశ్వద్రష్ట రూపను లనియు, వ్యవహార ప్రపంచములో ననేకులుగానున్న జీవులు తమ యేకత్వమును గ్రహించుట కొటంకములుగ నున్న జడపదార్థమును నిగ్రహించవలసి యున్న దనియుఁ జెప్ప నొప్పును నిష్క్రియాత్మకమగు పురుషుని చైతన్యమును నిత్యపరిణామాత్మకమగు ప్రకృతియుఁ బూర్తిగ వేరని భావించు

యెడల నెన్నటికిని తత్త్వశాస్త్రసమస్య పరిష్కృతముకాదు కాని సాంఖ్య తత్త్వము సహేతుకమైనదివలె గోచరించును ఏలన, నది యేకము, నిత్యమునైన చైతన్యశక్తియొక్క భిన్నరూపములే యీ భిన్నసంబంధములని తొంటిరీతిని వర్ణించియున్నది ప్రకృతిపురుషుల మధ్యనుండుగల అద్భుత సహకారము, వ్యతిరేకశక్తు లేకశక్తిభిన్నరూపములని చూపును బాహ్యగోచరమగు ద్వైతము తదతీతమైన యేకత్వము నాధారముగాఁ గలిగియున్నది సర్వానుభవపూర్వలక్షణ మేదైన మున్నచోఁ బురుషప్రకృతి లక్షణములు రెండు నిమిడియున్న యేకైక స్వరూపమే, ఏలన, నీ ప్రకృతిపురుషులు రెండు పరస్పరము నెదురై రణోన్ముఖములై యుండలేవు. పరిణామములో వీని వైషమ్యము తొలఁగి పోయినది రెండును మూలాధారభూతమగు నొక యేకత్వముపై నిలిచియున్నవి తాను జీవుఁడను భ్రాంతిలేని పురుషుని లక్షణములను వర్ణించిన సాంఖ్యపద్ధతి చూచినచో, నేకైకమాత్రుఁడు, పరిశుద్ధుఁడు, పరిపూర్ణుఁడునగు నొక పురుషు నంగీకరించినట్లేయగును, జగత్పరిణామ దశలలోఁ బటస్థించు జీవుల పరిణామములు, సంఘర్షణములు, భేదములు నట్టి పురుషు నంటవు, మఱియు నట్టి శుద్ధపురుషుఁడు పరిణామదశ లన్నిటిలో నున్నను, వాని కన్నిటికి నతీతుఁడై యున్నాఁడని స్పష్టమగును దేశకాలావృతమైన పరిణామగతి, తనలో నున్నను నిత్యపరిపూర్ణపురుషుని బంధింపఁ జాలదు ప్రపంచ మాతని కవధి కల్పింపఁజాలదు మూలములోనే సమన్వయింపరాని ద్వైతముతో నారంభించినచో, జగదేకత్వము దుస్సాధ్య మగును ఏ క్షణమునందొక వస్తుజ్ఞానము పరమాత్మ కుండునో, యా క్షణమందే పరమాత్మ పరమపురుషుఁడై విషయమైన మహత్తుపై నాధిపత్యము వహించును ౧

౧) క్రమముగా సత్త్వరజస్తమోగుణములలో నేది యుత్కృష్టత నందియుండెనో, దాని ననుసరించి మహత్పదార్థమునుండి బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుఁడు నుదయింతురని మత్స్యపురాణము చెప్పుచున్నది

> సవికారాత్ప్రధానాత్తు మహత్తత్త్వం ప్రజాయతే,
> మహానితి యతః ఖ్యాతిః లోకానాం జాయతే సదా,
> గుణేభ్యః క్షోభమానేభ్యః త్రయోదేవా విజజ్ఞిరే,
> ఏకమూర్తి స్త్రయోభాగా బ్రహ్మవిష్ణుమహేశ్వరాః ॥

౨) [illegible] ఇండియన్ ఫిలాసాఫికల్ రివ్యూ వాల్యూము ౨, పుట [illegible]

[illegible] భగవద్గీత [illegible] ధ్యాయము

విజ్ఞానభిక్షువు మహాభారతమున ౧ నుండి యొకశ్లోకము నుదాహరించెను ఆ శ్లోకము చెప్పునదేమనఁ బరిణామముగల ప్రకృతి యనఁ నవిద్యయనియు, నెట్టిమార్పులేని పురుషుఁ డనఁగా విద్యయనియు భావము ౨ ప్రకృతియనఁగాఁ గేవల భావకల్పితము గాదని ప్రకటింప సాంఖ్యము ఉత్తరపాటు చూపినది కారణమేమనఁ బ్రకృతి వాస్తవికముగానిచో, నిజముగా నది బంధకారణము కాఁజాలదు ౩ ఏది యెట్లున్నను బ్రకృతి ఆత్మయొక్క అనాత్మస్వరూపము అనాత్మకుల సాక్షియైన ఆత్మ అనాత్మలేక ప్రకృత్యస్తిత్వమును సూచించుచున్నది దృశ్యముయొక్క యుత్పత్తి దానిని దర్శించు ద్రష్టతో మేళవింపఁబడినది ఈ స్వయంజ్ఞానరూపియైన పరమాత్మ మహత్తునకు సంబంధించినది ఇది యేయొక జీవాత్మయుఁగాదు, ఎట్ల నెన్ని జీవుం మోక్షముపొందినను, సృష్టి (పరమాత్మ ప్రకృతికిఁ బ్రవృత్తిని గలుగించుచునే యుండును పరమేశ్వరాధిపత్యమునఁ బ్రకృతి క్రమముగా నానాత్వమును బ్రదర్శించుచుండును సృష్టి కాదియందు మహత్తే ౪ ఏ యుపాధికాఁగల పరమపురుషుఁ డొకఁ డుదయించెనని విజ్ఞానభిక్షువు సూచించినాఁడు ౫ ఈ పరమ పురుషునియందుఁ బురుషుని కాలత్వాసంబములు, ప్రకృతియొక్క క్లేశసంఘర్షణాన్వితమైన నేకత్వమును గలిసియున్నవి సర్వజీవులు, సర్వదేహములు పరమపురుష గర్భస్థములై యున్నవి, ౬ పృధగ్వ్యక్తులంద రా పరమాత్మ సాగరములో బుద్బుదములే మహదీశ్వరసంయుక్తస్వరూపము సృష్ట్యాది రూపము ఇందు జగత్తులోని ప్రకృతిపురుషరూపద్వయము బీ రూం

---

౧) ౧౨ ౧౧, ౯౫

౨) సాం। ప్ర। భా। ౧ ౬౯

౩) బోల్బ్వ, నహా ప్వన్నరజ్ఞా బంధనం దృష్టం (సాం॥ప్ర॥భా॥ ౧,౨౦)

౪) ప్రకృతిం విశ్యప పురుషః (సాం॥కా॥౬౧)

౫) సాం॥ప్ర॥సూ॥ ౫, ౧౨

౬) వాయుపురాణ చతుర్థాధ్యాయమునందు సాంఖ్యులమహత్తు నిరుపణగాను బ్రహ్మగాను చెప్పఁబడెను బోల్బ "అవిజ్ఞేయం బ్రహ్మాగ్రే సమవర్తత" ఈశ్వరుని సృష్టిసంకల్పే జగద్యోని

ముని నైష్కల్యమైయున్నది అందుచేతనే ప్రకృతి పరమాత్మపై నాధారపడియున్నదని వేదాంతము, పురాణములు ప్రకటించినవి ౧ ఇట్టి భావము నాశ్రయించిననే సాంఖ్యతత్త్వము సహేతుకము కాఁగలదు ఇట్టి యద్వైతసత్యమును సాంఖ్యులు గ్రహింపఁజాలక, కేవల బుద్ధిఘట్టమున మాత్రమే నిలిచి ప్రకృతి పురుష భేదము నిజమనియు, వాని యేకత్వమసత్యమనియు విశ్వసించుటతో సంతృప్తినొందినది యుగయుగములనుండియు నడుగఁబడి, చర్చింపఁబడుచువచ్చిన సమస్యలనే సాంఖ్యమును దిరిగి ప్రకటించినదికాని యా సమస్యలలో నిమిడియున్న భిన్నార్థములను గ్రహించుటకాని, వాని నుచితరీతిఁ బరిష్కరింపయత్నించుటకాని జరుగలేదు కాని జగత్స్వరూప రహస్యములను గూర్చి యే యంశమును విడనాడుటకాని, భగ్నమొనర్చుటగాని చేయకుండ, సర్వతోముఖ భావమును సాధింప సాంఖ్యతత్త్వము మహోన్నతకృషియొనర్చినది వస్తువుల భిన్నరూపములకు, సమ్యక్సంబంధనిర్ణయము చేయుటకుఁబూర్వము వాని స్వరూపస్వభావములను సువ్యక్త మొనర్పఁగలెను అనుభవ ప్రపంచమును సాంఖ్యము సమగ్రముగా విభాగించి, భావతత్త్వవేత్తలకుఁబూర్వాంగము ననుకూలముగా నలంకరించినది

ఉదాహృత గ్రంథములు

౧ యన్ సి బెనర్జి—సాంఖ్యతత్త్వము
౨ గార్బే—సాంఖ్యప్రవచన భాష్యము
౩ గార్బే—సాంఖ్యసూత్రవృత్తి
౪ కీత్—సాంఖ్యసిష్టం
౫ నందలాల్‌సిన్హా— సాంఖ్యతత్త్వము
౬ సర్వదర్శనసంగ్రహము—అధ్యాయములు ౧౪, ౧౫
౭ సీల్—పాజిటివ్ సైన్సెస్ ఆఫ్ ఏన్షెంటు హిందూస్

---

౧) శ్రీ విష్ణుపురాణమునందు (౧-౨) కార్యాణాం శక్తి యుక్తం అని వర్ణింపఁబడెను [illegible] పరమేశ్వరుని కార్య మిది మిగిలిన సృష్టికంతకుఁగారణమును చూచికొనవలెను [illegible] ప్రకృతి నేగా వికారి [illegible] ధ్రువం మరియు [illegible]

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

పంచమాధ్యాయము

పతంజలి యోగతత్త్వము

౧ ఉపక్రమణిక

ఆత్మసంబంధప్రశ్నములనుగూర్చి మనస్తత్త్వపరిశోధన మండలి యొనర్చిన అన్వేషణములవలన, నిదివఱకు శాస్త్ర సమ్మతము లగు సత్యాంశములని తలఁపఁబడిన దృఢతమవిశ్వాసము లెట్టివియు సడల నారంభించినది. బుద్ధియు స్మృతియుఁ గేవల భౌతిక మేధపై నాధారపడినవనియు నీభౌతికమేధ నశించుటతో నవియు నశ్యములై పోవుననియుఁ గల్గిన నిశ్చయములు మారినవి. విజ్ఞానవ్యాపారమునకు మేధస్సవసరము లేదని కొందరు విజ్ఞులు నేడు గుర్తింప నారంభించిరి. పంచేంద్రియసాహాయ్యముపై నాధారపడిన లక్షణములు గాక, యితర లక్షణములు గొన్ని మనస్సునకుఁ జెందియున్నవని ప్రస్తుత మనస్తత్త్వజ్ఞులు కొందరు భావించుచున్నారు. మేధస్సుపై నాధారపడిన స్మృతియు దర్శనశక్తియుఁ గాకుండ నితరమగు శక్తులు కొన్ని యున్నవని నేటి తత్త్వశాస్త్రజ్ఞులును నెమ్మదిగా నంగీకరింప నారంభించిరి. ప్రాచీనభారతీయ వైజ్ఞానికులు మానసాతీతతత్త్వ రహస్యములనుగూర్చియు, నిగూఢాత్మశక్తులనుగూర్చియు ననుభవపూర్వకమగు శాస్త్రీయ జ్ఞానమును గలిగియుండిరి. బాహ్యేంద్రియ సహాయమవసరము లేకుండగనే, కనుట, తెలియుట, సాధ్యమగుననియు, భౌతికములగు నింద్రియ మేధస్సులనుండి మనము విడివడి స్వతంత్రత బొందఁగలమనియు వారు చెప్పియున్నారు. మనకింద్రియాదుల వలన గోచరించు ప్రపంచమునకంటె విశాలతరమైన ప్రపంచమున్నదని తెలియుచున్నది. మననేత్రము లట్టివిశాల జగత్తును జూడఁ గలిగిన

నాఁడు, హఠాత్తుగా దృష్టిలభించిన యంధునికెట్టిదృశ్యవైభవము గోచరించునో, యట్లే, ఘనదృష్టియు విశేష విశాలదర్శనశక్తిని గలిగి ప్రకాశించును ఈ విశాలదృష్టి నార్జించుటకును, గర్భితశక్తులను వ్యక్తీకరించుటకును నిశ్చితసూత్రములు కల్పితములై యున్నవి ఏకాగ్రతను బెంపొందించుటయు, సర్వశక్తి కేంద్రమైన యాత్మపై దృష్టి లగ్నమొనర్చి, చిత్తచాంచల్యము నరికట్టుటయు మున్నగు యోగప్రక్రియల నభ్యసించుటవలన, వ్యాయామ దీక్షాపరతంత్రుఁడు తనదేహమును వశమొనర్చుకొనురీతినే, ప్రతివ్యక్తియు నాత్మనిగ్రహశక్తిని సాధింపఁగలఁడు మానవుని సామాన్యానుభవసీమావధుల నతిక్రమించి మన స్తత్త్వపరివర్తనముచే మనకున్నత విజ్ఞానదశను లభింపఁజేయుటకు యోగ ముపకరించును భౌతికదేహముపై మనశ్శక్తికిఁగల యాధిపత్యము, ఏకాంతవాసము, చిత్తశాంతి, ధ్యానసమాధులలోని యానందము, బాహ్యప్రకృత్యవస్థలయెడ నుదాసీనత మున్నగు హిందూవిజ్ఞాన కేంద్రసత్యములు యోగమున సువ్యక్తములై యున్నవి ఆధునిక మానవుని కీ హిందూసంప్రదాయ సిద్ధములగు యోగవిషయములు విచిత్రములుగాఁ గన్పట్టును కాని బాహ్యవస్తు వ్యామోహము ప్రబలి, ఉదర పోషణాత్మక సంపాదన ప్రవృత్తిలో దురాశోపహతమై యింద్రియ చాపల్యవశమైయున్న నేటి మన మనఃప్రవృత్తిని క్షాళనమొనర్చి శుద్ధి చేయు నిమిత్త మీయోగ సాధనావసరముగలదని దానిప్రయోజనము నరసిన కొందరు విజ్ఞులు భావించుచున్నారు

యోగశబ్ద మనేకార్థములలో నుపయోగింపఁబడినది ౧ యోగమనఁగా 'విధాన' మని స్థూలార్థము ౨ బంధించు టనునర్థములోఁ గూడఁ బలుచుగా వాడఁబడినది ౩ ఉపనిషత్తులలోను భగవద్గీత

౧) చూ॥ భారతీయతత్త్వశాస్త్రము ప్రథమభాగము

౨) భగవద్గీత ౩-౫

౩) చూ॥ ఋగ్వేదము, ౧ ౩౪-౯ ౬-౬౫-౬ ౯-౨౫-౧౧ ౧౦-౩౦-౧౧ ౧౦ ౧౧౫ తి, ౬-౨౪-౪౬ ౧-౫-౩ ౧ ౩౦-౩ శతపథ బ్రాహ్మణము, ౧౪-౫-౧, ౧ జీవాత్మపరమాత్మానుసంధానమే యోగమని యాజ్ఞవల్క్యు నభిప్రాయము సంయోగో యోగ ఇత్యుక్తో జీవాత్మపరమాత్మనో రితి

యందును, సంసారమగ్నమై, కలుషితమైనయాత్మ, పరమాత్మకు దూరమై వర్తించునని చెప్పఁబడెను వియోగమే సర్వపాపములకును మూలము పాపదుఃఖవిముక్తి పొందవలెనన్నచో యోగసిద్ధి యనఁగాఁ బరమాత్మానుసంధానమును సాధించవలెను పతంజలి ననుసరించి, యోగ మనఁగా సంయోగము కాదు, ప్రయత్నము, భోజుఁడు పలికిన రీతిని, ప్రకృతి పురుషుల వియోగము నోవలిన్ పండితుని మాటలలో, "అతీతమగు నేను"ను దెలిసికొనుటే యోగ మనఁగాఁ బ్రయత్నము, దృఢప్రయత్నమనియు నర్థము అందుచేతనే, యోగతత్త్వ మనఁగాఁ జిత్తేంద్రియ నిరోధమని వచింపఁబడెను.౧ సమాధిలో లభించు సిద్ధికి యోగమని కూడఁ జెప్పఁబడినను, దానిని సంపాదించు సాధనవిధాన మను నర్థములో నెక్కువగా వాడఁబడినది యోగ మనఁగాఁ బరమేశ్వరుని దివ్యశక్తియను నర్థమిచ్చు వాక్యములును లేక పోలేదు ౨ పతంజలి ననుసరించి, మానవప్రకృతిలోఁగల భౌతిక మానసిక చాపల్యముల నిగ్రహముచేఁ బరమార్థమునుసాధించు సక్రమవిధానమని చెప్పవలసియున్నది స్థూలదేహము, ప్రవృత్తి పరమగు సంకల్పమును, విషయ వివేకముగల చిత్తమును నిగ్రహింపఁబడవలెను దేహకాలుష్యములను క్షాళన మొనర్చి, దానిసంక్షోభమును బోఁగొట్టుటకుఁ గొన్ని యోగాభ్యాసము లవసరము లని పతంజలి వక్కాణించినాఁడు ఈ యభ్యాసముల వలన లభించిన పాటవము, పెంపొందిన యౌవనము, వృద్ధి పొందిన ఆయుర్దాయము, మోక్షసాధన కుపయోగింపఁబడవలెను చిత్తశుద్ధినిరోధముల కితరంపద్ధతులున్నవి పతంజలి ముఖ్యోద్దేశము పరమార్థ సిద్ధాంతప్రకటనము కాదు, సుశిక్షితప్రవృత్తివలన మోక్షము నెట్లు సాధించు టనునదే యాతని ప్రధానలక్ష్యము, ౩

౧) యో॥ సూ॥ [illegible]

౨) భగవద్గీత [illegible] దేవుని ప్రవేయ రత్నావళి పు॥ [illegible]

౩) యోగతత్త్వోపనిషత్తు చతుర్విధయోగములను జెప్పెనది మంత్రయోగ, లయయోగ, హఠయోగ, రాజయోగములు [illegible] రాజయోగము, ఎలన, నది చిత్తవృత్తి నిరోధమువలన సమాధిని బొందు సాధనములను విపులముగా వివరించినది దైహిక ప్రవృత్తులను నిగ్రహించవచ్చునని హఠయోగము చెప్పును దేహనిగ్రహము పతంజలి

౨ - పూర్వచరిత్ర

సామాన్యమానవులకు లేని దేహమనశ్శక్తులను గొప్పైటి అభ్యాస శిక్షణములచే సంపాదింపవచ్చు ననియు, దేహ మనోవ్యాపారనిరోధము వలన దుఃఖవిముక్తి యగు ననియు, నిట్టివి ప్రాచీనభారతీయ భావములే భావసమాధ్యవస్థలను గూర్చి ఋగ్వేదములో నపరిణతభావములు కొన్ని యున్నవి "ముని"౧ యను శబ్దమును ఋగ్వేదముపయోగించినది ఋగ్వేదము ననుసరించి, పరంజ్యోతిని ధ్యానించుట పవిత్రమైనభక్తి మార్గమగును ౨ తపోనిష్ఠవలన నతీంద్రియశక్తులు లభించునని చెప్పు వాక్యము అథర్వణ వేదమున విశేషముగా గలవు ౩ తరువాత ని ధ్యానము ధర్మయుక్తమైన తపోమార్గముగా జెప్పబడెను నిత్యపదార్థముపై దృష్టినిలుపుటకు మనము సర్వసంసారభోగములను విడిచిపెట్టవలెను సత్యస్వరూపముయొక్క యథార్థ జ్ఞానము కొఱకు జేయు నాంతరంగికా న్వేషణమే యోగాభ్యాసముగా నుపనిషత్తులు గ్రహించినవి ద్రష్టయైన యాత్మ ప్రత్యక్ష గోచరమగునది కాదుకావున ధ్యానైకాగ్రతలు ముఖ్యము

యోగసులో కొంతభాగము మంత్రయోగము అక్కరకుచే రోగనివారణముచేయును ఈ పద్ధతి క్రైస్తవభక్తి దేశముపై నాధారపడియున్నదని కొందరుక్రైస్తవపండితులు చెప్పుదురు కాని విశ్వాసముచే బాధానివారణము (Faith Cure) అనునొక ప్రత్యేకమతము నకు జెందినది కాదని ప్రబలసాక్ష్య మున్నది ... ప్రాచీనవైద్య స్మృతికి దెచ్చుచున్నాడు నమ్మకముచే రోగ వారణ మగుగా ప్రకృతిక్రమమువో నీశ్వరుడు సౌఖ్యముకలిగించుకొనుటగా, లేక ... యింద్రియాతీతశక్తి ప్రభా వము నుపయోగించుటకాని కాదు రోగము ... సంబంధించినప్పుడు లేక మనస్సుచలించ చెడినప్పుడు దృఢమైన సంకల్పములేక ... హృదయా వసిక శోకము కలిగినప్పుడు మంత్రములు పనిచేయును ... విశ్వాసముచే ... సంపూర్ణము నాకొకటియైన ... పద్ధతులు ... చాలాచేయగలిగిన విమర్శకుని వాక్యములు ...

౧) ఋగ్వేదము, ౧౦-౧౩౬

౨) ఋగ్వేదము ౬,౯,౫,౧౦ ...

౩) భారతీయతత్త్వశాస్త్రము

అని వర్ణించఁబడినవి ౧ తపోబ్రహ్మచర్యము లుత్కృష్టశక్తులనిచ్చు ధర్మములని యుపనిషత్తులు పేర్కొనినవి ౨ సాంఖ్యసిద్ధాంతములను స్మరించిన యుపనిషత్తులు యోగపద్ధతులను బ్రకటించినవి కఠశ్వేతాశ్వతర మైత్రాయణ్యుపనిషత్తులు సాంఖ్యతత్త్వసిద్ధాంతములకు భిన్నమైన మతానుష్ఠాన విధానముల నుగ్గడించినవి. యోగము సాంకేతిక శబ్దముగా కఠతైత్తిరీయ మైత్రాయణ్యుపనిషత్తులయం దుపయోగింపఁబడెను కాని యందుఁజెప్పఁబడిన యోగము పతంజలియోగ మనుటకు వీలులేదు గాఢసుషుప్త్యవస్థతో మోక్షమునిచ్చు సమాధ్యవస్థను బోల్చిన యుపనిషత్తులనుండియే సమాధిభావము కలిగియుండవచ్చును ఇంద్రియములు బుద్ధిచిత్తములతో నిర్వృతినొందుస్థితియే ఉత్తమ యోగావస్థయని కఠోపనిషత్తు వర్ణించెను ౪ సహజముగా నిట్టి సమాధ్యవస్థను ప్రయత్నపూర్వకముగ సాధించుమార్గముల నభ్యసించినవారు లుండియుందురు మైత్ర్యుపనిషత్తు షడంగయోగమును జెప్పి, పతంజలితత్త్వములోని శాస్త్రపదములను కొన్నింటి నుపయోగించి యున్నది. ౫ ప్రాచీనోపనిషత్తులకాలమునాటికి యోగతత్త్వము పరిణతికి రాలేదనియు నర్వాచీనోపనిషత్కాలమునాటి కిది వికాసమందెననియు విశద మగుచున్నది

రెండర్థములలోను యోగమును బుద్ధుఁడభ్యసించెను తపోనియమముల నన్నిటి నాతఁడనుష్ఠించుటయేకాక, మహోత్కృష్టధ్యానము నాతఁడు సల్పెను లలితవిస్తారము ననుసరించి, బుద్ధునికాలమునందు లెక్కలేనన్ని యోగాభ్యాస పద్ధతులుండెనని తెలియుచున్నది ౬ బుద్ధుని గురువులలో అలారుఁడు నుద్రకుఁడును యోగవిద్యలో నిష్ణాతులు. యోగైకాగ్రత

౧) [illegible]

౨) [illegible] బ్రాహ్మణము [illegible] బ్రహ్మణము, [illegible]

) [illegible]

౪) [illegible]

౬) భారతీయతత్త్వశాస్త్రము [illegible]

నభ్యసించు పద్ధతులన్నియు బౌద్ధసుత్తములోఁ గాననగును యోగశాస్త్రమందలి విజ్ఞానమయములైన చతుర్విధధ్యాన పద్ధతులును, బౌద్ధమతమందలి చతుర్విధధ్యానపద్ధతులకును సరిపోవును ౧ బౌద్ధతత్త్వము ననుసరించి, భక్తి, శక్తి, విజ్ఞాన, కేంద్రీకరణ జ్ఞానములైదును యోగసిద్ధి నీయఁగల లక్షణములై యున్నవి ౨ యోగశాస్త్ర మీభావముతో నేకీభవించును ౩ బౌద్ధుల యోగాచారశాఖ బౌద్ధపద్ధతులను యోగశాస్త్ర పద్ధతులను బహిరంగముగాఁ గలిపివేసినది అనంతర బౌద్ధగ్రంథములు విశేష పరిణతినందిన యోగశిక్షణమును ప్రకటించినవి ౪

సిద్ధాంతానుష్ఠానములు, మతతత్త్వములు నొకే సంపూర్ణ తత్త్వములోని భిన్నాంశముల రూపములే, సాంఖ్యయోగములని మహాభారతము ప్రదర్శించినది యోగ మీశ్వరు నిరువదియాఱవ తత్త్వముగా నంగీకరించినదని చెప్పఁబడెను మఱియు మొదట మోక్షమనఁగా బ్రహ్మైక్యమని తలఁపఁబడెనుగాని, తరువాత ప్రకృతి పురుషుల వియోగమే మోక్షమని భావింపఁబడెను జీవసృష్టికంతకుఁ గారణము పరమాత్మ కాదనియు నీశ్వరుఁడే యనియు నిశ్చయింపఁబడుట దీనికిఁ గారణము ప్రాణాయామధారణములు మహాభారతమునఁ బేర్కొనఁబడెను ౫ పౌరాణిక యుగమునందలి యోగులు పెక్కుమంది విచిత్ర యోగశక్తులను ౬ సంపాదించునిమిత్తము యోగాభ్యాసరతులైరని మహాభారతము వచించెను ౭

ఉపనిషత్తులును, మహాభారతము, భగవద్గీతయును, జైన బౌద్ధ మతములును యోగాభ్యాసముల నంగీకరించినవి యోగసిద్ధాంతము

౧) యో॥ సూ॥ ౧, ౧౮

౨) మజ్ఝిమనికాయము ౧, ౧౬ ౪

౩) యో॥ సూ॥ ౧-౩౦

౪) వివరములకు ౬-వ పుటఁ జూడుఁడు, మహాభారతయోగపద్ధతి

౫) మ॥ భా॥ ౧౨-౧౬-౮ ౪ [illegible]

౬) మ॥ భా॥ ౧౨-౩౨-౬౮ [illegible]

౭) మ॥ భా॥ [illegible]

నకు మూలపురుషుఁడు బ్రహ్మయని చెప్పఁబడెను. తన కాలమున నసంస్కృతములై వ్యాప్తిలోనున్న ధ్యానతపోవిధానముల నన్నిటిని సంస్కరించి పతంజలి శాస్త్రనిర్మాణ మొనర్చి యుండెనని చెప్పవచ్చును. అపరిణతావస్థలోనున్న సాంప్రదాయిక భావములను నాఁటి జీవితాను భవావసరముల ననుసరించి, పతంజలి సూత్రీకరించెను. ఈతనిరచన తన కాలపరిస్థితులను బ్రతిబింబించుచున్నది. ఇందు శ్రేష్ఠతమ యోగ విద్యాంశములతోఁబాటు, నాఁడు ప్రజాబాహుళ్యములో వ్యాప్తిగాంచి యున్న యనేకవిశ్వాసములు గలిసియున్నవి.

వాత్స్యాయనుఁ డింకొక పూర్వయోగమును గూర్చి పలికినాఁడు. జీవుని కర్మవలనఁ బ్రపంచోత్పత్తి యైనదనియు, రాగద్వేషములు, క్రియాపరత్వము, అభావోత్పత్తి భావనాశనము కర్మవలననే జనించె ననియు నీ యోగసిద్ధాంతము చెప్పును ౧. మానవప్రయత్నము నీ యోగము ముఖ్యమని చెప్పుటచే, సాంఖ్యమునకంటెఁ, బూర్వమీమాంస యొక్క కర్మసిద్ధాంతముతోఁ బోలిక కలిగియున్నది. పూర్వమీమాంస సత్కార్యవాదము నంగీకరించి, ఆత్మ నిత్యమనియు, దేహేంద్రియ మనో జడపదార్థలక్షణము లన్నియు నాత్మసంయోగముచేఁ జీవానుభవ హేతువు లయ్యెననియు వచించెను. ఆత్మస్వరూపము, కర్మ, కారణ ధర్మము మున్నగు ప్రధానవిషయములలో సాంఖ్యయోగములకుఁ దీవ్ర భేదము లున్నవని వాత్స్యాయను నభిప్రాయము. సాంఖ్యతత్త్వమునకుఁ గర్మప్రాధాన్యమును జేర్చినచోఁ బ్రాచీనయోగతత్త్వ మగును.

౩ – కాలము, సారస్వతము.

యోగశాఖకు సనాతన ప్రామాణ్యగ్రంథము పతంజలియోగ సూత్రమే. ఇందు నాలుగుభాగములున్నవి. మొదటిది సమాధి స్వరూపలక్షణములను

---

౧) పురుషకర్మనిమిత్తో భూతసర్గః, కర్మ రాగాదిదోషైః ప్రవృత్తిశ్చ స్వ గుణ విశిష్టశ్చేతనా అసదుత్పాద్యతా దిత్యన్నమ్ నిరుధ్యత ఇతి యోగానామ్ (న్యాయభా॥ ౧-౧-౨౯) ఇంద్రియాధిష్ఠానములు భూతపరికల్పితములని యోగము చెప్పునని ఉద్ద్యోతకరుఁడు పలికినాఁడు.

లేక సమాధిలో లీనమగుటను దెల్పును గాన సమాధి పాదమనఁబడెను రెండవది దీనినార్జించు సాధనములను దెల్పునది గావున సాధనపాదమనఁబడెను యోగసాధనములచేఁ బొందనగు నతీంద్రియ శక్తులను వివరించునది గావున మూఁడవది విభూతిపాదము ముక్తిస్వరూపవివరణము చేయును గావున నాల్గవది కైవల్యపాదమైనది ౧ యాజ్ఞవల్క్యస్మృతి ననుసరించి, యోగతత్త్వము మూలస్థాపకుఁడు హిరణ్యగర్భుఁడు, కాని యోగసూత్రకర్త పతంజలియనుటకిది ప్రతిబంధకముగాదని మాధవుఁడు వ్రాసినాఁడు, ఏలనఁ, బతంజలి తన గ్రంథమునకు "అను శాసన" మని పేరిడినాఁడు 'అను శబ్దమువలనఁ దన గ్రంథమొక పూర్వశాస్త్రము ననుసరించి రచింపఁబడెనేకాని యిదియే ప్రథమశాస్త్రముకాదని తెలుపును ౨ వ్యాకరణశాస్త్ర కర్తయైన పతంజలి క్రీ. పూ రెండవ శతాబ్ది మధ్యమ కాలమునకుఁ జెందునని చెప్పఁబడెను ఇతఁడే యోగ సూత్రకర్త

---

౧) యోగసూత్ర చతుర్థభాగమున వితరత్త్వ విమర్శనయుండుటచేతను, తృతీయ భాగాంతమందు గ్రంథాంతమును సూచించు ఇతి శబ్దముండుటవలనను గొందరు నాల్గవ భాగము తరువాతఁ జేర్పఁబడెనని తలంచిరి (డా॥దాసుగుప్త, హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ, ౨౩౦) ౨ సర్వదర్శన సంగ్రహము ౧౩౪ ౩ పతంజలియోగసూత్రము క్రీ॥పూ॥ ౨॥వ శతాబ్దమునకుఁ జెందినది క్రీ॥పె॥ ౪ వ శతాబ్దమునకుఁ జెందునని కొందరభిప్రాయపడిరి అణుసిద్ధాంతము (౧-౪౦) సౌత్రాంతిక క్షణిక వాదము ౪-౫౨ స్ఫోటవాదము మా॥యో॥భా॥ ౩, ౧౭ బౌద్ధతత్త్వము (౪-౧౫-౧౭) యోగసూత్రములో చేర్పఁబడెను వసుబంధుని తత్త్వము ౫వ॥పూ॥ నందు ఖండింపఁబడినదని చెప్పఁబడెను యోగసూత్రము క్రీ॥పె॥ నాల్గవ శతాబ్ది పూర్వము కావలెనని ప్రొఫెసర్ వుడ్సు తలచినాఁడు నాగార్జునుఁడు తన కారికలో యోగమును స్మరించనందున దీని సమర్థించుచున్నది కాని యిది వాదము సత్యమైనదిగాదు ఏలన నాగార్జునుని ఉపాయకౌశల్య హృదయశాస్త్రముయొక్క చైనా భాషానువాదమునందు తత్త్వములలో యోగ మొకటియని పేర్కొనియున్నది బౌద్ధతత్త్వము వసుబంధు, అసంగులకుఁ బూర్వతరమైనది యోగతత్త్వము క్రీ॥పూ॥ ౩౦౧ నుండియుఁ బ్రచారమునందున్నదని ఉమాస్వాతి జైన తత్త్వార్థసూత్రము ౯-౬౩ యోగసూత్ర ౨-౨౨ను స్మరించెను ఉమాస్వాతి జైనభాష్యకారుఁడై సిద్ధసేనునకి (క్రీ॥పె॥ ౫-౬ శతాబ్దము) పూర్వుఁడు కావలెను గావున క్రీ॥ పె॥౪-వ శతాబ్దమునకుఁ జెందవలెను అందుచే పతంజలి క్రీ॥పె॥ ౬-౨ శతాబ్దాంతమునకుఁ జెందుఁడు

యని నిరూపింపఁబడలేదు. ౧ (క్రీ వె ౪-వ శతాబ్దము) యోగ సూత్రములకు వ్యాసుని భాష్యము యోగసిద్ధాంతములను వివరించు ప్రమాణ గ్రంథము వ్యాసభాష్యమునకు వాచస్పతి (క్రీ వె ౯-వ శతాబ్దము) తత్త్వవైశారదియను వ్యాఖ్య రచించినాఁడు భోజ విరచితరాజమార్తాండమనుకూడఁ గొంత ప్రాముఖ్యముగల గ్రంథమే. విజ్ఞాన భిక్షువిరచితయోగవార్తికము, యోగసారసంగ్రహము విఖ్యాత రచనలైయున్నవి ఈతఁడు కొన్ని విషయములలో వాచస్పతి భావములను ఖండించి, యోగతత్త్వము నుపనిషత్తుల తత్త్వమునకు సరిపడునట్లు చూపయత్నించినాఁడు ౨ ప్రతితత్త్వమును, యోగ పద్ధతులను దనభావముల కనుగుణముగా మార్చి ప్రకటించెను మైత్రి, శాండిల్య, యోగతత్త్వ, ధ్యానబిందు మున్నగు కొన్ని యనంతరోప నిషత్తులు యోగసూత్రముల కధిక ప్రాముఖ్యము నిచ్చియున్నవి

౪-సాంఖ్యము-యోగము

కొలఁదిభేదములతో సాంఖ్యతత్త్వము నంగీకరించి, దాని నాధార ముగాఁజేసికొని, యోగమునుగూర్చిన భావములను పతంజలి సూత్రీ

౧) యోగసూత్రములపైఁ దాను వ్రాసిన రాజమార్తాండభాష్యమునందు (ఉపోద్ఘాతము, శ్లో ౫) భోజుఁడు వ్యాకరణయోగాయుర్వేదములనుగూర్చి గ్రంథములను రచించితి ననియు, తాను వానిచేతఁ బతంజలివలెనే వాఙ్మనశ్శరీరదోషములను నాశనము చేసితి ననియుఁ భోజుఁడు చెప్పుకొనెను. పతంజలియు వ్యాకరణయోగౌషధ గ్రంథములను రచించెనని సూచింపఁబడెను ఇదియేప్రాచీనతమమైన ప్రశంస కాని తత్త్వ గ్రంథమున కుపోద్ఘాతము భోజుఁడే వ్రాసెనా యనునది సంశయాస్పదము తనయోగ శిల్పం (హార్వర్డు ఓరియంటల్ సిరీస్) న కుపోద్ఘాతములో వుడ్సుగారు మహాభాష్యకర్తయగు పతంజలియు యోగసూత్రకర్తయగు పతంజలియు నొకఁడు గాఁడని వాక్యములు చూపెను రెంటికిని భాషాసామ్యములుగాని, ఎవయు నైక్యములుగాని లేవు ఇరువురు పతంజలు లొకరే యని సుప్రసిద్ధవైయాకరణు లైన భర్తృహరి, కైయటులు మున్నగు, నాగేశుఁడు చెప్పియుండలేదు

౨) యోగతత్త్వమునుగూర్చిన యితరగ్రంథములు నాగోజీభట్టు, నాగేశభట్టు నారాయణభిక్షువు, మహాదేవుఁడు తమవాదముల కనుగుణముగాఁ బతంజలి భావములను మార్చుకొనిరి

కరించెను పురాతనగ్రంథములలో యోగనియమములు, సాంఖ్య భావములతోఁ గలసియే కన్పట్టుచున్నవి ౧ సాంఖ్యముచెప్పిన యిరువదినాల్గు తత్త్వముల నంగీకరించి, యోగసూత్రము వానినిగూర్చి చర్చింపనైన యత్నింపలేదు ప్రపంచమున కాదియు నంతమును లేదు, అది మారుచుండును అది నిజస్వరూపములో గుణసంయుక్తమైనట్టియు నెల్లవ్యాపారకర్తయైనట్టియుఁ బ్రకృతి గుణాతీతములైన యాత్మ లున్నవి, ఇవి జీవులకుఁ జైతన్య మిచ్చి, శుద్ధనిత్యస్వరూపములై యుండును కాని యివి జగత్సంసర్గముచేఁ బరోక్షముగానివి సుఖదుఃఖాను భవకర్తలై సంసారయాత్రలో ననేకదేహముల ధరించుచున్నవి ప్రకృతిపరిణామవిషయములో యోగతత్త్వము ననుసరించి రెండు సమపరిణామక్రమము లున్న వనియు నివి మహత్తునుండి యారంభించి, యొకవైపున నహంకారము మనస్సు, పంచజ్ఞానేంద్రియములు పంచకర్మేంద్రియములును, వేఱొకవైపునఁ బంచభూతములు, పంచతన్మాత్రలుగఁ బరిణమించు ననియుఁ జెప్పఁబడెను వ్యాసు ననుసరించి, పంచస్థూలభూతములు తన్మాత్రలనుండి జనించెను, పదునొకండింద్రియములు నహంకారములేక అస్మితభావమునుండి యుద్భవించెను తన్మాత్రలు స్థూలభూతములనుండి జనించలేదు, కాని యివియు నస్మితముతోఁ గలిసి, మహత్కారణముచే నాదు ప్రత్యేకతత్త్వము లైనవి బుద్ధివికారములను వ్యాసుఁడు రెండు సర్గములుగా మాత్రము విభజించినాఁడని విజ్ఞానభిక్షువు తలచినాఁడు కాని, యహంకారముతో సంబంధము లేకుండ మహత్తునుండి తన్మాత్రలు జనించెనని వ్యాసుఁడును సూచించియుండలేదు ౨ సాంఖ్యమునందు సాత్త్వికమైన యహంకార మింద్రియములను, తామసాహంకారము తన్మాత్రలను నుద్భవింపఁజేసెననియు, రెండును మహద్వికారములై యున్నవనియుఁ జెప్పఁబడుటచే, సాంఖ్యయోగ పరిణామక్రమములలో నెన్నఁదగిన భేద

---

౧) మూ॥ శత॥ ఉ॥ యోగసూత్రములకు వ్యాసుఁడు రచించినది సాంఖ్య ప్రవచనభాష్య మనఁబడును సాంఖ్యయోగములకెంత సన్నిహిత సంబంధ మున్నదో దీనివలనఁ దెలియఁగలదు

౨) యోగవార్తికము, ౧ ౪౫

మేమియును లేదు. సాంఖ్యము యొక్క అంతరింద్రియత్రయమును యోగము చిత్తము క్రిందఁ జేర్చినది. అహంకారమును మనస్సును బుద్ధినుండి వేరని యోగ మంగీకరింపదు. మఱియు నింద్రియములు స్థూలభూతాత్మకము లని తలఁచుటచే, యోగతత్త్వమునకు సూక్ష్మ శరీరావసరము కన్పట్టలేదు.

వస్తువుల స్వస్వరూపజ్ఞానలోపమునే యోగము బుధయించి, లోకములోని సర్వదుఃఖములకును క్లేశములకును హేతువు అగుచున్నవి. ప్రపంచ మనాది యగుటచే నజ్ఞానమున కాది యేది యను ప్రశ్నయు నర్థరహిత మైనది. ప్రళయకాలమందైనను పురుషుల చిత్తములు ప్రకృతిలోఁ జేరి, కొంతకాలము విశ్రమించి, పునస్సృష్టికాలమునఁ దమ తమ అవిద్యలతోఁ దిరిగి సృజింపఁ బడును. కొలఁది మార్పు లెవ్వైన వ్యక్తిగతావిద్యలవలనఁ గలిగినఁ గలుఁగ వచ్చును. వీని యవిద్యా స్వరూపముల ననుసరించి కర్మాశయము జాత్యాయుర్భోగములు లభించు చుండును. యోగసూత్రము ననుసరించి యీశ్వరుఁడు నవిద్యయు సృష్టికారణములు. అవిద్యాప్రభావమువలన, నిత్యపరిణామ్యమాన మగు ప్రకృతిశక్తి, భౌతికమానసిక ప్రపంచ వికారరూపములుగా మార్పు నొందును, ఈశ్వరుఁడు ప్రకృతికి దూరస్థుఁ డయ్యు, నవరోధములను దొలఁగించును. అవిద్య వివేకశూన్య మైన దగుటచే ననంత కోటి పురుషుల కామముల నెఱుఁగఁజాలదు, పురుషుల కామముల కనుగుణముగాఁ బ్రకృతివికారముల నీశ్వరుఁడు చిత్స్వరూపుఁడు గాన, మార్చుచుండును. జీవి జడపదార్థవంశమగ్నుఁడై నాఁడు, ఇది యాతని సహజ పావనత్వకలుషరాహిత్యములనుండి పతనము. సాంఖ్యములో వలె యోగమునందలి జీవి ప్రకృత్యధీనుఁడుగాఁగు ఆతని కెక్కుడు స్వాతంత్ర్య మున్నది. మఱియు దైవసహాయ్యముచే ముక్తిని సాధింపఁగలఁడు. సాంఖ్యము నందువలెనే యోగము నందును మనము పునర్జన్మదుఃఖాదుల నుండియే విముక్తి నొందవలెను. పురుషునకుఁ బ్రధానముతో సంబంధమే సంసారకారణము, ఈ సంబంధనాశనమే

ముక్తి: పూర్ణజ్ఞానమే దీనికి సాధనము ౧. ఆత్మ సాక్షి, లేక ద్రష్ట. ప్రధానము జ్ఞానవిషయము.౨ రెంటి సంయోగము సంసారహేతువు

ప్రకృతినుండి పురుషుని వేరుచేయుటయే మోక్షోద్దేశము, రెంటికి భేదము తెలియుటయే సాధనము. జ్ఞానమే ముక్తిసాధనమని సాంఖ్యము చెప్పగా, నేకాగ్రతయు దీర్ఘప్రయత్నము నవసరమని యోగము చెప్పును ౩. మన మిదివఱకు జూచియున్నట్లు, భగవద్గీతయందును శ్వేతాశ్వతరోపనిషత్తునందును జ్ఞానమువలన ముక్తికి సాంఖ్యమును నిష్కామకర్మవలన మోక్షప్రాప్తికి యోగమును చెప్పబడెను ౪. అందుచే సాంఖ్యము తర్కప్రమాణ విచారముచేయుచుండగా, యోగము భక్తి సాధనములను, చిత్తనిగ్రహోపాయములను బర్చించును. అందువలన యోగమునకు దైవ మవసరమగుటచే గపిలుని నిరీశ్వర సాంఖ్యమునకు బ్రతిగా సేశ్వర సాంఖ్య మనిపించుకొన్నది. జీవిని జడపదార్థబంధముల

---

౧) దుఃఖబహులః సంసారో హేయః । ప్రధానపురుషయోః సంయోగో హేయహేతుః సంయోగస్యాత్యంతికీ నివృత్తిర్హానమ్ హానోపాయః సమ్యగ్దర్శనమ్ (యో. భా. ౨, ౧౫)

౨) ౨, ౧౭

౩) జ్ఞానము యోగము మోక్షమునకు భిన్నమార్గములు [illegible] స్మృతి తత్త్వగీతాభాష్యమునందు (భ. గీ. ౬, ౨౯) యోగవాసిష్ఠమునుండి యిట్లుదాహరించినాడు. అహంకారయుక్తమైన మనస్సు నణచివేయుటకు యోగము జ్ఞానము రెండు సాధనములు. మనఃప్రవృత్తిని యోగము నిరోధించును జ్ఞానము తత్త్వబోధము [illegible] యోగము సాధ్యముకాదు కొందఱకు జ్ఞానము దుస్తరము

ద్వౌ క్రమౌ చిత్తనాశస్య యోగో జ్ఞానంచ రాఘవ ।
యోగోవృత్తి నిరోధో హి జ్ఞానం సమ్యగవేక్షణమ్
అసాధ్యః కస్యచిద్యోగః కస్యచిత్తత్త్వనిశ్చయః

౪) భగవద్గీత విద్యాంకానామ్ జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ (భగవద్గీత ౩, ౩) యోగసారసంగ్రహము ౧ [illegible] ఈ భేదము మన స్వతంత్రముగ యుండును [illegible] దృష్టిగలవాడు యోగమును, బాహ్యాద్యష్టకలవాడు సాంఖ్యము గ్రహించును

౫) భ. గీ. [illegible] మహీరాయణుడు [illegible] నూతన సంగ్రహము [illegible] ఇందు యోగము ననుసరించి కేవలజ్ఞానము విరుద్ధయోగమని ఎక్కువ జేసిన దెను

నుండి విడిపించుటే యోగలక్ష్యము. ఈ క్లిష్టపదార్థరూపము చిత్తము.
చిత్తప్రవృత్తిశృంఖలములనుండి విముక్తినిగాంచు నుపాయములను
యోగము నిర్వచించినది. చిత్తమును బాహ్యవ్యాపారములనుండి
నిగ్రహించి ప్రకృతి దుఃఖమును బోనాడి సంసారమను దురంతము

౩—యోగ తత్త్వసిద్ధాంతము

దీనిని సాంఖ్యము మహత్తనెనో దానినే యోగము చిత్తమనెను(౧).
ఇది ప్రకృతియొక్క ప్రథమపరిణామము, బుద్ధ్యహంకారమానసము లీ
చిత్తములోనివేయని విశాలార్థముచెప్పఁ బడెను (౨). ఇది త్రిగుణబద్ధమై,
గుణముల పరిమాణభేదము ననుసరించి నానావికారములను బొందు
చుండును. ఇది నిశ్చయముగా నచేతనమేకాని, సన్నిధానవర్తియగు
నాత్మప్రతిబింబమువలనఁ జేతన మగుచున్నది. ఇంద్రియముల ద్వార
మున వస్తుసంసర్గముచేఁ గలుషితమైనప్పు డది బహువికారముల నందు
చున్నది. పురుషచైతన్యమందుఁ బ్రతిఫలించుటచేఁ జిత్తము తానే
భోక్తయని తలంచును. చిత్తము నిజముగా నుపకరణమె, ఆత్మయే
చిత్తద్వారమునఁ జూచుద్రష్ట. కారణ మగుటచేఁ జిత్త మాకాశమునవలె
సర్వవ్యాప్తి కలది, ప్రతిపురుషున కొక చిత్తమునుతో సంబంధము కలదు
కావునఁ బురుషులవలెఁ జిత్తములు ననంతసంఖ్యాకములు. జన్మాంతర
పరంపరలోని దేహపరిమాణము ననుసరించి చిత్తముకూడ నల్పా
ధికపరిమాణము నందుచుండును. పురుషుఁ డొక పశుదేహము నొంది
నపుడు చిత్తము సంకోచ మంది, మానవదేహప్రాప్తి కలిగినపుడు వృద్ధి
బొందును. ఈ పరిమాణభేదమందు చిత్తమునకుఁ గార్యచిత్తమని పేరు,
ఇవి వివిధచేతన దశారూపములలో గోచరించును. మరణకాలమందుఁ
బురుషులతో సంయుక్తమైన కారణచిత్తము, పూర్వపుణ్యపాప ఫలాను
గుణముగాఁ బ్రకృతిపూరించు 'అపూర్వ'ము వలన నేర్పడిన యాతన
శరీరమునందుఁ గార్యచిత్త రూపమంది గోచరించును. చిత్తమును
దనలో నిముడ్చుకొను వేరొక సూక్ష్మశరీరావసరము యోగతత్త్వము.

(౧) వేదాంత మందు బుద్ధికి బుద్ధికారణమగు చిత్తమని చెప్పఁబడెను. చూ॥ వేదాంతసారము.

(౨) చిత్తశబ్దేన అంతఃకరణం బుద్ధిం ఉపలక్షయతి (వాచస్పతి)

కవసరము లేకపోయినగి ౧ కారణచిత్త మెల్లప్పు డేకము సర్వ వ్యాపియునై యుండఁగా, దాను ధరించు దేహము ననుసరించి కార్య చిత్తము పరిమాణభేదము నందుచుండును ౨ రజస్తమోగుణముల నణఁచివేసి, కార్యచిత్తమును దన సహజసర్వవ్యాపిత్వముగల కారణ చిత్తస్థితికిఁ దెచ్చుటయే యోగశిక్షణలక్ష్యము చిత్తము సర్వవ్యాపిత్వ లక్షణమును సంపాదించినపుడు యోగి సర్వజ్ఞుఁడగును చిత్తము పురుషుఁ డంత శుద్ధమైనపుడు ముక్తినొందును చిత్తద్వారముననే పురుషుఁడు వస్తుజ్ఞానముకలిగి, లోకముతో సంబంధమును బెట్టుకొనును ౩ చిత్తము పురుషుని నిమిత్తమే యున్నది. పురుషుఁడు చిత్తవిజ్ఞానభావ సంక ల్పము ౪ లకంటె వేరైయున్నవాఁడు పురుషుఁడు జ్ఞానపీఠమని ౫ చెప్పఁబడెనుగాని, జ్ఞానమువలనఁ బురుషస్వభావము మారదు చైత న్యము, చిత్తదర్పణమునందుఁ బ్రతిఫలించునపుడు, చిత్తము బాహ్య విషయరూపము నెంతకలిగియున్నదో యంతవఱకుఁ జిత్తరూపమును బొందుటచే జ్ఞానోత్పత్తి యగుచున్నది చిత్త మనేక వికారములనంది, తాను దర్శించు బాహ్యవస్తువుల రూపమును బొందును. కాని చిత్తము తానుజూచు వాని నెఱుఁగ జాలదు ఏలన నది యచేతనము ౬ ఆత్మ

---

౧) యో॥ తత్త్వవైశారదీ ౪, ౧౦

౨) చిత్తము సర్వవ్యాపకమ్మని తెలుపు సాంఖ్య సిద్ధాంతమును యో॥ సూ॥ ౪-౧౦ కి వ్యాస వాచస్పతుల వ్యాఖ్యలు చూడుము. శ్లోకార్థ పాగలుడు సాంఖ్యః ప్రతి పురుషం ప్రతిశరీర సాధారణ మేకమేవ చిత్తమ్ కింతు ఘటప్రసాదరూపం, సర్వ మహాదాశ్రయు భేదే ప్రదీపవత్ సర్వతోహ్రస్వం భేదేన సంకోచవికాస శాలితయా స్వల్ప మహత్పరిమాణం... (౪-౧౦)

౩) ౧-౨ ౪-౫ ౧౩, ౧

౪) చిత్తము పురుషునితో సంయుక్తము కాని సమీపమం దున్నది ... అవ్యక్తము ... దేశకాల సంబంధ ... చిత్తమునకుఁ బురుష ... నాసుదర్శ్య మున్నది పురుషుఁడు భోక్త చిత్తము భోగ్యము అనేకవస్తు రూప వికారము లనొందు చిత్తము ప్రతిబింబము మని వర్ణింపఁబడెను (వి చప్పతి ౧౪)

౫) ౨ ౨౦

౬) ౪, ౧౯ ౨౦

ప్రతిబింబ సంయోగముచే వస్తుజ్ఞానము చిత్తమునకుఁ గలుగును వస్తు జ్ఞానవిషయములోఁ జిత్తము ద్రష్టవలెనను, దృశ్యమువలెనను గూఢ సంచలితమగును చిత్తము నిత్యము మారుచున్నను, మన జ్ఞానము మార్పులేనిది, ఏలన నాత్మ యెన్నడును మారని నిజమైన ద్రష్ట మఱియుఁ, జిత్త మొకే క్షణమున నొకేవికారము నొందును, గావున నొకే క్షణమున నాత్మ యొకే వస్తువును దెలియఁగలదు అందుచే మన కేకకాలమునందుఁ జిత్తము వస్తువు రెండును దెలియవు౧. దృష్టము లైన వస్తువులు మనదృష్టిలో సంబంధములేకుండ స్వతంత్ర స్థితిగలవే ఒక వస్తువునుగూర్చిన జ్ఞానకారణము వస్తుకారణము గాదు౨ రెండు భిన్నభావము లేకకాలమున నుదయింపవు౩ చిత్తమునం దుదయించిన భావముద్రలు వాసనారూపములను ధరించి, మన అక్ష్యలక్షణములను పునర్జన్మాదికమును గలుగఁజేయును చిత్తప్రవృత్తులు గొన్ని శక్తుల నుద్భవింపఁజేయును అవి తిరిగి కొన్ని శక్తులకుఁ గారణములగును, అందుచే సంసార చక్ర మెడతెగక పరిభ్రమించుచుండును౪. ఈ సంబంధములవలన రాగద్వేషములును, 'నేను', 'నాది' యను భావములు నుదయించును కామతృష్ణా సముద్భూతమే సంసారజీవితము లోకానుభవముపై నాధారపడియున్న అహంకారము ద్రష్టకాదు అహంకారజీవితము తృప్తిలేని యశాంతితో నిండియుండును ఏలన నది పంచాకృతిగల యవిద్యావశమైయున్నది అనిత్యమును నిత్యమనియు, నశుద్ధము శుద్ధమనియు దుఃఖము సుఖమనియు, ననాత్మ నాత్మ౫

---

౧) ౪,౨౦

౨) ౪,౧౫

౩) ౪,౧౭

౪) ఏవం వృత్తిసంస్కారచక్రం అనిశ మావర్తతే (యో॥భా ౧,౫)

౫) చితి పురుషబుద్ధి భేదజ్ఞానరాహిత్యమె (అఖ్యాతి) [illegible] కాదు, కాని [illegible] లేక (అవిద్యాఖ్యాతి) [illegible] బుద్ధినే ఆత్మయని తలంచి, అది శుద్ధము, నిత్యము, సుఖరూపము నగునని భ్రమింతము అవిచ్ఛిన్నమగు [illegible] కర్మవాసనా కోశహేతువు (యో॥భా ౨,౫)

యనియుఁ, దానికాని మనశ్శరీరములు దా ననియు ౧ రాగమనఁగా సుఖవస్తుసంగము, ద్వేష మనఁగా దుఃఖమునిచ్చు వస్తుద్వేషము, అభినివేశములేక బ్రతుకుటయందు సహజమైన తీపి, చావునందు భయము ౨ నివి పంచవిధావిద్యలు ఆత్మకుఁ జిత్తసంబంధమును భేదించుటే మోక్షము, చిత్తబంధములనుండి విముక్తమైన యాత్మ తన స్వస్థితి నొంది, కామతృష్ణారహితమై, అహంకారశూన్యమగును నిజస్వరూపములోఁ బురుషుఁడు, చిత్తవ్యాపారములకు సాక్షిమాత్రుఁడే యగును చిత్తము వృత్తిపరమై యుండఁగా, పురుషుఁడు భిన్నావస్థల ననుభవించుచున్నట్లు గోచరించును, ధ్యానములోఁ జిత్తము నిశ్చలమై యున్నప్పుడు పురుషుఁడు స్వస్వరూపములో స్థాయి నొందును.

జ్ఞానముచే మోక్షమను సాంఖ్యసిద్ధాంతమును యోగమంగీకరించును గాని, మనోనిగ్రహమే మోక్షప్రాప్తికిఁ బ్రధానమని వక్కాణించును చిత్తవృత్తి నిరోధ మనగా సుషుప్త్యవస్థాతుల్యమని యర్థము కాదు యోగము లేక యేకాగ్రతవలన బాహ్యక్లేశముల నతిక్రమించి, నిగూఢాత్మ సీమ కేగుదుము చిత్తముయొక్క పంచదశలలో నేకాగ్రత దాని లక్షణమే ౩ రజోగుణ మతిశయించి, వస్తువులచే విక్షేపమందునపుడు చిత్తమును క్షిప్త మందురు మన కామరాగముల ననుసరించి, వస్తువులపై మన మనస్సును గేంద్రీకరింపవచ్చును కాని యిట్టి యేకాగ్రత మోక్షసాధనము కాఁజాలదు తమోగుణ మతిశయమై, నిద్రాగ్రస్తమైనపుడు చిత్తము మూఢ మనఁబడును సహజలోపములచేఁ గాని, తాత్కాలిక క్లేశములచేఁ గాని తఱచుగాఁ జకితమై యున్నప్పు డది విక్షిప్త మనఁబడును సామాన్య మానస మిట్టిస్థితిలో నున్నది, ప్రియవస్తువుల నపేక్షించుచు నప్రియముల బరిహరించుచు నుండును ఈ మూఁడవస్థలును గుణత్రయ సంయుక్తము లగుటచే నపరిపూర్ణములే సత్త్వగుణములతో నిండి, యేదేనొక లక్ష్యముపైఁ గేంద్రీకృతమగు

---

౧) [illegible]

౨) [illegible]

౩) పంచ సార్వభౌమ చిత్తస్య ధర్మాః (యో॥ భా॥ ౧,౧)

చిత్తమును కేకాగ్రచిత్త మందురు మహోన్నతప్రయత్నముల కీ యేకాగ్రత సాధన మగును విరామముల నరికట్టినప్పుడది నిరుద్ధచిత్త మనంబడును [1] సంస్కారములు నిలిచియున్నను, చిత్తవికారము అరికట్టఁబడును. చిత్తముయొక్క సర్వదశలలో నేకాగ్రత యుండుననని యోగతత్త్వజ్ఞు లంగీకరించిరి గాని, సమాధియందే యేకాగ్రత నిరుపమానోన్నత స్థాయి నందియుండును ప్రతిమానసికి వృత్తియు నొక సంస్కారమును దిగవిడుచును ఈ సంస్కారము చిరకాలమునఁ దిరిగి చైతన్యవంత మగును సమానవృత్తులు సమానదృక్పథము ల నిచ్చును యోగియైనవాఁ డీ చిత్తవృత్తులనే గాక, గత సంస్కారములను గూడ నున్మూలింపవలెను, లేకున్నచో నవి తిరిగి మొలకెత్తును చిత్తము వృత్తిరహితమైనపుడు, నిశ్చలమై, దానికి గోచరించు నేరూపమైనను నసంగా జ్ఞాని జ్ఞానజ్ఞేయములలో నేరూపమైనను ధరించును. [2] వస్తు స్వస్వరూపము నది గ్రహించఁ గలదు

ఈ చిత్తనైశ్చల్యములోఁ గొన్ని న్యూనావస్థ లున్నవి శబ్దార్థజ్ఞాన సహితమైనది సవితర్కసమాపత్తి యనఁబడును [3] స్మృతి శబ్దార్థ రహిత మైనపుడు, వస్తువు తన సహజరూపములోఁ బ్రత్యక్ష మగును దీనినే నిర్వితర్కసమాపత్తి యందురు [4] వ్యాసుఁడు వ్రాసినాఁడు, "శబ్దములయొక్క వ్యవహారికార్థస్మరణము స్మృతినుండి తొలఁగిపోవ నపుడు, మఱియు సమాధి ప్రజ్ఞనుండి భావవికల్పములు, పూర్వశ్రుత దృష్టార్థములు నదృశ్యములైనపుడు, లక్ష్యవస్తువు తన నైజస్వరూప మునందు నిరాచ్ఛాదితమై విశిష్టలక్షణయుక్తమై గోచరించును" [5] దీనిని పరప్రత్యక్ష మందురు. ఇదియే సర్వానుమాన శబ్దజ్ఞానములకు

---

౧) ఇ ... సంప్రజ్ఞాతాఽసంప్రజ్ఞాత ... భేదములకు [illegible] ... యోగ ... [illegible] ... యోగశ్చిత్తవృత్తి నిరోధః (యోగ ... ౧, ౨)

౨) ౧,౪౧

౩) ౧,౪౨

౪) ౧,౪౩

౫) యోగభాష్య ౧,౪౩

మూలాధారమైనది దీనివలననే వాని కాకృతి కల్గును ౧ ఈ జ్ఞానము శబ్దానుమాన జ్ఞానసహితముగాదు ౨

ఇతియు సవిచార నిర్విచారసమాపత్తులును గలవు సవిచార సమాపత్తిలో దేశకాల నిమిత్తానుభవములతోఁ గూడిన సూక్ష్మరూపములు గనిపించును దీనియం దొకభావముచే గ్రహింపనగు సూక్ష్మ రూప ముదితమై యంతర్విలోకనవిషయమై ప్రకాశించును నిర్విచార సమాపత్తియందు సర్వవస్తు సూక్ష్మరూపములు గుణవిరహితములై వస్తుమూలాకృతులలో గోచరించును దీనియందు లక్ష్యవస్తువు చూపు నొకటై పోవును ౩ సవితర్క నిర్వితర్క సమాపత్తులు రెండును సూక్ష్మ రూపములకు సంబంధించునవి, సవిచార నిర్విచార సమాపత్తులు స్థూల రూపములకు సంబంధించినవి ఇనన్నియు సబీజసమాధిలో నివని చెప్పుదురు, ఏలన నవి యేకాగ్రతకు వలయు వస్తువులుగలిగియున్నవి సూక్ష్మరూపియైనను, బుద్ధుడు డేకాగ్రచిత్తమునకు దృశ్యవస్తువు కాఁజాలఁడు

మనచిత్త మనేక వ్యతిరేకములకు రణభూమియగుటచే వానిని నిగ్రహించి యొక సామరస్యమును జేకూర్పవలసియున్నది ఆత్మ సంరక్షణ సంతానోత్పాదన కాంక్షలు సహజబలోపేతములై నిగ్రహించుటకు దుస్సాధ్యములై బాధించును ఏకాగ్రత కవరోధములు భిన్న రూపములగు విపరీత భావములు ౪ ఇవి అవిద్యాస్మితారాగద్వేషాభి నివేశములు రోగాలసతాసందేహ నిరంకుశత్వములు, మాంద్యము, లోకి వ్యామోహము, కలుషదృష్టి, చాంచల్యము, మున్నగునవి యితర దోషములు ౫ విపరీత భావములు చిత్తైకాగ్రత కననుకూల జీవితహేతువు లగును, అనేక సందర్భములతోఁగూడిన యితరదోషములు చిత్తైకాగ్రత కవరోధములై వర్తించును

౧) తత్ర శ్రుతానుమానయోర్జ్ఞానం తతః శ్రుతానుమానే ప్రమాణే
౨) శబ్దశ్రుతానుమానజ్ఞానసహభూతం తద్దర్శనమ్ (యో॥ భా॥ ౧,౪౨)
౩) యో॥ సూ॥ ౧ ౪౪
౪) ౧ ౩౦
౫) యో॥ భా॥ ౨,౬ ౧,౫

౬—ప్రమాణములు

ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణములు మూఁడును జ్ఞాన సాధనము
లుగా నంగీకరింపఁబడెను.౧ ఇంద్రియద్వారముననొక బాహ్యవస్తువు
చిత్తమును స్పృశించినపుడు మనకుఁ బ్రత్యక్ష మగుచున్నది. మానస
వికారము వస్తువుతో ప్రత్యక్షసంబంధమును గలిగి యున్నది. వస్తువు
నకు సామాన్య విశేషలక్షణములు రెండు నున్నను, ప్రత్యక్షమందు
మనకు విశేషములతోడనే సంబంధము కలదు. బాహ్యవస్తు యాథార్థ్య
మును యోగతత్త్వ మంగీకరించినది. జగత్తువలెనే, జగద్వస్తువు
లన్నిటికి నిత్యములైన మూలరూపము లున్నవి, స్థూలరూపములు
పరివర్తన మందుచుండును గాని, మూలరూపము లెన్నడును బూర్తిగా
నశింపవు. ఒకవస్తువు వింకొకటిగా మారినప్పుడు, దానిరూపమే
మారినది, రూపము లన్నియు నశించినపుడు వస్తువు మూలాకృతి
నొందును. కాని యీరూపములు కేవల భ్రాంతి కల్పితములు గావు.
వస్తువు లింద్రియముల స్పృశించునపుడే వేదనలు కలుగును. మనకుఁ
బ్రేరణకలిగించు వస్తు వొకటి యైనను, వేదన లనేకములు గావచ్చును.
ఏలన, గుణత్రయములో నేదోయొక గుణప్రభావముతోఁ గూడిన వస్తు
భావములను చిత్తము స్వీకరించును.౨

వస్తువుల సామాన్య స్వభావమును మనము గుర్తించుమానసిక
వృత్తియే అనుమానము. సామాన్య లక్షణాస్తిత్వ దర్శనమే అను
మానమున కాధారము. అవినాభావసంబంధము గలిగిన రెండు వస్తు
వులలో నొకటి ప్రత్యక్ష మగుటవలన రెండవదియు నున్నదని నిశ్చ
యింప వీలగును.

ప్రత్యక్షానుమానములచే నొక వస్తువును గూర్చిన జ్ఞానము నొక
విశ్వాసపాత్రుఁడగు వ్యక్తి యితరులకు శబ్దములవలన నందఁజేయు
వచ్చును. ఇదియే మూఁడవ జ్ఞానసాధనము.

---

౧) సా॥ భా॥ ౧,౦

౨) [illegible]

యుక్తమైన జ్ఞానమితరములైన చతుర్విధ మానసిక వృత్తుల నుండి వేరుగాఁ దెలియవలెను విపర్యయము వస్తుస్వభావమునకు వ్యతిరేకమైన అయుక్త జ్ఞానము [1] వికల్ప మనఁగా నర్థములేని శబ్దముల రూపము [2], జాగ్రత్స్వప్న వృత్తుల యభావముపై నాధారపడిన మానసిక వ్యాపారము నిద్ర [3] మెలఁకువ కలిగినపుడు మనకెట్టి నిద్ర కలిగినదో యా స్మృతియున్నది కావున నిద్ర మనోవ్యాపారమే యని చెప్పఁబడెను కావున వ్యాసుఁడిట్లు చెప్పినాఁడు, "మేల్కొనిన మానవుఁడు, నిద్రాకాలములో నొక కాంక్షానుభవము లేకున్నచో నీ సంయోగస్మృతి నెన్నఁడును గలిగియుండఁజాలఁడు మెలఁకువ గలిగి నపుడు దానిపై నాధారపడిన స్మృతులను గలిగియుండఁజాలఁడు"[4] అందుచే నిద్రయొక విశిష్టప్రత్యయము దీనినిఁగూడ సమాధిలో నిగ్రహించవలెను ఒక వస్తువుయొక్క పూర్వానుభవముచే విడువఁబడిన వాసనలవలన వస్తువును దిరిగి జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనుటయే స్మృతి

ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణములచేఁ గలిగినజ్ఞానము పూర్తిగా నిర్దుష్టము గాదని యోగము నిశ్చయించును, ఏలన సాంఖ్యతత్త్వము వలెనే యోగమును బురుషునకును బుద్ధికిని భేదము తెలియని విపర్యయ జ్ఞానమే మన యనుభవ జ్ఞానమని చెప్పును వస్తువుల స్వస్వరూపజ్ఞానము యోగాభ్యాసమువలననే లభింపఁగలదు వ్యాసుఁడొకశ్లోకార్థము నిట్లుదాహరించినాఁడు, "శ్రుతులవలన, ననుమానమువలనను, ధ్యానములో నేకాగ్రతను నిలుపవలె నను కాంక్షవలనను, నీ మూఁడుమార్గ

---

1) ౧,౮

2) ౧,౯

3) అభావప్రత్యయాలంబనా వృత్తిర్నిద్రా (౧,౧౦)

4) ఆగమేనానుమానేన ధ్యానాభ్యాసరసేన చ,
త్రిధా ప్రకల్పయన్ ప్రజ్ఞాం లభతే యోగముత్తమం (యోగభా ౧,౪౮)

[illegible]

ముల వలనను, మానవుఁడు తనయంతర్దృష్టిని వికసింపఁజేసికొని యుత్తమయోగ ప్రాప్తిని బొందును " ౧

౭_యోగశిక్ష

మనస్సుయొక్క బాహ్యవినియోగమువలనఁగాక, దాని వృత్తుల నణఁచివేసి, మనఃకోశమున కంతర్గతమై, సామాన్యజీవిత వ్యాపారము లచే నాచ్ఛాదింపఁబడిన మనదైవత్వస్వభావమును లోనికిఁబోయియే దర్శింప వీలగును ఆత్మబీజరూపమునఁ బ్రతి జీవిలోనున్నను, మన శక్తు లన్నియు వస్తుసంపాదనాయత్తములై యుండుటచే దానిని సరిగా వ్యక్తీకరింపలేక పోవుచుంటిమి మన విజ్ఞానమును మఱల సవ్యమార్గమునఁ బెట్టుటకు మనకు నిశిత శిక్షణ మవసరము తృష్ణను జయింపవలెనను, నిరంతరాభ్యాస బలమువలనను, మన చిత్తవృత్తుల నణఁచివేయ వీలగునని యోగ ముపదేశించుచున్నది ధర్మజీవముచేఁ దృష్ణను జయింపవచ్చును, చిత్తవృత్తినిరోధమునకు మనశ్చాంచల్య మును లేకుండఁజేయవలెను దీనికిఁ జిత్తశుద్ధినిచ్చు కర్మయు, బ్రహ్మ చర్యము, జ్ఞానము, భక్తియు నవసరములై యున్నవి ౩ దృష్టా దృష్ట వస్తు తృష్ణను విసర్జించి, యాత్మనిగ్రహము సాధించిన జితేంద్రి యునకు కలుగుభావమే వైరాగ్యము. ౪. అట్టి జితేంద్రియుఁ డిహపర లోక సుఖవిముఖుఁ డగును ఉత్తమ వైరాగ్యము సాధించినవాని కాత్మజ్ఞానము కలుగుటచే, వస్తుకాంక్షగాని, వస్తుగుణలోలతగాని ప్రమాద హేతువులుగావు ౫ దీనివలనముక్తి సిద్ధించును రజోలేశ సహితమైన వైరాగ్యము ప్రవృత్తి పరమగును గావున దానివలనఁ బ్రకృతిలయమే ప్రాప్తించును

) ౧, ౧౨

౨) ౧, ౧౫-౧౬

౩) యో। ౯। ౧,౧౪

౪) ౧, ౧౫

౫) ౧, ౧౬

మానవోపాధియందు స్థూలదేహము, ప్రాణకోశము, మన కోశము, పురుషుడు నుండెను (1) మలినమైన మానసము నకును, చపలమైన చిత్తమునకును, పురుషుడు లోబడియుండుటచే నిది యోగి మున కవరోధము అగుచున్నది. దేహమునస్సంబంధ మత్యంతదృఢమై నది, ఏలన, "దుఃఖము, దైన్యము, దేహముయొక్క అస్వస్థత ఉచ్ఛ్వాస నిశ్వాసములు నన్నియు చపలచిత్త ఫలితములు" దేహారోగ్యమే మానవజీవిత పరమలక్ష్యము కాదు కాని, ముఖ్యావసర ములలో నది యొకటై యున్నది. మానవుడొక భౌతిక యంత్ర మనియు దానికి బాహ్యమునుండి యొకయాత్మ చేరియున్నదనియు దలంపరాదు. భౌతికాధారమును విడిచిపెట్టుపద్ధతికిబోక యోగమందుచే దాని నంగీకరించి, యాత్మ సమష్టిలో నొకయంశముగా గ్రహించినది. ఆటంకములను దొలగించుట కుపాయముగా మనకు యోగ మష్టాంగ పద్ధతి నిచ్చినది. యమ నియమాసన ప్రాణాయామములు, ప్రత్యా హారములేక యింద్రియములను లోనికి దీసికొనుట, ధ్యానము లేక దృష్టి నొకచో నిలుపుట, ధారణ లేక లక్ష్యవస్తువునే తలంచుట, సమాధి

---

(1) యో [illegible] మొకవిధమైన శరీరశాస్త్రము ప్రదర్శించి ది [illegible] 7౦ కోట్ల [illegible] [illegible]

ఊ) [illegible]

లేక యేకాగ్రతయు అష్టాంగములా గా చెపరిమాడును ప్రత్యక్ష లేక అంతరంగసహాయ కారులు, మొదటియైదును పరోక్ష లేక బహిరంగ సహాయకారులు.[2]

౭ – ధర్మానుష్ఠాన సిద్ధి

యోగాభ్యాసమునకు ముందు ధర్మానుష్ఠానసిద్ధిని చేకూర్చునవి యమనియమములు, అహింస, సత్యము, అస్తేయము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము చే సకుండుట మున మభ్యసింపవలెను అనగా నస్పృత చౌర్యవ్యభిచారదురాశా పరహింసాదుల నుండి మనము దూరస్థులము కావలెను[3] వీనిలో ముఖ్యమైన దహింస, మిగిలిన వన్నియు దీనిలో నంతర్గతములై యున్నవి సర్వథా సర్వకాలముల యందు సర్వజీవుల యెడ ద్వేషము లేకుండ నుండుటే అహింసయని విపులార్థముగా జెప్పబడెను[4] అహింస యనగా కేవల అహింసాత్యాగమే కాదు, వైరత్యాగము[5] దయామైత్రీ సంతోష స్థైర్యములు, సుఖదుఃఖ సహనశక్తి సమత్వమును చిత్తప్రసాదనము నిచ్చును. మన మీర్ష్యారహితులమై, యితరుల సుఖముల కార్ద్రహృదయులము కావలెను పాపమును ద్వేషించుచు పాపియెడ మృదుత్వమును జూపవలెను ఈ విషయములు పూర్తిగా నభ్యసింపవలసిన వగుటచే నమల్లంఘనీయ

---

1) [illegible]

2) పతంజలితత్త్వ [illegible] [illegible] కే చెందినవి, [illegible] గ్రంథములతో [illegible] [illegible] మోక్షము లభింపనదికర్మయోగము ఈశ్వరగుణనిరూపక భక్తిచే [illegible] భక్తియోగము జ్ఞానముచే మోక్షము జ్ఞానయోగము [illegible] [illegible] లనిచ్చునది రాజయోగము దేహప్రాణముల నిగ్రహించి [illegible] తో గూడినది హఠయోగము దేహనిగ్రహ విధానముచేత [illegible] [illegible] లభించునని చెప్పు [illegible] [illegible] [illegible] (౨ ॥ ౨॥ [illegible] ౨॥)

3) [illegible]

4) [illegible] [illegible] భూతానాం [illegible] (యో॥ [illegible])

5) , ౨.౪

ములు "చంపకుము" అనునది శాసనము కాని దేశద్రోహులను గాని, సైన్యమునుండి పలాయితులను గాని, మతద్రోహులను గాని, బ్రాహ్మణ నిందకులను గాని చంపవచ్చునని పై నియమమునకు న్యూనత కల్పించుట కవకాశము లేదు ఆత్మసంరక్షణార్థమైనను వధ నిషిద్ధము[1] యమములు దేశజాతి వయోఽవస్థాభేదములులేని కఠోరశాసనములు[2] అందరకు నస్మితధ్యానమున కర్తృతలేకున్నను నివి సర్వజనులు నభ్యసింపవలయు నియమములై యున్నవి బాహ్యాంతశ్శుద్ధియుఁ, తృప్తి, తపస్సు, దైవభక్తియు నియమములు[2] ఇవి విధులలోఁ జేరవు, గాని యోగ మభ్యసింపఁగోరువారు వీనిని నిత్యము ననుష్ఠింపవలెను ఈ యమనియమానుష్ఠానమువలన నిహపరసుఖ కాంక్ష నశించి శుద్ధవైరాగ్యము కలుగును[3]

నీతినియమోల్లంఘనము చేయు నుత్సాహము జనించినపుడు, దానికిఁ బ్రతిపక్షభావనము చేయుట మంచిదని చెప్పఁబడెను[4] మన తత్త్వవిభాగజ్ఞులు మనకు మన చిత్తచాపల్యముల నరికట్టుటకు మూఁడు మార్గములను జెప్పిరి మొదటి పద్ధతి యేమనఁగా మన కే యుద్రేకము కలిగినదో, దానికిఁ వ్యతిరేకమైన భావము నూహించి దానిని దరిమి వేయుట, చిత్తములో సంస్కారరూపముననుండి పైకిరా యత్నించు నుద్రేకమును దానికి విరుద్ధమగు భావముతో నణఁచివేయుట రెండవది, మూఁడవది మనకుఁ గలిగిన యుద్రేకమున కతీతస్థితికిఁ బోవుట, మన జీవితస్వభావమును సంపూర్ణముగా మార్చుటే యోగముయొక్క మహదాశయము

మనఃప్రవాహము రెండు వైపులకుఁ బ్రవహించును మోక్షజ్ఞానములవైపునకుఁ బ్రసరించు నప్పటిది మంచిదనియు, నవివేకములోఁ

---

౧) ౨, ౩౦

౨) ౨, ౩౧

౩) ౧, ౧౪

౪) ౨, ౩౩

గూడిన నాడీసంధానములోని శక్తి ప్రవహించునపుడు పెద్దదనియుఁ దెలియఁ దగును ౧

కర్మలు బాహ్యాభ్యంతరభేదములని రెండు విధములు ఇవి మరల నాలుగు రకములు, కృష్ణకర్మలు, అనగా బాహ్యాభ్యంతర క్రూరకర్మలు, పరనింద, బాహ్యము, అశ్రద్ధ ఆంతరంగికము, శుక్లకర్మలు, వేద ధర్మవిహితములు, జ్ఞానశ్రద్ధాదులగు నివి మానసికములు, శుక్లకృష్ణ కర్మలు ఇవి బాహ్యకర్మలు, ఎంత మంచివైనను గొంతదోషము కలవి వైదికకర్మలుకూడఁ గొంత హింసతోఁగూడి యుండును అశుక్లాకృష్ణ కర్మలు ఇవి సర్వసంగత్యాగులగు జ్ఞానుల కర్మలు ౨ జ్ఞాని చేయునదే సర్వోత్తమకర్మ యగును.

౫ — శరీరశిక్షణము

చిత్తమున కెంత ప్రాముఖ్యమున్నదో దేహమునకు నంత ప్రాముఖ్య మున్నదని యోగతత్త్వము గుర్తించినది ఏకాగ్రత కాసనము భౌతిక సహాయ్యము నిచ్చును ౩ మనము పరుగెత్తుచునో, నిద్రించుచునో దేనిపై మనస్సు లగ్న మొనర్పఁజాలము మనము ధ్యాన మారంభించుటకు ముందు సముచితమగు నొక యాసనములోఁ గూర్చుండవలెను సులభము, సంతోషకరము, స్థిరమునైన యాసనము కావలెననిమాత్రమే పతంజలి చెప్పినాఁడు, పెక్కుతెఱఁగుల యాసనములఁగూర్చి భాష్యకారులు విపులముగా వర్ణించి చెప్పిరి ఒకపాదముపై నొకపాదము నడ్డముగాఁబెట్టుకొని కూర్చుండి, నాభిస్థానమున దృష్టిని కేంద్రీకరించుట వలన సృష్టియొక్క సూక్ష్మస్వరూపమును దెలిసికొన వచ్చునని భారతీయ తత్త్వజ్ఞ లూహించిరని భారతీయవిజ్ఞానమును విమర్శించుచు నిటీవల నొకవిమర్శకుఁడు చెప్పుటలో నాతఁ డనుకొన్నది యోగాసనములలో నొకటై యుండవచ్చును

---

౧) యో॥సూ॥ ౧,౧౨

౨) ౪ ౭

౩) భగవద్గీత॥ ౬,౧౧ ౨,౪౬-౪౭

ఎటులను ప్రవృత్తికి దేహమాధారము కావున్ను తేజ ద్వైతశక్తి కారకముగా నగును ఆహారవిషయములో వివేక మవసరమని చెప్పఁబడెను నరముల కుద్రేకము కలిగించి, కామాగ్నినిగాని నిద్రామాంద్యమునుగాని జనింపఁజేయు భోజనపానీయములను స్వీకరింపరాదని చెప్పఁబడెను జీవితముయొక్క శారీరక భోగములవలన హాత్మానందము పుంతగించును విజ్ఞానము, జీవితము, ధార్మికానుష్ఠానము మానవజీవిత లక్ష్యములని యంగీకరించినయెడల శరీరావసరములకు వానిముందు నీచస్థానమునే పొందఁగలెను యోగమునందలి యున్నతశ్రేణి ఘట్టములు విశేష శరీరక్లేశ సహిష్ణుతను గోరును ఉగ్రములగు సాధనలుచేసిన కొందఱు శరీరనులు ఏ బలముతప్పి పడిపోవు ప్రమాదము తటస్థించిన సందర్భములు గలవు. అందుచే శరీరమును ముందు సరియగు నిగ్రహములోనికి తేవలసియున్నది జరాదోషకముగాకుండ కార్శ్యమునొందు నవకాశములేకుండ, దేహమును స్వచ్ఛమగు పరిపూర్ణ సాధనము చేయుటయే హఠయోగాశయము

యోగము దేహమును నిగ్రహింపు మనును గాని నిర్మూలింపు మనదు కామలంపటత్వమును విడిచిపెట్టుట శరీరమును బలవంతముగా దండించి చంపుటకాదు క్రైస్తవ యూరపుదేశములందును, హిందూదేశమందుమగూడ నీరెంటికిని భేదము దెలియక దురభిప్రాయి పడిరి ౧ దేహమును సుశిక్షణాభ్యాసములచే సంశుద్ధ మొనర్చుటవలన సౌందర్య సౌకుమార్యములు, నిరుపమాన బలదార్ఢ్యములు లభించును

---

౧) పోల్సు యనో తన ఆత్మకథలో దష్టమ్యుఁగ భావించిల చిన్నతనము ఇట్లు వ్రాసినాడు "యోగవనమునో పితఁడు స్త్రీసుఖ, మద్రేక భావములు శక్తివాట నందులను గల్గియుండి, వానివలన ఓటి చివరకు దేవు నిజమెఱిగి, దేహనిగ్రహము చేయ నిశ్చయించి మనేకపద్ధతుల నవలంబించెను చలికాల రాత్రులందు బొట్టు చొక్కాయను, కొంత యురుకగొలుసును వాడెను గాని వానివలన దేహము కొట్టుకొనిపోయి రక్తము కాలువలు గట్టునటు చేయునని గ్రహించెను ప్రాప్యముగా నాతఁడొక లోపలి చొక్కాను దయారుచేయించెను దానిలో ప్రతిష్ఠాపన తోలుముక్కల నతికించి, దానికి నూటయేబది ఇనుపమేకుల నమర్చి, యదుపైగు సూదుల వానిమొనలను ఎత్తుగ శరీరంనమునుచోనికి గ్రుచ్చుకొనునట్లుగా కూర్పించెను ఈ చొక్కా దేహమునకు మిక్కిలి బిగువగునట్లు చేయించి, ముందువైపు ముడివేగించి, దేహమంతయుఁ దిరుగినట్లే

౧౦—ప్రాణాయామము

ప్రాణాయామమునకుఁ గొంత ప్రాముఖ్యమీయఁబడెను గాని, పతంజలి దానినిఁ గేవల మిచ్ఛాపూర్వకమని విడిచి పెట్టెను ౧ చిత్త ప్రసన్నత ధర్మానుష్ఠానముచేఁ గాని ప్రాణాయామముచేఁ గాని కొంత సమ్భవము ౨ అందుచే దాని యందు నమ్మకమున్నవారికి ప్రాణాయామ మంగీకరింపఁబడెను ప్రాణాయామము చిత్తమును ప్రసన్న మైనదిగాఁ జేయునని హఠయోగము దీని కున్నతస్థాన మిచ్చినది దీనివలన ఆశ్చర్య శక్తులు కొన్ని కలుగు ననియు నెంచఁబడెను క్రియావిధానమును నూపిరిపీల్చి విడుచు వ్యాయామము నేఁడు కూడ నారోగ్యప్రదమని తలఁపఁబడుచున్నది,౩ ఈ వ్యాయామ మధికముగాఁ జేయుటవలనఁ గొన్ని సమయములలో భావపరవశతయుఁ గలుగవచ్చును గేహాద ర్శనము లేనివారు ప్రాణాయామము నధికముగాఁ జేయుటవలనఁ బ్రమాదము

[illegible] ([illegible]) [illegible]

(౧ ౭)

౧) [illegible]

౨) [illegible]

౩) [illegible] యీ క్రిందివాక్యము [illegible] గూర్చి కొంత [illegible] మిక్కిలి [illegible] చిత్రముగాఁ [illegible] వ్యాయామమును చేయుటవలన నాకు [illegible] దుర్బల [illegible] వ్యాయామములు దినమునకు మూఁడుసారు [illegible] ప్రారంభించి, [illegible] నిమిషములవరకుఁ [illegible] " ([illegible] డిసెంబరు [illegible])

కలుగవచ్చును [illegible] యోగవిద్య రహస్యముగ [illegible] దర్యోను (1)

౧౧—ఇంద్రియనిగ్రహము

[illegible] యను [illegible] గుండనీటిని [illegible] ప్రశ్న నేసి, దానినట్లే కదపక విడిచిపెట్టినచో నదియే శుభ్రపడునని జ్ఞానే లగులుచెప్పినాఁడు. ఇంద్రియములను బాహ్యప్రవృత్తినుండి వెనుకకు మరలించి లోనికీడిసికొను ప్రత్యాహార మనునది నేటి మనస్తత్త్వశాస్త్రములో నింద్రియముల కరతర్వర్తిత్వము గూర్చుట యను Introversion పద్ధతికి సరిపడును. బాహ్యమునుండి వచ్చు సర్వప్రేరణములకు మనస్సును దృఢసంకల్పముతో మూసివేయవలెను. భగవద్గీత యిట్లు పలుకుచున్నది, "నిశ్చలముగానుండి తెలిసికొనుము" చంచలోద్రేకములను, వ్యర్థాలోచనములను, నిశ్చితసంకల్పముతోఁ బరిమి వేయుమని యీ శిక్షణము బోధించును. ప్రతి సాధకుఁడును దన హృదయములోనే యొక ధ్యానగుహను నిర్మించుకొని నిత్యమందు నివసింప నేర్చుకొనుచుండవలెను

యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహారములు యోగమునకు సహకార సూత్రములేకాని, యోగాంగములుకావు [illegible]

---

(1) [illegible] ప్రకరణ

(2) [illegible] (ప్లేటో)

(3) [illegible] తెలియఁజేయఁను

౧౨-ధ్యానము

భూలోక స్వర్గలోక సామ్రాజ్యములు వచ్చినని లెక్కగొనని
మానవ మానసముయొక్క అవిచ్ఛిన్న సంచార ప్రవృత్తినిజూచి, బాహ్య కర్మలమందియు నాంతరంగిక పరివర్తనములనుండియు మన చిత్తమును వెనుకకు మరలించుటవలననే సత్యసాక్షాత్కారమగునని గౌరాంగ తత్త్వ ముపదేశించుచున్నది ఒకచోఁ జిత్తమును గేంద్రీకరించుటే ధారణ యనఁబడును, అనగాఁ జిత్తస్థాయి సూక్ష్మాలు జీవితములో భావములు వచ్చి పోవుచుండును కాని నిలుకడకలిగియుండవు సహ గ్రమగు నేకాగ్రత యొక్క క్షణకాలము మాత్రమే నిలుచును ఇతర భావములచేఁ జలింపక యేకధారగానుండు భావమే ధ్యానమనఁబడును ధ్యానము సమాధిలో నంతమగును సమాధియందు 'నే' నను భావము పోవును, దేహమానసములు బాహ్యప్రేరణముల కన్నిటికి స్మృతిపొందిన వగును, ధ్యానవిషయ మెద్దైనను, సదొక్కటియే స్ఫురద్రూపముతోఁ బ్రకాశించును ఈ మూటి నొక విషయముపైఁ జొప్పించినపుడు దానిని సంయమమందురు ౧ బాహ్యవిషయములపైఁ గాని అంతరంగవిషయములపైఁ గాని యీ సంయమశక్తిని ప్రయోగించినచో నతీంద్రియశక్తులనఁగా మూసిన తలుపుల వెనుకనున్నది చూచుట, అదృశ్యమగుట, యితరుల భావములను గ్రహించుట, మున్నగునవి కలుగును సాధకుఁ డీ శక్తులచే నాకృష్టుఁడైనచోఁ దన లక్ష్యమును గోల్పోవు ప్రమాదమునకు గురియగును ఈ యాకర్షణములను నిరాకరించి, అతఁడు ముందుకుఁ బోవలెను ౨

౧౩-సమాధి

మోక్షముపొందుటకు ముందుఁబోవలసిన యుపస్థాంతరము పేరు సమాధియనఁబడును సమాధిమూలమున మోక్షముఁబొందుటే సరియగు విధానమని చెప్పు యోగము మోక్షమును సమాధియనియే నిర్వచనము

---

౧) ౩, ౪

౨) ౩,౫,౧

చేసెను యోగస్సమాధి (?) అదియొక తన్మయావస్థ, [illegible] బాహ్యప్రపంచసంబంధము తెగిపోవును యోగశిక్షణమున కిది కేవ పరమావధి ఏలన నిల దాత్మ కాలవశమై, పరివర్తనాత్మకమైన స్థితి నుండి, నిత్యము, పరిపూర్ణమునై నస్థితికి పోవును [illegible] సమాధిద్వార [illegible] పురుషుడు తన సహజస్థితిని దిరిగి పొందును సమాధికి వివిధ దశలున్నవి వీనిని సంప్రజ్ఞాతాసంప్రజ్ఞాతసమాధులందురు సంప్రజ్ఞాతసమాధిలో ధ్యానవిషయజ్ఞానము మనస్సు కలిగియుండును ఏస్థితియందు చిత్త మేకాగ్రతనొంది, యొక విశిష్టము, [illegible] నగు విషయమును స్ఫూర్తివంత మొనర్చి క్లేశములను గర్మబంధము లను నిర్మూలించి, సర్వచిత్తవృత్తులను నిగ్రహించుటే పరమలక్ష్య ముగాఁ గలదగునో యా స్థితియే సంప్రజ్ఞాతసమాధియనఁబడును.[3] ఇందు జ్ఞానికి జ్ఞేయమునకు నేకత్వము సిద్ధించును, జ్ఞానికి జ్ఞేయము తెలియును ఏలన, జ్ఞేయమే జ్ఞానియగును విజ్ఞానము విజ్ఞానవిష యము నొకటే ఈ యవస్థలో వితర్క విచారానందములు, సస్మితా భాసములు నుండును ఈ యేకాగ్రతారూపములకు విశిష్ట విషయ ములు గలవు సంప్రజ్ఞాతసమాధియొక్క వివిధగతారూపములకు వివిధ నామము లున్నవి, సవితర్క, సవిచార, సానంద, సాస్మితములు ఏవి మంచి దేది కాదు, ఏదియున్న దేది లేదు మున్నగువానినిగూర్చి

---

(1) యో॥ భా॥ ,[illegible]

(2) [illegible]

[illegible] వ్యక్తిత్వమునుగూర్చిన [illegible] నా పేరును నే [illegible] సంపూర్ణముగా [illegible] వారించి యద్భుతమై [illegible] ఆ యవస్థ [illegible] యత్యంతస్వచ్ఛము, నత్యంతనిశ్చయము, వాగతీత మునై [illegible] యీ యవస్థలో [illegible] యథార్థజీవితమంచును దెలిపింది ([illegible]) చూ॥ టెన్నిసన్ [illegible]

(3) యో॥ భా॥ [illegible]

(4) [illegible] కాలాలయు॥ చూ॥వా స్మృతి [illegible]

మనకు, మనసులోఁ దర్కమున్నంత కాలమును, ఏదోకొక విధమగు ఆనందము నహంకారము, నున్నంతకాలము మనది సంప్రజ్ఞాతసమాధి ఈ యానందానుభవము పోయి, యింక నున్నతస్థాయీభావములో లీనమైనపుడు ధర్మమేఘ మను స్థితివచ్చును, ఇం దాత్మకు పదార్థ సంబంధము పూర్తిగా నశించి, కర్మక్లేశ దాపు లేకుండఁబోవును వేదాంతము ననుసరించి యీ స్థితిలో భావములు పరిపూర్ణ స్వచ్ఛములై ప్రవహించును

అంతశ్శాంతి నార్జించినవానికి వస్తు సత్యస్వరూపమును గూర్చి యథార్థదృష్టి కలుగును వ్యాసుఁడు వచించిన విధమున, "బుద్ధియొక్క సత్త్వము ప్రకాశరూపము, అపవిత్రతాచ్ఛాదనము విచ్ఛేదమైనపుడు రజస్తమోరహితమై యా తేజఃప్రకాశము స్వచ్ఛమై ప్రసరించును నిర్విచారసమాధియం దీస్వచ్ఛత (వైశారద్యము) యుదయించును యోగి యీ యవస్థలో నొక దివ్యకాంతివలన నధ్యాత్మప్రసాదమును బొందును అచటి జ్ఞానము వ్యావహారికజ్ఞానము ననుసరింపదు, వస్తుస్వరూపజ్ఞాన మొక్క మెఱుపువలె మెఱయును"[1] ఈ సమాధిప్రజ్ఞ సత్యసంభరితమై యుండును[2] అందు లేశమాత్రదోషముండదు అనుమాన శబ్దప్రమాణములవలన లభించుజ్ఞానము భావమాత్రమనియు, నీ సమాధి ప్రజ్ఞ యథార్థవస్తుస్వరూపమనియు రెండింటికీగల భేదమును పతంజలి పేర్కొనియున్నాఁడు[3] విశేషార్థమే దీని విషయమైయున్నప్పుడు ప్రత్యక్ష ములతో దాని కత్యంత సన్నిహిత సంబంధము కలదు సమాధిప్రజ్ఞకు గోచరించిన విషయములు స్థూలదృష్టి కతీతములైన సూక్ష్మరూపములై యుండును[4] దీనినే పరం ప్రత్యక్ష మనిరి[5] కావున జ్ఞానవిషయము సూక్ష్మరూపమైనను, నాత్మకుఁ జెందినదైనను నేకాగ్రదృష్టికి మాత్రమే గోచరించును మన చర్మచక్షువులు మూసికొనినపు డది యాత్మదృష్టి యగును ఇట్టియాత్మదృష్టి లభించినపు డన్యభావములన్ని

1) యో॥ భా॥ [illegible]
2) [illegible] ప్రజ్ఞా ([illegible])
3) [illegible]
4) యో॥ [illegible]
5) యో॥ [illegible]

టిని ఒరిమివేసి, తిరిగి యుదయింపకుండఁ జేయును ౧ కాలత్రయాను
భవ సర్వస్వముతోఁగూడిన సర్వోత్తమ దివ్యదృష్టి మనకుఁ గలిగినపుడది
మనకుఁబరిపూర్ణ సర్వజ్ఞత్వమును బ్రసాదించును ౨ సమాధి యిట్లఁగా
నది యున్నంతకాలమునందు నేకాకృతిగల యనుభూతకాదు అది
యనేక మానసికావస్థా పరంపరలోఁగూడి క్రమముగానవి యక్లిష్టములై
తొలఁగిపోయి, పరవశతను సమకూర్చును అసంప్రజ్ఞాత సమాధియం
దేకాగ్రదృష్టికి విషయములేదు గతసంస్కారము లుండవచ్చును ౩.
సంప్రజ్ఞాత సమాధియందు ద్రష్టయు దృశ్యమును వేరై స్పష్టముగా
గుర్తింపఁబడును అసంప్రజ్ఞాత సమాధిలో నీ భేదము నశించును ౪

సబీజనిర్బీజసమాధి భేదము చెప్పఁబడినది వాచస్పతిననుసరించి
బీజమనఁగ, "జన్మాయుర్భోగము వివిధభోగము లను సవరోధములకు
సరిపోవు కర్మ వాసనాశయము" ౫ అది గలది సబీజము లేనిది

---

౧) ౧, ౫౦

౨) ౩ ౧

౩) ౧ ౧౮

౪) ఇచట నాత్మదేహ [illegible] ముల నతిక్రమించి, [illegible] అభించె [illegible] నెట్టి ద్రోహముండదనియు, [illegible] తెల్పి [illegible] దెలిసికొనుము (ప్లాటినస్, ఎన్నీడ్స్, [illegible]) [illegible] మనయందరిలోఁ గాలపరివర్తి [illegible] బాహ్యవస్తువులనుండి [illegible] లేని [illegible] కనుగొనవచ్చును ఈ యాత్మనాత్మ [illegible] వద్ధతవల్ల [illegible] [illegible] యాత్మదర్శన [illegible] ప్రత్యక్షద్రష్టి చే ద్రష్టదృశ్య [illegible] సంభవించును [illegible] బాహ్యప్రపంచ [illegible] దీనినిబట్టి కేవలము అనియాఖ్యాన [illegible] బేధనియు [illegible]

౫) [illegible]

నిర్బీజ సమాధియు నగును సర్వప్రకృతి వస్తువుల వలెనే చిత్తమున కును సత్త్వరజస్తమో గుణరూపము లున్నవి వ్యాసు ననుసరించి, "చిత్తముయొక్క సత్త్వలక్షణము కాంతి, అది రజస్తమములతోఁ గలిసినప్పుడు శక్తిని, ఇంద్రియ విషయములను గోరును, అది కేవల తమోవృత మైనపుడు, అధర్మము, నజ్ఞానము, తన ప్రభుత్వమును గుర్తించుటకు వలయు నిస్సంగత్వలోపము నుండును, అదియే విపర్యయకోశ నిర్ముక్తమైనపుడు సర్వమును గాంతిమయ మొనర్చును, మఱియు నది యీషన్మాత్ర రజోగుణకలిత మగుటచేఁ బుద్ధ్యజ్ఞాన నిస్సంగత్వ ప్రభుత్వములను లభింపఁ జేయును ఆ సత్త్వమే లేశమాత్ర రజోగుణ మైనను లేనిదైనపుడు, స్వరూప ప్రతిష్ఠితమై, సత్త్వపురుషాన్యతాఖ్యాతి మాత్ర మగుటచే ధర్మమేఘధ్యాన పరాయణ మగును అది ధర్మమేఘ మనుటకుఁ గారణమది మేఘమువలె నదస్సీమలలో శ్రేయస్సంపదను వర్షించును సర్వకర్మక్లేశముల కతీతుఁడై, యట్టి చిత్తముగల కర్త శాశ్వత సత్యసూర్యకాంతితో సుఖించుచుండును ధ్యానముచేయువారు దీని నుత్తమ ప్రజ్ఞావస్థ యందురు కాని చిచ్ఛక్తి పరివర్తి యగుటచే వస్తువులతో నైక్యము పొందదు అది వస్తువులను జూచును గాని యది నిస్సంగమై నిత్యమై వెలయును సత్త్వసారమైన వివేకఖ్యాతి దీనికి భిన్నమైనది" మనము పొందఁ దగిన యుత్తమజ్ఞాన మిదియేయైనను, దీనినిఁగూడ మనము విడిచి పోవలెను (1) 'అందుచే దీనితో విసిగి చిత్తము దీనినిఁగూడ నణఁచివేయును, ఆ స్థితిలో సంస్కారశక్తులుండును గొప్ప ప్రజ్ఞాశక్తుల నిచ్చు సబీజసమాధిని నిర్బీజసమాధికి మెట్టుగా నుపయోగించు కొనవలెను నిర్బీజసమాధిలో నెట్టి విషయజ్ఞానలేశము నుండదుగావున, దీనినే అసంప్రజ్ఞాత మనిరి." కొన్ని వాసన లున్నను వాని మూలములు నరికివేయఁబడినవి పరిపూర్ణమైన అసంప్రజ్ఞాత సమాధిలో సర్వసంస్కారములు సంపూర్ణనాశనమందు నని భోజుఁడు చెప్పినాఁడు (2) సంస్కారములుండునని వ్యాస వాచస్పతులు

---

(1) వ్యాసుఁడు పంచశిఖునుండి(?) యిట్లుదాహరించెను [illegible]
[illegible] దర్శన [illegible]

(2) [illegible]

భావించిరి ౧ కాని యవి మోక్షసిద్ధితో నశించును; అన్నియు నశించును గావున, నీ దివ్యప్రజ్ఞయు నడఁగిపోయినఁ గాని యోగి నిర్బీజసమాధినిఁ బొందఁడు ౨

మనము సమాధిఘట్టమును జేయునంత, ప్రకృతినుండి పురుషుని వివేకించు నభావాత్మకప్రయత్నమే యుండును. రెంటికి భేదము గుర్తించుట పూర్తియగుటతోఁ, బురుషుని స్వరూపము వ్యక్తమగును. ప్రకృతిసంబంధ భ్రాంతిలేని పురుషుని స్వస్వరూపవ్యక్తీకరణమే యుత్తమ సమాధి రూపము ఈ నిర్విచార సమాధియందు ద్రష్ట స్వస్వరూపములో నివసించును ౩ పురుషునకుఁ జిత్తవృత్తికి సంబంధమున్నదను భ్రాంతి లేశమాత్రమైనఁ గలుగుట కవకాశము నశించును ౪ చిత్తమొక తిరుగలివంటిదని యోగము భావించును మనమందు గోధుమ లుంచినచో, వానినే పిండిగఁ జేయును, మన మందేమియు నుంచకున్నచో నది తిరిగి తిరిగి, అరిగిపోయి యదృశ్యమగును చిత్తముయొక్క వృత్తులను మనము నిర్మూలించినచో దాని వ్యాపార మాగిపోయి, నిష్క్రియమగును అప్పుడు మన మెడతెగిపోలేని బాహ్యజగత్సంబంధ నినాదముల కతీతమైన ప్రశాంతియందుఁ బ్రవేశింతుము చిత్తము దిక్కులేనిదగును, పురుషుఁడు స్వస్థితిఁగాంచును నిశితమగు నేకాగ్రతవలన లభించు యోగావస్థ యిదియే దీనిని మనము వర్ణింపఁజాలము ఏలన వ్యాసుఁడు చెప్పినట్లు, "యోగము యోగమువలననే తెలియును, యోగమువలననే యోగము వ్యక్తమగును, ఎవఁడు యోగజిజ్ఞాస కలిగియుండునో యాతఁడే యోగమునం దెల్లప్పుడు విశ్రాంతిగాంచును ౫ కొలఁదిమందిమాత్రమే సమాధ్యవస్థను బొందఁగలరు ఆ కొలఁదిమందిలోఁ

---

౧) [illegible]

౨) [illegible] నిరోధ [illegible]

౩) [illegible]

౪) [illegible]

౫) యోగేన యోగో జ్ఞాతవ్యో యోగో యోగాత్ ప్రవర్తతే, యోऽప్రమత్తస్తు యోగేన యోగే రమతే చిరమ్ ([illegible])

జీరసమాధిలో నుండఁగలవారు లేరనియే చెప్పవచ్చును ఏలన జీవితావసరములు సమాధి భంగకారణములు అందువలననే దేహపాత మగువరకు మోక్షము సాధ్యము కాదని చెప్పుదురు

తన్మయావస్థలు తటస్థించుననుటలో సంశయము లేదు ఇట్టి "ఈశ్వరోన్మాదమే" మానవజాతికిఁ బరమ శ్రేయఃపరంపరలను బ్రసాదింపఁగల దివ్యశక్తి యని ప్లేటో చెప్పినాఁడు మహోన్నత సత్యస్ఫురణ లట్టి క్షణములలో లభించును హోరెబ్ కొండమీఁద మోజెస్ పరమేశ్వరుని "నేనున్నా" నను ప్రణవనాదమును వినెను "పవిత్రము, పవిత్ర" మను మాటలలో సత్యరహస్యమును ఈశైయ్ గ్రహించెను ఒకవీథి దృశ్యములో సెయింటుపీటర్, దేవుఁడు సర్వజనులకు, సర్వదేశములకు ప్రభువని కనిపెట్టెను తనకు జ్ఞానపరివర్తనము కలిగిన క్షణములో సెయింటుపాల్ సమాధిగతుఁడై యుండెనని చెప్పుదురు మధ్యమయుగమందలి యోగు లతీంద్రియదృశ్యములను ధ్వనులను విని యుండుట సర్వసామాన్యవిషయమై యున్నది. అభినవకవులలో వర్డ్స్వర్తు, టెన్నిసన్ సమాధ్యవస్థలను వర్ణించిరి ఈ యతీంద్రియదృశ్యములు, నాదములు సత్యపదార్థములై యున్న జిజ్ఞాసువున కవసర ముహూర్తములలో ధైర్యమిచ్చి సాయపడుటకు భగవంతుఁ డిచ్చునవే యని తలఁపవలెను అందువలన ఆస్తికులకుఁ దన్మయావస్థ దైవాస్తిత్వము నిరూపించును యోగ మిట్టిభావము నంగీకరింపదు ప్రతి జీవియు మూలమునందు దైవస్వరూపమే బాహ్యాభ్యంతర ప్రకృతి నిరోధమువలన నిదైవత్వ మావిష్కృతమగును ౧ అతీంద్రియ దృశ్య నినాదము లత్మశక్తి వ్యక్తీకరణము లని యోగభావము అవి యెంత వరకుఁ బ్రమాణము లనువిషయము హేతుజ్ఞానము నిర్ణయించును

౧౪ — మోక్షము

యోగము ననుసరించి మోక్ష మనఁగాఁ గైవల్యము లేక సంపూర్ణ స్వాతంత్ర్యము అదియొక శూన్యతకాదు, ప్రకృతి బంధములనుండి

౧) 'సెయింటుజోన్' కు బెర్నార్డుష వ్రాసిన విజ్ఞానవంతమైన ఉపోద్ఘాతమును చూడుఁడు

స్వేచ్ఛగన్న పురుషుని నిత్యజీవితము అది నిర్గుణావస్థ [illegible]
బడెను, ఏలన నట్టిస్థితిలోఁ బురుషునకెట్టి ప్రయోజనమును లేగ
పురుషుఁడు స్వస్వరూపమునొందినాఁడు ఇతర హిందూతత్త్వము
వలెనే, యోగమునందును వస్తురూప జ్ఞానశూన్యతయే తృషకుఁ
ణము అజ్ఞానఫలితమే దేహము, చిత్తము [illegible] నికిఁ బ్రాప్తి, భోగానుభ
దానివిషయము అవిద్యయున్నంతకాలము సంసారభారముక
అవిద్య వివేకఖ్యాతివలననే తొలఁగును [illegible] జ్ఞానసిద్ధితో నజ్ఞానభా
లన్నియు నదృశ్యమగును పురుషుఁడు శుద్ధుఁడై, చిత్తప్ర
కసంగుఁడై నిలచును గుణములు [illegible], యాత్మ [illegible]
గాంచును 3

సంగరాహిత్యము, స్వాతంత్ర్యము జీవలక్ష్యములు అ
మానవబంధుత్వములు, సాంఘికకుటుంబసంబంధములు దానికి
రేక మగుటచే, యోగము ధర్మరహితమని విమర్శింపఁబడెను వ
లోకమునకు సంబంధించు సర్వబంధనములను విచ్ఛేదమొనర్ప
యోగతత్త్వమునందు నీతి ధర్మములకుఁ దావులేదు [illegible]

1) పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవః కైవల్యం [illegible]
చిచ్ఛక్తేరితి (యో। సూ। ౪ ౩౪)

2) [illegible] ( ) దేహము [illegible] [illegible]యెనోయిది తె
గానఁ దిరిగి దాని నెఱుఁగ [illegible] లేదు (2) [illegible] నుండి విముక్తి పొందవలెనో
[illegible] హరించినది కావు [illegible] (3) [illegible]
ముక్తి ప్రత్యక్ష గోచరము (4) మోక్షో [illegible]
ఈ నాలుగును బాహ్యకార్య [illegible] తెలియఁజేయును [illegible]
[illegible] బుద్ధి [illegible] గుణ [illegible]

3) [illegible]

4) సహేతుక [illegible] చెప్పుచో యో[illegible]
లేదు [illegible] రామాత్మ[illegible] నే [illegible] గోచర [illegible]
మున్నగున [illegible] గోచరుల [illegible]
శక్తికిని సంబంధమును గూర్చుట యో[illegible]
అది బుద్ధి[illegible]ను బ్రదర్శించుచు [illegible] (నేఁటిరు [illegible]

నముల కిదివఱకుఁ బెక్కుసార్లు జవాబుచెప్పియున్నాము ధర్మమార్గ మొక్కటే మనలను బరిపూర్ణతకుఁ దోడ్కొనిపోవచ్చునుగాని, యోగము మనలను ధర్మాధర్మముల కతీతమైనస్థితికిఁ దీసికొనిపోవును అనేక కాలుష్యములచే నాచ్ఛాదింపఁబడిన ఆత్మయొక్క స్వస్వరూపము నెఱుఁగుటే మోక్షము ఆ కాలుష్యములను మనము సుశిక్షితప్రయత్నముచేఁ దొలఁగింపఁగలము తత్త్వజ్ఞానము మనల రక్షింపలేదని యితర హిందూ తత్త్వములకంటె యోగతత్త్వ మధికముగా నుగ్గడించినది మనకు నిజముగా నవసరమైనది తత్త్వజ్ఞాన నిశితవాదములు గావు, సంకల్పనిగ్రహము మన మాంతరంగిక కామోద్రేకములను జయింపవలెను ౧ ఆత్మరోగము నిర్మూలనముచేయు వైద్యుఁడే నిజమైన తత్త్వవేత్త, కామదాస్యములనుండి మనల నాతఁడు విడిపించును మానవులందరు యోగాభ్యాసమున కర్హులు కారని యోగతత్త్వము గ్రహించినది అభినవ మనస్తత్త్వశాస్త్రము లో 'బాహ్యదృక్కులు' (Extroverts) అను వారు కొందరున్నారు వీరికిఁ గర్మయోగము చెప్పఁబడెను తపస్సు, స్వాధ్యాయము, నీశ్వరప్రణిధానమును వా రభ్యసింపవచ్చును ౨ చిత్తమందుఁగల పూర్వకర్మఫలితములైన వాసనలతోఁగూడిన కాలుష్యములను భస్మమొనర్చునదే తపస్సు యోగము మన ప్రవృత్తిగల మనఃకోశములోపల నవ్యక్తరూపమున నింకొకకోశ మున్నదనియు దానియందుఁ గర్మసంస్కారరూపమున నుండు ననియు తపస్సు వానిని నశింపఁజేయు ననియుఁ జెప్పును ౩

---

౧) గుణములతో సంబంధములేని యాత్మ స్వస్వరూపజ్ఞానము నందిన దగుటచే ముక్తము శుద్ధము నైనది (గుణసంబంధాతీతః స్వరూపమాత్రజ్యోతిరమలః కేవలః పురుష ఇతి (యో॥ ౪ ౩౪)

౨) ...

౩) మనస్సుయొక్క ... జరుగున దంతయు తెలియనట్టి అంతర్మనః ప్రవృత్తుల వలననే యేర్పడును ... రోగములు, గ్రహావేశము మున్నగు వానిచే బాధపడు రోగుల విషయము యోగు లభ్యంతర మనోమందిరములోనున్న భావములను బయల్పఱిచి ... మనస్తత్త్వ విభాగ ... (PasychoAnalysis) జ్ఞాపకమునకుఁదెచ్చు ... రోగవిమోచన విద్యా ... దేశములో విశేషావృత్తి నందియున్నది

సమాధివలన శక్తిమంతుఁడైనయోగి త్రివిధమగు కర్మనున్మూలించును (౧) ప్రారబ్ధము, గతములోఁ జేయఁబడిన కర్మఫలములారంభ మగును (౨)సంచితము, గతకర్మల ఫలితములు భవిష్యత్తులో నెపుడో యనుభవించుటకై నిలువచేయఁబడి యున్నవి (౩) ఆగామి, ఈ జన్మములోఁ జేయఁబడి ఈ జన్మము లోఁ గాని, యింకొక భవిష్యజ్జన్మములోఁగాని ఫలితమునకు వచ్చునవి మూఁడవది దైవసేవచేఁగాని మానవసేవచేఁగాని పోవును పక్వమైన కర్మ లీ దేహములోనే యనుభవించి యోగిముందు జన్మలవరకుఁ బక్వముకాని కర్మలను రాఁబోవు జన్మాంతర దేహముల నన్నిటి నిపుడే సృజించుకొని యనుభవము పూర్తిచేసికొనఁగలఁడు అట్టి ప్రతిదేహమును కొక చిత్తముండును దానికి నిర్మాణచిత్త మనిపేరు నిర్మాణచిత్తసంయుక్తములైన నిర్మాణ దేహములు సహజదేహములనుండి భిన్నములై యుండుటెఱుఁగ నగును నిర్మాణచిత్త దేహములు పరిపూర్ణ క్రియావిధానము ననుసరించును యోగియొక్క ప్రజ్ఞ వీనిని నిగ్రహించి నడపును నిర్మాణమైన కృత్రిమదేహమునకొక గమ్యమున్నది నియమిత సంచిత కర్మభాగమును నాశన మొనర్పవలెను ఆ పని యైనంతనే, యోగి యా దేహాధిపత్యమును విడిచిపెట్టఁగ నావ్యక్తి హఠాన్మరణమొందును సహజ దేహ పద్ధతిలోవలెఁ గాక, నిర్మాణ చిత్తానుభవములకు వాసనలు మిగులవు ౧

౧౫—కర్మ

ఎంతకాల మవిద్యయుండునో బంధనాత్మకమైన సంసార మంతకాల ముండును కర్మసూత్రము యథార్థమనియు మన జీవితము దాని పరిమితి మున్నగున వన్నియుఁ గర్మ సూత్రమువలన నిర్ణయింపఁబడును ౨ మన పూర్వజన్మములు మనకు జ్ఞాపకముండవు గాని, వర్తమాన జన్మములోని లక్షణముల ననుసరించి, కొన్ని పూర్వ

---

౧) ౪, ౪, ౪ (౨) ౨, ౧౧

ఁన్న విశేషములను మన మూహింపవచ్చును ౧ ఈ లక్షణములన్నియు వానియొక్క హేతుఫలాశయాలంబనములు పోయినచో నదృశ్యము లగును వీనికి మూలకారణ మవిద్య, ఇతరానుబంధ కారణము లుండవచ్చును వర్తమానములోఁ బరిపక్వమునకువచ్చు సంకల్పము యొక్క రూపము ననుసరించియే ఫలస్వరూపముండును, సంస్కారము లన్నిటి కాధారము చిత్తము, ఆ సంస్కారములను బహిర్ముఖము లొనర్చునవే విషయములు ౨

౧౬—అతీంద్రియశక్తులు

జనసామాన్య ప్రచారములోనున్న వైచిత్ర్యప్రదర్శన విద్యయు మోక్షసాధనవిధానమును యోగములో సమ్మిశ్రితములైనవి యోగ సాధనకాలములోఁ గొన్ని యద్భుతశక్తులు కలుగునని పూర్వబౌద్ధ గ్రంథములు గుర్తించినవి కాని బుద్ధుఁడాశక్తులయందు భ్రాంతి పెట్టుకొనుటవలన మోక్షసాధనమున కవరోధము కలుగునని చెప్పియున్నాఁడు ఉగ్రతపస్సుచేసి అత్యద్భుతశక్తులను సంపాదించినవారి చరిత్రలను హిందూమత గ్రంథములు వర్ణించియున్నవి సమాధి ప్రాప్తికొఱకే యీ శక్తుల నన్నిటిని వినియోగించుట యోగపద్ధతి తుది మెట్టు చేరకున్నను క్రిందిసోపానములును విలువలేనివిగావు ఏ మెట్టు కా మెట్టే ఫలితము నిచ్చును ఆసనములవలన లభించు దేహ నిగ్రహమువలన శీతోష్ణములయెడ నుదాసీనభావమేర్పడును ౩ మనము దానిపై నేకాగ్రతను నిలిపినను దానినిగూర్చి మనకు సమగ్రమగు నంతర్జ్ఞానము లభించును అతీంద్రియవిషయ జ్ఞానమునకు సంయమము సాధనము సంయమమువలన మనము వస్తుమూలతత్త్వము నెఱిఁగి జ్ఞానకాంతిని దర్శింతుము మైత్రీ దయానందముల నిగ్రహముచే నీ శక్తులు వృద్ధిపొందును ౪ అతీంద్రియశక్తులగు దూరశ్రవణ దూరదర్శనములు సంయమ ఫలితములే ౫ మన అవయవములపై

౧) ౪ [illegible]   (౨) ౬ ౧౧
(౩) ౨,౪౮   (౪) [illegible]   (౫) [illegible]

మన మేకాగ్రతను నిలిపినచో పైశాచికబలము చేకూరును ౧ అవ్యక్త సంస్కారములుకూడ మనకు ప్రత్యక్షములై పూర్వజన్మ జ్ఞానము లభించును ౨ ఒకభావమునననుసరించి సంయమముచేఁ బరచిత్తజ్ఞానముకూడఁ గలుగును ౩ ప్రకృతిలోవలె నింద్రియ సాధన సంపత్తితో నిమిత్తము లేకుండ నొకని భావమును వేఱొకని కందఁజేయ వచ్చును సర్వవస్తువులయొక్క త్రివిధపరిణామము పై దృష్టి కేంద్రీకరించి కాలత్రయజ్ఞానము మనము ఆర్జింపవచ్చును ౪ యోగి తన దేహము నదృశ్య మొనర్పఁగలఁడు ౫ ద్వివిధకర్మనుగూర్చి (ప్రారబ్ధము, ఆగామి) సంయమమువలన యోగి తన మరణ కాలమును దెలిసికొనఁగలఁడు తత్తదుచిత సంయమమువలన యోగి, సూక్ష్మము, రహస్యము, అస్పష్టములగు విషయములను, సర్వజగత్ప్రదేశములను, ఖగోళమును, ధ్రువతారను, శరీరనిర్మాణ రహస్యమును గ్రహింపఁ గలఁడు పతంజలి ననుసరించి, యాత్మకును ప్రకృతికిని భేదము నెఱిఁగిన వాఁడు సర్వావస్థాజ్ఞానమును, సర్వజ్ఞత్వమును బొందును ౬ పూర్ణ జ్ఞానము లభించుటకుఁ బూర్వము, మనకు సత్యస్వరూపముయొక్క ఛాయలు గోచరించును దీనినే ప్రతిభ యందురు ౭

---

౧) ౩, ౨౫

౨) ౩, ౮

౩) ౩ ౧౯

౪) ౩, ౧౬

౫) గోరెస్ రచించినయుద్గ్రంథ మైదుభాగములు దైవ ప్రాకృత పైశాచిక యోగ యుక్తులుగా విభజింపఁబడెను దైవప్రకరణమందు దూరశ్రవణ దర్శనాఘ్రాణశక్తి యుగ్రతరఫలిత మగా సంభవించినట్లియు, నొకయోగి యదృశ్యుఁడగుశక్తిని వేరొకఁడు మూయఁబడిన ద్వారములనుండి ప్రవేశించు శక్తి మరొకఁడు వియత్తలమున నెగిరి శక్తి నెట్లు గాంచిరో యా కథలను వర్ణించెను (డీస్ ఇంట్ క్రిష్టియన్ మిస్టిసిజమ్, పు ౨౬ ౨౫)

౬) ౧౮

౭) ౩ ౩౬

ఈ యతీంద్రియ శక్తులు లభించినపుడవి పరిపూర్ణతా స్వరూపములే యని తోఁచినను, సమాధి కవరోధకములే ౧ ఇవి యాత్మ జీవితములో ననుబంధఫలితములు మన మోక్షయాత్రలో నీ శక్తులు మార్గమునందు గోచరించు పుష్పముల వంటివి, కాని యాత్రకు లక్ష్యమీ పుష్పసంగ్రహమే కాదని సత్యాన్వేషకుఁడు గ్రహించును ఈ శక్తులను నిరసించుటవలననే మోక్షము ప్రాప్తించును ౨ బనియన్ వ్రాసిన గాథలో యాత్రికులు స్వర్గధామమునకై బయలుదేఱి స్వర్గద్వారము నొద్దనే నరకమార్గమునకుఁ దోడ్కొనిపోవు వేరొక చిన్నిగుమ్మమును జూతురు యోగశక్తులచే విమోహితుఁడగు నాతఁడు వెనువెంటనే యధఃపతితుఁ డగును

యోగతత్త్వము ననుసరించి, యీ యతీంద్రియశక్తులు ప్రకృతి నియమ విరోధములు కావు ఇంద్రియగోచరమగు ప్రపంచమే సర్వప్రకృతియుఁ గాదు భౌతికప్రపంచనియమములకు వ్యతిరేకముగా గోచరించునవి బ్రహ్మాండములో నింకొక కోశములోని సూత్రములే

అవి యన్యోన్యసహకారులై వర్తించును భౌతికభిన్నమగు ప్రపంచమున కొక శాస్త్రము నియమములును గలవు, అఖండములైన యీ భౌతికమానసికశక్తులనుజూపి, లోకసంగచిత్తుల నున్నత జీవితాసక్తులనొనర్పఁ బ్రోత్సహించుట కుపయోగించి యుండవచ్చును అల్పబుద్ధులు మారుట కద్భుతసూచన లవసరములు

"జన్మముచేత కాని, యోషధులవలనఁగాని, మంత్రములవలనఁగాని, తపస్సమాధులవలనఁగాని యీ సిద్ధులు లభించును" ౩ గత జన్మములలో యోగ మభ్యసించిన వారీజన్మమునఁ బుట్టుకతోడనే యట్టి సిద్ధులను గలిగియుందురు కొలఁది శిక్షణమువలన నీ జన్మసిద్ధులు యోగు లగుదురు ఓషధులవలనను, మత్తుకలిగించు పదార్థములవలన ననుగూడ నొకప్పు డీ యోగశక్తులు గలుగును మత్తుమందులవలనఁ

౧) ౩ ౩౮

౨) ౪ ౫౦, ౫౧

౩) ౪౧

గలుగు నున్మాదావస్థకును, సమాధ్యవస్థకును భేదము సామాన్యులకుఁ దెలియదు సిద్ధులఁబొందు మార్గములలో నోషధీప్రక్రియఁగూడ నొకటి యని చెప్పెను కాని పతంజలియోగము దీని నంగీకరించి యుండ లేదు.౧ అనాగరకజాతులలో నభ్యాసములో నున్న యీ యోషధీ కృతోన్మాదములతో స్వేచ్ఛాయోగవిధానములు కలిసిపోయినవి మంత్రములు, తపోవాదులు కూడ నీ సిద్ధులను సాధించుటలో సాగుపడును౨ కాని సంయమమునకే ప్రాధాన్యమీయఁబడెను ఓషధులవలనను, మందులవలనను గలుగు దృశ్యములును, నరముల బలహీనతవలన లభించు విలక్షణ వైచిత్ర్యములును నిరసింపఁబడినవి కాని జనసామాన్య భావవిశ్వాసములతో సంపర్కమును బూర్తిగాఁ గోల్పోవ నిష్టములేని కారణముచే, దన తత్త్వమునకు నియముగాఁ జెందని యీ విధానములను యోగసూత్రము స్వీకరించి స్థానమొసఁగినది ఈ జనాభిప్రాయాదర భావమువలననే నికృష్టవిధానములకును, మహోన్నత యోగలక్ష్యములకును నీతత్త్వమునందు స్థానము గల్గెను వాతావరణమప్రయత్నముగాఁ జిన ప్రభావమును జూపును, అందుచే యోగము తానుద్భవించిన కాలమునందు ప్రాచుర్య మొందియున్న భావములనుగూడఁ బ్రదర్శించియున్నది కాని యీ విధానములు, కాలికములునగు విషయములను ముఖ్యములు, తత్త్వసమన్వితములునగు యోగాంగములమండి విడఁదీయుట సులభము ఈ మంత్రములను మంత్రముల నొకసారిమాత్రమే పేర్కొని, తిరిగి వానిని యోగసూత్రము స్మరింప లేదు, అనఁగాఁ బ్రాకృతజనవిశ్వాసముల కవసరములగు నీ యద్భుత ప్రదర్శనములకుఁ దాత్త్వికదృష్టిలో నెట్టి విలువయు లేదని యోగసూత్ర నిశ్చయభావము

౧) నైట్రస్ ఆక్సైడ్ [illegible] ప్రేరేపించిన [illegible] విలియమ్ జేమ్సు ననుసరించి సురాపానము చేసిన వ్యక్తి [illegible] దృష్టిగలవాఁ డగును [illegible] (వెరైటీస్ ఆఫ్ రెలిజియస్ ఎక్స్పీరియన్సు, పు [illegible])

౨) [illegible] నూతనవిజ్ఞానము [illegible] లేక [illegible] రిపోర్టును

౧౨—భగవంతుఁడు

యోగమునకు సహకరించు వానిలో దైవభక్తి యొకటని పతంజలి చెప్పెనుగదా ౧ దేవుఁడు ధ్యానవిషయుమే కాకుండ, మోక్షమునకుఁగల ప్రతిబంధకములను దొలఁగించి సాయపడునని యుఁ జెప్పఁబడెను. ఆస్తిక్యము పాతంజలితత్త్వమున కవినాభావమైన యంగముకాదు. ఆస్తిక్యమున కవసరములగు జ్ఞానవిషయములనుగూర్చి పరిశ్రమింపక, యోగాభ్యాసమునకు దేవుఁ డుపకరించును గావునఁ బతంజలి దేవు నంగీకరించెను. దైవాస్తిత్వమునుగూర్చి వ్యాసుఁడొక శాస్త్రవాదమును జూపినాఁడు ౨. దేవుఁడు ప్రకృష్టసత్త్వుఁడు, 'పరమేశ్వరుని మహిమకుఁ గుల్యమైనట్టి కాని, యతిశయమైనట్టిదిగాని శక్తివేరొకటిలేదు. ఏలన, నేది దైవమహిమ నతిశయించునదిగాఁ గన్పట్టునో అది దైవమహిమనే నిరూపించును. మహిమయొక్క పరిపూర్ణస్వరూపియే యీశ్వరుఁడు". లేక యీశ్వరమహిమతో సమానమైనది యున్నదా? "ఏలన సమానులగు నిరువురొక వస్తువునుగోరి, యందొకఁడు "యిది నూత్నమైనది", నింకొకఁడు "ఇది పురాతనమైనది" యుఁ బలికినపు డందొకఁ డింకొకని జయించి, రెండవవాఁడు పరాభూతుఁడై మొదటివానియొద్ద నల్పుఁడగును. ఇరువురు సమానులొకే వస్తువు నేక కాలమందుఁ బొందఁజాలరు. ఏలన, నది స్వీయవిరుద్ధవిషయము. అందువలన నెవని యందున్న ప్రకృష్టమహిమతో సమానముగాని, యధికముగాని యగునది చేరెప్పటను లేదో, అట్టివాఁడే యీశ్వరుఁడని మేము సమర్థించుచున్నాము" ౩. ప్రమోన్నత దశాసూత్రమున నుత్కృష్టతమస్థితి యొకటుండవలెను. ఆ సూత్రము ననుసరించి పతంజలి దేవుని సర్వజ్ఞతను నిరూపించినాఁడు. అధికాధికతరము లున్నప్పు డధికతమమైనదియు నుండవలెను. మహిమలో భిన్నసోపానముల కవకాశమున్నప్పుడు తుదిమెట్టు నుండవలెను. సర్వజ్ఞతేమలో నిట్టి సోపానశ్రేణి

---

౧) ౧.౨౩

౨) యో॥ ౧॥ ౨౪

౩) యో॥ ౧॥ ౨౫

గలదు శుద్ధసత్త్వరూపము నాచ్ఛాదించు జడపదార్థ రూపమైన తమః
పరిమాణమునుబట్టి యీ సోపానక్రమముండును సర్వజ్ఞతాబీజము పరి
పూర్ణముగా నిరాచ్ఛాదితమై సత్త్వసిద్ధిని గాంచినపు డీశ్వరసర్వజ్ఞత్వము
ఫలితమగును "అతనిలో సర్వజ్ఞతాబీజము పరిపూర్ణత గాంచును"[1]
అంధప్రాయమైన జడ ప్రకృతి మానవులు స్వస్వకర్మానుగుణఫలితమ ను
ననుభవించు ప్రపంచక్రమ సురస్యములకు హేతువు కాఁజాలదు.
ప్రకృతిపరిణామమును నడపువాఁడు పరమేశ్వరుఁడు పురుషార్థ ప్రయో
జనముల కనుగుణముగఁ బ్రకృతివికాస ముండవలెనని యాతని మహా
దాశమై యుండును. కాని దేవుఁడు ప్రపంచమును సృజించలేదు, ఏలన
ననంతగయాసముద్రుఁడగు దేవుఁడు దుఃఖనిలయమగు నీ లోకకర్త
కాఁజాలడు శ్రుతి ఈశ్వరాస్తిత్వమును సాధింప యత్నించును గాని,
యీ ప్రయత్నము శాఖాచంక్రమణవాదము, ఏలన నది వేదములు
ప్రమాణమగుట కీశ్వరకల్పితము అగుటయే యని వాదించును అవి
చెప్పువిషయములు సత్యాంశము[2]లకు సరిపడును కావున వేద
ములు ప్రమాణములని చెప్పఁబడెను వేదప్రామాణ్యమును సాంఖ్య
మంగీకరించెను, గాని దానిని సమర్థింప యత్నింపలేదు వేద మూల
కర్త వీశ్వరుఁడని చెప్పి యోగము సమర్థింప యత్నించినది

పతంజలి భావములో ఈశ్వరుఁడెట్టివాఁడో చెప్పుట సులభసాధ్యము
కాదు కర్మసూత్రమున కతీతుఁడును[3] లోక కాలుష్యము అంటనివాఁడును
నగు విశిష్టపురుషుఁ డీశ్వరుఁడు ప్రపంచసంబంధ బంధరహితుఁడై లోక
జీవు లనుభవించుచున్న దుఃఖభారమువలన సంగము లేనివాఁడై పుణ్య
పాపాతీతుఁడై యప్రమేయానందము ననుభవించును అతఁడు సర్వ
జ్ఞుఁడు సనాతన మహర్షిగురువరేణ్యుఁడును జ్ఞాన మోక్షములకొఱకుఁ
బరితపించు జీవులకు దేవుఁడు సాయపడవలసినయెడల నాతఁడున గొంత
వఱకు సంసారగతుఁడు కావలసివచ్చును అందుచే పతంజలి దేవునొక

---

౧) తత్ర నిరతిశయమ్, సర్వజ్ఞబీజమ్ (౧-౨౫) పతంజలి [illegible] యో॥ [illegible]
యో॥ వార్త్తిక [illegible]

౨) తత్త్వవైశారదీ॥ ౧-౨

౩) ౧-౨౪

జ్ఞానోపదేశికుడుఁ జేసెను. ప్లేటో మొదలు నేఁటివరకుఁగల జ్ఞానులలో దేవుఁడొక జ్ఞానాచార్యునిగాఁ బ్రతిఫలించియున్నాఁడు. అతఁడు కాలాతీతుఁడు ౧ దయాస్వరూపుఁడు. ఆతని కెట్టి కామములు లేవు గాని సంసారతప్తులగు జీవులయం దవ్యాజప్రేమతోఁ బ్రతి యుగారంభమునందును శ్రుతిప్రవచనము చేయుచుండును. రజస్తమోగుణవిరహితమై పరిశుద్ధమైన యాతని సత్త్వగుణము స్వవశమై యాత్మాభివ్యక్తికిఁ దోడ్పడును ౨ దేవుఁడు నిత్యముక్త స్వభావుఁడగుటచే, నెకప్పుడు బద్ధుఁడై యిపుడు ముక్తినొందిన జీవుఁడుకాని, భావిదశలోఁ దిరిగి బద్ధుఁడుకావలయు ప్రకృతిలయులుగాని యాతనితో సములుగారు. ముక్తజీవులకుఁ బ్రపంచముతో నెట్టిసంబంధము నుండదు, దేవుని కెల్లకాలములందు లోకసంబంధమున్నది. పదార్థముయొక్క అతిశుద్ధమగు వ్యాపమగు సత్త్వగుణముతో దేవునికెన్నఁడు ఎప్పేదము కాని నిత్యసంబంధమున్న దనియు నందుచే నాతని కఖండశక్తి జ్ఞానశ్రీ ఎప్పంపు నిత్యమై యుండు ననియు నూహింపఁబడెను. ఆతఁడు కృపాపరతంత్రుఁడై, సత్త్వగుణము నాశ్రయించి, ఆ ప్రపంచమునఁ బ్రవేశించును. ఆతఁడుకోరి క్లేశవశులైన జీవులనిమిత్తమట్లు చేయును గాన నాతనిఁగల్మసూత్రము బంధించదు. ప్రళయకాలమునందుఁ బ్రకృతి అవ్యక్తరూపములోనికిఁ బోయినపుడు భగవంతుఁడు తానుధరించిన రూపమును గూడ విడిచిపెట్టి, పునస్సృష్టియైన వెనుక మరల ధరించును. రాత్రివేళ నొకవ్యక్తి నుఱునాఁడుదయమున నిన్ని గంటలకు మేల్కొనవలెనని నిశ్చయించి, తన సంకల్ప సంస్కారబలముచే నట్లే నియతకాలమున మేల్కొనునట్లు ప్రకృతి నూత్నపరిణామ మారంభమై, నూత్నజీవ ముదయించునపు డీశ్వరుఁడు తాను దిరిగి జనపూర్వదేశిక రూపమును ధరింపవలయునని నిశ్చయించి యట్లే చేయును. ప్రణవశబ్దమగు 'ఓం' యీశ్వరుని చిహ్నము. ప్రణవము ను ధ్యానించు నాతఁడు దైవసాక్షాత్కారసిద్ధి నొందును ౩

౧) ౧, ౨౫ ౨౬

౨) యోగభాష్య ౧, ౨౪

౩) ౧, ౨౭

యోగతత్త్వములోని సగుణద్వైతభావ మితరభావములంత ప్రధానముగు సామరస్యమును గలిగి యుండలేదు. మానవుఁడు పొందవలసిన పరమావధి పరమేశ్వరునితో నైక్యానుసంధానము కాదు, ప్రకృతినుండి పురుషుఁడు పూర్తిగా విడివడుటయే. భగవంతుఁ డొక పురుష విశేష మూర్తియే కాని సృష్టికర్తయుఁ బోషకుఁడును గాఁడు. మనుజుల కర్మల కాతఁడు శిక్షించుటకాని కటాక్షించుటగాని చేయఁడు. ఆతఁడు రంగములోని కేతెంచినపు డాతని కేదోయొక కార్యక్రమముండవలెను. ఆతఁడు తనకు భక్తులైన వారి యభ్యుదయమున కవరోధములను దొలఁగించి సాయపడును. ప్రణిధానముచే మనకీశ్వరకృప లభించును. మోక్షసిద్ధి కీశ్వరుఁడు సహాయభూతుఁడగును గాని, యాతఁడే మోక్షము నొసఁగఁడు. అట్టి యీశ్వరభావము నిజముగా సంతృప్తినొసఁగఁజాలదు.[1] ప్రజాభిప్రాయమున కనుకూలముగా నుండుమద్దేశముతో నీశ్వరుని కల్పించి యోగతత్త్వము పోషించినది. ఈ జగత్తును గూర్చిన సాంఖ్యసిద్ధాంతమును, యోగశిక్షణవిధానమును జనబాహుళ్యమునకు బోధించుట కుద్దేశించి, ప్రజలలో వ్యాపించియున్న యాస్తికభావములను తృప్తిచేయకూడదను ప్రచారముచేయుట కష్టసాధ్యమని తలఁచియుండవచ్చును. అనంతర యోగతత్త్వమునందు మానవహృదయసామాన్యములగు నాశయములకుఁ బ్రాధాన్య మధికమై, యీశ్వరునికిఁ జిత్తములోఁ బ్రముఖముగాఁ గేంద్రస్థాన మీయఁబడెను. ఈశ్వరాస్తిక్య యాథార్థ్యము మానవుని విశుద్ధహృదయమునఁ బ్రకాశించినది. మానవునాత్మానుభవమే యీశ్వరుఁ డున్నాఁడనుటకు సాక్షి. ఆత్మతోఁ బరమాత్మ సంభాషించును. సత్యము నన్వేషించువారు తమహృదయములలో నీశ్వరు

---

1) యో॥ శంకరభాష్యము ౧-౨౪ [illegible]

ప్రపోల్చ్ గార్బె యోగతత్త్వముయొక్క స్వరూపమును [illegible] యుంచినది. సగుణద్వైతభావము [illegible] జేర్చుటలో పతంజలివిరచితమైన యోగసూత్రములని [illegible] సమన్వయసిద్ధిలేకుండఁ జేర్చఁబడెను (యో॥సూ॥ ౧,౨౩-౨౯) సగుణద్వైతము జెప్పును. ఇవి గ్రంథమునందలి యితరభాగములతో [illegible] యుండవు సరికదా, వాని మూలాధారములను ఖండించుచున్నవి.

(ఫిలాసఫీ ఆఫ్ ఏన్షెంట్ ఇండియా పు ౧౯)

వాణీనినాదమును విందురు. కఠోరములగు శరీరక్లేశములతోడను, నైతికప్రమాదములతోడను గూడియున్న కఠినమగు యోగశిక్షణమునకు సహకారియు మార్గదర్శకుఁడు, అజ్ఞానదుఃఖములనుండి రక్షకుఁడు, జ్ఞానోపదేష్టయు, సుత్సాహప్రదాతయునగు నీశ్వరుఁ డవంతము అనతికాలములోనే, మానవలక్ష్యమున కీశ్వరుఁడు కేంద్రస్థానమునాక్రమించెను. యోగమునందలి యిట్టి ద్వైతాస్తిత్వమును విడిచి, భగవద్గీతలో స్వచ్ఛమైనదైవభక్తి బోధింపఁబడెను. సమాధియందాత్మ యీశ్వరుని దర్శించి స్వవశ మొనర్చుకొనును. ఇంద్రియ మానసికవిషయము లన్నిటినుండి యాత్మను వేరుచేసి, కామతృష్ణాదుల నరికట్టి, యహంకారమును నిర్జించి మనము పరమేశ్వరునితోఁ బునస్సంధానమును బొందుదుము. విజ్ఞానభిక్షువు చెప్పినాఁడు, "మనముచేయు సర్వవిధధ్యానములలో ఈశ్వరజ్ఞాన ముత్తమమైనది"౧

౧౮ — ఉపసంహారము

ప్రాక్పశ్చిమ ఖండములలో నభినవమానవుని దృష్టికియోగ ముపదేశించు మోక్షసాధన విధానమంతయు నాత్మ వశీకరణతంత్రముగనే గోచరించును. తీవ్రములగు నేకాంతధ్యానములు ఆసన ప్రాణాయామాది శరీరవ్యాయామములు, మానవ మానసముల కొకవిశిష్టమార్గమును బట్టునట్లుచేయును. ఇట్టిపద్ధతులే యోగమార్గమను నజ్ఞానము, తరువాత వ్యాపించిన తాంత్రిక రుత్సితాచారముల వలనను, పతంజలియోగమునకపార్థములను గల్పించిన కొందరున్మాదయోగుల మూఢాభ్యాసముల వలనను సంభవించినది. పతంజలియోగము మూలరూపములో నిట్టిదోషములు లేనిదే. మనము స్వప్నమందైన నూహింపని యనంతశక్తులు మనలో నిమిడియున్నవని పతంజలియోగము చెప్పును. మనలో నిగూఢముగ నిద్రాణములైయున్న యీ శక్తుల నావిష్కరించుటకు సాధనోపాయముల నది చూపును. దేహ చిత్తాత్మసంశుద్ధివలనఁ బరంజ్యోతిని దర్శించుట కవకాశమును గల్పించునదే యోగశిక్షణము.౨ చిత్త

---

౧) యోగసార సంగ్రహము

౨) స్త్రీయొకతె తన [illegible] నిచ్చుటకు [illegible] సిద్ధురాలగునట్లు నీవును [illegible] చెప్పినాఁ (ఉపాయ [illegible])

స్వభావముపై మానవజీవిత మాధారపడియున్నది. కావున చిత్తనిగ్రహముచే మన స్వభావమును మార్చుకొను మార్గము మన హస్తగతమై యున్నది. భక్తి సంయమములచే, మనము సర్వదోషవిముక్తులము కాగలము. ౧ మానవదృష్టి పరిమితి, జగత్పరిమాణ పరిమితికాదు. మన యింద్రియముల కగోచరములగు ప్రపంచము లున్నవి, పశువర్గముతో పాటు మనకును గలవానికంటె వేరింద్రియములు నున్నవి, జడశక్తులేకాక యితరశక్తులును గలవు. మన కత్యంత విశ్వాసమున్న చో ప్రకృత్యతీత ప్రపంచము ప్రకృతిసిద్ధ ప్రపంచమే యగును. మనలో నధికసంఖ్యాకులు నగను నేత్రములు విప్పరయే, మందమతులై, తాపత్రయ భారహృదయులై జీవితమును గడపుచున్నారు. వివేకదృష్టి గల కొలదిమంది యైనను, మేల్కాంచిన వెంటనే తిరిగి నిద్రావశులగుచున్నారు. ఏకాంతవాసములలో ప్రశాంతమనస్కులమై, మనలో నంతర్నిహితములై యున్న యాత్మశక్తులను దర్శించి, క్షణికములైన మనకు గోచరించు జ్ఞానకిరణములను నిలుపుకొని, సుస్థిరకాంతిపుంజమై, మన యంధకార జీవితమునంతను ప్రకాశవంతము జేయునట్లు చేసికొనుమని సనాతనులగు నీజ్ఞానులు మన కుపదేశించినారని తెలిసికొనుట మంచిది.

ఉదాహృత గ్రంథములు

౧ దాసుగుప్త: యోగా ఈజ్ ఫిలాసఫీ అండ్ రెలిజియన్

౨ వ్యాసభాష్య వాచస్పతి టీకాసహిత పతంజలియోగసూత్రము

౩ రాజేంద్రలాల్ మైత్రా, భోజభాష్యసహితయోగసూత్రములు

౪ వుడ్సు, పతంజలియోగతత్త్వము హార్వర్డు ఓరియంటల్ సీరీస్ ౧౭

---

౧) వెబ్బ శాస్త్రి యను నొక విప్రగ్రంథములో యిట్లు కూయ్ ఇట్లు వ్రాసెను నీవు కోరినదానిని నీవు పొందగలవని దృఢముగా విశ్వసింపుము. అది సహేతుకమైనదే దవ్యక్త లభించి తీరును సంశయము మాత్రము ఫలితము నాస్తి

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

షష్ఠాధ్యాయము

పూర్వమీమాంస

౧ — ఉపోద్ఘాతము

చారిత్రకముగా నైనను గాకున్నను వైజ్ఞానికముగా నుత్తర మీమాంసకుఁ బూర్వతరమైనది గావున దీనికిఁ బూర్వమీమాంస యని పేరు కలిగినది. వస్తుసత్త్వజ్ఞాన ముత్తరమీమాంసా విషయమైనట్లే, కర్మ పూర్వమీమాంసా ప్రధానవిషయము. ఉపనిషత్తులు గాక, వేదమంతయు ధర్మము లేక విధివత్కర్మను గూర్చి చెప్పును. అట్టి కర్మలలో ముఖ్యములైనవి యజ్ఞములు. సామాన్యముగా వేదోక్త కర్మాచరణము జ్ఞానసంపాదనమునకుఁ బూర్వరంగము. జ్ఞానకర్మలు పరస్పర విరోధములని చాటిన శంకరుఁడును, ఈజన్మములోఁగాని గతజన్మములోఁగాని చేసిన సత్కర్మఫలమనే, సత్యాన్వేషణాసక్తి కలుగునని చెప్పియున్నాఁడు.

మీమాంసకారంభ బీజములు వేదములలోనే గలవు. కర్మను గూర్చియు సిద్ధాంతములఁ గూర్చియు నియమములను గూర్చియు చర్చించుట, సంశయించుట యనునర్థములో మీమాంసశబ్దము వేదములలో నుపయోగింపఁబడినది. సక్రమయజ్ఞ కర్మాచరణము వేదవాక్యార్థ నిర్ణయములపై నాధారపడినది. సంశయవిషయములను విశదీకరించుటకై విపులీకరణ మవసరమైనది. ఈ నియమ వైపుల్యమువలన యజ్ఞమెట్లు చేయవలెనో సుబోధమైనది. తటస్థించిన సమస్యల కాయాసందర్భములలో నిశ్చితార్థములను చర్చించి నిర్ణయించిరి. ఈ నిర్ణయములు బ్రాహ్మణములలో విరివిగా గోచరించును. బ్రాహ్మణము లిచ్చిన యీ నిర్ణయ

వివరములకుఁ బొందికలేక యితరసహాయములేనిదే యస్పష్టములు నసంపూర్ణములునై బోధపడవు. నాఁడే యితర సాహాయ్యము వ్యాఖ్యాన మున్న సంప్రదాయమే కర్మ నిర్వహణమునకు వేదోక్తవాక్యములు, శిష్టాచారమును గలిసి చిరకాల ముపయోగించినవి. భిన్న వైదికశాఖ లేర్పడినప్పుడు, చిరకాలమునుండి యవిచ్ఛిన్నముగా వచ్చుచున్న సంప్రదాయగ్రంథములే ప్రమాణములుగ గౌరవింపఁబడుచుండెడివి. బౌద్ధమతోదయమాతో వైదిక ధర్మానుయాయులు తమ మతము నంతయుఁ బునఃపరిశీలన మొనర్చి, దాని సత్యమును సహేతుకమని పునఃప్రతిష్ఠాపన మొనర్చుటకై సూత్రీకరింపవలసి వచ్చినది. మీమాంసా నియమముల నొక పద్ధతిలోనికిఁ దెచ్చి, సూత్రరచనముచే వానిని సమర్థించుటకు జైమిని యత్నించెను.

పూర్వమీమాంసకు ధర్మజిజ్ఞాసయే ప్రధానకర్తవ్యము. దీని లక్ష్యము సిద్ధాంతమునందుకంటె ననుష్ఠానమునందే విశేషముగానుండు నందుగాననగు తాత్త్వికప్రసంగములు కర్మకాండ కనుబంధములై యున్నవి. ధర్మసంపాదకుఁడును, దేహముకలిగి కర్మఫలములను ననుభవించు నొకనిత్యమగు నాత్మయున్నదని నిశ్చయింపఁబడును. విధిచోదితకర్మలు, వానివలనఁగలుగు ఫలితములు వేదములు ప్రకటించి యున్నవి. ఈ ధర్మరూపమైన కర్మానుష్ఠానమునకును, వైదికకర్మలకు శుభప్రదములై సఫలితములు నిచ్చు సామర్థ్యమునకును సనాతనవేదమే ప్రమాణము, వేఱొకప్రమాణ మవసరము లేదు. కాని వేదప్రామాణ్యము నితరులు న్యూనపఱచునపుడు, మనకు ముఖ్యముగా వేదోక్తకర్మ ఫలము ప్రత్యక్ష విషయముకానప్పుడు, కేవల వేదప్రామాణ్యమే మాకు శరణ్యమను పిడివాదము తృప్తికరము కాఁజాలదు. అందుచే దైవ సంబంధములు, తాత్త్వికములు నగు విపులవాదములు చర్చలు బయల్వెడలినవి. ఉత్కృష్టధర్మ మంతయుఁ గర్మపరముగా నున్నదను కేంద్ర సత్య మంగీకరింపఁ బడినపుడు, మీమాంస, యితరులెట్టి తాత్త్వికభావములను ప్రకటించినను వానికి స్వాగత మిచ్చును. ఇట్టి తత్త్వికభావ సమన్వయములోపముండుటచేతనే, భిన్నశాఖల వారందఱును ధర్మమే యుత్తమలక్ష్య మని యంగీకరించియు, భిన్నార్థనిర్ణయములను ప్రక

టించిరి వేదప్రామాణ్యమును నిరసించు బౌద్ధులకును, గర్మలకంటె జ్ఞానమేశ్రేష్ఠతరమని వాదించు జ్ఞానవాదులకును సమాధానముగా, వేద మమోఘ ప్రమాణమని వక్కాణించి దానియౌచిత్యమును మీమాంస సుస్థాపిత మొనర్చును మీమాంస ప్రత్యక్షముగా బహుదేవతారాధన పరమును, పరోక్షముగా నాస్తికమునై యున్నది బౌద్ధులకు వ్యతిరేక ముగా నది ప్రపంచవాస్తవికత నంగీకరించును.

హిందూమతమున కీ పూర్వమీమాంస చాలముఖ్యమైనది హిందు వుల నిత్యజీవిత నియమములను వ్యక్తపఱచు, మతగ్రంథములకు మీమాంసాసూత్రముల ననుసరించి యర్థనిర్ణయము చేయవలసియుం డును. ప్రస్తుత హిందూన్యాయము కొంతవరకు మీమాంసాతత్త్వముపై నాధారపడియున్నది

౨ — కాలము — సారస్వతము.

సర్వసామాన్యనియమముల నది సూత్రీకరించెను గావున జైమిని మీమాంసాసూత్రమునకుఁ బూర్వ వేదార్థవివరణచరిత్రము గలదని స్పష్ట మగుచున్నది వివిధయజ్ఞములు, వానిప్రయోజనములు, అపూర్వ సిద్ధాంతము, గొన్ని యితర తాత్త్వికవిషయములు నందు వర్ణింపఁ బడెను ఇది ద్వాదశాధ్యాయసమన్వితము. ఇందు మొదటిది జ్ఞాన ప్రమాణములను గూర్చియు వేదప్రామాణ్యములనుగూర్చియుఁ జర్చిం చుటచే నిది తాత్త్వికముగా విలువగలదై యున్నది జైమినివేదముల ప్రత్యంశమును సమర్థింపయత్నించెను అతనిచే రచింపఁబడిన దేవతా కాండ లేక సంకర్షణకాండ పూర్వమీమాంసకుఁ జెందినది; ఏలన, నది వేదప్రోక్తమైన యుపాసననుగూర్చి ప్రసంగించును

న్యాయయోగసూత్ర పరిచయముగల జైమినిగ్రంథము క్రీ॥పూ॥ ౪-వ శతాబ్దమునకుఁ జెందుననియు, నదియే దీని యత్యంత ప్రాచీన

కాలమనియుఁ జెప్పనగును ౧ దీనికి శబరవిరచితమైనదే ముఖ్యమగు భాష్యము శబరునికాల మించు మించుగా క్రీ॥పూ॥ ౧-వ శతాబ్దము-౨ శబరునికిఁబూర్వమే భాష్యములను రచించినవారు భర్తృమిత్రుఁడు ౩ భవదాసుఁడు ౪. హరి ౫. ఉపవర్షుఁడు ౬ మున్నగువారు, కాని వారి

---

౧) మీ॥ సూ॥ బౌద్ధసిద్ధాంతములను ఖండించునను కుమారిలుని భావమును మన మంగీకరించుచో (చూ॥ శ్లో॥ వా॥ ౧-౩, ౫౬) బౌద్ధమతారంభమునకు వెనువెంటనే మీ॥ సూ॥ రచన జరిగెనని చెప్పవలెను మఱియు జైమినీయశ్రుతి రెట్టి ప్రశంసయును లేని కారణమున నేదియు నిశ్చయింపఁజాలము జైమినిగ్రంథ మైదు స్థలములలో బాదరాయణునిఁ బేర్కొనుటచే (౧,౧,౫ ౫-౨,౧౯ ౬,౭,౧౦,౮,౪౪, ౯,౧,౬౪) నిదియు బ్ర॥సూ॥ కాలమునకే చెందవలెను బ్ర॥సూ॥ వేదాంతవిషయమున నధికార పాండిత్యము గలవాఁడని ఏది సూత్రములలోఁ బేర్కొనెను (౧,౨,౨౮. ౧,౩,౩౧ ౧,౩,౩,౧ ౧,౪ ౧౮ ౨,౨,౪౦, ౩,౪,౨౧ ౩,౪,౧౮ ౧,౪,౪౦ ౪,౩,౧౨ ౧,౪,౩)యందు తొమ్మిది మీమాంస సూ॥లో దొరకనందున బ్ర॥సూ॥ పేర్కొన్న జైమిని మీ॥సూ॥ కర్త కాఁడని కొందరందురు కొన్ని జైమినిగ్రంథములు నశించినవని కొందరు తలఁచిరి కొన్ని తావులందు జైమిని బ్ర॥సూ॥జ్ఞానమును జూపినాఁడు ఆత్మ అశరీరి యను బాదరాయణుని సిద్ధాంతము నాతఁ డంగీకరించెనుగాని దానిని ప్రతిష్ఠించు హేతువు లెవ్వియుఁ జెప్పలేదు భాష్యకారుఁడు శబరుఁడు బాదరాయణుని హేతువుల నంగీకరించెనని చెప్పుదురు (౧౧,౭,౫౪ బ్ర॥సూ॥ ౩,౩,౫౩ చూ॥మీ॥సూ॥ ౭, బ్ర॥సూ॥ ౩,౨,౪౦) అందుచే నాతఁడు తిరిగి వానిని జూపలేదు

(౨) చూ॥—ప్రభాకరవిజయ పుటలు ౯, ౭ శబరుని ... శూన్యవాదఖండనము కాలమును నిర్ణయించదు శబరుఁడు పేర్కొన్నవృత్తి (క్రీ॥పూ॥ ౨౦౦-౫౦౦) కాలమునాటి దగుటచే శబరుఁడు నాకాలమువాఁడేయని జాకోబీ తలఁచెను శబరునిది క్రీ॥పూ॥ ౪౦౦ లకుఁ బూర్వము కాఁజాలదని కీత్ పలికినాఁడు

౩) న్యాయరత్నాకరము పు ౧౦ కాశీ ప్రా॥ ౧౦

౪) శ్లో॥ వా॥ ౧,౬౦

౫) శాస్త్రదీపిక (౧౦,౨,౫౯-౬౦)

౬) శబరుఁడు తన భాష్యములో ౧,౧,౫ లో వృత్తినుండి దీర్ఘ వాక్యము నుదాహరించెను (చూ ౨,౪,౧౬ పై శబరుఁడు) కుమారిలుఁడీ వృత్తికర్త వృత్తి కారుఁడని పేర్కొనెను డా॥ ఝా॥ యితఁడే భవదాసుఁడనెను పార్థసారథి యీతని నామమును స్మరింపలేదు ఇతని పూర్వుఁడగు నుపవర్షుని వలెనే బోధాయనుఁడు రెండు మీమాంసలపై వృత్తులను రచించెనని జాకోబీ భావించెను (జె ఏ వి యస్ ౧౯౧౧)

గ్రంథములు మన కలభ్యములై యున్నవి శబరుని భాష్యమే తరు వాతవచ్చిన మీమాంసా రచయితల కందరి కాధారము బ్రాహ్మణ ముల సంప్రదాయమతము నతి నైశచక్యముతో సమర్థించిన కుమారి లుఁడు ౧ వేదముల ప్రామాణ్యమును బురోహితు నాధిపత్యమును నాత డంగీకరించి, సూత్ర, భాష్యముల రెంటికి వ్యాఖ్య మూఁడు భాగములుగా రచించెను. ప్రథమాధ్యాయ ప్రథమభాగము శ్లోకవార్తికము రెండ వది తంత్రవార్తికము తృతీయాధ్యాయాంతము వఱకు నున్నది మిగిలి నది టుప్టీక కుమారిలుఁడు శంకరునకుఁ బూర్వుఁడు, క్రీ వె ౭-వ శతాబ్దమునకుఁ జెందనగును ౨ విధివివేకమును, మీమాంసానుక్రమణి యును రచించిన మండనమిశ్రుఁడు కుమారిలానుచరుఁడు విధివివేకము లోని భావములను న్యాయకణిక యను గ్రంథరూపమున వ్రాసిన వాచ స్పతి (క్రీ॥ వె॥ ౮౫౦) కంటె నితఁడు పూర్వుఁడు, కుమారిలుని కృతికి భాష్యకారు లనేకు లున్నారు సుచరితమిశ్రుఁడు కాశికయను శ్లోకవార్తిక భాష్య రచయిత' సోమేశ్వరభట్టు న్యాయసుధలేక రాణకయను తంత్ర వార్తికమునకు భాష్యమును రచించెను, పార్థసారథిమిశ్రుఁడు (క్రీ॥వె॥ ౧౩౦౦) న్యాయరత్నాకరమను శ్లోకవార్తిక భాష్యమును కుమారిల కృతి వంటి స్వతంత్ర మీమాంసాగ్రంథమగు శాస్త్ర దీపికను, తంత్రరత్న

---

౧) వైందూమత సంరక్షకుఁడన ప్రసిద్ధిగన్న కుమారిలుఁడు బౌద్ధమతమునుండి హిందూమతమునకు మారిన బీహారు బ్రాహ్మణుఁడు డా॥ ఎలి యట్ హిందూమతము, బౌద్ధమతము వ బ్యాము ౨, పుటలు ౧౧౧-౧౨ అతఁడు దాక్షిణాత్యుఁడని తారానాథు నభిప్రాయము, తాను జేసిన రెండు పాపములకై, అగ్నిగుండమున నాత్మహత్య చేసి కొనవలెనని కుమారిలుఁడు తలఁచెనఁట ౧ బౌద్ధగురువును నాశన మొనర్చుట, వేద ములు నిత్యములు అని చూపుటకొఱకును, వేదోక్త కర్మాచరణమె మోక్షసాధనమనియు రుజువుచేయునిమిత్తమును దేవుఁడు లేఁడని వాదించుటయు నీపాపములైయున్నవి (చూ॥ మాధవశంకర దిగ్విజయము)

౨) పండితు లనుసరించి, కుమారిలుఁడు భవభూతిగురువు (క్రీ వె ౬౭౦ ౭౫౦) అందుచే నితఁడు క్రీ వె ౬౦౦-౬౫౦ కాలమునకుఁ జెందును కీర్తివిక్రీ హర్షుని కాల్ కాలమునాటికి సుప్రతిష్ఠితుఁడై యుండెనని చెప్పఁబడిన భావమున కిది సరిపోవును

మును రచించెను, వెంకటదీక్షితుఁడు టుప్టీకా భాష్యముగా వార్తికాభరణ మును రచించెను ౧

శబరభాష్యము ననుసరించి, దానికి బృహతియను వ్యాఖ్యను ప్రభాకరుఁడు రచించెను.౨ అచ్చటచట శబరుని భావములను కుమారి లుఁడు నిరసించెను ప్రభాకరుఁడు కుమారిలుని భావములను గణింప కుండుటయు, బృహతిలోఁ జెప్పిన సమాన భావములు కుమారిలుఁడును రచించుటయు ౩ నీకారణములచేఁ గుమారిలుని కంటెఁ ప్రభాకరుఁడు పూర్వుఁడని కొంద రందురు బృహతి యందలి శైలినిబట్టి యది పూర్వ తరమని కొంద రభిప్రాయపడిరి ౪. అతఁడు రచించిన ప్రకరణపంచిక ప్రభాకరశాఖాగ్రంథములలో ముఖ్యమైనది అతడే రచించిన వేరి శిష్టము శబరభాష్యమునకు లఘుటీక భవనాథుని న్యాయవివేకము

---

౧) యుక్తిసుధాప్రపూరణి గ్రంథకర్తయైన రామకృష్ణభట్టును, మయూరమాలి కాకర్తయైన సోమనాథుఁడును భట్టశంకర, భట్టదినకర, కమలాకరు లీశాఖకుఁ జెందిన వారు

౨) సంప్రదాయము ననుసరించి, ప్రభాకరుఁడు మండనుఁడు కుమారిలుని శిష్యు లనియు, ప్రభాకరుని ప్రతిభావిశేషమునుజూచి 'గురు' పదవి నిచ్చెననియుఁ జెప్పుదురు

౩) ౧, ౨, ౩౧ ౧, ౩, ౨ ౨, ౪, ౧

౪) డు ప్రభాకరశాఖ, కీ౹ే శర్మమీ ప ంప, కుప్పుస్వామిశాస్త్రి సంప్రదాయభావ మును స్వీకరించి, యుక్తియుక్తవాదమును విపులముగా ఖండించెను (చూ ఆయనవ్యా సము పూర్వమీమాంస ప్రభాకరశాఖ ౨౨వ ఓరియంటల్ కాన్ఫరెన్సు ప్రచురణములు, కలకత్తా, ఒకప్రాచీనదాక్షిణాత్య సంప్రదాయము ఉమ్వేకుఁడు కుమారిలుని శిష్యుఁడని చెప్పెను

'ఉమ్వేకః కారికాం వేత్తి తంత్రం వేత్తి ప్రభాకరః।
మండన స్తూభయం వేత్తి నోభయం వేత్తి రేవణః॥

శ్రీ పండితుఁడు గౌడవహో కుపోద్ఘాతములో నీశ్లోకమునే తంత్రమునకు బదులు తంత్రమును, మండనకు బదులు వామనశబ్దములను మార్చియుదాహరించెను చూ॥ గుణ రత్నుని షడ్దర్శన సముచ్చయవృత్తి ౧౪౦౦॥ఉమ్వేకుఁడనఁగా భవభూతి యనియు, గుమా రిలుని శిష్యుఁ డనియుఁ జెప్పఁబడెను మరియుఁజూడు చిత్సుఖుని అద్వైతప్రదీపిక పు॥

౨౬౨

ప్రభాకరుని భావములను విపులముగా వివరించును ౧. ప్రభాకరుని శిష్యుఁడైన శాలికనాథుఁడు ధర్మకీర్తిని పేర్కొనెను వాచస్పతి తన న్యాయకణికయందుఁ ప్రభాకరానుచరులలో రెండు శాఖ లున్నట్లు చెప్పెను ౨. మూఁడవ మీమాంసశాఖ మురారిశాఖ యని ౩. హిందూ మతగ్రంథములలోఁ జెప్పఁబడెను. కాని యీ శాఖకుఁజెందిన గ్రంథములు మనకు లభింపలేదు మాధవ విరచితమైన జైమినీయ న్యాయమాలా విస్తారము మీమాంసాదర్శనమును బద్యరూపమునను గద్యములో నొకభాష్యమును గలిసియున్నవి అప్పయ్యదీక్షితుఁడు (౧౫౫౨-౧౬౨౪) తన విధిరసాయనముతోఁ గుమారిలుని ఖండించినాఁడు అపదేవుఁడు మీమాంసా న్యాయప్రకాశము లేక అపదేవీయమను ప్రాథమిక పార్వ్యగ్రంథమును రచించెను (౧౭-వ శతాబ్దము) సుప్రసిద్ధమగు లౌగాక్షి భాస్కరుని అర్థసంగ్రహ మాపదేవుని గ్రంథముపై నాధారపడి రచింపఁబడెను ఖండదేవుఁడు (౧౭-వ శతాబ్దము) భాట్టదీపిక యను నొక గ్రంథమును వ్రాసెను ఇందలి తర్కశాస్త్రమువలన నిది విఖ్యాతి గన్నది ఇతని మీమాంసా కౌస్తుభము సూత్రమునుగూర్చి ప్రసంగించును

౩ ప్రమాణములు

జైమిని ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణత్రయము నంగీకరించెను ప్రభాకరుఁ డుపమానార్థాపత్తులను గూడ నంగీకరించెను. కుమారిలుఁ డనుపలబ్ధిని గూడఁజేర్చెను, ఐతిహ్యము తిరస్కరింపఁబడెను, ఏలన, జనప్రవాదము (Rumour) నిజమగునో కాదో, దాని కుదయస్థాన

౧) చూ॥ ప్రకరణపంచిక ౧

౨) జగత్ర్యాభాకరాః నవ్యప్రాభాకరాః

౩) మురారేస్తృతీయః పంథాః॥

౪) రాఘవానందుని మీమాంసాసూత్రదీధితి, రామేశ్వరుని సుబోధిని, విశ్వేశ్వరుఁడు లేక గాగాభట్టుని భట్టచింతామణియుఁ జెప్పఁదగిన గ్రంథములు వేదాంతదేశికుని సేశ్వరమీమాంస మీమాంసా వేదాంతభావ సమన్వయము చేయుటకై చేసిన యత్నము, ఇతఁడు రామానుజానుచరుఁడు, రెండు మీమాంసలొకే దర్శనములోని భాగములేయని యాతని భావము

స్వరూపస్వభావములు తెలియుట కవకాశములేదు గావున, నిశ్చయించుట కవకాశములేదు స్మృతిని ప్రమాణములోఁ జేర్పలేదు, ఏలన, నది యిదివరకుఁ దెలిసినదానినే తిరిగి చెప్పును

మనస్సు నింద్రియములు నున్నవని యెట్లనుమానింపవచ్చునో ప్రభాకరుఁడు వర్ణించియున్నాఁడు మన జ్ఞానక్రియలు తాత్కాలికము లైన లక్షణములు గలవి అవి సమవాయికారణములు, నసమవాయి కారణములు గూడ నైయున్నవి ౧ జ్ఞానక్రియల సమవాయికారణ మాత్మ, అసమవాయి కారణమాత్మ కాఁజాల దేలన నాత్మ కారణశూన్య మైనది. కాని యిది యాత్మయందే యుండవలెను. ఒక ద్రవ్యము నందుండునది గుణము, అందుచే నసమవాయి కారణమొక గుణము కావలెను. నిత్యమగు నొకద్రవ్యములో ననిత్యములగు గుణము లుద యించినచో, నది యితరద్రవ్య సంయోగముచేఁ గావచ్చును ఇతర ద్రవ్యములిట్లే తిరిగి యితరద్రవ్యములందుండుటకు సాక్ష్యములేదు గావున నవి నిత్యములే గావలయును ప్రత్యక్షము భావాత్మకజ్ఞాన క్రియ గావున నాత్మయొక్క విశేషలక్షణమైయుండవలెను అట్టిగుణము నిత్యద్రవ్యములకుఁ జెందవలెనన్నచో, నసమవాయి కారణ మితరద్రవ్య సంయోగ రూపముగా నుండవలెను అట్టి ద్రవ్యములు దేశకాలముల వలె సర్వవ్యాపకములైనఁ గావలయును లేదా, అణుపరిమాణమునైన గలిగియుండవలెను సర్వవ్యాప్తిగల ద్రవ్యములతో సంయోగము మనజ్ఞానక్రియల వైవిధ్యస్వరూపమున కనుగుణములు కావు అందు వలన జ్ఞానక్రియల అసమవాయికారణ మణుద్రవ్యసంయోగమే, ఈ సంయోగ మణుచలనముల వలననే సంభవించును ద్రవయగు నాత్మ కుఁజెందిన దేహములోని మనస్సే యా యణుద్రవ్యము. జ్ఞానక్రియల అసమవాయి కారణాధారము మణేదియుఁ గాఁజాలదు దాని సమవాయి కారణమాత్మయే దేహములోని యా యణుద్రవ్యము, ప్రతి జ్ఞాన క్రియయందు నాత్మతో సంపర్కముగాంచ యత్నించును, ఇట్టి సం

---

౧) చోల్చు ప్రకరణపంచిక ఏషయజ్ఞానము ... ఆత్మ ప్రమాణ ... ఆత్మతు ... స్మృతో ... పుట ...)

యోగ ఫలితముగా ననమవాయి కారణసంయోగ మేర్పడుచున్నది. కాని, మనస్సు సుఖదుఃఖాది కార్యముల నుద్భవింపఁజేయునుగాని, వర్ణపరిమళాది గుణములను జనింపఁజేయలేదు వీని నెఱుఁగుటకు మన స్సితరేంద్రియ సాహాయ్యము నపేక్షించును ౧ బాహ్యవస్తువు లతో మనస్సహితేంద్రియ సంయోగమువలన నాత్మ బాహ్యప్రపంచ జ్ఞానమును బొందుచున్నది మనస్సున కాత్మతో సంయోగము పుణ్య పాపములపై నాధారపడును, కాని, మనస్సునెడనాత్మ కేవల ముదా సీనత వహించునదికాదు సుఖదుఃఖ రాగద్వేష ౨ రూపములగు మానసికావస్థల దర్శించునది గనుక మనస్సు ఇంద్రియవర్గములోఁ జేర్పఁబడెను మానసేంద్రియములపై మన మాధారపడ నవసరము లేనిచో నేక కాలముం దన్ని వస్తువుల నెఱుఁగు శక్తి మనకుఁ గల్గునని చెప్పఁబడెను

మనస్సుతోఁ గలిసినపు డాత్మ జ్ఞానక్రియాహేతు వగుచున్నది జీవియొక్క పూర్వకర్మ ఫలానుగుణమైన యదృష్టశక్తిచేఁ గాని, ఆత్మచే నిశ్చితమైన మానసిక వ్యాపారమువలనఁగాని యిట్టి సంయోగ మేర్ప డును ఆత్మయే యనుభవకర్త లేక భోక్త దేహము భోగాశ్రయము, ఇంద్రియములు భోగసాధనములు, భోగ్యవిషయములు రెండువిధములు, సుఖదుఃఖాదు లాంతరంగికములు, ఘటాదులు బాహ్యములు. ఒకే ముహూర్తమున మన సంవిత్తొక వస్తువుతోడనే కాని రెంటితో సంయోగము నొందదని ప్రభాకరుని మతము

౪— ప్రత్యక్షము

ప్రత్యక్షము సాక్షాత్ప్రతీతి ఇది యింద్రియ సంయోగము వలనఁ గలుగును ప్రత్యక్షమునందు, విషయముతో నింద్రియమునకు, విషయ విశేషగుణములతో నింద్రియమునకు, నింద్రియముతో మనస్సు నకు, మనస్సుతో నాత్మకును సంయోగము కలుగును విషయముతో

౧) శాస్త్రదీపిక, పు॥ ౧౦౮

౨) శాస్త్రదీపిక, పు॥ ౫౭

నింద్రియసంయోగము, ఫలితము[౧] వలన మన మనుమానించు విషయమును బ్రకాశింపఁజేయు శక్తియని కుమారిలుఁడు వివరించినాడు నిజముగా నున్న వస్తువులు లేక యింద్రియగోచరములగు వస్తువులకు సంబంధించినదే ప్రత్యక్షము. అతీంద్రియ విషయములతో దానికి సంబంధములేదు విషయములు ద్రవ్యములు కాని, జాతులుకాని గుణములుకాని గావచ్చునని ప్రభాకరునిభావము.

ఒక శ్రోత్రేంద్రియము తప్ప తక్కిన యింద్రియములనుగూర్చి న్యాయసిద్ధాంతమునే మీమాంసకుఁ డంగీకరించును దేశదూరసామీప్యములు స్పర్శారూపములచేతనే కాక, శబ్దమువలనఁగూడఁ బ్రత్యక్షముగాఁ దెలియును. దేశమునకు స్థానము, దిక్కులు గలవు ఇవి రెండును శబ్దవిశేషములుగాఁ బ్రత్యక్షవిషయములే శ్రవణేంద్రియము విషయమైన శబ్దముతో సంయోగము నొందును. శ్రవణముదూరస్థమగు శబ్దము నొద్దకుఁ బోదు; వాయుతరంగ సంచాలితమై శబ్దము శ్రవణేంద్రియ ద్వారమును జేరును అందువలననే, దగ్గరనున్న వారికి వినఁబడునది దూరమునున్నవారికి వినఁబడకుండుటకుఁ గారణము శబ్దమునకు భిన్న పరిమాణము లున్నవనియు దీనివలనఁ దెలియును[౨] బౌద్ధులూహించినట్లు, ప్రత్యక్ష సంయోగములేనిదే శబ్దములను శ్రవణము వినఁగలిగిన యెడల, సర్వదూర సమీపశబ్దములు నొకే కాలమున శ్రవణము వినవలెను. కాని యట్లు జరుగుటలేదు చెవిలో నొకగాలి తెరయున్నది. మాటాడు వానినుండి వాయుతరంగ మొకటివచ్చి యా తెరను దాకును. దానివలన శబ్దము వినఁబడును శ్రవణము శబ్దస్థానమునకుఁబోయి కాక, చెవిలోనికిఁ బ్రసరించి శబ్దముతో సంయోగమొందును కాని శబ్దము లిప్పుడు వివిధప్రదేశములలో నుండునుగాని, చెవిలోనిగాలి తెరయిందుండవు అవి కేవల శబ్దములుగాఁగాక, తాముదయించిన దిక్కులసహితముగా శ్రవణమును దాకును అందుచే శబ్దములు వాని దిక్కులుకూడఁ బ్రత్యక్షముగా దర్శింపఁబడును శబ్దదూరమును బ్రత్యక్ష

---

౧) శ్లో॥ వా॥ ప్రత్యక్షసూత్రము పుటలు ౪ - ౪౩

౨) శ్రోత్రసంబాదిన్యవస్థ

శ్రవణవిషయమే, యేలన, సమీపశబ్దములు దూరశబ్దములకంటెఁ దీవ్రతరములై యుండును

ప్రభాకరుఁడును కుమారిలుఁడునుగూడ సవికల్పక నిర్వికల్పక భేదములతోఁ బ్రత్యక్షమసిద్ధమని యంగీకరించిరి కుమారిలుననుస రించి, నిర్వికల్పకదర్శనము పృథగ్వస్తువును దర్శించును వస్తువునకు సామాన్య విశేషలక్షణములున్నవని తెలియదు. ౧ నిర్వికల్పక దర్శన మునకు వస్తువే కారణమని చెప్పఁబడెను ౨ సవికల్పక దర్శనమునందు వస్తుసామాన్యవిశేష లక్షణములు స్పష్టముగా గోచరించును ౩ పార్థ సారథి దీనినింకను విశేషముగా సమర్థించెను ఇంద్రియవస్తు సం యోగమువలన, సంబంధరహితమైన వస్తుజ్ఞానము కలుగును అప్పుడు మనము వస్తు గుణభేదమునుగాని, సామాన్యవిశేష లక్షణములనుగాని వివేకింపము నిర్వికల్పక ప్రత్యక్షములేనిచో సవికల్పక ముండదు,౪ ఏలన, వస్తువునకును వస్తుగుణములకునుగల సంబంధజ్ఞానమును సవి కల్పక ప్రత్యక్షమిచ్చును. అనఁగా సంబంధించు విషయము లదివరకే తెలిసియుండవలెను ఈ వివరములు నిర్వికల్పకదర్శనములో స్థూల ముగాఁ దెలియుకున్నచో సవికల్పక దర్శనములో స్పష్టముగాఁ దెలి యవు సవికల్పకదర్శనములో వస్తుజాతిని, నామమును జ్ఞాపకముంచు కొని, దర్శింపఁబడిన వస్తువున కన్వయింతుము జాతినామములు దెలి యనిచో, నవి జ్ఞాపకమునకురావు అందుచే జాతి నామగుణములు స్థూలముగాఁ దెలిసిన నిర్వికల్పకదర్శనము పూర్వ మున్నదని యంగీ కరింపవలెను

వస్తుజ్ఞానమునకు వాక్సంబంధము లేదని కుమారిలు నభి ప్రాయము ౫ గోజాతి తెలియుటకు గోశబ్దరూప మవసరములేదు,

---

౧) శ్లో॥వా॥ ప్రత్యక్షసూత్రము పు॥ ౧౧౩

౨) శుద్ధవస్తుజం

౩) శ్లో॥వా॥ ప్రత్యక్షసూత్రము పు॥ ౧౨౦

౪) శాస్త్రదీపిక పుటలు ౧౦౫–౧౧౦ దీనిపై విమర్శకు చూ॥ జయంతుని న్యాయ మంజరి పు॥ ౯౭

౫) శ్లో॥వా॥ ప్రత్యక్షసూత్రము పు॥ ౧౩౬

తెలిసిన వస్తువును గోవని మనము వర్ణింతుము ౧ నిర్వికల్పక దర్శన మనఁగా, నస్పష్టదర్శనమని కుమారిలుఁడు తలఁచెను అనఁగాఁ బంటి బిడ్డయొక్క ఆలోచన వంటిది ఇందు సామాన్య విశేషలక్షణములు తెలి యని వస్తుదర్శనమేయుండును నిర్వికల్పక దర్శనములో జాతిలక్షణ ములు, విశేషలక్షణములును గూడఁ దెలియునని ప్రభాకరుఁడు తలఁచెను కాని యితరవస్తువు లింకను దెలియవుగావున జాతిలక్షణములు సుస్పష్ట ముగా విదితములుగావు మొదట నొకవస్తువితరవస్తువులతో భేదముకలదని గుర్తింపఁబడును ఒక జాతిలోని యితరవస్తువులతో సామ్యలక్షణములను గలిగియుండుటవలన నది యొకజాతికిఁ జెందినదని తెలియును ఇది యొకజాతికిఁజెందిన వస్తువని తెలియును గాని, యాజాతికిఁ జెందిన యితరవస్తువులతోఁ బోల్చి చూచినఁగాని దాని నిజస్వరూపము బోధ పడదు ౨. నిర్వికల్పక దర్శనమునందు జాతివిశేషలక్షణము లున్నను, నవి యిట్లున్నవని గుర్తింపఁబడవు సవికల్పక దర్శనమునం దాత్మ జాతిలోని యితరవస్తువులను స్మృతికిఁదెచ్చుకొని, సామ్యభేదములను గమనించును సవికల్పకదర్శనము మిశ్రమదర్శనమనియు, నందుఁ బూర్వస్మరణ యున్నదనియు, జాతిలోని యితరవస్తువులు తమ వాసన లచే నాత్మకు గోచరించుననియుఁ బ్రభాకరుఁడు చెప్పినాఁడు. పూర్వ స్మృతి యిప్పటి వస్తువునకు సంబంధించినదికాదు; దీనితోఁ బోలికగల యితరవస్తువులకు సంబంధించినది, అందుచే నిప్పటి వస్తుజ్ఞానము దాని వలన నుపహతముకాదు

కుమారిల ప్రభాకరు లిరువురు సామాన్యలక్షణములు యథార్థము లైనవనియు, నవి ప్రత్యక్షవిషయము లనియు నంగీకరింతురు విశేష వ్యక్తిత్వ మొక్కటే యథార్థమనియు, సామాన్యము లూహాకల్పితము లనియు బౌద్ధులభావము ౩ కుమారిలుఁడును పార్థసారథియు నీబౌద్ధ

౧) శ్లో॥ వా॥ పుటలు ౧౫౦ ౧౭౭

౨) వస్త్వంతరానుసంధాన శూన్యతయా సామాన్యవిశేషరూపతా న ప్రతీయతే చూ॥ ప్రకరణపంచిక। పు॥ ౫ ౨౫

౩) వికల్పో [illegible]

భావన ను [illegible] [illegible] [illegible], ఒక యొక [illegible] [illegible], అందుచే [illegible] మాన్యము ప్రత్యక్ష [illegible] [illegible] [illegible] [illegible] ములు రెండు [illegible] [illegible] వ్యావృత్తి రెండు [illegible] సామాన్యలక్షణ [illegible] పై [illegible] వృత్తి [illegible] అను మానవృత్తియు దానిపై [illegible] [illegible] విశేష [illegible] వేరుగా దర్శింప [illegible] [illegible] [illegible] [illegible] బౌద్ధుఁడు చెప్పుటకు [illegible] [illegible] [illegible] గావలెను, [illegible] [illegible] వస్తుత్వ [illegible] సామాన్యము ప్రతివ్యక్తి [illegible] [illegible] [illegible] యుండుఁ గలిసియైన [illegible] [illegible] [illegible] నము చితముగాదు, ఏలన, [illegible] వ్యక్తులవిష [illegible] వర్తించును గాని, సామాన్యమునకు వర్తింపదు, సామాన్య [illegible] లేనిది సామాన్యమునుగూర్చి [illegible] భావము [illegible] [illegible] [illegible] సామాన్యము [illegible], [illegible] [illegible] వలెను, [illegible] [illegible] [illegible] లేని [illegible] [illegible] [illegible] [illegible] సామాన్యలక్షణ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సామాన్యము ను [illegible] [illegible] [illegible] సామాన్యమనే ఆకృతి [illegible], [illegible] [illegible] [illegible],

[illegible]

[illegible]

[illegible]

సమానలక్షణమని భావము, ఏలనఁ, జేతనపదార్థమైన 'ఆత్మ' కుఁ గూడ నాకృతియున్నదని చెప్పఁబడెను వస్తువులరూపము నశించునది, కాని వస్తువుల జాతిస్వభావము నశించునదికాదు ౧ జాతి యనఁగా నాకృతియనియుఁ జెప్పనగును, అనగా నది యే లక్షణమువలన నొక వస్తు వొక జాతికిఁ జెందునో యాలక్షణము అది సర్వపృథగ్వస్తువులకును సమానమైన లక్షణమును, నివన్నియుఁ గలిసి యొక సముచ్చయ రూపమును బొందుననెడి భావము నిచ్చునదియునై యున్నది సామాన్యవిశేషములు పూర్తిగా వేరుకాదని పార్థసారథి యభిప్రాయము అయినచో నొక వ్యక్తిలో సామాన్యమును మన మెన్నఁడును దర్శింపఁజాలము "ఇదియొకగో" వను దర్శనములో 'ఇయం బుద్ధి' యు 'గోబుద్ధి' యుఁ గూడనున్నవి మొదటిది విశేషము, రెండవది సామాన్యమునై యున్నవి "ఇది" "గోవు" అ రెంటియొక్క జ్ఞానమును భిన్నమైనది, కాని యీరెండు నొకేవస్తువులో నున్నవి ప్రత్యక్షము యొక్క యిట్టి లక్షణద్వయము వస్తువునకు సామాన్యవిశేష లక్షణములు రెండు నున్నవని చూపును ఈ భేదసామ్యములు పరస్పరవిరోధములు కావు "ఇదివెండి", "ఇదివెండికా" దను వానిలో నీవిరోధమున్నది ౨ ఈ భేదసామ్యము లొకే వస్తువుయొక్క భిన్నరూపములు

ప్రభాకరానుచరు లీ భావము నంగీకరించరు ఒకే జ్ఞానక్రియ, సామాన్యవిశేషముల మధ్యమందుగల భేదసామ్యముల గుర్తింపఁజాలదు విశేషసామాన్యముల భేదమును మనము దర్శించునపుడవి వేరుగానున్నవని గ్రహింపవలెను మనము వానిసామ్యమునే దర్శించునపుడు మన మొక విశేషమునేగాని సామాన్యమునేగాని దర్శింపవలెను ఈ విషయములో నొకే విషయ మనఁగా, విశేషముగాని, సామాన్యముగాని,

---

౧) తంత్రవార్త్తికము. ౧,౩,౩౦

౨) జాతిమేవాకృతిం ప్రాహుః వ్యక్తి రాక్రియతేయయా
సామాన్యం తచ్చ పిండానాం ఏకబుద్ధినిబంధనమ్ ॥
శ్లో॥ వా॥ ఆకృతివాద:

౩) శాస్త్రదీపిక॥ ౪॥ ౨౨౩

విశేష సామాన్యముల రెంటిని, వానియేకత్వమునుగూడ దర్శింపఁ జేయును కాని సామాన్యము విశేషముతో నేకత్వజ్ఞానమునుగాని, విశేషము సామాన్యముతో నేకత్వజ్ఞానమునుగాని జనింపఁజేయుట సాధ్యము కాదు అందు నేకజ్ఞానక్రియ భేదసామ్యముల రెంటి నేకకాలమందు గుర్తించుట సాధ్యపడదు ఈ వాద మయుక్తమని పార్థసారథి వాదించును రెండువస్తువుల జ్ఞానము తప్పనిసరిగా వానిభేదజ్ఞానము నీయనవసరము లేదు మన మొకజాతికిఁజెందిన యొకవస్తువును మొట్టమొదటిసారి దర్శించినపుడు విశేషసామాన్యములు రెండును దర్శింపఁబడును గాని వానిభేదము తెలియదు ఈ జాతికేచెందిన యింకొక వస్తువును మనము చూచినపుడు, మొదటివస్తువునకు దీనికిసంబంధమును గలిపి, రెండు నొకేజాతికిఁ జెందునని గ్రహించి వానిభేదములను గమనింతుము అందుచే రెండువస్తువుల జ్ఞానము వానిభేదజ్ఞానము నొసఁగనవసరములేదు ఒకవస్తువుయొక్క జ్ఞానము దాని నమానత్వజ్ఞానము నీయవసరములేదు, మనము దూరమున నొకవస్తువును దర్శించి, యది యొక స్తంభమా? మనుజుఁడా? యని సంశయింపవచ్చును ౧

సామాన్యము నిత్యమైనదియు, ననేక వస్తుసమానలక్షణము నగుటచేతను, విశేష మనిత్యము, విశిష్టమునగుటవలనను, సామాన్య విశేషములు సమానములుగావని ప్రభాకర శాఖవారు భావింతురు సామాన్యము విశేషము నొకటియైనచో నప్పుడు సామాన్య మనిత్యమై, భిన్న వ్యక్తులలో భిన్నమై, విశేషములు నిత్యములై, యనేకత్వములకు సమానములు గావలసియుండును అనేకరూపములుగల వస్తువు కొన్ని విషయములలో నిత్యము, కొన్నిటి ననిత్యమును గావచ్చుననియు, గొన్నిలక్షణములలో సమానము గొన్నిట భిన్నము గావచ్చుననియుఁ బార్ధసారథి బదులుచెప్పును ౨

అవయవి ప్రత్యక్షవిషయమని ప్రభాకరుని భావము వస్తువులు సావయవములై యున్నవి ఒకవస్తువును మనము చూచుట కన్నియవ

౧) న వస్తుద్వయ ప్రతీతిరేవ భేదప్రతీతిః నాప్యేకవస్తుప్రతీతి రేవాభేదప్రతీతిః (శాస్త్రదీపిక॥ పు॥ ౩౭౪)

౧) శాస్త్రదీపిక। పు। ౨౭౮

యవయములఁ జూడనవసరములేదు ఒకభౌతికవస్తువును దీసికొని చూచి నచో, నణువులు దాని కుపాదాన కారణములు, దానికి విశిష్టతనొసఁగు సంయోగము సూక్ష్మకారణము అవయవి (Whole) "అవయవములు" రెండు నొకేవస్తురూపములనియు, మనదృక్పథమునను సరించి యొక వస్తువు నేకముగానో భిన్నాంశసముచ్చయముగానో చూతుమని కుమారిలు నభిప్రాయమైయున్నది ౧

ప్రత్యభిజ్ఞ ప్రత్యక్షజ్ఞానక్రియా స్వరూపమేయని నైయాయికునితోఁ గుమారిలుఁ డేకీభవించును, ఏలన, నింద్రియ వ్యాపారమున్న చోట నది యుండునుగాని లేనిచోటనుండదు ప్రత్యభిజ్ఞ పూర్వస్మరణముపై నాధారపడినమాత్రమున నది యప్రత్యక్షమని భావింపరాదు ఒక ప్రత్యక్షవస్తువుతో నింద్రియసంయోగ మేర్పడుచున్నను నది ప్రత్యక్ష దర్శనమె యగును ౨ దూరస్థములు, నగోచరములు, భూతభావి కాలము లందున్నట్టియు వస్తువులను యోగులు దర్శించు దివ్యదృష్టి సిద్ధాంతమును మీమాంసకు లంగీకరింపరు ఈ యోగదృష్టి యింద్రియ గతమైనను గావలెను, లేదా యింద్రియాతీతమైనను గావలెను మొదటి దైనచో, నింద్రియములు భూతభావిదశలతోఁ గాని, దూరవస్తువులతోఁ గాని సంయోగమును బొందఁజాలవు, అందుచే వానియెఱుక కలుగదు ఆంతరంగి కేంద్రియమైన మనస్సైనను సుఖదుఃఖాది మానసికదశల జ్ఞానమునే జనింపఁజేయును ఉన్నతిదశావికాసమునందినచో నింద్రియములు వస్తుసంయోగ మవసరములేకుండ వస్తుజ్ఞానమును బొందఁగలవని వాదించుట నిరర్థకము, ఏలన నెంతయున్నతవికాసమైనను నింద్రియ స్వభావమును మార్చలేదు యోగదృష్టిలో భూతకాలవిషయములు గోచరించుటకు స్మృతియే కారణమని చెప్పవలెను పూర్వజ్ఞానములేని వస్తువులను స్మరింపఁగలఁడన్నచో నది సంశయాస్పదము భూతభవిష్యద్దూరస్థ వస్తుజ్ఞానమునకు వేదములే యాధారములు ౩

---

౧) శ్లో।వా। శూన్యవాదము

౨) శ్లో। ― । ప్రత్యక్షసూత్రము పు। ౨౩౪ ― ౫

౩) చూ. శాస్త్రదీపిక పు। ౫౨, చూ. యామునాచార్య సిద్ధిత్రయము పు ౬౧

సుఖదుఃఖాద్యనుభవరూపకమైన మానసిక దర్శనము మీమాంస కంగీకారమే. జ్ఞానక్రియ అంతర్విలోకన విషయము కాదు మానసిక దర్శనము జ్ఞానేతరవ్యాపారములకు మాత్రమే సంబంధించినది స్వప్నములందైనను, మన జ్ఞానమొక బాహ్యప్రపంచ వస్తువునకు సంబంధించినదే ౧ స్వప్నకాలమందా వస్తువు స్వస్వరూపములో నున్నను లేకున్నను, నది పూర్వదృష్ట వస్తు వాసనారూపమున నుండును కొన్ని పూర్వవాసనలం బైకుబికించు స్మృతిస్వభావముగలదే స్వప్నవస్తు జ్ఞానము పూర్వానుభవ వాసనాసమూహములో నేభాగమిపుడు సుఖ దుఃఖాద్యనుభవమునకుఁ బరిపక్వదశ నందియున్నదో యా భాగమే స్మరింపఁబడును ఇంద్రియములతో మనస్సంబంధము లేకున్నను, మనస్సుతో నాత్మకు సంపర్కము గలుగునట్టి నిద్రయందే స్వప్నము బయలుదేరును స్వప్నములేని గాఢసుషుప్తిలో, నాత్మతో మనస్సం యోగము విరతినొందును ఇది ప్రభాకరునిభావము, సుషుప్తిలో నాత్మ తన శుద్ధచిత్స్వరూపమును దిరిగిపొందుటచే స్వప్నములుండ నవకాశము లేదని కుమారిలుఁడు తలఁచినాఁడు ౨

౨ — అనుమానము

రెండువస్తువుల కొక స్థిరసంబంధమున్నప్పుడు, వానిలో నొకవస్తు వును మనము దర్శించునపుడు రెండవవస్తువును గూర్చిన కొంతభావము మనకు లభించుటే అనుమానజ్ఞాన మని౩ శబరుఁడు తలఁచినాఁడు శబరుఁ డనుమానము ద్వివిధమని చెప్పెను (౧) ప్రత్యక్షతో దృష్టము, ధూమాగ్నులవంటి గోచరించు వస్తువుల స్థిరసంబంధము గలది, (౨) సామాన్యతో దృష్టము, ఇంద్రియగోచరము కాక, రవిగతి, వియత్తలమున రవిస్థానచలనమువంటి చిత్తగోచరమగు సంబంధము

౧) శ్లో॥ వా॥ నిరాలంబ వాదము పు॥ ౨౦౩ ౧౯౮ శాస్త్రదీపిక పు॥ ౧౮౭ ౩-౬౩

౨) చూ॥ ప్రభాకరశాఖ ౨

౩) జాతసంబంధస్యైకదేశ దర్శనాత్ ఏకదేశాంతరే అసన్నికృష్టేఽర్థే బుద్ధిః (చూ॥ ప్రకరణ పంచిక పు ౬౪)

గలది ౧ కారణకార్యములకును పూర్ణాంశములకును, ద్రవ్యగుణముల కును, జాతివ్యక్తులకును నుండునట్టి యథార్థము, నిత్యము, నమోఘము నైన సంబంధమువంటి దుండవలెను వర్తమానమునమాత్రమే యింద్రియములతో సంయోగము కలిగినదే ప్రత్యక్షమగుటచే సామాన్యధర్మము ప్రత్యక్షమునుండి జనింపదు అది యనుమానము నుండికాని, యర్థాపత్తినుండికాని ప్రాప్తించునదియుఁ గాదేలన నివి యాసంబంధమునే యాశ్రయించి యుండును సామాన్యధర్మ మను భవముపై నాధారపడి స్థాపితమగును దూమాగ్నులకలిసి యుండుట లేకుండుటయుమగల సందర్భములను మనము పరికించి, యన్నిసందర్భ ముల కమవర్తించు సామాన్యనియమమును నిర్మింతుము నిత్యమగు సాహచర్యసంబంధముకాని, సామ్యసంబంధముకాని కారణ కార్యములను గలుపు సూత్రబీజమై మన మనఃఫలకమున ముద్రితమైనపుడు తత్సం బంధములో నొకవిషయమును గమనించి, రెండవదానిని స్మరింతుము

కుమారిల ప్రభాకరుల ననుసరించి, యనుమాన వాదమునకు మూఁడంగములు కలవు, (౧) ప్రతిజ్ఞ లేక విషయ ప్రతిపాదనము, ఇది ముఖ్యావయవము, ఇది సోపపత్తికమగు నుపమానము నిచ్చును, మూఁడవది హీనావయవము ఈయంగత్రయ మేక్రమములోనైన నుండ వచ్చును. ఒక వ్యక్తిగతమగు ననుమానము, ఇతరులకుఁ గలుగు ననుమానము వేరని మీమాంసకు లంగీకరింతురు అనుమాన జ్ఞాన విషయము ద్వివిధము, (౧) దృష్టస్వల్పలక్షణము, అనఁగా విశేషలక్ష ణముగల వస్తురూపకదర్శనము, ధూమమునుండి యగ్ని నమమా నించుట (౨) అదృష్ట స్వలక్షణము, అనఁగా వస్తుస్వలక్షణము గోచరింప కుండుట! అగ్నియొక్క దహనశక్తిని గూర్చిన యనుమానము ఇది వరకేతెలిసిన వస్తువులకు సంబంధించినదియు, వస్తుసామాన్యసంబంధ పూర్వజ్ఞానము గలదియు ననుమానమని ప్రభాకరుఁడు భావించెను అనుమానమునకు నవ్యతయొక ముఖ్యలక్షణమని కుమారిలుఁడు తలఁ

---

౧) శబరుని సామాన్యతోదృష్టము, వాత్స్యాయనుని మొదటి వివరణమునకును, వాత్స్యాయనుని పూర్వవత్ శేషవత్తుల శబరుని ప్రత్యక్షతోదృష్టమునకును సరిపోవును

చెను దూమమునుజూచుట, దూమ మెల్లప్పు డగ్నితో సంబంధించి యుండు ననుభావము వలన నగ్ని ననుమానించుటయును నిజమేకాని, యనుమిత విషయి మిదివఱకు మనకుఁ దెలియనిదే, అనఁగాఁ బర్వత మగ్నితోఁగూడి యున్నదను నువమానములోని యర్థము

౬ – శ్రుతిప్రమాణము

ధర్మస్వరూపమును నిర్ణయించుటే మీమాంసాలక్ష్యము ధర్మ మొక భౌతికపదార్థముకాదు కావున నది యింద్రియగోచరమగు విషయముకాదు ఇతర ప్రమాణములు కూడఁ బ్రత్యక్షముపై నాధారపడిన వగుటచే నవియు ధర్మనిర్ణయమునకుఁ బనికి రావు అగ్నిష్టోమము జేయు నాతఁడు స్వర్గమునకుఁబోవును మున్నగు విషయములను గూర్చి యనుమానాది ప్రమాణము లేమియుఁ జెప్పఁజాలవు ఇట్టి జ్ఞానమును వేదములే చెప్పఁగలవు ధర్మజ్ఞానమునకు వేదమే ప్రమాణమైనను, దాని నితరప్రమాణము లీయఁజాలవని చూపుటకు వానిని గూడఁ బరిశీలింప వలసి వచ్చినది ఇతరప్రమాణములు దురభిప్రాయములను నిరసించుటకును బనికివచ్చును

ఏ కర్మలు శ్రేయఃప్రదములో నిట్టికర్మలందభిలాష కలిగించు కొరకవాక్యములే వేదసారము వేదములలోఁ గర్మయే ప్రధానమని యెంచి, జైమిని, ప్రత్యక్షముగాఁ గర్మ ప్రతిపాదకములు కాని వేదభాగములు వ్యర్థము లగును గావున వానిని కర్మ పరముగ నర్థమును జెప్పవలెనని వాదించెను ౧ ఇతర గ్రంథములు మానవునికిఁ గర్మ ప్రచోదకము లై సంతవరకుఁ బ్రమాణము లు ౨ వేదములలోని ప్రతి వాక్యమును, కర్మనే బోధించు నని చూపుటకు మీమాంసకులు యత్నించిరి సామాన్యముగా వేదములు మాత్రము బ్రాహ్మణములుగా విభాగింపఁ

---

౧) శ్లో॥వా॥ అనుమా నరిచ్ఛేదము పు॥ ౫౦ ౦౦ ధారణ, బాధిత నాధారణ, అంధ దోషములను నాలుగింటిని ప్రభాకరుఁ డంగీకరించెను ఇవై కాంతిక అనిద్ధములుగ భాగించిన కుమారిలుని పద్ధతి న్యాయపద్ధతికి దగ్గరవును

౨) సృష్టియొక్క మూలపదార్థముల గూర్చి చెప్పు వేదవాక్యముల కీ భావము విరుద్ధము

లేదు ౧ అపౌరుషేయ వైదికజ్ఞాన మనుమాన జ్ఞానతుల్యమని ప్రభాకరుఁడు చెప్పెను వేదప్రోక్తమగు శబ్దములకే శబ్దప్రామాణ్యమున్నది ౨ కాని జ్ఞాన మంతయు స్వతఃసిద్ధిగలదే యను సిద్ధాంతమున కిది విరోధ మగుచున్నది వేద ము కుఁ గర్త లేఁడు కావున, లోపముల కవకాశములేదు, అందుచే వేదముల క ప్రామాణ్యదోష మెన్నఁడును సంభవించదు ౩ మానవుల వాక్యము లట్టివా రాప్తులైననే సిద్ధములగుటవలన, నట్టివియు శబ్దప్రమా ణములే యని కుమారిలుఁ డభిప్రాయ పడినాఁడు

అందలి శబ్దములు శాశ్వతములైనవి గావున వేదములు శాశ్వతము లైనవే శబ్దార్థసంబంధము సహజమైనదికాని కృత్రిమము గాదు శబ్దార్థముల కట్టిసంబంధము గలదని ప్రత్యక్షముగాఁ దెలియునదే ఒకఁ డొక శబ్దమును మొదటిసారి వినినప్పు డట్టి శబ్దమును గుర్తింపనిచో, గుర్తించుటకు వలయు నితర సాధనసంపత్తి లోపించెననియే యర్థము కాని సంబంధలోప మున్నదని చెప్పరాదు కాంతిలేనిదే కన్ను చూడ లేకున్నచో నసలే చూడఁజాలదని యర్థముకాదు అట్టిశబ్దమున కిది విషయమను జ్ఞానము సాధనము ఇది యనుభవముచే లభించునది శబ్ద మనకు భావమును వ్యక్తీకరించు శక్తి సహజముగానే యున్నది సామాన్యనామములకు ఘటాదులకు గల దిది పరమసత్యము ౪ందు శబ్దార్థ సంబంధ మెట్టి కృత్రిమ నియమము తోడను సంబంధములేనిది ౪ శబ్ద ములు, అవి చెప్పు వస్తువులును గూడ నిత్యములైనవి అనాదికాలము నుండియు మానవు లాయా వస్తువులకు ప్రయోగించు నాయా నామములు నమానములే

ప్రభాకరు ననుసరించి కేవల ధ్వనియనునదిలేదు అన్నిధ్వనులు నక్షరరూపమున వినఁబడును శబ్దము నే అక్షరములు గూర్చునో యా

౧) ౧,౧,౨ పై శబరుఁ
) శాస్త్రదీపిక, ౨, ౩
౩) ప్రకరణ పంచిక, ౫ ౩ శ్లో॥ ౯ ౧౦ పంక్తి, ౩,౧౬
౪ శ్లో॥ వా॥ ౨ సూ॥ ౨౯ ౨౦ ౬

యక్షరములకు శబ్దము వేరుకాదు శ్రోత మక్షరములను దర్శించును అవి క్రమముగా వినఁబడునో దానినిబట్టి శబ్దములు నిర్ణయింపఁబడును శబ్దములో నెన్ని యక్షరములున్నవో యన్ని దర్శనము లుండును, కాని వాని నన్నిటి హితసాహచర్యమువలన నొకే దర్శనమని యూహింతుము ప్రత్యక్షరముయొక్క దర్శనము వెంటనే యదృశ్యమై యొక సంస్కారమును దిగవిడుచును వివిధాక్షరముల దర్శనసంస్కారములు చివరి యక్షర దర్శనముతోఁ గలిసి శబ్దభావమును గలిగించును, దానికి శబ్దార్థమునిచ్చు శక్తిగలదు ౧ శబ్దశక్తి యందలి వివిధాక్షరముల శక్తి నుండి వచ్చినదే కావున నక్షరములే శబ్దజ్ఞానకారణములనిచెప్పఁబడెను శబ్దార్థజ్ఞాన మింద్రియ గోచరమగునది కాదు ఇంద్రియము లక్షరముల నిచ్చును, అక్షరము లా శబ్దము సూచించు వస్తువును దెలుపఁగలవు అందుచేఁ బ్రభాకరుఁడు శబ్దజ్ఞానమూలము లక్షరములే యని చెప్పి యున్నాఁడు శబ్దములకు సూచనశక్తులు గలవు వానివలన యన కర్థము తెలిసినను దెలియకున్నను వస్తువులే వ్యక్తములగును ౨

అక్షరములకే శక్తియున్నదనియు, స్ఫోటమునకుఁ గాదనియుఁ గుమారిలప్రభాకరులు వాదించినారు ౩ ఒక శబ్దమును గల్పించు నక్షరములయొక్క క్షణికములైన ధ్వనులకు వేరై, వానిచే నుదయించునది కాని సంపూర్ణమగు శబ్దరూపము లేక స్ఫోట మున్నదను సిద్ధాంతమును వారు నిరసింతురు

---

౧) వ క్తులు వస్తువులను నుండి వెనుక వానికిఁ గల్పింపఁబడిన నామముల ... శబ్దార్థసంబంధము వైకల్పికమని ప్రభాకరుఁ డంగీకరించును

౨) గోప్యా॥ శాస్త్రదీపిక

౩) ప్రభాకరు ననుసరించి, యాతఁ డంగీకరించు అన్వితాభిధానవాదము ననుసరించి, పదార్థములు వాక్యములలో గర్భితమగునదే యనుచున్నదే తెలియునవి గావున శబ్దములు వాక్యములలో నితరాంశములతోఁ గలిసి వస్తువులనే తెల్పును అవి యొక క్రియకు సంబంధించు పదార్థములనే దెల్పుదో, ప్రత్యక్షము స్మృతి యనుమితుల చేఁ బ్రమాణము గాదందు కుమారిలానుచరు లంగీకరించిన యభిహితాన్వయవాదము ననుసరించి యర్థములు శబ్దములకే చెందును కాని యీ స్థానము క్రమముగా మాత్ర తెలియవలయుఁ గాని యొక శబ్దశక్తి వలననే కలుగును శబ్దము లర్థముల నిచ్చును అర్థములు కలిసి వాక్యజ్ఞానమునిచ్చును

సామాన్యముగా శబ్దముయొక్క నిత్యతాలక్షణమును గూర్చియు, నందు ముఖ్యముగా వేదముల శాశ్వతత్వమును గూర్చియుఁ జెప్పఁబడిన యాక్షేపణములు సమీక్షింపఁబడినవి (౧) శబ్దోచ్చారణ మంతయు మానవయత్న కల్పిత మని మన కందరకు విశదమైనవిషయము కావున నది యారంభము కలదగుటచే నిత్యమైనది కాఁజాలదు శబ్దోచ్చారణ మిదివరకేయున్న శబ్దమును వ్యక్తీకరించును గాని, అదియే దానిని మొదటిసారి గల్పించుటలేదని జైమిని జవాబు చెప్పినాఁడు (౨) శబ్దము క్షణకాలమే యుండును, ఏలన నది యుచ్చరింపఁబడిన వెంటనే నశించును శబ్దమట్లు నశించదనియు, నది తిరిగి పూర్వావ్యక్తరూపము నొందుననియు జైమినిసమాధానము మన కగోచరములగు వస్తువులు లోకమునఁ జాలఁగలవు శబ్ద 'కల్పన మనఁగా శబ్దమును వ్యక్తీకరించు ధ్వనులకట్టి కల్పనము వర్తించునని జైమిని యభిప్రాయము (౩) ఒకే శబ్దము నొకే కాలమున ననేకు లనేకస్థలములలో నుచ్చరింతురు శబ్దము సర్వవ్యాపియు నిత్యమునైనచో నిది సాధ్యముకాదు అనేకు లనేక స్థలములనుండి యేక కాలమునం దొకే సూర్యుని దర్శించునట్లే, యనేకు లొకే శబ్దము నుచ్చరింతురు (౪) శబ్దములు మార్పుల నొందుచున్నవి. అవి నిత్యములైనచో మారుట కవకాశముండరాదు శబ్దములు మారుట లేదనియు, వానిస్థానమున వేరుశబ్దములు వాడఁబడుచున్న వనియు జైమిని సమాధానము (౫) దానినుపయోగించు వారిసంఖ్యను బట్టి శబ్దముయొక్క పరిమాణము పెరుగుటయుఁ దరుగుటయు నుండును గావున నది నిత్యముగాదు శబ్దపరిణామ మెన్నఁడును బెరుగుటయుఁ దరుగుటయును లేదనియు, శబ్దములధ్వనియే దాని నుచ్చరించు వారి ననుసరించి యట్లు మారునని జైమిని బదులు చెప్పెను ౧

జైమిని తన సిద్ధాంతమును స్థిరపరచుట కనేక హేతువులను జూపెను శబ్ద మెల్లప్పు డుండును, దాని యుచ్చారణ మితరులకు దానిని వ్యక్తీకరించుటకొఱకే లేనిదానిని వ్యక్తీకరించుట కెట్టి ప్రయత్నము నుండఁజాలదు మఱియు "గోవు" శబ్ద ముచ్చరించినపుడు దాని నెల్లప్పుడు

---

౧) ౧,౧,౬-౧

సమానశబ్దముగానే చూతుము గోశబ్దమునే యీడు నాలుగుమారు లుచ్చ రించుట కలదుగాని, మూడునాలుగు శబ్దములు గోశబ్దస్థానమున నుచ్చ రించుట జరుగదు. ఇది శబ్దనిత్యత్వమును జూపుచున్నది అనిత్యవస్తు వుల నాశనమునకు గారణములు మనకు గన్పట్టుచున్నవి గాని, శబ్ద ముల నాశనకారణము లెవ్వియు మనకు గన్పట్టవు వాయువునుండి పుట్టు ధ్వని శబ్దముకాదు ధ్వని శబ్దమును వ్యక్తీకరించుట కుపయోగించును మఱియు శబ్దములు శాశ్వతములని చెప్పు వేదవాక్యము లనేకములు గలవు ౧

శబ్దములు జాతులను జెప్పునుగాని వ్యక్తులను జెప్పవు మన మొక గోవును దెమ్మని చెప్పునపు డొక విశిష్టమైన గోవని యభిప్రాయముకాక, గో సామాన్య లక్షణములుగల జంతువనియే యభిప్రాయము శబ్దము జాతినో రూపమునో చెప్పనేలన దాని ప్రయోజనము వ్యావహారికము ౨ శబ్దము వ్యక్తులనే చెప్పుచో, గోజాతి భావము కలుగుట కవకాశములేదు మఱియు నొకశబ్దము జాతిలోని సర్వవ్యక్తులను వ్యక్తము చేయజాలదు, ఎలన నట్లుచేసినచో సర్వవ్యక్తుల సర్వశక్తులు దానికుండవలసివచ్చును అది వ్యక్తిసముచ్చయమునకు జెందదు, ఏలన నా సమూహములోని గొన్నివ్యక్తులు మరణించి, కొన్ని నూత్నముగా రావచ్చును శబ్దమొక వ్యక్తినే చెప్పునదైనచో శబ్దార్థములకు నిత్యసంబంధముండదు, అందుచే వ్యవహారసిద్ధియుండదు, ఏలన నప్పుడే వ్యక్తికా శబ్దము చెందునో నిర్ణ యించుట కష్టమగును వ్యక్తులనగా సూచింపబడిన వస్తువులైనచో నవి సర్వవ్యాప్తిలేనివి గావున, శబ్దార్థ సంబంధానకాశముపోవును ఆకృతి శాశ్వతమైన గుటచే, శాశ్వత శబ్దముతో సంబంధము నొందగలదు శబ్దములు వాని యర్థము లు శాశ్వతములగుటచే, రెంటినిగూర్చియు మన కపార్థములు గలుగవచ్చును మానవుల యనుచ్చారణములకు దోష ముండవచ్చును వేదము లుచ్చరించినవాని కట్టిదోషములులేవు

---

1) ౧ ...౩

2) ఆకృతిస్తు క్రియార్థా ॥ (౧ ౯, ౩౩)

వేదము లీశ్వరకృతము లను భావములను మీమాంసకులు నిరసింతురు. వేదములు వానిస్వశక్తిచే శాశ్వతములైనవని వారి యభిప్రాయము. ఈశ్వరుఁడు నశరీరుఁడుకాఁగు కావున నాతనికి వాగింద్రియములుకాని త్వగింద్రియములుగాని లేవు, అందుచే నాతఁడు వేదవాక్యముల నుచ్చరింపఁజాలఁడు. వేదములను వ్యక్తీకరించుట కొఱకై యొక మానవస్వరూపమును దాల్చెనని యాతఁడు భౌతిక జీవితావస్థకుఁగల దోషములన్నిటికిని బాధ్యుఁడగును, అట్టి వాఁ డుచ్చరించువాక్యములు ప్రమాణములు గాఁజాలవు. మఱియు వేదము లీశ్వరకల్పితములని కాని, మానవ కల్పితములనికాని చెప్పు సంప్రదాయమును లేదు. సృష్టిసిద్ధాంతము ననుసరించియైనను, సృష్టికర్త, ప్రతికల్పారంభమునందును పూర్వస్మరణశక్తిచే వేదములను దిరిగి వ్యక్తీకరించుచుండునని చెప్పవచ్చును ౧. వేదవాక్యముల కొ మంత్రకర్తలైన ఋషుల నామము లనుబంధింపఁబడినవి కనుక వేదములు మానవకల్పితములని చెప్పఁబడెను. ఋషులు వేదముల నధ్యయనముచేసి యితరులకు బోధించిరని సమాధాన మీయఁబడెను. వేదములు మహర్షులకుఁగాని, యీశ్వరునికిఁగాని వశములై లేవను నర్థములో నవి యస్పష్టములని చెప్పఁబడెను. వారు వేదముల నెఱిఁగి యితరుల కందఁజేసిరి ౨ చారి

---

౧. ఏవ ప్రష్టురేదపూర్వత్వం సాదయతామ్ నకించిదుత్తరం భవతి తేన సత్యపిసర్గే సృష్ట్యుద్ధన్యా సేన ఉపాది రెవవేదవ్యవహారి॥ (న్యాయ రత్నాకర ౩౧) ... రావాదయును నైయ్యాయికులు ఖండించిరు (౧) వేదమెట్టిపురుషుఁ డుచితమైన ప్రక్రియ లో నది చెడియు డవలెను. (౨) అట్టి వేదకర్తనెవ్వడెన్నఁడును స్మరింపఁజాలకుండెననుట సమంజసముకాదు (౩) వేదవాక్యము లితరవాక్యముల వలె నణువులు గదా (౪) వేదములన గురువు శిష్యపరంపరగా బోధించిన పద్ధతిఁజూచి అనాదిగా వచ్చుచుండెననువాదము నిలుకడేలన, నేగ్రంథమునుగూర్చియైన నిట్లుచెప్పవచ్చును (౫) నిత్యములగు వేదవాక్యములు (౬) ధ్వని వీల్యమగాదు పూర్వము నిత్య యక్షరములనే సులభముగా నుచ్చరింపవలెను. నా యక్షరములేయని నిత్యములనికాని సిద్ధింపదు అపూర్వము మనము వినినయక్షరముల వర్గములనే వెందుకని శ్రోత తెలియును (న్యా॥ వా॥ స్వగ్రహ ౧౨౩౪॥)

౨. మీ॥ సూ॥ ౧, ౧–౨౭–౩౨ వేదముల యపౌరుషేయత్వము నుగూర్చిన భావములు పూర్వమీమాంసకులు వేదాంతము తను మానసముచే కోల్పు భామతి పురుషాస్వాతంత్ర్యమాత్రం అపౌరుషేయత్వం రోచయన్తే జైమినీయా ఇత్యాన్వికమప్యస్మాకమ్ (౧, ౧, ౩)

త్రక నామములు పేర్కొనఁబడియుండుటచే వేదముల ప్రామాణ్యము సిద్ధముకాదని చెప్పుదురు మంత్రములు ప్రపంచముయొక్క శాశ్వత రూపము ననుగూర్చి మాత్రమే వర్ణించునని జవాబుచెప్పఁబడెను ఇందుఁ బేర్కొనఁబడిన నామములు విశ్వసామాన్యధర్మములనే చెప్పునుగాని చారిత్రకనామములు గావు విశ్వామిత్రుఁ డనఁగా సర్వజీవ మిత్రుఁ డనియేకాని, చరిత్రాత్మకవ్యక్తి గాఁడు

౪ — ఉపమానము

సామ్యముగల నిర్ణయముల కుపమానమే కారణము మన మొక వస్తువును జూచి, వేరొకవస్తువును స్మృతికిఁదెచ్చుకొను నప్పుడు రెంటికిఁ గల సామ్యజ్ఞానమున కుపమానమే కారణమగ చెప్పఁబడెను పట్టణమున నేనుజూచిన గోవు నే నిప్పుడుచూచుచున్న గవయముతో సామ్యముగలిగి యున్నది ౧ ఉపమానమునఁ గలుగు జ్ఞానము వేరు, ప్రత్యక్ష జ్ఞానము వేరు నని గ్రహింపవలెను ఏలన నింద్రియములతో నిప్పుడు సంపర్కము లేని వస్తువును మనము జ్ఞాపకముచేఁ దెలియుదుము, గోవును జూచిన కాలమున గవయము చూడఁబడియుండలేదు, అనుమానమున కవసరములగు సంశయము లెవ్వియును లేవు

౫ — అర్థాపత్తి

ఒక ప్రత్యక్షవిషయ మవగత మగుట కింకొక విషయభావన యవసరము, ఈ విషయభావనయే అర్థాపత్తి అనుమానమునకును దీనికిని భేదమున్నది ఇందు వర్ణింపఁబడిన యంశములలో నుదయించుసందేహము వేఱొక విషయభావన చేతనే నివృత్తమగును, అర్థాంతరభావన చేయువరకు దృష్ట విషయాంశములు సంశయాస్పదములై యుండును అనుమాన జ్ఞానములో సంశయమునకుఁ దావులేదు ఇది ప్రభాకరుని భావము పరస్పరవిరుద్ధములుగా గోచరించు విషయములకు సమన్వయము కూర్చున దర్థాపత్తియని కుమారిలునిమతము, సునిశ్చితాంశ

---

(౧) శాస్త్రదీపిక, పు॥ ౮౫

ములుగల యనుమానమునం ట్టిపై రుస్థ్యములేదు కుమారిలునిభావము శ్రేష్ఠతరము ఏలన, దృష్టవిషయమును గూర్చిన యొట్టిసంశయమైనను నర్థాప త్తి వాగమునకు దోషము గలిగించును ఒకవ్యక్తి యింటలేఁడ నియు, సజీవుఁడై యున్నాఁడనియుఁ దెలియనిదే, ఆతఁ డెచ్చోటనో యున్నాఁడని చెప్పఁజాలము

౬—అనుపలబ్ధి

వృ త్తికారునివలెనే కుమారిలుఁ డనుపలబ్ధి నొకస్వతంత్రజ్ఞాన ప్రమాణముగా సంగీకరించినాఁడు ఇ భేదమనఁగా సాదృశ్యలోపము, అనుపలబ్ధి దీనిని పూరించును "ఈ స్థలములో ఘటములేదని మనము చెప్పినప్పుడు మనము ఘటాభావమును గు ర్తించినాము ఎదుటనున్న వస్తువుతో నింద్రియసంపర్కమునుగోరు ప్రత్యక్ష మభావమును దర్శిం పఁజాలదు అభావము నితర ప్రమాణములును గ్రహింపఁజాలవు ఏ వస్తువు లేదని చెప్పుదుమో దానిమానమును గూర్చిన జ్ఞానసాధక మనుపలబ్ధి మఁ మొక రిక్తప్రదేశమును, ఘటాభావము దర్శిం తుము రి క్తస్థలముతో సమానముగా ఘటాభావము దర్శింపఁబడిన దని చెప్పవచ్చును గాని, ఇంద్రియవస్తుసంయోగమునుగోరు ప్రత్యక్ష మనుపలబ్ధి కాఁజాలదు రి క్తస్థలమునుజూచి, యచటలేని ఘటమును స్మరించి, ప్రత్యక్షక్రియతో సంబంధములేని ఘటాభావజ్ఞానమును సంపా దించుచున్నాము అనుపలబ్ధివలననే అభావజ్ఞానము లభించును ౩ అభావ మొం భావాత్మక విషయమని చెప్పఁబడెను ౪ రి క్తస్థల మనఁగా నే వస్తువు నాక్రమింపని స్థానమని యర్థము ౫

1) చూ॥ ౧, ౧, ౪ పైఁచూడుఁ
2) శ్లో॥ వా॥ ఉపమానపరిచ్ఛేదమ్
3) శాస్త్రదీపిక ౹౹ ౨౩౪
4) వస్తుంతరైక సంసృష్టాః పదార్థాః నామ్యాతాదియః (౧౧౨)
5) శ్లో॥ వా॥ పరాభవపరిచ్ఛేదము, వు॥ ౪౦

అనుపలబ్ధి స్వతంత్ర ప్రమాణమని ప్రభాకరుఁ డంగీకరింపఁడు. ఏ వస్తువున్నచో దర్శింతుమో ఆ వస్తువచట లేకుండుటను జూచి తద భావము ననుమానముచేఁ దెలియుచున్నాము. రిక్తస్థలమే కాని ఘటము లేదని చూచి, లేదని చెప్పుచున్నాము. వస్తువున కాధారమైన దానిని జూచుటే యభావమును జూచుట యని చెప్పుచున్నాము.[1] కుమారిలుఁడీ భావమును ఖండించెను. మనము రిక్తస్థలమునేకాక, పుస్తకములు కాగితములు మున్నగువానితో నిండియున్న స్థలమును జూచి, ఘటాభావజ్ఞానము బొందవచ్చును. ఘటము గుణవిశిష్టముకాని ప్రదేశమును మనము చూతుమని చెప్పినచో నభావజ్ఞానము నంగీకరించిన వార మగుదుము. కేవల ప్రదేశదర్శనము ఘటాభావజ్ఞానము నీయఁజాలదు, ఏలన ఘటమున్నను ప్రదేశము పర్శింపఁబడును. ప్రదేశమభావగుణసహితమై పర్శింపఁబడవలెను, అనగా నభావజ్ఞానమే

౧౦- ప్రభాకరుని జ్ఞానసిద్ధాంతము

ప్రభాకరుఁడు త్రిపుటీసంవిద్వాది. ప్రతిజ్ఞానక్రియయందు నేక కాలమునఁ దెలియువాఁడు, తెలియఁబడునది, తెలివియు నుండునని యీవాదమును చెప్పును. "అహ మిదం జానామి" నేను దీనినిఁ దెలియుచున్నాను" వాక్యమందు "నేను" న నహంవిత్తి "దీని" నను విషయవిత్తి 'తెలియుచున్నా' నను స్వసంవిత్తియు మూఁడు నున్నవి. జ్ఞానమునందు [illegible] విషయజ్ఞానము స్వీయజ్ఞానముకూడనై

---

[1] ప్రభాకరుని ఈ భావము ఖండనఖండఖాద్యమున [illegible] లోపమర్శింపఁబడినది

కొందఱు పశ్చిమపండితులుకూడ ఇట్లే భావించినారు. హామిల్టన్ ప్రకారము [illegible] జ్ఞానస్మృతి [illegible] నే నెఱుఁగుదును [illegible] నాస్మజ్ఞానస్మృతి [illegible] నే నెఱుఁగుటనెఱుఁగుదు [illegible] తెలియఁ [illegible] నెఱుఁగుదుము [illegible] యెఱుఁగకుండ దేని నెఱుఁగుటయు [illegible] నెఱుఁగకుండ మన మెఱుఁగుదుమని యెఱుఁగుటయు [illegible] పోల్చి వారిట్లు నే నెఱుఁగుటకొఱకు నా చిత్తమును నే నెఱుఁగవలెను [illegible] నే నెఱుఁగుట నెఱుఁగవలెను. దీని గుర్తించుట నా స్మృతికార్యము [illegible] దెలియును. (నొడ్డైనెల్స్ పు॥ [illegible])

యున్నది ౧ సకలజ్ఞానరూపములందు నహంశబ్దాన మానాదులలో నేనను నాత్మ మనస్సంయోగద్వారమున దెలియును ప్రతిజ్ఞాన వృత్తి యందు నాత్మనుగూర్చి ప్రత్యక్షజ్ఞానముండునుగాని, యట్టిజ్ఞానము ప్రతివృత్తియందు నాత్మలేక విషయమును గూర్చి యుండదని చెప్పను స్పందానుమానము లందు విషయముతో ప్రత్యక్షసంపర్కముండదు పరోక్షజ్ఞానమునందు విషయము ప్రత్యక్షగోచరముకాదు. కాని పరోక్ష జ్ఞానమే ప్రత్యక్ష గోచరమగును. జ్ఞానము ప్రత్యక్షదర్శనముచే నాత్మ జ్ఞాన మగుచున్నది. జ్ఞానము జ్యోతి స్స్వరూపము ప్రకాశాత్మకము. అగుటచే దానివ్యక్తీకరణమునకే యితరసహాయసంపత్తియు నవసరము లేదు. అందుచే జ్ఞానము స్వయంగ్రాహకమని చెప్పబడెను. గ్రహింపబడునదియును గ్రహింపదగు విషయమును స్వయంప్రకాశక ములుగావు, అందుచే నవి వ్యక్తీకరింపబడుటకు వేరొక స్వయం ప్రకాశత్వము గల దాని నపేక్షింతురు. జ్ఞానవృత్తులు స్వయంప్రకాశక ములు, అవి వస్తువులవలె గ్రహింపబడవు. అవి యితర జ్ఞానవృత్తుల కును దెలియవు. అవి యెన్నడును దృశ్యములుగావు, అందుచే సుఖదుఃఖాదులవలె నవి గోచరింపవు. అవి జ్ఞానరూపములలోనే కని పించుచుండును. విషయములుగా నెన్నడును దెలియబడవు. ప్రతి జ్ఞానవృత్తులును విషయములై నచో ప్రతిజ్ఞానక్రియ కింకొకటి కారణమై, యనవస్థాదోషము పట్టును మన మనశ్శక్తిచే, విషయములను దెలియుదుమేకాని జ్ఞానక్రియలను గాదని శబరుని భావముతో దన సిద్ధాంతమునకు సామ్యములేదని ప్రభాకరుడు భావించి, జ్ఞానరూపములు స్వప్రకాశజ్ఞానములు కలవైనను, వాని ననుమానముచే నెఱుగదగునని వాదించినాడు. మనకు విష

---

౧) సుషుప్తికో వస్తుజ్ఞానము లేదు గనుక ... నాత్మయున్నను నాత్మజ్ఞానము లేదు సుషుప్తి ... నాత్మ లేకున్నచో, ... నేను నిద్రించి ... ప్రత్యభిజ్ఞ ... కాక యుండదు (ప్రకరణపంచిక ...)

౨) ... (దీపిక ... , ... , పుటలు ...)

) ... ... వేద్యతయా

యగ్రహణ శక్తివలన జ్ఞానము కలుగుచున్నదని యనుమానము చెప్పు చున్నది ఈ జ్ఞానము ప్రమేయ జ్ఞానమేకాని సంపూర్ణజ్ఞానములేక సంవేద్యములు కాదు ప్రభాకరు ననుసరించి, విషయాకృతి గోచరించినపుడే సంవేద్యజ్ఞానము లభించును ఇంద్రియగోచరము లగు విషయముల కిది చెల్లును జ్ఞానరూపముల కాకృతి లేనందున నవి విషయములు కాజాలవు అవి యనుమానముచేఁ దెలియఁగలవు అనుమానమువలన నొక విషయరూపముగ నీ విషయలక్షణముగాని తెలియదు, విషయాస్తిత్వము మాత్రమే తెలియును జ్ఞానరూపము లాత్మపరిణామ ప్రవృత్తు లగుటచే ననుమానవిషయములని ప్రభాకర కుమారి లిరువురు తలఁచిరి

జ్ఞానము యుక్తమైనదగునా కాదా యనునదే బాహ్య విషయ ముగ నిర్ణయింపఁజాలదు బాహ్యవిషయముల రూపాంతరసృష్టి యుండదు బాహ్యప్రపంచమున వ్యవహార సామర్థ్యమునొసంగు ప్రత్యక్ష జ్ఞానశక్తియే జ్ఞానము సయుక్తమైనదని నిరూపించును సర్వజ్ఞానరూపము లిట్టివే, అనంతర మనుభవము గలిగి మన కుప దేశించువఱకు నవి వేచియుండవు ఒక విషయమును దెలియుజ్ఞాన మయుక్త మెన్నడునుగాదు జ్ఞానవృత్తు లయుక్తములైనచో, నవి యెన్నఁడు విశ్వాసపాత్రములుగావు జ్ఞానము స్వసంవేద్యమైనను, దాని సంసిద్ధి జ్ఞానసాధనములచే స్థాపిత మగును జ్ఞానలక్షణములందే జ్ఞాన సంసిద్ధి లక్షణము నున్నది [2]

జ్ఞానమును ప్రామాణిక మనియు నప్రామాణికమనియుఁ బ్రభా కరుఁడు విభాగించును ప్రత్యక్షానుభూతి ప్రామాణికము, స్మృతి

1) నాన్యత్ జ్ఞానాత్ రూపగ్రహణం స్వతఃప్రామాణ్యమనుమానం భవతి

2) తత్త్వచింతామణిలో గంగేశుఁడీ వాదమును ఖండించినాఁడు జ్ఞానహేతు వులే జ్ఞానప్రామాణ్యమును నిరూపించుచో నయుక్తజ్ఞానము యుక్తజ్ఞానము నొకటే యగును ఏల యనఁ రెంటికి నాధారము సమానములే మఱియు జ్ఞానము స్వప్రకాశమైనచో, సంశయజ్ఞానహేతు వేమో చెప్పుటకు మార్గములేదు

కాదు "ప్రామాణిక జ్ఞానమునకును స్మృతిజ్ఞానమునకును భేదమున్నది స్మృతిజ్ఞానమునకు ఇతరజ్ఞానమవసరము"[1] విషయమునకు బరోక్షసంబంధముగల జ్ఞానమయుక్తము పూర్వము తెలియకుండుట, ప్రామాణిక జ్ఞానలక్షణముగా ప్రభాకరుడును కుమారిలుడును జెప్పిరికాని, కుమారిలుడితర దోషములుకూడ లేకుండవలెనని నిర్ణయించినాడు జ్ఞానమంతయు యుక్తమైనదై, ప్రవృత్తి చోదకమగును

విపర్యయమనునది సత్ జ్ఞానము కాదు, జ్ఞానమంతయు స్వప్రకాశము, యథార్థమునైనచో "ఇది వెండి" యను జ్ఞానము విపర్యయము కాజాలదు ముత్తెపుచిప్పను వెండియని మనము పొరపడినపుడు, రెంటికి గల భేదమును వివేకించుశక్తి లోపించుటచేతనే విపర్యయమేర్పడినది, దృష్టస్మృతాంశముల రెంటి నొకజ్ఞానములో గలిపివేసితిమి మనచిత్తమునకు ప్రదర్శింపబడునదే జ్ఞానవిషయము 'ఇది రజతము'ను దానిలో మనచిత్తమునకు ప్రదర్శితమైనది 'రజతము' కని 'శుక్తి' కాదు ఇచట మనము శుక్తిని రజతమని భ్రమించుటలేదు ఏలన శుక్తి మన చిత్తమున ప్రవేశించలేదు స్మరింపబడిన విషయము గోచరించిన విషయము నొకటికాలేదు "ఇది రజతము" అను నిశ్చయము "ఇదియొక శుక్తిమాత్రమే" యను నిశ్చయముచే దొలగింపబడినది ఇచట విపర్యయహేతువు 'అఖ్యాతి' అనగా దృష్టస్మృతవిషయభేద వివేకలోపము దృష్టమైన 'ఇది' స్మరింపబడి "రజతము" రెండును యథార్థములే, రెండును వేరను భేదవివేకము లోపించినది దీని నఖ్యాతియందురు ఈ యవివేకహేతువు ఇంద్రియదోషములు, శుక్తి రజతసామ్యభావ స్ఫురణమునై యున్నది పూర్వదృష్టమైన రజతమును గూర్చిన మనస్సంస్కారము స్మృతమగును రెంటికి గల భేదమునుగుర్తించు వివేకలోపము ప్రవృత్తిహేతు వగును ప్రవృత్తి

[1] ప్రమాణమను భూతిః ప్రాస్మృతేః రనా, ॥ ... స్మృతిః పూర్వ ప్రతిపత్తి... (ప్రకరణ ... పు ...)

జ్ఞాన భూతిలో జ్ఞానమునకు యుక్తాయుక్త భేదము లేదు. ఏలన, రెండును గర్తకు సమానకర్మచోదకములే.

అన్యశాఖలు సిద్ధాంతవంగా విమర్శించినవి స్మృతిజ్ఞానము, ప్రత్యక్షజ్ఞానము, రెండును మనస్సునందు గోచరములగునా కాదా? చూపట్టకున్నచో నవి లేనవే. చూపట్టినచో వాని భేదము గ్రాహ్యమగుట దురూహ్యము. "అ విసర్గ్యయ" మున్నంతకాలము విషయము మనస్సునకు ప్రత్యక్షవిషయమే కాని క్షణికగృశ్యము కాదను విషయము నీ సిద్ధాంతము గ్రహించి యుండలేదు. స్మృతి భ్రంశము కలకాల మెట్లున్నదో చెప్పుట కష్టము. ఇది విషయము ప్రత్యక్షమను భ్రాంతిని కల్పించుచున్నది. ఈ విషయభేదజ్ఞానము లేనిచో వ్యక్తి ప్రవృత్తి ఎరుడగు టెట్లగుచున్నాడో చెప్పుటయు గుస్తరము. తా నెన్నడును గోరని ప్రత్యక్షవిషయమునగు శుక్తిజ్ఞానము నివృత్తి చోదకమగును, స్మరింపబడిన రజతజ్ఞానము ప్రవృత్తి చోదకమగును. రెంటికి భేదము తెలియని అజ్ఞు క్రియా పరతంత్ర మెట్లగునో దురూహ్యమగుచున్నది.

ప్రతిజ్ఞానరూపమునందును జ్ఞాతృజ్ఞాన జ్ఞేయములున్నవను ప్రభాకరుని వాదమును ఏ తత్త్వశాస్త్రము సమర్థించుట లేదు. మన మొక వస్తువు నెఱుగునప్పుడు, మన మెఱుగలుగు జ్ఞానమునందు మనవ్యక్తిగతాంశ మెల యుండవలెనో తెలియుట తెలియుట కిదుర హంకార దూషితుడు కొట్టు... జ్ఞానములో నా వ్యక్తిగతభావ ముండనవసరములేదు. ... యాలోచనము ప్రత్యక్షనిషయమని ప్రభాకరుడు పొరపడినాడు. ఒకడొక విషయమును గూర్చియు తన జ్ఞానమునుగూర్చి

1) శుక్తి ... ... స్మృతియం... లేదు. నేతదోషముచే నైనను, శుక్తి ... ... కాదని తెలియకుండు ... తదియ ...

2) ... ... వ్యాఖ్యానము ...

3) ... ...

4) ... ...

తలంచునప్పుడు, వానిభావములో విషయీవిషయములు రెండు నున్నవి జ్ఞాతృసంబంధము లేని యొకవిషయము తెలిసినదని మనమూహింపం జాలము కాని, తెలిసినదని తలంపకుండ వస్తువులనుగూర్చి యొకండేల తెలంపలడో తెలియుటలేదు జ్ఞానగోచరములై యున్న నిగూఢాంశ ములనుగూర్చి, విజ్ఞానములో నున్నతదశారూపమైన యంతర్విచారణ మునకుం దెలియంజేయును మం మెఱుంగుదుమని యెఱుంగకుండ దేని నెఱుంగంజాలమని ప్రభాకరుండు నమ్మినాండు, ౧ "నేనెఱుంగుదును," "నేనెఱింగితినని యెఱుంగుదు" అను రెండుభాగములకును భేదమును ప్రభాకరుం డెఱుంగనట్లు తోంచుచున్నది. ఇతనియు జ్ఞానము స్వప్రకాశ మైనచో వస్తువులు జ్ఞానరూపములై గోచరించును, కాని వాస్తవిరూప ములలోం గనపట్టవు, అందుచే నీవాదము విజ్ఞానవాదమగుచున్నది ౨ ఈ విజ్ఞానదోషము నుండి తప్పించుకొనుటకై స్వప్రకాశ జ్ఞానరూపములు గూడ ననుమానమువలననే తెలియునని ప్రభాకరుండు ప్రకటించెను. విషయములు దర్శింపంబడును గాని జ్ఞానరూపములు కావని శబరుండు చెప్పిన వాక్యమును విమర్శించుచు నీకంశు జ్ఞానరూపము అనుమానము వలననే తెలియునని చెప్పినాండు ౩ కాని యిది జ్ఞానరూపములు స్వప్రకాశము లను భావమునకు వ్యతిరేకమగుచున్నది అనుమితజ్ఞాన మాత్మ మనస్సంయోగము నియు నీసంయోగము జ్ఞానహేతువగుచున్న దనియు శాలికానాథుండు సూచించినాండు ౪, అనుమితజ్ఞానమంతయు నిదియే యైనచో జ్ఞానరూపము అనుమితములని చెప్పుట తప్పుగను జ్ఞానము స్వప్రకాశకమనినచో విజ్ఞానప్రమాదమున్నది, జ్ఞానము స్వయంప్రకాశముగలదనియే కాని దాని స్వభావశీలమెట్టిదో ప్రభా కరుండు మనకుం జెప్పలేదు జ్ఞానము పారమార్థిక సత్యార్థతగలదని వక్కాణించి, విషయీవిషయార్థ మెట్లు జ్ఞానసంశ్రితమైయున్నదో చూప

---

౧) [illegible] విషయజ్ఞానమందైనను [illegible] యజ్ఞానము జ్ఞానవిషయ [illegible] తెలియు మునని ఇటలీపండితుండైన బోసెల్లీ భావించెను

౨) శ్లో॥ వా॥ శూన్యవాదము పు ౨౩౩

౩) అత [illegible] బుద్ధేః

౪) ప్రకరణపంచిక పు ౬౩

యత్నించినాఁడు అతఁడీ సిద్ధాంతములో నితర విషయముల సన్నిటి నింకను, విశేషముగాఁ బరిశీలించినచో ద్వైతభావ విశ్వాసములను డగనాడియుండెడివాఁడే

౧౧ — కుమారిలుని జ్ఞానసిద్ధాంతము

ఆత్మప్రవృత్తిచేఁ గలుగు సంచలనము జ్ఞానము, తత్ఫలితముగా బాహ్యవస్తువివేకము సిద్ధించును ఒకవస్తుజ్ఞానము దీనినిగూర్చిన మరియొకజ్ఞానమునకుఁ బరిణమించదు, అది వస్తువ్యక్తీకరణమునే చేయును[1] ఒక జ్ఞానక్రియలో నాలుగంశములున్నవి (౧) జ్ఞాత, (౨) జ్ఞేయము, (3) జ్ఞానకరణము, (౪) జ్ఞాత కుమారిలు ననుసరించి, జ్ఞానము ప్రత్యక్ష విషయము కాదు, అది జ్ఞానముచేఁ బ్రకటితమైన వస్తుభావము ననుమానముచేతనే తెలియునది[2] ప్రతిజ్ఞానకర్మయందు నొకవిధమగు ద్రష్టృదృశ్యసంబంధమున్నది, ఇందు ద్రష్టయొక్క ప్రవృత్తి కొంత యున్నది ఇట్టి సంబంధముండుట వలన ద్రష్టయొక్క కర్మ ననుమానించుట కవకాశమున్నది ఈ కర్మయే జ్ఞానరూపము జ్ఞాతృజ్ఞేయ సంబంధమువలన జ్ఞానము లభించును, ఇది మానస ప్రత్యక్షమగును జ్ఞాతృజ్ఞేయములమధ్యఁ బ్రవేశించు నీ మానసదర్శనము లేనిదే, నాత్మకు విషయసంపర్కమే లభింపదు జ్ఞాతృజ్ఞేయములకుఁగల యిట్టి విశిష్ట సంబంధము వలననే, జ్ఞానాస్తిత్వ మనుమానింపఁబడును చిత్తమిచట నాత్మానాత్మలకు సంబంధమును గలుపునది జ్ఞానరూపములు స్వప్రకాశకములను వారుగూడ, జ్ఞాతృజ్ఞేయ సంబంధములో నిమిడియున్న జ్ఞానమంతర్దర్శన విషయమని యంగీకరింతురు గ్రహించు నాత్మకును గ్రహింపఁబడు విషయమునకును గల సంబంధమును జ్ఞానమనుకుడు, జ్ఞానజ్ఞేయమునకునుగల సంబంధమును తెలిసిననేగాని,

---

౧) శాస్త్ర... విద్యాంసుఁడై ... రోస్మిని యిట్లుచెప్పెను ప్రతిజ్ఞానప్రవృత్తియు ... యను మ ... తెలియఁజేయు ... యే జ్ఞానప్రవృత్తియు దానినే ... తెలియఁ జేయుదు ... కల్పవృక్ష ... పు, ౪౦౦

౨) జ్ఞాతృ ... జ్ఞాన ... పైకటరు

"ఘటము నాచేఁ దెలియఁబడినదని" చెప్పుటకు సాధ్యముకాదు [౧] జ్ఞానము స్వప్రకాశమైనచో, విషయము జ్ఞానమువలనఁ బ్రకటితమైన యెడల, జ్ఞానమునకును జ్ఞానవిషయమునకును గల సంబంధము దేని వలనఁ బ్రకటితమగును? రెంటికిఁగల సంబంధము నా జ్ఞానమే ప్రదర్శింపఁ జాలదు, ఏలన నది యుదయించిన కాలమునకుఁ బూర్వములేదు ఒక జ్ఞాన ముదయించినప్పుడు దాని విషయము నది ప్రదర్శించును, అందుచే రెంటికిఁగల సంబంధము నా జ్ఞాన వృత్తియే ప్రదర్శింపఁజాలదు జ్ఞాన క్రియ క్షణికమగుటచే, నది మొదట విషయమును బ్రదర్శించి, తరువాత విషయమునకుఁ దనతో సంబంధమునుగూడఁ బ్రదర్శించునని చెప్పఁజాలము జ్ఞానమునకును జ్ఞానవిషయమునకును గల సంబంధము స్వప్రకాశకమనియుఁ జెప్పఁజాలము, ఏలన దాని కెట్టి సాక్ష్యమునులేదు అందుచే నాత్మకును విషయమునకునుగల సంబంధ మంతర్బుద్ధి విషయమనియు దానివలన జ్ఞానాస్తిత్వము ననుమానించుచున్నాననియుఁ గుమారి లానుచరులు వాదింతురు [౨]

ఒక జ్ఞానవృత్తి గలదని జ్ఞానవిషయమున నుత్పత్తియైన అతిశయ లక్షణముచే రుజువగుచున్నది [౩] జ్ఞాతృజ్ఞాన జ్ఞేయములు మూఁడును చిత్తముచేఁ బ్రదర్శింపఁబడుచున్నవని వాదించువారైనను (త్రితయ ప్రతిభాసవాదులు) నీయతిశయలక్షణము నంగీకరింతురు. బాహ్యవస్తు యాథార్థ్యమును సాధించునుద్దేశముతో జ్ఞానవృత్తి స్వప్రకాశకమను సిద్ధాంతమును కుమారిలుఁడు తిరస్కరించినాఁడు, విషయమునం దుత్పత్తియగు నతిశయలక్షణముచే జ్ఞానవృత్తి గలదని యనుమానించు నీ తత్త్వమును న్యాయవైశేషికులు నిరసించిరి జ్ఞానవృత్తి జ్ఞాన విషయములో వికారము నుత్పత్తిచేయునని తలఁపరాదు ఒక విషయము తాను గ్రహింపఁబడుట దానిగుణముకాదు, అది జ్ఞాన జ్ఞాన

---

౧) అన్యథాజ్ఞాతో మయా ఘట ఇతి జ్ఞానజ్ఞేయ సంబంధో, జ్ఞాతృజ్ఞేయ సంబంధో వా న వ్యవహర్తుమ్ శక్యతే.

౨) శాస్త్రదీపిక పు ౧౫౮-౧౫౯

౩) అర్థగతో వా జ్ఞానస్య అతిశయ [illegible] జ్ఞానమ్. శాస్త్రదీపిక పు [illegible]

విషయ సంబంధమునుమాత్రమే సూచించును ౧ దీనికి సమాధాన ముగాఁ గుమారిలానుచరు లిట్లు చెప్పుదురు జ్ఞానవృత్తి దృశ్యమే యగుచో, నదియొక విషయ మగును దానిని గ్రహించుట కింకొక జ్ఞానవృత్తి కావలెను దీనిచే ననవస్థాదోషము సంభవించును అందుచే జ్ఞానవృత్తు లదృశ్యము లనియు, నవి జ్ఞానవిషయములను మాత్రమే

---

౧) జ్ఞాతతయనఁగా జ్ఞానవిషయముగానుండులక్షణము వాస్తవికతా స్వభావవర్ణనను సులభముకాదు ఒక విషయమువలన జ్ఞానవృత్తి యుదయించుటయే వాస్తవికత యైనచో, జ్ఞానవృత్తిహేతువులను నింద్రియాదికములను విషయములే కావలెను ఒక వస్తువులేని కాలమున దానియం దొకగుణము నుదయింపఁజేయుట సాధ్యముకాదు జ్ఞాతలక్షణము వస్తుగుణమే కాని గ్రాహింపఁబడు భూతభావివస్తువులలో నదికలుగుట కవకాశములేదు ఎచట క్రియ నియ్యాయములో నెడుకట నుత్పత్తిచేయ నేర్పే, జ్ఞానవృత్తి జనించిన వెనుక వస్తువునకు జ్ఞాతతాలక్షణ ముదయించుననుట యుక్తముకాదు పిలఁ బండులము లోదనముగా మారుటను సనము స్పష్టముగాఁ జూడఁగలము వస్తువులలో జ్ఞాతతాలక్షణ మట్లు గోచరించునదికాదు మఱియు నొక వస్తువు తెలిసినపుడు, దానిలో నొక యతిశయలక్షణము (జ్ఞాతత) జనించునని చెప్పినచో, నీ జ్ఞాతతాలక్షణము తెలిసినపు డింకొక జ్ఞాతతాలక్షణమిందు మఱల జనించవలసియుండుటచే ననవస్థాదోషము సంభవించును ఈ యనవస్థాపరిహారార్థము, జ్ఞాతతాలక్షణము స్వప్రకాశకమన్నచో, జ్ఞానవృత్తియు స్వప్రకాశకమే యనవచ్చును ఒక వస్తువు కాలత్రయమం దుండును అది గ్రహింపఁబడునపు డది వర్తమానవస్తువుగా గ్రాహింపఁబడును అందుచే వర్తమానకాల సంబంధమైన విషయావస్థయే జ్ఞాతతయగుటచే దీనివలన మన ముజ్ఞానవృత్తి ననుమానించి తెలిసికొందుమని వాదింపవచ్చును, కాని యీవాదము నిలువదు కాలము, వర్తమానకాల నిర్ణయము వస్తువునకుఁ జెందినది అది జ్ఞానవృత్తి జన్యముకాదు జ్ఞానవృత్తిచే గ్రాహింపఁబడునదే వస్తుజ్ఞానముచే జ్ఞానవృత్తియనుమానింపఁబడినదన్నచో, జ్ఞానవృత్తి ఆత్మగతమా వస్తుగతమా యనుప్రశ్న జనించును వస్తు వచేతనమగుటచే నందుండఁజాలదు అది యాత్మగతమైనచో, వస్తుజ్ఞానముచే ననుమానింపఁబడిన వృత్తియేది? అది జ్ఞాతృవ్యాపారరూపమన్నచో, దాని కారణము నిత్యమా అనిత్యమా అనిత్యమైనచో దాని కారణమేది? అదియాత్మ మనస్సంయోగజాతమన్నచో, నది వస్తువులో నింద్రియసంయోగ సహకారియగునుగావున, నిపన్నయు జ్ఞానవృత్తికారణములే యనవచ్చును ఆత్మప్రవృత్తిరూపమగు నొక సద్వ్యవర్తిత్వకారణ మూహింప నవసరములేదు అది నిత్యమనియు, ననుబంధకారణములచేఁ దాత్కాలిక జ్ఞానరూపములు గోచరించు ననియు వాదించుచో, జ్ఞానవృత్తిహేతువులుగా విడిసరిపోవును, గావున, నాత్మప్రవృత్తికారణము నూహింపనవసరములేదు (శ్రీధరుఁడు, న్యాయకందళి, పు ౯౬-౯౭) ఈ జ్ఞాతతా

ప్రదర్శించుశక్తి గలవనియు వారు వాదించిరి. అనుమానముచే
జ్ఞానవృత్తియు జ్ఞానవృత్తిచే విషయములును విదితములగును జ్ఞానము

లక్షణము అర్థధర్మమా జ్ఞానధర్మమా యను ప్రభాచంద్రుని ప్రశ్నకు ఇది విగ్ర
హింపబడి ఎప్పుడేగాని యింద్రియ విషయవస్తువులో నుండదు కావున నది అర్థధర్మము
కాదు మరియు సిద్ధాంతమునాత్మయొక్క ప్రత్యేకధర్మమై గోచరించును. అది జ్ఞాన
వృత్తులకు చెందదు. ఏలన, జ్ఞానవృత్తి కుమారిలు ననుసరించి యదృశ్యము. ఇది జ్ఞాన
వృత్తిలక్షణమని చెప్పఁబడెను. అగోచరమగునది జ్ఞాతతాధారము కాఁజాలదు. లేక జ్ఞాన
స్వభావమైన యీ జ్ఞాతతాలక్షణము దృశ్యమందుమా, జ్ఞానవృత్తియు నట్టిదేయని చెప్ప
వచ్చును. జ్ఞాతతాలక్షణ మర్థస్వభావమన్నచో దానికర్థప్రాకట్యమనియే తాత్పర్యము
కావలెను. జ్ఞానవృత్తియే యగోచరమైనచో, దానివలన గ్రహింపఁబడు వస్తువు నగో
చరమే యగును (ప్రమేయకమల మార్తాండము, పు ...) కుమారిలునను సరించి,
ఘటజ్ఞానము ఘటముందు జ్ఞాతతను పుట్టించుచున్నది. ఈ ఘటము
నాచేఁదెలియఁబడినది' యను ప్రత్యభిజ్ఞ కలుగుట చేతనే జ్ఞానవృత్తియున్నదనియు,
నది ప్రమాణమనియు ననుమానింపఁబడును. జ్ఞానము, జ్ఞానజ్ఞానము, ప్రత్యభిజ్ఞా జ్ఞానము
నొకటి వెనుక నొకటివచ్చునని న్యాయసిద్ధాంతము. చివరిరెండును కాలికములని
కుమారిలు నభిప్రాయము.

౧) తన ప్రమేయ కమల మార్తాండమునందు (పు ౩౧) ప్రభాచంద్రుఁడీ భావ
మును విమర్శించెను. మనము ప్రమాణముల ప్రక్రియను గలనే జ్ఞానము
యులే భిన్నాంశములను మన నిత్యానుభవములో స్పష్టముగాఁ జూచుచున్నాము.
దర్శింపఁబడి ప్రతివిషయ మొక ప్రత్యక్ష విషయముగాఁ జూడ నవసరము లేదు. ఆత్మ
యొక జ్ఞానవృత్తిగా దర్శింపఁబడునేగాని జ్ఞానవిషయముగాఁ గాదు. జ్ఞానవృత్తియు నొక
ప్రత్యక్ష దర్శనోపకరణముగా గ్రాహ్యము అత్యంతనవిషయము కుమారిలాను
యాయు లంగీకరించు నపుడాత్మ ద్రష్టయైనను వస్తుప్రదర్శన సాధనమగు జ్ఞానవృత్తియు
దర్శనవిషయమే యని కాదని యంగీకరింపవచ్చును. ఆత్మదృశ్యమే యైనచో, నదృశ్య
మగు జ్ఞానవృత్తితో నిమిత్తములేకుండ స్వయముగానే యొక బాహ్యవస్తువును గ్రహింప
గలదు. ఒక యుపకరణాంతరము లేనిదే, ప్రమాత ప్రవృత్తి నుదయింపఁజేయలేదని
నచో బాహ్యాభ్యంతరేంద్రియములు జ్ఞానోపకరణములు గావచ్చును. ఉపకరణము
లేనిదే, ప్రవృత్తి సాధ్యము కాదన్నో, ఆత్మ యన్నింటను వృత్తికో నాత్మ యుపకరణమేమి.
ఆత్మ కాత్మయే యుపకరణమైనచో, వస్తుజ్ఞానమున కదేయుపకరణము గావచ్చును.
ఆత్మయుఁ దత్ఫలజ్ఞానమును దృశ్యములని యొప్పుకొన్నచో, జ్ఞానోపకరణముకూడ జ్ఞాన
విషయముగాఁ గాక, జ్ఞానోపకరణముగా దృశ్యమనియు నంగీకరింపవచ్చును. మఱియుఁ
గరణజ్ఞానము కర్తనుండియుఁ దత్ఫలజ్ఞానమునుండియు బూర్తిగా వేరుకాదు. ఈ

స్వతః ప్రమాణవాదమును మీమాంసకు లంగీకరింతురు. సమ్యక్ జ్ఞానకారణముల కన్నిటికి స్వతః ప్రామాణ్యమున్నదని కుమారిలుడు నుడివినాడు. ఏలన, నే శక్తి స్వతస్సిద్ధము కానిదో దాని నెద్దియు నాదయింపజేయజాలదు. ... జ్ఞానమునకు కింద్రియ [illegible] సన్నికర్షాదులు సాధనములు గావచ్చును గాని జ్ఞానము స్వయముగా నే గాని వస్తువులను ప్రకాశింపజేసి, స్వతః ప్రమాణశక్తిని ప్రదర్శించును. కారణముల స్వచ్ఛత నిశ్చయించుటకు మనము వేచియున్నయెడల నితరకారణములచే నింకొక జ్ఞానవృత్తి జనించుటకును నిట్లే యనంత

రెండవ వృత్తి [illegible] ... ఆత్మయు, నాకు స్ఫురించిన నెఱుక ... జ్ఞానవృత్తియు [illegible] ప్రత్యక్షముగా గోచరించు ... చెప్పవచ్చును (ప్రత్యక్షమాత్రము ... గ్రాహ్యత [illegible] ... నేను ఘటమును నెఱుగుదును ... ఘటజ్ఞానగుణాపేతుడనై ... దానెఱుగను ఆత్మయు ఘటము వలనే ... ఘటజ్ఞానమును ప్రత్యక్ష వర్ణన ... మఱియు జ్ఞానోత్పత్తి ... ఏ ప్రమాణమును చూపలేదు.

౧) తత్ర గురూణాం మతే జ్ఞానం స్వప్రకాశత్వాత్, ... జ్ఞానప్రామాణ్యం తేనైవ గృహ్యతే. భాట్టానాం మతే జ్ఞానం మతి ప్రియం, జ్ఞాతతా ప్రత్యక్షా, తథావ జ్ఞానమనుమీయతే, మురారిమిశ్రాణాం మతే అనువ్యవసాయేన జ్ఞానం గృహ్యతే, సర్వేషా మపిమతే తద్ జ్ఞానవిషయక జ్ఞానేన తత్ ప్రామాణ్యం గృహ్యతే. సిద్ధాంతముక్తావళి పుట ౧౩౫

౨) మరియు [illegible] న్యాయరత్నాకరము [illegible]

౩) భావాత్మక ద్రవ్యోత్పత్తికి గారణ [illegible] యొక్క యుత్పత్తి యైనపుడు వాని కార్యములవిషయములో [illegible] ప్రకాశముగానే చైతన్యమొసగును. (...) ఘటోత్పత్తికి సృత్తికాదు [illegible] ... ఘటమే స్వయముగా జేయును ... ఒక జ్ఞానము [illegible] కొక కారణ మవసరము కావచ్చును ... వస్తునిజస్వభావ ... అది యితర కారణములపై నాధారపడదు. ఈ విధముగా స్వతః ప్రామాణ్యమునకును ఇంద్రియసంయోగ కారణాదులపై నాధారపడుటకును విరోధములేదని మీమాంసకులు వాదింతురు. జ్ఞానోదయానంతరమే యింద్రియ సంయోగాదు [illegible] ... తెలియును ... [illegible] విషయములో ... [illegible]

ముగా వేచియుండ వలసివచ్చుచో ననవస్థాదోషము సంభవించును [1]. స్వతః ప్రామాణ్యవాదము ననుసరించి, జ్ఞానవృత్తులన్నియు ప్రామాణికములే. వాని ప్రామాణ్యము జ్ఞానముల స్వభావములో విరోధమున్నఁగాని వానికారణములకు దోషములు సంభవించినఁగాని తొలఁగిపోవును.[2] మన మొక రజ్జువును సర్పముగా భ్రమించి తరువాత నది రజ్జువేకాని సర్పముకాదని తెలిసికొనినప్పుడు మన మొదటి జ్ఞానవృత్తి ప్రమాణము కాదని త్రోసివేయఁబడెను. జ్ఞాన కరణములలో దోషము లున్నవని మనము గ్రహించినపుడు జ్ఞానముయొక్క ప్రామాణ్యమును మనము శంకింతుము. పచ్చకామెర్ల జబ్బు గలవాడు ముత్తెపుచిప్ప పచ్చగానున్నదనుచు దోషము తన కంటిదని గుర్తించినపుడు ముత్తెపుచిప్ప తెల్లగానున్నదని యంగీకరించును. మన ముపకరణదోషములను గ్రహింపనంతకాలము సంశయమునకుఁ దావులేదు. ఇతర సాధనములవలన బాహ్యవస్తు యథార్థస్వరూపము తెలియుటవలనఁగాని, జ్ఞానోపకరణదోషములను గుర్తించుటవలనఁగాని జ్ఞానవృత్తుల ప్రామాణ్యము పరిహరింపఁబడును. ప్రతిజ్ఞానవృత్తియు సాధారణముగా నంగీకరింపఁబడిన జ్ఞానసాధనముగావున స్వప్రామాణికమని సందేహకారణము లేనంతవరకు నంగీకరింపవలసినదే. ఒక భావముయొక్క అప్రమాణత స్వతస్సిద్ధముకాక, విషయాకారములచే సంభవించునదే[3]. మనము సంశయములో నున్నను, సరిగా నొక దూరపువస్తువును జూచియో, అస్పష్ట కాంతిలోఁ జూచియో వస్తుస్వరూపమును సంశయించినపుడు, వస్తుదర్శనమునకు తగు పరిస్థితులు సవ్యమైనవైనపు డుదయించు జ్ఞానవృత్తివే సంశయనిర్మూలన మగును. కొన్ని సందర్భములలో రెండవ జ్ఞానవృత్తిదోషము తొలఁగించుటకు మూఁడవ దవసరము కావచ్చును, అట్లే నాల్గవదియుఁ గావలసివచ్చును, కాని పెక్కు సందర్భములలో స్వల్పజ్ఞానరూపసంఖ్యతో శంకానివారణ

1) శ్లో॥ వా. [illegible]
2) శ్లో॥ వా. [illegible]
3) శ్లో॥ [illegible] కారణ దోషజ్ఞానం బాధక జ్ఞానం [illegible] [illegible]

మగును.౧ కుమారిలుననుసరించి, జ్ఞానవృత్తిపరంపర నాలుగైదు గళలలోనికి పోవునప్పటికి అభింమజ్ఞాన మనిందవ్య నత్యమగును ౨ శుక్తి రజతభ్రాంతి జ్ఞానమును ప్రామాణికమేయును కుమారిలుఁడు విశ్వసించును కర్తృకాలమున నా జ్ఞానమున్నది అనంతరానుభవము దానినిఁ ద్రోసివేయుట వేరొక విషయము వస్తువు పచ్చగానున్న శుక్తిజ్ఞానములోనైనను పసుపుపచ్చదనము నిజమైనదే అది కంటిలోని కాలేయ సంబంధమైన పచ్చదనము ఒక యున్నతదృశ్యము మనుజుఁడా, స్తంభమా యను సంశయజ్ఞానమును కూడఁ ప్రామాణికమే, ఏలన మనమొక యున్నతమైనదానినిఁ జూచి, రెండు పొడుగైన వస్తువులను స్మరింతుము విపర్యయజ్ఞానమునకుఁ గారణ మసంపూర్ణజ్ఞానముగాని అజ్ఞానముగాని కావచ్చును కాని కేవలము దోషమైన జ్ఞానము కాదు ౩ దోషరహితమై, అవిదితపూర్వములైన విషయముల జ్ఞానమే ప్రామాణిక జ్ఞానమని పార్థసారథి నిర్వచించెను ౪ జ్ఞానము స్వప్రకాశకమును

---

౧) శ్లో॥ వా ౨-౬౧

౨) పార్థసారథి చెప్పినట్లు 'జ్ఞానదోషము' కారణములు ... కాలవస్తువులకు నింద్రియములకు సంబంధించిన లోపములై యున్నచో ... దోషము లేకుండినపుడు ... శుక్తి పూర్ణముగా ... స్వాధీన ... ఇంద్రియములై ... యొక్క ఘటమును ... సంశయము ... లేదు అందుచే నాతని ... లోపము గలదని ... లేదు ఇతర ... ప్రకాశమున్నది విషయ ... ప్రామాణ్యము ... నిశ్చితమగును (శ్లో॥ వా ౨-౬౮)

౩) జ్ఞానముయొక్క ప్రామాణికము మూఁడు విధములు — గుర్తింపు, అజ్ఞానము, సంశయము ... సంశయములకుఁ గొన్ని స్పష్టములగు లోపములే కారణములు — జ్ఞానములో ... కారణములు లేవు (శ్లో॥ వా ౨-౫౪, ౫౫)

౪) కారణదోషబాధక జ్ఞానరహితం ... గృహీతగ్రాహిజ్ఞానం ప్రమాణమ్ (శాస్త్రదీపిక ౧-౧-౫)

విషయమిందుఁ బోషింపఁబడినది ౧ స్వతః ప్రామాణ్యస్వభావముగల జ్ఞానలక్షణము దీనఁ దిరిగి చెప్పఁబడినది ప్రామాణ్యము జ్ఞానలక్షణము కాని యితరజ్ఞానములతో నిది సరిపడి విరోధములేనిదగునా యను సమీక్షచేయవచ్చును అదంతయు బాహ్యపరీక్షయే ౹ ఈ పరీక్ష జ్ఞానముయొక్క యాంతరంగిక స్వభావమును జెప్పదు

సత్యస్వభావము సామరస్యమేయై, దానికి వేరొక పరీక్ష యవసరములేనిచో, సత్యమును దెలియుటే కష్టమైనదగును, ఏలన నిది మనము బయల్పడుటకు వీలులేని సుడిగుండమునకుఁ జేర్చును నాలుగై దు జ్ఞానవృత్తులతో సంశయిలిచ్చేద మగునని కుమారిలుఁడును పార్థసారథియుఁ జెప్పవచ్చునుగాని, విషయాంతర జ్ఞానముచే జ్ఞానపరిశీలన మవసరమైనచో, నప్పుడే జ్ఞానమును సంపూర్ణప్రమాణమని చెప్పఁజాలము.౨

జ్ఞానవృత్తులకు రూపములు లేకున్నచో వాని భేదములను గుర్తించుట సాధ్యముకాదని మీమాంసాసిద్ధాంతవిమర్శకులు చెప్పుదురు రెండు జ్ఞానములకు భేదమును దెల్పునదిజ్ఞాన విషయమే కావున, జ్ఞానము విషయరూపమును ధరించునని చెప్పఁబడెను జ్ఞాన జ్ఞానవిషయములకు సమానత్వ మున్నదని చెప్పఁబడెను తెలియు నాత్మకును, తెలి

౧) కాన్, చూ ఝా ప్రభాకర మీమాంస ౨ ఈ క్లిష్టస్థితిలోఁ ప్రమాణశుద్ధిము రెండర్థములతో వాడఁబడెను ... ప్రబలజ్ఞానక్రియయు కొక జ్ఞానక్రియగాఁ ప్రమాణమైనదే ఈ యర్థములో పర్యాయము, స్మృతి మున్నగునవిఁ ప్రమాణములే కాని, వ్యవహారసిద్ధి ననుసరించి, ... జ్ఞానము క్రియాదశమో యిది ప్రమాణమనియుఁ ... గాఁ ... విభాగము చేయఁబడెను చూ పి శాస్త్రి: పూర్వమీమాంస ౨ అ

౨) ఈ క్రిం... చెప్పినదానననుసరించి యిది ప్లొటొ ఎండిటుని భావముగాఁ ... ... సత్యము ... కొక ... తో సామరస్యమున్నంతమాత్రము... ... యని నిర్ణయించఁజాలము సద్యోజ్ఞానములేని కారణముచే సామరస్యమాత్రము విశ్వయాత్మకము ... జ్ఞానమంతయు ... తర ... నముపై నాధారపడియుండునను ... శాశాసంక్రమణమున ... గోళకట్టుట కొక యిటుక నింకొక యిటుకపైఁ బెట్టుటయేకాని ... టుకయు భూమిపైఁబెట్టుట ... గును (మైండ్ ... పే ౩౩)

యుంబడు వస్తువునకును సమత యున్నచో, నొకవస్తువు నాత్మతెలిసికొను నని చెప్పవలనుపడదని మీమాంసకుని వాదము. జ్ఞానభేదమున కాధారము రూపమేకాదు. ఒక విశిష్టధర్మమువలన వ్యక్తమగు సంవేదన లేక నొక వ్యక్తియొక్క జ్ఞానమున్నది, ఆ వ్యక్తిచే నాజ్ఞానము విషయ సంబంధ ప్రవృత్తిని గలిగించును. ఏ వస్తువుపై నీప్రవృత్తి ప్రసరించునో యా వస్తువే గ్రహింపఁబడును. అట్టిజ్ఞాన మొక విశిష్టవస్తు సంబంధ వ్యాపారమును గల్గించునుగావున, భేదమున కాధారమగుచున్నది.

జ్ఞాన స్వప్రకాశత్వ సిద్ధాంతమును నైయాయికు లంగీకరింపరు. జ్ఞానము స్వతః ప్రమాణవిలసితము కాదు. మన జ్ఞానరీతులన్నియు సత్యసంగతములని చెప్పఁజాలము. మనము మనభావముల ననుసరించి పనిచేయునపుడు కొన్ని ఫలించుటయుఁ గొన్ని వ్యర్థములగుటయు జరుగుచున్నది. ఫలించినవానికిఁ బ్రామాణ్యమును, విఫలములైనవాని కప్రామాణ్యమును మన మనుమానముచేఁ దెలియుచున్నాము ౧

జ్ఞాన స్వప్రకాశకత్వము సర్వజ్ఞానములయొక్క విడఁదీయరాని గుణమే. సామ్య, సామరస్యములు ప్రామాణ్యమును బరీక్షించునుగాని జనింపఁజేయులేవు. అవి మనకుఁ బ్రామాణిక జ్ఞానస్వభావమును వర్ణింపఁజాలవు. జ్ఞానప్రవృత్తి గ్రహించుటకు వస్తువులను దెలిసికొనుటయే ఇందు మనకున్నకు యథార్థ ప్రపంచసంబంధ మిమిడియున్నది. ఒకవిధముగా మన కనివార్యములగు విజ్ఞానసూత్రముల ననుసరించి పని చేయును. "ఇది రొట్టె" యని మనము చెప్పవచ్చునప్పుడు, మనము రొట్టెయనునది నిజముగా రొట్టె కాకుండవచ్చును. కాని యా క్షణమునకు మాత్రమది రొట్టెయని గ్రహింపఁబడెను, ఆ క్షణమున కా భావ మనివార్యమైనది. అప్పటి కెట్టిసంశయమును మన మనస్సున కలిగింపఁజేయుదు. మనవిర్ణయ మప్పటికి సంపూర్ణసత్యమే. అవి సత్యములైన నసత్యములైనను మన నిర్ణయము లన్నిటికి సిద్ధి యనివార్యతా లక్షణమున్నది. భావనిర్ణయము మనఁగా నూహావిహారమని యర్థము

౧) [illegible]

మన మనస్సునకు గోచరించు నద్దానిని మన మంగీకరింపక
నీ యథార్థజగత్తు మన మానసికవృత్తులను నియమించును
ర్ణయమునందును, మనకు గోచరించునది మనకప్పటి కగోచరమై
న విశేషముగా నున్నదని సూచించును బ్బినిర్ణయమునందును
ంచినదానిని విస్తరించు మానసికవ్యాపారంగు నుండును మనః
త్తి దృశ్యవిషయమున కర్థము చెప్పఁజాలని, యది యింకను
ర్జమగు లోకములోని యొక భాగమె ని నిశ్చయించును
ంసకులు యథార్థవస్తు ప్రపంచాస్తిత్వ పోషకులే, కని యొక
ముయొక్క ప్రామాణ్య మితర నిర్ణయములపై నాధారపడియుండు
ప్పిన కుమారిలుని వాదమువలన, వీరి సిద్ధాంతము సామంస్యమే
సామ్యము కాదనితోఁచును వివిధనిర్ణయములకు సమన్వయ
వలెను కాని యీ యాంతరంగిక సమన్వయము చాలదు
ర్థ జగత్తు సమన్వయము కలిగినదిగావున మననిర్ణయసమన్వ
ప్రామాణ్యస్థాపన మొనర్చుచున్న ని చెప్పుదురు

మన కనుభూతమగుచున్న యథార్థజగత్తునకును మన మనస్సు
గల సంబంధమునుగూర్చిన మూలసమస్యను మీమాంసకు లెత్తు
న మన మనస్సునకు బాహ్యమును నిజమగు జగత్తొకటి యున్న
పాతృ స్వభావమును వా రంగీకరించిరి మనభావములకును యథా
వులకును సామ్యమును గూర్చి క్లిష్టసమస్యలను బరిష్కరించుట
ము లేకుండ సర్వజ్ఞానరూపములు స్వతః ప్రమాణయుక్తములను
సమును మీమాంసకులు ప్రతిపాదించి తృప్తినొందిరి

౧౨ – జీవాత్మ

వేదవిధుల ననుసరించి, కర్మల కింకొక లోకము, శుభ ఫలితము
నని చెప్పఁబడెను దేహపాతానంతరము జీవించు నొక యాత్మ
నీ వేదవిధులు నిరర్థకములగును సోమయాజి స్వర్గమునకుఁ
నియున్నది, స్వర్గమునకుఁబోవునది రక్తమాంసకల్పిత దేహము
అది యశరీరమైన యాత్మకావలెను ౧ ఆత్మాస్తిత్వమునుగూర్చి

౧) ౧ ౨ ౩

జైమిని యొక్క ప్రమాణ వివరణములను [illegible] దీనిని [illegible] వేదాంతము చూపిన హేతువులనే యంగీకరించినట్లు తోఁచును (1) ఆత్మ లేక పురుషుఁడు బుద్ధీంద్రియములనుండి వేఱైనవాఁడు, నిత్యుఁడు, ద్రష్ట యొకఁడున్నాఁడనియు, నాతఁ డాత్మవిదుఁడనియు, నాతఁ డితరులు చూపుటకుఁగాని చూచుటకుఁగాని, లభింపఁ డనియు శబరుఁడు పలికినాఁడు (2) ఆత్మ, జ్ఞానస్వరూప మను భావము శబరుని భావమునకు సరిపోవును విజ్ఞానవాద నిరసనా(3) మాతఁడు జ్ఞానము నెఱుఁగు కర్తయొకఁ డున్నాఁడనియు, నాతని నాతఁడే యెఱుఁగుననియుఁ జెప్పెను (4).

బుద్ధీంద్రియములకు విలక్షణమైన దాత్మయని మీమాంసకులు భావింతురు నిద్రలోపల బుద్ధి విరతి నొందినపు డాత్మయుండును రెండు వేఱుకాలములలో నున్నను రెండు నొకటియని చెప్పరాదు ఇంద్రియములు నశించినను, శిథిలమైనను, నాత్మ చెడునది కాదు కావున నాత్మ యింద్రియములుకాదు వివిధేంద్రియ వ్యాపారములను సమన్వయించు శక్తి యొకటున్నది దేహము భౌతికము సర్వజ్ఞానరూపములయందును ద్రష్ట దేహమునకు భిన్నుఁడై యున్నాఁడని యెఱుఁగుదుము, దేహాంగములు జడములు, వాని కలయికచేఁ జైతన్య ముద్భవింపదు దేహము

---

(1) రెండు మీమాంసలకును వృత్తికారుఁడైన ఉపవర్షుఁ డాత్మవిషయ వృత్తాంతమును [illegible] (1-1) శబరుఁడు నిర్దేశించినట్లు కలిగి యుండునని తోఁచును [illegible] ఆత్మవాదమును [illegible] శ్లోకమున [illegible] చెప్పెను (శ్లో [illegible]).

[illegible] ఆత్మావాదము [illegible] మీమాంసాభాష్యము [illegible]

(2) 1-1-5

(3) స్వసంవేద్య [illegible] ద్రష్టు [illegible]

[illegible]

దాని కతీతమగు నొక లక్ష్యసిద్ధికి సాధనము, అందుచే దానిని నడపువాఁడాత్మ కుపకరణమని చెప్పుదురు పూర్వ స్మరణశక్తిచే నాత్మ యుండుట సత్యమని తెలియుచున్నది ఆత్మకుఁ బరివర్తన మున్నదని అంగీకరింపఁబడెను గాని, యెన్ని పరివర్తనము లున్నను నది స్థిరమై నిలుచుచున్నది. ఆత్మయను ద్రవ్యమునకు జ్ఞాన మనున దొక గుణము (1) ఆత్మ మారుచుండు ననులక్షణము దాని శాశ్వతత్వమునకు హానికరము గాదు (2) మనము కర్మఫల మనుభవించునపుడు చేసిన కర్మలను మఱతు మనుటయు నాక్షేపణకాఁజాలదు ఆత్మయనఁగా భావపరంపరా రూపమే యనియుఁ, పూర్వభాగమునుండి జనించిన సంస్కారమే తరువాత భాగము నుదయింపఁజేయు ననియుఁ జెప్పిన బౌద్ధవాద ఖండనార్థము, కర్మసూత్ర మర్థసహితమైనచో, భిన్నభావాంతర్గతమైన యాధార మొకటి యుండవలెనని కుమారిలుఁడు ప్రకటించినాఁడు కర్మ ఫలానుభవ నియమమునకును, పునర్జన్మావకాశమునకును గారణములను బౌద్ధులు చూపఁజాలరైరి ఇచట లింగదేహాస్తిత్వసిద్ధాంత ముపకరింపదు ఏలన దానికిని భావములకును గల సంబంధరహస్యము తెలియునది కాదు బౌద్ధభావపరంపరావాదము ననుసరించి, స్వీయజ్ఞానము, కామము, స్మృతి, సుఖదుఃఖాదులకుఁ గారణము లేదు అందుచే, భావసామర్థ్యము గలిగి, నిత్యమై, పునర్జన్మావకాశముగల దొకటుండవలెను ఆత్మ అణుపరిమాణము గలదికాదు, ఏలన దేహములోని భిన్నభాగములందలి మార్పులనది గమనించును, అది సర్వవ్యాపిత్వము గలిగి, జన్మాంతరములందు వివిధదేహములతో సంబంధము నొందఁగలదు తనతో సంబంధముగల దేహము నాత్మ ముక్తి లభించువరకు నడపును సర్వవ్యాపియైన యాత్మ కర్మచేఁ గలదు, ఏలయనఁ కర్మ మనఁగా నణుసంచలనమేకాదా, ఆత్మశక్తిచే దేహము చలించును

---

౧) శ్లో. వా. ఆత్మవాదం శ్లో. ౧౦౦

౨) శ్లో. వా. [illegible]

అనుభవవైవిధ్యమునకుఁ గారణముండవలెను, గావున నాత్మ నానాత్వ సిద్ధాంతమును మీమాంసకు లంగీకరించినారు. శరీర ప్రవృత్తులాత్మలు లేనిచో జరుగవు గావున నాత్మాస్తిత్వమనుమానింపఁబడుచున్నది. నా ప్రవృత్తులకుఁ గారణము నా యాత్మయైనట్లే యితరుల ప్రవృత్తుల కితరుల యాత్మలే కారణములు. ఆత్మగుణములైన ధర్మాధర్మముల భేదమునకుఁ గారణముగ ననేకాత్మలుండవలెను. ఒకే సూర్యుఁడు భిన్నవస్తువులలోఁ బ్రతిఫలించి, భిన్నగుణములను గలవాఁడైనట్లే, ఒకే యాత్మ భిన్నదేహములలోఁ బ్రతిబింబించి, భిన్నగుణములు గలిగినదిగా గోచరించుచున్నదను వాదము నసంగతము, ఏలన గుణభేదమునకుఁ గారణము ప్రతిబింబకారణములైన వస్తువులేకాని సూర్యుఁడు కాఁడు. ఈ యనుమానము నిజమైనచో నాత్మకుఁ జెందినవిగాఁ గనిపెట్టుచున్న భిన్నలక్షణములు నిజముగా దేహములకుఁ జెందినవే కాని పరమాత్మ యొక్కవి కావని స్పష్టమగును. కాని సుఖదుఃఖాది గుణము లాత్మగుణములే కాని దేహమునకుఁ జెందవు.

ప్రభాకరు నభిప్రాయములో నాత్మ యుచ్ఛ్వాస క్రియానుభూతి సుఖదుఃఖాదిగుణముల కాశ్రయమైన యొక అచేతనస్వరూపము. అది నిత్యము నేకమునైన యాత్మ యొకటున్నదని మనకుఁ బ్రత్యక్షజ్ఞానములేదు. నిత్యములైన విజ్ఞానవిషయముల గుర్తించు శక్తివలన నాత్మాస్తిత్వము పరోక్షముగాఁ దెలియును. ప్రత్యభిజ్ఞయను దానిలో స్మృతియు, నిప్పటి ప్రత్యక్షానుభవమును గలవు. అనగా నొక పూర్వానుభవమును స్మరింపఁగలుగుచున్న కారణమువలనఁ బూర్వప్రస్తుతానుభవములు రెంటికి నేకమైన యొక యాత్మ యున్నదని స్పష్టమగుచున్నది.

---

1) బుద్ధీంద్రియ శరీరేభ్యో భిన్నాత్మా విభుర్ధ్రువః, నానాభూతః ప్రతిక్షేత్ర మర్థవిత్తిషు భాసతే

([illegible]) [illegible]

2) కర్తా భోక్తా [illegible] [illegible] ప్రకృతి సిద్ధాంతమందు [illegible]

అందుచే ప్రభాకరునమనుసరించి నిత్యమగు నాత్మ లెక నేకమగు వ్యక్తిత్వము ప్రత్యభిజ్ఞకు విషయముకాదు దాని కార్యయమని తెలియుచున్నది (1) అది సర్వవ్యాపి, మార్పులేనిది అది స్వప్రకాశము కాదు, ఏలన గాఢనిద్రలో నాత్మయున్నను మనకు జ్ఞాన ముండుటలేదు "నేను ఘటము నెఱుంగుదు" అను స్వప్రకాశకజ్ఞానము ఘటము నొక విషయము గాను, నాత్మను ఘటజ్ఞానాశ్రయముగాను వ్యక్తీకరించును జ్ఞాన విషయమగు ఘట మెట్లు వెంటనే తెలియునో, అట్లే జ్ఞానాశ్రయమైన యాత్మయు నట్లే వెంటనే తెలియును 'నేను' గా గోచరించునది సర్వవిషయ విరహితమైన యాత్మయే సర్వజ్ఞానరూపములలో నాత్మ వ్యక్తమగును గావునను, దేహజ్ఞానము లేనివానికిం గూడ నది వ్యక్తమగును గావునను, నాత్మ దేహాభిమానమైనదని గ్రహింపఁబడెను ఆత్మస్వస్వరూపములో గోచరించునదికాదు, జ్ఞానప్రవృత్తికిఁ గర్మగాఁగాక కర్తగా నది విదితమగును జ్ఞానవృత్తి యాత్మయందు స్వీయఫలము నుత్పత్తిచేయదు, అందుచే నాత్మ బాహ్యాభ్యంతరదర్శనవిషయము గాదు విషయజ్ఞానవిరహితమైన ఆత్మజ్ఞానము లేదు ఆత్మజ్ఞానమునకుఁ గర్తయుఁగర్మయుఁగూడఁ గాఁజాలదు (2) ఆత్మ వివేకహీనమైనను నది కర్తయు, భోక్తయు సర్వవ్యాపియునై యున్నది ఈవిధముగా నాత్మబుద్ధీంద్రియ దేహములకు భిన్నమై నిత్యమై సర్వజ్ఞానరూపము లచే వ్యక్తమగుచున్నది ఆత్మ యణుపరిమాణము గలదని కాని, తాను ధరించు దేహపరిమాణము గలదని కాని ప్రభాకరుఁ డంగీకరింపఁడు అది సర్వవ్యాపియైనను నింకొక దేహములో జరుగు విషయముల నాత్మ యనుభవింపఁజాలదు, ఏలన దన పూర్వకర్మానుభవమైన దేహమునందు జరుగుదానినే యది తెలిసికొనును దేహమున కొకటిగా నాత్మ లనేక

---

(1) అద్వైతులము దీనినంగీకరింపరు ... యందు వర్తమానాత్మరూ యున్నది పూర్వానుభవములోఁ బూర్వాత్మయున్నది ఈ రెంటికి ననుసంధానము ప్రత్యభిజ్ఞవలననె కలుగును ఈ ప్రత్యభిజ్ఞ కింకొకటి దానికి మఱొకటియు ... గావలయుటచే ననవస్థ యేర్పడును ... మనత్మా ... నిరూపింపఁజాలవు ఏలన ... జ్ఞానములు కలుగక పోవచ్చు

(2) శత్రుదీ ... [illegible]

ములుగలవు. ముక్తావస్థలో నాత్మ శుద్ధ రూపమునను౦డి, సర్వవస్తు జ్ఞానాశ్రయుమై ప్రకాశించును కాని సుఖదుఃఖాదులకు దేహసంబంధమవస రముగావున నట్టి యనుభవ మా ముక్తావస్థలోని యాత్మకు సంబంధించు నదికాదు. ఆత్మోత్పత్తికిఁగారణములేదు. కావున దానికి నాశనములేదు. ప్రత్యక్షానుభూతికిఁ గర్తయు, విషయమును గూడ నాత్మయే యగు నవుటలో వైరుధ్యములేదని పార్థసారథి వాదించినాఁడు. జ్ఞానప్రవృత్తి వలన నాత్మ వ్యక్తమగుచున్నదని ప్రభాకరుఁడు చెప్పినపు డాత్మ సంవి ద్విషయముకూడనై యున్నదని యాతని యభిప్రాయము. స్మృతి ప్రత్యభిజ్ఞలలో విషయము మాత్రమే బుద్ధికిఁ గోచరించునుగాని యాత్మ లేక కర్తకాదు. ఆత్మయే ప్రత్యక్షానుభవవిషయముగా గ్రహింపఁబడును, అదియే వర్తమాన స్మృత్యభిజ్ఞావిషయముగా వ్యక్తమగును. ఆత్మ యొక్క ప్రత్యభిజ్ఞలో నాత్మవిషయముగానిచో, నట్టి ప్రవృత్తి నిర్విష యక మగును, కాని నిర్విషయికమైనజ్ఞానవృత్తియుండదు. అందుచే నాత్మ యాత్మజ్ఞానవిషయమని చెప్పవచ్చును.[1] వస్తువు లెట్లు ప్రామా ణికజ్ఞానవృత్తిచేఁ దెలియునో, ఆత్మయు నట్లే తెలియును కాని, యెప్పుడైన నాత్మ కర్తయేకాని విషయము కాదు. ఒక నడచుచున్న మనుజుఁడు, నడచుటయను కర్మ తనదైనను, దానికిఁ గర్తయగునేకాని, నడకకు విషయము కానట్లే యని గ్రహింపవలెను.

కుమారిలానుచరుల ననుసరించి, యాత్మ ప్రతిజ్ఞాన వృత్తిలోను వ్యక్తమగుటలేదు. ఆత్మ ప్రతిజ్ఞానవిషయమును గుర్తించదు. "ఇది యొకఘట" మని మన మెప్పుడు గ్రహించి యాఘటమును మనము గ్రహించినట్లుగా నెఱుఁగుము. ఆత్మ వస్తుజ్ఞానమునకును గర్తగఁగాని కర్మగాఁగాని వ్యక్తముకాదు, కాని కొన్ని వేళల వస్తుజ్ఞానముతోఁ బాటుగ విశిష్టమగు నహంప్రత్యయిజ్ఞానము కలుగుచున్నది. అట్టిజ్ఞాన మున కాత్మ విషయము, అహాత్మజ్ఞానమున నాత్మయు వ్యక్తమగును గాని యదెల్లప్పుడు స్పష్టముగా వ్యక్తము గాకపోవచ్చును. అది ఆత్మ జ్ఞానమునందే సువ్యక్తమగును. అది విషయజ్ఞానము వంటిదికాదు.

---

[1] ప్ర॥ వా॥ ౨౪౪

చేతనాత్మకజీవితములో వస్తుజ్ఞానముకంటె నాత్మజ్ఞానమున్నతతరదశను జూపును

అత్మయు సంవిత్తు (Consciousness) ని కటికాదని నిశ్చయించి, యందుచే నాత్మ స్వప్రకాశకము గాదని ప్రభాకరుఁడు చెప్పవలసి వచ్చెను కాని యీ భావమును సమర్థించుట సాధ్యముకాదు ఆత్మ ప్రమాత, లేక జ్ఞాత ప్రభాకరుఁడు సంవిత్తునే జ్ఞాతయని వర్ణించి, యొకప్పుడు జ్ఞానమనియుఁగూడఁ బ్రకటించెను ౧ ఆత్మ మనస్సునకు గోచరించు విషయమను కుమారిలుని వాదమును ఖండించుటకై, ఆత్మ స్వప్రకాశకమనియు, బాహ్యవస్తుజ్ఞానము ౨ నకు సంబంధముకలిగి యున్నదనియు నందుచే నదిసంవిత్తున కాశ్రయరూపమగు నచేతనము కాదనియు శాలికనాథుఁడు వచించినాఁడు సంవిత్తుస్వప్రకాశక మైనది, కాని యదిసంవిద్విషయముగా గ్రహింపఁబడకపోవచ్చును జ్ఞానవృత్తి యాత్మపరిణామ రూపము అనియుఁ జెప్పఁబడెను అందుచేసంవిత్తు ఆత్మస్వభావమని చెప్పవలెను, కాకున్నచో నది జ్ఞానరూపముగా మార్పునొందఁ జాలదు ఆత్మలేక సంవిత్తు, సంవిత్తునకెన్నఁడును విషయము కాఁజాలదు అంతమాత్రముననది యచేతనమని చెప్ప రాదు అది సర్వజ్ఞానాధారము జ్ఞానమునందది కర్తగాఁజూపట్టును నే ననునది యాత్మ! సర్వజ్ఞానమునకు దానినేకర్తగా మనము గ్రహించుచున్నాము ఆత్మ ద్రవ్యగుణధర్మములలో నేదియుఁగాదు అది కేవల సంవిత్స్వరూపము అహంకారముతో సంపర్కము కలిగినపుడది యహంభావమను భ్రాంతి జనించునని యద్వైతవేదాంతము నుడువుపద్ధతి గాఢ సుషుప్తిలో సర్వాహంకారబంధములనుండియు విముక్తమగును, గావున నాత్మయట్టి గాఢసుషుప్తిలో నహంభావరూపముగా గోచరింపదు వస్తుజ్ఞానమునందు సర్వవ్యాపియగు నాత్మ తనకు వస్తుజ్ఞాన సంబంధ లక్షణముతో గోచరించును ఇనవాదమద్వైత వేదాంతభావమునకు

౧) సంవిత్తు అని దెలియుట అను అర్థములో నుపయోగింపఁబడెను సంవిద్వృత్తి కారణం, ఆత్మమనస్సన్నికర్షాఖ్యం (ప్రకరణపంచిక పు. ౬౩)

౨) స్వయంప్రకాశత్వేన, న హ్యప్రతీతిగోచరత్వేన॥ (ప్రకరణపంచిక పు. ౧౫౧)

నరిపడును గావున ప్రభాకరుఁడు విశేషముగా దీనిని వక్కాణించుట క్లిష్ట పడఁడు. ఏలన వ్యక్తులభిన్నత్వమును కర్మల విషయమున పృథగ్వ్యక్తి బాధ్యతనుస్థాపించు మీమాంసాసిద్ధాంతమునకు అక్ష్యము. ప్రభాకరుఁడు చెప్పినాఁడు "'నేను' 'నాది' యనుశబ్దములాత్మను గూర్చిన మిథ్యాభావము ననువిషయమును ప్రపంచ విషయసంగత్యాగ మొనర్చిన వారికిం దెలియఁపలెనుగాని, కర్మసంగులైనవారికిఁ గాదు"౧

కుమారిలు ననుసరించి యాత్మ దేహముకంటె భిన్నమైనది ఆత్మయనఁగాఁ జిత్స్వరూపమే. జీవాత్మ లనేకములున్నవి౨ జీవాత్మ లన్నియు నొకే స్వభావముగలవి. కావున నాత్మయొకటేయని యుపనిషత్తులు పలుకుచున్నవి౩ ఆత్మ చిత్స్వరూపము, జ్ఞానప్రవృత్తి కాశ్రయము, ఆత్మజన్యమే జ్ఞానవృత్తి౪ 'అహం' భావమువలన నాత్మాస్తిత్వ మూహింపఁబడినది. ఆత్మ యితరుల కగోచరము౫ ఒక ఘటమెట్లు ప్రత్యక్షవిషయమో యట్లే ఆత్మయు జ్ఞానవిషయమైన ప్రత్యక్షమున్నదే. అది మానసికప్రత్యక్షవిషయము. ఆత్మజ్ఞానద్రష్టయు విషయమునుగూడ నై యున్నది. ఇందెట్టి వైరుద్ధ్యమునులేదు౬ ఆత్మయందు జ్ఞానవిషయరూపమగు ద్రవ్యాంశమును, జ్ఞానద్రష్టయగు రూపముల బోధాంశమును గలిగియున్నది౭ ప్రభాకరానుచరులు

---

౧) బృహతి, పు ౨౨ ఎంగాల్ ఏషియాటిక్ సొసైటీ ప్రాతప్రతి

౨) శ్లో॥ వా॥ ఆత్మవాద ౭౩, పు ౭౪ ౭౫

౩) తంత్రవార్తికము, ౧ ౧ ౫

౪) రామానుజుఁడిట్టి భావమును స్వీకరించి, జ్ఞాన మాత్మలక్షణమనియు నది వృద్ధిక్షయముల నొందుచుండుననియుఁ జెప్పెను. జ్ఞాన మాత్మపరిణామమనియు నది ప్రమాణములచే లభించుననియుఁ గుమారిలుఁడు చెప్పెను.

౫) శ్లో॥ వా॥ ఆత్మవాదము॥ ౧౪౨-౧౪౩

౬) శ్లో॥ వా॥ ఆత్మవాదము॥ ౧౪ ౧౦౭

౭) పార్థసారథి న్యాయరత్నాకరే - ఆత్మనోఽస్తి అంశద్వయం, చిదంశో౽చిదంశశ్చ; చిదంశేన ద్రష్టృత్వం అచిదంశేన జ్ఞాన సుఖాది పరిణామిత్వం నాం అహం జానామీతి జ్ఞేయత్వంచ॥

(శ్లో॥ వా॥ పు॥ ౭౨౨ ౭౨౩॥ వ్యా॥)

దీనినాక్షేపింతురు. ఆత్మలోని ద్రవ్యాంశ మచేతనమైనచో నదియాత్మయే కాజాలదు. నిజముగానున్నది చిత్స్వరూపమే, ఇదికర్తయేకాని విషయము కాజాలదు. అది యవిభాజ్యమగుటచే నొకే కాలమున నది కర్తయు విషయముకూడనగు మార్పులనొందుట కవకాశములేదు. ద్రవ్యత్వము జ్ఞానవిషయమైనచో నాత్మ ఘటమువలెనే ద్రవ్యముకావున నది జ్ఞాత లేక కర్తకాజాలదు. శుద్ధజ్ఞానస్వరూపము జ్ఞాతయనియు, వ్యావహారికసిద్ధమైన జ్ఞానము విషయమునియు [౧] గుమారిలుడు వాదించునెడల, మన కప్పుడు మూడురకములున్నవి, శుద్ధవిషయ గ్రహణము, శుద్ధజ్ఞాతృత, ఘటావచ్ఛిన్నజ్ఞాతృత మఱియుఁ బ్రతి జ్ఞానవృత్తియందును నాత్మప్రత్యక్షజ్ఞాతగా గోచరించుటవలన, వేఱొక యాంతరంగిక ప్రత్యక్షదర్శనము నూహించు టవసరములేదు.

జ్ఞానమాత్మలక్షణమైనచో నాత్మయచేతనము కాజాలదు. ఆత్మ చిత్స్వరూపమైనచో నది స్వస్థితి గలది, ఏలన దాని యస్తిత్వమే సర్వ ప్రమాణములకు నాధారమైనది [౨]. కుమారిలు ననుసరించి, జ్ఞానముతో విషయమునకు సంబంధము వృత్తివలన జరుగును. ఆత్మయొక్క ఆ చిదంశారూప మంతఃకరణము గావచ్చును. అంతఃకరణము ద్వారమున నాత్మ వృత్తిగా మారును. ఆత్మ జ్ఞానదృష్టిలో నది కర్తయు విషయ మునుగూడఁ గావచ్చును. గాని దాని యర్థ మాత్మలోఁ జిదచిదంశా భాగము లున్నవని తలఁపరాదు. ఆత్మ స్వరూపమును గూర్చిన సమ్య గ్భావమును గ్రహింపఁ గుమారిల ప్రభాకరు లిరువురును యత్నించిరి కాని, వారు పెట్టుకొన్న వ్యావహారిక ప్రయోజనము లట్టి యత్నముల కాటంకములైనవి.

౧౩ – యథార్థజగత్స్వరూపము.

మీమాంసకుల ప్రత్యక్షసిద్ధాంతము ననుసరించి, బాహ్యవస్తువు లున్నవి, వానితో సన్నికర్షము వలననే ప్రత్యక్షదర్శన ముదయిం

---

౧) ఘటావచ్ఛిన్నా వా జ్ఞాతృతా గ్రాహ్యా శుద్ధైవజ్ఞాతృతా గ్రాహికా (న్యాయమంజరి)

౨) చూ. సురేశ్వరుని సంబంధవార్తికము ౧౦౬౬

చును ౧ మనము చూతుమనఁగా వస్తువులను జూతుము జ్ఞాన వృత్తు లనుగాదు ౨ జ్ఞానవృత్తిని మన మనుమానింతుము గాని దర్శింపము జ్ఞానము స్వప్రకాశమను భావము ననుసరించి, గ్రహింపఁబడిన వస్తువులు యథార్థములనియే యర్థము కుమారిలుఁడు నిరాలంబనవాద శూన్య వాదములను ఖండించును బాహ్యజగదస్తిత్వమే జీవితమునకు మన యనుభూతికి నేకాధారము భావపరంపరలు తప్ప మరేమియు లేకున్నచో, బాహ్యజగత్తు నిజమను నమ్మకముపై నిలుచు మన నిర్ణ యము లన్నియు నయథార్థములగును జ్ఞానవృత్తులకు బాహ్యప్రపంచ మున యథార్థములగు నాధారము లున్నవను జ్ఞాన మే యితరజ్ఞానము వలనను నిరాకృతముగాలేదు యోగదృష్టిలో జాగ్రదవస్థాజ్ఞానవృత్తు లస త్యములై కన్పట్టుననువాదమునకు యోగదృష్టిప్రమాణము కాదనియుఁ గొందరు యోగులదృష్టిలో బాహ్యవస్తువులు నిజమే యనియుఁ గుమా రిలుఁడు సమాధానము చెప్పును జగన్మిథ్యావాదమును మీమాంసకు లంగీకరింపరు "విదితమైన దంతయు మిథ్యయనియు నవిదితమైనది నిజమనియు బ్రహ్మవేత్తల నిర్ణయమైనచో వారికొక నమస్కారముతో నా వాదమును విరమింతును "౩ ప్రపంచము యథార్థమైనది, దాని వాస్తవికత, దానిని దర్శించు మనస్సుపై నాధారపడి యుండలేదు

ద్రవ్యము అష్టవిధములని ప్రభాకరుఁ డంగీకరించెను ద్రవ్యగుణ కర్మలు, సామాన్యము, పరతంత్రత, శక్తి, సాదృశ్యము, సంఖ్య యను నవి ద్రవ్యగుణకర్మలు న్యాయదర్శనము చెప్పిన రీతినే వివరింపఁ బడెను ప్రభాకరు ననుసరించి సామాన్యము యథార్థమైనది ప్రతి వ్యక్తిలో నది సమగ్రముగానుండి యింద్రియగోచరమై యున్నది వ్యక్తిసంబంధము లేకుండ నది విడిగాలేదు ప్రభాకరుఁ డుత్తమ వ్యక్త్యస్తిత్వము నంగీకరింపఁడేలన నది మనకు జ్ఞానవిషయముకాదు అనేకవస్తువులు కేవల వస్తువులుగా నున్నట్లు మనము చూచుటలేదు ఒక

---

౧) సత్సంప్రయోగము। మీ॥ సూ॥ ౧,౧,౪

౨) అర్థవిషయా ప్రత్యక్షబుద్ధి ర్నబుద్ధి విషయా॥ ౧,౧,౪ పై శబరుఁడు

౩) బృహతి॥ పు ౩౦ మఱియుఁజూఁడు శాస్త్రదీపిక, అద్వైతమత నిరాస

పృథగ్వస్తువున్నదని చెప్పుచో నావస్తువునకొక విశిష్టమగుస్థితి యున్నదని యన భావము మన మేవస్తువును దానిగుణములనుండి వేరుగాఁ జూడము సామాన్యవిశేషములు సమవాయసంబంధ బద్ధములై యున్నవి ఒక నూతనవ్యక్తి జన్మించినపు డొక నూతన సమవాయసంబంధ ముద్భవించి, యితరవ్యక్తులలోఁగల జాతిలక్షణములతో సంబంధము నొసఁగును ఒకవ్యక్తి నశించినపుడు, వ్యక్తికి సామాన్యమునకునుగల సంబంధము విచ్ఛిన్నమగును అది నశ్వర వస్తువులలోఁగూడ నుండును గావున సమవాయము నిత్యముగాదు అది యేకముగాదు, వస్తువులెన్ని యున్నవో అంత సంఖ్య దీనికిని గలదు దానికి సంబంధించు వస్తువుల స్వభావము ననుసరించి, సమవాయము జన్మసహితము జన్మరహితము, గోచరము, నగోచరముకూడ నైనది ద్రవ్యగుణ కర్మ సామాన్యము లే శక్తివలన ఏవస్తు కారణములగుచున్నవో దానికే శక్తియని పేరు ౧ ఈ శక్తి దానిఫలితముల వలన ననుమానింపఁబడుచున్నది ఇది నిత్యవస్తువులలో నిత్యమైనదియు ననిత్యవస్తువులలో ననిత్యము నైనది ప్రభాకరు ననుసరించి, సాదృశ్యమనగా ద్రవ్యగుణకర్మలలో నేదియుఁగాదు, ఏలన నది గుణగతమై సమవాయసంబంధ రూపమున నుండును ద్రవ్యము గుణములలోఁగాని, గుణకర్మ లితర గుణకర్మలలోఁగాని యుండవు సాదృశ్యము జాతిస్వభావముగాదు, ఏలన సాదృశ్యము విషయాంతర సంబంధముపై నాధారపడును అది జాతులకుఁజెందును; ఒక గోజాతి అశ్వజాతివంటిదే యని మనము చెప్పుదుము అది అభావమునుగాదు, ఏలన నది దానివ్యతిరేకవస్తు సంబంధముచే గ్రహింపఁబడదు ప్రత్యక్షమువలన సాదృశ్యము తెలియదని మన మిదివరకే చూచియున్నాము అనుమానము లేక ఆప్తవాక్యము, ఉపమానము సాదృశ్యజ్ఞానము నీయవచ్చును ౨ శక్తి సాదృశ్య సంఖ్యలు స్వతంత్ర ద్రవ్యములుగాఁ బరిగణింపఁబడెను, ఏలన నవి

౧) కారణములలో నొకయదృష్టశక్తియుండి, కార్యముదయింపఁ జేయునను భావమును నైయాయికుఁడు ఖండించినాఁడు; ఏలన నా శక్తి ప్రత్యక్షానుమాన విషయము గాదు (చూ కుసుమాంజలి ౧, ౪)

౨) ప్రకరణపంచిక ౮౦

యితరవస్తువులుగా మారవు నైయాయికుఁడు చెప్పిన విశేష మంగీకరింపఁబడలేదు, ఏలన విశేష మొక విశిష్టగుణమే అభావము ప్రదేశము లేక వస్తుస్థాన మాధారముగాఁ గలదే తప్ప నధిక మేమియుఁగాదు

కుమారిలుఁడు ద్రవ్యములను భావములనియు నభావములనియు రెండుగా విభాగించెను అభావములు నాలుగు విధములు, పూర్వములు, పరములు, పూర్ణములు, అన్యోన్యసంబంధులు భావములు నాలుగు విధములు, ద్రవ్య గుణ కర్మ సామాన్యములు శక్తి సాదృశ్యములు ద్రవ్యములోనివే పటుత్వము వస్తుగుణమే, దానినను మానింతుమే కాని చూడలేము వస్తూత్పత్తితో నదియు నుదయించును. సంఖ్య యొకగుణమే శక్తి సహజముగాని ఆధేయముగాని కావచ్చును అనేక వస్తువు లొకే గుణవర్గమును చూపులక్షణమే సాదృశ్యము అది యొక ప్రత్యేకద్రవ్యము గాదు, ఏలన మనయనుభవములో సాదృశ్యము భిన్నరూపములలో గోచరించుచున్నది కుమారిలు నభిప్రాయములో, నసమాన మేవస్తువులలో నున్నదో వానినుండి వేరై విడిగానుండదు ౧ ప్రభాకరునివలెనే కుమారిలుఁడును జాతిస్వభావము గోచరించున దని భావించును ౨ భిన్నవస్తువులకే సంబంధమనున దుండును, కాని, జాతికి విశేషమునకువలెనే అవినాభావసంబంధముగల వస్తుసంబంధమే సమవాయమని చెప్పఁబడుటచే నది దురూహ్యమగు భావమగుచున్నది

గుణనిలయమైనది ద్రవ్యము, ద్రవ్యములు తొమ్మిది, పృథివ్యప్తేజోవాయ్వాకాశములు, ఆత్మయు, మనస్సును, దేశము, కాలమును వీనికిఁ గుమారిలుఁడు తమస్సును, శబ్దమునుగూడఁ జేర్చును ౩ భూజలాగ్ని వాయువులకు రూపస్పర్శ గుణములున్నవి, అందుచే నివి

---

౧) శ్లో॥ వా॥ ప్రత్యక్షసూత్రము పృ, ౧౪౬–౧౫౦)

౨) ఇంద్రియగోచర శ్లో॥ వా॥ వనవాదము॥ పు ౨౪

౩) కాంతిలోపమే తమస్సని ప్రభాకరుఁభావము అదియొక ద్రవ్యముకాని గుణముకాని యైనచో నది పగటివేళఁగూడ గోచరింపవలెను తమస్సునకు నీలవర్ణమున్నదనియు నది చలనశక్తిని గలిగియున్నదియు నందుచే ద్రవ్యమనియుఁ గుమారిలుని వాదము

నేత్రత్వగింద్రియములకు విషయములు ఇతరద్రవ్యము అనుమాన ముచేఁ దెలియునే కాని ప్రత్యక్షములు గావు ఆకాశముయొక్క ధావళ్య మునకుఁ గారణమందుండు నగ్ని రేణువులే ఆకాశము శబ్దమున కాశ్రయ మని యనుమానింపఁబడినది వాయు వుష్ణముగాదు శీతము గాదని ప్రభాకరుని మతము అగ్నియొక్కగాని, జలముయొక్కగాని రేణువు లందుండుటచే వాయు శీతోష్ణగుణములు గోచరించును వాయువు త్వగింద్రియగోచరమని కుమారిలు నభిప్రాయము

౧౪ – ధర్మశాస్త్రము.

సముచితజీవితవిధానమును దెల్పునది ధర్మము చోదన లక్షణ యుక్తమైనది ధర్మమని జైమిని నిర్వచనము ౧ చోదనము ధర్మ మునకు లక్షణము ఇది శాసనకర్తయొక్క శాసననిర్వచనము శబరు నమసరించి, కర్మప్రేరణ మొనర్చునవి చోదనవాక్యములు ౨ విధి బాహ్యమునుండి వచ్చునది, మనకతీతమగు శక్తిసముద్భవములే విధు లగుట దీనికిఁగారణము చోదనయనగా నాంతరంగికమగు నుద్దీపనము, లేక యొత్తిడియని యింకొక యర్థమున్నది అంతర్వాణి పలుకునది బాహ్యశాసనముతో నేకీభవించును వ్యక్తిసంకల్పమును, జాతినిర్ణయ మును సరిపోవును విధివిహితకర్మ దుఃఖముకంటె నధికతర సుఖము నిచ్చునని భాష్యకారులు చూపయత్నించిరి, అందువలన విధ్యుక్త ప్రవర్తనము శ్రేయఃప్రదము ఈ లోకమ్మునఁ గాకున్నను, సుఖమే లక్ష్యమని పూర్వమీమాంస నిశ్చయించెను పరలోక సుఖావాప్తికొఱకై మన మిహలోక సుఖకాంక్షను విడువవలయును అనర్థహేతువగుకర్మ ధర్మముకాదు విధ్యుక్తమైనదే ధర్మము, అది సుఖహేతువగును ౩. మనము విధ్యుక్తకర్మముల నాచరింపకున్నచో, మనకు సుఖ మలభ్య మగుటేకాక, దుఃఖము తప్పనిదగును

---

౧) చోదనలక్షణోఽర్థోధర్మః (౧,౧,౨)

౨) చోదనేతి ప్రవర్తకశబ్దో నామ॥ (౧,౧,౨ పై శబరుఁడు)

౩) శాసనము, విధి కర్తవ్యము ధర్మము ఫలము కర్మ

పూర్వమీమాంసా ధర్మశాస్త్రము శ్రుతిపై నాధారపడియున్నది [౧] వేదవిధులు ధర్మమును వివరించును వేదోక్తమైనదే సత్కర్మయని మీమాంసకు నభిప్రాయము స్మృతివాక్యములకు సమానములగు వేద వాక్యము లున్నవనియు నందుఁ గొన్ని నష్టములైనఁ గావచ్చుననియు సంప్రదాయసిద్ధమైన సిద్ధాంతము స్మృతిశ్రుతి విరోధమున్నచో స్మృతియే నిరాకరింపదగినది [౨] స్వార్థపరతతోఁ జెప్పఁబడిన స్మృతు లను విడిచిపెట్టదగును [౩] స్మృతుల తరువాత సదాచారము ముఖ్య మైనది [౪] స్మృత్యుక్తములు కాని ధర్మములు సత్ప్రయోజన నియమ ములుగ భావింపఁదగును ప్రాకృతవికారములకు లొంగి మనము వర్తించుచో మనప్రవర్తన మధర్మమగును [౫] వేదోక్తవిధుల ననుస రించియే హిందూజీవితము నియమింపబడిన దగుటచే, మీమాంసాసూత్ర ములు హిందూధర్మనిర్ణయమునకత్యవసరములు సంధ్యాదినిత్యకర్మ లను, యథోచితనైమిత్తిక కర్మలను ననుష్ఠించుట మన మోక్షమునకవస రము ఇవి మానరాని నియమములు వాని నాచరింపకున్నచో మనకుఁ బ్రత్యవాయము కలుగును విశిష్టకాంక్షాసిద్ధికై మనము కామ్య కర్మల నొనర్పవలెను కాంక్షలులేనిచోఁ గామ్యకర్మ లవసరములేదు నిషిద్ధకర్మలను జేయకున్నచో నరకప్రాప్తి లేకుండును, కామ్యకర్మలు చేయకున్నచో స్వార్థపరత నశించును, విధ్యుక్తకర్మాచరణము మోక్ష సిద్ధినొసఁగును

ద్విజులైన మూఁడు వర్ణములవారికే యజ్ఞకర్మార్హతగలదని జైమిని నిశ్చయము ఆత్రేయుఁ డీతనిని సమర్థించెను సర్వవర్ణముల వారును యజ్ఞములు చేయవచ్చునని చెప్పువాదరి మున్నగువారు లేకపోలేదు

౧) పోల్చు ధర్మమునకు పాలేయిచ్చిన నిర్వచనము ఈశ్వరసంకల్పమున కనుగుణముగా, నిత్యానందప్రాప్తికి, మానవకల్యాణసిద్ధికిఁ జేయుకర్మయే ధర్మము

౨) ౧,౩,౩

౩) ౧,౩,౪

౪) ౧,౩,౧౦-౧౪

౫) ౫,౧,౩

శూద్రులకు వేదాధికారము లేదు గావున వారికి యజ్ఞకర్మార్హత లేదని జైమిని వాదించెను ౧

ప్రభాకరానుచరులు సంకల్పశక్తిని గూర్చి విశేషవివరణము చేసినారు సిద్ధాంతము క్రావశిలో నిచ్ఛాపూర్వకప్రవృత్తి కి క్రింది దశాంతరము లున్నవని ప్రభాకరుఁడు రచించినాఁడు, కార్యతాజ్ఞానము లేక ధర్మాచరణావశ్యకతాజ్ఞానము, చికీర్ష లేక దాని ననుష్ఠింపవలెనను కోరిక, ఇం దట్టి కర్మ చేయుటకు సాధ్యమేయను విశ్వాసమిమిడియున్నది (కృతిసాధ్యతాజ్ఞానము), ప్రవృత్తి, చేష్ట, క్రియ కామ్యకర్మలోఁగల సత్ఫలకాంక్షకంటెఁ, గార్యతాజ్ఞానము ముఖ్యమైనదని ప్రభాకరు నభిప్రాయమై యున్నది వైదికయాగాదికర్మలలో విధి శబ్దశక్తిచే విధి చివరచెప్పిన ఫలమును సంపాదించు శక్తిని యజమానిలో నుదయింపఁజేయునని చెప్పఁబడెను మనుష్యప్రయత్నమున కవకాశ మున్నదని మీమాంస యంగీకరించును, లేనిచో మానవుఁడు తనకర్మలకు బాధ్యతలేనివాఁడగును

సరిగా నర్థము గ్రహించినచోఁ గర్మసూత్రమునకు వ్యక్తిస్వాతంత్ర్యమునకు వైరుద్ధ్యము లేదు మనము మొదటి యడుగు వేయుట మానవచ్చును, కాని వేసినచోనిఁక రెండవది మొదలు తక్కిన యడుగుల నన్నిటిని కర్మసూత్రమే అభ్యాసబలముచే వేయించును ౨

జాతియొక్క జ్ఞానమునే వేదములు ప్రకటించును వివేక విలసితమగు ప్రజాభిప్రాయమున కది వ్యతిరేకముగా గోచరించినయెడల సందేహ ముదయించుట కవకాశమున్నది అత్యధిక సంఖ్యాకు లంగీకరింతురు గావున వేదవిధులకు స్వతఃప్రామాణ్యమున్నదని కుమారిలుఁడు

౧) ౬,౧,౫౪-౫౮, కొన్నివిషయములను జైమిని తన కిష్టములేక ఖండించి, వే రర్థములను జెప్పెను ౬,౧,౪౪-౫౦ లో నగ్న్యాధానముచేయు నధికారము నాలుగు వర్ణములకుఁ జెందని రథకారునికిఁ గలదని యంగీకరించెను నిషాదులు రౌద్రయజ్ఞమును జేయవచ్చును (౬-౧ ౫౧, ౫౨)

౨) డేరియస్ క్రేత ఎర్షియా పతనకారణము నిట్లుచెప్పెను మనము స్వేచ్ఛగాఁ బాపకూపములోఁ బడుటకుఁ బరుగెత్తునప్పుడు దేవుఁడుకూడ మనతో సహకరించును

వాదించినాఁడు వేదోక్తనియమముల ప్రామాణ్యమును జనాభిప్రాయము సమర్థించి పోషించుచున్నదని యాతని నిశ్చయము కాని, ధర్మనిర్ణయవిషయములో వేదవాక్యములనే శిరసా వహించుట శ్రేషమనియుఁ బ్రజాక్షేమమని కాని, జనులకు సుఖావహమని కాని తలఁచి స్థిరతలేని భావములను బట్టి నడచుట యుక్తము కాదనియు నాతఁడు బోధించి నాఁడు ౧ మహాజనుల ప్రవర్తనముకూడ మనకుధర్మస్వభావమును దెలియఁజేయును వేదవిరుద్ధములగుటచే బౌద్ధుల స్వభావములను సమర్థించుటకుఁ గుమారిలుఁ డిచ్ఛగింపలేదు అహింసాప్రాశస్త్యము నుగ్గడించిన బౌద్ధనైతికప్రబోధ నియమావళి యోగ్యమైనదని యాతఁ డంగీకరించుటకు వెనుదీయలేదు కాని, యది వేదమును నిరసించుటచే నయోగ్యమైనదని నిర్ణయించెను బౌద్ధమతము బోధించిన సత్య మనే కానృతభావములచే నాచ్ఛాదింపఁబడినదని చెప్పి దానిని కుక్క తోలు సంచిలోఁ బోసిన క్షీరమని పోల్చినాఁడు ౨

కర్మవలన సిద్ధిగలదను సిద్ధాంతమును లూధర్ ఫారిసీలు దురాచారముల నేసుక్రీస్తును ఖండించినట్లే, జడాత్మకమగు కర్మాచరణ విధానమును వేదాంతము నిరసించినది ఎంత పవిత్ర కర్మనైనను, మనము సముచిత భావోజ్జ్వలత లేకుండ యంత్రమువలె చేయవచ్చును, అట్టి కర్మాచరణ విధాన మొక్కటియే మోక్షసాధనము కాఁజాలదు దాని యందు మన ముంచు మూఢవిశ్వాసము ప్రమాదహేతువు కూడ నగును పెక్కు యజ్ఞములను మన మాచరింపవచ్చును గాని మన హృదయములో నెట్టిమార్పును లేకుండవచ్చును ధర్మమనఁగా నాంతరంగిక పరివర్తనము, వ్యక్తిపునర్నిర్మాణము నైనచో నిజముగా వలయునది స్వార్థపరతను హోమముచేయవలయునుగాని యజ్ఞశాలలో నాజ్యమును గాదు శ్రద్ధాభక్తి తపస్సు ౩ లు ముఖ్యములని వేదములు చెప్పెను,

---

౧) శ్లో॥ వా॥ ౨, ౼౪౨ ౨౪౦

౨) శ్వాచర్మనిక్షిప్తక్షీరవత్ ॥ (తంత్రవార్తికము॥ ౧,౩,౬ పు ౧౨౩)

౩) శ్రద్ధాం దేవా యజమానా ఉపాసతే (ఋగ్వేదము॥౧౦,౧౫౧ చూ ఋగ్వేదము॥ ౧ ౫౭౬ ౯,౯,౧౦,౧౦ ౬౦ ౬,౩౪ ౧౦,౧౩౬ అథర్వణవేదము॥ ౪,౮,౩౫

యజ్ఞములలో వీనికిఁ బ్రాధాన్యములేదు. పరమేశ్వరార్పణ బుద్ధితో సర్వకర్మలను జేయవలెనను ఆస్తికభావములు వేదానుకూలములై యున్నవి కొంద రనంతర మీమాంసావాదు లీభావమును సమర్థించిరి ఈశ్వరార్పణ భావముతోఁజేసిన విధ్యుక్తధర్మము మోక్షసాధనమని లౌగాక్షిభాస్కరుఁడు చెప్పినాఁడు ౧ ఈ లోకమునఁగాని, పరలోకమునఁ గాని కర్మఫలప్రాప్తి యున్నదనుటవలన, స్వార్థత్యాగబుద్ధి, నిష్కామ కర్మాచరణభావము కుంటువడును మీమాంసకులు కేవలయజ్ఞకర్మలను ౨ గూర్చియే మనకుఁ జెప్పువారగుటచే, మానవ జీవితములో నధిక భాగము విడిచిపెట్టఁబడినది

౧౫ – అపూర్వము

కర్మఫలప్రాప్తికొఱకే చెప్పఁబడినది కర్మకుఁ గర్మఫలమునకు నిర్దిష్టసంబంధ మున్నది నేఁడు చేయఁబడిన యొక కర్మ గతించుటకుఁ బూర్వ మొక యదృష్టరూపము నొందనిదే, యెప్పుడో భవిష్యత్తులో నొక ఫలిత మీయఁజాలదు అట్టి యదృష్టశక్తి యొకటున్నదని నిశ్చయించి జైమిని దాని కపూర్వమని పేరిడెను ౩ అపూర్వమనఁగా గర్మఫలము యొక్క అదృష్టమగు పూర్వస్థితియనిగాని, కర్మానంతర కర్మస్థితియని గాని చెప్పవచ్చును యాగాదికర్మలు నియతఫలములను గొంతకాలము పోయినవెనుక నిచ్చునని వచింపఁబడెనుగావున, నట్టి కాలాంతరఫలసిద్ధి యపూర్వసాహాయ్యము లేనిదే సాధ్యపడదు ౪ కర్మకుఁ గర్మఫలము నకుఁ గల తాత్త్వికబంధమే అపూర్వము ౫ కర్మఫల ప్రదాత పరమే శ్వరుఁ డనుటకు మీమాంసకు లంగీకరింపరు, ఏలన భిన్నతలేని యేకా

---

౧) ఈశ్వరార్పణబుద్ధ్యా క్రియమాణస్తు నిశ్శ్రేయసహేతుః (అర్థసంగ్రహము,

౨) యాగాదిరేవ ధర్మః తల్లక్షణం వేదప్రతిపాద్యః(అర్థసంగ్రహము పు ౧)

౩) అపూర్వము—పూర్వము లేనిది

౪) పూర్వ॥ మీ॥ సూ॥ ౨,౧,౫

౫) పోల్చు భీమాచార్యనిర్వచనము యజ్ఞాదిజన్యః స్వర్గాదిజనకః కశ్చన గుణ విశేషః॥ (న్యాయకోశము)

త్మకమగు కారణము భిన్నతగల కార్యోత్పత్తికి హేతువు కాఁజాలదు ౧ ప్రధానకర్మయందుఁగాని, కర్తయందుఁగాని, కర్మాచరణకుఁ బూర్వమందు లేనట్టియు ననంతరమున్నట్టియు నొక శక్తియే అపూర్వమని కుమారిలుఁడు నిర్వచనముచెప్పి, దానియస్తిత్వమును శ్రుతిస్మృతులే ప్రకటించినవని వచించినాఁడు కర్మనుండి జనించి, ఫలావాప్తికి సాధకమైనశక్తియే యపూర్వము అపూర్వాస్తిత్వము నంగీకరింపకున్నచో నెన్నియో వేదరహస్యములు నిరర్థకములగును ఒక యజమానిచేసిన యాగమా యజమానిలో నొకశక్తి నుద్భవింపఁజేయును ఆ శక్తియాతనిలో నితరశక్తులవలెనే జీవితాంతమువఱకు నిలిచి యనంతర మా కర్మఫల మాతని కొసఁగుచున్నది ప్రభాకరు నభిప్రాయములో నపూర్వమాత్మలో నుండఁజాలదు, ఏలన నాత్మ సర్వవ్యాపి యగుటచే నిష్క్రియాత్మకమైనది కర్మ కర్తలో నొక విలక్షణ శక్తి నుదయింపఁజేసి, తన్మూలమున ఫలప్రాప్తి నిచ్చునను వాదము నాతఁ డంగీకరింపఁడు యాగక్రియవలన నట్టిశక్తి జనించునని ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణములు చూపుట లేదు కర్తయొక్క పరిశ్రమవలనఁ గర్మ జరుగుచున్నది గావున, గర్మఫలసాధనశక్తి యీ పరిశ్రమలో నుండవచ్చును అందుచే నీ యపూర్వము కర్మయందేకాని కర్తయందుండదు నియుక్తుఁడైన వ్యక్తియొక్క కర్మకుఁదగిన ఫలము నుదయింపఁజేయు ప్రత్యక్షకారణము కార్యమని ౩ ౧ ౩ లో నిరూపింపఁబడెను ఈ కార్యమనఁగాఁ గర్మ కాదు, ఏలనఁ గర్మ ఫలమునకుఁ బ్రత్యక్షకారణము కాదు కార్యము కర్తయొక్క కృతివలన లేక పరిశ్రమవలన జనించునది కర్తయందీ పరిశ్రమ నియోగింపఁబడును ౨ పరిశ్రమ కర్తలో నొక కార్యమును జనింపఁజేయును, దీనికి ప్రభాకరుఁడు నియోగమని పేరుపెట్టెను ఈ నియోగము కర్తనొక కర్మాచరణమందు నియోగించును కాని శాలికనాథుఁడుచెప్పిన రీతిని, యీ నియోగము విధిసహాయము లేనిదే ఫలసిద్ధి నుత్పత్తిచేయఁజాలదు ప్రభాకరుని ౩ భావము నర్థముచేసికొనుట

---

౧) శం॥ భా॥ ౩, ౨ ౪౦

౨) ౩,౧,౩

౩) ప్రకరణపంచిక॥ పు ౧౮౨

సులభము కాదు, కని కుమారిలుని భావముకంటె గీతఁడు చూపిన విశేషము లేదు

అపూర్వసిద్ధాంతము నుద్ద్యోతకరుఁడు ఖండించినాఁడు [౧] అది నిత్యముగాదు; అయినచో మృతికవకాశమేలేదు, ఏలనఁ బుణ్యపాపములు నిత్యము లగును, అపూర్వ మేకమైనచో సర్వజనుల సుఖదుఃఖములు సమానములు గావలెను అపూర్వ మొకటైనను, దానిని వ్యక్తీకరించు రూపము లనేకము లుండవచ్చుననియుఁ జెప్పుటకు వీలులేదు, ఏలన దానిని వ్యక్తీకరించు రూపమేదో మనకుఁదెలియదు, అది ఫలసిద్ధి నిచ్చు శక్తియో, అపూర్వమునకుఁజెందిన శక్తియో తెలియదు అపూర్వము నా శక్తియునొకటో కాదో తెలియదు గుప్తమైన యపూర్వము వ్యక్తమైనదన్నచో, నది మొదట నెట్లు గుప్తమైనదో చెప్పఁజాలము నిత్యముగు నపూర్వము భిన్నవ్యక్తులకు భిన్నమైయుండుననన్నను, దాని వ్యక్తీకరణమందలి క్లిష్టసమస్యలు తొలఁగవు శంకరుఁ డపూర్వసిద్ధాంతమును విమర్శించెను అపూర్వ మచేతన మగుటచే నది చేతనమైన దానిచేఁ జలితముగాకుండఁజలించదు అపూర్వనియమ మొక్కటియుఁ గర్మఫలకారణములను నిర్ణయింపదు అపూర్వసూత్రము ననుసరించి యీశ్వరుఁడు కర్మఫలముల నిచ్చునన్నచోఁ, గర్మని యతి ననుసరించి ఫలప్రాప్తి నీశ్వరుఁడిచ్చునని చెప్పువేదాంతభావమే యగును [౨]

౧౬ — మోక్షము

జైమినియు శబరుఁడును మోక్షసమస్యను బరిష్కరింపఁ బూనుకొనలేదు వారు స్వర్గద్వారమును జూపిరేకాని సంసార విముక్తిమార్గమును జెప్పలేదు ఇతరశాఖలవారి మోక్ష సమస్యను గూర్చి యాలోచించుటచే ననంతర రచయితలు దీనిని విడిచిపెట్టుటకు వీలులేకపోయి నది పునర్జన్మకారణమైన ధర్మాధర్మప్రవృత్తి త్యాగమే మోక్షమని

---

[౧] న్యా వా॥ ౧, ౧ ౭

[౨] కర్మాపేక్ష దపూర్వాపేక్షాద్వా యథాస్తు తథాస్తు ఈశ్వ రా త్ఫలమ్। (శం॥భా॥ ౩, ౨, ౪౧)

ప్రభాకరుఁడు వచించెను మోక్షమనఁగా, "సర్వధర్మాధర్మ నిర్మూలనముచేఁ బూర్తిగా దేహధారణావశ్యకత నశించుటే" ౧ యని నిర్వచనము చెప్పఁబడెను సంసారమునందు సుఖములు దుఃఖసమ్మిశ్రితములై యుండుటచేఁగి, మానవుడు ముముక్షువగును అతఁడు నిషిద్ధకర్మలనేకాక, యిహపరములలోఁ గొంతసుఖమునిచ్చువిధ్యుక్తకర్మలను గూడఁ జేయుటమానును ప్రారబ్ధకర్మ క్షయమగుటకు వలయుఁ బ్రాయశ్చిత్తముల నాతఁడు నెరవేర్చి, తృప్తిచేతను, మనోనిగ్రహము చేతను, నాత్మజ్ఞానముచేతను, జన్మ, నాశన మొనర్చుకొనును ౨ కేవలజ్ఞానము బంధవిముక్తి నొసఁగఁజాలదు, కర్మనాశనము మోక్షహేతువు ఇఁకఁ బుణ్యపాపముల నార్జింపకుండ జ్ఞానము చేయఁగలదు ౩ ప్రభాకరానుచరులు కేవల కర్మచే మోక్షసిద్ధిలేదని తలఁచిరి కర్మఫలాగమసంధిచేఁ బునర్జన్మహేతువగును మన యిచ్ఛానిచ్ఛలు మనకుఁ గలుఁగఁబోవు జన్మస్వభావమును నిర్ణయించును. మోక్షము వలయుచో నీ శాఖా చంక్రమణమును ఖండింపవలెను సుఖదుఃఖనిరాసమే మోక్షము అది యొక యానందస్థితి కాదు, నిర్గుణమైన యాత్మ కానందగుణము నుండదు, మోక్ష మాత్మసహజస్థితి నొందుటే,౪ దుఃఖవిరహితమైన ఆత్మయొక్క స్వస్థితియే మోక్షమని కుమారిలు నభిప్రాయము ౫ ఆత్మానందసిద్ధియే మోక్షమని కొందరు తలఁచిరి ౬ దీనికిఁ గుమారిలుని భావమువ్యతిరేకము, అభావలక్షణయుక్తమైనది గాకున్నచో మోక్షము నిత్యమైనది కాఁజాలదు ౭ దుఃఖవిముక్తియేకాని మోక్షమనఁగా సుఖాను

---

౧ ఆత్యంతికస్తుదేహోచ్ఛేదో నిశ్శేష ధర్మాధర్మ పరిక్షయనిబంధనో మోక్ష ఇతి సిద్ధమ్॥ ధర్మాధర్మ వశీకృతో జీవ స్తాసుతాసు యోనిషు సంసృతిః ప్రకరణపంచిక॥ తత్త్వాలోకము పు ౧౫౬)

౨) శమదమబ్రహ్మచర్యాదికోప బృంహితెన ఆత్మజ్ఞానేన ౧౫౪

౩) దీనికి భిన్నభావమునకుఁ జూ_ బృహచ్చింతామణి వారణాశి ప్రతి॥ పు ౫౭

౪) స్వాత్మ స్ఫురణరూపః॥

౫) పరమాత్మ ప్రాప్త్యవస్థామాత్రమ్

౬) చిత్తేన స్వాత్మ సంభ్యానుభూతి॥

౭) శ్లో॥ వా॥ సంబంధాక్షే౧ పరిహారం॥ పు ౬౭౭

భూతికాదనియే పార్థసారథియుఁ దలఁచినాఁడు ఆత్మ జ్ఞానశక్తి లక్షణము గలది వస్తుజ్ఞానము బుద్ధీంద్రియప్రవృత్తిచేతనే కలుగుచున్నది బుద్ధీంద్రియములు మోక్షావస్థలో లేవుగావున, నాత్మ నిర్వికార శుద్ధరూప ములోనుండును సుఖదుఃఖాది లక్షణవిరహితమై మోక్షస్థితి యుండును అది బాహ్యవస్తుజ్ఞానముకాని, యాంతరంగిక విచారము కాని లేని యవస్థ కొని కుమారిలుఁ డాత్మజ్ఞానసిద్ధిరూపము గలదే మోక్షమని చెప్పుట వలన నద్వైతభావమునకు దగ్గరగావచ్చినాఁడు మోక్షసిద్ధికి జ్ఞానము చాలదని యాతఁడు భావించినాఁడు, జ్ఞానసహితకర్మ మోక్షము నిచ్చునని యాతని నిశ్చయము

౧౩_ఈశ్వరుఁడు

వేదోక్తములైనచో హోమములను సమర్పించుట కవసరమగు వివిధదేవతలను పూర్వమీమాంస కల్పించెను వైదిక ధర్మాచరణమున కొక పరమేశ్వరుఁ డవసరములేదు కావున నీ దేవతలను మించిన భావ కల్పనము చేయఁబడలేదు జైమిని దేవుని యెడఁదూషింభావమును జూపెనే కాని, నాస్తికభావమును బ్రదర్శింపలేదు వైదికమతానుష్ఠాన ములో నే యంశమునకును దైవసాహాయ్యమవసరములేదు నిత్యమై స్వయంస్థితిగల వేదము ధర్మప్రవచనము చేసెను, వేదములకీశ్వరకర్తృ త్వము నాపాదించు యత్నము తిరస్కరింపఁబడినదని యిదివరకేచూచి యుంటిమి యజ్ఞఫలప్రాప్తికే దేవునికృపయు నవసరములేదు కర్మలకు వెంటనే ఫలితము సిద్ధించకపోయినను, దానివలన నతీంద్రియ మైన యపూర్వముదయించి, సముచితకాలములోఁ గర్తకు ఫలావాప్తి నొసఁగును సర్వజ్ఞుఁడగు నొక యీశ్వరుఁడున్నాఁడని చూపుటకుఁ బ్రమాణభూతములగు నాధారము లెవ్వియునులేవు ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణము లావని చేయలేవు "అతఁడన్నియు నెఱుఁగును అతఁడు ప్రపంచము నంతను దెలిసినవాఁడు" మున్నగువాక్యములు యాగకర్తను స్తవముచేయునవే కర్మయుఁ గర్మఫలముయొక్కయుఁ బారంపర్యము బీజవృక్షన్యాయమున ననంతముగా నడచుచుండును కల్పాంతమున లయము, తిరిగి పునస్సృష్టిజరుగునను వాదమునకు

మీమాంస సుముఖముగాదు. పరిణామప్రళయవిధానము నిత్యమైనది. ఒకానొక ముహూర్తమున జీవుల పరిణామమును పరమేశ్వరుఁడు ఖండించి, పునస్సృష్టివేళ వానిని దిరిగికల్పించునని తలఁచుట కవకాశము లేదు. సృష్టిలోభాగములకు లయోత్పత్తి పద్ధతులున్నవిగాని, సృష్టికి మొత్తముమీఁదలేవని ప్రభాకరుఁడు తలఁచినాఁడు. మనుజపశుసంతతుల దేహోత్పత్తికి జననీజనకులే కారణములుగాని, యీశ్వరుని జోక్యమేమియు నవసరములేదు. దైవేచ్ఛవలన నణువులు పనిచేయుచున్నవని చెప్పఁజాలము, ఏలన మన యనుభవములోఁ బ్రతిజీవాత్మయు దానికిసంబంధించిన దేహముపైఁ దానే పనిచేయుచున్నది. అణువులు దేవుని శరీరము గావు. దేవునికొక శరీరమున్నదని మన మంగీకరించినను, నా శరీరప్రవృత్తికిఁ గర్త దేవుఁడే యని చెప్పవచ్చును. దేవుని ప్రయత్నము నిత్యమైనదైనచో నణువులు నిరవధిక ప్రవృత్తినిఁ గలిగి యుండవలెను. ధర్మాధర్మములను నడపుదైవశక్తి యున్నదనియుఁ జెప్పఁజాలము, ఏలన నవి బుద్ధిగల వ్యక్తులకుఁ జెందినవి. ఒకవ్యక్తి యెంతటిఘనుఁడైన నింకొకని ధర్మాధర్మముల నెఱుఁగఁ జాలఁడు. ఇతరుల అదృష్టమగు ధర్మమును దేవుఁడు తనమనస్సుతోఁగాని యింద్రియములతోఁగాని చూడలేఁడు, ఏలన నితరుల ధర్మమాతని శరీరమునకు బాహ్యమైనదున్నది. ధర్మాధర్మములను దేవుఁడెట్లు నడపునో సులభముగా నవబోధమగుటలేదు. దేవుని యాజమాన్యము సంయోగ సంబంధము కాఁజాలదు, ఏలన ధర్మాధర్మములు గుణములు, సంయోగము ద్రవ్యములకేగాని యుండదు. అది సమవాయ సంబంధమును గాఁజాలదు, ఏలన ధర్మాధర్మము లితరజీవగతములై యున్నవిగాని దేవునిలో లేవు.

తర్కముచే నీశ్వరాస్తిత్వమును స్థాపించి, వేదము లీశ్వరకృతములని ప్రకటించిన న్యాయదర్శన సిద్ధాంతమును గుమారిలుఁడు ఖండించినాఁడు. ఈశ్వరకృతములని చెప్పఁబడిన వేదము లీశ్వరుఁడు జగత్కర్తయని చెప్పినచో నీ భావమున కెంతయో విలువనియున క్కరలేదు ౧

౧) శ్లో॥ వా॥ సంబంధాక్షేప పరిహారము పు ౧౩౪ చోదన సూత్రము పు ౭౮౨)

సృష్టికర్త సృష్టిని సృజించినచో దానికి సాక్షులెవరు? మరియు నాతఁడా సృష్టి నెట్లుచేసెను? ఈశ్వరుని కొక భౌతికదేహములేనిచో నాతనికి సృజన కాంక్షయే యుండదు ఒకవేళనున్నచో, నాతని శరీరసృష్టి కింకొక సృష్టి కర్త యుండవలెను ఈశ్వరునిదేహము నిత్యమన్నచో, భూమ్యాది భూతములింకను సృజింపఁబడలేదు గావున, నే పదార్థములతో నాతని శరీరము కల్పితమైనది? అతనిసృష్టి వ్యాపారమునకుఁ బూర్వమే పదార్థమున్నచో, మొదట నీశ్వరుఁడే కాకుండఁ గొన్ని ద్రవ్యములున్న వని యంగీకరింపవలసియుండును దుఃఖదూషితమైన లోకసృష్టి చేయుటలో నీశ్వరు నుద్దేశ మేమి? పూర్వకర్మయే కారణమనుటకు వీలు లే దేలన నతఃపూర్వ మొకసృష్టిలేదు కృపచే సృజించెననుటకును వీలులే దేలన, గృపచూపవలసిన జీవు లదినలకు లేరు మఱియు నాతని కృపయే సృష్టికారణమైనచో సుఖజీవులను సృజించియుండ వలెను దుఃఖాంశ లేనిదే సృష్టి యసాధ్యమనరాదు, ఏలన దేవుని కసాధ్యములుండరాదు అట్లుకాక యీశ్వరుని కితరనిర్బంధ హేతువు లున్నచో నప్పుడాతఁడు సర్వశక్తిసమన్వితుఁడగుట సత్యమగును సృష్టి నీశ్వరుఁడు వినోదము కొఱకుఁ జేసెనన్నచో, నీశ్వరుఁడు సం పూర్ణానందస్వరూపి యను సిద్ధాంతము వ్యర్థమగుటయు, వినోదము కొఱ కీశ్వరుఁడెంతయో శ్రమకు లోనగుటయు జరుగును మఱియుఁ జేసిన సృష్టిని నాశనముచేయుకోరికయు నీశ్వరుని కనుచితమేయగును ఈశ్వరుని మాటలను మనమేలనమ్మవలెను? ఆతఁడు నిజముగా సృష్టి చేసినవాఁడు కాకున్నను దనకెంతయోశక్తిగలదని చూపుటకై యిట్లు వచించియుండవచ్చును [౧] ధర్మపరిమాణములో నితరులకంటె నీశ్వ రుఁడు భిన్నుఁడన్నచోఁ, నదివేదములవలననే సాధ్యమగుటచే, సృష్టికిఁ బూర్వము వేదము లుండియుండవలెను [౨] అణువు లీశ్వరేచ్ఛ ననుస రించి వర్తించునన్నచో, నాతని కా యిచ్ఛ యెట్లు జనించెను? అదృ ష్టమువంటి దాతని యిచ్ఛకుఁ గారణమైనచో నదృష్టమే సృష్టికిని గార

---

౧) అసృష్ట్వాపిహ్యసౌ బ్రూయా దాత్మైశ్వర్యప్రకాశనాత్ ॥౭౦

౨) శ్లో॥ వా॥ సంబంధాక్షేపపరిహారః॥ పు ౪౭-౫౨ ౧౧౪-౧౨౫

ణము గావచ్చును ౧ ఈశ్వరుఁ డన్యముపై నాధారపడినచో నాతని స్వాతంత్ర్యము కుంటుపడును ఈశ్వరుని సంకల్పమే జగత్కారణ మన్నచో, కర్మసిద్ధాంతము నిరర్థకమగును

దేవతల దేహలక్షణముల విషయములో వేదము లట్లు వర్ణించుట కా దేవతలను సంకీర్తనముచేయుటే యుద్దేశము "నీహస్తముల నూతఁగాఁ గొంటి" నను వాక్యమునకు, "నీ సంరక్షణము నపేక్షించుచున్నా" నని యే యర్థము ౨ ప్రభాకర కుమారిలు లిర్వురును దేవతలకు దేహము లున్నవని యంగీకరింపరు మనకర్మలకు ఫలితముల నే దేవతలయొక్క దయవలనను మనము పొందుట లేదు, అందుచే దేవతలకు దేహము లుండనవసరములేదు అది మీమాంసకులు దేవతలకుఁగొంత స్వరూప యాథార్థ్య మున్నదని చెప్పిరిగాని, యనంతర మీమాంసకులు మంత్ర ములకే ప్రాముఖ్య మున్నదని యుగ్గడింపఁదలఁచి, యాగకర్త మంత్ర ములకే శ్రద్ధచూపవలెను గాని, దేవతల కవసరములేదని వాదించినారు దేవత లూహాకల్పితులని భావించియు, వారికి హోమములు సమర్పించుట వలనఁ గర్మ ఫలసిద్ధి యగుననియే చెప్పిరి మంత్రములకు వేరే దేవత లున్నారని వారు విశ్వసింపలేదు ౩

ఇటీవలఁ బూర్వమీమాంసను గూర్చిన యొక గ్రంథములో నీ విషయమును గూర్చిన మీమాంసా భావమునకును వేదాంతభావమున కును సామరస్యమును జూపుట కొక వింతవాదము ప్రకటింపబడెను ౪ ఫలప్రదానము లిచ్చుదాతగా నీశ్వరుని యస్తిత్వమును జైమిని నిర సించెనేగాని, జగత్కర్తగా నీశ్వరుఁడు లేఁడని యాతఁడు వాదించి యుండలేదని వచింపఁబడెను ఈశ్వరుఁడు జగత్కర్తయుఁ గర్మఫల ప్రదాతయుఁ గూడనై యున్నాఁడని శాఖాంతరులు చెప్పఁగా, ఁగర్మఫల ప్రదాతయీశ్వరుఁడు గాఁడని జైమిని భావమని చెప్పబడెను ఏది సుఖ

---

౧) శ్లో సంబంధాక్షేప పరిహారము పు ౭౨-౭౩

౨) చూ: శబరుఁడు ౯,౧,౯ పై

౩) చూ అపదేవుఁడు దేవతాస్వరూప విచారం॥

౪) పి.శాస్త్రి పూర్వమీమాంస: పు ౩

మునుగాని దుఃఖమునుగాని యిచ్చునో దానినే ఫలమనిరి అదియొక వ్యక్తికి సుఖదుఃఖానుభవ మిచ్చునపుడే ఫలమనఁబడును ౧ ఒక ఫలమునకుఁ గర్మ కారణమని చెప్పఁబడినపుడు, దాని యర్థమేమనఁగా నొక వస్తువు జనించుటయే కాక యా వస్తువొక వ్యక్తికి భోగ్యమైనది బాదరాయణుఁడు ఆ గ్రంథ తృతీయాధ్యాయములో జైమినీయ సిద్ధాంతమును విచారించి, కర్మఫలమునిచ్చునది యపూర్వమేకాని దేవుఁడుకాఁడను జైమిని భావమును ఖండించినాఁడు దేవుఁడు సృష్టికర్తగాఁడని జైమిని భావమేయైనచో దాని విచారణను బాదరాయణుఁడు ద్వితీయాధ్యాయములోనే చేసియుండెడివాఁడు ఏలన ద్వితీయాధ్యాయములో వ్యతిరేక మతసిద్ధాంతముల నాతఁడు విమర్శించినాఁడు సృష్టిలోని విభేదముల కన్నిటికి నీశ్వరునే బాధ్యు నొనర్చినచో నీశ్వరునికిఁ బాక్షిక దృష్టియు నిర్దాక్షిణ్యమును సంక్రమించును గావున, జైమిని జీవరాసుల భిన్నానుభవకారణము పూర్వకర్మయే యని నిశ్చయించినాఁడు ఈ వివరణము సహేతుకముగాదు మనకు సుఖదుఃఖము లిచ్చుటకు ముందు వస్తూత్పత్తి యుండవలెను మనకు సుఖదుఃఖప్రదాత పూర్వకర్మమైనచో నదియే సృష్టికిని గారణమై యుండవలెను సృష్టి కర్మకీశ్వరుఁడవసరమైనచో నపూర్వ మనఁగాఁ గేవల కర్మనియతియే యగుటయు దాని ననుసరించి యీశ్వరుఁడు సృష్టిచేయుటయుఁ దటస్థించను ప్రత్యక్షముగానో పరోక్షముగానో సృష్టికర్తయుఁ గర్మఫల ప్రదాతయు నీశ్వరుఁడే యగును

పూర్వమీమాంసలో నీలోప మసంతృప్తిహేతు వగుటచే ననంతర రచయితలు రహస్యముగా దేవునందుఁ జేర్చిరి జడమైన అపూర్వనియమము సృష్టిలో విశేషసమన్వయలక్షణమును జూపు ఫలితములకుఁ గర్త కాఁజాలదను వాదములోని హేతుసామర్థ్యము సముచితమైనదని భావింపఁబడెను ౨ నెమ్మదిగా నీశ్వరతత్త్వము చొప్పింపఁబడెను కాని యీ కర్మఫల సూత్ర చోదకుఁడగు నీశ్వరుఁడీసూత్రమునకు బద్ధుఁడు కాఁజా

౧) శబరభాష్యము ॥ ౩, ౨, ౪౦

౨) భామతి ॥ ౩, ౨, ౪౧

లుఁడు, ఏలన, నెవఁడును దనస్వభావమువలననే బంధింపఁబడఁడు కర్మనియంత యీశ్వరుని స్థిరసంకల్పమునే ప్రవర్తించును ఉపాసన కూడ నొకవిధమగు కర్మయే యనియు నది స్వయముగానే ఫలోత్పత్తి సమర్థమనియు వాదింపఁబడినను, గర్మయు నుపాసనయు మోక్షప్రాప్తి కవసరములని కుమారిలుఁడు పలికినప్పు డాతఁ డీశ్వరాస్తిత్వము నంగీకరించినాఁడు, ఇంచుమించుగా నారంభదశలోనే, ఆస్తికతత్త్వము ననుసరింపకున్నచో మీమాంసాతత్త్వము వివేకవంతులకు సంతృప్తినీయఁజాలదను విషయము గుర్తింపఁబడెను అందువే నాపదేవుడును లౌగాక్షిభాస్కరుఁడును, పరమేశ్వర ప్రీత్యర్థము యజ్ఞముచేసినచో నది యుత్తమశ్రేయఃప్రదమగునని ప్రకటించినారు ఈ భావమే వేదాంతదేశికుని సేశ్వరమీమాంసలో నమగ్రపరిణతిఁ గాంచునది

పూర్వమీమాంస ధర్మమునకుఁ బ్రాముఖ్యమిచ్చినది నిత్యమగు కర్మసూత్రమే పరమార్థసత్యమని విశ్వసింపఁబడెను ఈశ్వరుఁ డనఁగా ధర్మమే ధర్మవిషయము లన్నియు వేదప్రోక్తములు, వేదము లీశ్వరచిత్తమును వ్యక్తీకరించును కుమారిలుఁ డిట్లుచెప్పెను "శబ్దబ్రహ్మరూపమగు నీ శాస్త్రమే వేద మందురు, ఇది యీశ్వరునిచే స్థాపింపఁబడినది "౧ కుమారిలుఁడు తన గ్రంథమును శివప్రార్థనముతో నారంభించెను ఎవనిదేహము శుద్ధజ్ఞానస్వరూపమో, మూఁడువేదము లెవనికి మూఁడునేత్రములో, యెవఁ డానందసిద్ధికి హేతుభూతుఁడో, యెవఁ డర్ధచంద్రభూషితుఁడో యా శివునకు నేను ప్రణమిల్లుచున్నాను '౨ వేదము లీశ్వరసంకల్ప రూపములు యాగాది కర్మ లానందప్రాప్తికి విశిష్ట కారణములు గావచ్చునుగాని, యీశ్వరుఁడే ప్రధానహేతువు నాఁడు ప్రచారములోనున్న లోకాయత మతములకు వ్యతిరేకములైన ఆస్తిక మార్గముల కనుగుణముగా నుండుటకై, మీమాంసాతత్త్వమున కర్థవివ

౧) శబ్దబ్రహ్మేతియచ్చేదమ్ శాస్త్రమ్ వేదాఖ్య ముచ్యతే,
తదప్యధిష్ఠితం సర్వం ఏకేన పరమాత్మనా

౨) విశుద్ధజ్ఞానదేహాయ త్రివేదా దివ్య చక్షుషే ॥ (తంత్రవార్తికము పు. ౭౧౯)
శ్రేయః ప్రాప్తినిమిత్తాయనామ స్సోమార్ధధారిణే। శ్లో॥ వా॥౧,౧ పార్థసారథి తన న్యాయ

రణముచేయు కుమారిలుని సంకల్ప మిట్టిభావముల కనుకూలముగా నున్నది ౧

ఒకతత్త్వశాస్త్రముగాఁ బూర్వమీమాంస సంతృప్తి నొసంగఁజాలదని చెప్పనవసరములేదు. సృష్టినిగూర్చి యొక తాత్త్వికభావముగా నది యసమగ్రమైయున్నది. పరమార్థము, పరమార్థమునకు జడపదార్థ జీవరాశితోఁగల సంబంధములను గూర్చిన మూలసమస్యల నది పరిష్కరింపఁ బూనుకొనలేదు. అది ప్రకటించిన ధర్మము చైతన్యరహితము, అది వివరించిన మతము హేతుబద్ధము గాదు. అత్యంత ముఖ్యమైనది యాగసమాచరణమే, యాగికర్తయెదుట దేవతలును నిలువఁజాలరైరి. దేవతనామము చతుర్థీవిభక్తిలోఁ జెప్పఁబడినది. హేతురహితము గాదని యనంతరమీమాంసకులు బహిరంగముగాఁ జెప్పిరి. 'ఇంద్రాయ స్వాహా' యను దానిలో నింద్రుఁడు దేవత (అనఁగా యాగకర్త యింద్రునికొఱకు కాతనిపైఁ గృపచే హోమము చేయుచున్నాఁడని భావము) ఇట్టి మతములో హృదయమును స్పందింపఁజేసి, చైతన్యవంతముగున దేదియు నుండుట కవకాశము లేదు. ఈ కారణమువలన వైష్ణవ, శైవ, తాంత్రికసిద్ధాంతకల్పితమైన యేకేశ్వర తత్త్వము బుదయించుటలో నాశ్చర్యములేదు. మనము నిత్యము నాతనిపై నాధారపడి

రత్నాకరములో నీ శ్లోకమును కుమారిలుఁడు శాస్త్రం భావబద్ధుఁడుగాకుండు నర్థమును జెప్పెను. శ్లోకమును యజ్ఞపరముగ వ్యాఖ్యానించెను. విశుద్ధం మీమాంసయా పంశోధితం జ్ఞానమేవదేహో యస్య త్రివేదీ దివ్యం చక్షుః ప్రకాశకం యస్య శ్రేయః ప్రాప్తిహేతు నర్థమ్ స్థానం గవాచమాది తద్ధారిణే ఇతియజ్ఞపక్షేఽపి సంగచ్ఛతే. కాని కుమారిలుఁడు సగుణ శివుని స్మరించెనని యాతఁ డంగీకరించెను. విశ్వేశ్వరం మహాదేవం స్తుతిపూర్వం నమస్యతి ॥ ఇదె॥ వా॥ సంగ్రహమునుండి కుమారిలుఁడాత్మయేకము ననేకము నని చెప్పెనని తెలియుచున్నది. ఈ గ్రంథము కొన్ని యితర వేదాంతగ్రంథములవలెనే కుమారిలుఁడు వేదాంతి యని నిరూపింపఁజూచెను.

౧) ప్రాయేణైవహి మీమాంసా లోకే లోకాయతీకృతా,
తామాస్తిక పథే కర్తుమయం యత్నః కృతో మయా, (శ్లో॥ వా॥ ౧,౧౦)

మనకష్టసుఖములలో మనహృదయము నాతని కర్పించి ధైర్యముతో నుండుటకు వీలగునాక పరమేశ్వరు నీభిన్నతత్త్వములు మనకుఁ బ్రసాదించినవి

ఉదాహృత గ్రంథములు.

౧. గంగానాథ్‌ఝా శ్లోకవార్తికము.

౨. గంగానాథ్‌ఝా: పూర్వమీమాంస, ప్రభాకరశాఖ

౩. కీత్ కర్మమీమాంస.

౪ పి శాస్త్రి: పూర్వమీమాంస కుపోద్ఘాతము.

౫. సర్కార్: అర్థవివరణమునకు మీమాంసాసూత్రములు.

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

సప్తమాధ్యాయము

వేదాంతసూత్రములు

౧. ఉపోద్ఘాతము.

వేదాంతమందలి తాత్త్వికసంపత్తిచేతనేగాక, భారతీయ మతముతో దానికిఁగల సన్నిహిత సంబంధముచేతను, మఱే యితర తత్త్వముకంటె నిది భరతవర్షమున నధికముగా సజీవమై యుండుటచేతను దీని నెక్కుడు శ్రద్ధతో మనము పరిశీలింపవలసియున్నది ఏదోయొకరూపములో వేదాంతమె భారతీయ వైజ్ఞానికభావముగా నేటిప్రపంచమునఁ బ్రచారము పొంది యున్నది

'వేదాంత' మనఁగా వేదముల చివరిభాగమునం దనఁగా నుపనిషత్తులందుఁ బ్రకటింపఁబడిన సిద్ధాంత సముచ్చయ మని యర్థము ఉపనిషద్భావములు వేదముల పరమలక్ష్యమునులేక వేదసారమును బ్రకటించును ౧ పరబ్రహ్మతత్త్వమును వివరించునుగావున వేదాంతసూత్రములను బ్రహ్మసూత్రములనియు నిర్గుణపరమాత్మస్వరూపమును వివరించును గావున శారీరక సూత్రములనియుఁగూడఁ బేర్కొనఁబడెను ౨ వేదోక్తమై, ధర్మజిజ్ఞాసయుఁ ధర్మఫలప్రసక్తియుఁగలిగి జైమిని

---

౧) "తైలేషుతైలవద్వేదే వేదాంతస్సుప్రతిష్ఠితః (ముక్తికోపనిషత్తు) గౌతముఁ డుపనిషత్తులకును వేదాంతమునకును భేదమున్నదనును (౨-౨-౮) కాని సంప్రదాయము ననుసరించి ఉపనిషద్వాదులే వేదాంతానుయాయులని చెప్పుదురు

౨) శరీరము=దేహము

విరచితమైనది కర్మమీమాంస యనియు, నుపనిష దాస్తిక తాత్త్విక భావములను వర్ణించు బాదరాయణ కృతమైన దుత్తరమీమాంసయనియుఁ బ్రసిద్ధములైనవి ౧ రెండునుగలిసి వేదసర్వస్వమును సమ్యక్పరిశీలనము చేయును

ఉపనిషత్తులు భిన్నదృక్పథములనుండి చేయఁబడిన సత్యావలోకనములే కాని, మహాసమస్యలనొకటి వెనుక నొకటిగాఁ దీసికొని చర్చించినవి గావు కాని యవి శ్రుతులవంటి యపౌరుషేయప్రామాణ్యము గలవని విశ్వసించువారు, వానియందు సమ్యక్సమన్వయము పొందిన మహోపదేశ మిమిడియున్నదని చూపవలసియున్నారు బాదరాయణుఁడీ కృత్యమును నెరవేర్పఁబూనినాఁడు ఈయన రచన శాస్త్రీయతత్త్వనిర్మాణమనుటకంటె, ఆస్తికతత్త్వ వివరణ మనుట యుక్తము "న్యూటెస్టమెంటుతో క్రిస్టియన్ డాగ్మాటిక్సు కెట్టిసంబంధమున్నదో, అట్టి సంబంధమే బాదరాయణకృతి కుపనిషత్తులతోనున్నది దేవునిఁ గూర్చియుఁ బ్రపంచమునుగూర్చియు జీవాత్మయొక్క సంసారపరివర్తనమును మోక్షమునుగూర్చియు నని యన్వేషణముచేసి, సిద్ధాంతములకుఁ గన్పట్టు వైరుద్ధ్యములఁ దొలఁగించి, వాని నేకసూత్రబద్ధమొనర్చి, ముఖ్యముగా విరోధుల విచ్ఛేదక విమర్శలనుండి వానినిఁ గాపాడ నుద్దేశించెను "౨ ఇందైదు వందల యేబదియైదు సూత్రములున్నవి, ఇందుఁ జాలసూత్రములు రెండు మూఁడు పదములుగలవే, వీనిలో వేదాంతతత్త్వమంతయు నిర్వచింపఁబడెను సూత్రములు స్వయముగా బోధపడవు, అర్థనిర్ణయములో భాష్యకారునికిఁ బూర్ణస్వేచ్ఛ నిచ్చును ఇవి యేనిర్దిష్టరూపము నిచ్చుట కనుమతింపవు వీనియుపదేశము కొన్నివేళల వ్యక్తిగతాస్తికభావోజ్జ్వల ప్రకాశముగలిగినదిగను, కొన్నివేళల నద్వైతభావ కల్పనాన్వితముగను వ్యక్తీకరింపఁబడినది భిన్నములైన ఆస్తికమతశాఖలలో భిన్నములైన సంప్రదాయము లతి

౧. పోల్చు వేదాంతవాక్యకుసుమగ్రథనార్థత్వాత్ సూత్రాణామ్
(శం॥ భా॥ ౧, ౧, ౨)

౨) డి యస్ గుప్త ౧

ప్రాచీనకాలముననే సుస్థాపితములై, శంకర రామానుజాదులచే రచనా కృతిఁ గాంచినవి, భాష్యకారులలో ముఖ్యులగువారు శంకరుఁడు, భాస్కరుఁడు, యాదవప్రకాశుఁడు, రామానుజుఁడు, కేశవుఁడు, నీలకంఠుఁడు, మాధవుఁడు, బలదేవుఁడు, వల్లభుఁడు, విజ్ఞాన భిక్షువు ౧ వీరందరు నొకేతత్త్వమును బెంపొందింపరు, మఱియు సూత్రార్థ నిరూపణచేయుటలో నెవరిభావము సక్రమమైనదో చెప్పుట సులభ విషయము కాదు ఏలన నీసూత్ర సిద్ధాంతములు సందేహాస్పద ములై విశేషముగాఁ జర్చింపఁబడుచున్న దినములలో నీభాష్యములు రచింపఁబడినవి ఈ భాష్యకారులు తమ కదివరకేయున్న నిశ్చితభావ ముల కనుగుణముగా సూత్రముల కర్థవివరణములుచేసిరి, తమ తాత్త్విక సిద్ధాంతములను సమర్థించుటకు వీలుగా స్పష్టార్థములనిచ్చు పదముల కర్థాంతరములు చెప్పి, సూత్రముల తాత్పర్యముల నిచ్చవచ్చినరీతిని నిర్ణయించిరి ఎవరెట్టి కృషిచేసినను, వారి కనుగుణమైన తత్త్వభావ ముల నిముఁగల యపూర్వసామర్థ్య సమన్విత లక్షణములుగల వీసూత్ర ములు

బాదరాయణ సూత్రము లితరవేదాంత ప్రవక్తలను స్మరించి యుండుటచే బాదరాయణునికి భిన్నముగా నుపనిషత్తులకు స్వతంత్ర ముగా నర్థవివరణ మొనర్చినవారు గొందరు గలరని విశదమగుచున్నది ౨ బాదరాయణుఁడు సూత్రరచనచేసిన కాలమునఁగూడ జీవాత్మ పర

---

౧) అత్యంతప్రాచీన భాష్యకారులలో నుకుఁడొక భారతీయ సంప్రదాయముకూడఁ జెప్పెను శబరుఁడు తన పూర్వమీమాంస భాష్యములో వృత్తికారు డుపవర్షుఁడని వ్రాసెను శంకరుఁడిట్లే తలఁచెను (౩ ౩, ౫౩) రామానుజుఁడు తదనుచరులు వానినే బోధాయనుఁ డనిరి రెండుపేర్లు నాతనివేయని వేదాంతదేశికుఁడు భావించెను ద్రామిడ, టంక, భర్తృప్రపంచ, భారుచి, కపర్ది బ్రహ్మనంద, గురుదేవుల భాష్యము లలభ్యములు చూ శ్రీ భా ౧,౧,౪ ౧,౨,౨ ౧,౩,౯ ౨,౪,౨ ౪,౨,౧౪

౨) బాదరి (౧,౨,౩౦ ౩,౧,౧౧ ౪,౩,౭ ౪,౪,౧౦) ఔడులోమి (౧,౪,౨౧ ౩,౪,౪౫ ౪,౪,౬) ఆశ్మరథ్యుఁడు (౧,౨,౨౯ ౧,౪,౨౦) కాశకృత్స్నుఁడు (౧,౪,౨౨) కార్ష్ణాజిని (౩,౧,౯) ఆత్రేయుఁడు (౩,౪,౪౪) జైమిని మహాభారతముకూడ వారి భావములను బ్రకటింపలేదు

మాత్మ సంబంధము, ముక్తిపొందినవెనుక నాత్మస్వరూపము మున్నగు ప్రధానసమస్యలను గూర్చి భిన్నాభిప్రాయములున్నవి ౧ ఆత్మ బ్రహ్మసంబంధమునుగూర్చి ఆశ్మరథ్యుఁడు భేదాభేద సిద్ధాంతమును ప్రకటించెను మోక్షకాలము వఱకు నాత్మ బ్రహ్మకుభిన్నమైనదనియు మోక్షసిద్ధితో నది బ్రహ్మైక్యము పొందుననియు నౌడులోమి భావించెను ఆత్మకు బ్రహ్మకు నెట్టిభేదమును లేదనియు, నేదోవిధముగా నది జీవాత్మగా గోచరించుచున్నదనియుఁ గాశకృష్ణుఁడు చెప్పెను అనంతర వ్యాఖ్యాతల్రిందేదో యొకభావము నంగీకరించుచువచ్చిరి నాఁడుపనిషత్తాత్పర్యమునుగూర్చి విశేష చర్చలు జరిగియుండును, నాఁడితరశాఖలుకూడఁ బ్రచారములో నున్నను, బాదరాయణుని తత్త్వమొక సుప్రసిద్ధశాఖకుఁ జెందియుండెనని తోఁచును

౨ – గ్రంథకర్తృత్వము – కాలము

శంకరుఁడు మొదలు నేటివరకు సంప్రదాయముబట్టి సూత్రకర్త బాదరాయణుఁడనియే చెప్పవచ్చును బాదరాయణుని నామము గ్రంథములోఁ గొన్నితావులం గుత్తమపురుష౨ లో నుపయోగింపఁబడి యుండుటనుబట్టి గ్రంథకర్త బాదరాయణుఁడు కాఁడేమో యని తోఁచవచ్చును ౩ ప్రాచీన భారతదేశములో నట్టియుత్తమపురుష ప్రయోగము తరచుగా వాడఁబడియుండుటచేత బాదరాయణ కర్తృత్వమును శంకింపనవసరము లేదు బాదరాయణుఁడే వ్యాసుఁడనియు భారతీయ సంప్రదాయము శంకరానుయాయులైన గోవిందానందుఁడు, వాచస్పతి, ఆనందగిరియు బాదరాయణవ్యాసు లొకరేయని చెప్పుదురు రామానుజుఁడు మాధ్వుఁడు, వల్లభుఁడు, బలదేవుఁడు సూత్రకర్తవ్యాసుఁడనిరి మనము మహాభారతమును, విష్ణుపురాణమును, భాగవతమును నమ్మినచో బాదరాయణుఁడు పెక్కుచోటుల స్మరించియున్న జైమిని వ్యాసుని శిష్యుఁడు అందుచే

౧) ౧,౩,౬–౧౪ ౪,౪,౫–౬

౨) ౧,౪,–౨౦–౨౨

౩) ౧ ౪,౨౦

జైమినీ బాదరాయణుల పరస్పర స్మరణ జైమినీ వ్యాసుల గురుశిష్య సంబంధమును ఉచితముగా లేదు శబరుడు, గోవిందానందుడు, ఆనందగిరియు నట్టివిరోధమున కవకాశము లేదనిరి ౧ కాని శంకరుని భావమేమో విస్పష్టముగా దెలియదు ౨

సూత్రములు సాంఖ్యవైశేషికదర్శనములను, జైనబౌద్ధులనుగూర్చి ప్రసంగించెను (౧౩, ౭-౮ ౨౪) గీతాశ్లోకములు వరుసగా ౨ ౩ ౪౩, ౪ ౧ ౧౦ సూత్రములకు సరిపోవునని శంకర రామానుజ మాధ్వ వల్లభులును, మఱియు మొదటి ముగ్గురును గీత (౭ ౧౧) ౪ ౧ ౧౦ సూత్రమునకు సమాన మనియు భావించిరి సూత్రములంగలి పెక్కు నామములు శ్రౌత సూత్రమునందును గలవు, ఆశ్మరథ్యుం డాశ్వలాయన సూత్రమందును, బాదరి, కార్ష్ణాజిని, కాశకృష్ణులు కాత్యాయన సూత్రమందును, ఆత్రేయుఁడు తైత్తిరీయప్రాతిశాఖ్యసూత్రమందును బేర్కొనఁబడిరి ఆత్రేయుఁడు, కాశకృష్ణుఁడు, బాదరియు బోధాయన గృహ్య సూత్రమునందును, ఆత్రేయుఁడు భారద్వాజగృహ్యసూత్రమునందును బేర్కొనఁబడిరి కాశకృష్ణుఁ డతిప్రాచీన వేదభాష్యకారుఁడు ఔడులో

---

౧) ౭ ౮ ౧, ౩, ౨౩ ౭ ౨ ౪౧ ౨, ౩, ౧ ౩, ౪, ౫ ౩, ౪, ౦ ౪, ౧౫ ౪, ౪, ౭ ౪, ౪, ౧౨

(౨) జైమిని బాదరాయణుల గ్రంథము లొకదానొకట యుదాహరించిన రెంటనిగలిపి యనంతర రచయిత యెవఁడో యొకటిగాఁ బ్రచురించెను ఉపవర్షుఁడు దీనికి భాష్యము రచించెను ఉపవర్షునిరచనయే శబరుని పూర్వమీమాంసా భాష్యమునకు, శంకరునికి, బాదరాయణ సూత్రభాష్యమునకు నాధారమైనదని డ్యూసేన్ వాదించెను (డ్యూసేన్స్ సిస్టంఆఫ్ వేదా త, పు ౨౪

౨) చూ॥ బెల్వాల్కర్ (వేదాంతసూత్ర బహుగ్రంథకర్తృత్వము ఇండియన్ ఫిలాసాఫికల్‌రివ్యూ అక్టోబరు ౧౯౧౮ అభయకుమారగుహుని బ్రహ్మసూత్రములలోని జీవాత్మ పు౹౮

౩) బ్ర॥ సూ॥ భాష్యములో నొకచోట శంకరుఁడు ద్వాపరకలియుగ సంధికాల మున మహాయోగ్యుఁడగు బ్రాహ్మణుఁడు బ్రహ్మర్షియు వేదవిదుఁడునగు అపాంతర తమస్సను నాతఁడు కృష్ణద్వైపాయనుఁడుగా జన్మించెనని చెప్పెను ఈ కృష్ణద్వైపాయనుఁడే బ్ర॥ సూ॥ రచయితయని శంకరుఁడు చెప్పినందున పండితులు తరువాత తెలాంగ్‌వంటి దులు శంకరునభిప్రాయములో వారిద్దరు నొకరుకారని నిశ్చయించిరి (బాదరా

మి పాణిని మహాభాష్యమునఁ బేర్కొనఁబడెను ౧ గరుడ, పద్మపురాణ ములును, మనువును వేదాంతసూత్ర హరివంశములను స్మరించెను హాప్కిన్సు వీనికాలము క్రీ పె ౨౦౦ గా నిర్ణయించెను క్రీ పె ౨౦ లను బాదరాయణునికాలము దాటదని కీత్ భావించెను ౨ క్రీ పూ (౩౦౦౦–౨౦౦౦) కాలములో సూత్రరచన జరిగినదని భారతీయపండితుల యభిప్రాయమైయున్నది ఫ్రేజరు దీనికాలము క్రీ పూ ౪౦౦ గాఁ జెప్పెను ౩ మ్యాక్సుమ్యుల్లర్ చెప్పినాఁడు' "మహాభారతభాగమైన కాల మేదియైనను, బాదరాయణ వేదాంతసూత్రములకాలమంతకుఁ బూర్వమైయుండవలెను "౪

౩ — శాఖాంతరసంబంధము

బాదరాయణ వేదాంతసూత్రములకును, జైమిని మీమాంసాసూత్రములకును గల సరియగు సంబంధమును గూర్చి భిన్నభాష్యకారులు భిన్నరీతుల వివరించిరి ౫ వృత్తికారునివలెనే రామానుజుఁడును రెండు మీమాంసలు నొక్కేగ్రంథమని నమ్మును గాని శంకరుఁ డీభావము నంగీక

యణుని గూర్చి యొకవాఖ్య జె ఎ యస్ బొంబాయి నాలుసు ౧౯ ౧౨౦౩, పు ౫౦) శంకరుఁడు వ్యాసునిచేఁ నుదాహరించినను, నాఁతఁడే సూత్రకర్తయను భావము ప్రకటింపకుండఁ జేసెను (౧,౧౨ ౨,౩,౪౭) బ్రా సూ లలో భగవద్గీతయు, మ భా శాంతిపర్వమును బెక్కుతావుల నుదాహరింపఁబడెను సూత్రకర్తయు మహాభారతకర్తయు నొకండేయైనచో భాష్యకారులను మనము నమ్మినచో నీవిషయము సులభముగా బోధపడదు

౨) ౪ ౧,౯౪

౩) కర్మమీమాంస, పు ౨౭౬, కాని జాకోబి సూత్రరచన క్రీ పె ౨౦౦–౪౫౦ మధ్యకాలమున జరిగెనని చెప్పెను (జె ఎ బి యస్ ౧౯౧౧)

౪) లిటరరి హిస్టరి ఆఫ్ ఇండియా, పు ౧౯౬

౫) యస్ యస్ ష ౧౧ గుహ బ్రహ్మసూత్రములోని జీవాత్మ

) పెక్కుతావుల బాదరాయణుఁడు జైమిని నుదాహరించెను

౧ ౨ ౨౮ ౧,౨ ౩౧,౧,౩ ౩౧ ౧ ౪ ౧౮, ౩,౨,౪౦, ౩,౪,౨, ౩ ౪,౧౮, ౩,౪,౪౦ ౪,౩,౧౨ ౪ ౪,౫ ౪ ౪ ౧౧

రించలేదు బహుశః ఆరంభములో రెండు నొకే రచనలోని భాగములై యుండవచ్చును ౧ ఈ రెండు మీమాంసలును నిస్సంశయముగా సంప్రదాయసిద్ధమైన వైదికతత్త్వములే, ఆదిలోనివి వేదము లకు వ్యాఖ్యారూపములే బాదరాయణుఁడు న్యాయదర్శనము నెచటను స్మరించియుండ లేదు యోగము సాంఖ్యముతోఁ జేర్చఁబడెను సాంఖ్య తత్త్వవిమర్శయే యోగవిమర్శయు నగును ౨ సాంఖ్యతత్త్వము మిక్కిలి విపులముగా ననేకస్థలములలో ౩ విమర్శింపఁబడెను ౪ సాంఖ్య మొక్కటివిశేషగౌరవము చూపబడినది దీనికిఁ గొంతకారణము సాంఖ్య సిద్ధాంతములు గొన్ని బాదరాయణుని కంగీకారములే, మిగిలిన కార ణము సాంఖ్యమును మను వ్యాసు లంగీకరించిరి ౫ వైశేషిక సిద్ధాంత ములు ఖండింపఁబడినవి ౬ మఱియు బాదరాయణుని కాలములో వైశేషిక దర్శనమంత గౌరవప్రపత్తులు గలిగి యుండలేదని తెలియు చున్నది వివిధబౌద్ధశాఖలును లోకాయుత భాగవతసిద్ధాంతములును గూడఁ జర్చింపఁబడెను ౭ భాగవతభగవద్గీతల ఆస్తికతత్త్వములు కొంతవఱకు బాదరాయణుని రచనకు భావప్రేరణ హేతువులైనవి

౪ తాత్త్వికభావములు

వేదాంతసూత్రము నాలుగధ్యాయములుగా నున్నది ప్రథమా ధ్యాయము బ్రహ్మసత్యమను సిద్ధాంతమును వివరించును ఇందు

---

౧) చూ॥ రా॥ భా॥ ౧,౧,౧, జాకొబి జె ఏ ౦,౬,౧౯౧౦

౨) ౨,౧,౩

౩) ౧,౧ ౫-౧౧ ౧ ౪, ౧-౧౩ ౨,౧,౧-౧౨ ౨,౨ ౧-౧౦

౪) ౧,౧,౧౮, ౧ ౨,౧౯, ౧ ౨,౨౨, ౧,౩ ౩, ౧,౩,౧౧ ౧ ౪,౨౮ ౨,౧,౨౯, ౨,౩ ౫౧ ౪,౨,౨౧

౫) చూ శం॥ భా॥ ౧,౪,౨౮

౬) ౨,౨ ౧౧-౧౭

౭) చూ ౨ ౨ ౧-౪౫, ౧, ౪, ౨౮, ౩,౩,౫౩-౫౪

భిన్నశ్రుతివాక్యములకు సమన్వయము చేయఁబడెను మతమును గూర్చిన యెట్టివివరణమైనను, పరమేశ్వరునిగూర్చిన యెట్టిహేతుప్రసంగమైనను, జీవాత్మ జగత్తులనుగూర్చిన యేప్రకటనమైనను, దాము తమ స్వీయానుభవములోఁ బరమార్థమును దర్శించితి మని చెప్పిన జ్ఞానుల వాక్యములను దీసికొని, తాము స్థాపింపఁ బోవు సిద్ధాంతము సంతృప్తికరము గావలసినయెడల, మహర్షుల దివ్యానుభవ వాక్యముల కేకాభిప్రాయమును సంఘటింపవలసియున్నది మనకుఁ బ్రథమాధ్యాయములో బ్రహ్మస్వరూపమునుగూర్చియు, బ్రహ్మకు జీవాత్మకు, జగత్తునకుఁ గల సంబంధమునుగూర్చియు వివరణము గలదు. ద్వితీయాధ్యాయములో నాక్షేపణలకు సమాధానములును, విరోధిసిద్ధాంత ఖండనమును గలవు ఇం దీశ్వరునిపై జగమెట్లాధారపడి యున్నదియు, నది యీశ్వరునుండి యెట్లుత్పత్తియై తిరిగి యాతనిలో లయము గాంచునోకూడ వర్ణింపఁబడెను, ద్వితీయాధ్యాయపరార్థభాగమునఁ ఆత్మస్వరూపలక్షణములఁ గూర్చియు, ఆత్మ కీశ్వరునితోడను, దేహముతోడను, ద్వయకర్మలతోడ నెట్టిసంబంధము గలదో యనువిషయములగూర్చియు మానసికతత్త్వానుగుణములైన రమ్యభావములు గలవు తృతీయాధ్యాయము బ్రహ్మవిద్యాప్రాప్తి సాధనవిధానములను వివరించును ఇందుఁ బునర్జన్మమునుగూర్చిన ప్రసక్తియుఁ, గొన్ని యప్రధానములగు మనస్తత్త్వ[2] సంబంధములును, ఆస్తికభావ[3] సంబంధములు నగు చర్యలును, గొన్ని సిద్ధాంతముల గూర్చిన లఘువ్యాఖ్యలును గలవు చతుర్థాధ్యాయము బ్రహ్మవిద్యాఫలప్రశంస చేయును ఇందు సవివరముగా నాత్మ మరణానంతరము పయనించు దేవయాన పితృయానములను గూర్చియుఁ, బునరావృత్తి రహితమైన మోక్షస్వరూపమునుగూర్చియుఁ గూడ వర్ణనము లున్నవి ఒక్కొక్క అధ్యాయమునకు నాలుగు పాదములున్నవి ప్రతిపాదమందలి సూత్రములు వర్గములై అధికరణములుగా రచింపఁబడెను భిన్నభాష్యకారు లుపయోగించిన సూత్రప్రతుల ననుసరించి

---

౧) ౨,౩,౧౫ మొదలు (౨) ౩ ౨,౧-౧౦

౩) ౩, ౨, ౧౧-౪౧

కొన్ని పాఠభేదము లున్నవి కాని వానికంత ప్రాముఖ్యము నీయ నవసరములేదు ౧

వేదములు శాశ్వతము లనియు,౨, శాస్త్రము పరమప్రమాణ మనియు బాదరాయణు నభిప్రాయము,౩ తర్కమువలనఁ బరమార్థ సత్యమును గనుగొనుటసాధ్యమనియాతఁడు బహిరంగముగాఁ బ్రకటించెను ౪ శ్రుతిస్మృతులు రెండునుజ్ఞాన మూలము లనియు, నవియే ప్రత్యక్షానుమానము లన,౫,వచ్చుననియు నాతఁడు చెప్పినాఁడు, దీనికి శంకరుఁడు చెప్పినట్లు, కారణ మేమనఁగా స్మృతికిఁ బ్రామాణ్యముండ నవసరము కాని శ్రుతి కవసరములేదు స్వతఃప్రామాణ్యము గల శ్రుతి ప్రత్యక్ష మనఁబడును శ్రుతి యనఁగా నుపనిషత్తు లనియు, స్మృతి యనఁగా భగవద్గీత, మహాభారతము, మనుస్మృతియునై యున్నవి వ్యవహారజ్ఞాన ప్రపంచములో, ననుమానము ప్రత్యక్షముపై నాధారపడునట్లే, స్మృతి శ్రుతిపై నాధారపడును బాదరాయణుఁడేయితర ప్రమాణముల నంగీకరింపఁడు అతఁడురెండు రంగముల నంగీకరించును, ఒకటి పంచభూతములు మనో బుద్ధ్యహంకారములతోఁ గూడినది, రెండవది బుద్ధ్యతీతమైన బ్రహ్మసంబంధము బ్రహ్మజ్ఞానవిషయములలో మనకుశాస్త్రమే యాధారము ౬ వేదవిరుద్ధమైన దేదియు బాదరాయణునికిఁ బ్రమాణముకాదు తర్కము నిర్దిష్ట లక్షణములపై నాధారపడును. బ్రహ్మ కీ లక్షణము లున్నవి, వీని కితరలక్షణములతో నిట్టి

---

౧) చూ బెల్వాల్కర్, "వేదాంతసూత్ర బహుగ్రంథకర్తృత్వము పు, ౧౪౪–౧౪౫, ఇండియన్ ఫిలసాఫికల్ రివ్యూ

౨) ౧, ౩, ౨౯

౩) ౧, ౧, ౩

౪) ౨ ౧,౧౧

౫) ౧,౩ ౨౭ ౩,౨,౨౪, ౪,౪,౨౦

౬) ౧,౧,౩, ౨,౧, ౨౩

భేదమున్నదని చెప్పఁజాలము అందువలనఁ దర్శనము భక్తిధ్యానము లకు ౧ లభించు సాక్షాత్కార జ్ఞానమునకు సరిపోదు. ౨

వేదాంతసూత్రము ననుసరించి, సాంఖ్యము చెప్పిన ప్రకృతి పురుషులు స్వతంత్రములుగాక, యేకవస్తు భిన్నరూపములే అనంతర వస్త్వనేకత్వము దురూహ్యము అనంతమగు బ్రహ్మపదార్థమె యుప నిషత్తులు ప్రతిపాదించినపరమసత్యము ప్రథమాధ్యాయమునం దుప నిషత్తులలోని బ్రహ్మపదార్థములనుగూర్చిన వివిధవర్ణనముల చర్చ గలదు ౩ బ్రహ్మమే జగత్తునకు మూలము, నాధారము నంతమునే గాక, ౪ జగదుపాదాన ప్రధానకారణమునై యున్నది సాధన సామగ్రి ౫, లేకుండ నాతఁడు సృజింపఁగలఁడు సుషుప్తియే బ్రహ్మ స్థిత్వమునకు సాక్ష్యముగా నియఁబడెను ౬ బ్రహ్మయనఁగానచేతన ప్రధానమనికాని జీవాత్మయని కాని తలఁపరాదు ఆతఁడు సర్వధర్మ స్వరూపియు, ౭ నాంతరంగిక ధర్మమును మార్గదర్శకుఁడు నై యున్నాడు ౮ అతనికి స్వచ్ఛత, సత్యసంకల్పము, సర్వజ్ఞత్వము, సర్వశక్తిమత్వము మున్నగునవి గుణములు అతని విశ్వరూప లక్షణములును జెప్పఁబడినవి ఆతఁడు విశ్వజ్యోతియు, రవిలోనున్న హిరణ్యపురుషుఁడును, విశ్వాకాశమును, విశ్వప్రాణమును, ౯ ఆత్మ జ్యోతియు నాతఁడే ౧౦ అతఁడు పరిచ్ఛిన్నమగు స్థలము నాక్రమించి, మానవునిహృదయాకాశమున ౧౧ మున్నరూపమున నాతనిని ధ్యానింప

---

౧) ౨, ౧, ౬, ౨,౧,౧౧ (౨) ౩, ౨, ౨౪

౩) ౧, ౨, ౩ (౪) ౧, ౧, ౨

౫) ౨, ౧, ౨ ౩-౨౩ (౬) ౧, ౧ ౯

౭) ౨ ౧, ౩౭ (౮) ౧, ౧, ౨౦

౯) ౧ ౨, ౧-౨, ౨, ౧, ౩౦ (౧౦) ౧, ౧, ౨౦-౨౩

౧౧) ౧,౧,౨౪

౧) ౧, ౨, ౭

వలయునని చెప్పఁబడెను ౧ పరమాత్మయే సర్వవస్తు మూలాధారమును, నిర్వికారశక్తిపూజార్హుఁడునై యున్నాఁడు ౨,

అచేతనపదార్థములు చేతనజీవులు నొకేపరమాత్మ కెట్లు సంబంధించియున్నవి, గీతవచించినరీతి నవి యొకేసత్యము యొక్కపరాపర ప్రకృతులని మన మూహింప వచ్చునా? వేదాంతసూత్ర మీవిషయమును స్పష్టముగాఁ జెప్పలేదు అపిస్పష్టముగ నుపనిషత్తుల సృష్టి భావమె యిందు నున్నది అజము నిత్యమునైన౩ బ్రహ్మమే విశ్వమున కంతకుఁగారణము ౪, బ్రహ్మమే ప్రతి భౌతికద్రవ్యమును సృజించెను ౫ ప్రధానభూతవ్యాపారముచే జగత్పరిణామము సంభవించుచున్నను దని కాపరిణామశక్తిని బ్రహ్మయే యిచ్చియున్నాఁడు బ్రహ్మ, భూతములను సృజించి వానికోఁ బ్రవేశించెనని చెప్పఁబడెను భూతాంతర్వర్తియగు బ్రహ్మయే యితర వస్తూత్పత్తికిఁ గారణమగుచున్నాఁడు ౬

బ్రహ్మ జగత్తున కుపాదానమూలకారణములని యిదివఱకే చెప్పితిమి ౭ బ్రహ్మ సర్వమును సృజించి, కాంచనము కాంచన వస్తురూపములుగను, మృత్తు మృణ్మయవస్తురూపములుగను మారునట్లే, సర్వ వస్తు రూపమును ధరించెను సూత్రములలో ల కారణకార్యములకును, బ్రహ్మకును జగత్తునకును సంబంధమ చర్చింపఁబడినది కారణకార్యసమానత్వము రెం డుదాహరణములలోఁ జూపఁబడెను ఒకవస్త్రముమడత

౧) ౧, ౨ ౮

౩) ౨, ౩, ౯

౪) ౧,౨ ౫, ౧,౨,౧, ౨,౧, ౬౨ ౧,౧,౨౨

౫) ౨ ౩, ౭

౬) ౨, ౩, ౧౩

౭) ౧, ౪, ౨౩-౨౮

౮) ౨,౧,౨౪-౨౦,

పెట్టి నప్పుడు దానిస్వరూపమును సరిగా వ్యక్తీకరించదు మడత విప్పినచో దానిస్వరూపమును సంపూర్ణముగాఁ బ్రదర్శితమగును రెండు సమయములలో వస్త్రమొకటేయైనట్లు, కారణకార్యము లొకటేయైనను వానిగుణములు భిన్నములై గోచరించును [౧] ఊపిరి బిగపట్టినప్పు డొకవ్యక్తి యేపనియుఁ జేయఁజాలఁడుగాని యాతఁడు సజీవుఁడై యుండును, ఊపిరి విడిచినపుడు, తన కరచరణాదులను కదపఁగలఁడు రెండువేళల నూపిరి సమానమైనదే అట్లే, కారణకార్యములు సమానములేయైనను, భిన్నఫలితముల నుత్పత్తిచేయుచున్నవి [౨] మృత్పాత్ర మృత్తికనుండి వేరుకానట్లే [౩] జగత్తు బ్రహ్మమునుండి వేరుకాదు [౪] భాష్యకారులు కారణకార్యములకు భేదములేదని యంగీకరింతురుగ ని బ్రహ్మ జగత్సమానత్వ స్వరూపమును వారు వేరువిధముగా వివరించిరి బాద రాయణుని భావములో ననన్యసంబంధ మనఁగా భేదము లేకుండుట కాని మార్పులేకుండుటగాని కాదు ఈ మార్పునకుఁ గారణ మవిద్య యని శంక రుఁడు కల్పించెను రజ్జువును సర్పమని తలఁచి భ్రాంతిగొన్నవానికే సర్ప ముగోచరించురీతి నవిద్యామగ్నుఁడైన వానికే ప్రపంచమున్నట్లు భాసిం చును ఇతరభాష్యకారులు పరిణామసిద్ధాంతము నంగీకరించిరి కారణకార్య ముల కుదాహరణములుగా ఛాందోగ్యోపనిషత్తులో మట్టి, బంగారము, నినుము వానితోఁదయారుచేయఁబడిన వస్తువులు పేర్కొనఁబడెను గాని రజ్జు సర్పములు శుక్తి రజితములు చెప్పఁబడలేదు పరిచ్ఛిన్నవస్తువులు బ్రహ్మరూపాంతరములుగా యథార్థములే బ్రహ్మయే ప్రపంచమున కుపాదాన కారణమను వాక్యము, బ్రహ్మపదార్థవికారమే ప్రపంచమని

---

౧) ౨.౧.౧౫ శం॥ భా॥

౨) ౨,౧,౨౦ శం॥భా॥ కార్యము మార్పుచెందిన కారణమని రామానుజు నభిప్రాయము నూలుకు వస్త్రమువలె, బ్రహ్మకు జగ మవస్థాంతరమని శంక రుఁడు నంగీకరించును

౩) ౨-౧ ౧౪

౪) ౧, ౧, ౪, ౧౪ ౨౨

సూచించును ౧ ప్రపంచము మిథ్యయుఁ గాదు, స్వప్నదృశ్యము వంటిదియుఁగాదు, అదియొక యథార్థమగుస్వరూపమై, సృష్టిస్థితిలయములను బ్రహ్మమందే గలిగియున్నది ౨ అగ్ని కుష్ణత యున్న రీతినే, సృష్టిచేయుశక్తి శుద్ధనిష్కళబ్రహ్మమునకుఁ గలదని బాదరాయణుఁడు విశ్వసించును ౩ పరబ్రహ్మలీలకొఱకుఁ, ౪ దా నెట్టిమార్పును బొందకుండఁ, ౫ ప్రపంచముగాఁ బరిణమించును ౬ ఇది యెట్లు సాధ్యమో చూప నవసరములేదని బాదరాయణుఁడు విడిచిపెట్టెను రామానుజాదులు సూచించినట్లు, బ్రహ్మమున కనూహ్యములగువానిని సాధింప నద్భుతశక్తు లున్నవని యైన నాతఁడు చెప్పియుండలేదు పరస్పరము విరోధములుగా నున్నట్లు గోచరించు శ్రుతివాక్యములనే యాతఁడు మనకుఁజూపి, శ్రుతిప్రమాణమును శంకించుటకు మనకెట్టి యధికారమును లేదనెను తాత్త్వికదృష్టి ననుసరించి, యీ వాద మంత తృప్తికరముగాదు ఈ విషయమునే శంకరుఁడు వివరింపఁబూని, బ్రహ్మ మెన్నఁడును జగత్తుగా మారలేదని చెప్పి, శ్రుతివాక్యములందలి వైరుధ్యము నిజముగా శ్రుతులలోనిది గాదనియు నది జ్ఞానహీనులైన మానవుల బుద్ధిలోనిదనియు వాదించెను అవిద్యాదూషితులమైన మనము బ్రహ్మము జగత్తుగా మారునని విశ్వసింతుము పరమసత్యమైన దవ్యక్తమగు బ్రహ్మమనియు, జ్ఞాతృజ్ఞానజ్ఞేయస్వరూపమగు ప్రపంచమెట్లో బ్రహ్మమం దున్నదనియు శంకరుఁడు వాదించును రామానుజుఁడు భిన్నమగు నభిప్రాయమును జెప్పెను శుద్ధాద్వితీయ బ్రహ్మమునకుఁ దోడుగా ననాదియైనజగత్ప్రవాహము రెండవదిగానున్న సందర్భమును వివరించు క్లిష్టసమస్య నెదుర్కొనుటకు శ్రుతిపై నాధారపడి, పరమేశ్వరు

---

౧) ౧,౧,౨౬ ౨,౩,౭

౨) ౩ ౨,౩

౩) ౧ ౩,౧

౪) ౨ ౧,౩౩

౫) ౧,౪,౨౬

౬) ౨,౧,౨౭

౧ న శక్యమ్ముత శక్తులుండుటచే నతని కసాధ్యములన్నియు సుసాధ్య ములెయుని రామానుజుఁడు వక్కాణించును ౨

బాదరాయణుఁడు ఆత్మకు జ్ఞ యని పేరిచ్చెను జ్ఞ యనఁగా జ్ఞానమని శంకరుఁడును, జ్ఞాత యని రామానుజుఁడు నర్థము చెప్పిరి వల్లభుఁడు శంకరునితో నేకీభవించెను కేశవుఁడాత్మ, జ్ఞానము జ్ఞాతయుఁగూడ నై యున్నదనెను జీవాత్మ యొకకర్త ౪ జననమరణములు శరీర సంబంధములు, ౫ అవి యాదిలేని యాత్మకుఁ జెందవు ఆత్మ నిత్యము ౬ జీవాత్మ అణుపరిమాణముగలదని చెప్పఁబడెను రామానుజ మాధ్వ, కేశవ, నింబార్క, వల్లభ, శ్రీకంఠులీభావము నంగీకరించిరి ఆత్మ సర్వవ్యాపి లేక విభుత్వముగలదనియు, వ్యావహారికముగా నది యణు రూపమని చెప్పఁబడుననియు శంకరుఁడు భావించెను ౭ బాదరాయ ణుఁడు పరబ్రహ్మ జీవాత్మలో నున్న దని యంగీకరించునుగాని, బ్రహ్మ స్వభావ మాత్మలక్షణముచే సంగదోషము నొందదని యీతఁడు వచించెను ౮ రవి, రవికాంతివలెనే బ్రహ్మయు జీవాత్మయు భిన్నములు, రవి కాంతి మేఘాదులచే నాచ్ఛాదింపఁబడినను, రవి కంటనట్లే, జీవాత్మకుఁ గలుగు దుఃఖము బ్రహ్మకంటదు ౯ జీవాత్మ కర్మచేసి ఫలమనుభ

---

౧) చూ రామానుజభాష్యము ౨,౧, ౮

౨) (౩, ౨, ౩) బా సూ ననుసరించి, స్వప్నమువలె నుత్తి పోయికాదు అనం తర వేదాంతము ననుసరించి 'మాయా' శబ్దమునకు స్పష్టమైన యర్థములేదని తెలియు చున్నది భాస్కరు ననుసరించి అర్థ [illegible] శంకరు ననుసరించి దృష్టనష్టస్వరూపమయి రామానుజు ననుసరించి ఆశ్చర్యాత్మకత్వమనియో వల్లభు ననుసరించి సర్వభావనాశక్తి యర్థమనియో నిర్ణయింపఁబడును

౩) ౨, ౩, ౧౮

౪) ౨ ౩,౩౦ – ౯ (౫) ౨, ౧౬

౬) ౨ ౩,౧౮

౭) ౨, ౩,౧౯–౨౮ బా సూ ననుసరించి, జీవులు నాలుగు వర్గములు, జరాయుజ, అండజ, స్వేదజ, ఉద్భిజ్జములు భిన్నప్రాణములలో నుండుచున్నయవి చేతనములే తమోఽధిక్యముచే స్థావరములు చేతనత్వము ప్రకటింపలేకున్నవి

౮) ౧, –౫ ౯) ౨, ౩, ౫, దీనిపై కేశవుని వ్యాఖ్యచూడుము

వించును, పుణ్యపాపముల నార్జించును, సుఖదుఃఖవశమగును, కాని పర
మాత్మ దీనికి వ్యతిరేక లక్షణములుగలిగి, సర్వకలుషవిముక్తమై ది(వ్య)
“తత్త్వమసి” “అయమాత్మా బ్రహ్మ” యున్న గువాక్యములు బ్రహ్మయు
జీవుఁడును, దేవుఁడు మానవుఁడును, నిజముగా నేకమే యనిచూప యత్నిం
చును. సర్వమునకు బ్రహ్మమే కారణమైనచో జీవాత్మకుఁగావలెను
పరిపూర్ణదైవత్వమన్ని వస్తువులందును గలదు. ప్రతిజీవియు నీశ్వరాం
శయే. జీవబ్రహ్మసంబంధము సరిగా నెట్టిదో బాదరాయణుని వాక్య
ములలో స్పష్టముగ లేదు. జీవాత్మ బ్రహ్మాంశమో, బ్రహ్మాభాసమో
తెలియదు. ఈ జీవబ్రహ్మ సంబంధవిషయములో నాశ్మరథ్యుఁడు, ఔడు
లోమి, కాశకృత్స్నుఁడు భిన్నభావములను గలిగియున్నారని బాదరా
యణుఁడు సూచించెను. ప్రదేశార్థము (గూడ) నాత్మ, బ్రహ్మాంశమని
యాశ్మరథ్యుఁడు తలఁచెను. సుషుప్తిలో జీవాత్మ తాత్కాలికముగ
బ్రహ్మతో సంయోగము నొందునని యౌడులోమిమతము. శంకరుఁ
డంగీకరించిన కాశకృత్స్నభావములఁ బట్టి పరిపూర్ణబ్రహ్మయే జీవాత్మ
స్వరూపమని వచింపఁబడెను. ఈ భిన్నభావములను బాదరాయణుఁడు
పేర్కొని యేభావము తన మతమో చెప్పఁడు ౩ “పరమాత్మలో జీవాత్మ
అంశమాత్ర” మను వాక్యమునకు, ౪ “అంశవలె (అంశైవ) గోచ
రించు” నని శంకరుఁ డర్థము చెప్పెను. అవిభాజ్యుఁడగు బ్రహ్మలో
నంశలుండఁజాలవు కాని, జీవేశ్వరులకు నేకత్వము భిన్నత్వముకుండు
టచే జీవుఁడు బ్రహ్మాంశమే యని భాస్కరవల్లభులు వక్కాణించిరి. ప్రకా
శించు నగ్ని లేక సూర్యుని వంటి వానినుండి బయల్పడుకాంతి యుంగలి
భాగమైనట్లే, జీవాత్మ బ్రహ్మలో నిజముగా నంశమే యని రామానుజ,
నింబార్క, బలదేవ శ్రీకంఠులు భావించిరి. ఒక సర్పము తన చుట్టల
నుండి వేరును, వేరును గానట్లే, పరమాత్మనుండి జీవుడు వేరగును,
గాని గాదను వాదము నిరసింపఁబడెను ౫ ఈ భావమునిచ్చు సూత్రము
బ్రహ్మకును జడపదార్థమునకును గల సంబంధమునుగూర్చి తెలుపునని
చెప్పి, పాముచుట్టలు, పాముయొక్క భిన్నావస్థను దెల్పునేకాని, భే

౧) [illegible] ౨) [illegible]
(౩) [illegible] ౪) [illegible] ౫) [illegible]

మును దెలుపనట్లే, జడపదార్థము బ్రహ్మావస్థాంతరమునే దెలుపునుగాని భేదమును చూపదను వాదమును నిరసించెను. జీవ జడపదార్థములు రెండును బ్రహ్మాంశములేయని రామానుజుఁడు చెప్పెను. పామును పాముపడగయు వేరైనను, నొకటియైనటుగా జడపదార్థము బ్రహ్మముతో నొకటియు వేరునుగూడ నగునని కేశవుని వాదము. జడపదార్థము తన యస్తిత్వమున కాధారభూతమైన బ్రహ్మతో నొకటేకాని, నామరూపములను గలిగియుండుటచే బ్రహ్మకు భిన్నమైనది. అట్లే జీవుఁడు బ్రహ్మతో భేదాభేదములను గలిగియుండెను, జీవాత్మ తప్పకుండ బ్రహ్మకు భిన్నముకూడ నైయున్నది[1]. బ్రహ్మకును జీవునికిని గల భేదము నిత్యమైనదనియు మోక్షానంతరముకూడ నీ భేద ముండుననియు బాదరాయణుని నిశ్చితభావముగాఁ దోఁచుచున్నది. చందనతైలము కొంచెమైనను దేహమునంతను పరిమళింపఁజేసినట్లే జీవుఁడణురూపి యైనను దేహమునంతను వ్యాపించియున్నాఁడు[2].

ప్రపంచ మీశ్వరసంకల్ప ఫలితము. అది యాతని లీల. దీని యర్థము తన వినోదముకొఱకై పాపదుఃఖముల నాతఁడు సృజించెనని కాని, లేక కొన్ని మతవిధానములు చెప్పునట్లుఁ దన్ను నిత్యము ప్రార్థించి స్తవముచేయు నల్పజీవకోటి యుండవలెనను నుద్దేశముతో సృష్టిచేసెననికాని కాదు. పూర్ణకృపానిధియగు భగవానుఁడు జీవకోటి దుఃఖమును జూచి వినోదించుచుండినచో నాతఁడు భగవంతుఁడు కాఁజాలఁడు. వ్యక్తుల కర్మయే మానవులలోని భిన్నతకుఁ గారణము[3]. మానవుల పూర్వజన్మకర్మ దేవుని స్వాతంత్ర్యమును బంధించును. జీవుల కసమాన

---

౧) [illegible] కేశవుని వ్యాఖ్య

౨) [illegible] సూత్రమునను సరించి జీవుఁ హృత్పద్మమునందున్నాఁడు. అది ౧౦౧ నరములు కలిగిన వెన్నెముకలోని యూర్ధ్వకేంద్రము; వానిలో సుషుమ్నానాడి శిరస్సులోనికి వ్యాపించును. మరణవేళ జ్ఞాని, దైవకృపచే, హృదయగ్రంథిని జీల్చి, సుషుమ్నానాడిలోఁ బ్రవేశించి కపాలమును భేదించి శరీరమునుండి బయటకుఁబోవును ([illegible]). దేహమునుండి బయటకిఁబోవునపుడు జీవుఁడు సూక్ష్మేంద్రియ మనస్సహిత ముఖ్యప్రాణములను దోడ్కొనిపోవును ([illegible]) ([illegible]) వానితోఁగలిసి పునర్జన్మ మెత్తును.

(౩) [illegible]

ముగా సుఖమును విభాగించి యిచ్చుట దైవసంకల్పరూపమగు ధర్మ క్రమమును ప్రదర్శించును అందుచే బ్రహ్మకుఁ బక్షపాతమునులేదు; నిర్దయత్వమునులేదు కొందరాస్తికులు భావించురీతి నాతఁడు లీలా విహారవినోదియుఁగాఁడు, బాధ్యతాహీనుఁడునుగాఁడు ఎవరికర్మల కనుగుణముగా వారికి ఫలము లిచ్చుటచే నీశ్వరు నమోఘ నిష్పాక్షికత నిరూపింపఁబడుచో, సదసత్కర్మలను౧ జీవులుచేయుటకుఁ గారణ భూతుఁడు నాతఁడే యను భావమునకు సమాధానము లేకుండఁబోవును ప్రతివ్యక్తియొక్క ప్రతి కర్మకు నీశ్వరుఁడే కారకుఁడైనచో నీశ్వరుఁడే కర్తయు భోక్తయుఁగూడ నగును అనంతమగు నీ కర్మఫల ప్రవాహ ములోనుండి యీశ్వరుఁడును బయిల్పడఁజాలనివాఁడై, సద సత్ఫల ముల నాతఁడు ననుభవింపవలసినవాఁ డగును ఈ సందర్భములోఁగూడ సూత్రము శ్రుతి నుదాహరించునేకాని, యీ సమస్యను బరిష్కరింప యత్నించలేదు

తృతీయాధ్యాయమునందు బ్రహ్మజ్ఞాన సాధనానుకూలమగు దేహము ధర్మశిక్షణ మొసఁగునని చెప్పఁబడియున్నది మనయందున్న జ్ఞానోపకరణముల శుద్ధికొఱ కుపనిషత్తులు చెప్పిన సూత్రములే యంగీ కరింపఁబడినవి ౨ ద్విజాతులకు యజ్ఞార్హత గలదనియు, శూద్రులును స్త్రీలునుగూడ దైవకటాక్షముచే మోక్షము నొందఁగలరనియు నంగీకరిం పఁబడెను ౩ సేవాపూర్వకమైన కర్మమార్గమును, సన్న్యాసమును గూడ వేదవిహితములె ౪ యనిసూత్రకర్త చెప్పి, త్యాగబుద్ధితోఁగూడిన నిష్కామకర్మమార్గమె తన మతమని సూచించెను ౫ ప్రతికర్మయు జ్ఞాననిరోధకముగాదు ౬ అజ్ఞానముతోఁ జేసినకర్మయే దోషము మోక్షా నంతరము మనకెట్టి స్వాతంత్ర్య మున్నను, నీ లోకమున జీవన్ముక్తావస్థ యందుఁ గూడఁ గర్మావసరమున్నదని చెప్పఁబడెను ౭ ఉపనిషత్తుల వలెనే, సూత్రమును వివిధ దేవతారాధనము నంగీకరించి, భక్తుల కా యా దేవతలు వరము లిత్తురనియుఁ గాని దేవతలిచ్చు వరములుకూడఁ బర

౧) ౩-౨-౪ కౌషీతకి ఉపనిషత్తు ౩-౮
౨) ౧-౧-౪౦-౪౩ ౩) ౧-౩-౩౪-౩౮ ౩-౪-౩౮
౪) ౩-౪-౯ (౫) ౧-౪-౩౨-౪౮ (౬) ౩-౪-౫౧ ౭) ౩-౪-౩౭

మేశ్వరాధీనములై యుండునని చెప్పెను. (౧) ప్రతీకోపాసన మంగీకరింపఁబడెనుగాని సత్ఫలము లేని తీవ్రమైనదని చెప్పి, దుర్బలమనస్కుల కొరకది తప్పదని సూచింపఁబడెను. (౨) బ్రహ్మవ్యక్తస్వరూప మనియు, అది సమాధానస్థితి (౩) లో గోచరించుననియు వచింపఁబడెను. ద్వైతపక్షా దర్శనమే శ్రేష్ఠతమమైన మతము. ఈ సాక్షాత్కార సంపాదన సామర్థ్యము లేనివారు శాస్త్రములపై నాధారపడుదురు. ఆత్మసిద్ధియే మానవకృషికి లక్ష్యము (౪) ఈ యాత్మానుసంధాన మైక్యమో, లేక సాలోక్యమో చెప్పఁబడలేదు. బాదరాయణుఁడు జీవన్ముక్తి సాధ్యమని చెప్పెను. బ్రహ్మజ్ఞానప్రాప్తి, సంచితకర్మలను నాశమొనర్చును గాని (౫) ప్రారబ్ధ కర్మక్షయ మగువరకు దేహముండక తప్పదు (౬).

పునరావృత్తిలేని బ్రహ్మైక్యమునిచ్చు దేవయానమును గూర్చి చతుర్థాధ్యాయములో వర్ణింపఁబడెను. ౪ ౪ ౫ ౭ లో ముక్తిపొందిన జీవుని లక్షణములు చర్చింపఁబడెను. విజ్ఞానము ముక్తపురుషలక్షణమని యౌడులోమి భావించెను. ముక్తపురుషుని కర్మికసామాన్యములగు నతిశయలక్షణము లుండునని జైమిని భావము. బాదరాయణుఁడీ రెంటిని సమ్మిళిత మొనర్చెను. ముక్తిపొందఁగనే యించుమించుగా ననంతశక్తియు జ్ఞానమును గల్గునని యాతఁడు వివరించి ప్రపంచమును సృజించి, రక్షించి, లయింపఁజేయు శక్తులుమాత్రమే ముక్తపురుషునికిని లభింపవని పలికినాఁడు (౮) ఆ పని దేవుఁడొక్కఁడే చేయు సమర్థుఁడు. ఈ సూత్రమున కర్థము నతిసులభముగా రామానుజ మాధ్వులు చెప్పఁగల్గిరి, ఏలన జీవబ్రహ్మలకు భేదము నిత్యమైనదను వారి సిద్ధాంతమున కిది సరిపోవును. కాని బాదరాయణుఁడీ విషయమును స్పష్టముగాఁ జెప్పలేదు. కొన్ని సూత్రములలో జీవబ్రహ్మాభేదము

(౧) ౩ ౨,౩౮–౪౧ (౨) ౪ ౧ ౪

(౩) ౩,౨ ౨౩–౨౪ (౪) ౧ ౧ ౯

(౫) ౪ ౧,౧౩–౧౫ (౬) ౪ ౧ ౧౯

(౭) ౪ ౪ ౧౭ (౮) ౧ ౧ ౧౭

నిత్యమని చెప్పఁబడెను ౧ గాని కొన్ని సూత్రములలో భిన్నభావములు ప్రకటింపఁబడెను ౨

౫-ముగింపు

బాదరాయణుఁ డేకేశ్వరతత్త్వమును ప్రదర్శించెను బహుదేవతాతత్త్వము లేక స్వతంత్రములు యథార్థములునైన పరమార్థము లనేకములున్నవనికాని లేక దైవాసురశక్తుల ద్వైతము పరమసత్యమనికాని యాతఁడు విశ్వసించియుండలేదు ఔడులోమి, బాదరి, కాశకృష్ణుల నిర్విశేషచిన్మాత్రము బ్రహ్మమను భావమును, ఆశ్మరథ్యజైమినుల సవిశేషచిన్మాత్రమే బ్రహ్మమను భావమును రెంటిని బాదరాయణుఁ డంగీకరించెను ఈ రెండు భావములకు సమన్వయము సూత్రకర్త బుద్ధిలో నెట్లు తోఁచినదో సూత్రస్వరూప పరిశీలనము చెప్పదు బ్రహ్మము నిర్వికార నిత్యస్వరూపమని యుపనిషత్తులు చెప్పును ప్రపంచము వికారశీలము గలదియు ననిత్యమైనదియును, ఇట్టికార్య మట్టి కారణమునుండి యెట్లు జనించును? శ్రుతివచనముల నాధారముగాఁ దీసికొని బ్రహ్మమే జగత్తుగాఁ బరిణమించి, తాను నిర్వికారమై నిలుచునని సూత్రము చెప్పినది ౩

బ్రహ్మకారణత్వ నిర్వచనము నింకను సహేతుకముగాఁ జేయు యత్నమువలన భిన్నభావము లుదయించినవి తా నెట్టి మార్పును బొందకుండ, బ్రహ్మము జగముగాఁ బరిణమించు నని శంకరుఁడును, బ్రహ్మము నిజముగా జగముగా మార్పునొందెనని రామానుజవల్లభులును వాదించిరి జీవునిలో బ్రహ్మ మున్నను రెంటికిఁగల స్వభావ భేదములచే జీవుని దోషము బ్రహ్మమునకంటదని బాదరాయణుఁడు చెప్పెను ౪ ఆతఁడు జీవబ్రహ్మైకత్వమును భేదమునుగూడ నంగీకరించెను ఈ వాదము హేతుబద్ధముగాదు, ఉపనిషత్తు లుగ్గడించిన నిర్గుణ నిర్విశేష

---

౧) ౪ ౪ ౧౮ ౨౭ (౨) ౪ ౨ ౧౩,౧౬,

౩) ౧ ౪ ౨౮ (౪) ౧ ౨ ౯

బ్రహ్మమునకు సూత్రకారుని బ్రహ్మభావ మనుగుణము కాదని శంకరుఁడు భావించెను, సూత్రకారుఁడు సూచింపనిదే యుండని బ్రహ్మమని యితరభాష్యకారు లంగీకరించిరి సగుణనిర్గుణ బ్రహ్మసిద్ధాంతముగాని జగన్మిథ్యావాదముగాని సూత్రకారునికిఁ దెలియదని వీరినొసను ప్రపంచము మిథ్యయని సూత్రకారుఁడు నమ్మినచో మిథ్యాప్రపంచ కర్తృత్వ విచారణ యనవసరము గనుక, తాను విశేషశ్రమకు లోనై సాంఖ్యతత్త్వమును ఖండించి, సృష్టిసిద్ధాంతములను జర్చించియుండఁడు ద్వైతప్రకృతిలో నిజమగు పరిణామస్వభావముగూడ నున్నదనియు, నిస్వగతభేదమువలన బహువస్తుజీవరూపములను ధరించుననియు బాదరాయణుని భావమై యుండవచ్చునుగాని, దీని నాధార పూర్వకముగా స్పష్టముగా నిర్ణయింపఁజాలము

ముక్తజీవి బ్రహ్మతో నవిభాజ్యస్థితి నొందునని చెప్పఁబడెను ఈ యవిభాజ్యస్థితి కనంతర భాష్యకారు లనేకార్థములను దీసిరి దానిని సంపూర్ణజీవబ్రహ్మైక్యమని శంకరుఁడున, నది యసమగ్రానుసంధాన మని రామానుజుఁడును భావించిరి శంకర తత్త్వములో రెంటికి స్థానమున్నది ధర్మవిషయములో సన్న్యాసకర్మ సంబాధమును గూర్చియు, వానివలన మోక్షసిద్ధినిగూర్చియు బాదరాయణుఁడు చర్చించియుండ లేదు మతవిషయములో బ్రహ్మ మవ్యక్త మని యొఁగని యాత్మదృష్టికి సాక్షాత్కరించుననియు నాతఁడు విశ్వసించెను రెంటికి సమన్వయము చేయవలసియున్నది

ఉపనిషద్భావముల వివరింపఁబూనిన బాదరాయణ సూత్ర ముపనిషత్తులవలెనే నిశ్చితరూపములేని యవిస్పష్ట లక్షణములనే సూచించెను దీనివలన నందు సంశయములకుఁ జర్చలకుఁ దావున్నది సూత్ర భావము నింకేవిధముగా సుస్పష్టముగా నిర్ణయింపఁబూనినను, దోషములు లోపములు చెలరేఁగుట కవకాశమున్నది వ్యక్తిగతతాత్త్విక స్వభావముల ననుసరించి, యెట్లు సూత్రములు భిన్నార్థ సిద్ధాంత వివరణముల కవకాశమిచ్చెనో మనము ముందు చూచెదము.

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

అష్టమాధ్యాయము

శంకరాద్వైత వేదాంతము

౧-ఆరంభవచనము

శ్రీ శంకరాచార్యులవారి యద్వైత తత్త్వము నిరుపమానప్రజ్ఞాతిశయ వైభవమును, నిరుపమ తార్కికసంపద్విలాసమును ప్రదర్శించును. అందుం గానవగు పరిశుద్ధ మేధావిత్వము నను, మానవులకుంగల యాశా నిశ్వాసములయెడ నౌదాసీన్యముచూపు నిర్దయాత్మకమైన తర్క ప్రవృత్తియు, వ్యక్తిగతమతాభిమానముల కెట్టివిలువ నీయని నిరంకుశ స్వేచ్ఛా విహరణమును, దానిచేత వినిర్మలాధ్యాత్మిక తత్త్వముగాం బ్రదర్శించుచు శంకరునిగూర్చి పక్షపాతము నున్నదనుట కవకాశములేని డాక్టరు॥ థీబోపండితుండిట్లు నుడివినాడు, "శంకరుండు ప్రతిపాదించిన సిద్ధాంతము, మతవిషయసంబంధములేని శుద్ధతాత్త్విక దృష్టితోం జూచిన చో, భారతపుణ్యభూమిలో బయల్వెడలినవానిలో నత్యంతమనోహరము, నతిసుప్రసిద్ధమునైన తత్త్వము, శంకరాద్వైతమునుండి భేదించు నితరవేదాంత తత్త్వములుగాని యే వేదాంతేతర తత్త్వములుగాని, సంప్రదాయసిద్ధమైనదని చెప్పంబడుశంకరుని వేదాంత తత్త్వముచూపు ప్రజ్ఞాతిశయ ధైర్య గాంభీర్యములను జూపంజాలవు "౧ ఈనము శంకరుని వాక్యములను జదువునపుడు, నిశితమైన మహోపజ్ఞయు నఖండాత్మజ్ఞానసిద్ధియు మూర్తీభవించిన యొక మహాపురుషునితో

---

౧ డా॥ థీబో ఉపోద్ఘాతము పు॥ ౪ ర్ చార్లిస్ ఎలియటు ననుసరించి శంకర తత్త్వము, 'ఋజుత్వ, నమ్రతా గంభీరతల మూలకో భారత తత్త్వములన్నిటికిం గిరీటమువంటిది

(హిందూ బౌద్ధమత చరిత్ర, వాల్యూము ౨ పు॥ ౦౮)

సాంగత్యము నకు లభించినని మనము తలంపకుండ నుండజాలము అనంతవిశ్వము ననుభవపూర్వకముగా గ్రహించి, యాత్మనిగూఢరహస్యసీమలఁ బరికించు నాతని యవలోకనము, ప్రమాణసిద్ధముకాని దొక్క మాట యెక్కువకాని తక్కువకాని పల్కని యాతని ప్రచండదీక్షయుఁ దిలకించి చో, భిన్నాభిరుచులఁ జూపు మధ్యయుగ మతప్రవక్తలలో శంకరుఁ డసమానధీర విగ్రహముగా మనకుఁ బ్రత్యక్షమగును భూత భవిష్యద్భావ సంపర్క మవసరములేకుండ శంకరుని తత్త్వము పరిపూర్ణతగలిగి స్వతంత్రమై ప్రకాశించును శుద్ధకళారచనలందుఁడు వ్యాకరణపూర్ణ యు స్వప్రమాణసిద్ధియు నిందు గోచరించును శంకరుని శాస్త్రము తాను స్వయము ప్రతిపాదించిన సిద్ధాంతములను సవరించి, తాను నిర్ణయించుకొనిన లక్ష్యమును మఱవక, భిన్నాంగములు సమగ్రస్థితిఁగూర్చి దృఢనిర్మాణమై వెలసినది శంకరుఁ డొసఁగిన తత్త్వజిజ్ఞాసార్థి కుండవలయు లక్షణములను బట్టి చూచినచో నాతని యుద్దేశములో దత్త్వజ్ఞానమనఁగ దానికి జీవితసమర్పణమేకాని, కేవల మేధస్సంబంధ రీతిశ్రమయే కాదని స్పష్టమగును మొదటి లక్షణము నిత్యానిత్య వస్తువివేకము, అనఁగా జిజ్ఞాసు వెన్నఁడు మార్పునొందని పరమార్థమును నిత్యము మారుచుండు ప్రపంచమునుండి వేరుచేసి తెలిసికొను భావనాశక్తి నార్జింపవలెను అట్టి శక్తిగల వ్యక్తి తత్త్వాన్వేషణ పరాయణుఁడు గాకుండ నుండఁజాలఁడు "ఇహాముత్రఫలభోగ విరాగము" రెండవలక్షణము. ఈ భౌతిక ప్రపంచము దల్పజీవితముల నాత్మాశయి సంతృప్తినొందఁగు నదేదియునులేదు జీవితానుభవముచేఁ గలుగు విషాదమునుండియే తత్త్వజిజ్ఞాస కవకాశము, దానియవసరము కూడ సంభవించును జిజ్ఞాసువైన వ్యక్తి వస్తుప్రకృతిచే జనించు వ్యామోహములకు బద్ధుఁడుగాకుండ నున్నత విజ్ఞానవేత్తలకు లక్షణమైన నిస్సంగదృష్టిని బెంపొందించుకొనవలెను మూఁడవది ధర్మనియమ దీక్ష ... నాలుగవది ముముక్షుత్వము నని పేర్కొనఁబడెను. మనకు మోక్షక మిత్వ ముండవలెను, సెయింట్ ల్యూక్ మాటలలో "అమరజీవి

---

౧. ... ఉపోద్ఘాతము
౨. ...

కాన క్రీ॥ గావలెను యథార్థమగు తత్త్వలక్ష్యమును మనకు శంకరుఁడు ప్రసాదించినాఁడు, అది జ్ఞానముకంటె ననుభవసిద్ధియనియుఁ, దర్కపాండిత్యమును కంటె నాత్మస్వాతంత్ర్యమనియుఁ జెప్పనొప్పును శంకరుఁడేకాక, మహనీయవిజ్ఞాన సార్వభౌములనఁ బగు ప్లేటో ప్లాటినస్ స్పైనోజా హెగెల్, మున్నగు విశ్వవిఖ్యాతపురుషుల కును, తత్త్వజ్ఞానమనఁగా, మానవుని నిర్విష్టజీవితములోని గల్పి పిషయ పశంవదముకాని స్వతంత్రధీ-తయు, శాశ్వత సత్యాన్వేషన దీక్షగా నై యున్నది శంకరాచార్యుని సునిశితము విశ్వవిశాలము వగు తర్కప్రతిభ స్వచ్ఛమహావేశస్ఫూర్తిని బ్రదర్శించును, ఏలన నది లేనిచోఁ దత్త్వజ్ఞానము శుష్కతర్క వ్యాపార మగును అత్యంత సునిశ్చితమైన తర్కప్రజ్ఞలో సార్వభౌముఁడయ్యు, నింకొక రంగము నాఁడు మహోజ్జ్వల కవిత్వప్రపంచ సార్వభౌముఁడ కూడ నై యు న్నాఁడు అతని ప్రతిభాకాంతిరేఖలు విజ్ఞానజగత్తులోఁ ల ఆమస్సీను లకు వెలుఁగునిచ్చి, అత్యంత విచ్ఛిన్న హృదయములకుఁ దాపోపశాంతి నొసఁగినవి అతని తత్త్వ మనేకులకు ధైర్యమును జిత్తశాంతిని ప్రసాదించును గాని యది దుర్బోధము నగాధమునగు భావపై రుద్యాంధ కారమని తలఁచువారును లేకపోలేదు మన మాతని వాఙ్మయముతో నేకీ భవించినను, మానినను, నాతని సూక్ష్మబుద్ధి ప్రకాశ మెవ్వరికైనఁ దామున్న నికృష్టస్థితిలో నుండనీయదు

౨ – శంకరుని జీవితము – కాలము

క్రీ వె ఆరవ శతాబ్దాంతమునఁ గాని, మధ్యకాలమునఁగాని శంకరుఁ డుండెనని తెలాంగ్లపండితు నభిప్రాయము ౨ క్రీ వె ౬౮౦ గేఁ నింకను గొంచెము పూర్వము శంకరుని జననకాలమని సర్. ఆర్ జి

---

౧) అట్టలు ౦, ౪౮

–) శంకరుల సూత్రభాష్య మునఁ దేర్కొనఁబడిన పూర్ణవర్మ యా కాలమున మగధను బాలి చిన యొక బౌద్ధ భూపతియని యాలన వాదము

భండార్కరు చెప్పినాడు ౧ క్రీ పె ౭౮౮ జన్మకాలమనియు, ౮౨౦ మరణకాలమనియు మ్యాక్సుముల్లరు మెక్డుగల్ పండితు లభిప్రాయపడినారు ౯-వ శతాబ్దారంభ కాలమున శంకరుఁ డుండియుండెనని కీత్పండితుని భావమునై యున్నది ౨

తపోనిష్ఠ యందును, కర్మయోగమునందును సమానసామర్థ్యము గలిగిన యేకాంత యతిశేఖరుఁడును మహోజ్జ్వల భావ పరిపూర్ణుఁడు నగు శంకరుని విగ్రహము మనకు హృదయస్పందము కలుగఁజేయక మానదు. కొందరు శిష్యులాతని జీవిత చరిత్రాంశములను లిఖించిరి. అందు ముఖ్యములైనవి మాధవ కృత శంకర దిగ్విజయము, ఆనందగిరి విరచిత శంకరవిజయమును ౩. శంకరుఁడు నిరాడంబరమై, కష్టములకోర్చి కృషిచేయు మలబారు బ్రాహ్మణపండిత వంశములోనివాఁడు. దక్షిణాపథ పశ్చిమ సముద్రతీరస్థమగు కాలఁడిగ్రామ మాతని జన్మస్థానము ౪. శంకరుని గృహదైవము శివుఁ డనుసంప్రదాయ మున్నను, జన్మముచే నాతఁడు శాక్తేయుఁడని కొందరు చెప్పుదురు. చిన్ననాఁడే యాతఁడు గౌడపాదాచార్యుల శిష్యుఁడైన గోవిందుని వేదపాఠశాలలోఁ జేరెను. తన గ్రంథము లన్నిటిలో శంకరుఁడు తన గురువు గోవిందుఁడని

---

[1] ... ప్రకటన ౧౮౮౨

౨) ... కృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయ నాటకశ్లోక ... (క్రీ. వె. ౧౧-వ శతాబ్ది మధ్యకాలము) మాయావాదమునుగూర్చి సుప్రసిద్ధము ... మరియు బౌద్ధ ... కాపున శంకరుని ... తీసికొనబడినదని తలఁప నవసరము లేదు

౩ చిది ... కొన్ని విషయములను వ్రాసిరి స్కందపురాణము (...) కొన్ని యంశములను జెప్పును నారాయణాచార్యుఁ డను నొక మాధ్వమతస్థుఁడు తన మాధ్వవిజయము, మణిమంజరి గ్రంథములలో గొన్ని ... నిచ్చెను కాని వీరిచ్చిన విషయములకుఁ జారిత్రకాధారము లేకపోవుటచే ... ములు చూ శంకరుని జీవితకాలము, ... యస్ క్రిష్ణస్వామి అయ్యర్, మదరాసు)

౪) చిదంబరమున క్రీ పూ ౪౪ లో జన్మించి క్రీ పూ ౧౧ లో శంకరుఁడు మృతిపొందెనని ఆనందగిరి వచించెనుగాని యీ వాదమునకు విశేషాధారములు లేవు

స్మరించెను, అనగా నద్వైత తత్త్వవిషయము లన్నిటి నాతఁడు బోధించె నని స్పష్టము ఎనిమిదేండ్ల బాల్యముననే శంకరుఁడు చతుర్వేదముల నమితోత్కంఠతోఁ జదివినాఁడు ఆతఁడు స్వతంత్రప్రజ్ఞా ప్రతిభలు చూపిన వేదవిద్యాపారంగతుఁడైన వటుఁడై ప్రకాశించెను జీవిత రహస్య ప్రాముఖ్యముల నాతఁడు గుర్తించి, చిన్నవాఁడే సన్న్యాసి జీవిత సౌందర్యము నాంతరదృష్టితోఁ జూచెను జగద్వస్తు విషయము లెఱుఁగకుండగనే త్యజించి యాతఁడు యతిపుంగవుఁ డయ్యెను కాని యాలని దావేశపరవశత్వము లేని బడుగుసన్న్యాసము కాదు సత్య మొక పరిశుద్ధాగ్నిజ్వాలయై యాతనిలో వెల్గొందినది ఆతఁడనేకస్థలము లకుఁబోయి, శాఖాంతరులతో వేదాంతచర్చలు జరపినాఁడు ఈ శాస్త్ర వాద పర్యటనములలో నాతఁడు కుమారిలుని[౧] మండనమిశ్రుఁ గలిసి కొనెను మండనమిశ్రుఁడీతని శిష్యుఁడై సురేశ్వరాచార్యనామమున సుప్రసిద్ధుఁడయ్యెను[౨] అమరుకరాజశ్శరీరమున నితఁడు ప్రవేశించు గాథవలన నితఁడు యోగసిద్ధులు గలవాఁడని తెలియుచున్నది ఆతఁడు స్థాపించిన మఠచతుష్టయములో మైసూరురాజ్యములోని శృంగేరి మఠము ప్రధానమైనది తూర్పున పూరీజగన్నాథమునందును, పశ్చిమమున ద్వారకయందును, హిమాచలమున బదరీనాథమునందును మఱి మూఁడుమఠములున్నవి సంప్రదాయ మేకగ్రీవముగాఁ జెప్పు నొక్క యద్భుతసంఘటనము శంకరుని హృదయమున నెంత మానవప్రేమ రసముగలదో యాతఁడెంత మాతృభక్తిపరిపూర్ణుఁడో ప్రదర్శించును సన్న్యాసనియమముల నుల్లంఘించి యాతఁడు తల్లి మరణించినప్పు డామె కూర్ధ్వదైహికకర్మసంఘను యథోక్తముగా నొనరించుటచే యతిసమాజమున కింతకు నాతనియెడఁ గ్రోధ ముద్భవించెను హిమాలయమందలి కేదారనాథము నందాతఁడు తనముప్పదిరెండవయేట శివైక్యము నొందె

౧) శంకరుఁడు కుమారిలుని శిష్యుండని యొక దక్షిణదేశ సంప్రదాయమై యున్నది

౨) సురేశ్వరాచార్యుఁడు మండనమిశ్రుఁడు నొకరు కారని కొన్ని హేతుబద్ధములైన యాధారములను మైసూరు వాసియగు హిరయన్న పండితుఁడు చూపినాఁడు (చూ॥ జె॥ ఆర్॥ ఎ॥ యస్॥ ఏప్రిల్ ౧౯౨౩, జనవరి ౧౯౨౪)

నని సంప్రదాయము చెప్పుచున్నది. వ్యావహారిక జీవితానుభవాలోచనలు గల మన దృష్టిలో శంకరుని జీవితము సంఘసంపర్కము వలనఁ గలుగు నుత్సాహశూన్యమైనదిగాఁ దోఁచవచ్చును. కాని యీశ్వర ధర్మసంస్థాపనార్థమై, యాత్మరతులై, నిరాడంబర మహోన్నతభావ పూరితమైన జీవితమును గడపువారి కిది సహజమైన లక్షణముగ తెలియ వచ్చుచున్నది. శంకరుఁడు ప్రజాకోటిని ధర్మమార్గముఁ జూపి తరింపఁ జేయు నీశ్వరాదేశము గర్భమునఁ బెట్టుకొని జన్మించియుండుటచే, నాతఁడుతక్క నితరుఁ డెవ్వఁడు నీమహత్కార్యమును నెరవేర్ప సామ ర్థ్యము గలవాఁడు లేకపోవుటచేతను తన దివ్యసందేశముతోఁ బాటు నిర్మల వైరాగ్యకలిత నిస్సంగజీవితము నాతఁడు ప్రదర్శింపవలసి వచ్చినది.

కొలఁదియేండ్లలోనే శంకరుఁడు వివిధజీవిత కార్యక్రమముల నాచ రించి కృతార్థుఁడయ్యెను. ఇందియొక కార్యక్రమసిద్ధియైనను సామాన్య మానవునికిఁ బూర్ణసంతుష్టి నిచ్చియుండును. అతని మహనీయకర్మ సిద్ధి యాతఁడు ప్రాచీనగ్రంథములకు రచించిన భాష్యముల మూలమున నిర్మించి పోషించిన అద్వైతతత్త్వమే నాఁడు వ్యాపించియున్న భిన్నజ్ఞానప్రమాణములకుఁ బురాతనగ్రంథ సిద్ధాంత సంప్రదాయము లతో సామరస్యముఁ గూర్చ ప్రయత్నించుట కిదియే యుత్తమపద్ధతియని యాతఁడు నిశ్చయించినాఁడు. ఆరేడు శతాబ్దములలోఁ బ్రజాసామాన్యమున కభిరుచిగల్గిన హిందూమతము విజృంభించినది. క్షీణావస్థనున్న బౌద్ధ మతము క్షీణించినది. జైనమత మత్యున్నత శిఖరమందినది. వేదోక్త కర్మవిధులు గౌరవహీనము లయ్యెను. శివభక్తులైన అడియారులు, వైష్ణవభక్తులగు ఆళ్వారులు దైవభక్తి ప్రచారము చేయుచుండిరి. మత సంబంధోత్సవములు పౌరాణికధర్మము నుపదేశించిన ఆలయ దేవతాపూజలు దేశమంతయును వ్యాపించుచున్నవి. దక్షిణమునఁ బల్లవ పరిపాలన

---

1) పెంపొందుచున్న బౌద్ధము నైదవశతాబ్దములో ఫాహియాన్ చూచినాఁడు. కాని ఆ తరువాత [illegible] శతాబ్దములలో వచ్చిన యువాన్‌చ్వాంగ్ బౌద్ధమత క్షీణదశను గాంచినాఁడు. బాణుని హర్షచరిత్రము నీ భావమును సమర్థించును.

మనివార్యమై వెలయుచుండెను, దానివలన లభించిన స్వతంత్ర కాంతి యుత వాతావరణములో బ్రాహ్మణత్వము హిందూమతముగా మారఁ జొచ్చెను. నాఁడు పెరిగిన జీవితపుసర్వ రంగముల నుండి బౌద్ధధర్మము ప్రవర్తించిన యుతాభిమతులు సాక్ష్యములిచ్చుచున్నవి. అల్లకల్లోలములందరి ప్రథమచక్రవర్తులు బౌద్ధమతస్థులైనను, తరువాత వారు వైష్ణవులును తుదకు శైవులును రాజులైరి. బౌద్ధుల సన్న్యాసదృష్టికిని, వైష్ణవుల భాగవతదృష్టికిని వ్యతిరేకముగా మీమాంసకులు వేదోక్త కర్మాధిక్యమును ప్రచారము చేయుచుండిరి. జ్ఞాన సన్న్యాసమార్గములు నిష్ప్రయోజనములని కుమారిల మండన మిశ్రులు ప్రకటించుచు కర్మ శ్రేష్ఠతను గృహస్థ ధర్మాతిశయమును గొనియాడిరి. అట్టి తరుణమున శంకరుఁడు రంగస్థలమునఁ బ్రవేశించి, సనాతన సంప్రదాయ సంరక్షకుఁడుగా ఖ్యాతిఁగాంచి, ఆధ్యాత్మిక సంస్కర్తయయ్యెను. పురాణ సిద్ధమగు నుజ్జ్వల వదీప్తినుండి, యుపనిషద్బ్రహ్మ జ్ఞానోద్బోధముగు నట్లు యుగమును బరివర్తనముచేసెను. అతీంద్రియానుభూతికి జీవు లను దౌర్బల్యనిపోవు మతశక్తియే సత్యమునకు గటురాయిపెంటిడ బుద్ధ మతము మీమాంసావిధానము, భక్తిమార్గమునకంటె నధికతరమగు సంతృప్తినొసఁగు తత్త్వమతములను నిర్మించి, వానినూతనమైన యుగ మునకు నూత్నపథము చూపుటకు శంకరుఁడు తాను జన్మించి యుండెనని తలఁచి ప్రయత్నించెను. ఆస్తికులు సత్యము నావేశోద్రేక ములచే నాచ్ఛాదించుచున్నారు. ఈశ్వరసాక్షాత్కారానుభవ శక్తిచేఁ గలుగు నాత్మపరవశత్వముచే వారు సాంఘికజీవిత మర్యాదలను మీఱిరి. కర్మయే సర్వమని మీమాంసకులు బోధించి, నిరుపయోగములగు క్రియాకలాపముల నారాధింపఁజూనిరి. సమ్యక్‌జ్ఞానముపై నాధారపడి నప్పుడే ధర్మము జీవితాంధకారమును బోఁద్రోలి కాంతిమయ మొనర్పఁ గలదు. శంకరుని భావములో నద్వైత తత్త్వమొక్కటే పరస్పర విరుద్ధ తత్త్వభావ సామరస్యముఁ గూర్చి, సమన్వయించు సామర్థ్యము గలది. అందువలననే యాతఁడు, సంసారతరణమునకు ముఖ్యోపాయముగా జీవాత్మ పరబ్రహ్మైక్యభావమును వేనోళ్లఁ బ్రకటించు నేకైకోద్దేశముతోడనే అన గ్రంథములన్నిటిని రచించెను[1]. తన జన్మస్థానమైన మలబారునుండి,

---

[1] సంసారహేతు నివృత్తి సాధన బ్రహ్మాత్మైకత్వ విద్యా ప్రతిపత్తయే
చూ॥ ౧।౯।౧,౯,౧

యుత్తరమున హిమాలయములకు నాతఁడుచేసిన సంచారములో నాత
డెన్నియో యారాధన విధానములను దర్శించి, మానవుని సంస్కరించి
యూర్ధ్వగమనమునకు నీడ్చుఁగలశక్తియున్న విధానము లన్నిటి నాతఁ
డంగీకరించినాఁడు మోక్షమున కొకే మార్గమున్నదని యాతఁడెన్నఁ
డును బోధింపలేదు ప్రజాసామాన్యమున కాచరణీయ మున్న భిన్నదైవత
ములనఁగా విష్ణుశివశక్తి సూర్యాదులను గూర్చి, నిరుపమాన సౌందర్య
విలాసములఁ బ్రదర్శించు గీతాశ్లోకపుంజములను రచించెను ఇది
యంతయు విశ్వాసశాలియగు నాతని మానవప్రేమను, సహజప్రతిభా
వైదగ్ధ్యమును సూచించును జనసామాన్యమతము నాఁడు పునరుజ్జీవన
మొనర్చుటయే యనీతముకూడ నొనర్చెను దక్షిణదేశములోని శాక్తేయ
మత విధానములోనివిచారాధనపద్ధతుల నణఁచివేసెనుగాని బెంగాలులోని
కాళీపూజాపద్ధతిలో నాతనిప్రభావ మెట్టిమార్పును గలిగింపకుండుట శోచ
నీయవిషయము మల్లారిదేవుఁడనుపేర శివు నొక యుగ్రరూపమునఁ
బూజించు దక్షిణ దేశమందలి నిచారాధనమును, మానవబలిగోరు
భైరవదేవు నుపాసించు కాపాలిక మతస్థుల అత్యాచారముల నాఁడు
నిర్మూలించెనని చెప్పుదురు దేహమునఁ దప్తలోహ శలాకలతోఁ గాల్చి
ముద్రలువేయు పద్ధతి నాతఁడునిరసించెను బౌద్ధధర్మమునుండి
యాతఁడు సుశిక్షణము, మూఢవిశ్వాస నిరాసము, మఠనిర్మాణము
నుత్తమభక్తి శ్రద్ధలను సంరక్షించినిష్కళంకముగా నిలుపునని తెలిసి
కొని, యాతఁడు స్వయముగా దశసంఖ్యాకమైనసన్యాసి వర్గములను
స్థాపించెను అందు నేటికినాలుగువర్గములు చెక్కుచెదరక సజీవములై
నిలిచియున్నవి

శంకరాచార్యుని జీవితము వైరుధ్యనిలయ మనుభావము నుద
యింపఁజేయును అతఁడు తత్త్వవేత్తయుఁ గవియు విద్వచ్ఛ్రే
ష్ఠుఁడు, ఋషికల్పుఁడు, యోగి మతసంస్కర్తయుఁగూడనై యు
న్నాఁడు అతని వ్యక్తిత్వమును మనము స్మరించునపుడా మహనీయుని
భిన్నప్రజ్ఞా సామర్థ్యమువలన భిన్నరూపములు మనకు స్ఫురించును
యువకుఁడైన యాతఁ డనితరసామాన్య శేముషీధురంధరుఁడై, నిర్లక్ష్య
సాహసములతో శాస్త్ర చర్చా ధీరవిహారుఁడుగా నొకని దృష్టికిని, ప్రజా

కోటిలో నైక్యభావము నుద్దీపింపఁజేయవలెనని ప్రచారమొనర్చిన రాజకీయ కుశలునిగా నింకొకని దృష్టికిని, అసమాన తర్కాయుధము నుపయోగించి, విజ్ఞాన జీవితరంగములలోఁ గల యన్యోన్య వైరుధ్యముల దొలఁగించు నేకైక కృషిలో నిమగ్నుఁడైన ప్రశాంతతత్త్వవేత్తగా వేఱొకని దృష్టికిని, మన మందరము వారినెఱిఁగినకంటె ఘనతర వ్యక్తిత్వముల గలవారని ప్రకటించు యోగివర్యునిఁగా మఱొకనికిని, శంకరుని దివ్యవిగ్రహము గోచరించును అట్టిసర్వతోముఖ శక్తిసామర్థ్యములు గల వ్యక్తు లరుదుగా నుందురు

౩ – సారస్వతము

ఈ యద్వైతశాఖకుఁ బ్రధానగ్రంథములు శంకరాచార్యుల వారి యుపనిషద్గీతాసూత్రభాష్యములు ౧ ఉపదేశసాహస్రి, వివేకచూడామణియు నద్వైతతత్త్వ సామాన్య స్వరూపమును వ్యక్తీకరించును దక్షిణామూర్తిస్తోత్రము, హరిమీడేస్తోత్రము, ఆనందలహరి, సౌందర్యలహరి జీవితమందాతనికిఁ గల విశ్వాసాదరములఁ జూపును. ఆత్మవజ్రసూచి, ఆత్మబోధ, మోహముద్గరము, దశశ్లోకి, అపరోక్షానుభూతి, విష్ణుసహస్రనామ సనత్సుజాతీయభాష్యములు నాతఁడే రచించెనందురు లక్షణవైవిధ్యముతోఁగూడిన యాతని సర్వతోముఖ వ్యక్తిత్వము నాతని గ్రంథములు ప్రకటించును హేతుభావనాహాస్యశక్తుల నేకముఖమునఁ జూపు నాతని శైలి యాతని మానసిక లక్షణముల కద్దమై ప్రతిబింబించును శంకరుఁడు స్థాపించిన యద్వైతతత్త్వమునకు విపులము సుదీర్ఘమునగు చరిత్రమున్నది అది యింకను దుదిఁగాంచి యుండలేదు ఇతరతత్త్వస్థాపకులందరు తమ వాద సామర్థ్యమును శంకరుని సిద్ధాంతములను విమర్శించుటవలననే చూపుచున్నంతురు అందుచేఁ బ్రతిశతాబ్దము నందును శంకరుని సిద్ధాంతమును సమర్థింపవలసి వచ్చినది

౧) ఈశ, కఠ, కేన ప్రశ్న, తైత్తిరీ, యైతరేయ, శ్వేతాశ్వతర, ఛాందోగ్య ముండక, మాండూక్య, బృహదారణ్యకోపనిషత్తుల, అథర్వశిఖ, అథర్వశిరస్సు, నృసింహ తాపనీయోపనిషత్తులకుఁ గూడ నాతఁడు భాష్యము వ్రాసెనని చెప్పుదురు

శంకరుని యనంతరము నేటివఱకు నాతని యద్వైతతత్త్వమెట్టి భిన్నదశాప్రాప్తినొందినదో, వర్ణించుటకిది సమయముకాదు ౧

---

౧) శంకరుని యనంతరమున వెంటనే రచింపఁబడిన సుప్రసిద్ధములైన అద్వైతగ్రంథములు సురేశ్వరాచార్యుని వార్తికములు, నైష్కర్మ్యసిద్ధి, వాచస్పతి భామతి పద్మపాదుని పంచపాదిక, ఆనందగిరి న్యాయనిర్ణయము ౧౩-వ శతాబ్దమునకుఁ జెందిన అమలానందుని కల్పతరువు భామతికిభాష్యము ఈ కల్పతరువునకు విపులమగు వివరణగ్రంథమును కల్పతరుపరిమళమనుదానిని ౧౬-వ శతాబ్దమునకుఁ జెందిన అప్పయ్యదీక్షితుఁడు రచించెను ఈతనిసిద్ధాంతలేశ మద్వైతభిన్నరూపముల సంగ్రహచరిత్రము వివరించు ముఖ్యగ్రంథము మొదటి నాలుగు సూత్రములకు విపుల టీకారూపమైన పద్మపాదుని పంచపాదికకుఁ బంచపాదికా వివరణమను వ్యాఖ్యను ప్రకాశాత్ముఁడు క్రీ.శ. ౧౨౦౦ రచించెను ఈ ప్రకాశాత్ముని గ్రంథమునకుటీకగా వివరణప్రమేయ సంగ్రహమను గ్రంథమును మాధవనామాంతరముగల విద్యారణ్యుఁడు (౧౪-వ శతాబ్దము) వ్రాసెను ఆతని పంచదశి అసంతరాద్వైతశాస్త్రగ్రంథము అతని జీవన్ముక్తివివేకముకూడఁ గొంత విలువగలదే పంచదశి కర్తృత్వమునుగూర్చి సంప్రదాయభేదమున్నది మొదటి యాఱధ్యాయములను విద్యారణ్యుఁడును మిగిలిన తొమ్మిదింటిని భారతీతీర్థుఁడును రచించె నందురు (చూ పీతాంబరస్వామిశాస్త్రి పు ౬) తన వృత్తిప్రభాకరములో నిశ్చలదాసుఁడు మొదటి పది ప్రకరణములు విద్యారణ్యుఁడు రచించె ననియు మిగిలినవానిని భారతీతీర్థుఁడు వ్రాసె ననియుఁ జెప్పెను (పు ౪౨౩) సర్వజ్ఞాత్మముని (క్రీ.శ. ౯౦౦)తన సంక్షేపశారీరకమందు శంకర తత్త్వమును వివరించెను దీనికి రామతీర్థుఁడు భాష్యము వ్రాసెను శ్రీహర్షుని ఖండనఖండఖాద్యము (క్రీ.శ. ౧౧౯౦) అద్వైతశాస్త్రవిపులీకరణము చేయువానికో నుత్కృష్టమైన గ్రంథము అది తత్త్వశాస్త్రముయొక్క వ్యర్థత్వమును గూర్చిన దీర్ఘమగు ప్రకటనము, భావనాశక్తి సూచించు పరమార్థవిషయములను సత్యములని తలఁచి వానిని గ్రహించుట కెట్టియవకాశమును లేకున్నను మానవమనస్సు చేయుప్రయత్నము నిరుపయోగమని నిరూపించును నాగార్జునివలెనే సక్రమసూక్ష్మశాస్త్రీయపద్ధతిలో నామాన్యద్రవ్యపరిశీలనముచేసి, విశేషతార్కికవిభాగపరీక్షచేఁ బరమార్థమును గ్రహించుశక్తి మానవమానసమునకు లేదు కావున నేదియు సత్యమనికాని యసత్యమనికాని చెప్పఁజాలమని వాదించెను విశ్వైకచైతన్యమొక్కటె సత్యము తక్కిన వన్నియు సంశయాస్పదములు పరబ్రహ్మైకాస్తిత్వవిశ్వాసముగలవాఁ డగుటచే నీతఁడు బౌద్ధుల నాస్తికతకు భిన్నుఁడైనాఁడు (౧,౫)న్యాయప్రమాణముల నాతఁడుచర్చించి కారణధర్మము బరీక్షించి, న్యాయము యథార్థజగత్తునుగూర్చికాక, యింద్రియగోచరదృశ్యములనుగూర్చి మాత్రమే వివరించునని వాదించెను నిర్గుణబ్రహ్మము జ్ఞానవిషయము గాకున్నను సత్యమే యనియు వస్తునానాత్వము నిజము

౪ - గౌడపాదుఁడు

అద్వైతవేదాంతమును శాస్త్రయుక్తముగాఁ బ్రదర్శించిన ప్రథమ పురుషుఁడు గౌడపాదుఁడు ౧ అతఁడు శంకరుని గురువైన గోవిందుని గురువని సుప్రసిద్ధిగాంచెను ౭-వ శతాబ్దాంతమునఁగాని, ౮-వ

కాదనియు వాతని నిశ్చయము (౧,౫) ఇట్టిదే తత్త్వదీపికయను నొక గ్రంథమును, ఖండనఖండ ఖాద్యముపై నొక భాష్యమును చిత్సుఖుఁడు వ్రాసినాఁడు చిత్సుఖీయమును న్యాయామృతము ఖండించెను మధుసూదన సరస్వతి (౧౬–౧౭ శతాబ్దియు) తన యద్వైతసిద్ధిలో న్యాయామృతమును ఖండించెను రామతీర్థుఁడు తరంగిణిలో నద్వైత సిద్ధిని విమర్శించెను తరంగిణీవిమర్శకు సమాధానముగా నద్వైత పద్ధతిని సమర్థించుచు బ్రహ్మానందుఁడు గౌడ బ్రహ్మానందీయమను నొక గ్రంథమును రచించినాఁడు శంకర మిశ్రుఁడు రఘునాథుఁడు ఖండనమునుగూర్చి స్వతంత్రగ్రంథములను వ్రాసిరి ధర్మ రాజవిరచిత వేదాంతపరిభాష తార్కిక తత్త్వమును వివరించు నుత్కృష్టపార్శ్వగ్రంథము ధర్మ రాజు పుత్రుఁడైన రామకృష్ణుఁడు దానిపై శిఖామణియను నొక గ్రంథమును వ్రాసెను. అమరదాసు రచించిన మణిప్రభ దీనిపైనొక చక్కనిటీక విజ్ఞానభిక్షువిరచిత విజ్ఞానా మృతము (౧౬-వ శతాబ్దము) సాంఖ్య ద్వైతము వేదాంతమునందున్నదని చూపయత్నించును అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణము, (౧౬–౧౭ శతాబ్ది) గోవిందానందుని రత్నప్రభ, సదానందుని వేదాంతసారము (౧౬–౧౭ శతాబ్ది) దానిపైఁ గలభాష్యములైన సుబోధిని, విద్వన్మనోరంజని, ప్రకాశానందుని సిద్ధాంతముక్తావళి, సదానందు నద్వైతము బ్రహ్మసిద్ధి, లక్ష్మీధరు నద్వైతమకరందముతో౦తి ప్రాముఖ్య ముగల గ్రంథములు మహోపనిషత్తులవంటికొన్ని యనంతరోపనిషత్తులు, యోగ వాసిష్ఠము, అధ్యాత్మరామాయణమువంటి మతగ్రంథములుకూడ నద్వైతపరములు యోగ వాసిష్ఠము, బౌద్ధభావపూరితము పోల్చు

‘ యదిదందృశ్యతే కించిత్తన్నాస్తికిమపి ధృవమ్
యథా గంధర్వనగరం యథావారి మరుస్థలే (౪)

ఇంకను ననేకములగు నద్వైతవేదాంత గ్రంథము లున్నవికాని, శంకరుఁడుచెప్పిన వాదములకంటె నవ్యముగాఁ జెప్పినవిలేవు సురేశ్వర, వాచస్పతి పద్మపాద, శ్రీహర్ష, విద్యారణ్య, చిత్సుఖ సర్వజ్ఞాత్మముని, మధుసూదన సరస్వతి, అప్పయ్యదీక్షితులు, భావనా పై ఖరిలో సమానులే యైనను, వారిలో నొక్కొక్కరే తాము సముద్ధరించిన అద్వైతవాదము నందుఁ బూర్వములేని క్రొత్తఁదనమును జేకూర్చిరి వారి వాదసిద్ధాంతములు సమానమే యైనను, వారివ్యక్తివైశిష్ట్యమును బ్రదర్శించిరి

౧) సాంఖ్యతత్త్వమునకు భాష్యకర్తయైన గౌడపాదుఁ డీతఁడు కాడనితోఁచును

శతాబ్దారంభమునఁగాని, యాతఁడు జీవించెనని చెప్పఁబడెను
ఈ తరగీతకు గౌడపాదుఁడొక భాష్యమునుగూడ రచించెనని చెప్పుదురు అద్వైతతత్త్వ ప్రధానసిద్ధాంతములగు జీవబ్రహ్మైకత్వము, మాయావాదము, పరమార్థమును జెప్పుటకుఁ గారణధర్మము నిరుపయోగమను నిర్ణయము, వ్యావహారిక పారమార్థిక జగద్విభాగము మోక్షైక సాధనము జ్ఞానమే యను ప్రవచనము, పూర్ణశూన్యత యనునది దురూహ్యమను ప్రకటనము మున్నగున వాతని కారికలో వివరింపఁబడినవి కారిక నాలుగు భాగములు మొదటిదైన ఆగమ ప్రకరణము మాండూక్యోపనిషదర్థమును వ్యక్తపఱచుచు తాను ప్రతిపాదించు పరమార్థతత్త్వము శ్రుతి విహిత మనియు హేతుబద్ధ మనియుఁ జూపయత్నించును ౨ రెండవది వైతథ్యప్రకరణము ఇది వ్యతిరేకములగు ద్వంద్వములతోఁ గూడిన దగుటచేఁ బ్రపంచము మిథ్యారూపమని నిరూపించును మూఁడవ దద్వైతసిద్ధాంతమును స్థాపించును నాలుగవదైన అలాతశాంతి ప్రకరణము మఱల నద్వైత తత్త్వమును వివరించి, వ్యవహారజ్ఞానము వ్యర్థమైన దనియు, నాత్మయే సత్య మనియు వాదించును. కాలుచున్న యొక కఱ్ఱను గిరగిర త్రిప్పినచో నదియొక జ్వాలాచక్రము లేక అలాత చక్రభ్రాంతి నుదయింపఁ జేయునట్లే,

౧) భావవివేకుని తర్కజ్వాలకు టిబెట్టు భాషాంతరీకరణమలో కారిక పేర్కొనఁబడుటచే, గౌడపాదుఁడింకను బూర్వికుఁడని వాల్లెసర్ చెప్పినాఁడు భావవివేకుఁడు యువాన్ చ్వాంగుకుఁ బూర్వికుఁడగుటచే, గౌడపాదుఁ డించుమించుగా క్రీ॥ శ॥ ౫౫౦ ప్రాంతమువాఁడు కావలెను (చూ జాకోబి జె ఎ ఓ యస్ ఏప్రిల్, ౧౯౧౩) కారిక కంటె బ్ర సూ పూర్వకాలమునకుఁజెందునని జాకోబి తలఁచును పురాతనబౌద్ధ గ్రంథములలో బ్ర సూ స్మరణలేకుండుటవలన నీ వాదమునకు దోషము సంభవించదు ఏలన, బ్ర సూ వేదాంతవిషయము సుస్పష్టము కానందున నితరులు దీని నుదాహరించుటకు వెఱచిరి మఱియు బౌద్ధులు బ్ర సూ వేదాంతమును దిరస్కరించియుందురు నావ శతాబ్దమునాటి జైన లట్లే చేసిరి కాని వారు గౌడపాదునట్లు తిరస్కరింపఁ జాలరైరి ఏలనఁ జాలవిషయములలో నాతని తత్త్వము వారితత్త్వములోని భావములకు పరిపోవును " (జె ఎ ఓ యస్ ఏప్రిల్, ౧౯౧౩) భారతీయ పండితులు జాకోబి భావమును సమర్థింతురు

౨) ౩, –౩

ప్రపంచనానాత్వమును గోచరించునని చెప్పఁబడెను ౧ అది యోగా చారభావములను బేర్కొని బుద్ధుని నామము నైదారుసారులుస్మరించెను

బౌద్ధమతము బహుళ వ్యాప్తినొందిన కాలములోగౌడపాదుఁడు జీవించెను సహజముగా నాతఁడు బౌద్ధసిద్ధాంతపరిచయము గలిగి, వానిలోఁ దన యద్వైతమునకు విరోధించనివాని నంగీకరించెను తన సిద్ధాంత మే శ్రుతిపై నాధారపడినది కాదనియు, హేతు వాదబద్ధమనియు నాతఁడు బౌద్ధులకుఁ బ్రకటించెను వేదప్రమాణవాదులగు సంప్రదాయ మతస్థులకుఁ దన తత్త్వమునకు శ్రుతివచనాధారము గలదని పలికెను బౌద్ధమత సూత్రములను గొన్నిఁటిని స్వీకరించి, వాని నద్వైతపరముగా వర్థకల్పనముచేసి సమన్వయించిన విశాలహృదయము నాతఁడు ప్రదర్శించెను

౫-వ్యావహారిక జ్ఞానపరిశీలనము

మాండుక్యోపనిషత్తులోఁ బ్రదర్శింపఁబడిన భిన్న జీవిత దశావిశేష ములనుగూర్చి యిదివరకు స్థలాంతరమునఁ బ్రసంగించియున్నాము ౨. ఈ భిన్నావస్థానుభవము నాధారముగాఁగొని, యాతఁడు స్వప్నాను భూతి జాగ్ర దవస్థానుభూతితోఁ దుల్యత గలదే యని వాదించినాఁడు మన స్వప్నానుభవ మితరులకు సామాన్యానుభవముతోఁ బొత్తులేనిదని కాని, లేక మన సహజానుభవమునకు సరిపడదనికాని ౩ యనుటకుఁ గారణము మన స్వప్నానుభవము పూర్తిగా నయథార్థ మగుట కాక మనముపెట్టుకొన్న వ్యావహారిక ప్రమాణముల కనుగుణము కాదనియే

౧) చూ మైత్రాయణీ ఉపనిషత్తు ౬-౨-౪ ఈ యుక్తమానము తరుచుగా బౌద్ధ గ్రంథములలో నుపయోగింపఁబడినది నిజముగా, భాషయందును భావమునందునుగూడ గౌడపాదకారిక మాధ్యమికబౌద్ధరచనలనుబోలి, యిందలి బహుశ్లోకమానముల నుపయో గించియున్నది ముఖ్యముగాఁ బోల్సు ౨,౩-౪,౨౯ చూ జె ఆర్ ఎ యస్ ౧౯౧౦ పే ౧౩౯

౨) పోల్సు బ్రాడ్లే + ట్రూత్ అండ్ రియాలిటీ పు॥ ౪౬-౨ ౪౬-౪

౩) ౨-౧౦౩

గ్రహింపవలసియున్నది స్వప్నములోని ప్రత్యేకానుభవమునకుఁ జెందినవి, వానియవధులలో నవి సామరస్యమును గలిగియేయున్నవి స్వప్నజలము స్వప్నదాహమును దీర్చును గాని జాగ్రదవస్థలోని దాహమున కుపశాంతి నీయ దనుట యుక్తిహీనతనే ప్రకటించును అట్లనుట జాగ్రదవస్థానుభవమే స్వయంసిద్ధ సత్యములుగలదని వచించుటే యగును[1] ఈ రెండు ననఁగా జాగ్రత్స్వప్నావస్థలు వాని యవధులలో సత్యములే, కాకున్నచోఁ బారమార్థికదృష్టిని రెండు నసత్యములే జాగ్రదవస్థలోని వస్తువులకు మనకందఱకు సామాన్యములనియు, స్వప్నదృశ్యములు స్వప్నము గాంచినవానికే వ్యక్తిగతములనియు గౌడపాదుఁ డెఱుఁగఁడని తలఁపరాదు[2] కాని యాతఁడిట్లు చెప్పెను, "స్వప్నమందువలెనే, మెలఁకువలోఁ జూచినవస్తువు లసత్యములు"[3] మనకు దృశ్యమైన దేదియైన నసత్యమేయని యాతని వాదము వస్తువు లన్నియు నసత్యము, వానిని దర్శించు ద్రష్ట యొక్కఁడే నిజమను భావములు కొన్ని యుపనిషత్తులనే యున్నవి, వీనిని కొన్ని బౌద్ధశాఖలు పెంపొందించి శూన్యవాదములను స్థాపించినవి జీవిత మొక జాగ్రత్స్వప్నమని నిరూపించుటకీ వాదమును గౌడపాదుఁ డుపయోగించెను[4] జాగ్రత్ప్రపంచము యథార్థమని మన మన్యుల

---

౧) నే నీసంశయమును శ్రద్ధగాఁ బరిశీలించినపుడు నేను మెలఁకువగా నుంటినో, కలఁగనుచుంటినో నిశ్చయముగా నిర్ణయించుటకు వలయు లక్షణము లొక్కటియును లభింపలేదు స్వప్నదృశ్యములు, జాగ్రదవస్థానుభవములు నత్యంతసామ్యమును గలిగి యుండుటచే నేను విభ్రాంతమనస్కుడనై నేనిపుడు కలలో లేనని నిశ్చయించలేనివాఁడనై యున్నానని చెప్పఁగలను (దేకార్టే మెడిటేషన్స్, ౧) ఒకే స్వప్నము ప్రతిదినము కలిగినచో మనము మెలఁకువలోని వస్తువులతోవలెనే స్వప్నవస్తువులతోను దృఢముగ వర్తింతుమని పాస్కల్ చెప్పినది యుక్తియుక్తముగానున్నది ఆతనిమాటలివి ఒక కర్మకారుఁడు ప్రతిదినము రాత్రి ౧౨ గంటలకాలము తాను రాజుగ వర్తించునట్లు కలఁగాంచఁగల్గినచోఁ బ్రతి రాత్రియు ౧౨ గంటలకాలము తానొక కర్మకారుఁడనని కలఁగాంచఁగలిగిన చక్రవర్తి పొందునంతటి సుఖమును బొందఁగలఁడు

౨) ౨, ౧౪

౩) ౨, ౧

౪) ౨, ౩౧

మానసికావస్థల ననుభవించుటవలనఁగాక, వారు చెప్పినది విశ్వసించుట వలననే యంగీకరింతుము. జాగ్రత్ప్రపంచములోని వస్తువులకు లక్షణములైన దేశకాల నిమిత్త సంబంధములు పరమసత్యములని మన మూహింప నవసరములేదు గౌడపాదు ననుసరించి, "ఏది స్వయం సంపూర్ణమో, ఏది స్వయంస్థితిగలదో, ఏది స్వయంసంభూతమో, ఏది కారణాంతర తాత్కాలిక స్థితిగలది కాదో, దేనిస్థితి యవిచ్ఛిన్నమై వెల యునో అదియే వస్తుస్వభావము "౧ ఈ విధముగాఁ బరిక్షించినపుడు జీవులు, జగత్తునుగూడ నిత్యస్థితిగలవి కావనియు నాత్మస్వరూప మాత్రములే యనియు స్పష్ట మగును ౨

వస్తుసముచ్చయము కొన్ని నియమములు గలిగి, కొన్ని సంబంధములతోఁగూడ మనోగోచర మగును ఇందు ముఖ్యమైనది గారణ ధర్మము కారణకార్యముల క్రమము ననుసరించి నడచుచున్నవి? అవి యొక్క వకువిషాణములవలె నేకకాలికములైనచో వానికిఁ గారణకార్య సంబంధముండఁజాలదు బీజవృక్ష న్యాయ మింతకంటె నధికయుక్తి యుక్తముగాదు మనకుఁగారణము తెలియని దేనినిఁగార్య మనఁ జాలము ౩ స్వభావదోషముచేతనే కారణధర్మము సంపూర్ణమైనదికాదు ఒక వస్తుస్థితిని గమనించి, దాని కాధారములనుగూర్చి ప్రశ్నించి, అవి తెలిసినచోఁ దిరిగి వాని కాధారముల నడుగవలసివచ్చును ఈ పద్ధతి కంతములేదు, ౪ ఆదిలేని నిత్యకారణము లున్నవనియు నవి కార్యోత్పత్తి చేయుననియు మనము విశ్వసించునెడల, స్వయంకృతమగు నది కారణహీనమెట్లు కాఁగలదని గౌడపాదుఁడు వాదించును మార్పు చెందునది నిత్యమెట్లు కాఁగలదు? తానునస్వయముగా నజములై వస్తువుల నుత్పాదించు వాని నెచట మనము చూడఁగలము? కారణకార్యము లందుచే ననిత్యములు, పరస్పరాధారభూతములునై, కలిసియే

౧) ౪ ౫

౨) ౪, ౭౦ ౨౮, ౬౧

౩) ౪, ౧౬—౨౧

౪) ౪, ౧౧-౧౩, ౨౨, ౨౩ —౨౫

యదృశ్యము అగును ౧ - నిమిత్తధర్మము పరమార్థ స్వరూపముకాదు, అది జ్ఞానలక్షణములలో నొకటి గౌడపాదుఁడిట్లు చెప్పెను, "సదసత్పదార్థములలో దేనికిఁగాని యసత్పదార్థము కారణముకాఁజాలదు సత్పదార్థమున కింకొక సత్పదార్థమైనఁ గారణముకాదు" "అసత్పదార్థ మసత్పదార్థ కారణమెట్లు కాఁగలదు? ఈ కారణ ధర్మలోపములచే గౌడపాదుఁడు, "ఏదియు స్వయముగాఁ గాని, యన్యముచేఁగాని జనించదు ఏదియు నుద్భవించియుండలేదు సత్తుగాని, అసత్తుగాని, రెండుఁగాని జనించలేదు" ౩ కారణధర్మము సవకాశములేదు ఈశ్వరుఁడు జగత్కారణమనికాని స్వప్నావస్థలకు జాగ్రదవస్థానుభవము కారణమనికాని మనము చెప్పఁజాలము ౪ బాహ్యాభ్యంతరవిషయములుగాని, జీవులుగాని జగత్తుగాని యేమియు నిజముకాదు ౫" మనము కారణధర్మము నంగీకరించి నంతకాల మవియు యథార్థముచే ౬ "అన్నియు సంవృత్తి సంజాతములే కాని, నిత్యములేవియుఁగావు ప్రతివస్తువు సత్పదార్థసంబంధి యగుటచే నిత్యమే, అందుచే నాశరహితమైనది" ౭ ఉత్పత్తినాశనములు కేవల మిథ్యాదృశ్యములే, ఏదియుఁ బుట్టనులేదు, నశింపను నశింపదు ౮ కారణాది సంబంధముల నన్నిటిని మనము త్రోసిపుచ్చి ప్రపంచాతీతులమైనఁ గాని సత్యము లభింపదు ౯

౧) ౪,౧౫-౧౬
౨) ౪,౪౦
౩) ౪,౨౨ దనిపై శంకరుఁడిట్లు వ్యాఖ్యానించెను ఏ విధముగనైన నొకటి యింకొకదానినుండి సంభవించెనని నిరూపించుట నిజముగా దుస్తరము ఏదియుఁ దన రూపమునుండి తానుబుట్టదు ఒకఘటమునుండి యింకొక ఘట ముత్పత్తి కాదు ఒకటి వేఱొకదానినుండియుఁ బుట్టదు ఘటమునుండి వస్త్ర ముదయించదు వస్త్రమునుండి యింకొకవస్త్రము జనించదు లేక ఘటపటములుకలిసి వేఱొకఘటమునుగాని, వేఱొకపటమునుగాని జనింపఁ జేయఁజాలవు
౪) ౪,౫౬
౫) ౪,౭౨-౭౩
౬) ౪,౫౫ ౫౬ ౪,౭౫
౭) ౪,౫౭
౮) ౭,౫౨
౯) ప్రపంచోపశమమ్ ౨ ౬౫

అద్వైతదృష్టిలో బాహ్యాభ్యంతర భేద మితరులు భావించునట్టిది కాదు మానసిక ప్రపంచము బాహ్యజగత్తు వలెనే దృశ్యవిషయము నస త్యము నైనది ఆత్మయొక్కటే సత్యమగు ద్రష్ట ఈ భావమును గౌడపాద శంకరు లిరువురు నంగీకరింతురు గాని శంకరుఁడు జాగ్రత్స్వప్నావస్థల భేదము నెక్కువ శ్రద్ధగా వివరించుచు భౌతిక మానసిక ప్రపంచములు రెండును బ్రహ్మరూపాంతరములే యైనను, వానికి పరస్పరము భేద మున్నదని శంకరుఁడు చెప్పును కాని గౌడపాదుఁడు సంప్రదాయసిద్ధ మగు విజ్ఞానవాదమును సమర్థించినవాఁ డగును, ఏలన బాహ్యవస్తువు లన్నియు మనఃకల్పితములుగాన నసత్యములని ఋజువుచేయుట కాతఁడు బౌద్ధవిజ్ఞానవాదమునే స్వీకరించెను [1] విజ్ఞాన స్పందనము వలననే ద్రష్టృదృశ్య నానాత్వములేనిదే యున్నట్లు భ్రాంతి జనించును మానవుని మనస్సులోనే జగత్తున్నది [2] యథార్థజగత్తను నదంతయు మానసిక సంస్కార సముచ్చయమాత్రమే యనియు, వానికనుగుణముగా బాహ్యవస్తువులు లేవనియు నాతఁడు ప్రకటించెను "వస్తుస్వభావ లక్షణ ములనుబట్టి, కారణకార్యత్వము లేదని స్పష్టమగును" [3] "చిత్తము వస్తువులకు సంబంధించిలేదు, వస్తువులందు ప్రతిఫలించుటయు లేదు, ఏలన వస్తువు లసత్యములు, వాని ప్రతిబింబము చిత్తప్రతిబింబమే" [4]

---

1) గౌడపాదుని వాదము ఈ క్రింది తర్కవాక్యరూపమున చెప్పెను జాగ్రదవస్థలో జూచిన వస్తువులు నిజములు కాదు ఇది ప్రతిజ్ఞ దృశ్యములగుటచే ఇది హేతువు స్వప్నములో జూచిన వస్తువులవంటివే ఇది దృష్టాంతము స్వప్నదృశ్యములు నిజముకావు ఆ దృశ్యత్వము జాగ్రదవస్థలోని వస్తువులకును గలదు ఇది హేతూపనయము అందుచే జాగ్రదవస్థలో జూచిన వస్తువులు నిజముకావు ఇది నిగమనము (జె ఎ యస్ వాల్యు [illegible], పార్టు A ఏప్రిల్ [illegible]) మరియు జూడు [illegible]

2) [illegible]

3) [illegible]

4) [illegible] శంకరుల [illegible] వ్యాఖ్య [illegible]

మానసికభావములను గారణములనుట ఘటాదుల కార్యభూతములను కారణ [illegible] అందుచే వి మానసిక భావహేతువులుగావు

4) [illegible]

బాహ్యవస్తువులు ప్రేరేపింపకున్నచో భావములు నూహలు జనించవని బాహ్యజగదస్తిత్వవాది పలుకును. భావములకు వేరుగా స్వతంత్రముగా వస్తువు లున్నవను విశ్వాసము నిర్హేతుకముగా గౌడపాదుడు చూపినాడు, "బాహ్యార్థవాదులను ఖండించుటకు విజ్ఞానవాదులశాఖకుజెందిన బౌద్ధవాదమే గౌడపాదుని వాదమని శంకరు డంగీకరించుటతప్ప నదికాదు, కాని గౌడపాదుడు విజ్ఞానవాదము నింతవఱకే యంగీకరించెను"[౧] భావప్రవాహ యాథార్థ్యమును గూడ గౌడపాదుడు విశ్వసింపడు విజ్ఞానవాదులకు ప్రధానాధారమగు చిత్తమునే యాతడు నిరసించెను "కావున జిత్తము పయించలేదు, చిత్తము గ్రహించు వస్తువులు నుదయింపలేదు చిత్త చిత్తవిషయముల కుత్పత్తిగలదని తలచువారు వాయుమార్గమున గుర్తులు చూచువారే"[౨] మన యనుభవమంతయు మిథ్యయైనచో, సత్యాసత్యవర్ణన మెట్టిది? బ్రహ్మపదార్థదృష్టిలో నెట్టిభేదమును లేదు రజ్జువును సర్పముగా జూచుటెంత మిథ్యయో, రజ్జువుగా జూచుటయు నంత మిథ్యయే జాగ్రత్స్వప్నావస్థలలోని వస్తువులజ్ఞానము నిరవధికము గాదు సుషుప్త్యవస్థలో బాహ్యాభ్యంతరవస్తుజ్ఞానమే లేదు అట్టిసుషుప్తిలో వస్తువు లన్నియు నేకచైతన్యరాశిలో గరగి కలిసిపోయినట్లు గోచరించును[౩] జ్ఞాతృజ్ఞేయభేదములతో గూడిన జ్ఞానము పరమసత్యము కాదని సుషుప్త్యవస్థ చూపును కల యున్నంతసేపు కలలు నిజము, స్వప్నముకాని, సుషుప్తి కాని కలుగనంతసేపు జాగ్రదవస్థ నిజము మనము జాగ్రత్స్వప్నావస్థలకు దిరిగివచ్చు సుషుప్తియు వానివలె నసత్యమే, "ఏ యనాదియగు మాయానిద్రనుండి జీవి మేల్కొని, అజము, నిత్యజాగృతిగలది, స్వప్నశూన్యము, నద్వితీయము నగు నాత్మ సాక్షాత్కారముగాంచునో" ఆ యవస్థతో బోల్చినచో నీ జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలు మూడును నసత్యములే యని తెలియును[౪]

౧) ౪, ౨౧ ౧౫ ౨౮

౨) ౪, ౨౫

౩) యథారాత్రౌ నైశేన తమసాఽవిభాజ్యమానం సదపి ఘనమివ తద్వత్ ప్రజ్ఞానఘనమేవ

౪) ౧ -౬

"ఏది మొదట లేదో, చివరనుండదో, అది మధ్యమందు గూడ లేనిదే"[౧] యను నింకొక హేతువునుబట్టి కూడఁ బ్రపంచము మిథ్యయని గౌడపాదుఁడు వాదించెను అనఁగా దేని కాద్యంతములు గలవో అది అసత్యము[౨] యథార్థాస్తిత్వలక్షణము వస్తువు మనకు దృశ్యమగుట కాని, క్రియార్థకారియగుట కానికాదు, అది స్వతఃస్థితిగలిగి, త్రికాలాబాధ్యమై యుండుటే జాగ్రదవస్థలోని వస్తువులు స్వప్నములో నదృశ్యములు, స్వప్నదృశ్యములు జాగ్రదవస్థలోనశించును దృశ్యప్రపంచమబద్ధమని గౌడపాదుఁడీ కారణములను జెప్పెను, (౧) స్వప్నప్రపంచసాదృశ్యము, (౨) దృగ్విషయము మగుట, (౩) అర్థరహితసంబంధము లు గలిగి యుండుట, (౪) సార్వకాలికము గాకుండుట

మన కనుభవసిద్ధమగు వస్తుజగ త్తంతయు ననిత్య మగుటచే దీని కతీతమగు నిత్య సత్పదార్థము నొకదానిని గౌడపాదుఁడు ప్రతిపాదింపఁ బూనెను అనిత్యదృశ్యము నిత్యవస్తువున్నదని సూచించును నిత్య వస్తువు లేదన్నచో ననిత్యవస్తువు లేకుండును[౩] త్రివిధావస్థల కాధారభూతము నతీతమునై ఆత్మయున్నదని యుపనిషత్తులు వచించుచున్నవి[౪] ఆత్మయేయున్నది అది అవిభాజ్యము, ఏలన నందు భాగము లున్నచో నానాత్వముండును సత్పదార్థముతో భేదములు లేవు సత్పదార్థభిన్నమైనది అసత్పదార్థమే, అసత్పదార్థమనఁగా లేనిదే "ఏది యున్నదో, అదిలేకుండ నుండదు, ఏది లేనిదో అది యెన్నఁడు నుండఁజాలదు"[౫] సత్తనఁగా జ్ఞానమే, కాకున్నచో నది యేకము కాఁజాలదు జ్ఞానమే సత్పదార్థము, కాని యిది విషయావసరము గల మానవజ్ఞానము కాదు మానవజ్ఞానము సంబంధకలితమగుటచే ద్వంద్వములపై నాధార

---

(౧) ౧, ౬

౨) ౨, ౭ (౩) ౩ ౨౫

౪) ౧ ౧, ఏక ఏవ త్రిధా స్మృతః పోల్చు

సత్త్వాజ్ఞాగరణం విద్యాత్, రజసా స్వప్నమాదిశేత్,

ప్రస్వాపనం తు తమసా తురీయం త్రిషు సంతతమ్,

చూ సాం ప్ర భా ౧ ౯

౫) ౬ ౪

పడును ఇచట జ్ఞానమనఁగా నాత్మప్రకాశము, దీనివలననే సర్వమానవ విజ్ఞానము భాసించుట కవకాశము కలిగినది "ఎన్నఁడుఁ బుట్టనిది, నిద్రయు స్వప్నమును లేనిది, ఆమ్నఁడాఁ బ్రకాశింపఁజేయునది అది స్వయంప్రకాశము గలది "౧ గాఢనిద్రలో మనకు గోచరించు శూన్యత వంటిది సత్పదార్థమని భ్రమింపరాదు గాఢనిద్రలో మనకు గ్రహణ శక్తిలేదు, బ్రహ్మస్థితిలో శుద్ధజ్ఞానమున్నది ౨ భిన్నోపాధి గతమైనప్పు డాత్మకు జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు వ్యక్తీకరించుకొను భిన్న రూపములు ౩

౬ — సృష్టి

పరమాత్మకును దృశ్యజగత్తులకును సంబంధమును గూర్చిన సమస్యను గౌడపాదుఁడు పరిశీలించినాఁడు మనము సృష్టిస్వరూప చింతాపరులముమాత్రమే కాక, పరమార్థ చింతాతత్పరులమైనచో సృష్టియనునదే లేదని విశదము కాఁగలదు సత్పదార్థము మార్పునొందునది కాదు, పొందునన్నచో, "అమర్త్యమైనది మర్త్యమగును "౪ పరిణామమంతయు నసత్యము, వ్యావహారిక దృష్టికిమాత్రమే సత్యము నిజముగా భేదమనునది లేదు, (నాస్తిభేదః కథంచన) ౫ అవస్థాభేద రహితమగు నాత్మ, దర్శించుటకుఁ దనేతప్ప వేరొద్దియును లేదు శంకరుఁడు పలికినట్లుగా, వస్తువుల నెఱుఁగువ్యక్తి క్రియాపరుఁడై యుండవలెనుగాని, కేవల వ్యక్తిత్వము వస్తుజ్ఞానమునియదు" అనాత్మ ఆత్మ

---

౧) ౪, ౮౧, మఱియుఁ జూచు , ౩, ౨౫ ౬

౨) స్థూలసూక్ష్మకారణదేహములలో నాత్మ విశ్వ, తైజస, ప్రాజ్ఞ నామములు లిగి వ్యవహరింపఁబడును బోద్బా హెగేల్ భావముతో మాన మానవము ల్యయును క్రమోన్నతసోపానదశలోనఁగా నస్పష్టభావములతో నారంభించి క్రమముగా స్పష్టభావములను గలిగి తెలిసికొనును నఁగా సత్యమొక సోపానక్రమములో మానవమా న పరిణామము ననుసరించి క్రమముగా నెక్కువ స్పష్టముగా వ్యక్తమగుచు ను

౩) ౩, ౧౮

౪) ౭ ౨౧

౫) ౩, ౧౫, ౮, ౨౫

యను నీయధ్యాస, ఏక మనేకముగాఁ గన్పట్టు నీభ్రాంతి యెట్లుద యించును? అవిభాజ్యమగు నాత్మ విభాగింపఁబడదు కాని యనేకత్వ భ్రాంతియున్నది, అది యెట్లు కలుగుచున్నదో తెలియదు కాని మనకు గోచరించు ప్రపంచ మసత్యమైనను దానికి హేతువు నిర్ణయింప వలె ననియుఁ జెప్పఁబడెను[౧] సృష్టికిఁగల భిన్నకారణములను గౌడ పాదుఁడు పరామర్శించును "సృష్టి దైవవిభూతియని కొందఱందురు, సృష్టి కేవల స్వప్నమాయవంటిదని కొందరు చెప్పుదురు అది దైవ సంకల్పమని మఱికొందరు వచింతురు, కాలమును నమ్ము వారది కాల సంభూతమని భావింతురు సృష్టి భోగార్థమని తలఁతురు "వీని నన్నిటిని గౌడపాదుఁడు తిరస్కరించి, యిది 'దేవుని స్వభావ' మనును, సర్వసిద్ధులుగల దేవునికెట్టి వాంఛయుండును!"[౨] అందుచేఁ బ్రపం చము స్వప్నతుల్యము లేక మిథ్యయను వాదమును ద్రోసిపుచ్చి, గౌడ పాదుఁడది యీశ్వరుని స్వభావరూపమగు మహిమాప్రదర్శనమని వక్కా ణించెను ఇతరవాక్యములలోఁ బ్రపంచ యాథార్థ్యమును సూచించు భావములు గలవు, స్వమాయచే నాత్మ తన్నుఁగూర్చి భావించెను ఈ విధముగా బయల్వెడలిన వస్తువుల నాత్మయే గ్రహించును ఈవిషయ ములో వేదాంతము చెప్పు తుదిమాటయే యిది"[౩] ఇచట గౌడ పాదుఁడు మాయ యనఁగా నద్భుతశక్తియనునర్థములో నుపయో గించెను అది ఆత్మస్వభావ మనెను "నిత్యప్రకాశ స్వరూపమగు నాత్మ నాత్మస్వభావమే యాచ్ఛాదించును"[౪] మానవదృష్టికి సత్యము గోచరింపకుండ మఱుఁగుపఱచు ననాదియగు విశ్వశక్తియే మాయ యనియుఁ జెప్పఁబడెను[౫] అవ్యాకృతమగునిర్గుణబ్రహ్మ మాయతోఁగలిసి యీశ్వరుఁడై, 'నానాజీవరాసుల నుదయింపఁ జేయు చున్నాఁడు"[౬]

---

౧) ౧, ౧౭-౧౮
౨) ౧, ౬-౯
౩) ౨, ౧- ౩౧
౪) ౨, ౧౯
౫) ౧, ౧౬
౬) ౧, ౬

ఈపనిషత్తు లుదాహరించిన మృత్తికాయుఃపిండాగ్నిస్ఫులింగాదులు నిర్గుణబ్రహ్మను గ్రహించుటకు సాయపడు సూచనలు మాత్రమె ౧ అనంతరం వేదాంతమందీ భావమునే అధ్యారోపాపవాదమనియు దాని నిర్మూలనమే యపవాదమనియుఁ జెప్పఁబడెను ౨ ఈ ప్రకటన లన్నిటిలోఁగల పారమార్థిక సత్య మేమనఁగా నాత్మయే వ్యవహారజగత్తున కాధారభూతమగు సత్య మనియు, నది యేకైక స్వరూపమనియుఁ జెప్పఁనగును ౩ "ద్వైతరూపమంతయు మిథ్య, అద్వైతమే సత్యము,"౪ శంకరుఁడు చెప్పినాఁడు, "సర్పము రజ్జువునందువలె, జగద్వస్తు నానాత్వమంతయు నాత్మయందుఁ గలదు"౫ ఆత్మ జగత్తుగా మారుననరాదు రజ్జువు సర్పభ్రాంతిని గలిగించురీతినే, ఆత్మ వస్తువుల నుదయింపఁజేయునేకాని నిజముగాఁగాదు, ౬ ఆత్మ మాయచేననేకమై నట్లు కన్పట్టునుగాని తత్త్వతః ఆత్మఅనేకముగాదు ౭ "వస్తు నానాత్వస్థితి యాత్మగాదు వస్తునానాత్వమునకు స్వతంత్రస్థితియులేదు అందుచే నేదియు సమానమునుగాదు భేదమునుగాదు"౮ ప్రపంచమాత్మయుఁగాదు తద్భిన్నమును గాదు పరబ్రహ్మదృష్టితో గౌడపాదుఁడు ప్రపంచము మిథ్య యనియు, నానావస్తు దర్శన మసత్యమనియుఁ బ్రకటించును ౯

గౌడపాదుఁడు మాయాశబ్దమును నిశ్చితార్థములో నుపయోగించియుండలేదు మాయ యనఁగా (౧) ఆత్మకును బ్రపంచమునకును గల

---

౧) ౬, ౧౫
౨) వేదాంతసారము॥ ౨౮
౩) ౧, ౧౭-౮
౪) మాయామాత్ర మిదంద్వైతం, అద్వైతంపరమార్థతః॥ (౨-౧౭)
౫) ౨ ౧-౨, ౧౯ పై శం॥ భా॥
౬) ౩, ౨౩, ౨, ౧౭
౭) ౩ ౨౭
౮) ౨, ౩౪
౯) ౩, ౧౯, ౨౪, ౪, ౪౫, ౨, ౧౨

సంబంధము దుర్బోధ మనియు (౨) ఈశ్వర స్వభావ మనియు, (౩) ప్రపంచము స్వప్నసదృశ మనియు నర్థములలో నుపయోగింపఁబడెను శంకరుఁడు మొదటిదాని కధిక ప్రాముఖ్య మిచ్చి, మూఁడవదాని కుదాసీనత చూపినాఁడు అందుచే గౌడపాదుని వాదము జగత్తు వ్యావహారిక సత్య మనుటకంటె మాధ్యమికుల సంవృత్తి సత్యము లేక అసత్య మనుటకు వీలుగానున్నది ౧

నిర్గుణబ్రహ్మనుజూచి చిత్తము ప్రపంచమని తలఁచినచో జీవుని గూర్చియు నట్లే తలఁచును ఆత్మ నానాజీవరూపములలో గోచరించుటయుఁ జిత్తదృశ్యమే ఆత్మ విశ్వాకాశమైనచో జీవుఁడు ఘటాకాశమన వచ్చును ఘటము విచ్ఛిత్తిపొందుటతో ఘటాకాశము మహాకాశములోఁ గలియును నామరూప సామర్థ్యాద్యుపాధివశమున భేదములు కలిగినవి ఘటాకాశము మహాకాశములో నొక భాగమనికని, దాని వికారమని కాని చెప్పఁజాలనట్లే, జీవాత్మపరమాత్మాంశమని కాని దాని వికారమనికాని చెప్పవలను పడదు రెండు నొకటే, భేదములు సాదృశ్యమాత్రములే, కాని వ్యావహారికావసరార్థము భేదమును గుర్తింపవలసియుండును ౨

౮ — ధర్మశాస్త్రము, మతము.

తన స్వస్వరూపము నాచ్ఛాదించు బంధవిచ్ఛేద మొనర్చుటయే మానవునికి నిశ్శ్రేయసస్సంప్రాప్తిసాధనము జీవాత్మయే పరమాత్మయను జ్ఞానమే మోక్షహేతువు ౩ ముక్తపురుషుఁడు లేక ఆత్మ "యెన్నఁడు పుట్టలేదు, అది కారణధర్మాతీతము" ౪ నిజమెఱిఁగినవాఁడు ప్రపంచములో జడసమానుఁడై, సంపూర్ణమగు నుదాసీనభావముతో జీవించును ౫ విధినిషేధము లాతని బంధింపవు ౬

---

౧) వ్యావహారికవస్తుప్రపంచము గగనసదృశమైన మిథ్యయనిగౌడపాదు నభిప్రాయము, జ్ఞానము మిథ్యావస్తు సదృశమే

౨) ౩ ౩, ౧౪

౩) ౨, ౧౯, ౩౦

౪) ౪, ౮౫, ౩, ౩౦

౫) ౨, ౩౬

౬) ౨, ౩౮

ఉత్తమశ్రేయఃప్రాప్తికిఁ గ్రమోన్నత సాధనముచేయుటే నైతిక ప్రయత్నము జీవులకు పృథగ్వ్యక్తిత్వముగల వ్యావహారిక జగత్తునందే మంచిచెడుగుల భేదమున్నది మానవుని సంపూర్ణవ్యక్తిత్వము నావహించునదే అవిద్య గావున, దానిని నిర్మూలించుటకు సమ్యక్ జ్ఞానమె కాక, సత్ప్రవర్తనమును, దైవభక్తియు గూడ నవసరములు మతము వలన మనము నిశ్శ్రేయసమును బొంద సాధ్య మగును దైవారాధనములో జీవికి సంపూర్ణస్వాతంత్ర్యము గలదు అన్నిరూపములు పరబ్రహ్మరూపములేకావున నెవఁడెట్లు భావించినను దోషములేదు ౧ జీవేశ్వరభేదముపై నాధారపడిన మతము, వ్యావహారికార్థకారి కావునఁ, బూర్ణసత్యము గాకున్నను నంగీకరింపఁబడినది౨ గౌడపాదుఁడు యోగపద్ధతికూడ నొక మార్గమని యంగీకరించును "నిజమైన ఆత్మజ్ఞానముచేఁ జిత్త మాలోచించుట మానినచో వృత్తిరాహిత్యము వలన నది శాంతిఁ బొందును"౩ జ్ఞానస్థితి నిద్రయని భ్రమింపరాదు, ఏలన నిచట బ్రహ్మమే జ్ఞానవిషయము,౪ అది భావాతీతము, నద్వైతము నగు స్థితప్రజ్ఞావస్థ ౫ మనోనిగ్రహమును గోరు యోగపద్ధతి క్లేశతరమని చెప్పి, గౌడపాదుఁ డీప్రయత్నము సాగరమునంతను కుశాగ్రముతో నొక్కొక్కబిందువుచొప్పున నిర్గల మొనర్చుట వంటిదని పోల్చెను ౬ కాని మోక్షానంద సిద్ధియగువఱకు నిష్ప్రయత్నమును దృఢసంకల్పముతోఁ జేయుచుఁ బోవలెను

౮ — గౌడపాదుఁడు: బౌద్ధమతము

బంధమోక్షములు, జీవుఁడు, ప్రపంచము నన్నియు నసత్యము లను గౌడపాదుని రచనలలోని భావమొక మిథ్యాజీవి మిథ్యాప్రపంచములో నొక మిథ్యాబంధ విముక్తికై చేయు ప్రయత్నము వలనఁగలుగు

---

౧) ౨, ౪౯–౫౦

౨) ౩ ౧

౩) ౩, ౩౨

౪) ౩, ౩౩–౩౪

౫) ౩, ౩౫–౩౮

౬) ౩, ౪౦–౪౧

మోక్షమును మిథ్యయే గావచ్చునను నిశితవిమర్శకు గురికావచ్చునను టలో నాశ్చర్యములేదు. ఎన్నఁడు మార్పులేని పరతత్త్వము తన సహజ స్థితిని గోల్పోవకుండ, నెట్లు మార్పులతోఁ గూడిన ప్రపంచమగునను రహస్యసమస్యకుఁ బరిష్కారములేనిచని చెప్పుటవేరు, పరిణామప్రపంచ మంతయు మరుమరీచిక యని త్రోసిపుచ్చుట వేరు. మనము బ్రతుకుట యును నాఁట నాడఁదలఁచినప్పుడు, మన మాడు నాఁట బూటకమే యనియు, నందు లభించు బహుమానములన్నియు పుళక్కి యనియు భావింపఁజాలము. ఇట్టి సిద్ధాంతముతోఁ గూడిన తత్త్వమేదియు మనకుఁ జిత్తశాంతి నొసఁగఁజాలదు. భావములోనంతయు నసత్యమని నిశ్చయముగా నమ్మి, వ్యవహారములో సర్వవస్తువులతో సంబంధము పెట్టుకొనక తీరనిస్థితిలో నుండుటయే యీ సిద్ధాంతమును సంపూర్ణముగా ఖండించుట కాధారభూత మగును. జగదస్తిత్వమును గూర్చినసమస్య గుప్తము దుర్బోధమును గావచ్చును. అనఁగాఁ బ్రపంచమున కతీతమై తనలోఁ బ్రపంచమును లీన మొనర్చుకొను పరమసత్యమొకటి యున్నదని యర్థము కావచ్చును. కాని ప్రపంచము స్వప్నదృశ్యమనికాదు. ఈ భావము అతిశయోక్తిగా గౌడపాదుఁడు చెప్పుటకుఁ గారణము తరువాత వచ్చిన బౌద్ధమతసిద్ధాంతములే. అందుచే నాతఁడవసరము లేనంతగా దనది బౌద్ధవాదము కాదని వక్కాణించును. తన గ్రంథాంతమందా తఁడు, "ఇది బుద్ధుఁడు చెప్పినది కాద"ని నిరసించెను ౧. దీనిపై వ్యాఖ్య వ్రాయుచు శంకరుఁడిట్లు రచించెను, "బౌద్ధసిద్ధాంత మద్వైత సాదృశ్యమును గలిగియున్నది, కాని వేదాంతమునకు మూలస్తంభమైన అద్వైతతత్త్వ మది కాదు"

గౌడపాదుని గ్రంథములు బౌద్ధమతమునందు ముఖ్యముగా విజ్ఞానవాద, మాధ్యమికశాఖల భావములవలనఁ బ్రేరితమైన లక్షణములు గలిగియున్నవి ౨. బాహ్యవస్తుజాలమంతయు నసత్యమని ఋజువు

---

౧) నైతద్ బుద్ధేనభాషితమ్ (౯౯)

౨) గౌడపాదుఁడు బౌద్ధుఁడే యనియు, బౌద్ధమత మునందు విశ్వాసము గలిగినదే యనియు నాతఁడు నమ్మి మాధ్యమిక కారికా భాష్యమును రచించెనని యందురు. చూ॥ దాసుగుప్త హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ (పు॥ ౪ ౨౩–౪౨౮)

చేయుటకు విజ్ఞానవాదు లే హేతువులను జూపిరో, గౌడపాదుఁడును వానినే చూపెను బాదరాయణ శంకరు లిరువురును స్వప్న జాగ్రదవస్థలకు ౧ నిజమగు భేద మున్నదనియు, జాగ్రదవస్థలోని భావములు వస్తు సంబంధహీనములైన స్వతంత్రభావములు గావనియు నంగీకరింతురు కాని గౌడపాదుఁడు జాగ్రత్స్వప్నావస్థలకు భేదముచూపెను ౨ బౌద్ధవిజ్ఞానవాదముతోఁ దనతత్త్వమునకు సంబంధములేదనిచూప శంకరుఁడు యత్నించఁగా గౌడపాదుఁడు విజ్ఞానవాదము నాహ్వానించినాఁడు ౩ విజ్ఞానవాదమే పరము సత్యమని యంగీకరించుట కిష్టపడక, దృశ్యమెంత మిథ్యయో, ద్రష్టయు నంతే మిథ్యయని గౌడపాదుఁడు ప్రకటించి, నాస్తిక వాదమున కతిసమీపమునకుఁ బోయెను నాగార్జునునివలెనే యాతఁడు కారణధర్మమును ద్రోసిపుచ్చి, ౪ పరిణామసత్యమని ఖండించెను "నాశనములేదు, సృష్టియును లేదు ఎవఁడును బద్ధుఁడు గాఁడు! ఎవఁడును మోక్షకామిగాఁడు, మోక్షసిద్ధియెవ్వనికి లేదు ఇదియే పరమసత్యము" ౫ వ్యవహారజగత్కారణ మవిద్యయే, నాగార్జుననిమాటలలో సంవృతి "ఇంద్రజాలికకల్పితమగు బీజము నుండి, మాయా కల్పితాంకురము మొలకెత్తినది ఈ యంకురము నిత్యమును గాదు, వస్తువులస్థితియు నట్టిదే" ౬ భేదములతోఁగూడిన జ్ఞానమున కతీతమైన పరమసత్యము భావాభావములచేఁగాని, రెంటిచేఁగాని, రెంటిలోపముచేఁగాని, వర్ణించుటకు సాధ్యమైనదిగాదు గౌడపాద

---

౧) ౨ ౩,౨౫-౩౨

౨) ౨,౪

౩) ౪, ౨౪-౨౮

౪) ౨,౩౨,౪,౪,౬,౨౨,౪౮

౫) ౨,౩౨ మాధ్యమికకారిక, , ౨ ౹వాసిద్ధము, ౪,౩౮,౨౨

'నబంధోఽస్తి నమోక్షోఽస్తి నాబంధోఽస్తి నబంధనమ్
అప్రబోధా దిదం దుఃఖం ప్రబోధా త్ప్రవిలీయతే "

౬) ౪ ౫౮ శూన్యమునుండి వస్తువు ఉద్భవించిన దను బౌద్ధవాద సారాంశ మిందుఁ జెప్పఁబడెను

నాగార్జునుల భావములో సత్యము ప్రపంచోపశమమైనది ౧ ఈ సిద్ధాంతసామ్యములేకాక, భాషా సామ్యములను బట్టియు బౌద్ధమత ప్రభావము గౌడపాదరచనలోఁ గలదని స్పష్టముగాఁ దెలియుచున్నది వస్తువునకు 'దర్మ' మనియు బుద్ధిజ్ఞానమునకు 'సంవృతి' యనియు, బాహ్యజగదస్తిత్వమునకు 'సంఘాత' మనియు నామములు బౌద్ధ ప్రయోగములే ౨ అలాటచక్రోపమానము, జగన్మిథ్యాత్వమును దెల్పునిమిత్తము బౌద్ధరచనలలోఁ దఱచుగా నుపయోగింపఁబడెను " ౩

మాధ్యమికుల అభావతర్కము నుపనిషద్బ్రహ్మోపదేశముతో మేళవించుటకై చేయఁబడిన ప్రయత్నమే గౌడపాదకారిక కాని గౌడపాదుని రచనలో నభావవాదము భావాత్మక లక్ష్యము నతిశయించి యున్నది శంకరుఁడు రెంటికిని సముచితస్థానసిద్ధినిఁ జేకూర్చినాఁడు

౬–భర్తృహరి

సమానభావములు గలిగి శంకరునకుఁ బూర్వికుఁడైనట్టియు, విఖ్యాత తర్కవ్యాకరణవేత్తయు నగు నాతఁడు భర్తృహరి ౪ క్రీ పె

౧) ప్రపంచోపశమమ్ ౨,౩౫ శ్లో॥ మాధ్యమికకారిక ౧,౧ ౨౦,౨౪
సర్వోపలంభోపశమః ప్రపంచోపశమ శ్శివః
నక్వచిత్ కస్యచిత్కశ్చిత్ ధర్మో బుద్ధేన దేశితః

౨) ౪, ౧౦ ౪ ౨౨

౩) లంకావతారము ౧ టి మస్ ప్రవి పు ౯౩ బౌద్ధ శూన్యవాదమునే వేదాంతపరముగా గౌడపాదుఁడు సూత్రీకరించెనని సమర్థించు పండితులు చాలమంది గలరు జాకొబి, పోసిన్, సుక్తాంకర్, విధుశేఖరభట్టాచార్యాదులు కాని శంకరుడు బౌద్ధమతసామ్యముగల వాక్యముల కన్నిటికి వేఱర్థములు చెప్పినాఁడు చూ ౪,౧,౨, ౧౫, ౪ ౨ ౯౦ ఇందు బుద్ధబౌద్ధసిద్ధాంతములకుఁ గల స్పష్టము అగు సంబంధ వాక్యముల కర్థాంతర కల్పనము నెట్లు చేసెనో శంకరుని భాష్యము తెలుపును

౪) కవియగు భర్తృహరియు, తర్కవ్యాకరణవేత్తయు నొకఁడు గాఁడని డాక్టర్ వింటర్నిట్జ్ పండితుఁడు సంశయించినాఁడు, కాని యీ సుప్రసిద్ధుఁ డగు విద్వాంసుఁ డీ విషయమున సరిగా నాలోచించియుండలేదు

౬౫౦ లో నీతఁడు గతించియుండునని మ్యాక్సుముల్లర్ తలఁచినాఁడు ౧ ఈతఁడు రచించినది 'వాక్యపది' యను మహత్తరమైన తత్త్వ గ్రంథము అది యించుమించుగా బౌద్ధమతభావ సమన్వితము భర్తృహరి పెక్కుమారులు బౌద్ధసన్న్యాసియై, తిరిగి సంసారిగా మారి నాఁడని ఇత్సింగ్ చెప్పినాఁడు అతని యుపదేశము లీగాథను సమర్థించునవిగానే కన్పట్టును అతఁడు వక్కాణించిన జగద నిత్యత్వము, వస్తునిస్సంగత్వావసరము బౌద్ధలక్షణయుక్తములు "సర్వవస్తువులు భయాన్వితములు, వైరాగ్యమొక్కటే భయములేనిది" ౨ అనంతభేద సహితమగు ప్రపంచ మూహాకల్పితము, ప్రపంచ వస్తువు లన్నియు నిరాత్మకములు, నామధేయములచే వానికి వ్యక్తిత్వ మాపాదింపఁబడుచున్నది కాని యాతఁడు బ్రహ్మ పదార్థమును బరమసత్యముగాఁ బ్రతిపాదించి, జగత్తు వివర్తరూపమని వర్ణించుటచే భర్తృహరి బౌద్ధులతో భేదించినాఁడని తెలియవలెను వాక్కే బ్రహ్మమని యాతఁడు చెప్పెను "అద్యంతరహితము, నక్షర శబ్దతత్త్వస్వరూపమునగు బ్రహ్మము పరిణామముతోఁ గూడిన ప్రపంచ వస్తురూపముల ధరించినది" ౩ "నిరవయవము, నిత్యస్ఫోటరూపము, నగు బ్రహ్మమే శాశ్వతమైనది" ౪ శబ్దబ్రహ్మభావము గ్రీకు్కు లుపయోగించిన "లోగాస్" భావము వంటిదే

౧౦ – భర్తృప్రపంచము.

శంకరుఁడు బృహదారణ్య కోపనిషద్భాష్యమునందు భర్తృప్రపంచ ముపదేశించిన ద్వైతాద్వైతము లేక భేదాభేదవాదము నుదాహ

---

౧) సాం॥సూ॥ పు ౫౦

౨) సర్వం వస్తుభయాన్వితం భువి నృణాం వైరాగ్యమే వాభయమ్

౩) అనాది నిధనం బ్రహ్మశబ్దతత్త్వం యదక్షరం వివర్తతేఽర్థభావాన ప్రక్రియా జగతో యథా॥

౪) స్ఫోటాఖ్యోనిరవయవో నిత్యశ్శబ్దో బ్రహ్మైవేతి (స ద సం పు ౧౪౦)

౫) శం భా బృ ఆ ఉ ౫,౧ దీనిపై సురేశ్వరాచార్య వార్తికమును, ఆనందజ్ఞాని టీకను చూ

రించినాఁడు వీని ననుసరించి, బ్రహ్మము ద్వైతము నద్వైతము కూడనై యున్నది కారణబ్రహ్మము కార్యబ్రహ్మము ననుభేదమున్నది కాని, ప్రపంచము తిరిగి బ్రహ్మమందుఁ బ్రవేశించిన వెనుక రెండు నొకటి యగును పరస్పరవిరోధములగు ద్వైతాద్వైతలక్షణము లొకే ద్రష్ట కుండఁజాలవు అనేకత్వములో నేకత్వలక్షణము లౌకికవస్తువులకు వర్తించును గాని, బ్రహ్మమునకు వర్తించదు ఉపాధిగతుఁడైన జీవికి ద్వైతము నిజము గావచ్చును, కాని ముక్తజీవి కది యదృశ్యయగును

౧౧ – శంకరుని కుపనిషద్బ్రహ్మసూత్ర సంబంధము

మానవజాతియొక్క పెంపొందుచున్న అత్మశక్త్యావిష్కరణ రూపమే తత్త్వశాస్త్రము దాని కాకృతి నొసఁగువారే తత్త్వవేత్తలు సకలవిఖ్యాత శతములలో విపులఖ్యాతిఁగన్న విజ్ఞానవేత్త లుదయించి, వారట్టి యుగావసరజన్ములు, యుగసృష్టికర్తలునై విలసిల్లుదురు యుగమున కేది యవసరమై యున్నదో యట్టి తత్కాలావసరావకాశమును హస్తగతమొనర్చుకొని, చిరకాలమునుండి యావిష్కృతి కవకాశసామర్థ్యములు లేక ప్రజాహృదయములం దటమటించుచున్న యావేదనలకు వాగ్రూపము నిచ్చి బహిఃప్రకటన మొనర్తురు ప్రథమశ్రేణికిఁజెందిన మహిత ప్రజ్ఞాధురీణుఁడై, తనయుగమున సంప్రదాయసిద్ధమై వెలయుచున్న తత్త్వప్రపంచ రంగమునఁ బ్రవేశించి, దానికిఁ దద్యుగావసరోచితరీతిని నూతన రూపకల్పన మిచ్చెను హిందూవిజ్ఞానము బౌద్ధమతమును సమగ్రముగా జయించినను, బౌద్ధమతమం దిమిడియున్న యొక గుప్తమైన బలము ప్రజాహృదయములలో ముద్రితమై పోయినది అనుశ్రుతములుగా వచ్చిన విశ్వాసములందు బౌద్ధమతము వెదఁజల్లిపోయిన సంశయభావము లింకను సంపూర్ణముగా నశించిపోలేదు వైదిక కర్మకలాపమువలనఁ గలుగు తత్త్వప్రయోజనమునుగూర్చి శంకించువారి కందరకు మీమాంసకులు సహేతుకమగు సంతృప్తి నొసఁగఁజాలకుండిరి వివిధాస్తికశాఖావాదులు దమకుఁ దోఁచినరీతినిఁ గర్మలఁ నాచరించుచు వానికి వలయు శ్రుతిప్రమాణములను జూపుచుండిరి భిన్నశాఖల వివాదములతో విసిగి వేసారిన చరిత్రలోని సందిగ్ధభావ వికీర్ణమైన యుగమది.

పూర్వసంప్రదాయ విజ్ఞానమును విడువనొల్లకున్నను, నూత్న మత శాఖాభిప్రాయములయెడ నాదరభావమును నెఱపి, ప్రాచీన విజ్ఞాన ఖండములను విచ్ఛిన్నము కాకుండ విశాలమొనర్చి, భిన్నదశలోనున్న విజ్ఞానసంస్కృతీ ప్రతినిధులైన ఆ నవుల కందఱకు సముచితస్థానముఁ జూపి, కలహించుచున్న పలుతెగలవారికి సమన్వయసామరస్యములఁ జేకూర్ప సమర్థుఁడైన అప్రమేయధర్మ ప్రతిభాశాలియొకఁ డవసర మైనాఁడు కోట్లకొలఁది ప్రజల శ్రుతిపుటములలో నదివఱకే గింగురు మనుచు నున్న యుగధ్వనికి శంకరుఁడు సుస్వరముఁగూర్చి భిన్న మతైక్యసూత్ర మద్వైతవేదాంతమే యని గంభీరకంఠముతోఁ జాటెను

తాను ప్రవచింపఁబోవు సిద్ధాంతము నూత్నమైనదికాక నిజముగా వేదాంతర్గతమైనదేయని ప్రకటించి శంకరుఁడుత్కృష్ట వినమ్రభావమును జూపినాఁడు అనేక పూర్వగురు పరంపరానుగతమై యవిచ్ఛిన్నముగా వచ్చిన మహత్తర ప్రాచీన సంప్రదాయమే తా నుపదేశించుచున్నానని యాతఁడు విశ్వసించెను ౧ వేదాంతసూత్రములకు భావాంతరవిశ్వా సముగల వా రనేకులు భాష్యములను రచించియుండిరని యాతఁడెఱుఁ గును తనకు భిన్నముగా రచించిన వేరొక్క భాష్యకారు నాతఁడు తఱ చుగా స్మరించెను ౨ నిజముగా శంకరుని సిద్ధాంతము పూర్వసంప్ర దాయానుగుణమైనదో, లేక దానికిఁ బునర్నిర్మాణమో, లేక పూర్వవిజ్ఞా నమునకుఁ గ్రొత్తగాఁజేర్చిన నవ్యకల్పనమో నిర్ణయించుట సుసాధ్యము

---

౧ వృత్తికారునకు వ్యతిరేకముగా శంకరుఁడు పూర్వగురుపరంపరను స్మరించి నాఁడు చూ॥ దహరాధికరణము ఇందు అస్మదీయశ్చ శబ్దమున్నది మఱియు సంప్రదాయవిధిచార్యైః 'అని పెక్కుతావులఁ జెప్పఁబడెను చూ॥ తైత్తిరీయోపనిషత్తు నకు శం॥ భా॥ ప్రారంభశ్లోకము

౨) శం॥ భా॥ ౪,౩,౩,౧,౩,౧౫ శంకరుఁడు ఖండించిన వృత్తికారుఁడు బోధ యనుఁడు గాఁడనియు, బృహదారణ్యకోపనిషద్భాష్యములో శంకరుఁ డుదాహరించిన 'సంప్రదాయవేత్త' యగు ద్రవిడుఁడు విశిష్టాద్వైతశాఖకుఁ జెందిన ద్రావిడభిన్నుఁ డనియు లింగేశ మహాభగవత్ తలఁచినాఁడు చూ ఇండియన్ హిస్టారికల్ రివ్యూ వాల్యూము ౪, పు ౧౧౨, భగవాన్ ఉపవర్షుని నామము శంకరభాష్యమున రెండుసారులు స్మరింపఁబడెను శం భా ౨,౩,౨౮ ౩౩,౫౩

కాదు పురాతన నవీన భావభేదమును మనము నిర్ణయింపఁజాలము, ఏలన, జీవిత వ్యాపారములోఁ బ్రాఁత క్రొత్తలు కలసిపోవును

ప్రధానోపనిషద్విషయములో, శంకరునిసిద్ధాంత ముపనిషద్భావానుగుణ్యమై యున్నదని చెప్పవలెను మన మిదివరలోఁజూచిన రీతి నుపనిషత్తులు జగద్రహస్యమునుగూర్చియే యొకనిశ్చితభావమును బ్రకటింపవు ఉపనిషత్కర్తలు పెక్కురు గలరు, వారు సమకాలికులు గారు, అందుచే వారందరొకేభావమును బ్రకటింపఁదలఁచిరని యూహించుట కవకాశము లేదు కాని శంకరుఁ డుపనిషత్తుల కేకాభిప్రాయ మున్నదని చూపయత్నించినాఁడు శంకరుననుసరించి బ్రహ్మజ్ఞానము సర్వోపనిషత్సామాన్యమై, యెట్టి పరస్పరభిన్నత్వమునులేనిదై యున్నది ౧ పరస్పర మత్యంతవిరుద్ధములుగా గోచరించు నుపనిషద్వాక్యములను సమన్వయింప శంకరుఁడు పూనుకొనెను

ఉపనిషత్తులలోఁ బరబ్రహ్మమునుగూర్చి నిర్గుణసగుణ భేదవర్ణన లున్నవి పరాపరవిద్యాభేదము వలన వానికి సమన్వయమునుగూర్చ శంకరుఁడు యత్నించినాఁడు పరాపరవిద్యాభేదముపనిషత్తులలో నున్నది ౨ ఉపనిషత్తులలోనున్న పరాపరవిద్యాభేదము శంకరుఁడు స్వీకరించిన రీతిగా లేకున్నను శంకరుఁడిచ్చిన యర్థమునకు వ్యతిరేకము గాదు ఉన్నత తత్త్వజ్ఞానమునకు, సామాన్యప్రాకృతభావమునకుఁ గలభేదమును గుర్తించుట మూలముననే, యాజ్ఞవల్క్యుని యద్వైతతత్త్వమునకును, సగుణ స్వరూపుఁడగు నీశ్వరుఁడు సృష్టికర్త, ప్రపంచము యథార్థమైనది యున్నగుభావములను జెప్పిన ద్వైతమునకును సామరస్యమునుగూర్చుటకు సాధ్య మగును ఈ భేదనియమముచే శంకరుఁ డనేక క్లిష్టసమస్యలకుఁ బరిష్కారము గాంచెను ఈశోపనిషత్తు నందు, ౩ "బ్రహ్మ, మచలమైనది, మనోవేగమును మించిన వేగము

---

౧) డ్యూసేన్సు సిస్టం ఆఫ్ వేదాంత, పు ౯౫

౨) ముండకోపనిషత్తు ౧, ౪-౫ మైత్రాయణ్యుపనిషత్తు ౬, ౨౨

౩) నైషదోషః ఎరుపాధ్యుపాధి మత్త్వేపవత్తేః॥

గలది'' యను పరస్పర విరోధలక్షణములు చెప్పఁబడెను 'ఇందు వైరుద్ధ్యమేమియు లే'దని శంకరుఁడు చెప్పినాఁడు బ్రహ్మమును నిర్గుణ సగుణరూపములలో నూహించుట కవకాశములున్నవి ౧ బ్రహ్మమును వర్ణించిన నిర్విశేష సవిశేష లక్షణములనుగూర్చి శంకరుఁడిట్లు చెప్పినాఁడు – "రెండుభిన్న దృష్టులకు బ్రహ్మమేకకాలముననే నిర్గుణము సగుణమునై గోచరింపవచ్చును ముక్తపురుషునిదృష్టికి బ్రహ్మము నిర్గుణముగాను సంసారబద్ధుని దృష్టికి సగుణముగా నగుఁగా బ్రహ్మము జగత్కారణ మనియు సర్వజ్ఞుఁ డనియుఁదోఁచును బ్రహ్మము తో నైక్య సిద్ధినిలేక సారూప్యమును బోధించు ద్వివిధోపనిషద్వాక్యములకు శంకరుఁ డతిసులభముగా సమన్వయమును గూర్చెను ప్రాచీనోపనిషత్తులలో మాయావాదము వ్యంగ్య మైనను, నది యుపనిషత్తుల భావమునకు సమ్యక్పరిణతియని చెప్పనొప్పును, ౨ అవిద్యాశబ్దము కఠోపనిషత్తు నందుఁ గలదు' ఇది యిచట సజ్ఞానార్థమున వాడఁబడియున్నది ౩ కాని యీ యవిద్యాశబ్దము శంకరాద్వైతమునఁ బ్రముఖపాత్రత గాంచి నది బ్రహ్మము నిర్విశేష పదార్థమనియు మోక్షమనఁగా బ్రహ్మైక్య మనియుఁ జెప్పు నుపనిషద్వాక్యముల కుచితార్థ వివరణమొనర్చుటలో నితర భాష్యకారులకు విశేషకష్టము సంభవించెను కొన్ని వాక్యము లముఖ్యములని శంకరుఁడు త్రోసిపుచ్చినవియుఁ గలవు ४ కాని మొత్తముమీఁద శంకరు నుపనిషదర్థమే యితరభాష్యకారునికంటె నధిక తృప్తికరమైనది ౫ మనము వేదాంత సూత్రము దీసికొనునప్పు

---

౧) భాం ఉ ౧,౨ బృ ఉ ౪ ౫ ౧

౨) కఠ ఉ [illegible] భాం ఉ [illegible] ౧, ౧, ౦ ప్రశ్న ఉ ౧ బృహ దారణ్యకోప నిష త్ప్రార్థన అసతో మాసద్గమయ తమ సోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ మాయాసిద్ధాంతమును సూచించును

౩) ౨,४,౫ ముండకోపనిషత్తు, ౨, ౧, ౧౦

४) చూ డ్యూసెన్ ది సిస్టంఆఫ్ వేదా [illegible]

౫) థీబో, గపు జాకొబ్ యీ యభిప్రాయము కలిగియున్నారు సర్వోప నిషత్తులలోని యుపదేశము లంతయునొక పరస్పరవైరుద్ధ్యము లేని సమన్వయసిద్ధిగల సిద్ధాంతమునకు సరిపడునని స్థాపించుట దుస్సాధ్యమగు కార్యము కాని యిట్టి కార్య

డీవిషయమంత సులభమైనది గాదు భాష్యములు చూడకున్నచో సూత్రకారు నభిప్రాయములు దుర్గ్రాహ్యములు ఒక గ్రంథముయొక్క అర్థనిర్ణయము చేయుటకు హిందూసంప్రదాయమునను సరించి యారు రకముల పరీక్షలున్నవి (౧) ఉపక్రమము, ఉపసంహారము (౨) అభ్యాసము, (౩) అపూర్వత, (౪) ఫలము, (౫) అర్థవాదము, (౬) ఉపపత్తి వీనిననుసరించి పరిశీలింపఁగాఁ దాను స్థాపించిన యద్వైతమే సూత్రసిద్ధాంతమని శంకరునభిప్రాయము ౧ ఉపనిషదుపదేశసారమే వేదాంతసూత్రమను సంప్రదాయ భావమునకు నిది సరిపోవును పెక్కురు వేదాంతపండితులు, ముఖ్యముగా డాక్టర్ థీబో, సూత్రకారు నభిప్రాయమునకు రామానుజవాదమే సమీపించునని తలఁచిరి ౨

మునకుఁ బూనుకొన్నచో శంకరుఁ తత్త్వమె ఒర్మించుటకు సాధ్యమైన వానిలో శ్రేష్ఠతమ మైనదని చెప్పవచ్చును (శంకరభాష్యమున కుపోద్ఘాతము థీబో) 'శంకరుని తత్త్వము ...ద్ధాం ములయొక్క సహజమును సముచితమునైన నిర్మాణము (గఫ్ ఫిలాసఫీ ఆఫ్ది ఉపనిషత్స్, పు ౮) కలనల్ డాకొబ్ యిట్లు వ్రాసినాఁడు ఉపనిషత్తు లలోని వైరుధ్యము లన్నిటిని విడఁదిసి, సమ్యక్సామరస్య సంబద్ధోపనిషత్మైన యొక తత్త్వముగా ఒర్మించు దుస్తరకార్యమునకుఁ బూనుకొన్నచో శంకరుని తత్త్వముయొక్క ట్టి కర్తవ్యమును సాధించెనని చెప్పవలెను (వేదాంతసూత్రమున కుపోద్ఘాతము)

౧) శం॥ భా॥ ౧ ౧,

౨) ...రాము బ్రహ్మజ్ఞాన భేదమును వారు కల్పించియుండలేదు శంకరునివలె ...రు పరబ్రహ్మము, ఈశ్వరుడు ను భేదమును జెప్పలేదు శంకరునివలె జీవాత్మ పరమాత్మైక్యామును వారు స్థాపించలేదు " (శం॥భా॥ ఉపోద్ఘాతము) ఈతఁడు చూపి ...హేతువుల నిట్లు పేర్కొనవచ్చును (౧) చతుర్థాధ్యాయములోని చివరి మూఁడుభాగములు, ఈశ్వర సాక్షాత్కారసిద్ధి పొందిన వ్యక్తి పునరావృత్తి పాతమైన బ్రహ్మలోక ప్రాప్తినొందు సోపానక్రమమును వర్ణించును మఱియు గ్రంథాంత సూత్రము వారికిఁ బునరావృత్తి లేదని శ్రుతి చెప్పుచున్న దనునదియే ఉపసంహార మగుటచే, వీయవస్థ సృసర్గ త్వరభా॥ మోక్షస్థితియే కాని, శంకరుఁడు తలఁచినట్లు మోక్ష మార్గములో నొక ఘట్టము కాదని తెలియవలెను శంకరుననుసరించి, ౪ ... ... నిర్గుణబ్రహ్మసిద్ధిఁ బొందినవాని యవస్థను వర్ణించును దీనికి సమాధానముగా ...సంహారముకంటె నుపక్రమ ము ...యములో నిశ్చయాత్మకమైనది ఉపక్రమ మెక్కువ విలువగలదని ప్పయ్య దీక్షితుఁ చెప్పినాఁడు కాని యీ సమాధానమే థీబో ...యందు బాదరి, జైమిని బాదరాయణుల భావములు గలిగి ఉపక్రమము,

ప్రతిభారతీయ భాష్యకర్తయుఁ దనదే సూత్రకారు నభిప్రాయమునకు సరియగు ప్రతిబింబమనియు నితరుల భావములన్నియుఁ దద్విరుద్ధము లనియుఁ విశ్వసించును ౧

౧౨—శంకరుఁడు—శాఖాంతరములు

బ్రాహ్మణమతము బౌద్ధమతమును సోదరభావముతోఁ గౌఁగిలించి చంపివేసెనని చెప్పుటలోఁ గొంత సత్యము లేకపోలేదు మెల్లఁగాఁ బెక్కు

బూర్వపక్షమ్ము నుపసంహారమున సిద్ధాంతస్థాపనము జరుగునని చెప్పినదానికి ఖండన మగును (౨) ౧ ౧, ౨ లోఁ జెప్పఁబడిన బ్రహ్మనిర్వచన మితర నిర్వచనముగాఁ దీసికొనుటకు వీలులేదు "శాశ్వతమగు నిశ్శ్రేయసము నొసఁగఁజాలు పరబ్రహ్మ నిర్వచనముతో సూత్రమారంభించెననియు, నుపసంహారములో నట్టి గుణబ్రహ్మమే వర్ణింపఁ బడెననియు నట్టి బ్రహ్మవేత్తలకు నిత్యమోక్షసిద్ధి కవకాశములేదని చెప్పఁబడెననియుఁ దలఁచుట సమంజసముకాదు" దీని కద్వైతులు చెప్పు సమాధాన మేమనఁగా, బ్రహ్మ స్వస్వరూపములో ననిర్దేశుఁడు నగ్రాహ్యుఁడు నైనను మనము వ్యావహారికముగాఁ గొంత నిర్వచనము చేయవలసియున్నది అందుచేఁ గొన్ని విశేషణములను గొన్ని లక్షణములను జెప్పి, యితరవస్తువులు కవి లేవని చూపి, బ్రహ్మపై లక్ష్యమును నిలుపుటకు సహాయభూతులైరి ఈ లక్షణములు సచ్చిదానందాది స్వరూపలక్షణములు, సృష్టికర్తృత్వాది తటస్థలక్షణములునై యున్నవి ద్వితీయసూత్రములోని నిర్వచనము బ్రహ్మజ్ఞానమున కుపయోగించును ( ) శంకరుఁడు చెప్పిన మాయాసిద్ధాంతము సూత్రములలో లేదను వాదమున కీ సూచికలో సమాధానము చెప్పుట కతిక్లిష్టమైనదగుటచే సాధ్యముకాదు కాని శంకరుని ప్రపంచభావము సూత్రోపదేశాను గుణమైనదని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును మాయాసిద్ధాంత ప్రయోగఫలితమే జీవాత్మపరమాత్మైక్య సిద్ధాంతము బాదరాయణ మతమును శంకరుఁడు క్రమముగా బ్రకటించెనా యను విషయమును నిర్ధారణగాఁ జెప్పఁజాలము చూ థీబో॥ శం॥ భా॥ ఉపోద్ఘాతము జాకొబి, వేదాంతసారము ఉపోద్ఘాతము సుందరరామన్ వేదాంతసారము ఉపోద్ఘాతము ఆప్టే మాయావాదము లింగేశమహాభగవతుని వ్యాసము ఇండియన్ ఫిలాసాఫికల్ రివ్యూ వాల్యుము ४ బాదరాయణ శంకరులకుఁ జాలభేదములున్నవని డ్యూసెన్ చెప్పినాఁడు డ్యూసెస్ సిస్టం ఆఫ్ వేదాంతము॥ పు ३౧౮

౧) పోల్చు భాస్కరభాష్యము॥ ౨ సూత్రభావములఁ గొంచివేసి, స్వీయభావము లను బ్రతిపాదించిన భాష్యకారులు పెక్కురు గలరు ఇంతనట్టి భాష్యకారులు పెక్కురుదయింపఁ గలరు

> సూత్రాభిప్రాయసంవృత్యా స్వాభిప్రాయప్రకాశనాత్,
> వ్యాఖ్యాతం యై రిదం శాస్త్రం వ్యాఖ్యేయం తన్నివృత్తయే

బౌద్ధపద్ధతులను జీర్ణించుకొని, యాగపశువధను ఖండించి, బుద్ధునొక విష్ణ్వవతారముగ నంగీకరించి, బ్రాహ్మణమతము బౌద్ధమతములోని యుత్తమభావములను స్వాధీన మొనర్చుకొనెను అది బౌద్ధములోని తాత్కాలికస్వరూప లక్షణము అదృశ్యములైనను, బౌద్ధమతము, కొంత వరకు శంకరునివలన, జాతీయజీవితములో జీవచ్ఛక్తియై ప్రసరించెను విజ్ఞానసీమలో బౌద్ధమతముకల్పించిన వాతావరణము నెట్టి బుద్ధిమంతుఁడును దాఁటి పోలేకపోయెను, ఈ వాతావరణము శంకరుని మనః ప్రవృత్తినిగూడ నెక్కువగా స్వవశ మొనర్చుకొనెను శంకరుని ప్రతిస్పర్ధులాతఁడు ప్రచ్ఛన్నబౌద్ధుడనియు నాతని మాయావాదము ప్రచ్ఛన్నబౌద్ధమతమనియు వాకొనిరి పద్మపురాణమున నీశ్వరుఁడు పార్వతితో నిట్లు చెప్పెను "మాయావాదమొక మృషాసిద్ధాంతము, ప్రచ్ఛన్న బౌద్ధతత్త్వము, కలియుగములో నేనే స్వయముగా నొక బ్రాహ్మణ రూపమున నీతత్త్వమును బోధించితిని" ౧ రామానుజుని గురువుగురువైన యామునాచార్యుఁ డీభావమునే చెప్పెను రామానుజుఁడట్టిభావమునే పునరుద్ఘాటించినాఁడు సాంఖ్యతత్త్వమును విమర్శించుచు విజ్ఞానభిక్షువిట్లు చెప్పినాఁడు "కేవలము మనయజ్ఞానమే మన బంధకారణమని చెప్పువాక్యము బ్రహ్మసూత్రములలో నొక్కటియును లేదు తాము వేదాంతులమని చెప్పుకొనువారు ప్రవచించిన విచిత్రమైన మాయాసిద్ధాంతము బౌద్ధుల విజ్ఞానవాదరూపములలో నొకటియే ఈ సిద్ధాంతము వేదాంతభాగము కాదు" ౨ శంకరుఁడు మాయావాదము శ్రుతిసిద్ధమని స్థాపించినవెంటనే, తత్ప్రతిస్పర్ధులది బౌద్ధసిద్ధాంత పునఃకల్పనమేయనియు వేదోక్తముకాదనియు వాదించిరని

---

౧) మాయావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధమేవచ। మయైవ కథితందేవి, కలౌ బ్రాహ్మణరూపిణా॥ (౧, ౨౫) మఱియుఁ జూడు, స ద సంగ్రహం

౨) తన సిద్ధిత్రయమునందు, యామునాచార్యుఁడు బౌద్ధులకు నద్వైతులకుఁ గూడ జ్ఞాతృజ్ఞానజ్ఞేయ భేదము మిథ్యయని చెప్పెను ఈ భేదములకు మాయయే కారణమని అద్వైతులును, బుద్ధియే కారణమని విజ్ఞానవాదులు చెప్పుదురు (జె,అర్,ఎ,యస్,

స్పష్టము పద్మపురాణమందలి శివుని తుదిమాట లిట్లున్నవి. "ఉత్కృష్ట మైన మాయాసిద్ధాంతము వేదప్రసిద్ధముకాదు కాని యందు వేదము లందలి సత్యాంశము లున్నవి "౧ ఈ వివిధభావములవలనఁ దెలియు నదేమన శంకరుఁడు బౌద్ధతత్త్వములోని కొన్ని యంశములను, మాయా వాదమును, మరనిర్మాణములను స్వీకరించి తనమతములోఁ జేర్చు కొనెను విజ్ఞానముయొక్క అవిచ్ఛిన్నతను సంరక్షించునిమిత్తము పరస్పరవిరుద్ధభావములను శంకరుఁడు సమన్వయింపఁ బూనుకొనెనని కొందరుచెప్పినారు ఇది శంకరుని విశ్వవిశాలబుద్ధికి లేక యాతని పూజ్యమగు పరభావ సహనశీలమునకుఁ దార్కాణమే యైనను నాతని నిర్దుష్ట హేతువాదసిద్ధికిఁ గొంతలోపము నాపాదించి తీరును అట్టి లోపమును గప్పిపుచ్చుటకే యాతని మాయావాద ముపకరించె ననియుఁ జెప్పవచ్చును ఏది యెట్లున్నను, బౌద్ధతత్త్వముతో సం బంధములేకుండ నుపనిషత్తులనుండియు వేదాంతసూత్రములనుండియు శంకరుఁడు తన తత్త్వమునంతను వినిర్మించెనని చెప్పుటకు సంశయింప నవసరములేదు ౨ బౌద్ధమతము వేదవిరుద్ధమతమని నేఁడు ప్రచార ములోనున్న భావమునకు భారతీయ మతచరిత్ర కపార్థకల్పనమే ముఖ్య కారణము బుద్ధుఁ డుపనిషత్తులలోని కొన్ని భావములను బెంపొం దించెనని బౌద్ధతత్త్వమును జర్చించిన సందర్భములో మేము పెక్కు సారులు వచించియుంటిమి విష్ణ్వవతారములలో నొకనిఁగా బుద్ధునిఁ జేర్చుటలోని యర్థమేమన నాతఁడు వేదధర్మసంరక్షణార్థ మవతరించెను గాని తన్నాశమునకుఁగాదు బౌద్ధమతమునకు నద్వైతవేదాంతమునకుఁ గొన్ని సామ్యము లున్నవి, ఇందాశ్చర్యములేదు, ఏలన రెంటికి మూలాధారము ఉపనిషత్తులేయై యున్నవి

---

౧) వేదార్థవన్మహాశాస్త్రం మాయావాద మవైదికమ్

౨) వ్యతిరేకభావ పరీక్షయందుఁ బెక్కు రద్వైతమతచరులు మాధ్యమికుల వాదపద్ధతులనే యుపయోగించినారు ఇతర తత్త్వశాఖలను విమర్శించుటకు, మన కే భావ ము నవసరము లేదనియు మాధ్యమిక తర్కవాదము నుపయోగించవచ్చుననియు శ్రీహర్షుఁడు చెప్పినాడు వితండాకథాం ఖండనానాం వక్తవ్యతా [illegible] ఇతర సిద్ధాంత ఖండనమందు మధుసూదనసరస్వతి వాదప్రజ్ఞ విలక్షణ రీతుల నుపయోగించెను

ఈ విషయమును శంకరుఁడు నిస్సంశయముగా నెఱుఁగును, బుద్ధుఁడంతగా నెఱిఁగినట్లు తోఁచదు బౌద్ధుల భావస్వాతంత్ర్యప్రేమ శంకరున కున్నది, కాని శంకరునకు సంప్రదాయ మతాచరమును గలదు తాత్త్వికముగా నే యుద్యమమును నాస్తికభావము నాధారముచేసి కొని పెంపొందఁ జాలదని శంకరుఁ డెఱిఁగి, శ్రుతిపై నాధారపడి బ్రహ్మాస్తిత్వమును బ్రకటించెను బౌద్ధుల క్షణికవాదము మాయాసిద్ధాంతము వంటిదే వ్యవహారజగత్తున్నదనియు లేదనియు శంకరుఁడు పలికినాఁడు భావాభావాత్మక వాదముల నన్నిటిని బుద్ధుఁడు నిరసించి పరిణామ మొక్కటే నిజమని చెప్పినాఁడు ౧ శంకరుఁడు పారమార్థిక వ్యావహారిక సత్యముల నంగీకరించెను ఈ భేదము బౌద్ధుల పరమార్థసంవృతి భేదమునకు సరిపోవును ౨ పూర్వ బౌద్ధము దృక్పథములో భావాత్మకమైనది, ప్రత్యక్షవిషయములనే యది స్వీకరించెను దృశ్యప్రపంచము వెనుక నేమియును లేదని కొందరు ప్రాచీనబౌద్ధులును సూచించిరి అసంతృప్తికరమైన దృశ్యపరంపరకు మూలాధారమై, కూటస్థమగు నొక పరమసత్యమున్న దనియు దానివలననే సర్వవస్తుదృశ్యములకు విలువ గలుగుచున్న దనియు శంకరుఁ డొక హిందువుగాఁ బ్రవచించినాఁడు కాని శంకరుని మోక్షభావమునకు బౌద్ధుల నిర్వాణము సరిపోవును ౩ పూర్వబౌద్ధమతమునకు బ్రహ్మను జేర్చినచో నద్వైతవేదాంతము సిద్ధించును బౌద్ధవిజ్ఞాన విశిష్టతను, లోపములను శంకరుఁడు సమగ్రముగా గ్రహించినాఁడు బౌద్ధశాఖల నాతఁడు ఖండించిన పద్ధతులతో మన మంగీకరించలేకున్నచో దానికిఁ గారణ మాతఁడు బుద్ధుని యుపదేశములకుఁ గాక, నాఁడు ప్రచారములోనున్న బౌద్ధభావముల కాతఁడు సమాధానము చెప్పవలసివచ్చె ననుమాట మఱవరాదు

---

౧) సంయుత్తనికాయం॥ ౨౨ కాం, ౧౬

౨) దే్వ సత్యే సముపాశ్రిత్య బుద్ధానాం ధర్మదేశనా,
లోకే సంవృత్తి సత్యంచ, సత్యంచ పరమార్థతః

శ్లో॥ వార్తికముపై న్యాయరత్నాకరమును చూడుడు నిరాలంబనవాదము

౩) వాసనాత్యంతవిరామః జీవబ్రహ్మైక్యజ్ఞానసిద్ధిః (సోఽహం లేక అహం బ్రహ్మాస్మి, మాధ్యమికుల శూన్యతైవాఽహం అనుదానికి సరిపడును ఇందాకే సత్యముయొక్క భిన్నార్థము లుక్తములు

ఒక తత్త్వముయొక్క స్థాన మది లోపమున కొసఁగు విశిష్టభావ సంపదపైననే కాక, యది యే భావములను ఖండించెనో దానిపైఁ గూడ నాధారపడి యుండును. మండనమిశ్రుని తోడి వాదమువలన శంకరుఁడు కేవల కర్మకాండకు వ్యతిరేకి యని తోఁచుచున్నది. బ్రహ్మజ్ఞానమే మానవుఁడు ముఖ్యముగా నార్జింపవలసినదని యాతఁడు వక్కాణించెను. కేవల కర్మమతము శుష్కాచారమగు నని యాతఁడు భీతి నొందినాఁడు. శుష్కాచార వాదులను జీసస్‌ను, విధి దాస్యమును పౌల్‌ను ఖండించినట్లే, కేవల కర్మనిష్ఠ జీవితపరమలక్ష్యము కాదనియు నొకప్పు డది తల్లక్ష్యమునకు దారుణశత్రు వనియు శంకరుఁడు తలఁచినాఁడు. వేదధర్మము పూర్తిగా నిరర్థకమని యాతఁడు నిరసింపలేదు. నిజముగా బ్రహ్మజ్ఞానసిద్ధిఁ బొందిన తత్త్వవేత్తలే వైదికవిధి నిషేధముల నతిక్రమించి ప్రవర్తింపఁగల రనియు, మిగిలిన వా రందరు నైహికాముష్మిక సుఖాపేక్ష విడిచి, వేదాంత విజ్ఞానార్హతను గడించుట కవసర మగు చిత్తపరిమితిని సంపాదించు నిమిత్తము వేదోక్త విధివిధానానుష్ఠాన మొనర్చు టవసర మనియు నాతఁడు ప్రవచించెను. వైదిక కర్మనిష్ఠవలన నాత్మోన్ముఖత లభించి, తన్మూలమున మానవజాతియొక్క శాశ్వతలక్ష్యమును సంప్రాప్తించును.

శంకరు ననుసరించి, పూర్వోత్తర మీమాంసా విషయలక్ష్యములు భిన్నములు. పూర్వమీమాంస, మానవ ధర్మ జిజ్ఞాస యొనర్చి, యిహలోకమున మన ప్రవర్తనపై నాధారపడి లభించుపరలోకమును మనదృష్టి యెదుటఁ బెట్టును, దానివలన సంభవించు నుత్తమశ్రేయము కూడ నిత్య మైనది గాదు. కాని వేదాంతము సత్యసాక్షాత్కార సిద్ధిదము. వేదాంతలక్ష్య మైహికాముష్మికాభ్యుదయము కాదు, పునర్జన్మరాహిత్య స్వరూపమగు నిశ్శ్రేయసము. ఇది మన కుత్తరలోక సుఖప్రాప్తిపై దృష్టియున్నంతకాలము లభింపదు. మన కర్మలతో నిమిత్తములేకుండ నిత్యసిద్ధమై ప్రకాశించు సత్యస్వరూప జిజ్ఞాసయే బ్రహ్మజిజ్ఞాసయై యున్నది.[1]

---

1) కాని సాధారణముగా ధర్మజిజ్ఞాస మనన్సును బ్రహ్మజిజ్ఞాస కనుకూల మొనర్చును. సూటిగా బ్రహ్మజిజ్ఞాసచేయ సమర్థుడగు నాతఁడు పూర్వజన్మలోఁ గర్మసిద్ధుఁడై యుండవలెను.

సామాన్యముగా శంకరుఁడు శాఖాంతరుల తత్త్వములనే ఖండిం చును గాని వారి మతభావములను గాదు. భాగవత తత్త్వవిషయ ములో భాగవత మతము శ్రుతిస్మృతులపై నాధారపడినదే యని యంగీక రించును గాని, జీవాత్మ లన్నియు నీశ్వరుని వలనఁ బుట్టిన వను భావము నాతఁడు గర్హించును ౨. జీవ బంధమోక్ష కారణభూతుఁడగు నీశ్వరు నాధిపత్యము నాతఁ డంగీకరించును. అవిద్యారంగమునకుఁ జెందిన తార్కికాన్వేషణముల కతీతమైన బ్రహ్మజ్ఞాన మెట్లు మానవహృదయమున నుదయించు నను క్లిష్టసమస్యా పరిష్కారము నిమిత్తము శంకరుఁ డీశ్వరసంకల్పము కారణ మని చెప్పెను ౧.

---

౨) వాసుదేవుఁ డాత్మయనో ఒహంకరణముగా వ్యాపము పొందునని భాగవతులు చెప్పుదురు. ఆత్మ యీశ్వరునుండి జన్మించినచో దానికి నాశనము నుండును. అందుచే మోక్షమున కవకాశములేదు. ఆత్మ యీశ్వరునుండివలెనే, మనస్సాత్మనుండియు, నంతఃకరణము మనస్సునుండియు జనించెనని భాగవతులు భావింతురు. ఇది దురూహ్యమని శంకరుఁడు వాదించును. ఏలన నిది యనుభవవిషయము కాదు. వ్యవసాయము చేయువాఁడు తన పనిముట్లను తనలోనుండి యుత్పత్తి చేయఁజాలనట్లే, ఆత్మ తనయుపకరణములను దనలోనుండి యుత్పత్తిచేసికొనఁజాలదు. వాసుదేవాది చతుష్టయమును సమానలక్షణశక్తులు గలిగియున్నచో నవు దన్నియు నొకటే యని చెప్పవచ్చును. వాసుదేవునినుండి యంతఃకరణము వఱకు నొక దానినుండి యొకటి క్రమముగా జనించుచో నవ్వాటి కార్యము లన్నిటికి ననిత్యత్వదోషము వచ్చును, లేక యీ నాలుగును నిత్యములైనచో, వాసుదేవుఁ డాత్మ నేల సృజించెను. ఆత్మయే వాసుదేవుని సృజించెనని యేల చెప్పరాదను ప్రశ్న బయలుదేరును. ఒకే సత్పదార్థము నాలుగు రూపములలో వ్యక్త మగుచున్న దన్నచో బ్రహ్మ నాలుగు రూపములలోనె కాక, అనంతరూపములలో వ్యక్త మగుచున్నదని అద్వైతి బదులు చెప్పును. (శం॥ భా॥ ౨, ౨ ౪౨-౪౪)

౧) "అజ్ఞానావస్థలో నున్నా జీవాత్మ, యింద్రియాద్యవయవ సముచ్చయరూపమైన దేహమునుండి యాత్మ భిన్నమైనదని గుర్తింపలేదు. అవిద్యాంధకార మగ్నమైన దగుటచేఁ జూపు లేనిది. సర్వకర్మాధ్యక్షుఁడు సర్వజీవాంతర్వర్తియునగు పరమాత్మ నుండి, కర్తృత్వ భోక్తృత్వ రూపమగు సంసారము జనించెను. పరమేశ్వరానుగ్రహము వలననే జ్ఞానము గలిగి తన్మూలమున మోక్షము సిద్ధించును. మఱియు జీవేశ్వరైక్యత్వము గుప్తమైయున్నను 'సముచితౌషధసేవవలన నంధత్వము నశించి, క్రమముగా దృష్టి సంభవించునట్లే. యీశ్వరధ్యాన తత్పరుఁడగువాని కీశ్వరు కటాక్షముచే జీవేశ్వరైక్య జ్ఞాన ముదయించునుగాని, సహజముగానే జీవుకి నట్టిజ్ఞానము లభింపదు. ఏలన బంధ

పరస్పర సమన్వయ శూన్యములైన సాంఖ్యతత్త్వజ్ఞుల భావము లను, అతివ్యావహారికములగు న్యాయవైశేషికభావములను శంకరుఁడు ఖండించినాఁడు అతఁడు నైయాయికుల వ్యావహారికపద్ధతిని విడనాడి, దానిస్థానమున బౌద్ధతత్త్వజ్ఞులతోఁ దుల్యమైన తీవ్రనిశిత తార్కిక విమర్శా పద్ధతిని బోషించినాఁడు

౧౩ – ఆత్మ

మన వ్యావహారికానుభవమున కంతర్గతమైన సత్యమును బరిశోధించునదే అధ్యాత్మవిద్య, చేతనుని వ్యాపారములను బరికించి, వాని పరిగణనమే దానిపనిగాదు, సత్యస్వరూపమును గూర్చి మన యను భవాంశము లేమిసూచించునో యనునది నిర్ణయించుటే దానికర్తవ్యము భౌతిక మనస్తత్త్వాంశములను శంకరుఁడు విమర్శింపఁడు, వీని కాధార భూతమగు సత్యమెట్టిదని మాత్రమే ప్రశ్న, ఈప్రశ్నమున కాతఁడు బాహ్యమునుండియు నాభ్యంతరమునుండియుఁ గూడ సమాధానము నరయ యత్నించును, చివరకు రెంటికి భేదము లేదని వ్యక్తమగును వేదాంతసూత్రభాష్యమున కుపోద్ఘాతములో నాతఁడు మన సర్వాను భవములకు మూలాధారమగు సదేమైన నున్నదాయని ప్రశ్నించి, యట్టి లక్షణము గలదని చెప్పఁబడిన సర్వానుభవాంశముల యర్థములను బరిశీలించును మన యింద్రియములు మనలను మోసగింప వచ్చును మన స్మృతి భ్రాంతియే కావచ్చును భూతభవిష్యత్తు లూహామాత్రములు గావచ్చును జగద్వస్తురూపము లన్నియు మనఃకల్పితములై, మన జీవితమంతయు మిథ్యకానోపును జాగ్రదవస్థానుభవము లన్నియు స్వప్నప్రపంచానుభవతుల్యము లన్నచోఁ గాదనుట కాధారములు లేవు, స్వప్నప్రపంచమందును మన మనేక దృశ్యములఁ జూచి, నీడలతో నాటలాడి, భూతములతోఁ గొట్లాడి, మెలఁకువ వచ్చిన వెనుక గూడ మన స్వప్నగాథావిహారములను స్మరించుచున్నాము స్వప్నములు నిజ మైనచో మనము నిజము అని తలఁచినవి స్వప్నములు గావచ్చును

మోక్షము లీశ్వరేచ్ఛాధీనములై యున్నవి దైవత్వమును బట్టించని జీవికి బంధవిచ్ఛేదమును సంభవించదు (డ్యూసేన్ సిస్టం అఫ్ వేదాంత॥ పు ౪౫౭–౪౫౮)

సర్వజ్ఞాన విషయములు మన నమ్మకముపై నాధారపడుటచే సంశయా స్పదములు, కాని వీనికన్నిటికతీతమగునదేదో మన యనుభవములో నింకను మిగిలియున్నట్లు తోఁచును మన యనుభవములో బాహ్య జగత్తు వలన ఒనరించునది కాక, దానిని నిర్మించి నడపించు నదేదో యున్నట్లు స్ఫురించినయెడల, ఇంద్రియ గోచరప్రపంచమును గూర్చిన మన జ్ఞానమునందే, యింద్రియముల కందని సత్యమేదో తొంగిచూచు చున్నట్లు మనకు గోచరించునెడల నట్టియతీతశక్తిమనలో గర్భితమై యున్నదని మనము నిస్సంకోచముగాఁ బ్రకటింప వలసియున్నది మన యం దాత్మాస్తిత్వభావము మనకుఁబ్రత్యక్షానుభవ మగుటచే సంశ యావస్థ కిదియే యవధియై యున్నది ప్రతివ్యక్తియుఁ దన యాత్మా స్తిత్వమును స్వీయానుభవములో నిత్యమును గాంచుచునేయున్నాఁడు, అందుచే 'నేనులే' నని యెవ్వఁడునుదలఁపఁజాలఁడు ౧ డేకార్టే వలెనే శంకరుఁడును, నితరవస్తువులనుగూర్చిన సందేహములతో సంబంధము లేకుండ నిత్యానుభవ సిద్ధమగు నాత్మాస్తిత్వ సత్యము నిలిచియున్నదని నిశ్చయించినాఁడు ౨ ఆత్మాస్తిత్వము నెఱుఁగకున్నచోఁ బ్రతివ్యక్తియు 'నేనులే'నని చెప్పవలసివచ్చును గాని యట్లు జరుగుటలేదు ఆత్మ, చైతన్యప్రవాహమునకు, సత్యానృతములకు, సదసత్తులకుఁ బూర్వ మున్నది ఆత్మానుభవముపై సర్వజ్ఞానప్రమాణములు నిలిచియుండుట చేతను, నట్టి యాత్మానుభవము స్వతస్సిద్ధమగుట వలనను, నాత్మాస్తిత్వ మును వేరుగా ఋజువుచేయ నవసరములేదు" "బుద్ధికి, దాని ప్రవృ త్తికిని మూలాధారమై చిత్స్వరూపమునను న్న యాత్మ, వానికన్నిఁటికిని భిన్నమై, స్వతఃప్రకాశకమై వెలయుచున్నది బుద్ధ్యాదులన్నియు నాత్మ కుపకరణములై వర్తించును "౩ ప్రతిలక్షణమును బ్రవృత్తియు, స్థూలదేహమును నాంతరంగిక ప్రాణశక్తియు, నింద్రియములు నంతః కరణమును, "అహం" కారమును "ఆత్మ" సంబంధులై ఆత్మపై

౧) సర్వోహి ఆత్మాస్తిత్వం ప్రత్యేతినవాఽహమస్మీతి॥ (శం॥ భా॥ ౧,౧,౧)

౨) పోల్చు డేకార్టే డిస్కోర్సు అన్డ్ మెథడ్

౩) మహేశ్వరవార్తికము పు ౭౮౫, ౫౪౯, ౭౫౧-౭౫౭

(మఱియుఁజూడు శం॥ భా॥ ౨,౩,౬; ౧,౩,౨౨)

నాధారపడియున్నవి ఇవన్నియు వానికతీతమగు నొకప్రయోజన సిద్ధి కుద్దేశింపఁబడినవి, వీనికన్నిఁటికిఁ గూటస్థమై యొకయాధారమున్నది, ఆత్మను సంశయించుటకు వీలులేదు, ఏలన నాత్మాస్తిత్వ మసత్యమను వాని స్వరూపమే యది "౧ బుద్ధిప్రవృత్తి యాపమగు విజ్ఞానమనాత్మ ప్రపంచమునకుఁ జెందినదగుటచే విజ్ఞానమువలన నాత్మనెఱుఁగుట దుస్సాధ్యమని శంకరుఁడు వాదించును మన తార్కిక గ్రాహకశక్తులనన్నిఁటిని నిద్రపుచ్చి, యాత్మను గ్రహింతమన్నచో నట్టిజ్ఞానము మనము కోరు నట్టిది కాకుండును కాని, యాత్మనుండి మనభావము విడివడఁజాల దేలన, నాత్మసంబంధశూన్యములగు విజ్ఞానానుభవములు లేవు ఆత్మ మన జ్ఞానావరణమును దాటిపోయినను, నది పూర్తిగా దాటిపోఁజాలదు ఆత్మభావమున కాత్మయేవిషయము, ౨, ఆత్మ సద్యఃప్రకాశకమగుట చేతనే విదితమగుచున్నది, ౩. అది ప్రమాణములచేఁ బ్రకాశింపదు, ఏలన సర్వప్రమాణాధార మాత్మయే, మఱియునది సర్వప్రమాణము లకుఁ బూర్వమే యున్నది ౪ తార్కికముగా నాత్మయొక సాధ్య వస్తువు, అందుచే దాని యస్తిత్వమును మన మంగీకరించవలెను, ౫

శంకరుఁడు నిజమగు నాత్మకును, విషయప్రపంచమునకును భేద మును జెప్పును ద్రష్టయు దృశ్యమును వెలుతురు చీఁకటివలె వ్యతిరేక ములని యాతని నిశ్చయము అందుచే నిజముగా ద్రష్టయైనచో దృశ్య మెన్నటికిని గాఁజాలదు తాత్త్వికముగా స్వయంస్థితిగల వస్తువునకు

---

౧) య ఏవహి నిరాకర్తా తదేవ తస్య స్వరూపమ్॥ (శం॥భా॥ ౨,౩,౭)

౨) అస్మత్ప్రత్యయవిషయము పోల్చు కేన ఉపనిషత్తు ౨ ప్రతిబోధ విదితమ్॥

౩) అపరోక్షత్వాచ్చ, ప్రత్యగాత్మప్రసిద్ధేః॥ (శం॥భా॥ ౧,౧,౧)

౪) ఆత్మాతు ప్రమాణాది వ్యవహారాశ్రయత్వాత్ ప్రాగేవ ప్రమాణాది వ్యవహారాత్ సిద్ధ్యతి॥ (శం॥భా॥ ౨,౩,౭ శం॥ భా॥ గీ॥ ౧౮,౫౦

౫) శంకరుఁడిట్లు చెప్పెను. పరమాత్మ, అహం ప్రత్యయ విషయ రూపమగు కర్తనుండి వేరై, సర్వసాక్షియై సర్వములో సమానమై ఏకమై, అద్వితీయమైనదగుటచే వేదమువలనఁగాని తర్కమువలనఁగాని తెలియఁబడదు పరమాత్మయనఁగా సర్వమున కాత్మ యగుటచే దాని నెవఁడును లేదనఁజాలఁడు. వేదమువాని స్వరూపమే పరమాత్మ" (౧,౧,౪)

నిత్యతావిచ్ఛిన్నతా సంపూర్ణతాలక్షణము లుండును. ఏది నిజముగా ద్రష్టయో యది స్వతంస్స్థితి స్వప్రకాశములు గలదై యుండును ౧. అందుచే నాత్మాస్తిత్వప్రకటనము వలన శాశ్వత బ్రహ్మాస్తిత్వసత్యమును స్థాపితమగును. ఆత్మాచ బ్రహ్మ, ౨ బ్రహ్మాస్తిత్వసత్యమునకు బ్రహ్మ సర్వజీవములాలాధార మగుటయే ప్రమాణము ౩.

ఆత్మాస్తిత్వము సువిదితమైనను, నదియెట్టిదో, అనంతమో, సాంతమో, చిద్రూపమో, ఆనందమో, ఏకమో, తత్తుల్యములగు ననేకములలో నొకటియో, సాక్షిమాత్రమో, భోక్తయో, రెండునుగాదో మన మెఱుఁగము. ఆత్మస్వరూపమును గూర్చి పరస్పర విరుద్ధాభిప్రాయము లున్నకారణముచే శంకరుఁడాత్మ విదితము నవిదితము కూడనని చెప్పెను. 'నేను'ను 'నేను కాని దాని'నుండి వేరుచేయవలెను. నేను కాని దానిలో బాహ్య జగత్తు, దేహము, నింద్రియములే కాక జ్ఞానోపకరణ సముచ్చయ మంతయుఁ జేరును. మనము వాడుకలో మానసికావస్థలన్నియుఁ గర్తృకములనియు భౌతికావస్థలన్నియు విషయములనియుఁ జెప్పుచున్నాము. కాని తాత్త్వికదృష్టిలో మానసిక భౌతికావస్థలు రెండును విషయ ప్రపంచములోనివే ౪. నాస్తికులాత్మ యనఁగా దేహ మనియో,

---

౧) చూ హెగెల్ ఈస్థటిక్స్ ౩ టి ౧ అ

౨) శం॥ భా॥ ౧, ౧

౩) సర్వస్యాత్మత్వాచ్చ బ్రహ్మాస్తిత్వప్రసిద్ధిః॥

౪) తన భార్యకుఁ గాని పుత్రునికిఁగాని అస్వస్థతగా నున్నప్పుడు "నాకు స్వస్థత లేదు" చెప్పుట కభ్యాసమై, తనకు బాహ్యములైనవాని లక్షణములను దానే యారోపించుకొను రీతినే, మనుజుఁడు దేహగుణములు తనవని యారోపించుకొని, 'నేను పుష్టిగా నున్నాను, నీరసముగా నున్నాను. నాది తెల్లనిరంగు. నేను నిలఁబడితిని, పోవుచుంటిని, గంతులిడుచుంటిని' అని చెప్పుచుండును. అట్లే యింద్రియ లక్షణముల నారోపించుకొని 'నేను మూగవానిని, కుంటివాఁడను, చెవిటిని, గ్రుడ్డిని' యిట్లు, నట్లే యంతఃకరణ లక్షణముల నారోపించుకొని, కామకాంక్షాసంశయ నిశ్చయాదికములను బొందుచున్నాఁడు. అదే విధముగా, నహంప్రత్యయము సర్వలక్షణప్రవృత్తి సాక్షిస్వరూపమగు నాత్మ కారోపించి ప్రవర్తించును (శం॥ భా॥ ౧, ౧, ౧) చూ॥ డ్యూసేన్స్ సిస్టం ఆఫ్ వేదాంత పు ౫౫ ఆత్మబోధ పు ౧౫, సనిసా సంగ్రహము ౧౨ అ

యింద్రియము లనియో చెప్పుదురు కాని చేతనత్వము జడపదార్థము భిన్నవర్గములకుఁ జెందిన వగుటచే నందొకటి రెండవది కాఁజాలదు ఆత్మ యింద్రియము లనియుఁ జెప్పవలనుపడదు ఏలన నప్పుడెన్ని యింద్రియములున్నవో ఆత్మలన్ని యుండవలసి వచ్చుటచే నేకవ్యక్తిత్వ మొక క్లిష్టసమస్యయగును మఱియు భిన్నేంద్రియము లాత్మయైనచో దర్శన శ్రవణస్పర్శాదిక మేకకాలముననే జరుగవలెను యోగాచార సిద్ధాంతము ననుసరించి, అనిత్యమగు మానసిక దశాపరంపరయే౧ యాత్మయనిచెప్పఁ బడెను కాని యీ సిద్ధాంతమును నమ్మినచో స్మృతి ప్రత్యభిజ్ఞల కవకాశ ముండదు నిత్యమగు నాత్మయనునదే లేదను శూన్యవాద మాత్మాస్తిత్వము సంశయింపరాదను శంకరుని తత్త్వములోని ప్రథమ సూత్రము నకే వ్యతిరేకమగును మనము ప్రపంచమంతయు శూన్యమని చెప్పినను నీ శూన్యమును గుర్తించు నాతఁడు లేఁడనఁ జాలము ౨ సుషుప్త్యవస్థ లోఁగూడ నాత్మ యున్నది, మనము మేల్కాంచినపుడు స్వప్నములచే నబాధితమైన సుఖనిద్ర ననుభవించితిమని స్మరణ కలుగుచున్నది ఇది స్మృతి

౧౫౯౬-౧౬౫౦ రెనె దేకార్టే మానవదేహమని పిలువఁబడు సంధానయవ సముచ్చయము నేను కాదు ఈయవయవము లన్నిఁటిలో వ్యాపించియున్న, సూక్ష్మవాయువు కాని, ప్రాణముకాని, యింక ననేక నామములతోఁ జెప్పఁబడు నూపిరికాని నేనుకాదు ఇవన్నియు లేకున్నను నేనుందునని నాకు విశ్వాసము గలదు (మెడిటేషన్సు పు ౨) మఱియుఁజూడు ఛాందోగ్యోపనిషత్తు ౮ - ౧౨ - ౪, ౫ మా దూత్యు మనోవికారములు, విషయములు కారణమును నిరూపింపఁ జాలవు మన దృష్టిని మనము చేసిన ప్రవృత్తి పరంపరనుండి, చేతనుని చైతన్యముపైఁ గేంద్రీకరించవలెనని చెప్పి క్యాంటు తత్త్వవేత్త తాత్త్విక తర్కసిద్ధాంతము కు మూలసద్జ్ఞాన ధ మును జేకూర్చి నాఁడు కాని తాను ప్రతిపాదించిన సిద్ధాంతములో నిమిడియున్న విశేషార్థముల నాతఁడు పూర్తిగా గుర్తింపఁ జాలకపోయెను విశ్వైక చైతన్య మొకటి యుండునని యాతఁ డూహింపలేకపోయెను చేతనా చేతనములకుఁ జేతనములలో జ్ఞానజీవులకు నజ్ఞాన జీవులకు భేదములున్నవని యాతఁడు గుర్తించెను గాని, యీ నానాత్వమునకు మూలకారణ మగు చైతన్యమునకుఁ గూడ ననేకత్వ మున్నదని యాతఁ డపితర్కముగా నిశ్చయించు టలోఁ బొరపడినాఁడు

౧) క్షణికవిజ్ఞానాధారము

౨) శూన్యస్యాపి స్వసాక్షిత్వాత్

వలన సాధ్యమగుచున్నది స్మృతి మానసికావస్థాదర్శనమే కావున, నిద్రాసౌఖ్యము, నన్యవస్తురాహిత్యము నిద్ర కాలములో మానసిక విషయములై యుండవలెను నిద్రాకాలమున నశాంతికారణములు లేకుండుటచే నిద్రాపూర్వమానసికావస్థాస్మరణము వలనను నిద్రానంతర స్థితి దర్శనము వలనను జ్ఞానము కలుగుచున్న దన్నచో మన కనుభవ పూర్వకముగాని దేదియుఁ దెలియుట కవకాశము లేదని సమాధానము చెప్పవచ్చును

అభావమునకు భావాత్మక దృశ్యమెద్దియు నుండదు కాఁబట్టి నిద్రా కాలమున నశాంతియు జ్ఞానమునులేవని యూహింపఁబడెనన్నచో, దీనికి సమాధానముగా జ్ఞానాభావాదిక మనుమానింపఁబడుటకైన మొదట మానస గోచరము కావలెను, అనఁగా నవి లేనికాలమున లేనట్టు ప్రత్యక్షముగాఁ జూడఁబడియుండవలెను అందుచే సుషుప్త్యవస్థలో నెటువంటి నశాం తియులేవని ప్రత్యక్షముగా దర్శించియుండవలెను, సుషుప్త్యవస్థలో మనఃప్రవృత్తిశాంతించి శుద్ధచైతన్యమేయున్నది ౧ ఎడతెగక మారు చుండు మానసికావస్థల కనఁగాఁ, గాలవశమై యనేకచంచల మానసికావస్థ లకు సంబంధించి "నేన"ను కొను భావమాత్మయని పొరఁబడరాదు ౨

---

౧) అంతఃకరణ క్రియాశూన్యమైనది అది అవిద్యతో సంబంధించిన శుద్ధ చైతన్యము వివరణగ్రంథకర్త సుషుప్తికోని ప్రవృత్తియంతయు నవిద్యా సంబంధియే యనును సుషుప్తిలో నెట్టిప్రవృత్తియును లేదని సురేశ్వరుని మతము

౨) ఢమి బెర్గ్సన్ పెంపొందుచున్న జీవభావమునుగూర్చి మనకుఁ బరిచయ మొనర్చినాఁడు గతానుభవములను స్మృతిబలమున సంపాదించుకొనుచు జీవ తన లక్ష్య సాధనకై ముందుకుఁ బోవుచుండునని యాతఁడు చెప్పెను (క్రియేటివ్ ఇవల్యూషన్ పు॥ ౨౧౦) కొందరు బౌద్ధులు తలఁచురీతిని గతానుభవ స్మరణశక్తియే వ్యక్తిత్వమున కాధారమైనచో రెండుక్షణములలో నొకే యాత్మయుండుట కవకాశములేదు భిన్నదశా పరంపరలకు సంధాన మొనర్చు స్మృతి బలమైనదేకాని, యవిచ్ఛిన్నమగు నాత్మయందిమిడి యున్న కాలాతీత లక్షణమున కర్థము చెప్పవలసియుండును అనంతముగాఁ బరిణామ మొందుచున్న జీవాత్మభావము సంతృప్తి నొసఁగఁ జాలదని బెర్గ్సన్ తెలిసికొనియే భూత భవిష్యత్సంబంధములేని శుద్ధకాలమునకు సంబంధించిన దాత్మయని యూహించెను అదియే కాలభేదరహితమై అవిభాజ్యమైన నిత్యవర్తమానము శాశ్వతత్వమునుగోరు కాంక్ష నీ విధముగా బెర్గ్సన్ కాలత్రయ భేదశూన్యమగు నిత్యవర్తమానముగా నూహించి

ప్రవృత్తికిఁ బూర్వమహంకారమున్న మాట నిజమేకాని యహంకార మాత్మ కాదు, ఏలన నహంకారముకూడ నొక జ్ఞానవిషయమగుటచే నది జననాత్పూర్వమున్నదికాదు (1) చేతనప్రవృత్తి పరంపర లేక మానసికావస్థా పరంపరయే యాత్మయని తలఁచుట చైతన్యవిషయములను చైతన్యమని పొరపడుటే యగును అనుభూతవిషయములు మానసిక దశాప్రవాహములు పడుచులేచుచు, దృశ్యమై యదృశ్యమగుచుండును ఈ భిన్నదశాపరంపరలను సంధానముచేయుటకు వాని నన్నిఁటి నతిగమించు విశ్వచైతన్య మొకటి యుండవలెను "వర్తమాన మందున్న దాని నెఱిఁగిన వానిని 'నేనే', భూతకాలమందున్న దానిని, భూత పూర్వమైన దానిని దెలిసిన వానిని 'నేనే', భావిదశను, భావిదశా సంభారస్థితినిఁ దెలియువానిని నేనే, యని చెప్పఁబడినప్పుడు, జ్ఞానవిషయము మార్పుచెందుచున్నను, జ్ఞాత మారుటలేదనియు నాతఁడు భూత వర్తమాన భవిష్యత్తులతో నిత్యుఁడై యనవచ్ఛిన్నుఁడై యున్నాఁడనియు విదితమగుచున్నది (2) కాలగతమైన విషయసమూహము నొక పరంపరయని చెప్పవీలగుటకా విభిన్నవిషయములలో నన్నిఁటియందు నవిచ్ఛిన్నముగానుండి వాని కేకత్వమును ఘటించుచుఁ గాలాతీతమైన శక్తి యేదియో యున్నదని గుర్తించినపుడే వీలగును (3) ఆత్మ ప్రకృతి

సంతృప్తిచెందినాఁడు కాని యాతనిభావము ననుసరించి నిత్యకాలగామిగల యాత్మ బాహ్యవిషయములపై నాధారపడి పెంపొందును అది స్వయం స్థిరగలదికాదు గాఢ సుషుప్త్యవస్థలోఁగూడనుండి సమగ్రము సంపూర్ణమునైన స్మృతియున్నదని బెర్గ్సన్ చెప్పు యట్టి స్మృతియే జీవాత్మయొక్క అవిచ్ఛిన్నతకు నిత్యతకుఁ గారణమని వచించినప్పు డాతఁడు శంకరుని సిద్ధాంతమునకు సమీపమునకు వచ్చినాఁడు స్మృతియందిమిడి యున్న ఆత్మశక్తి, వస్తుప్రపంచమంతయు నశ్యమైనను నిత్యమై నిలుచునని యాతఁ డంగీకరించినాఁడు

(1) అహంకారపూర్వకమపి కర్తృత్వం నోపలబ్ధుమర్హతి అహంకారస్యాపి ఉపలభ్యమానత్వాత్ (శం॥ భా॥ ౨,౩, ౦)

(2) సర్వదా వర్తమాన స్వభావత్వాత్, (శం॥ భా॥ ౨,౩,౭ శంగీ॥ భా॥ ౨,౨౦) చూ॥ అద్వైతానుకరందము పు॥ ౨౨, ౧౩

(3) శంకరుని లోపేవాదముతో నేకీభవించుచు రెండువస్తువులను బోల్చినపుడవి సమానములో భిన్నములోఁ దెలియు చైతన్యమేకమై సవిభాజ్యమైనదని ఋజువుచేయును (మెకిన్సిజెన్స్ పు॥ ౬౪)

ప్రపంచమునకుఁ జెందినదిగాదు, ఆత్మ యుండే లేకున్నచోఁ బ్రకృతి జగత్తుండుటకే యవకాశములేదు మనకు శుద్ధాత్మభావము లభించుట కాత్మను దానినావరించియున్న వానినన్నిఁటినుండియు వేరుచేయవలెను, ఆత్మ కావానమైన శరీరమునుండియు తన్మూలమున ననుభూతములగు సర్వవిషయ జాలమునుండియు నాత్మను వేర్పఱచి చూడవలెను ౧ మన తర్కబుద్ధి కట్టి యనావృతమగు నాత్మభావము శూన్యముగానో కేవల విజ్ఞానబీజ స్వరూపముగానో తోఁచవచ్చును, కాని యదియొక భిన్నాంశ సంపూర్ణరూపమని కాని వివిధగుణాకరమైన ద్రవ్యమని కాని, తలఁచుటకంటె నిట్లూహించుటే మేలు దేహము శిథిలమై, మనస్సు నశించి నప్పటికి నవినాశియై నిలచునది నిర్విశేషచిన్మాత్ర స్వరూపమగు నాత్మయే ౨

దేహమందలి యింద్రియములు నాడీసంచారములు దేశకాలాను గతములు ఇవి చేతనత్వము నగయింపఁ జేయుచున్నవను భ్రాంతి జనించుచున్నది ఇదియే తత్త్వప్రధాన సమస్య అచేతనము చేతన కారణము కాఁజాలదు చేతనమైన గచేతన కారణమైనఁ గావచ్చును మనోబుద్ధీంద్రియములు స్వయంసమృద్ధములు గావు "ఆత్మ లక్షణమగు నుపలబ్ధి వీని ప్రవృత్తుల కాధారము కావలెను నిత్యజ్ఞాన స్వరూపమే

---

౧) బుద్ధీంద్రియాదు లచేతనములు అవియొక ద్రష్టకు విషయములు పోల్చు భామతి చిత్స్వభావాత్మా విషయీ, జడస్వభావా బుద్ధీంద్రియదేహ విషయా విషయః

౨) సంసారా సంగ్రహము ౨౨౦ పోల్చు ఆ స్టైన్ "సోపాన క్రమము ననుసరించి నేను ౧నుండి దేహాదులను దర్శించు నాత్మజ్ఞానమును గాంచితిని అచటనుండి యింద్రియముల బాహ్యవిషయవార్తల నే యంతఃకరణము సందర్శ జేయునో దానినిఁ గాంచితిని ఇది స్వయముగ మిక్కిలి జ్ఞానావగ్రహి అచటనుండి విషయ వార్తలపై నిర్ణయములు చేయు వివేకజ్ఞానలక్షణ నాలో నీశక్తియు మార్పునొందు చుండుటచే దానికి మూలాధారమైనదియు మార్పులేనిదియు నగు జ్ఞానస్వరూపమే విచక్షణజ్ఞానముకంటె నుత్తమమైనదయి దెలిసినది ఇచటనుండియొక తటిల్లతవలె నొక యవలోకనముతో నెవ్వడు మారనిది నిత్యస్థితిగలదియునైన చైతన్యము గోచరించినది (కన్ఫెషన్స్ ౭ – ౧౭)

ఆత్మలక్షణము ౧ అచేతన కరణభూతమైన యీచేతనము పరిమిత జీవచైతన్యము కాదు, అనంత విశ్వచైతన్యమే. ఏలనఁ, బరిమిత చేతనుల కగోచరములైన యనేకవస్తుజాలములున్నవి. అందుచే విశ్వైకచైతన్య మొకటి గలదనియు నందీ పరిమిత చేతన రూపము లన్నియు నంశమాత్రము లనియు మనము గ్రహింపవలెను. సర్వ జగదాధారభూతమైన మూలచైతన్యము మానవునిలోఁగల చైతన్యమని భ్రమింపరాదు, ఏలన జగత్పరిణామములో మానవ చైతన్య మాలస్య ముగా వ్యక్తమైనది. విషయముల కుత్పత్తి లయములుండుటచే, స్వప్రకాశకములు కావు. స్వయంప్రకాశ స్వరూపమైన ౨ ఆత్మయొక్క కాంతిచే నీవిషయము లన్నియుఁ బ్రకాశించును ౩. అది శుద్ధచైతన్యము "అందు జ్ఞాతృజ్ఞానజ్ఞేయ భేదములు లేవు, అది సత్యజ్ఞానానంత స్వరూ పము" ౪ అది నిర్విషయ జ్ఞానమయమైనది ౫ "ఆత్మ సర్వదా

---

౧) నిత్యోపలబ్ధి స్వరూపత్వాత్ (శం॥ భా॥ ౨ ౩, ౦) పోల్చి చిత్సుఖి ౧౦

‘ చిద్రూపత్వాత్ అకర్మత్వాత్ స్వయంజ్యోతిరితి శ్రుతేః

ఆత్మనః స్వప్రకాశత్వం కో నివారయితుం క్షమః॥

౨) శం॥ భా॥ ౨, ౨, ౨౫

౩) స్వయంజ్యోతి స్స్వరూపత్వాత్ శం॥ భా॥ ౧. ౩. ౨౨ బృ॥ శం॥ భా॥ ప్రశ్నోప నిషత్తు ౬, ౨

౪) వివేకచూడామణి పు ౨౬౫, నైయాయికుఁడీ సిద్ధాంతమును క్రింది యాధారముతో ఖండించెను మన స్వప్రకాశజ్ఞానమంతయు నింద్రియ మానస సిద్ధమైన కారణముచే మనకు శుద్ధచైతన్యమును ఖూఁగ విషయముగ కాదు. అది యపరోక్షానుభవ సిద్ధి యనుట స్వవ్యాఘాతభావము. స్వప్రకాశమైన యాత్మ ప్రత్యక్షానుభవ సిద్ధమన్నచో, నందుని కాఁడు చూడకున్నను, వెలుఁగుచున్న దీపము వ్యక్తమగుచున్నదని చెప్పుటే యగును. దీపము చూచినవానికే గోచరించునన్నచో నాత్మయుఁ జూచినవానికే గోచ రించును. అనఁగా నది జ్ఞానవిషయ మగును. అప్పుడది శుద్ధమైనది కాఁజాలదు. ఆత్మ స్వప్రకాశ స్వభావము గలదైనచో సుఖదుఃఖానుభవములను స్వప్రకాశకములా యని కుమారిలుఁ డడిగినాఁడు. ఈ భావము ననుసరించి సుషుప్త్యవస్థలో నాత్మ గొంతి నొందు చున్నది. జాగ్రదవస్థలో వ్యక్తములగు దేహేంద్రియాదులాగాం సుషుప్త్యవస్థలో నాత్మయే యున్నదన్నచో సుషుప్త్యవస్థలో మనము దేనిని జూడలేదని మెలకువ వచ్చిన వెనుక తెలియుచున్నదని కుమారిలుఁడు చెప్పినాఁడు. ఆత్మ మానసప్రత్యక్ష గమ్యమని యాతఁడు భావించెను. చూ॥ శాస్త్రదీపిక పు॥ ౩౨౬-౩౨౦

౫) నిర్విషయ జ్ఞానమయమ్ పోల్చి శంకరుని హరిస్తవము, ప్ ౪

శుద్ధ చిత్స్వరూపము, ఉప్పురాశి కుప్పగానుండు టెట్లు స్వభావమో యట్లే శుద్ధజ్ఞాన మాత్మస్వభావము "౧ చైతన్యమున కచేతన లక్షణ ముండఁజాలదు స్వకీయ ధర్మముచేతనే ఆత్మ నిత్యప్రకాశమానమై యుండును బాహ్యాధార మేమియు లేకున్నను సూర్యుఁడు ప్రకాశించు నట్లే, నిర్విషయ జ్ఞానప్రకాశమాత్మ లక్షణము ౪ ఆత్మ శుద్ధజ్యోతి, స్వచ్ఛతేజస్సు, అది సర్వజ్ఞానాధారమే కాక, దాని కాంతియందే సర్వ జ్ఞానమును ప్రకాశించును

ఆత్మ యొక చేతనద్రవ్యము, జ్ఞానముతో దానికిఁ గల సంబంధము ద్రవ్యగుణ సంబంధమని చెప్పు న్యాయ విశిష్టాద్వైతవాదమును శంకరుఁడు నిరసించినాఁడు ౩ ఆత్మకు జ్ఞాన సంబంధము భేదాభేదము లలో నేదియో యొకటి కావలెను, లేక భేదాభేదసంబంధమైనఁ గావలెను జ్ఞానము స్వభావముచే నాత్మకు భిన్నమైనచో నప్పుడు వానికి ద్రవ్య గుణసంబంధ ముండనేరదు ౪ మఱియు భిన్నవస్తువుల విషయములో ని సంబంధము సంయోగము కాని, సమవాయము కాని కావచ్చును సంయోగము రెండు స్థూలవస్తువులకుఁ జెల్లును ఆత్మయు జ్ఞానము నట్టివికావు ఆత్మకును జ్ఞానమునకును సమవాయ సంబంధ మున్నచో నిసంబంధ మాత్మ కన్వయించవలెను, ఈ రెండవ సంబంధమునట్లే యనంతముగా నన్యసంబంధములు నాత్మ కన్వయించవలెను దీని వలన ననవస్థాదోషము సంభవించును అందువలన నాత్మయు జ్ఞానమును భిన్నములైనచో రెంటికి ద్రవ్యగుణ సంబంధ మసాధ్యమగును రెంటికి నభేదము చెప్పినచో నొకదాని కొకటి గుణమని చెప్పుటర్థ రహితము, ఒకే వస్తువున కింకొక దానితో నభేదము భేదము కూడఁ

---

౧) శాంభా ౨,౨,౧౬ చూ। శాంభా ౨ ౩, ౯, ౨౨

౨) శాంభా ౨, ౨, ౨౭

౩) చిద్ధర్మ ఆత్మానతు చిత్స్వభావః। పోల్చు। జ్ఞా' భిన్నోనిత్యాత్మ ఇతిసిద్ధమ్। (విశ్వనాథముక్తావళి, పు ౪౯)

౪) ఆత్మఘటాదివత్ ధర్మధర్మిత్వానుపపత్తేః

జెప్పు టన్యోన్య విరోధమగును అందుచే నాత్మయు జ్ఞానము నొకటి యని నిశ్చయింపవలెను ౧

చైతన్యము లేక ఆత్మ, బుద్ధిజ్ఞానమని తలంపరాదు బుద్ధి గ్రాహ్యమైన యాత్మభావము పరమార్థము కాంజాలదు, అది కర్తృ విషయ సంబంధ సహ్యమగు కార్యమగును తన విషయసృష్టితానే చేసి కొనుశక్తిగలదిగ జ్ఞానము నూహించుచో, నప్పుడైన నందు కర్తృవిషయ భేదము బీజరూపమున నుండును, అందుచే నీ జ్ఞానముకూడ లోపభూయిష్ఠమగును నిజముగు సత్తాయును జ్ఞానమును గలిసియుండును ఆత్మ జ్ఞానములేని సత్తా కాం జాలదు, సత్తాలేనిదే జ్ఞానమేలేదు ౨ అది యానంద స్వరూపమునై యున్నది ౩. సర్వదుఃఖ విముక్తియే యానందము ౪ ఆత్మ పరిత్యజింపవలసినదిగాని, సంపాదింపవలసినది గాని యేదియును లేదు ఆత్మయందు దప్రకమలక్షణ మేమియులేదు ప్రవృత్తి స్వభావముచే ననిత్యమగుటచే, నాత్మకు ప్రవృత్తిలేదని శంకరుని వాదము ౫ "ఆత్మయందుం బ్రవృత్తిలేదు, ఎందుం బ్రవృత్తి యున్నదో దానికిమార్పు లేకుండనుండంజాలదు "౬ అహంకారము సర్వప్రవృత్తికిని మూలము, మన మెఱింగినంతవరకది దుఃఖహేతువు,౭ కామపరతంత్రము ౮ కర్తృత్వభోక్తృత్వములు ద్వైతభావముపై నాధారపడును, అందుచేనది పరమసత్యముకాదు ౯ దేహాద్యుపాధి

---

౧) చూ హస్తామలకం ౧౨ హాల్డేన్ రెయిన్ ఆఫ్ రెలేటివిటీ పు ౧౬౬

౨) సత్తా ఏవ బోధ బోధ ఏవ చ సత్తా

౩) తై, ఉ, అ, ఆత్మాఽస్తి, భాతి, ప్రీణాతి

౪) పోల్చు బృ, అ, ఉ ,

౫) అధ్యాస (౬) ౪౦ భా, ౧, ౧, ౪

౬) కర్తృత్వస్య దుఃఖరూపత్వాత్, (౪౦ భా ౨, ౩, ౪)

౭) కర్మహేతుః కామస్యాత్, ప్రవర్తకత్వాత్, (శంకరుని ఉపోద్ఘాతము, తై ఉ)

౮) అవిద్యాప్రత్యుపస్థాపితత్వాత్ కర్తృభోక్తృత్వయోః పోల్చు బృ అ, ఉ ౯ ..

వశము కాకుండ నాత్మకుఁ గర్తృత్వముండఁజాలదు, ఉపాధులన్నియు ననత్యములే ౧ ఆత్మకు స్వతస్సిద్ధముగాఁ గర్తృత్వములేదు ౨ సత్యము, స్వయంస్థితి, సర్వవ్యాపిత్వము, సర్వజీవాంతర్వర్తిత్వము నాత్మలక్షణములుగా శంకరుఁడు చెప్పినాఁడు ౩ ఆత్మయేకను ననంతము, సర్వవ్యాప్తమునని శంకరుఁ డేహేతువులను జూపెనో గుట్టి హేతువులచేతనే హెగెల్ తన "భావము"ను గూర్చి చెప్పెను ఎన్నఁడు నాత్మకు స్వీయవ్యతిరేకలక్షణములుగాని భిన్నలక్షణములుగాని లేవు, దానికిఁ బరిమితి నాపాదించు భిన్నవస్తు వెద్దియునులేదు ఆత్మ యెల్లప్పుడును సేచ్ఛావశమైనది చైతన్యము పరిమితిలేనిది పరిచ్ఛిన్నతాజ్ఞాన మపరిచ్ఛిన్నచైతన్యాస్తిత్వమును సూచించును చైతన్యమున కవధియేయున్నచో నితరవస్తువులచేఁ బరిమితమైన చైతన్యమునకుఁ దన పరిచ్ఛిన్నతాజ్ఞానమేయుండదు అందుచేఁ జైతన్యము పరిచ్ఛిన్నతయుఁ బరస్పరవిరుద్ధ విషయములు పరిచ్ఛిన్నత వస్తులక్షణము, చైతన్యము వస్తువుగాదు

ఆత్మ కనాత్మతో నెట్టి సంబంధమును లేకుండఁజేసి, దానికి స్వతంత్రస్థితిని గల్పించినాఁడని డేకార్టేను విమర్శించిరి కాని శంకరుని యాత్మయనఁగా జీవాత్మయని పొరపడరాదు అనాత్మవిముక్తమైనట్టియో లేక అనాత్మకు వ్యతిరేకమైనట్టియో జీవాత్మాస్తిత్వమును శంకరుఁడు స్థాపింపఁబూనుకొన్నచో నాతఁడు పరిచ్ఛిన్నవిషయ రహితములగు ననేకజీవాత్మలనో లేకున్న శుష్కమైన విశ్వాత్మభావమునో గాంచియుండును శంకరుని యాత్మ జీవాత్మయుఁగాదు, తత్సముచ్చయమునుగాదు జీవాత్మ జాలమంతయుఁ బరమాత్మపై నాధారపడియున్నది శంకరుఁడుచెప్పున దేమన "ఆత్మయనఁగా వ్యావహారిక

---

౧) పోల్చు: సురేశ్వరుఁడు 'ఆత్మస్వస్వరూపమే నిశ్శ్రేయసమని బ్రహ్మవేత్తలు చెప్పుదురు అల్మ కితరదళాసంయోగ మజ్ఞానజము, వార్తికము, పు ౧౮౫

౨) స్వలః అధికరిణః చూ సురేశ్వరివార్తికము

౩) సత్యత్వం, స్వమహిమాప్రతిష్ఠితత్వమ్ (పు ౧౨౦–౨౧౩–సర్వగతత్వం, సర్వాత్మకత్వమ్, (శం, భా –౨–౩–౭)

ధర్మము ననుసరించి భాషలోఁ జెప్పుటకు వీలైనదిగాదు, లేక వ్యావహారిక జ్ఞానోపలభ్యమగు నొక గోవువంటిదియునుగాదు అది సామాన్య విశేషలక్షణములచే వ్యక్తమగు నదియుఁగాదు అదియిట్లువర్తించు నట్లువర్తించుననియుఁగూడ చెప్పఁజాలము, ఏలన నది నిత్యనిష్క్రియాత్మకమైనది అందుచే నది భావాత్మకమైన పద్ధతిలోఁ జెప్పుటకు వీలులేనిది, క్యాంటుయొక్క పారమార్థికాత్మ భావమునకును, శంకరుని భావమునకును భేదమున్నది క్యాంటుచెప్పిన యాత్మకు వ్యావహారికానుభవములతో సంబంధ సంయోగములున్నవి అది జీవాత్మజ్ఞానమున కతీతమైనదని చెప్పఁబడినను, నది క్రియాత్మకమైన యిచ్ఛారూపము గలదగుటచే సంకుచిత మగుచున్నది జీవాత్మకును తదతీతమైన యాత్మకును క్యాంటుచెప్పిన భేదమునుబట్టి చూచినచో శంకరు నాత్మ భావమునకుఁ గొంతసరిపోవును కాని నిత్యస్థితిగల పరమాత్మ చైతన్యము నిత్యపరిపూర్ణమైన దగుటచేఁ బరిణామ దశాహీనమైనదని శంకరుఁడు చెప్పినాఁడు ౧ క్యాంటు చెప్పిన క్రియాత్మకమైన యిచ్ఛాశక్తి జీవాత్మయే, కాని దానియం దనిర్వచనీయమైన పారమార్థికలక్ష్యమిమిడియున్నది ఫిక్టే చెప్పిన పరిపూర్ణమగు 'అహం' భావము జీవాత్మకంటె నధిక మేమియునుగాదు, బీజరూపమునుండి పరిణతి గాంచినట్టి క్రియాశక్తి వ్యక్తరూపము ననాత్మసంబంధముచేఁగాంచినది 'అహంవ్యక్తిత్వమునకు మూలాధారమగునట్టి శక్తికి నితరవిషయాస్తిత్వములతో భేదముండుటచేతనే శంకరుఁడు తానుజెప్పినయాత్మయే యితర వస్త్వస్తిత్వముతో సంబంధములేని సంపూర్ణస్థితిగల దగుటచే నొకవ్యక్తిత్వలక్షణయుక్తమైనది కాఁజాలదని చెప్పినాఁడు కాని తార్కిక దృష్టి ననుసరించి, జీవాత్మయే సత్యమైనది పరమాత్మ ఛాయా మాత్ర సత్యముగలదియు నగును కాని, మనము పరమార్థదృష్టితోఁ జూచినచో నచట విషయీవిషయము లేకమై, యేకచైతన్యస్వరూపమును దర్శింతుము పారమార్థికదృష్టియే స్వప్రకాశమైనదృష్టి అదియే ప్రతివ్యక్తియొక్క నిజస్వరూపము ఆ స్థితిలోఁ బ్రతివ్యక్తియుఁ

---

౧) పోర్చ్చి జెంటైల్ చెప్పిన శుద్ధద్రష్ట భావము భావము అది యెన్నఁడును విషయములేక దృశ్యము కాఁజాలదు (థియరి ఆఫ్ మైండ్ ఏజ్ ప్యూర్ ఆక్టు పు ౬౮)

నేను నాస్వస్వరూపము" నని గ్రహించి యాత్మసిద్ధినిగాంచును ఇట్టి పారమార్థికానుభూతి నే యితరమైన యనుభవమును మార్పుచేయలేదు దానికవధులులేవు అది విభాగవ్యాప్తుంకు వశమైనదిగాదు అది యెల్లప్పుడు సర్వత్రయున్నది అందు ద్వైతములేదు అది యందరలో సమానముగా నున్నది అందెట్టి పృథక్త్వమున కవకాశములేదు, విశ్వ జీవభాగస్వాముల మగుటచేతనేమనము జీవించుచున్నాము, విశ్వవిజ్ఞాన భాగస్వాము లగుటవలననే మన మాలోచింపఁగలుగుచున్నాము, పర మాత్మ మన యం దంతర్నిహితమై యుండుటవలననే మనయనుభ వము లన్నియు సాధ్యము లగుచున్నవి ౧

౧౪ – జ్ఞానసాధన సామగ్రి.

వ్యావహారికానుభవాంశములను గూర్చియు విజ్ఞాన ప్రాథమిక సూత్రములను గూర్చియు సంశయ దృష్టిని శంకరుఁడు బౌద్ధవిజ్ఞాన వేత్తలనుండి గ్రహించినాఁడు ప్రాతిపదికసూత్రము లనఁబడువాని నాధారముగాఁగైకొని తాత్త్విక సిద్ధాంతనిర్మాణము చేయఁబూనుట సముచితము కాదని యాతఁడు నిర్ణయించినాఁడు అందుచే జ్ఞానసామ గ్రిని గూర్చి యాతఁడు విమర్శా పూర్వక విభాగ పరిశీలన మొనర్చి నాఁడు మనలో నిగూఢముగానున్న యాత్మ తాను జీవించుచున్న

పోల్సు క్షైర్థు జ్ఞా మనఁగా నొక చేతనవ్యక్తికి నొకవిషయముతో సంబంధ మైనచో, నట్టిసంబంధ మెంత సన్నిహితమైన నంతజ్ఞానము పరిపూర్ణమగును వ్యాప్తిగానది పరిపూర్ణమగుట కిందలిద్వైత మదృశ్యము కావలెను ద్రష్టృదృశ్యములు కలిసిపోవును ఈ యేకత్వమును వ్యక్తీకరించు శబ్దమాత్రమే ద్వైతమగును, జ్ఞానమాత్మ జ్ఞానమగును క్రిటికల్ ఫిలాసఫీ ఆఫ్ క్యాంటు పు॥ ౬౭

౧) శం భా మాండూక్యోపనిషత్తు ౭-, పోల్సు డొక్హాట్టు అత్మలో నేదో యతీతమైన దైవత్వమున్నది దానిని నిర్వచించుటకు సాధ్యముకాదు వేద్యమనుటకంటె నవేద్యమనుటేమేలు అది జ్ఞానముకంటెను ప్రేమకంటెను, దయకంటెనుగూడ శ్రేష్ఠతరమైనది ఏలన వీనిలో నింకను భిన్నతయున్నది ఈ జ్యోతి యింద్రియాతీత స్వరూపముగలది అది యవిభాజ్యమగు నేకస్వరూపము అందుఁ దండ్రియుఁ బుత్రుఁడు, హోలీఘోస్టు భేదములులేవు అది మానవాతీతమైనది అది స్వయంస్థితి గలిగి, స్వయం ప్రకాశ కాంతియుతమై స్వయముగా నచలమయ్యు సర్వవస్తుసంచలన కారణమైన శక్తిగలది" (హంట్సుఎస్సే ఆన్ పాన్‌థీయిజం పుట ౧౮౦)

విధానమునుగూర్చి యేమియుఁబలుకదు పరమార్థ సత్యస్వరూపమద్వై
తము కాని సవికల్పకజ్ఞానము పారమార్థికజ్ఞానము నిట్టి వికృతరూప
ములో దర్శించును, (౧) అంతఃకరణము ననుసరించి ప్రవర్తించు
ప్రమాతృచైతన్యము (౨) అంతఃకరణవృత్తి వికారముననుసరించు
ప్రమాణచైతన్యము (౩) గ్రహింపఁబడిన విషయజ్ఞానముననుసరించు
విషయచైతన్యము పరిపూర్ణచైతన్యమేకము, సర్వవ్యాపి, అంతః
కరణమును దానివికారమును, విషయమును బ్రకాశింపఁ జేయునదై
యున్నది [1] ఇంద్రియములు కాకుండ నంతఃకరణమొకటున్న [2]
దనుటకు హేతువుల నిదివరకే మనము చూచియుంటిమి [3] అంతఃకరణ
మంతరింద్రియప్రవృత్తికి స్థానము, బాహ్యేంద్రియములకుఁ గానందున
నట్టి నామము కలిగినది ఇంద్రియము నిచ్చువార్తల నది స్వీకరించి
వానినొక క్రమమునఁ గూర్చును అంతఃకరణమొక యింద్రియము
గాదు, ఏలన, నదియొక యింద్రియమే యైనచోఁ దన్నుఁ దాను
బ్రత్యక్షముగాఁ జూచుటకాని, తనవికారములను దర్శించుటగాని జరుగదు
అది సావయవము, మధ్యమపరిమాణముగలది, అణుపరిమాణముగాని,
యనంతపరిమాణముగాని దానికిలేదు ముఖములనద్దమెట్లు ప్రతి
ఫలింపఁజేయునో యిదియునట్టి ప్రతిఫలించు శక్తి కలిగి విషయములను
వ్యక్తమొనర్చును కాని యీశక్తి యంతఃకరణమునకు స్వతస్సిద్ధము
కాదు, అదిదాని కాత్మసంయోగముచే లభించును అంతఃకరణము తన కాం
తిని విషయములపైఁ బ్రసరింపఁజేసి ప్రకాశింపఁజేయునని చెప్పఁబడి

---

౧) పోల్చు పంచదశి ౬-౯౧

౨) మనస్సొక యింద్రియమేయని వాచస్పతి భావించెను

౩) ఆత్మకు నింద్రియములకు మధ్యనొక సాధనముండవలెను అంతః
కరణము లేకున్నచో నిత్యదర్శనమో యదభావమో యుండవలసివచ్చును ఆత్మకింద్రియ
విషయ సంయోగములవలన నిత్యదర్శనమును, నట్టి సంయోగమున్నను గార్యము సిద్ధించ
కున్నచో దర్శనాభావమును గలుగును, కాని రెండునుగూడ యథార్థములుగావు అందుచే
నంతఃకరణ మున్నదనియు దాని యవధానానవధానములచే దర్శనము దర్శనాభావము
నేర్పడుచున్న వనియు నిశ్చయింపవలెను (శం భా ౨-౩-౩౨)

నను, నిజమున కంతఃకరణము నందాత్మజ్యోతి ప్రకాశించుచున్నది ౧ ఆత్మయే జ్యోతి, తన్మూలమున నంతఃకరణమున దర్శించును ౨ అంతఃకరణమునకు రూపవికారము లుండును. వస్తువులను ప్రదర్శించు వికారమునకు వృత్తి యందురు ౩ అంతఃకరణవృత్తులు నాలుగు విధములు, సంశయ, నిశ్చయ, గర్వ స్మరణములు సంశయావస్థలోనున్న యంతఃకరణమునే మన స్సందురు, నిశ్చయావస్థలోనున్నపుడు బుద్ధి యందురు, గర్వసహితమైనప్పు డహంకార మందురు, ఏకాగ్రతయు స్మరణముగలిగి యున్నప్పుడు చిత్తమందురు ౪ జ్ఞానమునకుఁ గారణము శుద్ధచైతన్యమొక్కటియే కాదు, అది యంతఃకరణముతోఁగూడి యుండవలెను ఈ యంతఃకరణము భిన్నవ్యక్తులలో భిన్నమై

---

౧) చూ మనీషాపంచకము, బుద్ధియు మనస్సు న్నగునవి స్వయముగా నచేతనములనియుఁ బురుష సాన్నిధ్యముచే నవి సచేతనములగుచున్నవనియుఁ జెప్పిన సాంఖ్యభావమును శంకరుఁ డంగీకరించెను అద్వైతమందు శుద్ధస్వప్రకాశరూపమగు నాత్మయే సాంఖ్యపురుషుని స్థానము నాక్రమించును

౨) ఉపదేశసాహస్రి ౧౪, ౨౬-౩౩, చూ శం భా తై ఉ ౨ ౧ వార్తికము తై, ఉ ౨ ౧

౩) అంతఃకరణమున కితరావేశాదిక వికార ములుకూడ నున్నవి కాని వానిని వృత్తు లనరు

౪) చిత్తమున్నంతవరకు బుద్ధి విషయమునకు జన్మస్థితిలయావస్థలు మూఁడును అవు ధ్యానైకాగ్రత అవసరములగు నారాధనాదులలోఁ జిత్తవృత్తి ముఖ్యమైనది సంశయ లక్షణముగల మనస్సుకు నిశ్చయలక్షణముగల బుద్ధికిని శంకరుఁడు భేదము చెప్పెను (౨ ౩,౩౨) సంకల్ప వికల్పములు, ఇంద్రియదర్శనము, స్మరణ, కామ రాగములు మనస్సులోనివే ఆలోచనము, నిర్ణయము, హేతువిచక్షణము, నాత్మజ్ఞానముగల బుద్ధి మనస్సుకంటె నున్నతమైన శక్తి బుద్ధియేకాక అహంకారముకూడ నున్నదని సాంఖ్య మతము కాని చిత్తమును సాంఖ్యులు బుద్ధిలోఁ గలిపివేసినది వేదాంత పరిభాష యీ నాలుగును వేర్కొనెను ఇతర వేదాంతగ్రంథములైన వేదాంతసారము వేదాంత సిద్ధాంతసార సంగ్రహము మున్నగునవి మనస్సునకుఁ జిత్తముతోను, బుద్ధి కహంకారముతోడ నభేద మొనర్చి సామరస్య మును సూచించెను అర్వాచీనాద్వైతమందు రాగజ్ఞాన సంకల్ప విభాగములుపోయి, వీనికి సంబంధించిన చైతన్యప్రవృత్తినంతను బాహ్యాభ్యంతర దర్శనభావములుగా విభజించెను

యుండును అందువలననే యొకని జ్ఞానమింకొకనిదిగాదు అంతఃక
ణము పరిమాణపరిమితి కలదగుటచేఁ బ్రపంచములోని వస్తువులన్నిఁ
నెఱుఁగజాలదు అది యేవ్యక్తికిఁజెందునో యా వ్యక్తి పూర్వసంస్కా
ముల ననుసరించి భిన్నపరిమాణములో వర్తించును ౧

౧౫ — ప్రత్యక్షము

శంకరుఁడు మూఁడు జ్ఞానాధారములను బేర్కొనెను, ప్రత్యక్షము, అనుమానము, శ్రుత్యుక్తము ౨ అనంతర రచయితలు, ఉపమానము అర్థాపత్తి, అభావమునుగూడఁజేర్చిరి ౩ స్మృతిని సత్క్రమజ్ఞానముగా నంగీకరించలేదు, ఏలన నవ్యత సర్వజ్ఞానలక్షణముగాఁ జెప్పఁబడెను ౪

ప్రత్యక్షానుమాన సంబంధ మానసికతత్త్వమును శంకరుఁడు చర్చించి యుండని కారణముచే నాతని భావములను గూర్చి చెప్పుట కవకాశములేదు తృప్తికరము గాకున్నను వేదాంత పరిభాషలోని వివరములే మనకు శరణ్యములు దాని ననుసరించి, సామాన్యముగా నింద్రియప్రవృత్తి వలన లభించు ప్రత్యక్ష విషయజ్ఞానమే ప్రత్యక్షము ఇంద్రియ దర్శనమందు విషయి విషయములకుఁ బ్రత్యక్ష సంయోగ

---

౧) ఈశ్వరునివలె జీవాత్మ, వృత్తివికార సహకారము లేనిదే వస్తువులను బ్రకాశింపఁజేయలేదు ఏలన జీవాత్మకవిద్యోపాధియున్నది పరిపూర్ణచైతన్య మనుపాదాన కారణముగా సర్వవస్తురూపమై యుండుటచే స్వప్రకాశముచే వానిని వెలుగొందఁజేయును స్వతస్సిద్ధ స్వభావముచేతనే జీవాత్మ, అంతఃకరణ సహకారము లేనిదే బాహ్యవస్తు సంయోగమును బొందఁజాలదు (చూ సిద్ధాంతలేశము

౨) సురేశ్వరుఁడు తన నైష్కర్మ్యసిద్ధియందు వేదప్రమాణమునకు లౌకిక ప్రమాణమునకు వ్యత్యాస మున్నదని చెప్పెను చూడు (సంక్షేపశారీరకము ౨, ౧

౩) చూ వేదాంతపరిభాష

౪) అనధిగతాబాధితార్థ విషయజ్ఞానత్వం ప్రమాత్వమ్ (వేదాంతపరిభాష ౧) ఈ నిర్వచనము ధారావాహికబుద్ధికి సరిపోవును ఏలన నది క్షణక్షణమును మారును

మున్నది ౧ నేత్రము నొక ఘటముపై నిలిపినపుడంతఃకరణముఘటము నొద్దకుఁబోయి, దానినిఁ బ్రకాశింపఁజేసి, దాని రూపము నొంది దానిని గ్రహించును అంతరంగిక ప్రవృత్తిచే భౌతికస్పందనములు, మానసిక వృత్తులుగా మారునని తలఁపఁబడెను మనము నీలాకాశమువైపు చూచి నంతమాత్రమున మనము దేనిని దర్శింపము అంతఃకరణమొక జ్యోతివలెఁ బనిచేయును, దానివృత్తియొక దీర్ఘకిరణమువలె బాహ్యమునకుఁ బ్రసరించును కాంతికిరణమువలెనే, యీ వృత్తియు గొంత దూరమే వ్యాపించును అందుచే దూరస్థవస్తువులు గోచరింపవు వృత్తి వస్తువుతో నైక్యమై, యా వస్తుపరిసరములఁ గూడ వ్యాపించును మనము దేనినిఁ జూతుమో యది వృత్తి స్వభావము ననుసరించి యుండును వృత్తియొకవస్తుభాకారరూపమును దాల్చినచో మనకు వస్తుభాకారము తెలియును, వస్తువర్ణరూపమును దాల్చినచో వర్ణము తెలియును ధూమము వలన నగ్ని ననుమానించినపుడు, వృత్తి నిప్పు నొద్దకుఁ బోదు, ఏలన నేత్రేంద్రియమునకు ధూమముతోఁగాని నిప్పుతో సంయోగములేదు మనమొక ఘటమును జూచినప్పుడు, ఘటజ్ఞానము ఘటముపైఁ బ్రసరించిన యంతఃకరణ వృత్తితోఁ గలిసి పోవును, ఎట్లన నొక ఘటాంతర్గతమైన యాకాశ మా ఘటమున్న గదిలోని యాకాశముతోఁ గలియునట్లే, పరమచైతన్యమునకుఁ బరిచ్ఛిన్నత కల్పించు రెండుకారణములైన వృత్తివికారమును, విషయము నొకేచోటనుండుటచే భేదమును గల్పింపవు ఈ యేకత్వము ఘటజ్ఞానమును బ్రత్యక్ష లక్షణయుక్త మొనర్చును ౨ ఇదియే ప్రత్యక్షమునకు ననుమానమునకును

---

౧) ఆరువిధముల సంయోగము అంగీకరింపఁబడెను (౧) ఇంద్రియమగు నేత్రమునకు విషయమైన ఘటమునకు సంయోగము (౨) సంయుక్తతాదాత్మ్యము ఇది ఘటముయొక్క ఘటత్వముతో సంయోగము (౩) సంయుక్తాభిన్నతాదాత్మ్యము ఇది ఘటవర్ణముయొక్క వర్ణత్వముతో సంయోగము (౪) తాదాత్మ్యము ఆకాశముతో భిన్నముకాని యాకాశలక్షణమైన శబ్దముతో సంయోగము (౫) తాదాత్మ్యవదభిన్నము శబ్దముయొక్క శబ్దత్వముతో సంయోగము (౬) విశేష్య విశేషణభావము చూ, వేదాంత పరిభాష శిఖామణి)

౨) ఘ్రాణేంద్రియము, జిహ్వేంద్రియము, త్వగింద్రియము క్రమముగా వానిగుణములను గ్రహించుటకై తమ స్థానములనుండి కదలనవసరములేదు కాని నేత్ర శ్రోత్రేం

భేదము, అనఁగాఁ బ్రత్యక్షమునందు విషయము, విషయగ్రహణము కలిసిపోవును, అనుమానమందు విషయము ననుమితభావమును వేరుగా నుంచఁబడును అనుమానమందు మనస్సు విషయమునుగూర్చి యాలోచించునే కాని, దానిని సమీపించి కలిసికొనదు ప్రత్యక్షము వేరు, స్మృతి వేరు, స్మృతియందు గతవిషయస్మరణమే యుండును విషయమును మానసిక వృత్తియు వర్తమానకాలమునకుఁ జెందవలయునను నంశము కూడఁ జేర్పఁబడెను ౧

ప్రత్యక్షము భిన్నవిధములైనదని యంగీకరింపఁబడెను ఇంద్రియజన్యము, ఇంద్రియాజన్యము అంతరంగికములైన రాగద్వేషాదులు రెండవరకములోనివి ప్రత్యక్షనిర్వచనమునకుఁ బ్రధానమింద్రియము గాదు, విషయరూప చైతన్యమును ప్రమాణ చైతన్యమును సంయోగమందుటే ముఖ్యము. ౨ మనము సుఖమునుగాంచినపుడు సుఖము, మానసిక సుఖవృత్తియు నొకేచోట నుండి తీరవలయును ధర్మాధర్మము అంతఃకరణలక్షణములైనను, ప్రత్యక్ష విషయములుగావని చెప్పఁబడెను అవి ప్రత్యక్ష విషయములుగానుండుట కవకాశము లేదనియే హేతువు చెప్పఁబడినది యోగ్యత్వము ముఖ్యమైనది ౩ విషయముల యోగ్యతాయోగ్యత అనుభవైకవేద్యములు పదప్రయోగ మూలమునఁ గూడఁ బ్రత్యక్షదర్శనము సిద్ధింపవచ్చును, "నీవు పదవ

ద్రియములు మాత్రము వాని విషయములయొద్దకుఁబోవలెను శబ్దతరంగ సిద్ధాంతమంగీకరింపఁబడలేదు

౧) వర్తమానత్వమ్॥

౨) ప్రమాణచైతన్యస్య విషయావచ్ఛిన్న చైతన్యాభేద ఇతి

౩) యోగ్యత్వము అంతఃకరణమును, దాని గుణములను సాక్షిచైతన్యమునకుఁ బ్రత్యక్షవిషయము లైనప్పుడైనను, ప్రమాత, స్వీయగుణసహితమగు నంతఃకరణ రూపములోనున్న వృత్తితోఁ గలిసియుండును సాక్షిచైతన్యముయొక్క జ్ఞానమనగా, వృత్తి రహిత గ్రాహకశక్తి యనికాదు, ఇంద్రియసంబంధముకలిగి, అనుమానాది ప్రమాణ సంబంధముకావి లేదనిభావము అంతఃకరణవృత్తి గ్రహింపఁబడినపుడు ప్రమాతకింకొక రెండవ వృత్తితోడను, దిరిగి యట్లే యనేక వృత్తులతోడను సంబంధ మవసరము లేదు ఏలనఁ బ్రథమవృత్తియే స్వీయవిషయమగును వృత్తిః స్వవిషయత్వాభ్యుపగమేన॥

వాఁడవ" ను దానిలోవలె ద్రష్టవిషయము మానసికవృత్తితో సంయోగము చెందినపు డట్టిది లభించును ౧ "నేను మధురమైన చందన వృక్షమును" జూచితినను దానిలోఁ జందనవృక్షము ప్రత్యక్షము, దాని మధురపరిమళము దృశ్యవిషయముకాదు కావునఁ బ్రత్యక్షముగాదు అందుచేఁ బ్రత్యక్ష మనఁగా, "వర్తమానకాలములోనున్న యొకవస్తు రూపమును ధరించిన యింద్రియ గోచరయోగ్యమైన శుద్ధచైతన్యమున కును వస్తురూపముదాల్చిన వృత్త్యాకృతి వహించిన శుద్ధచైతన్యమున కును సంయోగ" మని నిర్వచింపఁబడెను ౨

సవికల్పక నిర్వికల్పక భేద మంగీకరింపఁబడెను సవికల్పక ప్రత్యక్షమునందు విషయమైన ఘటమునకును, విషయలక్షణమైన ఘటత్వమునకును భేదమున్నది ౩ నిర్వికల్పక ప్రత్యక్షములో విషయ లక్షణము లన్నియు విడిచిపెట్టఁబడినవి "అది నీవే, ఇతఁడే యా దేవదత్తుఁడు" మున్నగు వాక్యములలోఁ గర్తకును గర్మకును భేదము లేదు 'అదినీవే' యనుదానిలో జ్ఞాతయే విషయమగుటచే జ్ఞాతయొక్క చైతన్యమునకును, జ్ఞాతృరూపము నొందిన వృత్తిచైతన్యమునకును భేదములేదు ౪ వాక్యార్థమును మనము భిన్నాంగముల సంబంధముతో నిమిత్తము లేకుండ గ్రహింతుము

---

౧) చూ పంచదశి ॥ ౭-౬౩

౨) తత్తదింద్రియ యోగ్యవర్తమాన విషయావచ్ఛిన్న చైతన్యాభిన్నత్వం తత్తదాకారవృత్త్యవచ్ఛిన్న జ్ఞానస్య తత్తదంశే ప్రత్యక్షత్వమ్ చూ వివరణప్రమేయ సంగ్రహము॥ ౧,౧

౩) ఘటఘటత్వయోర్వైశిష్ట్యమ్॥

౪) నిర్వికల్పక ప్రత్యక్షమునందు గుణవిశేషములు వినా వస్తువు గుర్తింపఁబడునని చెప్పఁబడెను అనఁగా "మహాసామాన్యమన్యేతు సత్తాం(న్యాయమంజరి పు ౯౦) జయంతుఁడు దీనిని ఖండించెను నిర్వికల్పక ప్రత్యక్షములో వస్తుస్వరూపమాత్రమే తెలిసినయెడల, సవికల్పక గుణవిశేషములు తెలియుట కవకాశమేలేదని యాతఁడు చెప్పెను మఱియు గుణవిరహితమగు వస్తుస్వరూపము తెలియుట కవకాశమేలేదు సత్తభేదం వినా సత్తాగ్రాహ్యతు మపి శక్యతే

జీవసాక్షియనియు నీశ్వరసాక్షియనియు నింకొకభేదము చెప్పఁబడెను పరమచైతన్య మంతఃకరణ రూపమొందినది జీవుఁడు, ఆ చైతన్యమే యంతఃకరణ బద్ధమైనపుడు జీవసాక్షియగును జీవతత్త్వములో నంతఃకరణము ప్రవేశించును, కాని యిది బాహ్యముననేయుండి జీవసాక్షి నాచ్ఛాదించును జీవుని విషయములో నదియొక విశేషణము, జీవసాక్షి విషయములో నది యుపాధియగును ౧ ఈశ్వరుని విషయములోను, నీశ్వరసాక్షి విషయములోను నంతఃకరణము స్థానమున మాయాశక్తివచ్చును మాయారూపధారియైన పూర్ణచైతన్య మీశ్వరుఁడు, మాయోపాధి సమన్వితమైనప్పు డదియే యీశ్వరసాక్షి జీవునికి దేహముతో నెట్టిసంబంధమున్నదో, యీశ్వరునికిఁ బ్రపంచముతో నట్టిసంబంధమున్నది

ప్రత్యక్షవిపర్యయము కూడఁ జర్చింపఁబడినది శుక్తిరజత భ్రాంతి యట్టిదే దోషముతోఁ గూడిన నేత్రముకకు వస్తు సంయోగము కలిగినపుడు, మెఱుపుతోఁగూడిన వస్తురూపమునుదాల్చిన యంతఃకరణ వృత్తి యేర్పడును శుక్తి రజతములకు సామాన్యమైన మెఱుగును జూచుటచే జనించిన పూర్వరజతజ్ఞాన సంస్కారముతో నవిద్యాశక్తి ౨ తోడ్పడి సత్యమగు రజతము గోచరించును అవిద్యావికారమగు రజతము విషయ చైతన్యమున నివసించును మిథ్యారజతమున కాధారము స్వస్వరూపములోనున్న పరమచైతన్యముకాదు, విషయ చైతన్యమే. ఈ మిథ్యాదర్శనమునందు రెండువృత్తులున్నవి, ఒకటి 'ఇది' యను భావము, రెండవది మిథ్యారజతము, మొదటిది యథార్థముగా గోచరించునదే, రెండవది స్మృతిరూపము ఒకేజ్ఞాన మీరెంటిని

౧) కలువలోని నైల్యమువలె నొక గుణమొక ద్రవ్యము నాశ్రయించుచు దెలుపు లక్షణము ఉపాధి యనఁగా భిన్నమైన విశేషలక్షణము ఒక గాజుయొక్క సమీపమున నున్న యొక రక్తపుష్పమువలన, గాజు రక్తిమ గలిగినట్లు గోచరించును (న్యాయమంజరి పు ౯౭)

౨) మనమొక రజ్జువును సర్పమని భ్రమించినప్పుడు సంస్కారకారణమైన అవిద్యయు ననాదియైనదేనా యని న్యాయామృతకర్త యడిగినచో నున వ్యక్తిగతవిపర్యయము లన్నియు మూలభూతమగు నవిద్యారూపములే యెల్లప్పు డందుగయొక్కమూల తూల రూపములు

గలుగుటచే విపర్యయ మేర్పడుచున్నది. మిథ్యావిషయమైనను గేవల శూన్యప్రదర్శనము గదు, అయినచో భ్రాంతియే కలుగదు. మనమొక వస్తువును భ్రాంతియందు తలంచి నప్పుడది యొక వస్తువు కాకపోలేదు, కాని యది వ్యవహారసిద్ధముగా నెట్టి రూపములో నుండవలయునో యట్టి రూపములో మాత్రము లేదు.[1] శంకరాద్వైతము ననుసరించి యథార్థ రజతము గూడ నిత్యమైనది కాదు గాని, వ్యవహారసిద్ధమగు రజతమునకును, మిథ్యారజతమునకును భేదమున్నది. మిథ్యారజతదర్శనము కేవల వ్యక్తిగతము. ఈ మిథ్యారజతము ద్రష్టయగు వ్యక్తికే తెలియునుగాని, వ్యక్తిగతములైన సుఖదుఃఖాదుల వలెనే యితరుల కనుభూతము కాదు.[2]

అద్వైతము ననుసరించి గతానుభవ సంస్కారములచే వికార మొందిన ప్రత్యక్షరూపమే ప్రత్యభిజ్ఞ, విషయసమానత్వమునకే కాక, దానిని గుర్తించు వ్యక్తి సమానత్వమునకుఁగూడ నద్వైత మధికప్రాముఖ్యము నిచ్చును.

వ్యవహారజగత్తునకును, స్వప్న, మిథ్యాజగత్తులకును శంకరుఁడు భేదమును గమనించును.[3] తర్కబుద్ధి గోచరజగత్తునకు దేశకాలనిమి

---

1) ఈ భావము ననుసరించి, శుక్తిస్థానమున రజతోత్పత్తి, లోకములో నే యితర వస్తువైన నుత్పత్తి యగుట వంటిదే. ఏలనఁ బ్రతిశార్యమును దాని కారణమైన యవిద్య యందిమిడియుండును. నైయాయికులును, రామానుజుఁడును మిథ్యారజతోత్పత్తి నూహింపనవసరము లేదనిరి. వేఱొకచోఁ జూచిన రజతభ్రాంతి విషయమగుననిరి. తన్నిశ్చయమే మిథ్య. దీని కద్వైతమిట్లు జాబుచెప్పును. గ్రహించిన విషయము మిథ్యా కల్పితమైనను, దృష్టిగోచరమైనది. వేఱొక కాలములో నింకొకచోఁజూచిన రజత మిప్పటి ప్రత్యక్షవిషయము కాఁజాలదు. ఇందలి క్లిష్టతను దొలగించుటకై రజితముతో నింద్రియ సంయోగము లేదని నైయాయికుఁడు చెప్పినాఁడు. దీని నంగీకరించినచో ననుమానమునకు కాక స్వతంత్రప్రమాణము కాఁజాలదు. మిథ్యారజితము జీవునిపై సుఖ దుఃఖాదులవలెఁ బ్రవర్తించినచో, 'నేను సుఖిని, దుఃఖి' ననుటవలెనే, 'నేను రజితము' నని చెప్పవలసియుండును. నాక్షేపణకు, 'నేను', 'రజిత' మను భావము లేకానుభవ సిద్ధములు గావని సమాధానము చెప్పఁబడెను.

2) కేవల సాక్షివేద్యము.

3) శంII ధII౩, ౨, ౧, ౩

త్తములతోఁ బాటబాధితత్వము కూడ లక్షణములై యుండవలెను [౧] స్వప్నవస్తుజాలమున కీ లక్షణములు లేవు యథార్థ మనుట కర్థత యున్నచో స్వప్నజగత్తు, శూన్యముపై నాధారపడినను, నేకత్వమును గలిగి యుండవలెను కాని స్వప్నానుభవములు జాగ్రదవస్థానుభవ విరుద్ధము లగుటయే కాక, యొకే స్వప్నమందే పరిహరింపఁబడుచున్నవి శంకరుఁడు భావిదశా సూచకములగు స్వప్నావస్థల నంగీకరించును గాని, తత్సంబంధవిషయము అసత్యములే యగును. అందుచే స్వప్నజగత్తు జాగ్రత్ప్రపంచమునకుఁ గల యాథార్థ్యము ను గలిగినది కాదు [౨] స్వప్నములో మిథ్యాగోచరములైన విషయములు వాని యథార్థ స్వరూపజ్ఞానముదయించువఱకే యుండును జాగ్రదవస్థలో నైనను, యథార్థమును గుర్తించు పరమచైతన్యముండదు గావున, స్వప్నవిషయములు జాగ్రదవస్థలోఁగూడ గోచరింపవలెనని యొక యాక్షేపణ చెప్పఁబడెను అద్వైతము బాధకు నివృత్తికి భేదమును జెప్పును బాధయందుఁ గార్యము తదుపాదాన కారణముతో నశించును, నివృత్తిలోఁ గార్యము నశించినను గారణము మిగిలియుండును మిథ్యాజగత్తున కుపాదాన కారణమైన యవిద్యను సత్యదర్శనమే నశింపఁజేయఁగలదు ఒక నూతన మానసికవృత్తి యుదయించి నప్పుడుగాని, యింద్రియదోషము తొలఁగి నపుడుగాని నివృత్తి కలుగును, స్వప్నవస్తువులు జాగ్రదవస్థలో నదృశ్యములగుటకుఁ గారణము వస్తుయాథార్థ్య దర్శనమువలనఁ గాదు, ఇతర మానసిక వృత్తు లుదయించి, నిద్రాదోష నివారణ మొనర్చును శుక్తి జ్ఞానము రజతభ్రాంతిని దొలఁగించును, స్వప్నజ్ఞాన మొకవిధమగు స్మృతి రూపము, అందుచే నది ప్రత్యక్షవిషయ రూపములకుఁ దప్పనిసరిగా భిన్నమైనది [౩]

---

౧) దేశ కాల నిమిత్తసంపత్తి రబాధశ్చ

౨) పారమార్థికస్తు నాఽయం సంధ్యాశ్రయస్సర్గో వియదాదిసర్గవత్ ॥ శం॥ భా॥ ౩, ౨, ౪

౩) శం॥ భా॥ ౨, ౨, ౨౯ అనంతరభాష్యకారులు శంకరుఁ డీచట నింకొక బాధాభావమును స్మరించె ననిరి (శం॥ భా॥ ౧, ౧, ౨) మఱియు జూడు శం భా ౩, ౨, ౧-౧౦ స్వప్నములలోనైన సుఖదుఃఖానుభవములు పూర్వసుకృత దుష్కృతముల ననుసరించి సమకూరునని శంకరుఁడు చెప్పినాఁడు (శం॥ భా॥ ౨ ౩ ౧౮) స్వప్నాను

అద్వైతము ప్రతిపాదించిన ప్రత్యక్షసిద్ధాంతము పూర్తిగా శాస్త్రీయముగాదు కాని, యందలి తాత్త్వికదృష్టి విలువగలది అంతఃకరణము, నది వస్తురూపవృత్తి వికారముల నందుట మున్నగున దంతయు సహేతుకముగా స్థాపితముగాదు దృశ్యమును ప్రదర్శించు నింద్రియ వేదనలతోఁగలిసి చూపట్టు మానసికసంస్కార రూపములకుఁగల ప్రాముఖ్యమును, సముచితస్థానమును బేర్కొనఁబడలేదు ప్రాకృతవిజ్ఞానములో ద్వైతభావమే లేదు, అది యొక యేకైక చేతనప్రవృత్తి దాని నతిక్రమించుటవలననే జ్ఞానాభివృద్ధి కలుగును. అద్వైతముయొక్కయు, సాంఖ్యముయొక్కయుఁ బ్రత్యక్ష ప్రమాణమునందలి గుణవిశేషణ మేమనఁగా, విజ్ఞానము కేవల మచేతన పరివర్తనమువలని ఫలితము కాదని నిశ్చయించుటే విజ్ఞానము ప్రాతిపదికమైన సత్యము, దాని కచేతన విషయము లెవ్వియుఁ గారణములు గాఁజాలవు ద్రష్టకు సంబంధములేని విషయమున కస్తిత్వము లేదని యద్వైతము చెప్పుటలో నర్థమేమనఁగా విషయమును బోషించు మూలాధారమైన సత్యమునకును విషయి కాధారభూతమగు సత్యమునకును భేదము లేదనియే ౧ ద్రష్ట విషయములన్నిటికి వ్యక్తిత్వముండవలెను గావునఁ బరిపూర్ణ నిత్యచైతన్యమును, శూన్యతయును బ్రత్యక్షవిషయములు గావు

తవ విషయములో ననవచ్ఛిన్నచైతన్యము స్వప్నములకు మూలాధారమని యొకప్పుడు చెప్పఁబడెను కాని యిది నిజమైనచో వ్యక్తిగతచైతన్యముతో నిమిత్తములేకుండఁగనే స్వప్నములు కలుగవలెను అట్లు కలుగుటలేదు సాక్షిరూపమగు నాత్మ తనతో సాహచర్యముగల విషయములనే ప్రకాశింపఁ జేయఁగలదు కాక, అహంకారాద్యవచ్ఛిన్న చైతన్యమే స్వప్నహేతువైనచో స్వప్నము గాంచువాఁడు స్వప్నములను దనయందే నిత్యము గాంచవలెను స్వప్నాధారమును, స్వప్నదృశ్యమును తాదాత్మ్యసంబంధమును గాని, యాధారాధేయ సంబంధమునుగాని కలిగియుండవలెను అప్పుడు స్వప్నదర్శన మిట్లుండవలెను "నేనొక హస్తిని" "నేనొక హస్తినైతిని" కాని స్వప్నగతుఁ డట్లుగాక పర్వతముపైనున్న హస్తినిఁజూచి తాను వేఱు హస్తి వేఱనియుఁ గాంచుచున్నాఁడు అందుచే నీ భావము నంగీకరింపకున్నచో, స్వప్నవైవిధ్యమునకు హేతువునుఁ జూపఁజాలము; ఏలన వ్యక్తులందఱకు ననవచ్ఛిన్నచైతన్యము సామాన్యమేగావున, నదియే స్వప్నాధారమైనచో, నందఱిస్వప్నములు సమానములై యుండవలెను

౧) ప్రమాతృసత్తాతిరిక్తసత్తాకత్వాభావః

౧౬ — అనుమానము.

అనుమానము దానికి నిమిత్తకారణమైన వ్యాప్తిజ్ఞానముచే సిద్ధించును "కొండ ధూమసహితమై యున్నద"ను దానిలోవలె హేతువునందు లక్షణ మిమిడి యున్నప్పుడును, "ధూమమున్నచోట నిప్పుండి తీరునను పూర్వానుభవ మానసిక సంస్కారము జాగృతమైనప్పుడు"ను, "కొండ మండుచున్న"దను ననుమానజ్ఞానము సిద్ధించుచున్నది హేతువునకును హేత్వాధార విషయముల కన్నిటికి సామాన్యమై యున్న సాధ్యమునకును సమాన లక్షణము లున్నప్పుడు వ్యాప్తి యగునని నిర్వచనము చేయఁబడెను సాధ్యహేతువ్యాప్తిదర్శనమువలనను, మఱియు నవ్యాప్త్యభావదర్శనము చేతను ననుమానము సమకూరును ౧ దీనినిఁ బోషించు నుపమానముల వలన సామాన్య సత్యస్థాపనమై, వ్యతిరేక లక్షణాభావముచే సమర్థింపఁబడును అద్వైతము ననుసరించి, "ఎచట ధూమమున్నదో, యచట నిప్పున్న"దను సర్వసామాన్య నిశ్చయజ్ఞాన వ్యాప్తివలననే యనుమానసిద్ధి చేకూరును "ఎచట నిప్పున్నదో, యచటఁ బొగ యుండదను సర్వసామాన్య వ్యతిరేకనిశ్చయవ్యాప్తి వలన నర్థాపత్తి లభించును సరిగాఁ జెప్పుచో నభావవ్యాప్తి యనునది లేదు, అన్ని సవికల్పక విషయములలో నభావాంశము కొంతయున్నది. కేవలాన్వయి సంబంధములు సాధ్యములుగా నంగీకరింపఁబడ వేలన నందు విపక్షమే లేదు ప్రతిలక్షణము దాని యభావ వ్యతిరేకరూపమగుట చేతను, సర్వాభావములు పరమసత్యమైన బ్రహ్మమందు వసించి యుండుట చేతను, నిర్గుణ మగుట చేతను, బ్రహ్మమునుగూర్చి కేవలాన్వయ సంబంధములు లేవు అనుమానమునకు స్వార్థ పరార్థ భేదము లున్నవని యద్వైత మంగీకరించును. పరమార్థానుమానమున నమూఁడంగములున్నవి, ప్రతిపాదన, హేతువు, నుపమానము గావచ్చును లేక ఉపమాన, ప్రయోగ, నిశ్చయములైనఁ గావచ్చును

౧) వేదాంత పరిభాష, ౧ అ సా చ వ్యభిచారాజ్ఞానే సతి సహచారదర్శనేన గృహ్యతే

౧౩ – శబ్దప్రమాణము

ఆగమప్రమాణము స్వతంత్రజ్ఞానమూలమని యద్వైతమంగీకరించినది ఒక వాక్యమందలి యర్థమే యితరప్రమాణములచేతను దోషముగా నిరూపింపఁబడనప్పు డా వాక్యము ప్రమాణవాక్యమే ౧

శంకరుఁడు స్ఫోటవాదమును ఖండించెను అక్షరములే పదమని యాతఁ డుపవర్షునితో నేకీభవించెను ఈ యక్షరములు నశింపవు, "ఏలన, నవి తిరిగి చెప్పఁబడినప్పు డా యక్షరములే యని గుర్తింపఁబడును" ౨ పదములు జాతిని లేక ఆకృతిని దెల్పునేకాని వ్యక్తిని దెలుపవు, ఏలన వ్యక్తులసంఖ్య యనంతమైనది వ్యక్తులకే జన్మలయములు లున్నవి కాని జాతులకు లేవందునఁ బదములకును, నవి సూచించు జాతులకును సంబంధము నిత్యమని చెప్పఁబడెను పదమున కర్థము శక్య మనియు, లక్ష్య మనియు ద్వివిధము శంకరుఁడు సామాన్యముల నంగీకరించి యవి పుట్టుక లేనివనియు, వ్యక్తులు మాత్రము పుట్టుక గలవనియుఁ జెప్పెను ౩ దృష్టము ననుభూతమునైన దాని

---

౧) యస్య వాక్యస్య తాత్పర్యవిషయీభూత సంసర్గో మానాంతరేణ న బాధ్యతే, తద్వాక్యం ప్రమాణమ్

౨) ఒక పదములోఁ గల యక్షరము లొక విశిష్టక్రమమును, సంఖ్యను ననుసరించి సంప్రదాయప్రయోగసిద్ధిచే నొక విశిష్టార్థమును గలిగియున్నవి ఈ యక్షరము లుపయోగింపఁ బడినప్పుడు బుద్ధి కవి యక్షరములుగాఁ దోఁచు, ప్రత్యక్షరమునకుఁ గల యర్థమును వరుసఁగా గ్రహించిన వెనుక, సముచ్చయార్థము బోధపడి, వాని విశిష్టార్థమును స్పష్ట మొనర్చును (శం॥ భా॥ ౧, ౩, ౨౮)

౩) అనంతరాద్వైతులు సామాన్యముల నంగీకరింపరు కారణములు ప్రత్యక్షానుమాన విషయములుగావు భిన్నవ్యక్తులలో నొకే సమానరూపదర్శనము సామాన్యత్వమును ఋజువుచేయదు (న తావత్ గౌర్గౌరితి అభిన్నాకారగ్రాహ్యప్రత్యక్షం జాతౌ ప్రమాణమ్ భిన్నోపమానములలో గోవును గ్రహించుట గోసామాన్యత్వమును ఋజువు చేయదు భిన్నపాత్రలలోఁ బ్రతిఫలించు చంద్రుని గ్రహించుటవలన నిత్యసామాన్య చంద్రాస్తిత్వమును నిరూపించుట కాఁజాలదు అన్ని గోవులయందు సమానగోస్వరూపములఁ జూచుటయు నిజముకాదు నిజమైనను, గోవులకు సామాన్యలక్షణము లున్నవనియే తెలియునుగాని సర్వసామాన్యత్వము స్థాపింపఁబడదు సర్వసామాన్యలక్షణయుగలదిగా నొక

కంతర్వర్తియై సామాన్యముండును భూలోకములో నున్న వస్తువులకు స్వర్గములోనున్న మూలరూపములే సామాన్యములు వానినిఁ బ్రమాణములుగాఁ గైకొని యీశ్వరుఁడు జగన్నిర్మాణమును నడపును

వేద మనఁగాఁ గాలాతీతమైన విజ్ఞానము, అందు సృష్టియొక్క స్థితికి సంబంధించిన శాశ్వతసూత్రము లున్నవి వేదము లపౌరుషేయములు, అవి దైవసంకల్పరూపములు ౧ వేదార్థము నిత్యమైనదే కాని, వేదవాక్యములు నిత్యములుగావు, ఏలనఁ బ్రతికల్పారంభమున నవి ఋషులచేఁ గల్పింపఁబడుచుండును వేదము లక్షర, పద, వాక్య సముచ్చయము లనియు, నవి సృష్ట్యారంభముననుండి, ప్రళయకాలమం దాకాశాది భూతములవలె నదృశ్యము లగుచుండు ననియు నద్వైతి విశ్వసించును "జగత్క్రమమునకు నిరోధకములగు ఘట్టములు తఱచుగా సంభవించుచున్నను, ననాదియైన సంసారమం దొక నియతత్వ మున్నది ౨ జగత్పరమార్థరూపము వేదములం దంతర్నిహితమై యుండుటచే నది నిత్య మగుటవలన వేదములును నిత్యములే యగును పౌనఃపున్యముగావచ్చు ప్రపంచరూపములకు నియతాకృతి యుండుటచేఁ గల్పాంతములవలన వేదప్రామాణ్యమున కనర్థము వాటిల్లదు ౩ పరమసత్యము నిత్యమైనరీతిగా వస్తుపరమార్థరూపములు నిత్యములుగావు, ఏలన నివి యవిద్యా సంజాతములు శబ్దములనుండి

గొవును మనము చూడము భిన్నావయవక్రమనిర్మాణము సామాన్యమును జూచినను, నది విశ్వసామాన్యలక్షణము కాఁజాలదు చూ తత్త్వప్రదీపిక పు ౨౦౩ సామాన్యములు లేవను బౌద్ధవాదములు చిత్సుఖియందుఁ బేర్కొనఁబడెను

౧) శం॥ భా॥ ౧,౧౩ పోల్చు ప్లేటో ప్రపంచముయొక్క నిర్మాణక్రమ రూపకే యీశ్వరమానసము

౨) డ్యూసేన్సు సిస్టం ఆఫ్ వేదాంత పు॥ ౯౦

౩) శ్రుతిచెప్పినరీతిగా (బృ॥ఉ॥ ౨,౪,౧౦) పరమేశ్వరుఁ డలసటలేని లీలతో సర్వజ్ఞాననిధులగు ఋగ్వేదాదులను మానవుఁడు విశ్వసించునట్లుగా నావిష్కరించెను తన్నామ్నముననే దేవ పశు మనుష్య వర్ణాశ్రమాది విభాగము లేర్పడెను అందుచేఁ బరమేశ్వరున కనితరసాధ్యములగు ననంతప్రజ్ఞాసామర్థ్యములుండవలెను (శం॥భా॥ ౧,౧,౩)

జగదుత్పత్తియైన శబ్దము జగదుపాదాన కారణముగాదు, బ్రహ్మమే యట్టికారణము. శంకరుఁడిట్లు చెప్పెను, "అవ్యయములగు పదము లున్నవి. వానియందిమిడియున్న శాశ్వతార్థప్రకటనముచేయు శక్తి నవి కలిగియున్నవి. అట్టి పదప్రయోగార్థతగల వస్తువులయుత్పత్తియే పదములనుండి జగదుత్పత్తియని చెప్పఁబడినది" ౧. శాశ్వతముగా స్వతంత్రములను చిచ్ఛక్తియు, సంకల్పశక్తియుఁ గల యీశ్వరుఁడీ పదములను స్మరించి, ప్రతికల్పారంభమునను వానికిఁ బునరావిష్కృతి యొసఁగును. సృష్టియనఁగా నీ పదముల యావిష్కరణమే, దీనిప్రవృత్తి కాలాతీతము, న్యాయమీమాంసాతత్త్వజ్ఞులు చూపినవానికంటె నితరాధారములు వేదప్రామాణ్యమును సమర్థించుటకుఁ జూపఁబడెను. వేదములీశ్వరస్వరూపము నావిష్కరించి, యీశ్వర భావగర్భితము లగుటచే శాశ్వత స్వయంప్రకాశ లక్షణము గలవి. రూపమున సూర్యకాంతి ప్రత్యక్షసాధనమైన విధమున, వేదప్రామాణ్యము స్వతస్సిద్ధము, సద్యస్సిద్ధము నైనది ౨.

స్మృతికిఁ బూర్ణప్రామాణ్యము లేదు. బుద్ధీంద్రియాతీత జ్ఞానము నిచ్చు శ్రుతి ౩కనుగుణమైన స్మృతియే ప్రమాణమగును ౪. జడ పదార్థమును, దానిలక్షణములను నిర్ణయించుటలో శ్రుతియైనను శాస్త్రమంత ప్రమాణము గాదు ౫. కాని ధర్మాధర్మ విషయములే స్మృతియే యేకైకప్రమాణము, పరమార్థస్వరూప విషయములో ననుమానము ననుభవ జ్ఞానముకూడఁ బ్రమాణములే ౬.

---

౧) శం॥ భా॥ ౧,౩,౨౮

౨) వేదస్య హి నిరపేక్షం స్వార్థే ప్రామాణ్యం రవే రివరూపవిషయే

౩) శం॥ ఉ॥ ౨,౧,౧

౪) శం॥ గీతాభాష్యము॥ ౩ ౬ ౬

౫) శం॥ భా॥ ౧,౪,౪ ౧౩,౭

౬) శం॥ భా॥ ౨,౧౧,౩

౧౮ — విజ్ఞానవాద నిరసనము

కొంతగా నిత్యమై గోచరించు బాహ్యజగద్రూపము శంకరుని యథార్థజగత్పటమునుండి తుడిచివేయఁబడలేదు ఒక యాసనమును గాని, బల్లనుగాని చూచుట కేవల మానసిక భావదర్శనమే యని శంకరుఁడు తలంచియుండలేదు అట్లు తలఁచుట ప్రత్యక్షసాక్ష్యమును త్రోసిపుచ్చి, భౌతికజగత్తునంత నొక వ్యర్థస్వప్నముగా భావించుటే యగును "మన విజ్ఞానమునకు బాహ్యములై వస్తువు లున్నవని యంగీకరించుట యనివార్యమైనది, ఏలన నొక స్తంభముగాని, యొక గోడగాని కేవల విజ్ఞానరూపమని యెవ్వఁడును భావింపఁడు, కాని ప్రతి వ్యక్తియు స్తంభమును గోడయు జ్ఞానవిషయము లని యెఱుఁగును" "బాహ్యవస్తువులు లేవనువారు, మనస్సులో గోచరించిన రూపములే బాహ్యమున నున్నట్లుగా గోచరించుచున్నవని చెప్పుటచే నీ విషయ మందరకును విశదమగుచున్నది" "జ్ఞానము వేరు, వస్తువు వేరు", వస్తువైవిధ్యముచే జ్ఞానవైవిధ్య మేర్పడుచున్నది మనము వస్తువులను జూచుచున్నాము, మిథ్యాదృశ్యములను ధ్యానించుటలేదు మనము చూచుటలోని మానసికప్రవృత్తి మనము చూచిన వస్తుహేతువుకాదు, వస్తుస్వభావము మనఃప్రవృత్తి హేతువగుచున్నది ఒకవ్యక్తి చిత్తమునకు గోచరించుటమాత్రమే వస్తులక్షణమంతయుఁగాదు మనమొక దుఃఖమును జూచినపుడైన నది కేవల మానసిక వికారముకాదు ఏ జ్ఞానవిషయమునకైనను గల యస్తిత్వ వాస్తవికత్వములు దానికి నున్నవి వస్తువు లెట్లున్నవో మనము వానినట్లే చూచుచుంటిమి, అవి యెట్లు గోచరించుచున్నవో యట్లే యున్నవి తాత్త్వికముగానైనను, శంకరుఁడు విషయాస్తిత్వము నంగీకరింప వలసి వచ్చినదని మనము ముందుఁ జూడఁగలము ఏలనఁ దెలియుట లేక యెఱుకయే చైతన్యము, దానికి గుణముకాని వేరుదశలుకాని లేవు అది శుద్ధనిర్గుణస్వచ్ఛత గలది వస్తు లక్షణగతి క్రియాదు లన్నియు వస్తుప్రపంచములోనివే పరికించుట, దర్శించుట, స్మరించుట, భావించుట, మనన మొనర్చుట, నిర్ణయించుట, తర్కించుట, విశ్వసించుట మున్నగువానిలోఁ గల భేదములను గుర్తించుటకుఁ గారణము వస్తునానాత్వమే శుద్ధచైతన్యమిచ్చుటయు లేదు, పుచ్చు

కొనుటయులేదు విపరీతదర్శనముసందైన నేదోయొక విషయముండును అందువలననే శంకరుని తత్త్వమందును, బ్రాడ్లే తత్త్వమందునుఁ బరిపూర్ణసత్యములు లేవు, కేవల విపర్యాసములును లేవు ౧ యథార్థ భావములు మన ప్రయోజనసిద్ధి కనుగుణములై, సత్యమొక సమన్వయసిద్ధిగల పూర్ణరూపమును భావమునకు సరిపడును, విపరీతభావములట్లు సరిపడవు మనము చూచి, చవిగొని, స్పృశించి యనుభవించు జగత్తు తత్కార్థలమైన మనతో సమానముగా నిజమైనదే ౨ మనస్సు తన ప్రమాణములతో నొకవైపునను, దన్మూలమున నది గ్రహించు ప్రపంచ మింకొకవైపునను గలిసి వర్తించుచున్నది సర్వతత్త్వ కేంద్రసత్యమగు విషయివిషయ సంబంధమును శంకరుఁ డంగీకరించి, కేవల విజ్ఞానవాదనమును, భౌతికవాదమును, మన కనుభవసిద్ధమగు జగత్తును సమగ్రముగా నిరూపింపఁ జాలదని ప్రకటించినాఁడు విజ్ఞానవాదమును ఖండించుటే కాక శంకరుఁడు జాగ్రత్స్వప్నావస్థాభేదమును గూడ నొక్కి చెప్పెను స్వప్నానుభవములు జాగ్రదనుభవ వ్యతిరేకములు కాఁగా, జాగ్రదనుభవములు మాత్రమే యితరానుభవములచే నిర్మూలితములగుటలేదు ౩

జగద్వస్తువు లూహాకల్పితములు గావని శంకరుఁడు వివరించియుఁ దాత్త్వికలక్ష్యము ననుసరించి, మన జ్ఞానవిషయము లన్నియు విషయ చైతన్య రూపములని చెప్పెను పారమార్థికముగాఁ జూచినచో జ్ఞాన

---

౧) విశేష హేతువివరణము నటుంచి వ్యావృత్తిలో సత్యాసత్యములు పూర్ణసత్యములుగావు, పారమార్థికముగా వానికిఁ భేదము ప్రమాణభేదమే (ట్రూత్ అండ్ రియాలిటీ పు పు ౨౫౧) బౌద్ధవిజ్ఞానవాదమును శంకరుఁడెట్లు ఖండించెనో ప్రథమ భాగమునఁ జూడనగును

౨) బ్రహ్మసూత్రభాష్యము వ్రాయుచు శంకరుఁ డిట్లు నుడివెను తెలియుట కవకాశములేని బాహ్యవిషయమున్నదని చెప్పరాదు గోచరించు వస్తువొకటి చూడఁ బడెను గాని, చూచుటకుఁగన్ను మాత్రము లేదనుట యెంతదో జ్ఞానము లేకున్నచో జ్ఞాన విషయమును లేదు (౨-౨)

౩) నైవం జాగరితోపలబ్ధమ్ వస్తు స్తంభాదికం కస్యాంచిదప్యవస్థాయాం బాధ్యతే (౨-౨-౨౯)

విషయములు జడపదార్థ, చలన, భౌతికశక్తి, మానసికరూపములుగాఁ దలఁప రాదనియు నివన్నియు బుద్ధికల్పితభావములే యనియు నాతఁడు చెప్పెను వస్తువులకు స్వతంత్ర స్థితిలేదు, నాయొక్కగాని, నీయొక్క గాని విజ్ఞాన విషయము అవి కాకున్నను, నీశ్వరుని జ్ఞానవిషయములై యున్నవి ౧ ఈశ్వరుని విజ్ఞానదృష్టికి, స్వీయజ్ఞానము గల జీవుల తోడను, విషయములతోడను గూడిన బ్రహ్మాండము లన్నియు బ్రత్యక్ష ములు అవిచ్ఛిన్న జగత్క్రమమునకు నిరవధికమగు నీశ్వరదృష్టియే కారణము జీవవస్తుజాలమున కంటె నాత డధి కౌన్నత్యముగలవాఁడు అతనిలో ననంతవిషయజాల మత్యంత ప్రత్యక్షమైయున్నది సృష్టిచేసి, సృష్టిలోని సర్వము నెఱుఁగు విశ్వైకశక్తి యాతనిది మన జ్ఞానవిషయ ముల నెట్లు మన ముపయోగింతుమో, యదేవిధముగా నీశ్వరుఁడు బ్రహ్మాండనిర్మాణ చోదనసామర్థ్యమును గలిగియున్నాఁడు ఈశ్వరు నఖండజ్ఞానము దానివిషయమైన యనంత బ్రహ్మాండము సంకుచిత ములై, యజ్ఞానవశములైన జీవకోటిగను, దానికి విషయమైన జగత్తు గను మారినవి సర్వవిషయము లీశ్వరచైతన్య పోషణములోనున్నవి ఈశ్వరచైతన్య మెఱిఁగినచో నది యంతులేని మహావిజ్ఞానసాగర స్వరూపమై గోచరించును జీవుఁడజ్ఞానమునుండి మేల్కాంచినచోఁ దన్నుబంధించు నుపాధులను దిగఁద్రొక్కి సాగరంజలమంతయు లవణ ముతో నిండియుండునట్లు, విశ్వమంతయు బాహ్యాభ్యంతరముల సర్వత్ర ఆత్మమయమై యున్నట్లు తిలకించును సరిగాఁజెప్పుచో, సృష్టిలోని సర్వవిషయములు నాత్మమయములే (ఆత్మన ఏవధర్మాః) ౨ విషయివిషయముల కతీతమైన పరమసత్యస్వరూపమే యాత్మ స్వరూపము, తదన్యమేమియునులేదు విషయివిషయభేదమున్నచో, నాత్మపరమ ద్రష్టయై సర్వసృష్టియు నాతని విషయ మగును మన మందరము పరిచ్ఛిన్నజీవులమై విషయప్రపంచభాగమాత్ర భోక్తలమగు దుము భౌతికరూపములు, మానసికదశాపరంపరలు మనకెట్ట యెదుట

---

౧) విజ్ఞానవాది యనఁబడు బర్క్లీకూడఁ జగన్నిర్మాణమును దిలకించు నొక దేవు నూహించెను వ్యక్తుల కతీతభావము లన్నియు నీశ్వరునం దున్నవి

౨) శం భా శై॥ ఉ॥ ౨, ౧

నున్నవను వాదముతో సర్వమాత్మమయమని చెప్పు శంకరుని సిద్ధాంతమును నిరసింప యత్నించుట నిష్ప్రయోజనము అవి లేవని శంకరుఁ డనఁడు వ్యావహారిక సత్యములను జేఁబూని, పారమార్థిక సమస్యలను బరిష్కరింపఁ బూనుట వ్యర్థప్రయత్నము

శంకరుని పారమార్థిక సత్యసిద్ధాంతము నిజముగా నత్యంత హేతుబద్ధమైన యథార్థవాదము పారమార్థిక లక్ష్యము నన్వేషించుటకు వ్యక్తికిఁ బూర్ణస్వాతంత్ర్యమున్న౧ నుండవచ్చునుగాని, పరమార్థము మాత్రము వీనితో నిమిత్తములేని స్వతంత్రపదార్థము౨ సత్యాన్వేషణ కృషి మనము చేయవచ్చును, జేయకుండవచ్చును ఇది మనస్వేచ్ఛలోనిదే కాని మన మట్టి ప్రయత్నమునకు నడుము కట్టుకొంటిమా, సత్యస్వరూపము నున్నరీతిని మన మంగీకరించి తీరవలయును౩ జ్ఞాన మెన్నఁడును సృజింపఁబడుటగాని, సముత్పత్తియగుటకాని జరుగదు, అది యావిష్కృతమగును ఆవిష్కరణ విధానము కాలగతమైనది కావచ్చునుగాని, యావిష్కృతి నొందినది మాత్ర మకాలబాధితము జ్ఞానమునకుఁ జరిత్రలేదు, మనఃప్రవృత్తి పరిణామమున కున్నది ప్రత్యక్షానుమానములు వ్యావహారిక జీవితావధులలో జ్ఞానావిష్కృతికి సాధనములు

౧౮—సత్యనిర్ణయ లక్షణము

అద్వైతము ననుసరించి, మానసవృత్తి కొకవిషయముండవలెను విషయము మానసవృత్తియే కావచ్చును లేక మఱొకటి కావచ్చును అదియొక బాహ్యవిషయమును దానిరూపానుగుణవికారము నొందినపుడు గ్రహించవచ్చును లేదా తన్నుఁ దానే గ్రహింప

---

౧) పురుషచిత్తవ్యాపారాధీనము

౨) నవస్తుయాథాత్మ్యజ్ఞానమ్ పురుషబుద్ధ్యపేక్ష్యమ్

౩) శం భా ౧, ౧, ౪

వచ్చును ౧. విషయగ్రహణమును గ్రహించుటననది లేదు, ఏలన సర్వగ్రహణములును స్వప్రకాశములైనవి. ఒక విషయగ్రహణ వ్యాపారమునకును, దాని గ్రహణమునకును మధ్య నెట్టి మానసవృత్తియును లేదు. ఒక విషయగ్రహణజ్ఞానము ప్రత్యక్షము సద్యస్సంపాదితము నైనది. ఒక మానసవృత్తిని గ్రహించుటలోఁ బ్రత్యక్ష బుద్ధ్యవలోకన మున్నది ౨. జ్ఞానక్రియలు స్వప్రకాశము లనఁగా, స్వీయజ్ఞానమునకే యవి విషయములు ౩. జ్ఞానము ప్రత్యక్షసిద్ధి గలదనఁగా, దేనివలన నది జ్ఞానమని తెలియునో తన్మూలముననే యది ప్రమాణమగును. అందుచే సర్వజ్ఞానమును సత్యమైనదే.

నిజము కానిదానిని మనము భావింపఁజాలము. భావింపఁ గలిగినచో సత్య మలభ్యమగును, ఏలన మనము సత్యము నెఱుఁగుటకే ప్రమాణము నుపయోగించినను, నది మనస్సహజమైన లోపమును బూరింపఁజాలకుండును, కారణము మనము గైకొన్న ప్రమాణముకూడ మన బుద్ధివ్యాపారమే, అందుచేనది బుద్ధిసహజమైన సంశయాకులితమగును. అందువలన నిజముకాని యాలోచనము లేదనియు, నది మానవుల రాగద్వేషాది మేఘావృత మైనప్పుడే సత్య మనృతముగాఁ జూపట్టుననియు నంగీకరింపవలెను. శ్రుతిప్రమాణముకూడ మన కిచటఁ దోడ్పడదు, ఏలన నది వ్యక్తియొక్కయు, సత్యస్వరూపముయొక్కయు లక్షణములను మార్చలేదు, మఱియు శ్రుతి ప్రకటించు ననుభవ జ్ఞానమును, సత్యమని నిరూపితమగువఱకుఁ దాత్కాలికముగా నంగీకరింపవచ్చును

---

౧) స్వవిషయవృత్తి

౨) కేవలసాక్షివేద్యత్వము॥

౩) ఏ జ్ఞానక్రియ తాను దర్శింపఁబడదో, యది విషయగ్రహణశక్తిగలదను భట్ట సిద్ధాంతము దోషకలితము. జ్ఞానక్రియ అచేతనవస్తు లక్షణములు గలదికావు కావున, నొకదానికొకటి విషయము కాఁజాలదు. ప్రభాకరుని మతము నిదియే. కొందరు బౌద్ధులు జ్ఞానక్రియ స్వీయజ్ఞానము కలిగి తన్నుఁదానె యావిష్కరించుకొను ననిరి. అది సాధ్యమిడదని యద్వైతసిద్ధాంతము. ఒక జ్ఞానక్రియ యింకొకదానికి విషయముకాఁ గలిగినచో, యనవస్థానంతముగాఁ గావచ్చును

జ్ఞానమంతయు నీ విధముగా స్వతస్సిద్ధ ప్రామాణ్యయుక్తమై యుండఁగా దాని స్వప్రకాశలక్షణము మన మానస దోషములచే నాచ్ఛాదితమైనది మన వ్యావహారిక ప్రపంచజ్ఞానము నిర్దుష్టమైనదని తెలిసికొనుటకు, వ్యావహారిక పరీక్షా సూత్రములైన సామ్యత, వ్యవహారసిద్ధి, సామరస్యాదు లుపయోగించును "ఒకవస్తు యాథార్థ్యము మానవ భావములపై నాధారపడదు అది వస్తువుపైనే యాధారపడును ఒక స్తంభము నొక స్తంభమనియో, మనుష్యుఁడనియో, మఱొకటనియో చెప్పుటచే దాని స్వస్వరూపము సిద్ధించదు అదియొక స్తంభమనుటే సత్యమున, వస్తుస్వరూపాను గుణమునునై యున్నది" వస్తువుల స్వరూపమును గూర్చిన పరీక్ష, వస్తుస్వభావమునకు సరిపడుటే ౧ సత్యానృతములు రెండును వస్తుసంబంధులేయని శంకరు నభిప్రాయము కాని పారమార్థికముగానున్న దొకటేవస్తువు, అది బ్రహ్మపదార్థమే, ఏ భావమును దానికి సరిపడదు అందుచే మన నిర్ణయము లన్నియు నసమగ్రములు

అబాధానియుతి సత్యమునకుఁ బ్రమాణమని శంకరుని నిశ్చయము అబాధితమగు జ్ఞానమే సత్యము ౨ అవక్రదండ ముదకములో వక్రమై తోఁచును. నీటిలో దాని వక్రత, దానియవక్రత స్పర్శ కెంతనిజమో, యంతయే నేత్రమునకు నిజము నేత్రము చేసిన నిర్ణయమును స్పర్శ సవరించును దగుటచే స్పర్శ, దృష్టికంటె నధికతరమైన స్థిరత గలది ఈ నిర్వచనము సత్యముయొక్క సామరస్య స్వభావమును నిరూపించును కాని సర్వవస్తువుల నొక యేకత్వసిద్ధిలో మనము దర్శించఁగలమా? జీవిక

---

౧) ఏవం భూతవస్తు విషయాణాం ప్రామాణ్యం వస్తుతంత్రం శం॥భా॥౧,౧,౨

౨) భామతి అబాధితానధిగతా సందిగ్ధబోధ జనకత్వంహి ప్రమాణత్వం ప్రమాణానాం, (౧,౧,౪) మఱియుఁ జూడు వేదాంతపరిభాష, అబాధితార్థ విషయజ్ఞానత్వం, "వస్తు వెట్లున్నదో దానినే చెప్పు జ్ఞానము ప్రమాణముకాదు వేఱొకరీతి చెప్పుటచే నప్రమాణమును గాదు దేని విషయమనంతర మెద్దానిచేతను నిరసింపఁబడదో, యదే ప్రమాణము దేని విషయము నిరసింపఁబడునో, యది ప్రమాణముకాదు ఇట్టి ప్రామాణ్యము శ్రుతి సిద్ధమైన బ్రహ్మజ్ఞానమునకే కలదు మఱే యితరజ్ఞానమునకును లేదు (అద్వైతసిద్ధి, ౧, ౨)

మును గూర్చియుఁ బ్రపంచమును గూర్చియుఁ బరిపూర్ణజ్ఞానముగల వ్యక్తి యెవఁడైన గలఁడా? గతమును గూర్చి మనకుఁ దెలిసిన దల్పము, అనాగత మేమియును దెలియదు, వర్తమాన మత్యంత వైపుల్యముగల దగుటచే దుర్గ్రాహ్యము - ఏది యనుభవాంతరముచే మూలపరివర్తన మందునో, యది స్వస్వరూపముగాదు, దాని సత్య స్వరూపమందులేదు స్వప్నదశలు జాగ్రదనుభవము చేతను, జాగ్రదను భవము బ్రహ్మానుభవము చేతను నిర్మూలితమగుచున్నది బ్రహ్మాను భవమును ద్రోసిపుచ్చిన దేదియును లేకపోవుటచే నదియే శ్రేష్ఠతను మైనది ౧ ఈ పరీక్ష యన్నియు వ్యావహారికము అనుమాట మనము మఱువరాదు శంకరు ననుసరించి, బ్రహ్మజ్ఞానము పూర్ణసత్యసాక్షి, కారణ మిచట జ్ఞాతృజ్ఞేయము లేక స్వరూపమే తార్కిక నిరూపణము వ్యావహారిక జగత్తులోనిది, ఇచట జ్ఞాతృజ్ఞేయైకత్వము, మన మానసిక దృష్ట్యవరోధములచే నిరుద్ధమైనది దీనినే యొక మాటలో నవిద్య యనిరి తర్కప్రమాణము మన దృష్ట్యవరోధములను విచ్ఛేదమొనర్చి, సత్యముయొక్క స్వతఃప్రమాణ స్వభావము నావిష్కరించును తార్కిక సూత్రము లుపకరణముల వంటివి, అవి దోషనివృత్తి కుపయోగించును, వానివలన మన మానసిక జాడ్యములు తొలఁగిపోవును

౨౦—వ్యావహారిక జ్ఞానలోపము

జ్ఞాతజ్ఞానజ్ఞేయ భేదములందు వ్యావహారిక జ్ఞానము విహరించును, ౨ సత్యమున కిట్టిభేదములులేవు ౩ సత్యము సర్వసంబంధదూర మైనచో, సంబంధసమ్మిళితమగు విజ్ఞానము సంపూర్ణత లేనిదని చెప్ప వలెను వస్తుస్వరూపమును జూపఁ జాలనిదగుటచే నది యవిద్యయనఁ బడును శుద్ధచైతన్య స్వరూపమగునాత్మ జ్ఞానవిషయముగాదు ఆత్మ

---

౧) బాధః జ్ఞానాంతరాభావాత్, (శం॥ భా॥ ౨,౧,౧౪)

౨) అవిద్యాకల్పితం వేద్య వేదితృ వేదనాభేదం (శం॥భా॥౧,౧౪)

౩) స వి సా సంగ్రహము ౧,౨,౬౦ చూ అద్వైతమకరందం పు॥౨౬ చూ॥ శం॥ భా॥ గౌడపాదకారిక ४,౭౦

జ్ఞానప్రవృత్తికి విషయికాని, విషయముకాని యెన్నఁడును గాఁజాలదు నిజమగు నాత్మజ్ఞానమునందు, విషయి, సంపూర్ణముగా విషయములో గోచరించి, యేమియు మిగులకుండును ఏ మానసికావస్థలోను, విషయి, తనయెదుటఁ దాను విషయముగాఁ జూపట్టదు ౧ ఏదియైనను దేశ కాలస్థ మగునప్పుడే విషయము కాఁగలదు కాని దేశకాలములును, వాని యందుండు విషయములునుగూడఁ దమ్ముఁబోషించు నాత్మసంబంధులై యున్నవి అందుచే సర్వజ్ఞానమునకు సర్వసాక్షియగు నదవ్యక్తము నగ్రాహ్యమునైనది ౨ యథార్థవస్తువు నొక జ్ఞానవిషయముగాఁ జూచుటకసాధ్యమగుట వలననే, మనసర్వజ్ఞానమందు నేదో యతీతమైన దున్నదను సూచనకు హేతువగుచున్నది జ్ఞానపరిణామము పరమ సత్యా విష్కరణమేకాని, యట్టిపరిణామములో సత్యమును దర్శించుట దుస్సాధ్యము సత్యవస్తు జగత్తునకును, దేశకాలములకును 'ఆత్మ'యే మూలాధారమగుటచే, నాత్మను దానిసంతతియనఁగగు వస్తుజాలములో సంకుచిత మొనర్చి తెలిసికొన యత్నించుట వ్యర్థప్రయత్నమగును "నిన్ను నేనెట్లు తెలిసికొందు" నను ప్రశ్న సోక్రటీసును క్రిటో యడిగిన "నిన్ను నేనెట్లు సమాధిచేయుదు'' నను ప్రశ్నవలెనే యర్థ రహితమైనది ౩ ఆత్మజ్ఞానమనున దంతఃకరణ సహితమగు నాత్మకే సాధ్యమగునది ౪

---

౧) చూ శం భా తై॥ ౨,౧

౨) అవ్యక్తమనింద్రియగ్రాహ్యం సర్వదృశ్యసాక్షిత్వాత్ (శ్వే, ౨, ౨౪)

౩) తాను దేశకాలసంబంధమగు నుపాధినుండను గాననియు వానికతీతుఁడ ననియుఁ జెప్పినవాదమును క్రిటో యంగీకరించి వెంటనే క్రిటో ప్రశ్నను సోక్రటీసు హేళన చేసి పలికినాఁడు చూ॥ ౬ ౨ పుట

౪) ఆత్మకుఁ బ్రత్యభిజ్ఞయుండవచ్చును విషయమును గుర్తించుకర్త, అంతః కరణసహితమగు నాత్మ గుర్తింపఁబడు విషయము కాలత్రయానుభవ సహితమగు జీవాత్మ, ఉపాధిభేదములవలన నొకే జీవాత్మ కర్తయు విషయియునుగూడ నగును "నేను బూర్వమెవఁడనో యిప్పుడు వాఁడనే" యను రూపములోఁ బ్రత్యభిజ్ఞవలన జ్ఞాన సిద్ధమగుచున్నది సోల్ప్ కాంటు సిద్ధాంతము ఈ 'నేను వాఁడు, అది' యను విషయిలవలన మనకుఁ దెలియున దేదో యతీతమైన కర్తృభావము దానిని

పశ్వాదులకుఁగల జ్ఞానవర్గమునకుఁ జెందినదే మనుష్యజ్ఞానమని యుపమించి, మనవ్యావహారిక జ్ఞానమందుచే సత్యసందర్శన సామర్థ్యము లేనిదని శంకరుఁడు పలికినాఁడు ౧ "ఏలననెట్లు పశువులు, పెద్దచప్పుడు వినఁబడినచో నా ధ్వని వానికి భయావహమైనట్లు గోచరించి నప్పుడవి దూరముగాఁ దొలఁగుటయు, నిష్టమైనచో దానిని సమీపించు టయు జరుగునో అనఁగాఁ జేతితో నొకకఱ్ఱనెత్తియున్న మానవు నవి చూచి 'వాఁడుకొట్టును' ని తలఁచి, తలఁగి పోఁజూచును, అట్లే చేతినిండఁ బచ్చికతో నెదుటనున్న వానినిఁజూచి సమీపించును—అదే విధముగాఁ గొంచెమెక్కువ పరిణతిఁబొందిన మనుజులును దమకంటె బలిష్ఠులు కృపాణహస్తులై యెదుటఁ జూపట్టినప్పుడు వారికి వెనుదిరిగి తొలఁగి పోవుదురు ఈ విధముగా జ్ఞానవిషయ సాధనములలో మనుజులు పశువులు సమానమే పశువుల విషయములో ప్రత్యక్షాది ప్రక్రియ లవివేకపూర్వకములై నడచును కాని పరిణతచిత్తులైన మానవుల విషయములోనైనను ఒకసామాన్య లక్షణములే యున్నవి"

అనఁగా మనఃప్రవృత్తికిఁ గావలసినదానినే పరికించు స్వభావ మున్నదని శంకరుని నభిప్రాయము మనవ్యావహారిక ప్రయోజన ములే మన యాలోచనల నన్నిటిని నిర్ణయించును 'ఎద్దుకంటిదీపము'

తద్గుణగణములవలననే లేక, యితరవస్తువున కదికల్పించు లక్షణములవలననే మనము గ్రహింతుము అట్టి యితరవస్తువులనుండి దానిని వేరుచేసినచో మనకెట్టిభావమును గలు గుట కవకాశములేదు నిజముగా దని నెఱుఁగుటకై దానిచుట్టును దిరిగి తిరిగి, దానిని గూర్చి యెట్టి నిర్ణయమును జేయుటకై దాని ద్వారముననే చేయవలసియుంటిమి ఇచట మనకొక దుస్తరమైన పరిస్థితి యేర్పడినది దానినుండిలేదు ఏలన, మన విజ్ఞానము మనకుఁ జూపునదొక వేరైన విషయముకాదు బయటపడు మార్గము సర్వవిషయముల కును సామాన్యమైన రూపవేయది (కెయిర్డు క్రిటికల్ ఫిలాసఫీ అఫ్ క్యాంటు వాల్యూము ౨ పు ౨౫) విషయిని సర్వవిషయగుణాదుల నుండియు వేఱుపఱచి భావించుట కవకాశమున్నదిగనుక, ఎవయికూడ విషయములలో నొకటైయుండఁగలదని డేకార్టేచెప్పినాఁడు కాని యూహాసాధ్యమగునది యథార్థమగు స్థితిగలదని తలఁపఁబడినది

౧) పశ్వాదిభిశ్చావిశేషాత్ (శం॥ భా॥ ఉపోద్ఘాతము) చూ॥ డ్యూసేన్ సిస్టమ్ అఫ్ వేదాంత పు ౫౮)

కాంతినంత నొకేస్థలమునఁ బ్రసరింపఁజేసినరీతిగా మన యంతఃకరణము మనచిత్తచైతన్యము నొకేసంకుచిత విషయముపైఁ గేంద్రీకరింపఁజేయ సాయపడును మనము చూచువిషయములలో నేది మన ప్రయోజనానుగుణమో దానినే మనము గుర్తింతుము మన యవసరములు, ప్రయోజనములు మనముకల్పించు సామాన్య ధర్మనియమములనుగూడ నిర్ణయించుచున్నవి

తర్కసిద్ధమైన భావనాశక్తి, యెంతపరిణతిగాంచినను సత్య సందర్శన సమర్థముగాదని శంకరుని నిశ్చయము. వాల్టైర్ యొక్క తత్త్వప్రదీప్తమైన భావకల్పనములో నించుమించుగా నొకసహస్ర సంఖ్యగల యింద్రియములుగల మానవులైనను, తమకంటె దురదృష్ట వంతులు పంచేంద్రియసమన్వితులు మాత్రమేయైన మానవులకంటె నొక్క యడుగుకూడ సత్యమున కెక్కువసమీపమునకుఁ బోఁజాలరని వచింపఁబడెను భౌతికశాస్త్రము పరిశోధించి తెలుపు బాహ్యప్రపంచజ్ఞాన మెంత వరకు యథార్థజగత్తునకు సంబంధించినదో నిశ్చయించి చెప్పుట దుస్తరము. మన మీ విషయమునుగూర్చి యాలోచించిన కొలఁదియు నింద్రియములవలన లబ్ధమైనప్రపంచము యథార్థమైనదని నిర్ణయించు టెక్కువ దుస్సాధ్య మగుచున్నది అంధునికంటెఁ బంచేంద్రియపరిణతిగల మానవుఁ డెక్కువె ఱుఁగును కంటికి గోచరించు జగత్తుకంటె స్పర్శకుఁ దెలియునదెక్కువ విపులమైనరీతిగా నింద్రియగోచర జగత్తుకంటె యథార్థ జగత్తు విపులతరము కాఁగూడదా? అదేవిధముగా, నొక యంధజాతి యొక్క జ్ఞానము దృష్టిలాభమువలన నతిశయమగురీతిగా, టెన్నిసన్ కవి నుడివిన, "ఉన్నతము నుత్తమము" నగు నింద్రియమేదైన సిద్ధించినయెడలను, శ్రుతివచనములోని బ్రహ్మానుభవసిద్ధి చేకూరినయెడలను, మనకు నేటిబుద్ధికిఁ జూపట్టుజగత్తుకంటె సర్వవిధముల నుత్కృష్టమైన యత్యంతవిశాలజగత్తొకటేల గోచరింపరాదు? అనఁగా నింద్రియలబ్ధము, భౌతికశాస్త్ర సిద్ధమునైన జగత్తునుగూర్చిన యవిశ్వాసముతో నీభావమును మేము ప్రకటించుటలేదు మన కున్నతదృష్టికలిగి, దీని కతీతమగుస్థితికి మార్గము గోచరించువరకు నింద్రియగోచర ప్రపంచము తదనుగుణమగు యాథార్థ్యమునుమాత్రమే కలిగియుండఁగలదు

మానవ మానస ముపయోగించు ప్రతి భావకల్పనమును నిశ్చయార్థము నెద్దానినిఁ జూపలేదని రుజువుచేయు నిమిత్తము శంకరుఁడు సునిశితమగు తర్కవాదముఁ బ్రదర్శించి, మన విజ్ఞానమునకంతకు మూలభూతమగు నొక ప్రధానలోపము గలదను నిశ్చయము నాతఁడు శాసనాధికారముతోఁ బ్రకటించెను మనయనుభవమును గూర్చి మనము విశృంఖల ప్రసంగములు చేయుదుముగాని, దృగ్దృశ్యములకుఁగల నిజమగు సంబంధ మెట్టిదో మనమెఱుఁగము ద్రష్టయగు చైతన్యము తాను బ్రకాశింపఁజేయు విషయముతో నేదోయొక సంబంధమును గలిగి యుండవలెను అదియే లేకున్నచో, విషయస్వభావముతో నిమిత్తము లేకుండ నెప్పుడైన నెట్టిజ్ఞానమైన నుండవచ్చును ఈ విషయి విషయ సంబంధము సంయోగమునుగాదు, సమవాయమునుగాదు, అనఁగా బాహ్యమునుగాదు, ఆంతరంగికమును గాదు విషయమున నుత్పత్తియగు జ్ఞాతతయే విషయ వాస్తవికతకుఁ బ్రమాణమని చెప్పిన కుమారిలుని భావము యుక్తముకాదు, ఏలన నట్టికార్య మంగీకారయోగ్యముకాదు. వ్యవహారప్రయోజన సిద్ధి నిచ్చునవే వస్తువు లనునది సత్యము గాదు మనదృష్టికి గోచరించు నాకాశమువంటి నిరర్థకవస్తువు లెన్నో యున్నవి వస్తుయాథార్థ్య మనఁగా జ్ఞానకరణమునకు వస్తువు విషయమగుటయే కాఁజాలదు, ఏలన నిదిదృష్టవిషయములకే చెల్లును గాని, స్మరింపఁబడిన వానికిఁగాని యనుమానింపఁబడిన వానికిఁగాని సమన్వయించదు మఱియుఁ బ్రత్యక్షమునందు వస్తుస్వభావము ననుసరించియే చేతనవృత్తిరూప మేర్పడునుగాని యనుమితవిషయ మిట్టిది గాదు దృగ్దృశ్య నిశ్చయసంబంధమెట్టిదో మనకుఁ దెలియదు సరిగా మఱివినచో మనజీవిత మంతయు మనప్రవృత్తియంతయు విషయ ప్రపంచమునకుఁ జెందినదే, దానితోఁగలిసి దృక్చైతన్యమున్నదని చెప్పఁగలము, ఈ సాహచర్యము మనకుఁదెలిసినదివలె గోచరించును, ఏలన నిందు దృగ్దృశ్యము లొకే విశ్వ చైతన్యాంతర్గతము లగుటచే వ్యతిరేకములు గావు

సత్యము నెఱుఁగుటకే మన మనశ్శక్తి యంతయుఁ గృషిచేయుచున్నది; కాని దురదృష్టవశమున, సత్యమును సత్యేతరమైనదానికి

సంబంధింపఁ జేసినఁగాని యట్టి కృషి జరుగదు యథార్థవస్తువు సత్యముసు గా దసత్యమును గాదు అదియున్నదని మాత్రమె చెప్పవలెను కాని మనజ్ఞానము ననుసరించి, దాని కేవో లక్షణముల నాపాదింతుము జ్ఞానమంతయు, నింద్రియ సంబంధమైనదికాని, మనస్సంబంధమైనది కాని, పరమార్థము నావిష్కరించుటకే ప్రయత్నించును.౧. ప్రత్యక్షము తత్పూర్వము కాని యనంతరము కాని యుండక, కాలములో నొక క్షణమందుండు నది మాత్రమే, కాని యది కాలాతీతమగు సత్యమునే సూచించును, కాని సత్యము నది ప్రదర్శించుట కసమర్థమైనది సత్యముసు గ్రహించుటలోఁగల సామర్థ్యలోప మన్ని జ్ఞానరూపములకు సమానమే. ద్రష్టకు వర్తింపఁజేయుటకు మనము చెప్పు ప్రతిలక్షణము లోప భూయిష్ఠమే యగుటచే, నీ భావములో మన నిర్ణయములన్నియు నయుక్తములే మనము సత్యమనఁగా సత్యమనియే చెప్పవలెను, లేదా సత్యమనఁగా 'అ' 'ఆ' 'ఇ' యనియో చెప్పవలెను మొదటి పద్ధతి విజ్ఞానమున కుపకరించునదికాదు, రెండవదే మన విజ్ఞానముచేయుచున్న పద్ధతి సత్యమనునది వేఱొకటియని, యనఁగా సత్యేతరమైనదేదియో యని చెప్పుచున్నది సత్యము తద్భిన్నమైన దాని నారోపించుటనే శంకరుఁడధ్యాసయని పలికినాఁడు ౨. అధ్యాసయనఁగా నొకవస్తు వదికాని రూపముగా గోచరించుట ౩ ఒక దీపము రెండుగాఁ జూపట్టుటయో లేక రజ్జువు సర్పముగాఁ గన్పట్టుటయో జరిగినప్పుడది యధ్యాస యందుము ఒకవిధముగాఁ బరిచ్ఛిన్న వస్తుజ్ఞానమంతయు ననృతమే, ఏలన నేకము నిత్యమునగు చైతన్యమునకు విషయము అధ్యాసచేయఁ బడినవి ఇందలి విచిత్రమగు నధ్యాస యేదనఁగా, విషయి విషయములను గూర్చి మనకుగలుగుభ్రాంతి,౪. దీనిననుసరించి మన

---

౧) ప్రత్యక్షప్రమాచాత్ర చైతన్యమేవ (వేదాంతపరిభా ష, ౧)

౨) అధ్యాసోనామ అతస్మిన్ తద్బుద్ధిః

౩) పరత్ర పరావభాసః।

౪) ఆత్మని క్రియాకారక ఫలాద్యారోపలక్షణమ్ ఆధ్యాస క్యాంటుయొక్క అతీత మిథ్యాత్వమునకు సరిపడును దేశ కాలగతములగు విషయములకు, జీవాత్మ, తాను గల్పించిన భావముల నారోపించి, యా వస్తువులు జీవాత్మకు వేఱుగా నున్నవని యి మిథ్యాభావము భావింపఁజేయును

మాత్మకులేని ప్రవృత్తిని, కర్తృత్వ భోక్తృత్వములను నారోపింతుమని సరిగాఁజెప్పుచో, విషయికి భిన్నమైన దేదియును లేదు, ఏలనఁ బరమార్థ స్వరూపము మన మూహింపఁగల సర్వలక్షణ సంభరితమైనది మన మట్టిపరమసత్యమున కారోపించునది సత్యమున కెన్నటికైన న్యూనమైనదే "విషయివిషయములకు యుష్మదస్మద్రూపములే గోచరించు రూపములు; వానికిఁగల సంబంధ మంధకారమునకుఁ గాంతికిఁగల సంబంధమే 'నీవు' లేక 'అనాత్మ' సీమకుఁ జెందిన విషయమును, దానిగుణములను 'నేను' లేక ఆత్మయను సీమకుఁ జెందిన పరమాత్మ కారోపించుటయు, నసఁగా విషయిని, విషయికిఁ జెందిన గుణములను విషయమున కారోపించుటయు హేతురహితమైనదియు సత్యేతరమైనదియు నగును కాని మానవకోటి కీ పద్ధతి, మిథ్యాజ్ఞానవశమున సఖ్యాసమై, సత్యానృతముల ననఁగా విషయి విషయములను మిశ్రమమొనర్చుట నైసర్గికమైనది, అందుచే నొకదానిలక్షణము నింకొకదాని కారోపించుచున్నారు "౧ అవిద్యామార్గమును బట్టించు నీయధ్యాస, "సామాన్య జీవితమునందును, వేదములందును, కర్మజ్ఞాన శాస్త్రము లందునుగూడ జ్ఞాతృజ్ఞేయములకు భిన్నత కల్పించుటకును, వ్యావహారిక ప్రయోజనసిద్ధికి భేదముల నారోపించునట్లు గనుజేసిన కారణమైనది "౨. పరమార్థరహస్యము తెలియువరకు నన్ని జ్ఞానప్రమాణములును యుక్తములే యగుచు ౩, బరిచ్ఛిన్న బుద్ధికిఁ దాత్కాలిక క్రియాసిద్ధినిచ్చు

---

౧) శం॥ భా॥ ఉపోద్ఘాతము, దేహాదిష్వనాత్మసు అహ మస్మీత్యాత్మబుద్ధి రవిద్యా (శం॥ భా॥ ౧,౩,౨)

౨) నేను, నాది యనునది దేహేంద్రియాదులకుఁ జెందిన దను భ్రాంతిలేనిచో జ్ఞాతయుండ నేరఁడు. అందుచే జ్ఞాతయుండనేరఁడు అందుచే జ్ఞానసాధనోపయోగమున కవకాశములేదు ఏలన నింద్రియసాహాయ్యములేనిదే ప్రత్యక్షములేదు ఇంద్రియ ప్రవృత్తి, దేహాధారములేనిదే యుండదు దేహాత్మభావము లేనిదే కర్మకవకాశము లేదు. ఇదంతయు జరుగనిదే జ్ఞానావకాశములేదు ఈ జ్ఞానము గ్రహించునాత్మ దేహాద్యుపాధిరహితము అందుచేఁ బ్రత్యక్షాది జ్ఞానసాధనలన్నియు నవిద్యాసీమకుఁ జెందినవే శం॥ భా॥ ఉపోద్ఘాతము చూ డ్యూసేన్ సిస్టమ్ ఆఫ్ వేదాంత పు॥ ౫౬॥ వ. సి సా సంగ్రహము ౧౭,౭౫,౭౬

౩) శం॥ భా॥ ౧,౧,౪

చున్నవి. కాని నిజమునకు మనజ్ఞానమంతయు నవిద్యయే ఆత్మే తరములైన సర్వారోపణములను విదళించి, పరమచైతన్యమును స్థిరము చేయుటయే విద్యలేక జ్ఞాన మగును ౧.

శంకరుని భావములో విషయి యనఁగాఁ బరమాత్మయు, విషయ మనఁగా వ్యవహారప్రపంచమునై యున్నది జీవాత్మ సముచ్చయము దేహేంద్రియగణము, జడజగత్తు మున్నగున వన్నియు విషయము లోనివే విషయి యనఁగాఁ బరబ్రహ్మ చైతన్యము, ౨ దీనిపై విషయ ప్రపంచమంతయు నిలిచియున్నది విషయము లన్నిటికి లక్షణమొకటి యున్నది, మానసవృత్తిమూలమునఁ జైతన్యమునకు విషయము లగుటవలనఁగాక వేరెవ్విధముననవి వ్యక్తములు కావు శాస్త్రగ్రంథముల వలనఁ బరమాత్మస్వరూపమును గ్రహింప యత్నించుటవలననైన దాని స్వస్వరూపము లభింపదు. నిజమగు పరమాత్మజ్ఞానమున కొకరూపము కాని వృత్తికాని లేదు ౩

ఏకైకమగు నిర్గుణచైతన్యమును విచ్ఛేదమొనర్చి, విషయి విషయిసంబంధములోఁ జూచునట్లుచేయు నధ్యాస మానవ మానస ప్రకృతిలోనే యున్నది విషయివిషయప్రపంచ హేతువగు నీయధ్యాస అనాద్యనంతము, నైసర్గికము, మిథ్యాప్రత్యయరూపము, జీవాత్మల ౪ కర్తృత్వ భోక్తృత్వ ప్రవృత్తి కారణము, సువిదితమునైనదని చెప్పఁబడెను ౫.

---

౧) శం॥ భా॥ ౧,౧,౧

౨) శం॥ భా॥ ౧,౭,౭

౩) ఆత్మవిషయము కాదనియు, నందుచే నితరవస్తుగుణముల నాత్మ కారోపింపఁ దాలమనియుఁ జెప్పినయాక్షేపణమునకు శంకరుఁ డాత్మభావమున కారోపణము జరుగు చున్నదని బదులుచెప్పి యింద్రియవిషయసంపర్క మవసరము లేదనియు నజ్ఞాను లాకాశ మునకు నిబిడనీలత్వము నారోపింతు రనియు, నాకాశ మింద్రియవిషయము కాదనియు వచించినాఁడు

౪) కర్తృత్వభోక్తృత్వప్రవర్తకః (౫) సర్వలోకప్రత్యక్షః

శంకరుని ప్రత్యక్షదోషవివరణ మాతని జ్ఞానసిద్ధాంతమునకు మూల కారణమును సూచించును త్రాడునుజూచి పామని భ్రమించి మనము "ఇదియొక సర్ప"మని నిర్ణయించినప్పుడు మనకు రెండంశములున్నవి, ఇంద్రియగోచరమగు 'ఇదియు' 'దీనికి' మన మారోపించు 'సర్పమును', ఇంద్రియములకు గోచరించు వస్తువును గ్రహించు రూపమే రెండవది మన నిర్ణయములోని దోషమునకుఁ గారణము మనబుద్ధి భూమిపై నారోపించిన యర్థము. 'ఇది' యనునంశము మనకు సమ్యగ్దర్శనము లభించిన వెనుకగూడ నుండును సామాన్య దర్శనమునందైనను విషయము, దానినిగూర్చిన యర్థనిర్ధారణమునను రెండంశములు నున్నవని వాదించి, శంకరుఁ డిట్లడిగినాఁడు, మనదృష్టికి గోచరించు విషయము లన్నిటికి మూలాధారమైన దేది? మనము చూచు సర్వ విషయములకు, సహజములైనవానికిని, యథార్థములైన వానికిఁ దద్భిన్నములగువానికి సర్వసామాన్యమైన యథార్థమేదైన నున్నదా? అదియే అస్తిత్వమని శంకరుఁడు చెప్పెను మనము చూచినదెల్ల నస్తిత్వమును గలిగి యున్నట్లు గాంచుచున్నాము విషయములనుగూర్చి మనయర్థనిర్ణయము లెట్లున్నను, వానిమూలాధారమగు నస్తిత్వ మవిచ్ఛిన్నమై గోచరించుచున్నది. ఉపనిషద్వచనములలో మృణ్మయ వస్తువులలో మృత్తును, హేమమయద్రవ్యములలో హేమము నట్టివే రూపము లెట్లుమారినను, మూలపదార్థ మెట్టిమార్పునొందక స్థిరముగా నుండును ఈ మూలపదార్థమునుగూర్చిన జ్ఞానలోపమే మన యవిద్యకు హేతువు ౧

అవిద్య, లేక నైసర్గికాధ్యాసబీజము మనవ్యక్తిత్వమూలములందే యున్నది అది మనపరిచ్ఛిన్నత కింకొకపేరు సత్యమునకు సత్యమే హేతువు. మన మవిద్యాస్వభావము నెఱిఁగినంతనే బంధవిచ్ఛేద మగును అవిద్య నైసర్గికమైనను ననివార్యముకాదు అది యనివార్యమేయైనచో, దానినుండి విముక్తిఁ బొందుమని బోధించుట వ్యర్థము. అనివార్యమైనదానికి విరుద్ధముగా మనము కృషిచేయఁజాలము. తెలి

---

౧) అధిష్ఠానవిషయము

యుట కవకాశము లేనిదానిని మనము తెలిసికొనఁజాలము అవిద్యా వ్యాపారము నరికట్టుటకు మనకవకాశ మున్నది. మనకుఁగల సహజాభ్యాసములకంటె మన మతీతులమని యిది నిరూపించుచున్నది

ప్రమాణసమన్వితమైన పరిచ్ఛిన్న విజ్ఞానము ఒకలక్షణము, నొకక్రమమునుగల యనుభవప్రపంచమునకుఁ జెందినది ఇందు మన దేహధర్మములకు విశేషస్థానము కలదు మనబుద్ధి నిర్మాణమెట్టిదనిన నది వస్తుజగత్తులో నొక నియతిని, క్రమమును గోరును. హఠాత్సంభవాపక్రమముల నది సహించదు విషయప్రపంచము పూర్తిగా హేతుబద్ధమైనదై, సర్వవిషయములలో ధర్మక్రమములను గోరు మనవివేకమునకనుగుణమైనది ఇది వ్యావహారిక జ్ఞానముయొక్కయు, భౌతికశాస్త్రముయొక్కయు విశ్వాసము శంకరుఁడు విషయములనుండి విజ్ఞానమును వేరుచేయఁడు దేశకాలనిమిత్తసూత్రములలోవ్యక్తమగు మనమానసికవినియమములు కలసి, యాలోచించుకర్తయొక్క స్వరూపమును గల్పించునవగుటయే కాక, యివియే విషయజగత్తులోని రూపములుగూడ నగుచున్నవి బుద్ధిసూత్రములు, బుద్ధిగోచరములగు విషయములకుఁగూడ వర్తించును దేశకాలనిమిత్త కల్పితజగత్తు దానియందలి సర్వవిషయములతో, దానినెఱుఁగగోరు విషయికొఱకై యేర్పడియున్నది జీవాత్మ జగత్తులొండొరులపై నాధారపడియున్నవి వివేకకాంక్ష కనుగుణమైన స్వభావముగ ప్రకృతియుండుటను నీయంశ మొక విశ్వైకమానసాస్తిత్వమును నిరూపించును ఈవిశ్వమానస మొకవైపున ప్రకృతికాత్మయై వేఱొకవైపున దానితో సహకరించుచు సాయపడుచుండు మనలోని వివేకకారణమగుచున్నది ఒకక్రమగతిగల జగత్తు మనస్సు కొఱకే, తదనుగుణమైయున్నది. ఒకపశువునకుఁగల ప్రపంచ మొక పశుమానసమునకే యనుగుణమైయుండును అట్లే మనుజప్రపంచమును మనుష్యమానసానుగుణమైనది పూర్ణత్వము ననంతసంబంధ సమన్వితమునగు వాస్తవికజగత్తొక విశ్వవిశాలము, పరిపూర్ణమునగు నొకమనస్సును గోరును, అట్టి మానసమే యీశ్వరస్వరూపము, మన కగోచరములగు ప్రపంచభాగముల నీశ్వరుఁడు పోషించును మన పరిచ్ఛిన్నజ్ఞాన మపరిచ్ఛిన్నమగు నొకదానిని గోరుట మనబుద్ధి కనివార్యమగు నవసరము కాని మన

బుద్ధి ప్రమాణముల విదితమగు నట్టి దానినిఁగాదు మనము మనుజుల మగుటచే మనుజస్వభావోచితరీతి నాలోచింతుము విశ్వైకసత్య స్వరూపము నొకకేంద్ర వ్యక్తిత్వము గలదానినిగను, జగత్తంతయు దానివిషయముగను భావింతుము ఇది మనతర్కచర్చా ఫలితమగు సమన్వయరూపము, ఇది యమోఘము కాదు ఇది మనస్సునకు సద్యః ప్రత్యక్షముకాదు ఇదిమన యనుభవముయొక్క శ్రేష్ఠతమమైన సమన్వయి స్వరూపము, ఏయితరానుభవమైన నిట్టిదేయైనంతకాల మిది సత్యమే యగును ౧ విషయి విషయసంబంధము పశు, మనుష్య, దైవ ప్రపంచములకు సమానమే కాని యీ మన యనుభవములోని రెండంశ ములు ననఁగా విషయి విషయము అన్యోన్యాధార భూతములును, సమాన పరిణామ పరివర్తన నియమబద్ధములునై యున్నవి ఏ పరిపూర్ణ సత్య స్వరూపమునందుఁ బ్రత్యంశముననఁగా విషయి విషయములు, మన శ్శరీరములు, వర్తమాన భూతభవిష్యత్తులు తత్తదుచిత స్థానముల నాక్ర మించి సమన్వయ సిద్ధినొందునో యట్టి మానవానుభవము విషయము గాదు, కాని యది సర్వవిజ్ఞానమునకును పారమార్థికలక్ష్యము దైవ మునుగూర్చికాని మానవునిగూర్చికాని సర్వజ్ఞానమును విషయి విషయ సంబంధ సమనిత్వ మగుటచే వత్యంతోత్తమమైనదని చెప్పరాదు సవి కల్పన జ్ఞానమంతయుఁ బరమసత్యము నేక విషయి, వృత్తి, విషయ ములుగల మూర్తికల్పనమే, సమాధి గత దృష్టికిం దప్ప, ద్రష్టకువేరై గోచరించు విషయము దానిని సమీపించు వృత్తియు నుండితీరును ఆలోచనాశక్తియు, హేతువాదరీతియుఁ బరిచ్ఛిన్నజీవితమునకుఁ జెంది నవే, వరమార్థము బుద్ధి కతీతమే, పరమార్థము స్వీయసాక్షియగుటచే నాలోచన కవసరము లేదు

టి టి డి ప్రెస్, తిరుపతి – కా 5000